చరితార్థులు

(1757 నుండి 1947 వరకు బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలలో పాల్గొన్న
భారత ఉపఖండంలోని ముస్లిం యోధుల చిత్రపటాలు, సంక్షిప్త వివరాలు)

THE IMMORTALS

(Portraits and brief biographical sketches of Muslim Heroes of Indian subcontinent
who fought against the British Colonial Rulers from 1757 to 1947)

సయ్యద్ నశీర్ అహమ్మద్

SYED NASEER AHAMED

AZAD HOUSE OF PUBLICATIONS

 # 3 - 506, APNAGHAR, UNDAVALLI CENTER - 522501,
TADEPALLI MANDALAM,
GUNTUR Dist., ANDHRAPRADESH.
Mobile: 9440241727, E-mail: naseerahamedsyed@gmail.com

CHARITHAARDHULU

(In Telugu)

(THE IMMORTALS)

(In English)

By Syed Naseer Ahamed

© All Rights Reserved with Syed Naseer Ahamed

Publication No. 12
Year of Publication : 2014
Pictures Artist : Vajragiri Justice, Vinukonda
Cover Design : Shaik Abdulla, Vijayawada
Matter Setting : Nalabothu Jayaraju, Vinukonda
Printed at
Swamy Printers, Vijayawada.

For Books Contact :

Azad House of Publications
3-506, Apnaghar, Undavalli Center - 522 501,
Tadepalli Mandalam, Guntur Dist. Andhra Pradesh, India
Phone: 08645 - 272338, Mobile: 9440241727.
E-mail: naseerahamedsyed@gmail.com
and
all other Prominent Book Sellers of the Country

Rs. 1000-00

We are very much thankful to the following Philanthropists without whose generous support we could not have accomplished this project.

Janab Syed Saleem,

Kendra Sahithya Academy Awardee, Popular Writer and Poet, Hyderabad.

Tipu Sultan Research Centre

Masab Tank, Gulshan-e-Khaleel, Hyderabad.

Sree Dokka Manikya Varaprasada Rao,

Minister of Rural Development, Government of Andhrapradesh, Hyderabad.

Dr. M. A. Rahaman and **Dr. Ashraffine Syed,**

Dr. Syed Ahamed Memorial Charitable Trust, MG Road, Vijayawada, Krishna Dist.

Janab Azhar Pasha,

Educational and Social Cultural Organization, Dallas, Texas, USA.

Janab Vaseem Ahmed Shaik,

Hidaya Educational and Welfare Foundation, Bapatla, Guntur Dist.

Sree K. S. Lakshmana Rao,

Member of Legislative Council, Guntur, Guntur Dist.

Janab Dr. Mohammed Akhter Ali,

Osmania University, Hyderabad.

Prof. S. Sheshaiah,

Sri Krishna Devaraya University, Ananthapuram, Ananthapuram Dist.

Janab Mike Ghouse,

America Together Foundation, Dallas, United States of America.

Haji Janab S. M. H. Bazan,

Regional Director & Appellate Commissioner (Rtd), Municipal Admin. Dept., Vijayawada, Krishna Dist.

Sree P. Rama Koteswara Rao,

Chief Manager, State Bank of Hyderabad (HO), Hyderabad.

Dr. Umar Ali Shah,

Sri Viswa Vijnana Vidya Adhyatmika Peetam, Pithapuaram, East Godavari Dist.

Janab Shaik Fayaz Basha,

Industrialist, Tadipathri, Ananthapuram Dist.

Dr. Y. Bhanu Prasad,

Bharath Nursing Home, Bhadrachalam, Khammam Dist.

Janab Shaik Mastan Vali,

Member of Legislative Assembly, Guntur, Guntur Dist.

Dr. M. Geyanand,

Member of Legislative Council, Ananthapuram, Ananthapuram Dist.

Janab Shaik Liaquat Ali,

Executive Member: All India Rationalist Association, Udayagiri, Nellore Dist.

Janab Syed M. Hussaini,

SEED Foundation, Dallas, United States of America.

Sree Rajendra Singh Cheema,

Senior Advocate, Chandigarh, Punjab.

Janab Shaik Babu,

Social Activist, Inkollu, Prakasam Dist.

Janab Syed Ameer,

Trade Union Leader, Ananthapuram, Ananthapuram Dist.

Janab Shaik Lal Vazeer,

Founder President : Guntur Walkers Club, Guntur, Guntur Dist.

Janab M. A. Hakeem,

Consultant Structural Engineer, Guntur, Guntur Dist.

Haji Sarwar Ali Khan,

Raymonds Show Room, Malakpet, Hyderabad.

Janab Shaik Abdul Rahim Saheb,

Associate Professor (Retd.), Guest Faculty: Dept. of MBA Tourism, Acharya Nagarjuna University, Guntur.

Janab Shaik Abid Pasha

Senior SAP Consultant, Kadapa, YSR District, Andhra Pradesh

Janab S. M. Basha,

Human Rights Activist, Ananthapuram, Ananthapuram Dist.

Janab Mohammad Badar Pasha,

Social Activist, Dornakel, Warangal Dist.

Sree Kolli Lakshma Reddy,

Chairman : Group of Cake Banks, Guntur, Guntur Dist.

Janab Shaik Fhakruddin,

Industrialist, Ananthapuram, Ananthapuram Dist.

Janab Abdul Habeeb Palem,

ACTO, Commercial Tax Dept., Ananthapuram, Ananthapuram Dist.

Janab Shaik Hussain,

Member of Legislative Council, Kadapa, Kadapa Dist.

Janab K. S. Fharhathulla,

Founder President : KSM Hindi Bhavan, Kadapa, Kadapa Dist.

Janab V. S. Ameer Babu (VS Nawab Jan),

Owner : Group of Ameer Cinema Halls, Kadapa, Kadapa Dist.

Sree Kommmareddy Nani,

Founder President: Kommareddy Seva Samith, Mangalagiri, Guntur Dist.

Janab Mohammed Anwar Pasha,

Commercial Tax Officer, Musheerabad Circle, Hyderabad.

Janab Syed Salavuddin,

Gold Bussiness, Kadapa, Kadapa Dist.

Janab Syed Saddam Basha,

Child Rights and Welfare Activist, Ananthapuram, Ananthapuram Dist.

Janab Shaik Abdul Silar,

President: Society for Urban & Rural Empowerment, Mangalagiri, Guntur Dist., AP

Janab Mohammed Sirajuddin,

Parvin Siraj Asma Memorial Source Of Islamic Books, Vijayawada, Krishna Dist.

Dr. B. R. Prasad Reddy

Principal : G.V.S.M Govt. Degree College, Ulavapadu, Prakasam Dist.

Janab Ali Basha Khan,

Hira Charitable Trust, Mangalagiri, Guntur Dist.

Janab Patan Hussain Khan,

Software Consultant, Rayapudi, Thulluru Mandalam, Guntur Dist.

Janab Shaik Mohammad Ibrahim

Star Auto Stores, Autonagar, Vijayawada, Krishna Dist.

Janab Abdul Basheer,

Managing Director, Golden Pavillion, M. G. Road, Vijayawada, Krishna Dist.

Sree J. Lokanath Babu Naidu,

Chairman: Jagarlamudi Welfare Trust, Bangalore, Karnataka.

Janab Sameeullah Khan,

Manager: Engineering Section, GMR Airport, Hyderabad.

Janab Moulana Muneer Ahmed Umri,

President: Moulana Azad Memorial Praja Chaithnya Samithi, Farooq Nagar, Vijayawada.

Jame Maszid Ahale Hadees Farooqia,

MG Road, Farooq Nagar, Vijayawada.

Janab S. M. Basha,

Projects Director: White Chambers Refrigerations Pvt. Ltd., Vijayawada.

Sree S. Narasa Raju.

Chairman: Oxford Group of Educational Institutions, Bangalore, Karnataka.

Janab Moulana Muhammad Azam Maudood Baqavi,

Shariah Law Practitioner, Hyderabad, AP.

Janab Umar Farooq Khan,

Founder President: Muslim Nagara (Muslim Reservation Porata Samithi), Hindupur, Ananthapur Dist.

Janab Shaik Mastan Basha (Saddam),

President: Indian National Trade Union Congress, Greater Hyderabad, AP

Janab Shaik Khan saheb,

Deputy Commissioner (Retd.) Customs & Central Excise, Vijayawada, Krishna Dist., AP

Janab R Syed Anver Basha,

Senior Advocate, Hosur, Krishnagiri Dist., Tamilanadu.

Janab Masood Hasan,

Civil Engineer, Toli Chowk, Hyderabad.

Janab Abudul Rahaman,

Deputy Superintendent of Police (Retired), Vijayawada.

Janab Shaik Basha Mohiddin,

Social Activist, Venkata Rangaapuram Village, Kondapuram Mandal, Nellore Dist.,

Janab Mohammed Ziauddin Nayyar,

Vice President : Iqbal Academy, Masab Tank, Hyderabad.

Janab Mohammad Shajahan,

Joint Secretary: Moulana Azad Memorial Praja Chaithnya Samithi, Farooq Nagar, Vijayawada.

Janab Syed Minhajuddin,

Corporator, Akbar Bagh, Greater Hyderabad Municipal Corporation, Hyderabad.

- Azad House of Publications.

ఇందులో...


01.	అంకితం	9
02.	పరిచయ వాక్యం	11-16
03.	ఆప్త వాక్యం	17-18
04.	మనసులోని మాట	19-24
05.	చిత్రపటాల పట్టిక	25-30
06.	స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు	31-340
07.	ధన్యవాదాలు	342-343
08.	సంప్రదించిన గ్రంథాలు-పత్రికలు, ఇతరాలు.	344-349
09.	రాబోవు గ్రంథాలు	350
10.	మా ప్రచురణలు	351-352

INSIDE ...

01.	Dedication	9
02.	Introductory Note	11-16
03.	A Friendly Note	17-18
04.	Writers Note	19-24
05.	List of Portraits	25-30
06.	Portraits of Freedom Fighters	31-340
07.	Acknowledgments	342-343
08.	Bibliography	344-349
09.	Forthcoming Books	350
10.	Our Publications	351-352

అంకితం

DEDICATION




ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపంగా నిలచి,
అను నిత్యం నన్ను ప్రోత్సహిస్తూ
సామాజిక సేవా మార్గాన నన్ను సాగనిచ్చిన
మా అమ్మ
సయ్యద్ బీబిజాన్.

ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపంగా నిలచి,
అన్ని భారాలు తాను మోస్తూ
నా రచనా వ్యాసంగానికి ఊపిరిలూదిన
నా భార్య
షేక్ రమిజా భాను.

My Mother
SYED BIBI JAN
who was steeped in for self respect and who provided me constant encouragement during my voyage in the service of society.

My Wife
SHAIK RAMIJA BHANU
who is an embodiment of self confidence, and who breathed life into my work bearing the family burdens all by herself.

పరిచయ వాక్యం !



ప్రొఫెసర్ షంసుల్ ఇస్లాం M.A., Ph.D.

రాజనీతి శాస్త్రోపన్యాసకులు, బహుగ్రంథ రచయిత,

సత్యవతి కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ

ప్రజా చరిత్రకారుని విశిష్ట రచన

బ్రిటిష్ పాలనను, దోపిడిని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా చరిత్రకారుడు, బహుగ్రంథకర్త సయ్యద్ నశీర్ అహమ్మద్ రూపొందించిన ప్రస్తుత ఆల్బమ్ 'చరితార్థులు' (తెలుగు), 'ది ఇమ్మోర్టల్స్' (ఆంగ్లం) భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమరవీరుల వర్ణనకే ఈ గ్రంథం పరిమితమైనదన్న మాట నిజం. ముస్లింల గురించి మాత్రమే ఎందుకు? అని ఎవరైనా సూటిగా ప్రశ్నించవచ్చు. దీనికి జవాబు కనుగొనటం అంత కష్టమేమీ కాదు. హిందూత్వం లేదా హిందూ మతతత్వం పెరిగే కొద్దీ, మరీ ముఖ్యంగా 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత ముస్లిం సమాజాన్ని అన్యాయంగా విమర్శించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శక్తివంతమైన హిందూత్వ శక్తులు పైకి కన్పించకుండా రాజ్యవ్యవస్థ మద్దతుతో బహిరంగం గానే, ఈ దేశంలోని అతి పెద్ద అల్పసంఖ్యాక వర్గమైన ముస్లింలు భారతీయులు కారని, విదేశీయులనీ, జాతి వ్యతిరేకులనీ, దేశానికి శత్రువులనీను అని ప్రకటిస్తున్నాయి.

"హిందూస్తాన్" అయిన ఈ దేశంలో హిందూ మతం, హిందూ జాతి, హిందూ సంస్కృతి, హిందూ భాషలు (సంస్కృత భాష దాని నుండీ జనించిన భాషలు) హిందూ జాతీయ భావనకు పూర్తి రూపాన్ని ఇస్తాయి", అని హిందూత్వ లేక రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముఖ్య సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ ప్రకటించాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ యొక్క ఆంగ్ల పత్రిక 'ఆర్గనైజర్' దేశ స్వాతంత్ర్యం సందర్భంగా 1947 ఆగస్టు 14న తన సంపాదకీయంలో " హిందూస్తాన్‌లో హిందువులే ఉంటారు. హిందువులు, హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, భావాలు మరియు ఆకాంక్షలతోనే ఈ దేశనిర్మాణం జరగాలి. ఈ సురక్షితమైన పునాదుల పైననే దేశనిర్మాణం జరగాలి" అని ప్రకటించింది. ఇక భారత దేశంలోని ముస్లింల ఇతర అల్పసంఖ్యాక వర్గాల పరిస్థితి ఏమవుతుంది? గోల్వార్కర్ తీర్పు సుస్పష్టం. వాళ్ళు "ద్రోహులు. లేదా జాతి ప్రయోజనాలకు శత్రువులు, లేక మంచిగా ఆలోచిస్తే బుద్ధిహీనులు!" ఇక్కడ ముస్లింలు మరియు ఇతర అల్పసంఖ్యాక వర్గాల భవితవ్యం గురించి గందరగోళం లేనే లేదు. "ప్రత్యేక హక్కులు కానీ, ప్రాధాన్యతలు గానీ, పౌరహక్కులు గానీ ఏమీ కోరకుండా హిందూ జాతి క్రింద పూర్తిగా అణిగి మణిగి ఉండేట్లయితే వాళ్ళను ఈ దేశంలో ఉండ" నీయవచ్చు. వాళ్ళను అణిచి వేయాలి, లేదా ఈ దేశం నుండి వారిని తరిమి వేయాలి. ముఖ్యంగా దేశంలో లేకుండా చేయాల్సింది ముస్లింలనే కాదు, ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉంటూ మానవ హక్కులకు కూడా నోచుకోని స్త్రీలు మరియు దళితులు కూడా.

అటువంటి ఫాసిస్టు భావజాలానికి సరైన రీతిలో స్పందించడానికి, స్వాతంత్ర్య సముపార్జన కొరకు సాగిన పోరాటాలు, చేసిన త్యాగాల

ఉమ్మడి వారసత్వంలో ముస్లింలూ సమభాగస్వాములేనని నిరూపించడానికి ప్రస్తుత ఆల్బమ్ లాంటి ప్రచురణలు వెలువరించడం సరైన చర్య. మాతృదేశ విముక్తి కోసం త్యాగాలు చేయడంలో వారు ఎవరికీ తీసిపోలేదు. నిజానికి, మాతృభూమిని స్వాతంత్ర్యం కోసం తమ ధన, మాన, ప్రాణాలను పణంగా పెట్టిన ముస్లిం అమరవీరుల సంఖ్య వారి జనాభా దామాషా కంటె చాలా ఎక్కువ.

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ యజమానులకు వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు కలసి పోరాడిన వైనం గమనిస్తే, హిందూ-ముస్లిం చీలిక అనేది ఒక ఆధునిక భావనగా గోచరిస్తుంది. ఫిరంగీయుల పరిపాలనను కూలద్రోయడానికి ఆయుధాలు చేబూనిన హిందువులు ముస్లింల సాముదాయక బలం యొక్క ఆగ్రహాన్ని చవిచూసిన సమకాలీన బ్రిటిష్ అధికారుల రచనలు ఈ వాస్తవాన్ని రూఢి పరుస్తున్నాయి. 1857 నాటి పోరాటాన్ని అణిచివేయడానికి ఔరంగాబాద్ నుండి కాన్పూరు తరలి వచ్చిన బ్రిటిష్ బలగాలను నడిపించిన సేనానులలో థామస్ లేవే ఒకడు. 1960లో ప్రచురించిబడిన ఆయన జ్ఞాపకాలలో బ్రిటిష్ పాలనను అంతం చేయడానికి అన్ని మతాల, ప్రాంతాల ప్రజలు ఎలా ఏకమయ్యారో స్పష్టంగా రాశాడు. "తిరుగుబాటులో రాజపుత్రులు, బ్రాహ్మణులు, ముస్లింలు, మరాఠాలు ఏకమయ్యారు" అని పేర్కొన్నాడు.

1857 తిరుగుబాటులోని నాయకుల్లో ఎక్కువ మంది ముస్లింలనీ, వారిని నిర్బంధించడానికి అండమాన్ దీవులలో 'కాలాపానీ' సెల్యూలర్ జైలును బ్రిటిష్ పాలకులు ఏర్పాటుచేసారని మనలో ఎంత మందికి తెలుసు? సెల్యూలర్ జైలు గురించి ప్రఖ్యాత చరిత్రకారుడు ఆర్.సి మజుందార్ రాసిన వివరాల ప్రకారం 'పాండిత్యానికి, ఉన్నత నైతికవర్తనకు పేర్గాంచిన ఇద్దరు ప్రముఖ తిరుగుబాటు నాయకులు అల్లామా ఫజలే హఖ్ ఖైరతాబాది, మౌలానా లియాఖత్ అలీ అండమాన్ దీవుల్లోనే ఖైదీలుగా బ్రతికారు, మరణించారు. మరొక తిరుగుబాటు యోధుడు మీర్ జాఫర్ అలీ థానేశ్వరి 20 ఏండ్లపాటు అండమాన్ దీవుల్లోని కారాగారంలో శిక్షను అనుభవించారు. చరిత్రకారుడు మంజుందార్ ప్రకారం 1857నాటి యోధుల తరువాత అండమాన్‌కు తరలింపబడిన రాజకీయ ఖైదీలలో ముస్లిం వహాబి విప్లవకారులు ఉన్నారు. బ్రిటిష్ వ్యతిరేక మౌల్వీల నాయకత్వంలో సాగిన వహాబి తిరుగుబాటును వలసవాద వ్యతిరేక భారత చరిత్రలో ఒక మైలురాయిగా పరిగణిస్తారు. 1857 తిరుగుబాటులో వహాబి విప్లవకారులు కూడా పెద్ద సంఖ్యలో చేరారు. లార్డ్ మాయో అండమాన్ దీవులను సందర్శించిన సందర్భంగా ఆయనను వహాబి ఖైదీలలో ఒకరైన షేర్ అలీ ఆంగ్లేయాధికారి మీద దాడి చేసి కత్తితో పొడిచాడు. ఈ వీరులలో ఒక్కరి పేరైనా సెల్యూలర్ జైలుకు పెట్టకపోవడం విచారకరం. అటల్ బిహారి వాజ్‌పేయి ఆధ్వర్యంలోని యన్డీఏ ప్రభుత్వం ఈ జైలుకు సావర్కార్ పేరు పెట్టింది. ఇక్కడ ఒక విషయం గమనించాలి. బ్రిటిష్ ప్రభుత్వానికి 1913లో తనను క్షమించమంటూ వి.డి సావర్కార్ సమర్పించుకున్న దరఖాస్తు ఫలితంగా ఆయనకు క్షమాభిక్ష లభించింది.

ప్రస్తుత ఆల్బమ్ 'చరితార్థులు' రూపకల్పన చాలా విశిష్టమైంది. ఎందుకంటే ఇది చారిత్రక వాస్తవాలను నిజాయితీగా, సరైన దృక్పథంతో వ్యక్తీకరిస్తుంది. ప్రజాస్వామికమూ, సకలజన హితమూ అయిన భారత దేశంలోని సామరస్యాన్ని విచ్ఛిన్నం చేస్తూ, ద్విజాతి సిద్ధాంతాన్ని నమ్ముతూ, మౌఢ్యాన్నీ, మత విద్వేషాన్నీ ప్రభోధించే ప్రవక్తల సిద్ధాంతాలను ఈ రచన నేలమట్టం చేస్తుంది. ఈ దేశానికి చెందిన అతి పెద్ద అల్ప సంఖ్యాకవర్గమే ఈ దేశానికి అపాయకరమంటూ జరుగుతున్న అసత్యప్రచారాన్ని ఈ రచన కుప్పకూలుస్తుంది. ఈ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముస్లింల కృషి ఏ ఇతర వర్గం కృషి కంటే ఏ మాత్రం తక్కువకాదు అనే వాస్తవాన్ని వెల్లడిస్తుంది. ముస్లింలకు వ్యతిరేకంగా ఫాసిస్టు శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిరుగులేని విధంగా తిప్పికొట్టడానికి అవసరమైన నికర వాస్తవాలను ఈ ఆల్బమ్ అందిస్తుంది. సకలజనహిత, ప్రజాస్వామిక భారత దేశానికి ద్రోహం చేసే ముస్లింలు కొందరు ఉండవచ్చు, కాని అలాంటివారు అన్ని వర్గాల్లో ఉంటారు. మాతృదేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన ఒక్క వ్యక్తి

పేరైనా హిందూత్వ శిబిరం చెప్పగలదా?


సయ్యద్ నశీర్ అహమ్మద్ ఎంతో శ్రమకోర్చి రూపొందించిన ఈ ఆల్బమ్‌కు పరిచయవాక్యం రాయడం నాకు లభించిన గౌరవంగా నేను భావిస్తాను. ఉమ్మడి వారసత్వానికి సంబంధించి, మునుపెన్నడూ చెప్పని చారిత్రక సంఘటనలను ఆసక్తిదాయకంగా చెబుతూ, రాస్తూ ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర రచనకు ప్రజాదరణ కల్పిస్తూ నశీర్ అహమ్మద్ బ్రహ్మాండమైన, అసమానమైన కృషిని చేస్తున్నారు. చరిత్ర వాహినికి ఆకృతి ఇవ్వడంలో అల్పసంఖ్యాక వర్గాలు, దళితులు, మహిళలు పోషించిన పాత్రకు సంబంధించిన చారిత్రక వాస్తవాలను వెలికి తీయడాన్ని నశీర్ తన తపనగా ఎంచుకుంటే, ప్రధాన ప్రవంతిలోని చరిత్ర రచయితలు ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోలేదో అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. ఆసక్తికరమైన విషమేమిటంటే? నశీర్ అహమ్మద్ వాణిజ్యశాస్త్రాన్ని అధ్యయనంచేసి, ఆ తరువాత న్యాయవాది అయ్యారు. కానీ మన అదృష్టం కొద్దీ, మరింత ఆర్థవంతమైన దేదో ఆయనలో ఉంది. పత్రికా రచయితగాను, సాంఘిక కార్యకర్తగాను బాధ్యతలు నిర్వహిస్తూ భారతీయ సమాజంలో పెరుగుతున్న మతసామరస్య రాహిత్యం వలన సలకజనహిత సమాజం అభివృద్ధి కుంటుపడుతుందని గ్రహించారు. నిజాయితీగల పరిశోధకుడిగా ఈ సామరస్య రాహిత్యానికి చరిత్ర తెలియకపోవడం. లేక చరిత్రకు వక్ర భాష్యం చెప్పడం కారణంగా ఆయన గుర్తించారు.

మతమౌఢ్యం తలకెక్కిన వారంతా ఒక పథకం ప్రకారంగా పెంచుతున్న సాంఘిక అనైక్యతను ఎదుర్కొని నిలువరించడానికి కావాల్సిన దిశనూ, దార్శినికతనూ చూపగల విశ్వసనీయ చారిత్రక వాస్తవాల శోధనలో సయ్యద్ నశీర్ అహమ్మద్ నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో చరిత్రను ఇక అధ్యయన విషయంగా అభ్యసించాలని ఆయన తీసుకున్న నిర్ణయం ఆయనను ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర కథనంలో ఒక క్రొత్త వరవడిని సృష్టించిన వ్యక్తిగా తీర్చిదిద్దింది. ఆయన చరిత్ర రచయిత మాత్రమే కాదు, ఒక వక్త కూడా. ఆయన తన ప్రసంగాలలో చారిత్రక ఘటనలను దృశ్యాత్మకంగా చెబుతూ తెలుగు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేస్తూ హిందూ-ముస్లింల మధ్య మత వైషమ్యాలు మొదటి నుండీ ఉన్నాయనే భ్రమను వారి మనస్సుల నుండి మటుమాయం చేస్తారు. ఆయన మూర్తిభవించిన ఒక ఉద్యమం. వర్తమాన కాలంలో ప్రేమ, సామరస్యం, ఆనందం, అభివృద్ధి వెల్లివిరియడం కోసం అవసరమైన సత్యాన్ని చెప్పడంలో ప్రావీణ్యం పొందిన నశీర్ ఒక ఏక వ్యక్తి సైన్యం. మౌఢ్యం, మోసం, దోపిడీ, నిరంకుశత్వం అవశ్య మూలకాలుగా పాలకుల కోసం రాసే చరిత్రకు వ్యతిరేకంగా ఐకమత్యం, ఉమ్మడి బాధలు, ఉమ్మడి పోరాటాలు ఊపిరిగా ప్రజల చరిత్రను రాసి నిలబెట్టటమే ఆయన గొప్పతనం.

నశీర్ లక్ష్యశుద్ధికీ, నిబద్ధతకూ మూలమైన వారిద్దరూ మహిళలు కావడం ఆనందదాయకం. సమాజానికి తను అందించదలచుకున్న సేవలను నిర్వహించడానికి అనుగుణమైన భౌతిక పరిస్థితులను కలిగించి తోడుగా నిలచిన ఆయన తల్లి శ్రీమతి సయ్యద్ బీబి జాన్ (1926-2008), ఆయన భార్య శ్రీమతి షేక్ రమిజా భాను లకు తన ఘనత చెందుతుందన్న నశీర్ అహమ్మద్ మాటలు అక్షర సత్యాలు. ఆనాడు భారత స్వాతంత్ర్యం సాధించడం కోసం దళితులు, ఇతర అణగారిన వర్గాల ప్రజలు చేసిన త్యాగాలను ఈనాడు వెలుగులోకి తెచ్చే అనితర సాధ్యమైన రచనలను నశీర్ కొనసాగించాలని ఆకాంక్షిస్తాను. చివరిగా ఒక మాట ఃమనల్ని వెలుగువైపుకు నడిపించడానికి వేయి మంది నశీర్‌లు ఉంటే బాగుండును, కానీ దురదృష్టవశాత్తూ మనకు ఒక నశీర్ మాత్రమే ఉన్నాడు. ఆయన రచనలు దేశం నలుమూలలకు చేరి దుష్టశక్తులను కలం బలంతోనే తరిమివేయుగాక.◆

March 23, 2014
(83rd Martyrdom Day of Bhagat Singh,
Rajguru and Sukhdev.)

Sathyawati College
Delhi University,
Delhi



A MEMORABLE WORK OF GRASS ROOTS HISTORIAN

PROF.
SHAMSUL ISLAM
M.A., Ph.D.
Sathyawati College
Delhi University, Delhi

March 23, 2014
(83rd Martyrdom Day of
Bhagat Singh, Rajguru and
Sukhdev.)

The present work, titled THE IMMORTALS in English CHARITHARDHULU in Telugu, by Syed Naseer Ahamed (SNA) is a very significant and memorable work of people's history by a grass-root historian and a prolific author who rightly aims to prove that people's unity has been the hallmark of Indian history while faced with the colonial subjugation or the British rule and exploitation. It is true that this volume confines itself to description of Muslim Immortals or heroes of India's Freedom Movement. One may genuinely ask: why only Muslim Immortals? The answer is not difficult to find. With the ascendancy of Hindutva or Hindu Right, especially after the demolition of Babri Mosque in 1992, there has been a concerted attempt to denigrate Muslims as a community. There is a powerful Hindutva lobby at work, with tacit support from State publiclly declaring that the largest minority of India cannot be regarded as 'Hindustani' or 'Bhartiya', they are foreigners, anti-national and enemies of the country.

The most important ideologue of Hindutva or RSS, M. S. Golwalkar, declared that "in this country, Hindusthan, the Hindu race with its Hindu Religion, Hindu Culture and Hindu Language (the natural family of Sanskrit and her offsprings) complete the Nation concept". The RSS English organ, Organizer, just on the eve of Independence in an editorial dated 14 August, 1947 declared that "in Hindusthan, only Hindus form the Nation and the national structure must be built on that safe and sound foundation …the nation itself must be built of Hindus, on Hindu traditions, culture, ideas and aspirations". And what would be the status of Muslims and other minorities who are found to be in India? Golwalkar's judgment was unambiguous. They "are either traitors or enemies to the national cause, or, to take a charitable view, idiots". There is no confusion about the fate of Muslims and other minorities. They may be allowed to "stay in the country, wholly subordinated to the

Hindu Nation, claiming nothing, deserving no privileges, far less any preferential treatment not even citizen's rights". They must be subjugated or thrown out of the country which belongs to adherents of Hindutva only. Importantly, these are not Muslims who would be excluded from nation but all women and dalits would be devoid of human rights and remain as 2nd class citizens.

It is to respond to such a fascist ideology that publishing of material like present work becomes an important and pertinent task in order to prove that Muslims have been equal partners of our common heritage of struggle and sacrifices. They have been second to none in offering sacrifices for the cause of the liberation of the country. In fact, number of Muslim Immortals who laid down their lives, sacrificed their hearth, livelihood and liberties for the country was far in excess to the proportion of their population in the country.

Hindu-Muslim divide is a modern construct and can be judged by the fact that during the First War of Independence of 1857, Hindus and Muslims fought together against the British masters. It is corroborated by the contemporary British officials who faced the wrath of the collective might of the Hindus and Muslims who took up arms to overthrow the Firangee rule. Thomas Lowe was one of the leading commanders of the British army which marched on from Aurangabad to Kanpur to suppress the 1857 Rebellion. His memoirs which were published in 1860 underlined the fact that people of all religions and regions had united to overthrow the British rule. According to him "the Rajput, the Brahmin, the Musselman [sic], and the ambitious Mahrattah [sic], they all joined together in the cause [Mutiny]..".

How many of us know that Cellular Jail of Andamans also known as Kala Paani was built by the British rulers to incarcerate the leaders 1857 Uprising, most of them Muslims. According to renowned historian, R. C. Majumdar's painstaking work on the Cellular Jail, "two important leaders of the Mutiny, well known for their moral character and high learning, lived and died in the Andamans as prisoners. These were Allama Fazli Haq Khairabadi and Maulana Liaqat Ali. Another mutineer, Mir Jafar Ali Thaneshwari, spent twenty years of penal servitude in the Andamans." According to Majumdar's findings the next class of important political prisoners sent to the Andamans consisted of the Muslim Wahabi revolutionaries (Wahabi revolt was led by anti-British Moulvies and is regarded as a milestone in the anti-colonial history of India). They also joined the 1857 Uprising in large numbers. It was here that one Wahabi convict, Sher Ali, stabbed Lord Mayo during his visit to the islands. It is really sad that Cellular Jail was not named after any of these heroes but was named after Savarkar by the NDA government headed by Atal Bihari Vajpayee. It is to be noted that V. D. Savarkar or Veer Savarkar was the person whose conviction was pardoned by the British masters after he submitted a Mercy Petition in 1913.

The present album THE IMMORTALS or CHARITHARDHULU is very significant because it presents historical facts honestly and in right perspective. It demolishes the case of prophets of disharmony and bigotry who believe in Two-nation theory and are working overtime to undo a democratic and all-inclusive India. This work also demolishes the canard against the largest minority of the country that they represent a danger to the country. This work shows that Muslims'


contribution in making this country independent is not lesser than any other section. This Album provides concrete facts to rebut conclusively the fascist propaganda against Muslims. There might have been Muslim traitors to the cause of a democratic and all-inclusive India but the same can be found in many other sections. Can the Hindutva camp name a single person who laid down his or her life for the liberation of the country?

I am honoured to write this introduction for a painstaking and masterpiece work visualized and penned by Syed Naseer Ahamed (SNA). He has done tremendous and unparalleled work in popularizing history in Andhra Pradesh by writing and narrating on historical happenings with common heritage, hitherto untold. It is difficult to understand why the mainstream establishment of historiographers has not bothered to unwrap historical facts regarding role of minorities, Dalits and women in shaping course of history which SNA chose as his passion. Interestingly, SNA studied commerce and then went on to become a legal counsel. However, to our good-luck, destiny had something more meaningful in store for him. While working as a journalist and social activist he realised that problems of religious divide and communal disharmony were playing havoc with the social fabric of society, thus thwarting peace and development of an all-inclusive society. As an honest researcher, he was quick to realize that communal disharmony was mainly the outcome of not knowing history or wrong interpretation of history.

Syed Naseer Ahamed immersed himself in search of creditable historical facts which will give a new direction and vision to tackle problem of social disunity being engineered and heightened by the religious bigots of all hues. In a significant decision, he decided to study history as a discipline which groomed him into a personality which was to change course of history narration in Andhra Pradesh. He is not only a prolific writer of history but also an orator, who in the true folk tradition of 'qissa goi' or story-telling, mesmerizes his Telugu audiences with historical facts, de-mystifying the myth that Hindus and Muslims have been at loggerhead since they came in contact with each other. He personifies a movement; one person army of historiographers who specialises in telling truth so that our present is full of love, harmony, happiness and prosperity. His greatest contribution is to counter-pose people's history which had unity, common suffering and common struggle against history of the rulers (or history written for the rulers) which had bigotry, loot, deceit and totalitarianism as essential elements.

It is heartening to note that two souls who have been source of his motivation and commitment are both women. He rightly credits his mother, Ms. Syed Beebi Jan and wife, Shaik Ramija Bhanu for support which provided him with an environment facilitating to accomplish what he wanted to do for society. I hope Syed Naseer Ahamed will continue with his path-breaking endeavor by producing works which would bring in public domain the sacrifices of Dalits and marginalized sections for the independence of India where justice will prevail. Last but not the least, I wish we had thousands of Naseers to lead us to light but unfortunately we are having only one Naseer. Let his works reach all corners of our country so that evil forces are routed with the power of pen.◆

ఆప్త వాక్యం !



ఆచార్య వకుళాభరణం రామకృష్ణ M.A., M.Phil., Ph.D
చరిత్ర విభాగం, పూర్వాధ్యక్షులు,
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

చరిత్రకారులకు ఆదర్శంగా నిలిచారు

భారతదేశం ఉపఖండంగా అభివర్ణించబడింది. భిన్న జాతులు, సంక్లిష్ట సామాజిక వ్యవస్థలో భాగంగా కులాలు, వుపకులాలు, ప్రాంతీయ ప్రత్యేకతలు-భిన్నత్వంతో, దేశం కొన్ని మతాలకు జన్మస్థలం కాగా, మరికొన్ని మతాలకు నెలవైంది. ఒక్కో మతంలో ఎన్నో శాఖలు, వుపశాఖలు. సంకీర్ణ సంస్కృతితో సంపన్నమైన దేశం, మత సహనాన్ని తన తాత్వికతలో భాగం చేసుకుంది. భిన్న మతాలకు, మత శాఖలకు చెందిన రాజ్యాలు, రాజవంశాల మధ్య యుద్ధాలు జరిగినా, అవేవి మత ప్రాతిపదికన జరగలేదన్నది చారిత్రక వాస్తవం. రాజ్య, ధనకాంక్షలతోపాటు, రాజ్యాధీశుల వ్యక్తిపరమైన కీర్తికాంక్షలే యుద్ధాలకు ముఖ్యకారణాలయ్యాయి. వీటికి మతం రంగు పులిమి, భిన్న మతాల మధ్య వైషమ్యాలను పెంచడం, ఆంగ్లేయుల వలసపాలనకు 'చట్టసమ్మతి' (Legitimacy) పొందే క్రమంలో రూపొందిన చరిత్ర రచనలో భాగంగా మొదలైంది. జేమ్స్‌మిల్ భారతదేశ చరిత్రను మతప్రాతిపదికపై విభజించడం ఒక వుదాహరణ మాత్రమే! ఆంగ్ల పాలనకు ముందున్న 'ముస్లింపాలన' (Muslim Rule) క్రూరమైనదనీ (Rule of Tyranny), మత సామరస్యం లోపించిందన్న వ్యాఖ్యలతో చరిత్రను వక్రీకరించాడు. వలస పాలనను సమర్థించుకోడాన్ని, ముందున్న 'ఆరాచక, హింసాత్మక పాలన' కంటె తమ పాలన మెరుగన్న భావం యిందులో స్ఫురించేట్లు చరిత్ర రచన సాగింది. భావజాలం పరంగా యిది చరిత్ర రచనలో వలసవాద అనుకూలతను ప్రవేశపెట్టడం కాగా, 1857 తిరుగుబాటులో వ్యక్తమైన హిందూ-ముస్లింల అపూర్వ ఐక్యత, ఆంగ్లేయులను కలవర పెట్టింది. 1857 తర్వాత ముస్లింల యెడల వలస ప్రభుత్వవిధానాల్లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ముస్లిములను అక్కున చేర్చుకొనే ప్రయత్నాలు ప్రారంభించారు. అదే కాలంలో ముస్లింలలో క్రమేపీ విద్యాధిక మధ్యతరగతి వర్గం పెంపొందడంతో, జాగృతి మొదలైంది. పెరుగుతున్న చైతన్యాన్ని తమకనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నాలు చేయడం, ప్రారంభంలో పొడచూపిన లౌకికభావాలు అలీఘడ్ ఉద్యమంలో క్రమేపీ తగ్గి, జాతీయోద్యమ ప్రధాన స్రవంతికి దూరం కావడం, తుదకు, 20 శతాబ్ది ప్రథమ దశకంలో ముస్లింలీగు సంస్థ ఏర్పడడం చకచకా జరిగిపోయాయి.

జాతీయోద్యమ కాలంలో సాగిన చరిత్ర రచన, గతాన్ని అందులోనూ ప్రాచీన యుగపు ఘనతను కీర్తించడం, మధ్యయుగాల చరిత్రను పట్టించుకోకపోవడం, లేదా మతదృష్టితో చూడ్డం జరిగింది. చరిత్ర రచనలో వచ్చిన ఈ అసమతుల్యాన్ని స్వాతంత్ర్యానంతర చరిత్రకారులు, శాస్త్రీయ, లౌకిక కథనాలతో చరిత్ర రచన చేస్తూ, యీ ధోరణిని సరిదిద్దే ప్రయత్నం చేశారు. చరిత్ర గమనంలో మతం నిర్వహించిన పాత్రను సరిగ్గా అంచనా వేయనారంభించారు. ఇందులో భాగంగా, దేశచరిత్రను సంపన్నం చేయడంలోనూ, వారి పాత్రను సరిగా అంచనా వేయడంలోనూ, ముస్లింల గూర్చి చారిత్రక ఆధారాలతో నిరూపింప ప్రయత్నించారు. ఇందులో భాగంగా అప్పట్లో వచ్చిన ముఖ్య రచన ' Communalism in the writing of Indian History '. ప్రాచీన, మధ్య, ఆధునిక యగాల చరిత్ర గూర్చి, వరుసగా రొమిలా థాపర్, హర్బన్స్ ముఖియా, బిపన్‌చంద్రలు దేశచరిత్రలో చోటు చేసుకొన్న మతతత్వాన్ని సవివరంగా విశ్లేషించారు. NCERT వారు ప్రచురించిన చరిత్ర గ్రంథాలు యిదే విధానంలో సాగి, చరిత్రలోని లౌకికత్వాన్ని వివరించగా, వాటిని నిషేధించగా, నిషేధాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించడం, నిషేధాలు ఎత్తివేయడం, ఇదంతా జరిగిపోయింది. ముఖ్యంగా జాతీయోద్యమంలో ముస్లింల పాత్రపై అనేక విశ్లేషణలొచ్చాయి. వారు చేసిన సానుకూల కృషి రికార్డు చేయబడింది.

ప్రస్తుత చిత్రపటాల గ్రంథం, 'చరితార్థులు', చరిత్ర రచన, బోధనా ప్రక్రియకు సంబంధించినది. ఈ ఆల్బమ్ రూపకర్త శ్రీ సయ్యద్ నశీర్ అహమ్మద్ ఎంతో శ్రమకోర్చి సేకరించిన 155 మంది ముస్లిం యోధుల చిత్రపటాలు, ఆయా యోధుల వివరాలు యిందులో పొందుపర్చారు. 1757 నుండి 1947 వరకూ దేశం కోసం త్యాగాలు చేసిన, ప్రాణాలర్పించిన ముస్లిం వీరులు, దేశభక్తులు, సమరయోధులు 'చరితార్థులు'లో వున్నారు. ఇవి దృశ్యమాలికలు. క్రితం NCERT, NBT లాంటి సంస్థలు యీ దిశలో కొన్నిగ్రంథాలు వెలువరించాయి. వీటి సరసన చేర్చగల ప్రామాణిక గ్రంథాన్ని మిత్రులు నశీర్ అహమ్మద్ తయారు చేసి వెలువరించడం హర్షణీయం. ప్రముఖ చిత్రకారుల సహాయంతో, పరిమిత వనరులతోనైనా, బృహత్తర కృషి చేశారు. అన్ని హంగులుండి, వనరులు పుష్కలంగా వున్న విశ్వవిద్యాలయాల్లో నేటి పరిశోధనా వ్యాసంగం చూసినప్పుడు, చరిత్ర రచనా భవిష్యత్‌పై ఆశాభంగం కలుగుతున్నది. ఇలాంటి సదుపాయాలేవీ లేకున్నా, ఎక్కడో మారుమూల చిన్న పట్టణంలో వుంటున్న ఉపశ్రేణి (Subaltern) పరిశోధకుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ ఇంతకు ముందు ఎన్నో చరిత్ర గ్రంథాలను రచించి చరిత్రకారులకు ఆదర్శంగా నిలిచారు. ఈ క్రమంలో భవిష్యత్‌లో కూడా మరింతగా తన కృషి కొనసాగించాలని మా ఆకాంక్ష.◆

హైదరాబాద్ మార్చి, 2014.



PROF.
VAKULABHARANAM
RAMAKRISHNA
M.A., M.Phil., Ph.D
Hyderabad Central
University, Hyderabad

A ROLE MODEL
TO RESEARCH SCHOLARS IN HISTORY

The Present volume THE IMMORTALS in English, CHARITHARDHULU in Telugu is a pictorial presentation of the portraits of the Muslim heroes of the Indian subcontinent who fought against British rule. This is perhaps the first of its kind being published by a Telugu historian. The battle of plassey was the beginning of the struggle between the British and the Indian patriots to protect the country from their domination.

The question to ponder about in this context is why the author had chosen to highlight the Muslim martyrs when several others of different religions and faiths laid down their lives in the cause of Indian independence. The question sounds rational but the answer lay in the historiography of Indian freedom struggle as written by some historians from the communal angle. The writings of secular historians evdeavoured to set the record straight. The Muslims right from the outbreak of the Great Revolt were an integral part of the freedom struggle.

The author felt compelled to highlight the role of Muslims in the struggle for the freedom of Inida. He is a role model to several research scholars in history and I am sure they will draw inspiration from him in the Indian freedom struggle. Mr. Syed Naseer Ahamed had been publishing historical writings focussing the role of Muslims in the Indian national movement.


Pictorial presentations of Indian freedom struggle and other popular movements have been brought out earlier by institutions such as the NCERT and NBT and some state governments such as West Bengal. The Present volume will be a valuable addition to such literature.

The author spared no efforts in making the publication comprehensive and attractive. A 'subaltern' historian hailing from a moffussil town of Guntur district of Andhrapradesh, Mr. Naseer Ahamed should be congratulated for bringing out the volume despite several limitations. He is a role model to several research scholars in history and I am sure they will draw inspiration from him. We wish him well in his future endeavours. ◆

March, 2014

Hyderabad

మనసులోని మాట !



సయ్యద్ నశీర్ అహమ్మద్,

ఉండవల్లి సెంటర్-522501,

తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

సంచారవాణి : 9440241727

'చరితార్థులు' (తెలుగు) 'ది ఇమ్మోర్టల్స్' (ఆంగ్లం) ఆల్బమ్ గత పదిహేనేండ్ల నా అన్వేషణ, శ్రమ ఫలితం. 1757 నుండి 1947 వరకు సాగిన బ్రిటిష్ వ్యతిరేకపోరాటాలలో పాల్గొన్న భారత ఉపఖండంలోని అసంఖ్యాక ముస్లిం యోధులలో నేను సమకూర్చుకోగలిగిన 155 మంది చిత్రాలు, ఫోటోలు, సమాచారం ఆధారంగా రూపొందించిన ప్రతిరూపాలు, సంక్షిప్త వివరాలు ఇందులో పొందుపర్చాను. ఈ గ్రంథంలో భారత పునర్వికాసోద్యమ నిర్మాతలలో ఒకరుగా ఖ్యాతిగాంచిన ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్), బ్రిటిష్ ప్లాంటర్లు ప్రయోగించిన విషాహారం నుండి మహాత్ముడ్ని కాపాడిన బతఖ్‌మియా అన్సారి (మోతిహరి, బీహార్) చిత్రపటాలు మాత్రం నా దృష్టికి వచ్చిన గ్రంథాలలో పేర్కొన్న వర్ణనలను బట్టి చిత్రకారుడి ద్వారా రూపకల్పన జరిగింది. అముత్సలాం (రాజస్థాన్) ఫోటో మాత్రం ఆమె చేత మహాత్మా గాంధి స్వయంగా నిరాహారదీక్ష విరమింపజేస్తున్న దృశ్యంతో లభ్యం కావడంతో, ఆ ఆంశం ప్రాధాన్యత దృష్ట్యా, ఆ ఫోటోను యథాతథంగా వాడాను.

'చరితార్థులు'లో చక్రవర్తులు, రాజులు, రాజ ప్రముఖులు, సైనిక ప్రముఖులు, సైన్యాధికారులు, సైనికులు సాహసికులైన సామాన్య ప్రజల చిత్రాలు చోటుచేసుకున్నాయి. భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న బ్రిటిష్ వలసపాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలలో పాల్గొనడాన్ని ఇందుకు ప్రధాన ప్రాతిపదిక చేసుకున్నాను. ఆ తరువాత ఇటు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడం మాత్రమే కాకుండా ఆ సమయంలో అటు ఆర్థిక-సామాజిక సంస్కరణలకు కృషిచేసిన యోధుల చిత్రపటాలతోపాటుగా భారత దేశ భౌగోళిక-సామాజిక-రాజకీయ వ్యవస్థల మీద గణనీయమైన ప్రభావాన్ని చూపిన ప్రముఖుల చిత్రపటాలను, ఆయా యోధుల జీవిత విశేషాలను ఈ ఆల్బమ్‌లో సమకూర్చాను.

ఈ చిత్రపటాలకు సంబంధించిన మూల చిత్రాలు, ఫోటోల సేకరణకు చాల శ్రమించాను. భారతదేశంలో నాకు తెలిసిన, తెలియని మిత్రులు, అంతర్జాలం ద్వారా పరిచయం అయిన మిత్రులు కూడా నా ప్రయత్నాలకు చేయూతనిచ్చారు. స్వయంగా స్వాతంత్ర్య సమరయోధుల నుండి, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకుల నుండి, గ్రంథాలు, గ్రంథాలయాల నుండి చిత్రాలను రాబట్టాను. ఈ విధంగా సేకరించిన చిత్రాలు, ఫోటోలన్నీ నాణ్యతపరంగా సరిగ్గా లేవు. ఇవి చాలా కాలం నాటివి కావడం, పత్రికల నుండి ఇంటర్‌నెట్ నుండి సేకరించడం వలన వాటి సాంకేతిక లోపాల వలన స్పష్టత కరువయ్యింది. స్పష్టత లోపించిన చిత్రాలను ప్రచురించడం వలన ప్రయోజనం శూన్యం అన్పించింది. మరి 'చరితార్థులు' రూపొందించడం ఎలాగన్నది నాకు అర్థం కాలేదు.

ఆ సమయంలో కవిమిత్రులు షేక్ కరీముల్లా (వినుకొండ) పరిచయం చేసిన ప్రముఖ చిత్రకారులు శ్రీ వజ్రగిరి జెస్టిస్ (వినుకొండ) నా సమస్యకు సమాధానమయ్యారు. నా సూచనల మేరకు ఆయన చిత్రించిన చిత్రాలను నా ఇతర గ్రంథాలలో ప్రచురించినప్పుడు చరిత్రకారులు, సమకాలీన చిత్రకారులు, ముఖ్యంగా పాఠకులు వాటిని చూసి అద్భుతంగా ఉన్నాయన్నారు. ఆ వ్యాఖ్యానాలు 'చరితార్థులు' పేరిట స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల గ్రంథాన్ని (ఆల్బమ్) రూపకల్పన చేయడానికి మార్గం సుగమం చేశాయి. ఈ విషయమై శ్రీ జెస్టిస్‌తో చర్చించినప్పుడు నాకు సహకరించడానికి సంసిద్ధతను వ్యక్తంచేశారు.

ఆరంభంలో 50 చిత్రాలతో 'చరితార్థులు' తేదలిచాను. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విస్తృతంగా సాగించిన అన్వేషణ-అధ్యయనం సందర్భంగా మరెన్నో చిత్రాలు, ఫోటోలు నా దృష్టికి రావడంతో వాటన్నిటిని సేకరించుకుని 'చరితార్థులు' తుది

మెరుగులు దిద్దుకుని ప్రింటింగ్‌కు వెళ్ళేంత వరకు సమకూర్చుకోగలిగినన్ని చిత్రాలతో ఆల్బమ్ రూపొందించ దలిచాను. ఆ నిర్ణయంతో నా అన్వేషణను మరింత ఉధృతం చేశాను. ఈ క్రమంలో నాకు పలువురు సహకరించారు. పలు గ్రంథాలు, ప్రముఖ గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అంతర్జాలం ద్వారా నా ప్రయత్నాల గురించి తెలుసుకున్న మిత్రులు తమ దృష్టికి వచ్చిన చిత్రాలు వాటి వివరాలు నాకు అందించారు. అంతర్జాలంలో ప్రముఖుల చిత్రాలు, ఫోటోలతో ఏర్పాటు చేసిన బ్లాగులు, వెబ్‌సైట్లు నాకు ఎంతగానో ఉపకరించాయి. ఈ క్రమంలో ప్రభుత్వాలు ప్రకటించిన 'స్టాంపులు' కూడా ఉపయోగపడ్డాయి. ఈ చిత్రాలు, ఫోటోలను 2005 నుండి 2014 ఫిబ్రవరి వరకు మిత్రులు శ్రీ జెస్టిస్ చిత్రాలుగా మలచి నాకు అందజేశారు. శ్రీ జెస్టిస్ తోడ్పాటుకు ప్రతిఫలంగా నేను ఆయనకు అందించిన 'ఆర్థికత' ఆయన నాకు అందించిన చిత్రపటాలతో పొల్చితే అది ఏమాత్రం సరితూగదు. 'ఒక మంచి పనికి తోడ్పాటు అందించడం నాకూ ఆనందాయకం' అంటూ శ్రీ వజ్రగిరి జెస్టిస్ సహకరించిన కారణంగా 155 చిత్రాలతో 'చరితార్థులు' ఆల్బమ్ పూర్తి చేయగలిగాను.

చరితార్థుల్లోని 155 మంది యోధుల వివరాలను తొలుత తెలుగుతోపాటుగా హిందీ, ఆంగ్లభాషల్లో ఇవ్వాలనుకున్నాను. నాకున్న ఆర్థిక, సంస్థాగత పరిమితుల మూలంగా ఆ ప్రయత్నానికి స్వస్తి పలికి తెలుగు-ఆంగ్లం వరకు సరిపెట్టాను. ఈ ఆల్బమ్ లోని ప్రతి చిత్రానికి రూపొందించిన సంక్షిప్త తెలుగు సమాచారాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో నా నరసరావుపేట నేస్తం శ్రీ భువనగిరి వెంకట కృష్ణ పూర్ణానందం (ఆంగ్లోపాధ్యాయులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, గుంటూరు), 'ఈనాడు' పాత్రికేయమిత్రుడు శ్రీ నండూరి సుబ్బారావు (హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా), ప్రముఖ న్యాయవాది శ్రీ యంగల కోటేశ్వరరావు (YK) (గుంటూరు), జనాబ్ అబ్దుల్ సత్తార్ ఖాన్ ఐ.పి.యస్ (విజయవాడ, కృష్ణా జిల్లా), జనాబ్ షేక్ మహబూబ్ బాషా (అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర విభాగం, బి.బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ యూనివర్శిటీ, లక్నో, ఉత్తరప్రదేశ్) తదితరులు ఎంతగానో సహాయపడ్డారు.

'చరితార్థులు' ఆల్బమ్ లోని సమాచారాన్ని పూర్తిగా చదివి ఆంగ్ల భాషాపరంగా మాత్రమే కాకుండా, చారిత్రక విషయాల పరంగా కూడా ఉపయుక్తమగు తీరులో తగిన సలహాలిచ్చి, అవసరమైన మార్పులు చేర్పులు సూచించిన శ్రీ కొత్తపల్లి రవిబాబు (విశ్రాంత ప్రధానాచార్యులు, శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నగరం, గుంటూరు జిల్లా) శ్రీమతి నుస్రత్ బియబానో (విశ్రాంత ఉర్దూ-ఆంగ్ల అధ్యాపకురాలు, హైదరాబాద్), ప్రొఫెసర్ అబ్దుల్ నూర్‌బాషా (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు), జనాబ్ నూర్‌బాషా రహంతుల్లా (ప్రముఖ రచయిత, డిప్యూటి కలక్టర్, ఉడా, విజయవాడ) ల తోడ్పాటు మరువలేనిది.

ఈ ఆల్బమ్ 'చరితార్థులు' కోసం 'పరిచయవాక్యం' రాసివ్వమని కోరగానే ఎంతో సంతోషంగా అంగీకరించిన బహుగ్రంథ రచయిత, నా గ్రంథ రచనా కార్యక్రమానికి తొలుత నుండి అవసరమగు సమాచారం, చిత్రాలు-ఫోటోలు అందిస్తూ సహకరిస్తున్న సన్మిత్రులు, ప్రొఫెసర్ షంసుల్ ఇస్లాం (ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ), నా చరిత్ర గ్రంథాలను ఆమూలాగ్రం చదువుతూ తగిన సలహాలతో నన్ను ప్రోత్సహిస్తూన్న పెద్దలు, ప్రముఖ చరిత్రకారులు ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణ (పూర్వాధ్యక్షులు చరిత్రశాఖ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్) నేను అడిగినంతనే 'ఆప్త వాక్యం' రాసిచ్చినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ 'చరితార్థులు' రూపకల్పనకు నడుంకట్టినప్పటి నుండి ఇది పూర్తిస్థాయిలో ప్రచురితం అయ్యేంత వరకు ఈ ప్రాజెక్టును తమ ప్రాజెక్టుగా భావించి నాకు హార్థిక-ఆర్థిక సహకారం అందజేయడంలో సహకరించిన నా హితైషులు జనాబ్ షేక్ బాషా మొహిద్దీన్ (వెంకటరంగాపురం, కొండాపురం మండలం, నెల్లూరు జిల్లా), జనాబ్ షేక్ నశీం (బాపట్ల, గుంటూరు జిల్లా), జనాబ్ సయ్యద్ మహబూబ్ బాషా (యస్.యం.బాషా), జనాబ్ సయ్యద్ సద్దాం బాషా (అనంతపురం, అనంతపురం జిల్లా), జనాబ్ షేక్ ఖాజావలి (గుంటూరు, గుంటూరు జిల్లా), జనాబ్ షేక్ మస్తాన్ వలి, జనాబ్ కె.యస్.ఫర్హతుల్లా (కడప, కడప జిల్లా), జనాబ్ మౌలానా మునీర్ అహమ్మద్ ఉమ్రి (విజయవాడ, కృష్ణా జిల్లా), జనాబ్ మౌలానా మహమ్మద్ షంషీర్ (మంగళగిరి, గుంటూరు జిల్లా), షేక్ రజాఖ్ (స్టాఫ్ రిపోర్టర్, ఆంధ్రజ్యోతి, బెంగళూరు), జనాబ్ సమీవుల్లా ఖాన్ (హైదరాబాద్) తదితరులకు నా మప్పిదాలు.

చరిత్ర రచన పరంగా నా ప్రతి ప్రయత్నాన్ని ఆది నుంచి ప్రోత్సహిస్తూ వచ్చిన మా అమ్మ స్వర్గీయ సయ్యద్ బీబి జాన్ (1936-2008), నాకు అన్ని విధాల ప్రేరణ-స్ఫూర్తిని ఇవ్వడం మాత్రమే కాకుండా నా కృషికి తన క్రియాశీలక సహకారాన్ని అందిస్తున్న నా జీవిత భాగస్వామి షేక్ రమీజా బాను, అనునిత్యం నాకు మద్దతును ప్రకటిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న మా మామయ్య షేక్ పీర్ అహమ్మద్ (ఛైర్మన్, ఆజాద్ హౌస్

ఆఫ్ పబ్లికేషన్స్, హైదరాబాద్), నా ఆలోచనలకు-ఆచరణకు తొలినుండి నైతిక మద్దతు పలుకుతున్న నా కుమార్తె-అల్లుడు సయ్యద్ జాస్మిన్ అహమ్మద్, డాక్టర్ యస్.యం తల్మీజుద్దీన్ (ఉలవపాడు, ప్రకాశం జిల్లా) గార్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

భారత దేశంలోని 'విభిన్న సాంఘిక జనసముదాయాల మధ్య సంయమనం, సమన్వయం, సామరస్యం సాధించాలనుకున్న శక్తులు లేక వ్యక్తులు సకారాత్మక ధోరణిలో కృషి సాగించటం వాంఛనీయం. చరిత్రలోని వాస్తవికతను, వాస్తవాలను ప్రజల ముందుకు తెచ్చి మన ఉమ్మడి కృషి, త్యాగాలలో ఆయా సాంఘిక జన సముదాయాల పాత్రను చారిత్రక ఆధారాలతో సహా సవివరంగా, ప్రజా బాహుళ్యానికి వెల్లడి చేయడం అభిలషణీయమైన చరిత్ర రచనా విధానం. చరిత్రలోని వాస్తవాలను ఎరిగి, త్యాగమయ పోరాటాలలో సాటి జనసమూహాల భాగస్వామ్యాన్ని, బహుముఖ పాత్రను తెలుసుకున్న సమకాలీన సమాజంలోని వివిధ సాంఘిక జనసముదాయాల్లో చక్కని సదవగాహన-సద్భావన వృద్ధిచెందుతుంది. అటువంటి ప్రయత్నాల ఫలితంగా సమాజాన్ని అశాంతికి గురిచేసే ఘర్షణ వైఖరి స్థానంలో సామరస్యం- సౌభ్రాతృత్వం -శాంతియుత వాతావరణం మరింతగా పరిఢవిల్లుతుంది'. అటువంటి శాంతియుత-సామరస్య వాతావరణంలో మాత్రమే ఏ ప్రాంతమైనా మరే దేశమైనా ప్రగతి పథాన సాగుతుంది. ఈ ఆలోచనా ధోరణితో, నా భారతదేశం ప్రగతి పథాన ముందుకు సాగాలని నా ఆకాంక్ష. ఆ ఆకాంక్షను సకారాత్మం గావించేందుకు నాకున్న పరిమితులు-పరిధుల మేరకు చరిత్ర రచనా వ్యాసంగాన్ని చేపట్టాను.

బ్రిటిష్ వలసపాలకుల నుండి మన జాతి జనుల విముక్తి కోసం ఆనాడు అన్ని సాంఘిక జన సముదాయాలు, ఎటువంటి తారతమ్యాలు లేకుండా, తమ వంతు త్యాగాలు చేశారన్న వాస్తవం పట్ల ఎరుక, ఈ నాటి విభిన్న సాంఘిక జన సముదాయాల మధ్య సదవగాహన మరింత పెంచగలదన్న విశ్వాసంలోనే నేను చరిత్ర పుస్తకాలు రాయడం ఆరంభించాను. ఆనాడు సకల సాంఘిక జన సముదాయాలు భుజం భుజం కలిపి కదం తొక్కుతూ, ఉమ్మడి శత్రువు మీద సమరాన్ని సాగించారన్న సమాచారం ఈనాటి భిన్న సాంఘిక జన సముదాయాల మధ్యన సద్భావన, సదవగాహన, సహిష్ణుత, పరస్పర నమ్మకం, గౌరవభావాలను మరింతగా పెంచుతుంది. అపనమ్మకం, అనైక్యత తొలిగిపోవడానికి దోహదపడుతుంది. ఆ కారణంగా సమకాలీన సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం వెల్లివిరుస్తాయి. అటువంటి సదవగాహన మన ప్రియతమ భారతావని లోని ప్రజలెల్లరకు 'చరితార్థులు' కలిగించగలదని ఆకాంక్షిస్తున్నాను.

ఆ ఆకాంక్షతో 1999 నుండి సాగుతున్న నా రచనలకు ఇటు పాఠకుల నుండి అటు చరిత్ర పండితుల నుండి ఆదరణ, ఆశీస్సులు లభించడంతో నా ప్రయత్నాలను మరింత విస్తృతపర్చి వరుసగా పది గ్రంథాలను రాసి ప్రచురించాను. ఈ గ్రంథాలన్నీ పునర్మూల్యాంకనం చేయబడి, తిరగ రాయబడి, పలుమార్లు పునర్ముద్రణ నోచుకున్నాయి. ఈ పది గ్రంథాల 'పిడియఫ్' ఫైళ్ళను ప్రత్యేకంగా తయారు చేసి వాటిని 'కోరిన' మిత్రులందరికి గత మూడు సంవత్సరాలుగా ఉచితంగా అందజేస్తున్నాను. ఈ విధంగా ఇప్పటి వరకు దేశవిదేశాల్లో నివశిస్తున్న సుమారు 3000 మంది పాఠకులకు అంతర్జాలం ద్వారా అందజేశాను. ఈ మేరకు నా రచనలను స్వాగతిస్తూ, ఆదరిస్తున్న తెలుగు పాఠక మహోదయులకు, ఆశీస్సులందిస్తున్న చరిత్ర పండితులకు నా హృదయపూర్వ కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను.

ఈ ఆల్బమ్‌కు ఆకర్షణీయమైన చక్కటి ముఖపత్రాన్ని రూపొందించి ఇచ్చిన నా మిత్రులు ప్రముఖ చిత్రకారులు జనాబ్ షేక్ అబ్దుల్లా (విజయవాడ), ఈ ఆల్బమ్ ముసాయిదా కాపీ తయారు చేయడానికి తగు మార్పులు చేర్పులు చేసి, తగిన విధంగా సెట్టింగ్ చేసిచ్చిన నా మిత్రులు శ్రీ నలబోతుల జయరాజు (జయదీప్తి గ్రాఫిక్స్, వినుకొండ) లకు, అందంగా ప్రచురించి ఇచ్చిన స్వామి ప్రింటర్స్ (విజయవాడ) వారికి నా ధన్యవాదాలు.

నా రచనా వ్యాసంగంలో మొదటి నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా దోహదపడిన మిత్రులు, పెద్దలు ఎందరో ఉన్నారు. ఆ కారణంగా ప్రస్తుత 'చరితార్థులు' గాని నా ఇతర రచనలు గాని నా 'వ్యష్టి' కృషి ఫలితం ఏమాత్రం కాదని ఇది 'సమష్టి' కృషి ప్రతిరూపమని విన్నవించుకుంటున్నా. నా ప్రయత్నాలలో నా వెంట ఉన్న ప్రతి ఒక్కరికి, నాకు సహకరిస్తున్న సహచరులకు ప్రత్యేకంగా హృదయపూర్వక వందనాలు తెలుపుకుంటున్నాను. ఏ రచనకైనా పాఠకులే సరైన అంతిమ తీర్పరులన్న దృఢ విశ్వాసంతో 'చరితార్థులు' ఆల్బమ్‌కు పాఠకుల నుండి ఆదరణ, ఆశీస్సులను ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో 'చరితార్థులు' ఆల్బమ్‌ను మరింతగా మెరుగుపర్చడానికి పాఠకులు, పండిత పెద్దల నుండి సలహాలు సూచనలను సవినయంగా ఆహ్వానిస్తున్నాను. ◆



SYED
NASEER
AHAMED

3-506, APNAGHAR,
UNDAVALLI CENTER
TADEPALLY
MANDALAM,
GUNTUR DIST.,
ANDHRAPRADESH,
5222501.

A WORD FROM MY HEART...

The Album,‘ The Immortals’ in English or ‘Charithardhulu’ in Telugu is the result of fifteen years of search, research and labour. It is an Album of 155 portraits with brief biographical sketches of the Muslim heroes who participated in the anti British struggles in the Indian subcontinent from 1757 to 1947. While most of the portraits have been sketched on the basis of the pictures and photos I was able to procure, those of Mulla Abdul Qhayyum Khan (Hyderabad) and Bathaq Mia Ansari (Motihari, Bihar) have been drawn based upon the description available in the books and articles I referred. In case of Amatussalam (Rajasthan), I used the original photo keeping in view the significance of the scene in which Mahathama Gandhi himself is seen offering her fruit juice to make her ‘break the fast’ she had undertaken to stop the communal violence at Noakhali.

The portraits of emperors, kings, nobles, commanders, freedom lovers, leaders of various organistions and courageous common people who fought vehemently against the British colonial rulers for the liberation of their mother India from the yoke of British, have found place in ‘The Immortals’. Portraits of some others who strove hard for economic and social reforms besides taking active part in the struggle for the freedom of India have also been included as well as those who had left their impact on the geographical-social-political horizon of Indian subcontinent.

I have taken pains both mental and physical to procure the original pictures and photos for this album. Apart from my friends in India, those in other countries too came forward and extended their helping hand in this endeavour. I collected some of the pictures from books, libraries, freedom fighters and descendents of freedom fighters. Pictures and photos collected in this manner were very old and, in technical sense, are not good. Those collected from internet technically lacked clarity. I felt it would be useless to publish such pictures and photos in the album. Thus a problem cropped up.

Then came the solution to my problem in the form of Mr.Vajaragiri Justice (Vinuknoda, Guntur Dist, AP), a noted artist, who was introduced to me by my poet friend Mr. Shaik Karimulla of Vinukonda. At that time, my family was residing in Vinukonda. On my request and according to my suggestions, Mr. Justice sketched some pictures and photos, which I used in my earlier books written exclusively on ‘the role of Muslims in the struggle for the independence of India’. I received encouraging words of appreciation from historians and artists and of course more from readers. It paved the way in giving the present shape to the album ‘The Immortals’ or ‘Charithardhulu’. When I had a discussion about this project with Mr. Justice, he readily agreed with pleasure to undertake sketching of pictures and photos.

Initially, I wanted to bring out 'The Immortals' with 50 portraits only. During my search for the photos and pictures of freedom fighters, I came across many more. Hence I decided to continue my pursuit and bring out the album containing as many pictures as I could procure by the time it would go for printing. I intensified my search with this decision. Some persons extended their cooperation to me by sending books while famous libraries provided useful inputs. My friends who came to know about my project sent to me some pictures and details of freedom fighters which they were able to find out through internet. Different blogs, websites and postal stamps published by different countries also provided useful material to me to a great extent.

Mr. Vajragiri Justice sketched the portraits on the basis of the pictures and photographs I collected from different sources from 2005 to Feb, 2014. The remuneration I paid to Mr. Justice in consideration of the portraits he sketched for the 'The Immortals' is insignificant, when compared with the quality of the portraits. With his friendly cooperation, which he said, it was his pleasure to be associated with a good work. I was, at last, able to complete 'The Immortals' with one hundred and fifty five portraits in all.

At the beginning, I wished to provide the life sketches of the 155 portraits found in this album in Hindi besides Telugu and English. But my financial constraints forced me to confine it to Telugu and English only. My dear friend Mr. BVK Purnanandam (Lecturer in English, Government Junior College for Girls, Guntur, Guntur Dist.), my Journalist friend Mr. Nanduri Subba Rao (Hanuman Junction, Krishna Dist.), my well wishers Mr. Yangala Koteswararao (YK) (Senior Advocate, Guntur), Mr. Abdul Sattar Khan IPS (Vijayawada, Krishan Dist.), Mr. Shaik Mahboob Basha (Assistant Professor, Department of History, Babasaheb Bhimrao Ambedkar Central University, Lucknow, UP), helped me to a very great extent in translating the brief information of each freedom fighter from Telugu to English. I thank them all from the depth of my heart.

The help rendered by Mr. Kottapalli Ravi Babu (Principal (Retd.) Sri Velagapudi Ramkrishna Memorial Govt. Degree College, Nagaram, Guntur Dist.), Mrs. Nusrath Biyabano (English Lecturer (Retd.) Hyderabad), Prof. Abdul Noor Basha (Achraya Nagarjuna University, Guntur, Guntur Dist.), Mr. Noorbasha Rahamthulla (Deputy Collector, UDA, Vijayawada, Krishan Dist.) in giving a thorough reading of the information in the album and in making some suggestions for its improvement. Their cooperation and contribution are invaluable and unforgettable.

I express my deep sense of gratitude to my good friend and prolific writer, Historian Prof. Shamsul Islam (Delhi University, Delhi), who has been a source of inspiration to me ever since I started writing books in history. I got a good deal of information and pictures from him. When I requested him to write an introductory note to 'The Immortals', he gladly accepted. My sincere heartfelt thanks to my well wisher, a renowned historian Prof. Vakulabharanam Ramakrishna (Hyderabad Central University, Hyderabad), who has been going through my writings thoroughly and encouraging me with his valuable suggestions and advice, is kind enough to write a friendly note to 'The Immortals'.

I am greatly indebted to my well wishers Mr. Shaik Basha Mohiunddin (Venkatarangapuram Village, Kondapuram Mandal, Nellore Dist.), Mr. Shaik Naseem (Bapatla, Guntur Dist.), Mr. Syed Mehaboob Basha (S.M Basha), Mr. Syed Saddam Basha (Ananthapur, Ananthapur Dist.), Mr. Shaik Khaja Vali (Guntur, Guntur Dist.), Mr. Shaik Mastan Vali, Mr KS Farhathullah (Kadapa, YSR Dist.), Moulana Muneer Ahamed Umri (Vijayawada, Krishna Dist.) Moulana Md. Shamsheer (Mangalagiri, Guntur Dist), Mr. Shaik Razaaq (Staff Reporter, Andhrajoythy Telugu Daily, Bangalore, Karnataka), Mr. Sameevulla Khan (GMR Airport, Hyderabad) who extended their active cooperation from the beginning till the publication of 'The Immortals' in a full-fledged manner.

Last but not the least, I express my profound gratitude to my Late Mother Mrs. Syed Beebi jan (1936-2008), who encouraged me to render service to the society by all means and to the best of my

capacity and who helped me in my every endeavour; and to my life partner Mrs. Shaik Ramija Bhanu who has been encouraging me by extending her unstinted cooperation and support in all aspects of my writing books on history; to my maternal uncle and father-in-law Mr. Shaik Peer Ahamed (Chairman, Azad House of Publications, Hyderabad), to my daughter Mrs. Syed Jasmine Ahamed and my Son-in-law Dr. S.M. Talmeezuddin (Ulavapadu, Prakasam Dist.) for their affectionate moral support in all my endeavours.

Now a word about my aim of writing books on history. ‘‘Any positive effort made to achieve tolerance, coordination and harmony among diverse communities of our India is desirable. To enlighten the people of the reality and facts of history by revealing to them the share of each community in the common efforts and sacrifices in detail and with all evidences is a commendable way of writing history. When the diverse communities in the contemporary society come to know about the share and role of fellow communities in the saga of fighting for freedom of the country replete with sacrifices, they develop a better understanding, mutual trust and respect among themselves. As a result of such sincere attempts, an atmosphere of harmony, brotherhood and peace prevail in place of confrontation and social unrest’’. It is in such a peaceful and harmonious atmosphere can any country or region move ahead on the path of progress and prosperity. It is my dream to see my dear India progress in this way. To realise that dream of mine, I started writing on history from 1999 ‘on the role of Muslims in the struggle for the freedom of India’ with in my limitations and boundaries.

And I started writing books on history with the firm belief that an awareness of the truth that every community in this country, irrespective of its hue and size, had its share of sacrifices in setting the nation free from the yoke of British colonial rule will certainly help create among the different communities of India a better understanding of each other. The knowledge that all the communities marched ahead shoulder to shoulder in the fight against a common enemy would help and develop not only better understanding among diverse communities, but build and strengthen mutual trust, respect and dispel distrust, disharmony and disunity. And further it ushers in an atmosphere of peace, harmony and fraternity in the contemporary society. I hope the present album ‘The Immortals’ or ‘Charithardhulu’ would help in creating that type of positive and good awareness among people of our beloved country India.

Encouraged by the patronage and blessings I received from the scholars and readers for my writings on the role of Muslims in the struggle for the freedom of India, I intensified my efforts further and wrote a total of 10 books and published them since 1999. All those books have been re-edited, re-written and re-printed several times. I have been sending the pdf files of these books free of cost to those friends who requested for them, for the past three years. In this way I have mailed these files through internet on request to about three thousand readers across the nation and the world. I convey my sincere gratitude to all the Telugu readers who have been welcoming my books and history scholars who have been blessing.

My special thanks to noted artist, my friend Mr. Shaik Abdullah (Vijayawada) for the beautiful and attractive cover for the Album he designed; to my friend Mr. Nalabothula Jayaraj (Jayadeepthi Graphics, Vinukonda) who helped me in making necessary changes in page setting and in the preparation of a few draft copies of the ‘The Immortals’ or ‘Charithardhulu’ to show to my friends and elders for their suggestions before going to final print and to the owner of M/s. Swamy press, Vijayawada for printing the album so elegantly.

Hence, I cannot claim that the present ‘The Immortals’ or my earlier writings are the products of individual effort, but the products of collective efforts. Hence I convey my thanks to all those who have been with me all along extending their cooperation. With the firm belief that readers are the best persons to judge the writings of any author, I seek their patronage and humbly invite their suggestions for improvement of this album ‘THE IMMORTALS’ or ‘CHARITHARDHULU’.◆

చిత్రపటాల పట్టిక
LIST OF PORTRAITS

S.No	NAMES		Page No.
001.	బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా	Siraj-ud-Doula, Nawab of Bengal	31
002.	మీర్ ఖాశిం అలీ ఖాన్	Meer Khasim Ali Khan	33
003.	హైదర్ అలీ	Hyder Ali	35
004.	టీపూ సుల్తాన్	Tipu Sultan	37
005.	సయ్యద్ మీర్ నిసార్ అలీ	Syed Mir Nisar Ali	39
006.	హజి షరియతుల్లా	Haji Shariathulla	41
007.	కర్నూలు నవాబ్ గులాం రసూల్ ఖాన్	Ghulam Rasool Khan, Nawab of Kurnool	43
008.	మౌలానా పీర్ అలీ ఖాన్	Moulana Peer Ali Khan	45
009.	మౌల్వీ అహ్మదుల్లా షాహ్ ఫైజాబాది	Moulvi Ahamadulla Shah Fyzabadi	47
010.	షేక్ బిఖారి సాహెబ్	Shaik Bikhari Saheb	49
011.	అజీముల్లా ఖాన్	Azimullah Khan	51
012.	ముహమ్మద్ భక్త్ ఖాన్	Muhammad Bakht Khan	53
013.	ఖాన్ బహదూర్ ఖాన్	Khan Bahadur Khan	55
014.	బహదూర్ షాహ్ జఫర్	Bahadur Shah Zafar	57
015.	ముహమ్మద్ షేర్ అలీ	Mohammad Sher Ali	59
016.	బేగం హజరత్ మహల్	Begum Hazarat Mahal	61
017.	మౌల్వీ సయ్యద్ అల్లావుద్దీన్	Moulvi Syed Allavuddin	63
018.	మౌల్వీ లియాఖత్ అలీ ఖాన్	Moulvi Liaquth Ali Khan	65
019.	మీర్జా బిర్జీస్ ఖదీర్ బహదూర్	Mirza Birjis Khadir Bahadur	67
020.	రహ్మతుల్లా ముహమ్మద్ సయాని	Rahamatullah Mohammad Sayani	69
021.	జస్టిస్ బద్రుద్దీన్ తయబ్ జీ	Justice Badruddin Tyabji	71
022.	ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఖాన్	Mulla Abdul Qayyum Khan	73
023.	నవాబ్ మొహ్సిన్-ఉల్-ముల్క్	Nawab Mohsin-ul-Mulk	75
024.	నవాబ్ సర్ ఖాజా సలీముల్లా బహదుర్	Nawab Sir Saleemullah Bahadur	77
025.	నవాబ్ వఖార్-ఉల్-ముల్క్	Nawab Waqar-ul-Mulk	79
026.	మౌల్వీ అబ్దుల్ రసూల్	Moulvi Abdul Rasool	81
027.	నవాబ్ సయ్యద్ ముహమ్ముద్	Nawab Syed Muhammed	83
028.	మౌల్వీ అలీ ముస్సలియార్	Moulvi Ali Mussaliar	85
029.	ఆబాది బానొ బేగం	Abadi Bano Begum	87
030	మొహమ్మద్ ఉమర్ సోహాని	Mohammad Umar Sobhani	89
031.	హకీం అజ్మల్ ఖాన్	Hakim Ajmal Khan	91
032.	అష్ఫాఖుల్లా ఖాన్	Ashfhaqulla Khan	93
033.	మౌల్వీ హఫిజ్ ముహమ్మద్ బర్కతుల్లా భొపాలి	Moulvi Muhammed Hafiz Barkathulla Bhopali	95

S.No	NAMES		Page No.
034.	సయ్యద్ అమీర్ అలీ	Syed Ameer Ali	97
035.	మౌలానా మజహరుల్ హఖ్	Moulana Muzaharul Haque	99
036.	మౌలానా మొహమ్మద్ అలీ జౌహర్	Moulana Mohammed Ali Jowhar	101
037.	ఇమాం సాహెబ్ అబ్దుల్ ఖాదిర్ బవాజిర్	Imam Saheb Abdul Qadir Bawazir	103
038.	సయ్యద్ అలీ ఇమామ్	Syed Ali Imam	105
039.	సర్ మియాన్ మొహ్మద్ షఫి	Sir Mian Mohammad Shafi	107
040	'ఖిలాఫత్‌వాలే' హాజి ఉస్మాన్ సేఠ్	'Khilafathwale' Haji Usman Sait	109
041.	సయ్యద్ హసన్ ఇమామ్	Syed Hassan Imam	111
042.	తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి	Tasadduq Ahmed Khan Sherwani	113
043.	జస్టిస్ అబ్బాస్ తయబ్ జీ	Justice Abbas Tayabji	115
044.	డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి	Dr. Muqtar Ahmed Ansari	117
045.	బేగం నిషాతున్నిసా మోహాని	Begum Nishatunnisa Mohani,	119
046.	నవాబ్ సాహిబ్‌జాదా అబ్దుల్ ఖయ్యూం ఖాన్	Nawab Sahibzada Abdul Qayyum Khan	121
047.	సయ్యద్ బద్రుల్ హసన్	Syed Badrul Hassan	123
048.	అల్లామా మొహమ్మద్ ఇక్బాల్	Allama Mohammed Iqbal	125
049.	మౌలానా షౌకత్ అలీ	Moulana Shaukat Ali	127
050.	ముహమ్మద్ యూకూబ్ హసన్ సేట్	Muhammad Yaqub Hassan Seth	129
051.	హజి అబ్దుల్లా హరూన్ సేట్	Haji Abullah Haroon Seth	131
052.	అల్లాహ్ బక్ష్ సుంర్రో	Allah Baksh Sumro	133
053.	మొహమ్మద్ అబ్దుల్ ఖాదిర్	Mohammad Abdul Qadir	135
054.	మౌలానా ఉబైదుల్లా సింధీ	Moulana Obaidullah Sindhi	137
055.	డాక్టర్ ఉమర్ అలీషా	Dr Umar Ali Shah	139
056.	మొహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ సాహెబ్	Mohammad Abdul Rehaman Saheb	141
057.	ప్రొఫెసర్ అబ్దుల్ బారి	Prof. Abdul Bari	143
058.	మొహమ్మద్ అలీ జిన్నా	Mohammad Ali Jinnah	145
059.	గులాం హుస్సేన్ హిదాయతుల్లాహ్	Ghulam Hussain Hidayathullah	147
060.	మొహమ్మద్ ఇస్మాయిల్	Mohammed Ismail	149
061.	షోయాబుల్లా ఖాన్	Shoyabullah Khan	151
062.	మౌలానా షఫి దావూది	Moulana Shafi Dawoodi	153
063.	యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ	Yousuf Jafar Mehar Ali,	155
064.	మౌలానా హస్రత్ మోహాని	Moulana Hasrat Mohani	157
065.	ముఫ్తి కిఫాయతుల్లా	Mufti Kifayatullah,	159
066.	మాలిక్ మొహమ్మద్ యూనుస్	Malik Mohammed Yunus	161
067.	మొహమ్మద్ ఆసిఫ్ అలీ	Mohammad Asif Ali	163
068.	రఫి అహ్మద్ కిద్వాయ్	Rafi Ahamed Kidwai	165
069.	మౌలానా జఫర్ అలీ ఖాన్	Moulana Zafar Khan	167
070.	మౌలానా హబీబుర్రహ్మాన్ లుధియాన్వి	Habib-ur-Rehman Ludhianvi	169
071.	బతఖ్ మియా అన్సారి	Bataq Mia Ansari	171
072.	ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్	Agha Sultan Mohammad Shah	173
073.	మౌలానా హుసేన్ అహ్మద్ మదని	Moulana Hassan Ahmed Madani	175
074.	డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ ఖాన్	Dr. Khan Abdul Jabbar Khan	177

S.No	NAMES		Page No.
075.	నవాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్	Nawab Mohammad Ismail Khan	179
076.	మౌలానా అబుల్ కలాం ఆజాద్	Moulana Abul Kalam Azad	181
077.	మౌలానా సయీద్ అహమ్మద్	Moulana Saeed Ahmed	183
078.	సయ్యద్ హసన్ నాసిర్	Syed Nasir Hassan	185
079.	సయ్యద్ అతావుల్లా షా బుఖారి	Syed Ataullah Shah Bukhari	187
080.	మౌలానా అబ్దుల్ ఖాశిం ఫజ్లుల్ హఖ్	Moulana Abdul Khasim Fazal-ul-Haq	189
081.	అబ్దుల్ మజీద్ ఖ్వాజా	Abdul Majid Khwaja	191
082.	మౌలానా అలీ అహమ్మద్ లాహోరి	Moulana Ahmed Ali Lahori	193
083.	డాక్టర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్	Dr. Kunwar Mohammad Ashraf	195
084.	హుసేన్ షహీద్ సుహ్రవర్ది	Hussain Shaheed Suhrawardy	197
085.	డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ	Dr. Saifuddin Kichloo	199
086.	అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి	Allama Inayatullah Khan Mashriqi	201
087.	డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి	Dr. Magfoor Ahamed Ajazi	203
088.	సయ్యద్ షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని	Syed Shah Mohiuddin Khadri Biyabani	205
089.	మౌలానా మంజూర్ అహ్సన్ ఎజాజి	Moulana Manzoor Ahsan Ajazi	207
090.	డాక్టర్ జాకీర్ హుస్సేన్	Dr. Zakir Hussain	209
091.	డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్	Dr. Maqdoom Mohiuddin	211
092.	షేక్ గాలిబ్ సాహెబ్	Shaik Ghalib Saheb	213
093.	సయ్యద్ ఫక్రుల్ హాజియా హసన్	Syed Fakhrul Hajiya Hassan	215
094.	డాక్టర్ సయ్యద్ మెహమూద్	Dr. Syed Mehmood	217
095.	ముఫ్తి ముహమ్మద్ నయీమ్ లుధియాన్వి	Mufthi Muhammad Naeem Ludhiyanvi	219
096.	మొహమ్మద్ ఇస్మాయిల్	Mohammad Ismail,	221
097.	డాక్టర్ ఖ్వాజా అబ్దుల్ హమీద్	Dr. Khawaja Abdul Hameed	223
098.	మొహమ్మద్ గులాం మొహియుద్దీన్	Mohammad Gulam Mohiuddin	225
099.	చౌదరి ఖలిఖుజ్జమా	Choudhry Khaliquzzaman	227
100.	'కాకా బాబు' ముజఫర్ అహ్మద్	'Kaka Babu' Muzaffar Ahmed	229
101.	బాఖర్ అలీ మీర్జా	Baqar Ali Mirza	231
102.	అబ్దుల్ ఖయ్యూం అన్సారి	Abdul Qayyum Ansari	233
103.	ఖాన్ అబ్దుస్ సమద్ ఖాన్	Khan Abdus Samad Khan	235
104.	మౌలానా మజహర్ అలీ అజహర్	Moulana Mazahar Ali Azahr	237
105.	మొహమ్మద్ గౌస్ బేగ్	Mohammad Ghouse Baig	239
106.	ఖాజి నజ్రుల్ ఇస్లాం	Khazi Nazrul Islam	241
107.	డాక్టర్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్	Dr. Fakhruddin Ali Ahamed	243
108.	మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాష్ని	Moulana Abdul Hameed Khan Bhashni	245
109.	షౌకత్ ఉస్మాని	Shoukath Usmani	247
110.	అల్లామా సయ్యద్ అబ్దుల్ కరీం గని	Allama M Syed Abdul Karim Ghani	249
111.	మేజర్ హబీబుర్రహమాన్ ఖాన్	Major Habib-ur-Rehman Khan	251
112.	అబ్దుల్ లతీఫ్ ఫరూఖి	Abdul Latheer Fharooqi	253
113.	షబ్బీర్ హసన్ ఖాన్ మలిహాబాది	Shabbir Hassan Khan Malihabadi	255
114.	అనీస్ బేగం కిద్వాయ్	Anis Begum Kidwai	257
115.	మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్	Major General Shah Nawaz Khan	259

S.No	NAMES		Page No.
116.	ఫరిదుల్ జమా	Fareedul Zama	261
117.	సయ్యద్ ఆబిద్ హసన్ సఫ్రాని	Syed Abid Hassan Safrani	263
118.	బీబి అమతుస్సలాం	Beebi Amatus Salam	265
119.	మున్షీ సయ్యద్ మెహబూబ్	Munshi Syed Mehaboob	267
120.	మేజర్ జనరల్ మొహమ్మద్ జమాన్ కియాని	Major General Mohammad Zaman Kiani	269
121.	కుల్సుం సయాని	Kulsum Sayani	271
122.	ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్	Khan Abdul Ghaffar Khan	273
123.	అమీర్ హైదర్ ఖాన్	Amir Hyder Khan	275
124.	మాసుమా బేగం	Masuma Begum	277
125.	మియాన్ అక్బర్ షాహ్	Mian Akbar Shah	279
126.	మొహమ్మద్ గౌస్ ఖాతూన్	Mohammad Ghouse Khatoon	281
127.	కల్నల్ మెహబూబ్ అహ్మద్	Colonel Mehboob Ahmad	283
128.	మౌలానా మిన్నతుల్లా రహమాని	Moulana Minnathulla Rahamani	285
129.	వైక్కం ముహమ్మద్ బషీర్	Vaikkam Muhammad Basheer	287
130.	మీర్ అక్బర్ అలీ ఖాన్	Mir Akbar Ali Khan	289
131.	హాజరా బీబి ఇస్మాయిల్	Hajara Beebi Ismail	291
132.	మౌల్వీ ఇలయాదత మొయిదు	Moulvi Elayadatha Moidu	293
133.	ముహమ్మద్ హనీఫ్	Muhammad Haneef,	295
134.	మేజర్ నఖీ అహ్మద్ చౌదరీ	Major Nakki Ahmed Choudhry	297
135.	కల్నల్ బుర్హానుద్దీన్ చిత్రాల్	Colonel Burhanuddin Chitral	299
136.	మొహమ్మద్ రజబ్ అలీ	Mohammad Rajab Ali	301
137.	ముఖియుద్దీన్ ఫరూఖి	Mukhiuddin Farooqi	303
138.	డాక్టర్ జైనుల్ ఆబిదీన్ అహ్మద్	Dr. Zainul Abedeen Ahmed	305
139.	మున్షి సయ్యద్ మస్తాన్ బేగ్	Munshi Syed Mastan Baig	307
140.	అబ్దుల్ మజీద్ యస్.	Abdul Majeed S.	309
141.	డాక్టర్ సాధిఖ్ అలీ	Doctor Sadiq Ali	311
142.	హాజరా బేగం	Hajara Begum	313
143.	మేజర్ జనరల్ అజీజ్ అహ్మద్ ఖాన్	Major General Aziz Ahmed Khan	315
144.	అబ్దుల్ గఫార్	Abdul Gafoor	317
145.	షేక్ మౌలా సాహెబ్	Shaik Moula Saheb	319
146.	ముల్లా అబ్దుల్ బాసిత్	Mulla Abdul Basith	321
147.	కల్నల్ ఇషాన్ ఖాద్రి	Colonel Eshaan Qadri	323
148	కల్నల్ షౌకత్ అలీ మలిక్	Colonel Shoukat Ali Malik	325
149.	కెప్టన్ అబ్బాస్ అలీ	Captain Abbas Ali	327
150.	కల్నల్ ఇనాయత్ ఖాన్ కియాని	Colonel Inayat Khan Kiani	329
151.	అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మర్ఫాని	Abdul Habeeb Yusuf Marfhani	331
152.	జమాలున్నీసా బాజి	Jamalunnisa Baji	333
153.	ఫరీద్ మీర్జా	Fareed Mirza	335
154.	కల్నల్ షేక్ నిజాముద్దీన్	Colonel Shaik Nizamuddin	337
155.	షేక్ ఖాదర్ మొహియుద్దీన్	Shaik Khader Mohiuddin	339

వరుసగా చిత్రపటాలు . . .

Portraits Follows...



SIRAJ-UD-DOULAH, NAWAB OF BENGAL
(1733-1757)

Source : History of India, E Marsden, Macmilan and Co., Limited, London, 1944.



బెంగాల్ నవాబు సిరాజుద్దౌలా (1733-1757)

భరతగడ్డ మీద వ్యాపారం చేసుకుని బ్రతుకు దామని వచ్చిన ఆంగ్లేయులు తమ పరిమితులను దాటి, ఆరంభించిన కుయుక్తులను ఆదిలోనే గ్రహించి వారి దుర్మార్గాన్ని అరికట్టేందుకు ఉపక్రమించి, 'భారత స్వాతంత్ర్య సాయుధ సమరేతిహాసంలో అరుణారుణ పుటల్ని తెరిచిన' పాతికేళ్ళు దాటని యోధుడు, బెంగాలు నవాబు సిరాజుద్దౌలా 1733లో జన్మించారు. చిన్నతనంలోనే రాజ్యాధికారం చేపట్టిన ఆయనకు దాయాదుల పోరు అధికమైంది. ఈ పరిస్థితులను గ్రహించిన ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు నవాబు అభీష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ ప్రజలను, వర్తక-వ్యాపారులను, రైతులను దోచుకోవటం ఆరంభించారు. ఆ దుశ్చర్యలను అరికట్టేందుకు పూనుకున్న సిరాజుద్దౌలా తొలి దశలో విజయం సాధించినా, శత్రువును కూడా క్షమించే ఆయన ఔదార్యం ఆయనకు మాత్రమే కాక భారతదేశ భవిష్యత్తుకు ప్రమాదకరంగా పరిగణించింది. ఈ వాతావరణంలో సిరాజ్ పెద్దమ్మ ఘాసిటీ బేగం, ఆమె దత్తకుమారుడు షౌకత్ జంగ్, ఆయన మద్దతుదారుడు దివాన్ రాజ్ వల్లభ్ కుమారుడు కృష్ణదాసు, సిరాజ్ సర్వసేనాని, బంధువు మీర్ జాఫర్, ప్రముఖ వ్యాపారులు మానిక్‌చంద్, అమీచంద్, ప్రముఖ బ్యాంకరు జగత్ సేథిలు కలసి నవాబు సిరాజుద్దౌలాకు వ్యతిరేకంగా, ఆంగ్లేయాధికారి రాబర్టు క్లయివుతో చేతులు కలిపి కుట్ర పన్నారు. ఈ కుట్రలు-కుయుక్తులు తెలియని సిరాజుద్దౌలా ఆంగ్లేయుల పీచమణచడానికి యాభై వేల సెనికులతో గల భారీ సైనిక దళంతో బయలుదేరి ప్లాసీ అను గ్రామం వద్దకు చేరుకున్నారు. భారతదేశ భవిష్యత్తును నిర్దేశించిన 'ప్లాసీయుద్ధం' 1757 జూన్ 23న ఆరంభమైంది. కంపెనీ సైన్యం మొత్తం 3,200 కాగా వీరిలో ఆంగ్ల సైనికులు 950 మంది మాత్రమే! అయినా సిరాజుద్దౌలా పరాజయాన్ని ఎదుర్కొవాల్సి వచ్చింది. బెంగాలు నవాబు సిరాజుద్దౌలా ప్రధాన సైన్యాధికారి మీర్ జాఫర్, ఆయన మరోసేనాని రాయ్ దుర్లభ్‌లు నవాబును ఒంటరిని చేసి తమ కుట్రలో భాగంగా కంపెనీ సైనికులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఆకస్మికంగా ప్లాసీ యుద్ధభూమిని విడిచి పెట్టారు. ఆ పరిస్థితులలో పరాజయం అంచుకు చేరుకున్న నవాబు గత్యంతరం లేక జూన్ 24న యుద్ధభూమి నుండి రాజధాని ముర్షిదాబాద్ చేరుకున్నారు. అక్కడ కూడా ప్రతికూల ప్రాణాంతక వాతావరణం ఎదురు కావడంతో ఆయన అంతఃపురం వదలిపెట్టారు. ఈలోగా కంపెనీ అధికారి రాబర్ట్ క్లయివ్ చలువతో బెంగాలు నవాబుగా మీర్ జాఫర్ నియమితులయ్యాడు. ఆయన తన కుమారుడు మీర్ మీరాన్‌ను సైన్యంతో పంపి సిరాజుద్దౌలాను వెంటాడి, ఆయన్ను నిర్బంధించి ముర్షిదాబాద్ తెప్పించ్చాడు. ఆ తరువాత నిందు రాజదర్బారులో కుమారుడ్ని ప్రేరేపించి 1757 జూలై 2న నవాబు సిరాజ్ శిరస్సును ఖండించి నేల మీద దొర్లింప చేశాడు. ఈ విధంగా 'బ్రిటిష దుష్టులను కత్తిపట్టి ఎదిరించిన మొనగాడు' గా ఖ్యాతిగాంచిన బెంగాలు నవాబు సిరాజుద్దౌలా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాల చరిత్ర గ్రంథంలోని ప్రప్రథమ పుటను తన సొంతం చేసుకుని 'చరితార్థులు' అయ్యారు. ◆



SIRAJ-UD-DOULAH , NAWAB OF BENGAL (1733-1757)

Siraj-ud-Doulah, the Nawab of Bengal was the first Indian king to foresee the threat posed to the future of the country by the English East India Company which entered India in the name of trade but transgressed its limits. He took bold initiatives to thwart the company's evil designs. The last independent Nawab of Bengal, Siraj-ud-Doulah, was born in 1733 and took the reins of power at the age of 23 years. Taking advantage of the troubles faced by Siraj-ud-Doulah from his kinsmen, the East India Company started exploiting the people including the farmers and businessmen. Siraj, then took initiative to curb those atrocities. Though he succeeded initially, because of his attitude of forgiveness towards the enemy, he had to pay a heavy price which proved catastrophic to the future of India. Under those adverse circumstances, his adversaries like Siraj's aunt Ghasitee Begum, her adopted son Shaukat Jung, his supporter Krishna Das, who was the son of Diwan Raj Vallabh, Siraj's Commander-in-Chief, Mir Jafar who was his uncle, influential traders Manik Chand, Ameer Chand and Banker Jagath Sethi had hatched a conspiracy along with Robert Clive to overthrow Siraj. As Siraj was unaware of the clique against him, he reached Plassey with about 50,000 troops to fight against the British forces. The Battle of Plassey , which marked a watershed in Indian history started on 23 June ,1757. The East India Company's troops were only 3,200 and the British troops among them numbered just 950. But the treacherous Commander-in-Chief, Mir Jafar, and another Commander, Roy Durlabh, deserted Nawab Siraj-ud-Daulah in the middle of battle field in favour of the East India Company's troops. As a result, Siraj-ud-Doulah was forced to face defeat and he returned to Murshidabad, the capital on 24 June. Even there, the situation was unfavourable to young Nawab. With no option left for him, Siraj left the capital. Meanwhile, Mir Jafar was appointed the Nawab of Bengal by Robert Clive. Mir Jafar sent his son, Mir Miran, with troops to catch Siraj. Young Siraj was caught and brought to the court and beheaded on 2 July, 1757. Nawab of Bengal Siraj-ud-Doulah will be remembered in the Indian history as the 'first warrior', who sensed the danger from the British and fought against them heroically. ◆



MIR KHASIM ALI KHAN
(-1777)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987.




మీర్ ఖాశిం అలీ ఖాన్ (-1777)

ఆంగ్లేయులను భరతభూమి నుంచి పూర్తిగా తరిమికొడితే గాని స్వదేశీయులను వారి దోపిడి నుండి విముక్తి కల్పించలేమని భావించి, రాజ్య క్షేమం, ప్రజల సౌభాగ్యం ఆకాంక్షిస్తూ, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల మీద సమర శంఖారావం పూరించి, చివరి వరకు పోరుబాటలో సాగిన యోధులు మీర్ ఖాశిం అలీఖాన్. ఆంగ్లేయులతో చేతులు కలిపి ప్లాసీ యుద్ధంలో నమ్మకద్రోహానికి పాల్పడిన మీర్ జాఫర్‌కు కంపెనీ పాలకులు తిలోదకాలు ఇచ్చాక, బెంగాలు గద్దె మీద జాఫర్‌కు స్వయాన మేనల్లుడైన మీర్ ఖాశింను కూర్చోపెట్టాలని గవర్నర్ నిర్ణయం ప్రకారం 1760 సెప్టెంబరు 27న మీర్ ఖాశిం బెంగాలు నవాబు అయ్యారు. ఆ సమయంలో ప్లాసీ యుద్ధ విజయంతో చెలరేగి పోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, గుమాస్తాలు, దస్తావేజుల రాతగాళ్ళు, వర్తకులు అపరిమిత అధికారాలతో, అంతులేని ధనకాంక్షతో రాబర్టు క్లయివు ఆరంభించిన ధనసంచయాన్ని కొనసాగిస్తూ ఇష్టా రాజ్యంగా ప్రవర్తించడం ఆరంభించారు. కంపెనీ అధికారుల, ఉద్యోగులు, వర్తకులు స్వదేశీయుల చిత్తానికి వ్యతిరేకంగా వ్యవహరించటం సర్వజనులకు ప్రాణాంతకమయ్యింది. ఆంగ్ల అధికారుల అభిమతాన్ని, పెత్తనాన్ని ఏమాత్రం నిరసించినా ప్రజలకు ముళ్ల కొరడాలతో దెబ్బలు, జైలుశిక్షలు, చిత్రహింసలు అనునిత్యం అనివార్యం అయ్యాయి. ఆ అవాంఛనీయ వాతావరణంలో బెంగాలు నవాబుగా అధికారాలను చేపట్టిన మీర్ ఖాశిం తొలుత నుండి స్వతంత్రంగా వ్యవహరించ సాగారు. ప్రజల హితవుకు భిన్నంగా ఆంగ్లేయులు, వారి వత్తాసుదారులు సాగిస్తున్న దుర్మార్గాలను సహించలేక, కంపెనీ అధికారుల, ఉద్యోగుల నిర్వాకాన్ని ఎండగడ్తూ కంపెనీ ఉన్నతాధికారుల కౌన్సిల్‌కు 1762 మేలో మీర్ ఖాశిం అలీఖాన్ లేఖ రాశారు. ఆ లేఖకు కంపెనీ పాలకుల నుండి అనుకూల స్పందన లేకపోగా ఆంగ్లేయుల దోపిడీ, వేధింపులు మరింత పెరగటంతో గత్యంతరం లేని పరిస్థితులలో కంపెనీ పాలకులతో మీర్ ఖాశిం ఘర్షణకు సిద్ధపడ్డారు. ఆ ప్రయత్నాలలో భాగంగా 1762లో తన రాజధానిని ముర్షిదాబాద్ నుండి మాంఘీర్ మార్చారు. 1763 జూన్ 10న తొలిసారిగా ఆయన ఆంగ్లేయులను ఎదుర్కొన్నారు. ఆ యుద్ధంలో ఆంగ్లేయులది పైచేయి కావటంతో మీర్ ఖాశిం తాత్కాలికంగా రణభూమి నుండి తప్పుకుని అయోధ్య చేరుకున్నారు. అయోధ్య నవాబు షుజావుద్దౌలా, ఢిల్లీ చక్రవర్తి షా ఆలం-2ల బలగాలతో కలసి మరోమారు ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలతో 'బక్సర్' వద్ద మీర్ ఖాశిం తలపడ్డారు. ఆ నిర్ణయాత్మక యుద్ధంలో ఆంగ్లేయుల కుట్రలు, కుతంత్రం వలన స్వదేశీయుల స్వార్థం కారణంగా, షుజావుద్దౌలా, షా ఆలం సైన్యాలు రణరంగం లోకి పూర్తిగా దిగకుండా కేవలం ప్రేక్షకపాత్ర వహించడంతో 1764 అక్టోబరు 22న మీర్ ఖాశింకు పరాజయం తప్పలేదు. ఆంగ్లేయ శత్రువుకు ఏమాత్రం లొంగకుండా రణభూమి నుండి మీర్ ఖాశిం తప్పుకున్నారు. ఆ తరువాత మళ్ళీ ఆంగ్లేయులతో పోరాటం చేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తూ, 1777లో ఢిల్లీ సమీపాన మీర్ ఖాశిం అలీ ఖాన్ కన్నుమూశారు.◆



MIR KHASIM ALI KHAN (-1777)

Mir Khasim Ali Khan was a warrior Nawab who fought against the East India Company till his end with the conviction that he could ensure safety to his kingdom and liberty and prosperity to his people only by driving the British out of India. Khasim Ali became the Nawab of Bengal on 27 September. 1760, as the company rulers dethroned Mir Jafar. Nawab Mir Khasim Ali was the nephew of Mir Jafar. By that time, the excesses of the officers and employees of the East India Company and the traders had reached very notorious proportions. People who dared to protest against British had to face severe punishments like imprisonment and physical torture. Mir Khasim Ali Khan could not tolerate the atrocities of the East India Company employees. Hence Nawab started taking independent decisions. He wrote a letter to the council of the East India Company, protesting against the atrocities of the company officials and employees in May 1762. But there was no response. Meanwhile, the atrocities by the Company officials increased manifold. Left with no other option , Mir Khasim Ali decided to fight with the East India Company. He shifted the capital of Bengal from Murshidabad to Monghyr in 1762. Mir Khasim started war against the East India Company force on 10 June, 1763. But, he had to leave the battlefield as the British force had gained upper hand. Then Mir Khasim reached Ouadh. He garnered support from Shuja-ud-Daulah, the Nawab of Ouadh and Shah Alam-II, the Delhi emperor. They agreed to be with him in the war against Company. Mir Khasim Ali Khan faced the East India Company troops at Buxar with the hope of getting help from Ouadh and Delhi troops. But the Ouadh and Delhi troops did not came forward and they were confined only to spectator role in war because of the conspiracy of the British rulers. As a result of the act of treachery, Mir Khasim had to face defeat and was forced to leave the battlefield. Avoiding to surrender himself to the enemy, Mir Khasim Ali escaped from the battlefield. And he moved secretly approaching different native rulers to garner support, so that he can fight against the British once again. He made several infructuous attempts to fight back against the British. Mir Khasim Ali Khan died near Delhi in 1777. ◆



HYDER ALI
(1722-1782)

Source : History of India, E Marsden, Macmilan and Co., Limited, London, 1944.



హైదర్ అలీ (1722-1782)

రాజ్యవిస్తరణ కాంక్షతో రగిలిపోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల పన్నాగాలకు, ఆ శక్తుల తొత్తులలైన స్వదేశీయులకు వ్యతిరేకంగా పోరాడి 'దక్షిణ భారతదేశ నెపోలియన్' గా ఖ్యాతి గడించిన హైదర్ అలీ 1722లో కర్నాటక రాష్ట్రం దేవనహల్లి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి ఫతే ముహమ్మద్ అలీ, తల్లి ముజిదాన్ బేగం. చిన్నతనం నుండి యుద్ధ విద్యలలో ప్రావీణ్యత సంపాదించిన హైదర్ అలీ విద్యాగంధం లేకపోయినా కుశాగ్రబుద్ధి, అసమాన ధారణశక్తి, దృఢ సంకల్పం, ఏకకాలంలో పలు పనులను నిర్వహించగల సామర్థ్యం, ధైర్యసాహసాలు సహజ లక్షణాలు అయ్యాయి. చిన్న వయస్సులోనే ఆయన మైసూరు రాజ్యం సైన్యంలో భర్తీ అయ్యారు. ఆ క్రమంలో 1749లో జరిగిన దేవనహల్లి ముట్టడిలో యువ సైనికుడిగా హైదర్ అలీ మైసూరు రాజ్యం పక్షాన ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రశంసలను అందుకుంది. ఆ కారణంగా మైసూరు రాజ్య మంత్రి నంజరాజ్ స్వయంగా ఆయనను 'ఖాన్' బిరుదుతో సత్కరించి గౌరవించారు. హైదర్ అలీని ఒక చిన్నపాటి సైనికదళానికి నాయకుడ్ని చేశాడు. ఆక్కడి నుండి మైసూరు రాజ్యం పక్షంగా జరిగిన ప్రతి యుద్ధంలోనూ హైదర్ అలీ అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ విజయాలు సాధిస్తూ వచ్చారు. ఆ క్రమంలో 1758లో సర్వసైన్యాధిపతిగా ఎదిగిన హైదర్ అలీ, మైసూరు రాజ్యంలో ఏర్పడిన ప్రత్యేక అస్తవ్యస్త పరిస్థితుల నేపధ్యంలో 1761లో మైసూరు రాజ్యం పాలకులయ్యారు. సర్వమత సమవర్తనుడైన హైదర్ అలీ అన్నిమతాల పట్ల సమాదరణ చూపారు. జనరంజకంగా సాగుతున్న హైదర్ అలీ ఎదుగుదల నచ్చని మరాఠాలు, నైజాం నవాబు, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులకు దోస్తులుగా మారి మీద పలుమార్లు దండయాత్రలు చేశారు. తొలిదశలో హైదర్ కొంత నష్టపోయినప్పటికి ఆ తరువాత శత్రువును పలుమార్లు చావుదెబ్బ తీసి కంపెనీ సైన్యాధికారులకు సింహస్వప్నమయ్యారు. దుష్టబుద్ధితో హైదర్ అలీని రెచ్చగొట్టి ద్వితీయ మైసూరు యుద్ధానికి ఆంగ్లేయులు శ్రీకారం చుట్టగా శత్రువు ఆటకట్టించేందుకు 1780 జూలై మాసంలో కుమారుడు టిపూ సుల్తాన్ సమేతంగా దండయాత్రకు బయలుదేరిన హైదర్ అలీ ఆర్కాటును పాదాక్రాంతం చేసుకున్నారు. టిపూసుల్తాన్ ఆంగ్లేయులను పారద్రోలి మద్రాసుకు 50 మైళ్ళ దూరంలో ఉన్న కంజీవరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ అనూహ్య పరాజయాలతో భయకంపితుడైన గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ అదనపు బలగాలను, అవసరానికి మించిన ధనమిచ్చి సర్వసైన్యాధ్యక్షుడు సర్ ఎర్ కూటే ను మీదకు ఉసిగొల్పాడు. ఒకవైపున విదేశీ శత్రువుతో పోరాడుతుండగా పాలెగాండ్లు, మలబారు నాయర్లు, నిజాం నవాబు మద్దతుతో తిరుగుబాటును ప్రకటించినా హైదర్ అలీ, కుమారుడు టిపూ సుల్తాన్ వారిని విజయవంతంగా ఎదుర్కొన్నారు. ఈ విధంగా అద్భుత విజయాలతో అప్రతిహతంగా ముందుకు సాగుతున్న యోధుడు హైదర్ అలీ యుద్ధభూమిలో అనారోగ్యం బారినపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా నరసింగరాయుని పేట వద్ద 1782 డిసెంబరు 7న హైదర్ అలీ కన్నుమూశారు. ◆



HYDER ALI (1722-1782)

Hyder Ali, who is famously known as 'the Nepoleon of South India' for his relentless fighting against the conspiracies of the East India Company and its henchmen and for checkmating the British ambitions of expansion in South India, was born in 1722 at Devanahalli village, Karnataka state. His father was Fateh Mohammad Ali and mother Mujidan Begum. Though he did not have any formal learning, he received training in martial arts. Hyder Ali was sharp in intellect, strong in will, capable of handling multiple tasks simultaneously and was brave at heart. He had participated in Devanahalli war in 1749 as a young soldier of Mysore State. Recognizing his gallantry, Nanjaraj, the Minister of Mysore kingdom, honoured Hyder Ali with the title of 'Khan' and promoted him as the Chief of a battalion in the Mysore army. Hyder Ali gradually rose to become the Commander-in-Chief of Mysore Army in 1758. Later, he became the ruler of Mysore. Hyder Ali was secular in out look. He treated all religions equally. Marathas and the Nizam of Hyderabad grew jealous at Hyder's success and of his reputation among the people. They attacked Mysore several times with the help of the East India Company. Though Hyder Ali suffered initial losses, he resisted them successfully and proved a virtual nightmare to East India Company. Even then, the British rulers provoked Hyder Ali again which led to the second Mysore war in July 1780. He went to the battlefield along with his son, Tipu Sultan. While Hyder Ali captured the Arcot, his son Tipu defeated the East India Company troops and captured Kanjeevaram, which was about 50 miles from Madras. This sent shivers to Warren Hastings, the Governor General of East India Company. He immediately sent additional troops from Culcutta, Madras with abundant funds under the control of his Commander General, Sir Eyre Coote. While fighting against the foreign enemy on one side, Hyder Ali and Tipu Sultan taught a befitting lesson to Malabar Nayars and chieftains, who revolted against him with the active support of Nizam of Hyderbad. Hyder Ali, while leading his troops towards successive victories, fell ill and died in the battlefield on 7 December, 1782, near Narasingarayuni Peta village, which is now in Chitoor district of Andhra Pradesh. ◆



TIPU SULTAN
(1750-1799)

Source : History of India, E Marsden, Macmilan and Co., Limited, London, 1944.




టిపూ సుల్తాన్ (1750-1799)

ఉత్తర భారతాన్ని హస్తగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షణ భారతాన్ని ఆక్రమించుకోవటానికి కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న సందర్భంగా సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్షను బహిర్గతం చేస్తూ స్వదేశీయులను ఏకం కమ్మని పిలుపునిచ్చిన దార్శనికుడు, 'మైసూరు పులి'గా ఖ్యాతిగాంచిన టిపూ సుల్తాన్ 1750 నవంబర్ 10న కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా దేవనహళ్ళి గ్రామంలో జన్మించారు. 'దక్షిణ భారతదేశ నెపోలియన్' గా ఖ్యాతి గడించిన హైదర్ అలీ ఆయన తండ్రి. ఆయన తల్లి పేరు ఫాతిమా ఫఖ్రున్నిసా. చిన్నతనంలోనే యుద్ధకళను ఔపోసన పట్టిన టిపూ సుల్తాన్ తండ్రితోపాటుగా పలు యుద్ధాలలో పాల్గొంటూ వచ్చారు. తండ్రి మార్గదర్శకత్వంలో ఆయన అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. 1782లో తండ్రి హైదర్ అలీ కన్నుమూయగా టిపూ మైసూరు రాజ్యలక్ష్మిని చేబట్టారు. ఆ రోజున టిపూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మిమ్మల్ని వ్యతిరేకించినట్టయితే నేను నా స్వర్గాన్ని, నా జీవితాన్ని, నా సంతోషాన్ని కోల్పోవచ్చు. ప్రజల సంతోషంలోనే నా సంతోషం. నా ప్రజల సంక్షేమం లోనే నా సంక్షేమం ఇమిడి ఉంది. నాకిష్టమైందల్లా మంచిదని నేను భావించను. నా ప్రజలకు ఏది ఇష్టమో దానిని నా అభీష్టంగా భావిస్తాను...నా ప్రజలకు ఎవరు శత్రువులో వారు నాకూ శత్రువులు. నా ప్రజలతో ఎవరు కలహిస్తారో, వారు నాతో యుద్ధం ప్రకటించినట్లే' అని ప్రకటించి చివరివరకు ఆ మాటను పాటించారు. ఒకవైపున నిజాం నవాబు, మరాఠాలను మరోవైపు అంగ్లేయులను నిత్యం ఎదుర్కొంటూ 17 సంవత్సరాల పాటు ఆయన పాలన సాగింది. టిపూ సుల్తాన్ తన రాజ్యాన్ని ఉత్తరాన కృష్ణానది నుంచి, దక్షిణాన దిండిగల్ వరకు అంటే సుమారు 400 మైళ్ళ పొడవున, పశ్చిమాన మలబారు నుంచి, తూర్పున తూర్పు కనుమల వరకు సుమారు 300 మైళ్ళు విస్తరింప చేశారు. ఆధునిక వ్యాపార, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ఆయన బహుధా ప్రోత్సహించారు. చిన్న చిన్న నేరాలను చేసినవారిని సంఘ ప్రయోజనాలకు పనికొచ్చేలా వినూత్న శిక్షలు విధించారు. కన్నడ, తెలుగు, మరాఠి, అరబ్బి, పర్షియన్, ఉర్దూ, ఫ్రెంచ్ భాషలను నేర్చుకున్న ఆయన విద్యావ్యాప్తి కోసం అవిరళ కృషి చేశారు. రాజ్య పాలనా వ్యవహారాలలో టిపూ సుల్తాన్ మతాతీతంగా వ్యవహరించారు. మసీదు-మందిరాల మధ్యగాని, హిందూ-ముస్లింల మధ్యగాని ఏమాత్రం తేడా చూపించ లేదు. టిపూ ఔన్నత్యాన్ని చూసి అసూయా ద్వేషాలతో రగిలిపోతున్న నిజాం నవాబు, మరాఠాలు టిపూకు వ్యతిరేకంగా ఏకం కావటమే కాక ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులతో చేతులు కలిపారు. అంతా కలసి మూకుమ్మడిగా భారీ బలగాలతో 1799 మే4న ఉదయం టిపూ రాజధాని శ్రీరంగపట్నం మీద దాడి చేశారు. ఆ నిర్ణయాత్మక నాల్గవ మైసూరు యుద్ధంలో టిపూ సుల్తాన్ దివాన్ అయినటువంటి మీర్ సాదిక్ తదితరుల నమ్మకద్రోహం వలన పరాజయాన్ని ఎదుర్కొన్నారు. చివరి వరకు శత్రువుతో పోరాడుతూ టిపూ సుల్తాన్ 1799 మే4న యుద్ధభూమిలో కన్నుమూశారు. ◆



TIPU SULTAN (1750-1799)

Tipu Sultan, the 'Tiger of Mysore', was a great visionary who exposed the expansionist designs of the British imperial forces and gave a clarion call to his fellow countrymen and native rulers to unite and fight against the East India Company. Tipu was born on 10 November, 1750 at Devanahalli village of Kolar district, Karnataka State to Hyder Ali, who was famous as 'the Nepoleon of South India' was his father and Fatima Fakhr-un-nissa was his mother. He received proper training in martial arts and participated in several wars along with his father. Tipu became the ruler of Mysore in 1782, after the death of his father Hyder Ali. While taking charge of Mysore he declared to his people : 'If I oppose you I could lose my paradise, my life and my happiness. The happiness of the people is my happiness. I don't think that whatever I like is good. But, I consider that whatever is the wish of my people is my wish. Those who are the enemies of my people are my enemies. And those who are troubling my people are deemed to be declaring war against me.' Tipu kept his promise all through his life. While facing continuous attacks by the Nizam of Hyderabd and the Marathas, Tipu sultan was able to expand his kingdom from River Krishna in the North to Dindigal in the South, for about 400 miles and from Malabar in the West to the Eastern Ghats, about 300 miles, in his 17 year rule. Tipu Sultan encouraged modern trade, industry, agriculture and civil engineering. He tried to reform petty criminals by assigning them community work just like plantation etc., as punishment. Tipu Sultan was a polyglot, he was well versed in Kannada, Telugu, Marathi, Arabic, Persian, Urdu and French. He worked hard for the promotion of education. Tipu , like his father held a secular out look and was impartial towards all religions. The British identified Tipu as their enemy number one in south India. The jealous Nizam of Hyderabad and Marathas could not digest the success of Tipu and joined hands with the East India Company against him. They all attacked Srirangapatnam, capital of Mysore state, which led to the historical fourth war of Mysore. Tipu sultan entered the battlefield of Srigangapatnam to defend his people and the state, Due to treason committed by his diwan, Mir Sadiq and others who paved the way for the enemy to enter the fort of Srigangapatnam, Tipu Sultan suffered defeat. He died on 4 May, 1799 fighting against enemy in the battle field. ◆



SYED MIR NISAR ALI
(1782-1832)

Source : Aritist image based on the information and sketch from India's struggle for freedom - An album and Maha Swetha Devi Book.




సయ్యద్ మీర్ నిసార్ అలీ (1782-1832)

భారతావనిలో వలసవాదుల పాలన ప్రారంభమైన నాటినుండి బ్రిటిష్ శక్తులకు వ్యతిరేకంగా పలు తిరుగుబాట్లు జరిగాయి. ఈ పోరాటాల చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన వహాబి ఉద్యమానికి సమరశీలత జోడించి, చివరకు స్వాతంత్ర్య సమరంలో భాగంగా సాగిన పలు పోరాటలకు ప్రేరణగా నిలచిన కార్యశూరులు 'టిటూ మీర్' గా సుప్రసిద్ధులైన సయ్యద్ మీర్ నిసార్ అలీ. ఆయన పశ్చిమ బెంగాల్‌లోని నర్కేల్‌బరియా పరగణా హైదర్‌పూర్ గ్రామంలో 1782లో జన్మించారు. తల్లి ఆబిదా రుఖియా ఖాతూన్. తండ్రి సయ్యద్ మీర్ హసన్ అలీ. సన్నకారు రైతు కుటుంబం. చిన్నతనంలో వస్తాదుగా పేర్గాంచిన నిసార్ అలీ పలు చిన్న చిన్న ఉద్యోగాలు చేశారు. 1823లో మీర్ నిసార్ అలీ మక్కాను సందర్శించారు. ఆ సందర్భంగా ఇండియాలో వహబి ఉద్యమ వ్యవస్థాపకులు సయ్యద్ అహమ్మద్ బరేల్విని, ఫరాజి ఉద్యమ నిర్మాత హాజీ షరియతుల్లాను ఆయన కలిశారు. ఈ ముగ్గురు నాయకుల కలయిక బ్రిటిషర్లకు వ్యతిరేకంగా 'వహబీ-ఫరాజీ' ఉద్యమ స్రవంతులు పోరుబాటన ఉధృతంగా సాగటానికి ఉపయోగపడింది. మీర్ నిసార్ అలీ మక్కా నుండి తిరిగి వచ్చాక నర్కేల్‌బరియా దగ్గర గల హైదర్‌పూరులో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని, ధార్మిక ప్రచారం కోసం పర్యటనలు సాగించారు. ఆ సందర్భంగా ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, జమీందారులు-మహాజనులు ప్రజల మీద సాగిస్తున్న అకృత్యాలను, దోపిడీని ప్రత్యక్షంగా చూశారు. ప్రజల ఆక్రందనలు విన్నారు. ఆ బాధిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం, దోపిడీ శక్తుల అట కట్టించేందుకు ఆయన నిర్ణయించుకున్నారు. ఇస్లాం సంబంధించిన శుద్ధ ధార్మిక ప్రచార కార్యక్రమాలతోపాటు ప్రాపంచిక సమస్యల పరిష్కారం కోసం ఆయన ప్రయత్నాలు ఆరంభించారు. స్వజనుల మీద పరాయి పాలకుల పెత్తనాన్ని తుడిచి పెట్టేందుకు ఆయన నడుంకట్టారు. ఆ దిశగా ఉద్యమించిన టిటూమీర్ కంపెనీ పాలకులు, జమీందారుల దౌర్జన్యాల మీద ధ్వజమెత్తారు. జమీందారులకు మద్దతుగా నిలుస్తున్న ఆంగ్లేయులను, కంపెనీ పోలీసు-సైనిక బలగాలను సాయుధంగా ఎదుర్కొన్నారు. స్వయంగా పలు పోరాటాలకు నాయకత్వం వహించారు. ప్రభుత్వ కచ్చేరీల మీద, 'గడ్డం పన్ను' విధించి ముస్లింలను వేధించిన జమీందారుల ప్రాసాదాల మీద పలు దాడులు జరిపారు. అధికారులకు తమ దాడుల సమాచారం ముందుగా తెలిపి ప్రజాబలంతో ఆయన దాడులు నిర్వహించారు. టిటూమీర్ సాహసోపేత చర్యల మూలంగా అన్ని మతాల, వర్గాల, పేద ప్రజానీకం వేల సంఖ్యలో ఆయన వెంట నడిచారు. ఆ క్రమంలో నర్కేల్‌బరియాలో వెదురు కర్రలతో నిర్మించిన కట్టుదిట్టమైన కోటలో సహచరులకు సాయుధ శిక్షణ కల్పించారు. సుమారు దశాబ్దం పాటు కంపెనీ పాలకులను ఆయన ఖంగు తిన్పించారు. చివరకు 1831 నవంబర్ 19న కంపెనీ సైన్యాధికారులు భారీ బలగాలలో నర్కేల్‌బరియాలోని కోటను ముట్టడించగా శత్రువుతో పోరాడుతూ గాయపడి కుప్పకూలిన సయ్యద్ మీర్ నిసార్ అలీ చికిత్స పొందుతూ 1832లో కన్నుమూశారు. ◆



SYED MIR NISAR ALI (1782-1832)

Wahabi movement enjoyed a special status in the history of revolt against the British rule in India, and Titu Mir, whose real name was Syed Mir Nisar Ali, added militancy to it. It became the source of inspiration for several movements in the Struggle for Independence of India. Titu Mir was born in a peasant family in 1782 at Hyderpur village, Narkelbaria paragana of West Bengal. Syed Mir Hasan Ali, Abida Roqayya Khatun were his parents. He was a renowned wrestler during his younger age and was engaged in several petty jobs. Syed Mir Nisar Ali went on a pilgrimage to Mecca in 1822 and met the founder of the Wahabi movement, Syed Ahmed Barelwi and the founder of the Farazi movement, Haji Shariatullah. The meeting of the three leaders had strengthened the 'Wahabi-Farazi' movements. After his return from Mecca, he settled in Hyderpur. He travelled extensively and saw the atrocities of the officials of the East India Company, Zamindars and Mahajans. Syed Mir Nisar Ali witnessed the woes of the people who suffered in the clutches of these exploiters. Titu decided to put an end to the exploitation and undertook a campaign to arouse the people for a rebellion against the foreign rulers along with his spiritual campaign. He started armed struggle against the British Police and East India Company armed forces, who were supporting Zamindars and Mahajans. Zamindars and their men were collecting taxes for wearing beards and harassed Muslims. Opposing the oppressive taxes levied by the Company rulers and inhuman activities of local Zamindars, Titu Mir himself personally led several revolts. Titu Mir was irked by atrocities and attacks on the common people by Zamindars, Mahazans and British force. Syed Mir Nisar Ali was so courageous that he was even informing the East India Company officials and police about his attacks in advance. His courageous approach attracted the poor towards him. Thousands of people, irrespective of religious and class barriers, followed him in his rebellion and fought for him against the police and British forces. Titu Mir built a bamboo fort in Narkelbaria where he trained his followers in armed struggle and frightened the Company rulers for about a decade. The British commanders attacked the fort of Syed Mir Nisar Ali (Titu Mir) on 19 November, 1831 at Narkelbaria, where he succumbed to injuries in 1832 . ◆



HAJI SHARIATULLAH
(1780-1839)

Source : indianmuslimlegends.blogspot.com



హాజీ షరియతుల్లా (1780-1839)

స్వాతంత్ర్యపోరాట చరిత్రలో విప్లవకారులకు స్ఫూర్తిని ప్రసాదించిన ఉద్యమాలలో ప్రముఖ స్థానం పొందిన 'ఫరైజీ ఉద్యమం' నిర్మాత హాజీ షరీయతుల్లా 1780లో తూర్పు బెంగాల్‌లోని ఫరీద్‌పూర్ జిల్లా, బహదూర్/బందర్‌లకోల గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి అబ్దుల్ జాలిబ్. చేనేత వృత్తికారుల కుటుంబానికి చెందిన షరియతుల్లా 18వ ఏటనే మక్కా వెళ్ళారు. అక్కడ ధార్మిక గ్రంథాలను అధ్యయనం చేసి పండితుడిగా రాటుదేలిన ఆయన వహాబీ ఉద్యమ నిర్మాత సయ్యద్ అహమ్మద్ బరేల్వి, వహాబి ఉద్యమానికి సమరశీలత జోడించిన కార్యశూరులు 'టిటూ మీర్' గా సుప్రసిద్ధులైన సయ్యద్ మీర్ నిసార్ అలీ లను కలుసుకున్నారు. ఆ కలయిక పర్యవసానంగా తనదైన ధార్మిక-లౌకిక మార్గాన్ని నిర్దేశించుకుని హాజీ షరీయతుల్లా 1802లో ఫరీద్‌పూర్ చేరుకున్నారు. స్వదేశం చేరుకోగానే తాను మక్కాలో నిర్ణయించుకున్న లక్ష్యాల సాధనకు ప్రస్తుత బంగ్లాదేశ్ రాజధాని ఢాకా సమీపాన గల నవాబారి గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని ధార్మిక బోధనలతో ఆరంభించారు. ఆయన ఉద్యమం 'ఫరైజీ ఉద్యమం'గా, ఆయన అనుచరులు 'ఫరైజీలు'గా చరిత్ర పుటలకు ఎక్కారు. ఇస్లాం ధర్మం ప్రకారంగా తప్పనిసరిగా అనుసరించాల్సిన విధులను నిర్దేశిస్తూ ధార్మిక పర్యటనలు గావిస్తున్న సందర్భంగా గ్రామీణులు, ప్రధానంగా రైతులు, కుల వృత్తులను అనుసరిస్తున్న కుటుంబాలు పడుతున్న వెతలకు ఆంగ్లేయ పాలకవర్గాలు, వారి తొత్తులైన జమిందారులు, వడ్డీ వ్యాపారులైన మహాజనులు, కంపెనీ అధికారులు ప్రధాన కారణమని ఆయన గ్రహించారు. ఆ సమస్యల నుండి ప్రజలకు విముక్తం చేయడానికి హాజీ షరీయతుల్లా పోరుబాటను నిర్ణయించుకున్నారు. పలు వర్గాల ప్రజలను, రైతాంగాన్ని, చేతివృత్తుల వారిని ఆయన సమీకరించుకున్నారు. ఆ తరువాత మాతృదేశాన్ని ఆంగ్లేయుల పాలన నుండి విముక్తం చేయడానికి ప్రజలను ఉద్యమం దిశగా ప్రేరేపిస్తూ ముందుకు సాగారు. ప్రజల పక్షంగా నిలచి ఆంగ్లేయుల మీద, స్వదేశీ జమిందారులు, ప్లాంటర్ల మీద పలు పోరాటాలు సాగించి విజయాలు సాధించారు. అన్ని విషయాలలో ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తూ, పాలకవర్గాల చట్టపరమైన ఉచ్చులలో ఏమాత్రం చిక్కుకోకుండా షరియతుల్లా జాగ్రత్త పడినందున చట్టాలు, కోర్టులు హాజీ షరీయతుల్లా దరి చేరలేక పోయాయి. అరాచకాన్ని ఎదుర్కోవటం మాత్రమే కాకుండా ప్రజలలో స్వేచ్ఛాకాంక్షను, స్వతంత్ర భావాలను ఉద్దీపింపచేయడంలో షరియతుల్లా ప్రబోధాలు, ఫరాజీ ఉద్యమం ఎంతగానో ఉపయోగపడింది. అర్ధ శతాబ్దికి పైగా ఉధృతంగా సాగి, మరో 50 ఏండ్ల పాటు 'ఫరైజీ ఉద్యమం' ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసిన హాజీ షరియతుల్లా సాహసోపేతమైన చర్యలు స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలచి, స్వాతంత్ర్యోద్యమ సాయుధ పోరాట యోధులకు ప్రేరణగా నిలిచాయి. ఆది నుండి అంతం వరకు ప్రజల పక్షం వహించి పరాయి పాలకులకు, స్వదేశీ దోపిడిదారులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించిన 'ఫరైజీ ఉద్యమ' నిర్మాత హాజీ షరియతుల్లా 1839లో కన్నుమూశారు. ◆



HAJI SHARIATULLAH (1780-1839)

Haji Shariatullah, who militantly led Farazi Movement that stood as a source of inspiration for several revolutionaries in the Indian Freedom Struggle, was born in 1780 in Bahadur / Banderlakola village, Faridpur district in Bengal. His father Abdul Zaalib was a weaver. When Haji Shariatullah was 18 years old, he went on a pilgrimage to Mecca, where he studied spiritual scripts extensively and became a scholar. In Macca Haji Shraiathullah met Syed Ahmed Barelwi, the founder of the Wahabi movement and the warrior Syed Mir Nisar Ali (Titu Mir) who added militancy to the Wahabi movent in India. The trio decided their path of movement before leaving for India. As a result of their decisions, Haji Shariatullah reached Faridpur in 1802. After returning to the motherland, he settled in Nawabari Village near Dhaka (presently the capital of Bangladesh). While imparting spiritual knowledge, he used to encourage the people towards the movement to emanicipate the country from the yoke of British Raj. His movement was known as the 'Farazi Movement' and his followers were known as 'Farazis' in the history. When he travelled extensively in Bengal be saw the woes of peasants and artisans who were being exploited by the officials of the East India Company, Zamindars and the Mahajans. Haji Shariathullh decided to liberate the people from these problems and took to the path of revolution. He garnered support from the farmers, artisans and different classes of people. Haji Shariathulla fought on behalf of the people, against the English rulers, Zamindars and English plantation owners and succeeded several times. As Shariatullah was very cautious in legal matters, the Courts and the laws could not trouble him. Haji Shariatullah's preachings and Farazi movement not only helped the people in fighting against the anarchy , but also provoked the desire for freedom among them. Farazi movement was active for about half a century and later it continued to influence the freedom movement for another half a century . Haji Shariatullah, the guiding light of the Farazi movement, passed away in 1839. ◆



GHULAM RASOOL KHAN, NAWAB OF KURNOOL
(-1840)

Source : Collected form London Museum by Osmaniya Degree College Library, Kurnool.



కర్నూలు నవాబ్ గులాం రసూల్ ఖాన్ (-1840)

స్వంత గడ్డ మీద, స్వజనం మీద పరాయి పాలకుల పెత్తనాన్ని సహించలేక విజృంభించి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, కంపెనీ సైనిక బలగాలలో భయోత్పాతం సృష్టించిన యోధుడు గులాం రసూల్ ఖాన్ కర్నూలు నవాబ్‌గా 1823లో రాజ్యాధికారాన్ని చేపట్టారు. కర్నూలు నవాబ్‌గా ఆయన పాలన సాగించడం ఇష్టంలేని రసూల్ ఖాన్ దాయాదులు పలు కుట్రలకు పాల్పడ్డారు. చిన్నతనం నుండి పరాయి పాలకుల అధికారాన్ని ఖాతరు చేయని గులాం రసూల్ ఖాన్ ఆంగ్లేయుల నీడ కూడా తన సంస్థానం మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆంగ్లేయులతో ఎప్పటికైనా పోరు తప్పదని భావించి అందుకు అన్నివిధాల సిద్ధం కాసాగారు. ఆ క్రమంలో నిజాం రాకుమారుడు గోహర్ అలీ ఖాన్ (ముబారిజ్దౌలా)తో చేతులు కలిపి ఆంగ్లేయుల మీద పోరాటానికి కర్నూలు కోటను ఆయుధాగారంగా మార్చారు. రసూల్ ఖాన్ దాయాదులు కారణంగా ఆయన రహస్య ప్రయత్నాల సమాచారం, 1839 అగస్టు 23న బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు తెలిసింది. ఆ విషయమై ఆగమేఘాల మీద విచారణ జరిపిన ఆంగ్లేయాధికారి ఎడ్వర్డ్ ఆర్మ్‌స్ట్రాంగ్ బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు రాసిన లేఖ రాశాడు. ఆ లేఖలో 'కర్నూలు నవాబు యొక్క ఆయుధ సంపత్తి, యుద్ధానికై అతడు చేసిన సన్నాహాలు, ప్రోగుచేసిన మందుగుండు సామగ్రి వర్ణనాతీతం. నవాబ్ భవనంలోని తోటలు, చివరకు అంత:పురం కూడా ఆయుధాలు మందుగుండు సామగ్రి తయారు చేసే కర్మాగారాలుగా మార్చబడ్డవి' అంటూ గులాం రసూల్ ఖాన్ ప్రయత్నాలను వివరించాడు. ఆ సమాచారతో ఖంగుతిన్న బ్రిటిష్ రెసిడెంటు ఫ్రేజర్ ఆఘమేఘాల మీద బళ్ళారి సైనిక స్థావరంలోని సైన్యాధికారి కల్నల్ ఎ.బి.డైస్ (Colonel AB Dyce) ను రప్పించాడు. నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను నిర్బంధించమని ఆజ్ఞలు జారీచేసి కర్నూలు కోట ముట్టడికి పంపాడు. 1839 అక్టోబరు 12న ఆంగ్లసైన్యాలు కర్నూలు కోటను అన్ని వైపుల నుండి ముట్టడించాయి. 1839 అక్టోబర్ 18 వరకు ఆంగ్లసైన్యాల గుంపుతో తలపడిన నవాబ్ గులాం రసూల్‌ను కర్నూలు సమీపాన గల జోహరాపురం వద్ద శత్రుసైన్యాలు నిర్బంధించి, తిరుచునాపల్లి తరలించి కారాగారంలో బంధించారు. 1840 జూలై 12న నవాబు వ్యక్తిగత సేవకుడ్ని లోబర్చుకుని అతని ద్వారా ఆయనకు విషాహారం ఇప్పించారు. ఆ విషాహారంతో గులాం రసూల్ ఖాన్ కన్నుమూయగా ఆ హత్యానేరాన్ని ఆయన సేవకుడి మీద మోపి అతనికి మరణశిక్ష విధించారు. గులాం రసూల్‌ను అంతం చేయడానికి తామల్లిన కుట్ర సమాచారాన్ని సమాధి చేయడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు ప్రయత్నించారు. ఆంగ్లేయాధికారులు ఎంత వ్యూహాత్మకంగా జాగ్రత్తపడినా ఆ కుట్రను కాలగమనంలో చరిత్ర బహిర్గతం చేసింది. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్మరణీయమైన ఖ్యాతిని గడించిన నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను స్తుతిస్తూ రాయలసీమ ప్రాంతంలో కర్నూలు నవాబు చారిత్రక వీరగాధను 'కందనవోలు నవాబు కథ' గా ఈనాటికి జానపదులు, ప్రజలు పాటలు పాడుకుంటున్నారు. ◆



GHULAM RASOOL KHAN, NAWAB OF KURNOOL (-1840)

Ghulam Rasool Khan, the Nawab of Kurnool in Andhra Pradesh, who created terror among the officials of the East India Company, came to power in 1823. Since his childhood , Ghulam Rasool Khan never cared foreign rulers. After coming into power, he took every care to protect his state from the British. He was sure that he had to fight against the British, and was prepared for the same. He befriended Gohar Ali Khan alias Mubariz-ud-Doula, a prince of Nizam state. He turned his fort at Kurnool into an ordnance factory. The jealous cousins of the Nawab Ghulam Rasool, who wished to capture power, colluded with the English and hatched conspiracies against him. They informed General Fraser, who was the British Resident about, the preparedness of Ghulam Rasool for war on 23 August, 1839. Alarmed at this, the East India Company appointed Edward Armstrong to probe into the matter and report it immediately. Edward wrote a letter to General Fraser stating that 'the armoury of the Nawab of Kurnool is enormous. His preparedness for war is hard to describe. He turned the gardens and the royal palaces into ordnance factories.' This information sent shivers down the spine of General Fraser, who sent the East India Company forces immediately under the command of Colonel A .B. Dyce to capture the fort of Kurnool and arrest Nawab Ghulam Rasool Khan. East India Company troops attacked and rounded the Kurnool fort on 12 October, 1839. After six days of fierce fighting, the enemy was able to detain Ghulam Rasool Khan, on 18 October, 1839 at Joharapuram a village near Kurnool. Later on, they took him to Tiruchinapalli and imprisoned Rasool Khan in Tiruchinapalli Jail. The British rulers wished to eliminate the Nawab of Kurnool. So they bribed his personal servant into serving poisoned food to Nawab, due to which Nawab Ghulam Rasool Khan died on 12 July, 1840. The Company charged the servant of murder and sentenced him to death. The British rulers tried their level best to hide this conspiracy, but history revealed the fact in course of time. Ghulam Rasool Khan is still remembered by the people of Rayalaseema region of Andhra pradesh, where they still eulogize him singing the ballad titled '*Kandanavolu Nawabu Katha*' (Story of Kurnool Nawab). ◆



MOULANA PEER ALI KHAN
(1820-1857)

Source : Council Khabarnama, May-Aug, 2007, Vol-3, Issues No.24-27, Bihar Vidhan Parishad, Patna.




మౌలానా పీర్ అలీ ఖాన్ (1820-1857)

'మా'తృభూమి కోసం వ్యక్తి బలికావటం తన భూమి పట్ల ఆ వ్యక్తికి గల ప్రేమకు ఆది నిదర్శనం' అంటూ ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మౌలానా పీర్ అలీ ఖాన్ 1820లో బీహార్ రాష్ట్రం అజీమాబాద్ జిల్లా ముహమ్మద్‌పూర్‌లో జన్మించారు. తండ్రి మొహర్ అలీ ఖాన్. చిన్ననాడే జ్ఞానతృష్ణ తీర్చుకోడానికి ఇల్లు వదలి వెళ్ళిన పీర్ అలీ అరబిక్, పర్షియన్, ఉర్దూ భాషలలో పాండిత్యం సంపాదించి, చివరకు పాట్నా చేరుకుని పుస్తక విక్రేతగా స్థిరపడ్డారు. తొలుత నుండి ఆంగ్లేయుల దురాగతాల పట్ల వ్యతిరేకత ప్రదర్శించిన ఆయన ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న స్థానిక విప్లవమండలి సభ్యులయ్యారు. అంగ్ల ప్రభుత్వాధికారి మౌల్వీ మహదికి నచ్చచెప్పి ఆయన ద్వారా సమకూర్చుకున్న అయుధాలతో మౌలానా పీర్ అలీ ఖాన్ దానాపూర్ ఆంగ్లేయ సైనిక స్థావరం మీద సాహసోపేత దాడిచేశారు. ఆ చర్యకు ఆగ్రహించిన బ్రిటిష్ సైనిక అధికారులు ఆయనను, ఆయన విప్లవ మండలి సభ్యులు 43 మందిని, 1857 జూలై 4న అరెస్టు చేశారు. ఆంగ్ల ప్రభుత్వం మౌలానా బృందం మీద నడిపిన విచారణ 'పాట్నా కుట్రకేసు'గా చరిత్రలో నమోదయ్యింది. ఈ కేసులో మౌలానాకు, ఆయన అనుచరులు తొమ్మిది మందికి ఆంగ్ల అధికారి విలియం టేలర్ ఉరిశిక్షను ప్రకటించాడు. ఆ సందర్భంగా విప్లవ మండలి సభ్యుల సమాచారం రాబట్టేందుకు ఆయనను చిత్రహింసలకు గురిచేశారు. ఆయన శరీరం రక్తసిక్తం అయినా నోటమాట పెగల్లేదు. చివరకు 'ప్రతి ఒక్కరి జీవితంలో ఒక్కొక్కసారి ప్రాణాలను రక్షించుకోడానికి తెలివిగా ప్రవర్తించాల్సిన అవసరం వస్తుంది. అయితే అన్ని సమయాలలో ప్రాణాలు కాపాడుకోవడమే ప్రధానం కాదు. కొన్ని సమయాలలో ఆశయాల కోసం, మాతృభూమి గౌరవప్రతిష్టల కోసం జీవితాలను పణంగా పెట్టాల్సి వస్తుంది. మాతృభూమి కోసం బలి కావటం తన భూమి పట్ల గల ప్రేమకు నిదర్శనం అవుతుంది...నా సహచరులను నా కళ్ళ ముందే ఉరి తీశారు. ఇంకా చాలా మందిని ఉరి తీయగలరు. నన్నూ చంపగలరు...ఒక విషయం మాత్రం గుర్తుంచుకోండి. బలవైన స్వేచ్ఛా కాంక్షతో, స్వాతంత్ర్యం కోసం రక్తతర్పణలకు సిద్ధమౌతున్న ఈ పుడమి తల్లి బిడ్డలను నిలువరించటం మీకు కాదు కదా, మరే శక్తికీ సాధ్యం కాదు. ఈ రణంలో చిందిన మా రక్తపు బిందువుల వలన స్వాతంత్ర్య సమరయోధుల శరీరాలలో అగ్ని పుడుతుంది. ఆ అగ్నిజ్వాలల వేడిమిలో మీ ప్రభుత్వం, మీరూ మాడి మసైపోవటం తథ్యం,' అని బ్రిటిష్ పాలకుల భవిష్యత్తును ఎంతో ధైర్యంగా మౌలానా ప్రకటించారు. ఆ సమాధానంతో మరింత మండిపడిన అధికారులు మౌలానా పీర్ అలీ ఖాన్ చేతులు-కాళ్ళకు బిగుతైన బేడీలు వేశారు. చిత్రహింసలకు గురిచేసి పైశాచికానందం పొందారు. ఈ సంఘటన వివరాలను విలియం టేలర్ పూసకుచ్చినట్టుగా రికార్డులలో నమోదు చేశాడు. చివరకు మౌలానా పీర్ అలీ ఖాన్ మాత్రం ఉరివేదిక మీద నిలబడి చిరునవ్వులు చిందిస్తూ 1857 జూలై 7న ఉరితాడును ముద్దాడి మృత్యువును హుందాగా స్వాగతిస్తూ అమరులయ్యారు. ◆



MOULANA PEER ALI KHAN (1820-1857)

Moulana Peer Ali Khan, who fought against the British military force declaring that sacrificing oneself in the cause of liberation of one's mother land is a proof of one's love for his country, was born in Mohammedpur village of Azamabad district, Bihar state in 1820. His father was Mohar Ali Khan. As a youngster Peer Ali left his village to quench his thirst for knowledge and acquired proficiency in Arabic, Persian and Urdu languages and finally settled in Patna as a bookseller. His opposition to the excesses committed by the English rulers drove him to become a member of the local revolutionary council. He persuaded Moulvi Mohamadi, a British Government officer, to help him procure weapons, with which he organised an adventurous attack on the English Army camp at Danapur. Angered by this, the British army officers arrested him along with another 43 members of the revolutionary council on 4 July, 1857. The trial of the case conducted against Moulana and his party members was recorded in history as 'Patna Conspiracy Case'. In this case, Moulana and nine of his followers were sentenced to death by hanging by William Tayor. During the trial and in coustody Moulana was tortured to extract information from him regarding his revolutionary council members. He did not open his mouth even when his body bled with injuries. Finally he declared courageously : '' some times one has to act cleverly to save one's life; but saving life is not important on all occasions. Some times, one has to lay down one's life for the sake of one's motherland. Then sacrificing one's life will be a proof of ones love for the motherland...you hanged my colleagues before my eyes..you will hang many more. You can kill me too...But remember one thing. Neither you nor any power can suppress the sons of this soil who are prepared to shed their blood to free their Motherland. The drop of blood we shed in this war will ignite fire in the freedom fighters of our country. Your government and you will surely be reduced to ashes in those flames of indignation''. William Taylor, who pronounced death sentence to Moulana, recorded the details of this couragious incident. Incensed by this defiant answer, the English officer fixed tight cuffs to his hands and legs and tortured him further devilishly. At last Moulana Peer Ali Khan kept smiting on the gallows till the last moment when he kissed the hang man's rope welcoming death with dignity and thus attained martyrdom on 7 July, 1857. ◆



MOULVI AHMADULLAH SHAH FYZABADI
(1787-1858)

Source : Celebrating India, Mehar Fatima Hussain, Manak, New Delhi, 2009.



మౌల్వీ అహ్మదుల్లా షాహ్ ఫైజాబాది (1787-1858)

బ్రిటిష్ పాలకుల పై కత్తిగట్టి ఆంగ్లేయ సైనిక శిబిరాలలో భయయోత్పాతాన్ని పుట్టించిన 'మౌల్వీ అహ్మదుల్లా షాహ్ ఫైజాబాది' తమిళనాడులోని ప్రస్తుతం చెన్నయ్‌గా పిలువబడుతున్న మద్రాసులో 1787లో జన్మించారు. ఆయన తండ్రి ముహమ్మద్ అలీ ఖాన్. మౌల్వీ అసలు పేరు సయ్యద్ అహ్మద్ అలీ ఖాన్. చిన్నతనంలోనే ధార్మిక, లౌకిక విద్యలో సాధించిన విద్వత్తు ఫలితంగా 'మౌల్వీ'గా ప్రసిద్ధిగాంచారు. ఆయన పలు యుద్ధవిద్యలలో ఆరితేరారు. నిజాం నవాబు ఆహ్వానం మేరకు ఇంగ్లాండ్, మక్కా-మదీనా, ఇరాక్, ఇరాన్, తదితర ప్రాంతాలను మౌల్వీ పర్యటించారు. స్వదేశం వచ్చిన మౌల్వీ అహ్మదుల్లా 'సూఫీ' సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై 'ఖాద్రి' సంప్రదాయానికి చెందిన సయ్యద్ ఫుర్‌ఖాన్ అలీ షాహ్ శిష్యులయ్యారు. గురువాజ్ఞ మేరకు గ్వాలియర్ ప్రాంతంలో సూఫీ భక్తి తత్వాన్ని ప్రచారం చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో స్వదేశీయుల మీద విదేశీ శక్తుల సాగిస్తున్న పెత్తనాన్ని నిరసిస్తూ, దాన్ని అంతం చేసేందుకు ధర్మయుద్ధానికి సిద్ధం కావాల్సిందిగా ప్రజలను ప్రేరేపిస్తూ ప్రసంగాలు ఆరంభించారు. ఆగ్రహించిన ఆంగ్లేయాధికారులు ఆయన మీద రాజద్రోహం నేరం మోపి నిర్బంధించారు. ఆ సమయంలో 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం ఆరంభం అయ్యింది. ఆ సమరంలో భాగంగా మౌల్వీ అహ్మదుల్లా షాహ్ బ్రిటిష్ బలగాలతో తలపడటం ఆరంభించి పలు చోట్ల ఆంగ్లేయ సైన్యాలను మట్టికరిపించి అజేయులుగా నిలిచారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ హిక్మతుల్లా, అవధ్ రాణి బేగం హజరత్ మహల్, రోహిల్ ఖండ్ అధినేత ఖాన్ బహుదూర్ ఖాన్, మొగల్ రాకుమారుడు ఫిరోజ్ షాహ్‌లు లాంటి ప్రముఖులు ఆంగ్లేయుల మీద సాగించిన పోరాటాలలో మౌల్వీ అహమ్మదుల్లా ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆ కారణంగా ఆ యోధుణ్ణి పట్టి బంధించిన వారికి గానిని ఆయన శిరస్సును ఖండించి తెచ్చిచ్చిన వారికి గాని ఈస్ట్ ఇండియా కంపెనీ 50,000 రూపాయల నజరానా ప్రకటించింది. ఈ నజరానా కోసం పోవెన్ రాజు జగన్నాథ సింహుడి సోదరుడు ఆశపడ్డాడు. జగన్నాథ సింహుడి ఆహ్వానం మీద చర్చల కోసం మౌల్వీ పోవెన్ వచ్చారు. అదను కోసం ఎదురు చూస్తున్న రాజు సోదరుడు 'రాజా ప్రక్కనే ఉన్న...మౌల్వీ పై గురి చూసి కాల్పులు జరిపాడు. ఆ దుర్మార్గుని హస్తాలలో మౌల్వీ హతుడైపోయాడు. ఆ పిరికి పందలు... మౌల్వీ శిరస్సు ఖండించి, దాని పై గుడ్డ కప్పుకొని చేరువనే 13 మైళ్ళ దూరాన ఉన్న బ్రిటిష్ ఠాణా షాజహన్‌పూరుకు తీసుకు వెళ్ళారు...రక్తం ఓడుతున్న ఆ పవిత్ర శిరస్సును ఆ నీచులు ఆంగ్లేయుల ముందు కానుకగా ఉంచి వారి పాదాల చెంత మోకరిల్లారు...నీచమైన దేశ ద్రోహానికి తలపడిన ఆ 'పోవెన్ పశువు'కు 50 వేల రూపాయల పారితోషికం లభించింది!'. ఆ విధంగా మౌల్వీ 1858 జూన్ 15న అమరులయ్యారు. మౌల్వీ అహమ్మదుల్లా షాహ్ ఫైజాబాది మరణ వార్తను ఖచ్చితంగా ధృవపర్చుకున్నాక 'ఉత్తర భారతదేశంలో బలిష్టమైన శత్రువు' అడ్డు తొలిగిందని ఆంగ్ల సైన్యాధికారులు ఆనందపడ్డారు. ◆



MOULVI AHMADULLAH SHAH FYZABADI (1787-1858)

Moulvi Ahmadullah Shah Fyzabadi, who created panic among the British camps, was born in 1787 in Chennai of present Tamil Nadu State. His father was Moulvi Mohammad Ali Khan. Moulvi's original name was Syed Ahmed Ali Khan. Due to his spritual knowlege, he acquired the title Moulvi. He was regarded and respected as Moulvi by the people. He received training in Martial arts along with other academic studies. Moulvi Ahmadullah Shah went on a tour to England, Iraq, Iran and Mecca and Madina on the invitation of the Nizam, Nawab of Hyderabad. After returning to India, Moulvi Ahmadullah got attracted towards the Sufi ideology and became the disciple of Syed Furkhan Ali Shah, who belonged to the 'Quadri' silsila. Ahmadullah Shah was sent to Gwalior by his Pir (Guru) to propagate the Sufi ideology among the people. While preaching Sufi philosophy to people, he was also inspiring them to revolt against the exploitative foreign rule. This angered the British officials, who imprisoned him on charges of treason. Meanwhile, the The First War of Indian Independenc of 1857 broke out. Moulvi Ahmadullah plunged into it and fought against the forces of East India Company and registered several victories over them. Moulvi Ahmadullah had personally participated in several battles in the first war of independence, which were fought by Sardar Hikhmatullah (formaly Deputy Collector in East India Company), Begum Hazarat Mahal, (Queen of Awadh), Khan Bahadur Khan (ruler of Rohilkhand), Firoz Shah, (Moghal Prince). The East India Company announced a reward of Rs. 50,000, to catch Moulvi Ahmadullah alive or dead. The greedy brother of Jagannath Sinha, the king of Powen, shot the Maulvi dead, when he went to Powen to invite Sinha into the First war of Independence. Moulvi Ahmadullah Shah Fyzabadi was beside the Sinha at Powen when he was shot dead. Later, Sinha's brother beheaded Moulvi Ahmadullah and took his head covered with a cloth to the nearest British police station at Shahjahanpur. Thus, Moulvi Ahamadulla Shah Fyzabad attained martyrdom on 15 June, 1858. 'The beast of Powen', who committed the worst treason, got a reward of Rs.50,000-00 from the British. The British generals were over joyed with the news of death of Moulvi Ahamadull Shah Fyzabadi. They felt that they were able to eliminate a 'very powerful enemy of East India Company in North India'.◆



SHAIK BIKHARI SAHEB

(1819-1858)

Source : Bharath ke swatantrata Andolan me Bihar ka yogadan (Hindi), Bihar State Govt. Publications, Patna.



షేక్ బిఖారి సాహెబ్ (1819-1858)

సామ్రాజ్యవిస్తరణకు ఆంగ్లేయుడు జనరల్ డల్హౌసీ రూపొందించిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం పట్ల ఆగ్రహోగ్రుడుడై స్వదేశీపాలకులకు అండగా, పరాయి పాలకుల మీద రణదుంధుబి మ్రోగించిన యోధుడు షేక్ బిఖారి సాహెబ్. బీహార్ రాష్ట్రం రాంచి జిల్లా బుడ్ముా థానా పరిధిలోని హుప్టే గ్రామంలో ఆయన 1819లో జన్మించారు. స్వగ్రామంలో ప్రాధమిక విద్య తరువాత సైనికునిగా ఉద్యోగంలో చేరారు. బడాకాఘడ్-జగన్నాధ్‌పూర్ పాలకుడు ఠాకూర్ విశ్వనాధ్ సహదేవ్ ఆహ్వానం మేరకు ఆయన సంస్థానంలో చేరి అచిరకాలంలోనే దివాన్ పదవి చేపట్టారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఉన్నతాధికారి లార్డ్ డల్‌హౌసి రాజ్య సంక్రమణ సిద్ధాంతం తెచ్చిపెట్టిన ప్రమాదాన్ని గ్రహించి ఆంగ్లేయులతో ఇక పోరాటం తప్పదన్న నిర్ణయానికి వచ్చారు. ఆంగ్లేయుల చర్యల పట్ల అసహనంతో ఉన్న స్వదేశీ పాలకులను సమైక్య పర్చేందుకు అమానత్ అలీ అన్సారి, కరామత్ అలీ అన్సారి, షేక్ హోరే అన్సారి తదితరులను తన ప్రతినిధులుగా వివిధ ప్రాంతాలకు పంపారు. ఒక వ్యూహం ప్రకారంగా ఆంగ్ల సైన్యంలోని రాం విజయ్ సింగ్, నాదిర్ అలీల సహకారం రాబట్టి 1857లో హజారీబాగ్ జిల్లా రాంఘడ్‌లోని ఆంగ్లేయుల సైనిక స్థావరం మీద దాడి చేసి తొలి విజయం సాధించారు. ఆ విజయం తెచ్చిపెట్టిన ఉత్సాహంతో షేక్ బిఖారి సాహెబ్ తన బలగాలతో సంతాల్ పరగణాలోకి ప్రవేశించారు. పరగణాలోని దుంకా వద్ద స్వదేశీ బలగాల రాక కోసం ఎదురు చూస్తు కూర్చున్న ఆంగ్లేయాధికారిని పరాజితుడ్ని చేశారు. ఈ పోరాటంలో అధికారి మృత్యువాత పడ్డాడు. బిఖారి సాధించిన ఈ ఘన విజయాలతో సంతసించిన ఠాగూర్ విశ్వనాధ్ సహదేవ్ విజయోత్సవాలు జరిపారు. ప్రతీకారం లక్ష్యంగా ఈస్ట్ ఇండియా కంపెనీ బలగాలు దానాపూర్ స్థావరంలో పెద్దఎత్తున కేంద్రీకృతమైన విషయం తెలుసుకుని షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రావ్ సింగ్ తమ బలగాలతో రాంఘడ్ చేరుకున్నారు. అక్కడ ఇరుపక్షాల మధ్య భయానక పోరాటం సాగింది. ఆంగ్లేయుల భారీ బలగాలను ఎదుర్కొడానికి షేక్ బిఖారి సైనికుల వద్దనున్న ఆయుధ సంపత్తి చాల్లేదు. చివరకు బాణాలు, వడిసెలు, రాళ్ళు-రప్పలతో స్వదేశీ బలగాలు ఆంగ్లసైన్యంతో తలపడ్డాయి. ఆంగ్లేయాధికారులకు కంటి మీద కనుకు లేకుండా చేసిన ఈ పోరాటాలకు వ్యూహకర్త షేక్ బిఖారి మీద కంపెనీ అధికారులు ఆరెస్టుకు దృష్టి సారించారు. స్వదేశీ సైన్యంలోని దురాశాపరులను ఆకర్షించి, ప్రలోభపెట్టి షేక్ బిఖారి స్థావరం రహస్యాన్ని తెలుసుకున్నారు. అంగ్ల సైన్యాధికారి మెక్‌డోనాల్డ్ భారీ బలగాలతో సాగి షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రావ్ సింగ్‌లను నిర్బంధించారు. ఆ ఇరువురి మీద ఎటువంటి విచారణ జరపకుండా 1858 జనవరి 8న షేక్ బిఖారి, టికౌత్ ఉమ్రావ్ సింగ్‌లను చెట్టుకు ఉరిదీశారు. ఆ సందర్భంగా కమాండర్ మెక్‌డోనాల్డ్ షేక్ బిఖారి సాహెబ్ గురించి ప్రస్తావిస్తూ, 'among the rebels bikhari is the most hazardous and notorious mutineer' అని పేర్కొన్నాడంటే షేక్ బిఖారి సాహెబ్ ఆంగ్లేయులను ఎంతగా హడలెత్తించారో తెలుస్తుంది.◆



SHAIK BIKHARI SAHEB (1819-1858)


Shaik Bikhari Saheb raged against General Dalhousee's 'Doctrine of Lapse' whose sole objective was to expand the British empire. He stood in support of the freedom loving native rulers and fought against the foreign rulers. He was born in 1819 in a village called Hupte which was in the jurisdiction of Budmu police station in Ranchi district of Bihar. His father's name was Shaik Buland. After completing school education in his native village, Bikhari joined army as a soldier. Later he went to Oudaghar province on the invitation of its ruler Thakur Viswanadha Sahadev and soon he became the Diwan of the province. He sensed the imminent danger of 'Doctrine of Lapse' by the British and that it would be inevitable. He sent special emissaries like Amanath Ali Ansari, Karamath Ali Ansari and Shaik Hore Ansari to various provinces to unite the rulers who were impatient with the expansionist activities of British. In a strategic move and with the cooperation of Ram Vijay Singh and Nadir Ali Khan of the East India Company, he initially attacked the army head quarters of the British at Ramghad of Hazaribagh district in 1857 and won the battle. Buoyed by this victory, he entered Santhal paragana with his forces and defeated the British forces at Bhanuka. Some British officers were killed in the battle. Thakur Viswanadh celebrated the victories. Having been informed of a heavy deployment of company forces at Danapur, Bikhari and Tikontha Umrao Singh reached Ramghad along with their forces. A terrible battle ensued. Though the native soldiers ran short of arms and ammunition to face the heavily armed British forces, they used arrows and stones in the battle. Eventually, the British officers cast their glance on Bikhari, the strategist who created sleepless nights for the British rulers. They lured some of the greedy persons from the native forces and found the secret place of Bikhari. Commander MC Donald went there in person with a huge contingent and captured Bikhari and Umrao Singh on 6 Jan, 1858. Later they hanged both of them, to a tree with out any trial. In that context, MC Donald said:'Among the rebels, Bikahri is the most hazardous and notorious mutineer.' This shows the extent to which Shaik Bikhari Saheb terrified the British officers.◆



AZIMULLAH KHAN


(-1859)

Source : 1857 -A pictorial Presentaion, Govt of India Publications, New Delhi.



అజీముల్లా ఖాన్ (-1859)

స్వదేశీ పాలకులు, సంస్థానాధీశులు బ్రిటిష్ పాలకులపై మండిపడుతున్న రోజుల్లో శక్తి కంటే యుక్తి మంచి ఫలితాలనిస్తుందని భావించి 1857 నాటి పోరాటాలకు వ్యూహరచన చేసిన మేధావులలో ఒకరుగా ఖ్యాతిగాంచిన అజీముల్లా ఖాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జన్మించారు. చిన్నతనంలోనే ఆంగ్లం, ఫ్రెంచి భాషలను నేర్చుకున్న ఆయన కాన్పూరు విద్యాలయంలో విద్యార్థిగా చేరారు. అక్కడ విద్యాభ్యాసం తరువాత ఆ విద్యాలయం అధ్యాపకుడయ్యారు. అజీముల్లా ఖాన్ ప్రతిభ గురించి విన్న కాన్పూరు అధినేత నానా సాహెబ్ పీష్వా తన పక్షాన వకీలుగా బాధ్యతలు నిర్వహించేందుకు ఆహ్వానించారు. ఆ ఆహ్వానం మీద ఆయన ఇంగ్లాండు వెళ్ళి అక్కడ రెండేళ్ళు గడిపారు. ఆ సందర్భంగా బ్రిటిషర్ల రాజకీయాలను, వారి ప్రవర్తనను, వ్యవహార సరళిని గమనించిన ఆయన ఇండియాకు తిరిగి వస్తూ పలు ఇతర దేశాలను పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మాల్టా చేరుకున్నప్పుడు, ఆంగ్లో-ఫ్రెంచి సైన్యాలను రష్యా సైన్యాలు మాల్టా వద్ద పరాజయం పాల్జేయడం గురించి తెలుసుకున్నారు. ఆ కారణంగా రష్యా సైనికపాటవాన్ని పరిశీలించేందుకు అజీముల్లా ఖాన్ అటునుండి కానిస్టాంటునోపుల్ వెళ్ళారు. ఆ తరువాత ఫ్రాన్స్, క్రీమియాలను సందర్శించి ఆయా దేశాల రాజకీయాలను, యుద్ధ ప్రక్రియలను అధ్యయనం చేశారు. స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల కోసం ప్రజలు సాగించిన పోరాటాలను గమనించారు. ఆ క్రమంలో అజీముల్లాలో దాగి ఉన్న స్వతంత్ర-స్వేచ్ఛాయుత ఆలోచనలకు మరింతగా పదునుపెట్టాయి. ఈ సందర్భంగా ఇండియాలో బ్రిటిష్ పాలనాధికారానికి చరమగీతం పాడేందుకు తమతో సహకరించే పలు దేశాల అధినేతలతో రహస్య స్నేహ సంబంధాలను కుదుర్చుకునేందుకు ఆయన ప్రయత్నించారు. ఇండియా తిరిగి వచ్చాక నానాసాహెబ్‌తో తన ఆలోచనలను పంచుకుని 1857 నాటి చారత్రిక కాన్పూరు తిరుగుబాటుకు వ్యూహరచన చేశారు. ఈ మేరకు అంతా తమతో కలసి రావాల్సిందిగా కోరుతూ స్వదేశీ పాలకులకు, సైనికులకు నానా సాహెబ్ పేరిట అజీముల్లా ఖాన్ లేఖలు రాశారు. ఆంగ్లేయుల మీద ఎందుకు ధ్వజమెత్తాలో ఆ లేఖలలో సవివరంగా పేర్కొన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రజలను, స్వదేశీ సైనికులను కూడగట్టేందుకు 'పయామ్-యే-ఆజాది' అను పత్రికను హిందీ, ఉర్దూ భాషల్లో వెలువరించారు. ఆనాటి పోరాటాలలో నానా సాహెబ్‌తో పాటు బేగం హజరత్ మహల్, మౌల్వీ అహ్మదుల్లా షాహ్, ఝాన్సీ లక్ష్మీబాయి, మొగల్ రాకుమారుడు ఫిరోజ్ షాహ్, తాంతియా తోపేల లాంటి యోధులకు ఆయన మేధోపరమైన సేవలను అందించారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం పరాజయం అంచుకు చేరుకునేసరికి నానా సాహెబ్, హజరత్ మహల్, ఫిరోజ్ షా తదితరులతో ఆయన నేపాల్ అడవుల్లోకి నిష్క్రమించారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తుదకంటా పోరాడేందుకు అవసరమైన బలగాలను, ఆర్థిక సాధన సంపత్తిని సమకూర్చుకునే ప్రయత్నంలో అష్టకష్టాలు పడుతూ, నేపాల్ అడవుల్లోని భుట్‌వాల్ ప్రాంతంలో అజీముల్లా ఖాన్ 1859 అక్టోబరు మాసంలో కన్నుమూశారు. ◆



AZIMULLAH KHAN (-1859)

Azimullah Khan, who was renowned as a strategist in the First War of Indpendence, 1857, was born in Uttar Pradesh. At the time when native rulers, the heads of princely states were expressing desire to fight against the British with out any plan of action , Azimullah was of the opinion that planned action would yield more results than mere blind use of force.Thus, he formulated strategies to combat the British. He learnt English and French, studied at Kanpur College, where he became a teacher. Nana Saheb Peshwa, the ruler of Kanpur, came to know about the talents of Azimullah and offered him to be his advocate. Azimullah went to England on the invitation of Nana Saheb, to deal with the leagal matters of Kanpur State, where he spent a couple of years. He closely observed the politics of the British during his stay in England. He visited several countries during his return journey to India. When he reached Malta, he came to know that the Russian troops had defeated the Anglo-French troops at Malta.Therefore,hewent to Constantinople to observe the military capabilities of Russia. Later, he visited France and Crimea and observed the politics and war strategies of the rulers of respective countries. Their fight for freedom had influenced him and inspired him to work for freedom of India. Azimullah tried to establish friendly ties with those countries, which were ready to help in the struggle against the British. After returning to India, he shared his thoughts with Nana Saheb and wrote letters to the native rulers in order to garner support for the rebellion of 1857. In his letters , he explained to them the need for revolting against the British. He started a News Paper named 'Payaam-e-Azadi' in Hindi and Urdu to mould public opinion against the British. He helped Begum Hazarat Mahal of Awadh, Moulvi Ahmadullah Shah, Lakshmi Bai of Jhansi, the Moghal Prince Firoz Shah and Tantia Tope along with Nana Saheb in formulating strategies against the British. He retreated to the forests of Nepal along with Nana Saheb, Hazarat Mahal and others, when the First War of Independence had faced the situation of near defeat. Azimullah Khan passed away in October 1859 , while making efforts to secure financial and military support to fight back against the British.◆



MUHAMMAD BAKHT KHAN

(- 1859)

Source : Nayi Duniya, Urdu Weekly, 16-22, 2011, New Delhi.



ముహమ్మద్ భక్త్ ఖాన్ (-1859)

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక బలగాలను ఏకోన్ముఖంగా ఎదుర్కొనగల సమర్థుడి అవసరాన్ని తీర్చి ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామ వీరుల సర్వసేనానిగా బాధ్యతలు నిర్వర్తించిన ముహమ్మద్ భక్త్ ఖాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలోని సుల్తాన్‌పూర్‌లో జన్మించారు. బ్రిటిష్ సైన్యంలో 40 ఏండ్ల సుదీర్ఘ అనుభవాన్ని సొంతం చేసుకున్న ఆయన 1857లో రోహిల్ ఖండ్‌లో ఖాన్ బహుదూర్ ఖాన్ నేతృత్వంలో సాగిన పోరాటంలో ఆంగ్ల సైన్యాలను పరాజితుల్ని చేశారు. ఆ తరువాత బరెల్లీలోని ఈస్ట్ ఇండియా కంపెనీ ఖజానాను స్వాధీనం చేసుకుని, మరిన్ని సైనిక బలగాలను సమకూర్చుకున్న భక్త్ ఖాన్ తన బలగాలు, ఖజానాతో ఢిల్లీ చేరుకున్నారు. మొగల్ చక్రవర్తి బహుదుర్ షాహ్ జఫర్ ఆయనను స్వదేశీ సైనికులకు సర్వ సైన్యాధిపతిగా నియమించగానే సైనిక బలగాల పరిస్థితులను చక్కదిద్దారు. ఢిల్లీ నగరంలోని వ్యవహారాలను చక్కదిద్దాక పరిపాలన వైపు దృష్టి సారించిన ఆయన ప్రజాస్వామిక పద్ధతులకు శ్రీకారం చుట్టి 'మహాపరిపాలనా మండలి' ఏర్పరిచారు, ప్రత్యేక నగర పాలనకు 'రాజ్యాంగ విధానాన్ని' రూపొందించారు. స్వతంత్ర్య పాలనకు, వ్యక్తుల మధ్యన భేదాభిప్రాయాలు, స్వార్థం అంటరాదన్న ముందు చూపుతో చక్కని రాజనీతిజ్ఞతను ప్రదర్శించారు. ఢిల్లీలో ఆంగ్ల సైన్యాల మీద సాధించిన విజయంతో స్వదేశీ సైనికులు సరిపెట్టుకుని స్థిమిత పడితే లాభం లేదని భావించి ఢిల్లీ పరిసర ప్రాంతాలలోని సంస్థానాలలో కూడా బ్రిటిషర్ల పెత్తనాన్ని పూర్తిగా అంతం చేయాలన్నారు. ఆ దిశగా భక్త్‌ఖాన్ ప్రయత్నాలు చేస్తుండగా మొగల్ రాకుమారులు, రాజకుటుంబీకులు, వాణిజ్య ప్రముఖులు ఆయన మీద చక్రవర్తికి పితూరీలు చెప్పడంతో ఏర్పడిన అవాంఛనీయ పరిస్థితులను అర్థం చేసుకున్నారు. భక్తఖాన్ స్వచ్ఛందంగా సర్వసైన్యాధిపతి స్థానం నుండి తప్పుకున్నారు. స్వంత సైనికబలగాల అధినేతగా కంపెనీ సైనికుల మీద సాగిన పోరాటాలలో ఆయన పాల్గొన్నారు. చివరకు ఢిల్లీ పరాజయం తప్పదని తేలిపోగా చక్రవర్తి బహుదుర్ షాహ్ జఫర్‌ను కలిసి, తనతోపాటుగా అయోధ్యకు రావాల్సిందిగా కోరారు. చెప్పుడు మాటల వలన చక్రవర్తికి భక్త్‌ఖాన్ సలహా రుచించలేదు. ఢిల్లీ ఆంగ్లేయుల వశం కాగానే భక్త్‌ఖాన్ అయోధ్యకు వెళ్ళిపోయారు. అక్కడ ఆంగ్లేయులతో పోరాడుతున్న లక్నో మహారాణి బేగం హజరత్ మహల్ సైన్యంతో కలసి ఈస్ట్ ఇండియా కంపెనీ సైనికులతో సాగిన పోరాటాల్లో ఆయన పాల్గొన్నారు. చివరకు లక్నో పరాజయం తరువాత బేగం హజరత్ మహల్‌తో కలసి నేపాల్ పర్వత ప్రాంతాలలోకి తప్పించుకున్నారు. ఆంగ్లేయుల మీద పోరుకు మళ్ళీ సన్నాహాలు ఆరంభించారు. నేపాల్ అధినేత జంగ్ బహుదూర్ సహాయ నిరాకరణ వలన అవి సఫలం కాలేదు. అద్వితీయ కార్యదక్షత, రాజనీతిజ్ఞత, దార్శనికత ప్రజాస్వామిక దృష్టి, ధైర్యసాహసాలను ప్రదర్శించి, ప్రథమ స్వాతంత్ర్యసమరం పోరాట యోధుడిగా శత్రువు చేత కూడా శభాష్ అన్పించుకున్న మహమ్మద్ భక్త్ ఖాన్ ఊపిరి ఉన్నంత వరకు ఆంగ్లేయులతో పోరాడుతూ 1859 మే 13న కదనరంగంలో నేలకొరిగారు. ◆



MUHAMMAD BAKHT KHAN (- 1859)

Mohammad Bakht Khan, was born in Sultanpur in Ayodhya, Uttar Pradesh. He provided able leadership to the heroes and heroines of The First War of Independence of India of 1857 against the forces of the East India Company, by taking up the responsibility of Commander-in-Chief. He had about 40 years of long experience in the British army. He defeated the British commanders in the rebellion led by Khan Bahadur Khan in Rohilkhand. Later, he captured the treasury of the East India Company in Bareilly and reached Delhi with his troops. He streamlined the troops after his appointment as the Commander-in-Chief by the Mughal Emperor, Bahadur Shah Zafar. He initiated democratic reforms by establishing the 'Greater Administrative Council' and formulated the Special Constitutional Policy. He felt that there should not be any influence of personal differences and selfishness on independent rule. Thus, Muhammad Bakht Khan demonstrated great statesmanship in his mission. He said that it was not enough if the British were drivan away them from Delhi; they were to be eliminated from nearby states of India as well. While Muhammad Bakht Khan was busy in his mission, the jealous members of the royal family and the selfish traders misguided the emperor Zafar. As he understood the situation, Bakht Khan voluntarily gave up his position as the Commander-in-Chief. Later, he fought several battles against the East India Company forces with his own troops. Finally, when the defeat of Delhi had become inevitable, Bakht Khan invited the emperor to go with him to Lucknow of Awadh state. But the emperor did not respond to his advice as he was under the influence of the cunning people around him. Then, Bakht Khan left Delhi and reached Awadh. Along with Begum Hazarat Mahal he fought against the British forces. But, when Lucknow was seized, he retreated to the Nepal hills along with Begum Hazarat Mahal. From there, Muhammad Bakht Khan started his efforts to fight back against the British force, but could not succeed in his attempts because of the non cooperation of the Nepal ruler, Jung Bahadur. Muhammad Bakht Khan, who revolted against the British and fought various battles successfully in the First War of Independence of India, died fighting unto the last on 13 May, 1859. ◆



KHAN BAHADUR KHAN
(1781-1860)

Source : Celebrating India, Mehar Fatima Hussain, Manak, New Delhi, 2009.



ఖాన్ బహదూర్ ఖాన్ (1781-1860)

పరాయి పాలకుల కబంధహస్తాల నుండి మాతృభూమిని విముక్తం చేసేందుకు తిరుగుబాటు శంఖారావం పూరించిన రొహిల్‌ఖండ్ అధినేత ఖాన్ బహదూర్ ఖాన్ 1781లో జన్మించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు కల్పించిన అధికార పదవిని వదులుకొని 70 ఏండ్ల వయస్సుడైన ఖాన్‌సాబ్ 1857 మే 31న రోహిల్‌ఖండ్ రాజధాని బరేలిలో స్వతంత్ర బావుటాను ఎగురవేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, ఆంగ్ల అధికారులను మట్టి కరిపించి రోహిల్‌ఖండ్ నుండి తరిమి కొట్టారు. ఈ సందర్భంగా రోహిల్‌ఖండ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 'భారతదేశ ప్రజల్లారా!' అని సంబోధించి చరిత్ర సృష్టించారు. 'మన పవిత్ర స్వాతంత్ర్య దినోత్సవం ఉదయించింది. ఆంగ్లేయులు మోసాలకు పాల్పడవచ్చు. ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులనూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలనూ రెచ్చగొడతారు. ముస్లింలారా! మీరు పవిత్ర ఖురానును గౌరవిస్తున్నట్టయితే, హిందువుల్లారా! మీరు గోమాతను ఆరాధిస్తున్నట్టయితే, మీలోని స్వల్ప విభేదాలను మరచి ధర్మయుద్ధంలో చేతులు కలపండి. ఒకే పతాకం కింద పోరాడండి. మన హిందూస్థాన్ మీద ఆంగ్లేయుల పెత్తనం సృష్టించిన మరకలను మీ రక్తంతో శుభ్రం చేయండి', అంటూ హిందూ-ముస్లింలకు పిలుపునిచ్చారు. నిజాయితీపరుడిగా ఖ్యాతిగాంచిన శోభారాం ప్రధానమంత్రిగా, రణరంగ యోధుడు ముహమ్మద్ భక్త్ ఖాన్ సేనానిగా ఖాన్ బహదూర్ ఖాన్ ప్రజల పాలకుడిగా బాధ్యతలు స్వీకరించారు. స్వతంత్రతకు ప్రతీక అయినటువంటి ఆకుపచ్చ జెండా రొహిల్‌ఖండ్‌లో రెపరెపలాడటం చూసి ఆంగ్లేయులు అదిరిపడ్డారు. హిందూ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ ముస్లింల పర్వదినాన గోవుల ఖుర్బాని ఖాన్ బహదూర్ ఖాన్ నిషేధించారు. ఆ స్ఫూర్తితో ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను మభ్యపెట్టి, రెచ్చగొట్టి, డబ్బు సంచులతో ప్రజల దేశభక్తిని కొనుగోలు చేసేందుకు ఆంగ్లేయులు సాగించిన కుటిల ప్రయత్నాలను ప్రజానీకం త్రిప్పికొట్టిన వైనాన్ని ఆంగ్లేయాధికారులే తమ నివేదికలలో పేర్కొన్నారు. చివరకు అపార సైనిక బలగాలతో ఆంగ్లేయ సైన్యాధిపతులు ఖాన్ బహదూర్ ఖాన్ కేంద్ర స్థానమైన బరేలిని చుట్టు ముట్టారు. ఆంగ్ల సైన్యాలతో చివరి నిమిషం వరకు పొరాడి, గత్యంతరం లేని పరిస్థితులలో కొద్దిపాటి సైన్యంతో 1858 మే 5న బరేలీ నుండి నేపాల్ అడవుల్లోకి ఖాన్ బహదూర్ ఖాన్ తప్పుకున్నారు. ఆంగ్లేయుల అనుకూలుడు నేపాల్ పాలకుడు జంగ్ బహుదూర్ రోహిల్లా నేత ఖాన్ బహుదూర్ ఖాన్ ఏమాత్రం సహకరించకపోగా, ఆయనను ఈస్ట్ కంపెనీ అధికారులకు అప్పగించాడు. ఆంగ్లేయులు విచారణ తంతు జరిపి అయన తోపాటుగా తిరుగుబాటులో పాల్గొన్న 243 మందికి ఉరిశిక్ష ప్రకటించారు. ఆ శిక్షలను బరేలీలోని బ్రిటిష్ కమీషనర్ పాత కార్యాలయం ఆవరణలో గల పెద్ద మర్రిచెట్టు వద్ద 1860 మార్చి 24న ఏకకాలంలో నిర్వహించడంతో సహచరులు, అనుచరులతోపాటుగా ఖాన్ బహదూర్ ఖాన్ 'మా తుజేఁ సలాం' అంటూ మాతృభూమి మట్టిలో ఐక్యమయ్యారు.◆




KHAN BAHADUR KHAN (1781-1860)

Khan Bahadur Khan, the ruler of Rohilkhand, who fought against the British to liberate the mother land, was born on 1781. Declining a very high official post offered by the East India Company, Khan Bahadur Khan revolted against the British at the age of 70. He declared Independence at Bareilly, the capital of Rohilkhand on 31 May, 1857. He created history by addressing the people of Rohilkhand as 'people of India' and gave a clarion call to them: 'the auspicious day of our freedom has dawned. The English may resort to deceit. They would try their hardest to incite Hindus against Mussalmans and vice-versa. Mussalmans, if you revere the Holy Quran, and Hindus, if you venerate the cow-mother, forget your petty differences and join hands in this holy war. Fight under one flag and with the free flow of your blood wash away the blemishes of the domination of the English over Hindustan'. Under the leadership of Khan Bahadur Khan, Shobharam had become the Prime Minister, who was known for his honesty, and Bakht Khan had become the Commander-in-Chief. When the Green Flag, the symbol of independence was hoisted in Rohilkhand, the British rulers were shocked. Khan Bahadur Khan took various steps to ensure harmony among the Hindus and the Muslims. He banned cow slaughter during the Hindu festivals. As a result of his several efforts, the British could not split the Hindus and the Muslims in order to fulfil their selfish interests. This is even admitted by the British themselves in their reports. Finally, the British commanders laid siege to Bareilly with huge troops. Khan Bahadur Khan fought against the enemy till the last minute, in the adverse situation. He retreated into the forests of Nepal with his nominal troops on 5 May, 1858. But Jung Bahadur, the ruler of Nepal who was pro-British, handed over Khan Bahadur Khan to the British . They tried Rohilkhand leader Bahadur Khan and 243 others who had participated in the fight against the East India Company, and executed them. All of them were hanged to a big banyan tree at the old office building of the British Commissioner in Bareilly on 24 March, 1860. Saluting the mother land, Khan Bahadur Khan, along with his compatriots merged into the soil of mother land, India.◆




BAHADUR SHAH ZAFAR
(1775-1862)

Source : 1857 -A pictorial Presentaion, Govt of India Publications, New Delhi, 2000




బహదూర్ షాహ్ జఫర్ (1775-1862)

1857లో భారతీయులలో ఆంగ్లేయుల పట్ల పెల్లుబికిన ఆగ్రహానికి ప్రతీకగా నిలచి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాయకత్వం వహించిన చివరి మొగల్ పాలకుడు బహదూర్ షాహ్ జఫర్ 14వ మొగల్ చక్రవర్తి అక్బర్ షాహ్ -2, ఆయన భార్య లాల్‌బాయిలకు 1775 అక్టోబరు 24న జన్మించారు. బహదూర్ షాహ్ జఫర్ ఆధ్యాత్మిక -లౌకిక విజ్ఞానార్జన తోపాటుగా యుద్ధ విద్యలలో సుశిక్షితులయ్యారు. ఆంగ్లేయుల పెత్తనం అతిశయించడంతో అసంతృప్తిగా ఉన్న ఆయన మీరట్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారుల మీద తిరగబడిన స్వదేశీ సైనికులు ఢిల్లీకి తరలి వచ్చి 1857 మే 11న ఎర్రకోటలోకి ప్రవేశించడంతో, మే 12న చక్రవర్తి హోదాలో దర్బారు నిర్వహించారు. ఆ తరువాత పలు నియామకాలు చేస్తూ ఆంగ్లేయుల మీద బహదూర్ షాహ్ జఫర్ యుద్ధం ప్రకటించారు. ఆయనతో కలసి వచ్చిన తిరుగుబాటు నాయకులతో మహా పరిపాలనా వ్యవహార మండలిని ఏర్పాటు చేసి హిందూ-ముస్లింలనే తేడా లేకుండా, విధేయత, సమర్థతలను బట్టి బాధ్యతలను అప్పగించారు. ఏ మతస్థుని మనోభావాలకు విఘాతం కలుగకుండా పలు విప్లవాత్మక చర్యలను తీసుకున్నారు. మాతృభూమి నుండి పరాయి పాలకులను పాలద్రోలమని ఇటు స్వదేశీ సైనికులకు, అటు ప్రజలకు బహుదూర్ షాహ్ జఫర్ తన చారిత్రాత్మక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆంగ్లేయుల తరిమివేసి ఎర్రకోట మీద పూర్తి పట్టు సాధించాక, ఢిల్లీ బయట పలు ప్రాంతాలలో సాగుతున్న తిరుగుబాట్లను గమనించి, ఆ యోధులందర్నీ ఢిల్లీకి రమ్మని ఆయన ఆహ్వానించారు. ఆ క్రమంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తి కేంద్రంగా మారిన ఢిల్లీని తమ పట్టు నుండి జారి పోనివ్వరాదని స్వదేశీ యోధులు, పునరాక్రమించుకోవాలని ఆంగ్లేయ అధికారులు వేసిన ఎత్తుగడల మధ్య 1857 సెప్టెంబరు 14 వరకు స్వదేశీ యోధులు, కంపెనీ బలగాల మధ్య 72 పోరాటాలు సాగాయి. 1857 సెప్టెంబరులో ఢిల్లీ పోరాటం చివరి దశకు చేరుకుంది. ఆంగ్లేయులు తమ బలగాలన్నిటిని కూడదీసుకుని ఢిల్లీ మీద మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. ఆ పోరాటంలో కంపెనీ సైన్యాలు ఢిల్లీ రక్షణ వలయాన్ని ఛేదించుకుని సెప్టెంబరు 14న ఎర్రకోటలోకి చొచ్చుకువచ్చాయి. చివరకు 19న ఎర్రకోటను పునరాక్రమించుకోవడంతో చక్రవర్తి జఫర్ తన పరివారంతో సెప్టెంబరు 20న హుమాయూన్ సమాధి భవనం వద్ద తలదాచుకోగా ఆయనను 21న అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపి ఆయనను నేరస్థుడిగా ప్రకటించి 1858 డిసెంబరు 4న రంగూన్‌కు పంపారు. ఈ విధంగా భారతదేశంలోని ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామ శక్తుల ఐక్యతకు కేంద్ర బిందువుగా నిలచిన చివరి మొగల్ చక్రవర్తి, ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామం నాయకులు బహదూర్ షాహ్ జఫర్ మాతృభూమిని నిరంతరం తలచుకుంటూ, 'జఫర్ నీ వెంతటి దురదృష్టంతుడివి ! నువ్వెంతగానో ప్రేమించిన మాతృభూమిలో నీ సమాధి కోసం రెండు గజాల చోటుకు కూడా నీవు నోచుకోలేదు' అంటూ బాధతో వాపోతూ 1862 నవంబరు 7న రంగూన్ జైలులో కన్నుమూశారు.◆



BAHADUR SHAH ZAFAR (1775-1862)


Bahadur Shah Zafar, the last Moghul Emperor, led the First War of Independence, which was recognized in the history as the symbol of anger among the people of India against the British. He was born on 24 October,1775. His father Akbar Shah-II was the fourteenth Moghul Emperor. Lal Bai was his mother. Bahadur Shah Zafar, besides gaining spirituval and wordly knowledge received training in martial arts. The Indian soldiers who revolted against the East India Company at Meerut in 1857 reached the Red Fort in Delhi on 1 May, 1857, Bahadur Shah Zafar conducted his court on May 12 and made various appointments and declared war against the British. Later, he established the Greater Administrative Affairs Council and assigned different responsibilities to diffrent people according to their abilities and loyalty, irrespective of religious affiliations. Bahadur Shah Zafar took revolutionary steps without hurting the religious feelings of Hindus and Muslims. He appealed to his soldiers and the 'people of India' to defeat the British. After the retreat of the British, Bahadur Shah Zafar invited the warriors, who were revolting against the East India company outside Delhi. The Indian warriors were determined not to lose Delhi. But the British were conspiring and repeatedly making attempts to capture Delhi. Under such a grave situation, fierce fighting took place 72 times between the Indian warriors and the East India company troops till 14 September ,1857. Finally the British troops entered the Red fort and completely captured it on 19 September, 1857. Bahadur Shah Zafar with some of his family members had to retreat and take shelter at Humayun's Tomb, where Zafar was captured by the British on 21 September, 1857. Later, the British tried Zafar and declared him an offender and deported him to Rangoon Jail on 8 December, 1858. He was accompanied by his beloved Begum Jeenath Mahal and his two sons. He and his family members led a very miserable life in Rangoon Jail for a period of four years. Later on the last Moghal King Bahadur Shah Zafar breathed his last in the jail on 7 November, 1862. He bemoaned pognantly: 'How unfortunate you are Zafar! You do not have the fortune of having at least two yards of land in your beloved mother land for your grave'.◆



MOHAMMAD SHER ALI


(1842-1872)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987.



ముహమ్మద్ షేర్ అలీ (1842-1872)

ఆంగ్లేయుల పట్ల భారతీయులలో గల వ్యతిరేకతకు నిలువెత్తు రూపంగా నిలచిన ముహమ్మద్ షేర్ అలీ ప్రస్తుత పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1842లో జన్మించారు. చిన్ననాటనే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వహాబీ యోధులు సాగిస్తున్న పోరాటాలకు ఆయన ఉత్తేజితులయ్యారు. ఆ పోరాటాల పట్ల బాగా ఆకర్షితులయ్యారు. 1863లో ఆయన కుటుంబం పెషావర్ నుండి అంబాల వచ్చి స్థిరపడింది. అంబాలలో జరిగిన వ్యక్తిగత ఘర్షణల కారణంగా 1868 ఏప్రియల్ 2న ముహమ్మద్ షేర్ అలీ ఉరిశిక్షకు గురయ్యారు. ఆయనను జైలుకు తరలించగా, అలీ మంచి ప్రవర్తన కారణంగా, ఆ శిక్షను కాస్తా ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు ద్వీపాంతరవాస శిక్షగా మార్చారు. 1869లో ఆయనను అండమాన్ జైలుకు పంపారు. వహాబీ ఉద్యమ కార్యకర్తగా దేశం కోసం, స్వజనుల కోసం ఏమీ చేయకుండానే జైలులో ఇరుక్కు పోయానని షేర్ అలీ మధన పడ్డారు. వహబీ యోధుల మీద ఆంగ్లేయాధికారులు సాగిస్తున్న దమనకాండను ఆయన ఏమాత్రం సహించలేక స్వదేశీయుల మీద పెత్తనం చలాయిస్తున్న ఆంగ్లేయుల మీద ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారు. ఆ లక్ష్యం దిశగా తగిన పథకం రూపొందించున్నారు. ఆయన తన ఎత్తుగడలను పూర్తిగా మార్చేసి సత్ప్రవర్తనతో ఆధికారుల మన్ననా పొంది జైలులోని ఖైదీలకు క్షవరం చేసేందుకు నియమితులయ్యారు. ఆ తరువాత తనకు అవసరమగు సామాగ్రిలో భాగంగా తనకు లభించిన క్షుర కత్తిని శత్రుసంహారానికి ఉపయోగించుకొ దలిచారు. కాగా 1872 ఫిబ్రవరి 8న బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ మేవ్ అండమాన్ జైలుకు వచ్చాడు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న షేర్ అలీ, క్షురకర్మల సామాగ్రిలో ఉన్న పదునైన కత్తితో సిద్ధమై 'షేర్'లాగా ఆంగ్లేయుడి వేట కోసం కాపుకాసారు. ఆంగ్లేయాధికారి లార్డ్ మేవ్ జైలులోని గదులను సందర్శిస్తున్న సందర్భంగా ప్రణాళిక ప్రకారంగా అతది మీదకు లంఘించి క్షురకత్తితో క్షణాలలో ఆంగ్లేయుడిని హతమార్చారు. ఆ తరువాత జరిగిన విచారణలో లార్డ్ మేవ్ హత్యను ఎంతో ధైర్యంతో అంగీకరించారు. ఈ సందర్భంగా న్యాయస్థానంలో ఆయన మాట్లాడుతూ, 'నా మాతృభూమి విముక్తి కోసం ఏనాడయితే నేను పోరాట దీక్ష చేపట్టానో, ఆనాడే నా ప్రాణం మీద తీపిని వదలుకున్నాను...మన శత్రువులలో ఒకరిని నేను అంతం చేశాను...నేను నా కర్తవ్యాన్ని నిర్వర్తించాను...నా ఈ పవిత్ర కార్యంలో భగవంతుని వద్ద మీరంతా నాకు సాక్ష్యం' అని షేర్ అలీ ప్రకటించారు. ఆంగ్ల ప్రభుత్వ న్యాయస్థానం ఆయనకు మరణదండన విధించగా ఉరిశిక్ష అమలు జరిగిన 1872 మార్చి 11న కూడా ఆయన మాట్లాడుతూ, 'నేను చేసిన పని పట్ల కించిత్తు కూడా బాధపడటం లేదు...ఎంతో గర్విస్తూ, మరణాన్ని స్వీకరిస్తున్నాను' అన్నారు. ఆ యోధుని త్యాగాన్ని, సాహసాన్ని స్మరిస్తూ, ఆ తరువాతి కాలంలో మాతృదేశ విముక్తి కోసం బ్రిటిష్ వలస పాలకులతో పోరాడిన ప్రతి విప్లవకారుడు ముహమ్మద్ షేర్ అలీ ధైర్య -సాహసాలను, నిబద్ధతను ఆదర్శంగా తీసుకున్నారని ప్రముఖ చరిత్రకారుడు శాంతిమోయ్ రాయ్ ఘనంగా నివాళులు అర్పించారు.◆



MOHAMMAD SHER ALI (1842-1872)

Mohammad Sher Ali, an embodiment of anti-British spirit , was born in 1842 at Peshawar, presently in Pakistan. He was inspired by the Wahabi movement that arose against the British in his younger age. His family migrated to Ambala from Peshawar in 1863. He was sentenced to death on 2 April, 1868, by the British court in a case of personal clashes. However the death sentence was reduced to life imprisonment because of his good behaviour in the jail and he was transferred to the jail in Andaman. He was worrying in the Jail for his inability to do anything to the fellow countrymen. He was planning to take revenge against the British. He carefully designed a plan to reach his goal. He gained the confidence o the prison officials with his balanced behaviour and could secure an appointment as a barbar to give hail cut to co-prisoners. Mohammad Sher Ali was given material which can be used for hair cutting work, in which there was a sharp knife which he wanted to use to avenge himself on the enemy. While he was waiting for an opportunity , the British Viceroy Lord Mayo visited the Andaman Jail on February 8, 1872. Sher Ali was eagerly waiting to take revenge. He was awaiting the arrival of British official Lord Mayo . While the Viceroy was inspecting prison cells, Mohammad Sher Ali suddenly jumped over and assaulted the Viceroy with his knife. Thus he killed the Viceroy within no time. Later, he openly admitted his crime in the trial and said, 'I left all hopes on my life when I joined in the movement for the freedom of my country. I was able to eliminate at least one of our enemies. I was able to perform my duty. All of you would be the witness for my noble duty in the court of God.' Mohammad Sher Ali was again sentenced to death for killing the Viceroy. Before being hanged, Sher Ali said that 'he was not repenting for his deed, rather felt proud.' He was hanged on 11 March, 1872 at Viper Island. Historian Shantimoy Roy paid glowing tributes to him saying that 'Martyr Mohammad Sher Ali had become the role model for his next generation of revolutionaries, who fought against the British, as they were inspired by his gallantry, patriotism and commitment towards the cause of the country.' ◆



BEGUM HAZRAT MAHAL
(1830-1879)

Source : http://www.whereincity.com/india/great-indians/women/begum-hazrat.php




బేగం హజరత్ మహల్ (1830-1879)

మాతృభూమి కోసం ఆంగ్లేయ బలగాలతో తలపడిన అవధ్ రాజమాత బేగం హజరత్ మహల్ 1830లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫైజాబాద్‌లో జన్మించారు. ఆమెకు తల్లితండ్రులు పెట్టిన పేరు మొహమ్మది ఖానం. ఆమె తండ్రి గులాం హసన్ ఫైజాబాది. అవధ్ నవాబు వాజిద్ అలీ షాహ్ అంతఃపురం చేరిన ఆమె చిన్ననాటి నుండి చక్కని కవయిత్రిగా నవాబును ఆకట్టుకున్నారు. నవాబు ఏరి కోరి ఆమెను వివాహం చేసుకున్నారు. ఆ దంపతులకు మిర్జా బిర్జిస్ ఖదిర్ బహుదూర్ కలిగాడు. 1856 ఫిబ్రవరి 13న నవాబు వాజిద్ అలీషాను ఆంగ్లేయులు నిర్బంధించి, మార్చి 13న కలకత్తా పంపి అవధ్‌ను అక్రమంగా ఆక్రమించుకున్నారు. ఈ చర్య వలన ప్రజలలో కలిగిన అసంతృప్తి-ఆగ్రహానికి బేగం హజరత్ మహల్ ప్రతీకగా నిలిచారు. 1857 మే 31న అవధ్ రాజ్యం రాజధాని లక్నో లోని ఛావనీలో బేగం హజరత్ మహల్ నాయకత్వాన స్వదేశీ యోధులు, ప్రజలు సమావేశమై స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని జూన్ మాసం నాటికి ఆంగ్లేయుల అధికారం ఆనవాళ్ళు అవధ్ రాజ్యంలో కనుమరుగు చేశారు. 1857 జూలై 7న బేగం హజరత్ మహల్ తన బిడ్డడు బిర్జిస్ ఖదీర్‌ను అవధ్ నవాబుగా ప్రకటించారు. ఆమె లక్షా ఎనభైవేల సైనికులను సమకూర్చి, లక్షలాది రూపాయలను వ్యయంచేసి లక్నో కోటను పునర్నిర్మించారు. మతం, కులం, ప్రాంతాల ప్రసక్తి లేకుండా పౌర, సైనికాధికార ప్రముఖులైన మమ్మూఖాన్, మహారాజ బాలకృష్ణ, బాబూ పూర్ణచంద్, మున్షీ గులాం హజరత్, ముహమ్మద్ ఇబ్రహీం ఖాన్, రాజా మాన్‌సింగ్, రాజా దేశిబక్ష్ సింగ్, రాజా బేణిప్రసాద్ లాంటి వారితో రాజ్యపాలన కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. షర్ఫుఉద్దౌలా ముఖ్యమంత్రిగా, రాజా జై లాల్ సింగ్ కలెక్టర్‌గా నియమించారు. బ్రిటిష్ బలగాలతో ఢీ అంటే ఢీ అంటూ బేగం హజరత్ మహల్ సుమారు 10 మాసాల పాటు ప్రత్యక్ష పాలన చేసి ప్రజలను, ఇతర స్వదేశీపాలకులను ఉత్తేజితుల్ని చేశారు. 1858 నవంబర్ 1న విక్టోరియా మహారాణి విడుదల చేసిన ప్రకటనకు దీటుగా చారిత్రాత్మక ప్రకటన 1858 డిసెంబర్ 31న ఆమె విడుదల చేశారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి కేంద్రంగా నిలచిన ఢిల్లీ ఆంగ్లేయుల స్వాధీనం కావడంతో 1859 మార్చిలో ఆంగ్ల సైన్యాధికారులు లక్నోను చుట్టుముట్టారు. భయంకర యుద్ధం సాగింది. పరాజయం తప్పని పరిస్థితులలో సహచరుల ఒత్తిడి మేరకు నానా సాహెబ్ పీష్వా తదితర తిరుగుబాటు నేతలతో కలిసి బేగం హజరత్ మహల్ నేపాల్ అడవుల్లోకి తప్పుకున్నారు. ఆమెను తిరిగి లక్నోకు రప్పించేందుకు ఆంగ్లేయులు లక్షల రూపాయల నజరానా ప్రకటిస్తూ, విలాసవంతమైన ఏర్పాట్ల ఆశ చూపినా స్వతంత్ర అవధ్ తప్ప మరొకటి లక్ష్యం కాదంటూ, బేగం చిట్టచివరి వరకు పోరుబాటన సాగారు. స్వతంత్ర అవధ్ రాజ్యం కోసం ప్రయత్నిస్తూ, భజనాతోపాటు సహచరులు పూర్తిగా తరిగిపోగా అతి సామాన్య జీవితం గడుతూ నేపాల్‌లోని ఖాద్మండ్‌లో 1879 ఏప్రిల్ ఏడున బేగం హజరత్ మహల్ కన్నుమూశారు. 1984లో భారత ప్రభుత్వం బేగం గౌరవార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ◆



BEGUM HAZRAT MAHAL (1830-1879)

Begum Hazrat Mahal, a prominent woman of 1857 rebellion, was born in 1830 Faizabad of Uttar Pradesh. Her actuval name was Muhammadi Khanum. Her father is Gulam Hussain of Faizabad. At her tender age itself, she showed good talent in literature. She was married to Wajid Ali Shah, the Nawab of Awadh. They were blessed with a son Mirza Birjis Khadir Bahadur. On 13 February, 1856, the British troops imprisoned Wajid Ali Shah. They sent him to Calcutta on 13 March and occupied Awadh illegitimately. This irked the people and native rulers. They revolted against the British under the leadership of Begum Hazrat Mahal. The native rulers and people met at Chavani area of Lucknow, the capital of Awadh on 31 May, 1857 and declared independence. They taught a lesson to the British troops and wiped out their power in Lucknow. Later, Begum Hazrat Mahal declared her son Birjis Khadir as the Nawab of Awadh on 7 July, 1857. As the King's mother, she gathered 1,80,000 troops and renovated the Lucknow fort spending huge amount of money. She established a high level committee for the good governance of the state in which she appointed members like Mummu Khan, Maharaja Balakrishna, Babu Purna Chand, Munshi Ghulam Hazrat, Mohammad Ibrahim Khan, Raja Man Singh, Raja Desibaksh Singh, Raja Beni Prasad and others. Sharaf-ud-Doula was appointed as Chief Minister and Raja Jail Lal Sing as Collector. Hazarat Mahal ruled the state on behalf of her son for about ten months and challenged the British force by inspiring patriotism among the people and the fellow native rulers. She issued a historic statement on 31 December, 1858 challenging the proclamation issued by the Queen Victoria on 1 November, 1858. But, when Delhi, the prime center for the First War of Independence was captured, the British troops surrounded and attacked Lucknow in March 1859. There was a fierce battle between the Company troops and the Begum troops. When defeat became inevitable, Begum Hazrat Mahal retreated to the Nepal forests along with the co-revolutionary leaders like Nana Sahib Peshwa and others. The British rulers offered her huge amount of money and luxurious facilities in order to bring her back to Lucknow. But, the Begum denied them and made it clear that nothing else was acceptable to her except Independent Awadh state. Begum Hazarath Mahal was struggling for the independence of her state till her last breath. She passed away at Khathmound of Nepal on 7 April, 1879. In 1984 Government of India released a postal stamp in her honour. ◆



MOULVI SYED ALLAVUDDIN
(-1884)

Source : States Re-organisation, A case study of Andhrapradesh, Captain LP Rangareddy, Voice of Telangana, Hyderabd, 2013.




మౌల్వీ సయ్యద్ అల్లావుద్దీన్ (-1884)

దక్షణ భారత దేశంలో బలమైన నైజాం సంస్థానంలో ఆంగ్లేయుల పెత్తనానికి వ్యతిరేకంగా ప్రజలను తిరుగుబాటుకు ప్రత్యక్షంగా ప్రోత్సహించిన ధార్మిక నాయకులు మౌల్వీ సయ్యద్ అల్లావుద్దీన్. ఆయన తిరుగుబాటును ప్రోత్సహించటమే కాకుండా స్వయంగా ప్రత్యక్ష పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజధాని, పూర్వపు నైజాం సంస్థాన రాజధాని కేంద్రం హైదరాబాద్ నివాసి. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభం కాగానే అల్లావుద్దీన్ తిరుగుబాటు కార్యకలాపాలను ముమ్మరం చేశారు. నిజాం నవాబు సంస్థానంలో భాగమైన ఔరంగాబాదులో ఆంగ్లేయుల మీద తిరుగుబాటు రగులుకుంది. ఆ తిరుగుబాటుకు శ్రీకారం పలికి అక్కడ నుండి ఆశ్రయం నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన యోధులను నిజాం ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ యోధులను విడుదల చేయాలన్న ప్రజల నిజాం నవాబు విజ్ఞప్తిలు పంపారు. ఆ విన్నతులను ఆంగ్లేయులకు సన్నిహితంగా వ్యవహరిస్తున్న నవాబు తిరస్కరించడంతో ఖిన్నులైన ప్రజలు, ప్రముఖులు 1857 జూలై 17న చారత్రిక మక్కా మసీదులో సమావేశం అయ్యారు. ఆ సమావేశంలో బ్రిటిష్ రాజ్య ప్రతినిధి నివాసం (బ్రిటీష్ రెసిడెన్సీ) మీద దాడి చేయాలని నిర్ణయించారు. నిర్ణయం మేరకు జూలై 17 మధ్యాహ్నం నాలుగు గంటల సమయానికి మౌల్వీ అల్లావుద్దీన్, మరో పోరాట యోధులు పఠాన్ తుర్రేబాజ్ ఖాన్‌ల నాయకత్వంలో సుమారు ఐదు వందల మంది యోధులు రణనినాదం చేస్తూ గుమికూడారు. ఆ సమూహం ప్రస్తుత సుల్తాన్ బజారు నుండి బ్రిటిష్ ఆధిపత్యానికి చిహ్నమైన 'బ్రిటిష్ రెసిడెన్సీ' మీద దాడికి ఉపక్రమించింది. ఆంగ్లేయులకు స్నేహహస్తం అందించిన నైజాం నవాబు ఈ దాడి విషయాన్ని ఆఘమేఘాల మీద ఆంగ్లేయాధికారులకు తెలిపారు. ఆంగ్లేయాధికారులు, నిజాం-ఆంగ్ల సైన్యాలు వ్యూహాత్మకంగా వ్యవహరించి, అదనపు బలగాలతో 'బ్రిటిష్ రెసిడెన్సీ' మొహరించాయి. అల్లావుద్దీన్, తుర్రేబాజ్ ఖాన్‌ల నేతృత్వం లోని ప్రజల దాడిని ఎదుర్కొన్నారు. ఆ రాత్రంతా ఇరుపక్షాల మధ్య కాల్పులు సాగాయి. చివరకు శత్రు బలగాలది పైచేయి కావడంతో స్వదేశీ యోధులు, దాడిని విరమించుకుని నిష్క్రమించారు. ఈ సాహసోపేత చర్యతో ఖంగుతిన్న ఆధికారులు, నిజాం-ఆంగ్ల సైన్యాలు ఆగ్రహించి హైదరాబాద్ నగర ప్రజల మీద విరుచుకుపడ్డాయి. మౌల్వీ అల్లావుద్దీన్‌ను పట్టిచ్చిన వారికి నాలుగు వేల రూపాయల నజరానా ప్రకటించగా మౌల్వీ అల్లావుద్దీన్ అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఒకటిన్నర సంవత్సరం పాటు పీర్ మహమ్మద్ అను సన్నిహితుని వద్ద ఆశ్రయం పొందిన మౌల్వీ స్వంతగడ్డ, స్వజనుల మీద ఆంగ్లేయుల పెత్తనానికి చరమగీతం పాడేందుకు సయ్యద్ భిక్కూ, సయ్యద్ లాల్, మహమ్మద్ అలీ లాంటి పోరాట యోధులతో సంప్రదింపులు సాగించారు. చివరకు ఆయనను ఆంగ్ల బలగాలు నిర్భంధించి, ద్వీపాంతరవాస శిక్ష విధించాయి. ఆయనను 1859 జూన్ 28న అండమాన్ దీవులలోని సెల్యులర్ జైలుకు పంపారు. ఆ జైలులో పాతికేళ్లు దుర్భర నిర్బంధ జీవితం గడిపిన మౌల్వీ సయ్యద్ అల్లావుద్దీన్ 1884లో కన్నుమూశారు. ◆




MOULVI SYED ALLAVUDDIN (-1884)

Moulvi Syed Allavuddin was a spiritual leader. He used to exhort people of Nizam State, one of the strongest princely states of South India, to rebel against the British hegemony. He stood in the forefront of the direct fight against the British Government. Moulvi Syed Allavuddin was a native of Hyderabad, the capital of erstwhile Nizam princely state. Allavuddin intensified his rebellious activities soon after First war of Independence of India was started in 1857. A rebelion started in Aurangabad which was part of Nizam state. It was arrested by Nizam Government at the earlier stage itself. The rebels who took part in the revolutionary activities in Aurangabad, escaped arrest and came to Hyderabad. They were arrested by the Nizam state police and kept in the jail. The people and prominent citizens of Nizam state were angry when Nizam rejected their plea to release the arrested rebels. They met in Mecca Maszid on 17 July, 1857 and decided to attack the British Residency in Hyderabad. That after noon at 4 P.M about five hundred people led by Moulvi Allavuddin and another revolutionary leader Patan Turrebaz Khan marched ahead from Sultan Bazar with war cries to attack British Residency, a symbol of British Supremacy. Nizam Nawab being a friend of the British, informed the English officers of the imminent attack. The armies of the English and the Nizam moved strategically and confronted the attackers with additional forces. Firing continued between two sides throughout the night. The rebels retreated as the enemy forces gained an upper hand. The angry armies of the British and the Nizam cracked down on the people of Hyderabad. An award of four thousand rupees was announced on the head of Moulvi Allavuddin. Moulvi went underground. After taking shelter for one and half year from his close friend named Peer Mohammed, he started consultations with freedom fighters like Syed Bhikkoo, Syed Lal and Mohammed Ali to put an end to the hegemony of the British on his land and people. At last British force arrested and sent him to the cellular jail in the Andaman on 28 June ,1859. After leading a miserable life of 25 years as a prisoner, Moulvi Syed Allavuddin passed away in 1884. ◆




MOULVI LIAQUTH ALI KHAN
(1817-1892)

Source : http://www.bagchee.com/web/files/books/2009/09/56257/thumb_286_42320.jpg



మౌల్వీ లియాఖత్ అలీ ఖాన్ (1817-1892)

1857 నాటి స్వాతంత్ర్యపోరాటాన్ని తొలుత సిపాయీలు ఆరంభించినా, అన్నివర్గాల ప్రజలు ఆ మహాసంగ్రామంలో భాగస్వాములయ్యారు. ఆ క్రమంలో తమ కలాలకు శలవు చెప్పి ఖడ్గాలను చేతపట్టి పోరాటంలో పాల్గొన్న పండితులలో మౌల్వీ లియాఖత్ అలీ ఖాన్ ఒకరు. ఆయన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అలహాబాద్ జిల్లా చాయిల్ తహసిల్‌లోని మహగావ్ గ్రామంలో1817 అక్టోబర్ 5న జన్మించారు. చేనేత కార్మికుల కుటుంబానికి చెందిన ఆయన తల్లి అమినాబి, తండ్రి సయ్యద్ మెహర్ అలీ. చిన్నతనంలోనే ధార్మిక పరిజ్ఞానం తోపాటుగా బ్రిటిష్ వ్యతిరేకతనూ సంతరించుకున్న మౌల్వీ లియాఖత్ అలీ ఖాన్ బ్రిటిష్ సైన్యంలో చేరి భారతీయ సైనికుల మనస్సుల్లో ప్రభుత్వ వ్యతిరేకతను నూరిపోయడం ఆరంభించారు. ఆ వ్యవహారాన్ని పసికట్టి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు ఆయనను సైన్యం నుండి బహిష్కరించారు. మౌల్వీ తన స్వగ్రామం మహగావ్ కేంద్రంగా ప్రజలకు ధార్మిక మార్గదర్శనం చేస్తూ ఉపాధ్యాయునిగా బ్రిటిష్ వ్యతిరేక ప్రచారాన్ని పున:ప్రారంభించారు. పరాయి పాలకుల హస్తగతమైన తన మాతృభూమి అలహాబాద్ మీద స్వదేశీ పాలన పునఃప్రతిష్ట చేయడం కోసం, న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రజలు ధర్మపోరాటం సాగించాలని ఉద్బోధించారు. ప్రజలలో, స్వదేశీ సైనికులలో దేశభక్తిని పెంపొందించటమే కాకుండా ఆంగ్లేయుల దుర్నీతిని ఎండగడ్తూ హిందూ-ముస్లిం-శిక్కుల మధ్య ఐక్యతను కాంక్షిస్తూ, 'పయాం-యే-అమల్' శీర్షికతో మౌల్వీ అలీ ఖాన్ ప్రబోధ గీతం రాశారు. అది మరో స్వాతంత్ర్య సమరయోధులు కాన్పూరుకు చెందిన అజీముల్లా ఖాన్ సంపాదకత్వంలోని 'పయాం-యే-ఆజాది' ఉర్దూ పత్రికలో ప్రచురితమై పోరాటయోధులను ఉత్తేజితుల్ని చేసింది. మౌల్వీ లియాఖత్ అలీ ఖాన్ లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ బ్రిటిష్ వ్యతిరేక వర్గాలను ఐక్యం చేయసాగారు. ఆ ప్రయత్నం కొంత వరకు ఫలితమివ్వగానే అంగ్లేయుల మీద దాడికి సన్నద్ధమయ్యారు. 1857 జూన్ 6న కలసి వచ్చి యోధులు, ప్రజలతో కలసి అలహాబాద్ పట్టణంలో ప్రవేశించి కంపెనీ అధికారులను తరిమికొట్టి నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చక్రవర్తి బహదుర్ షా జఫర్ ప్రతినిధిగా ప్రకటించుకుని పట్టణంలోని కౌసర్‌బాగ్ కేంద్రంగా చేసుకుని పాలనా వ్యవహారాలను చేపట్టారు. కంపెనీ అధికారి జనరల్ నీల్ (General Neill) తన బలగాలను సమకూర్చుకొని జూన్ 11న లియాఖత్ అలీ ఖాన్ స్థావరం మీద దాడి జరిపాడు. చివరి వరకు పోరాడిన మౌల్వీ ప్రతికూల పరిస్థితులలో జూన్ 17న యుద్ధభూమి నుండి తప్పుకున్నారు. మౌల్వీని పట్టిస్తే ఐదు వేల రూపాయల నజరానాను ప్రకటించారు. పద్నాలుగు ఏండ్లపాటు ఆంగ్లేయులకు దొరకకుండా అజ్ఞాతంలో గడిపిన మౌల్వీ నమ్మకద్రోహి సమాచారం మేరకు అరెస్టయ్యారు. 'మాతృదేశాన్ని ఆంగ్లేయుల నుండి విముక్తం చేసేందుకు మాత్రమే తాను ఆయుధం అందుకున్నాను' అని విచారణలో మౌల్వీ స్పష్టంగా ప్రకటించారు. చివరకు ఆజన్మాంత ద్వీపాంతరవాస శిక్షగురైన మౌల్వీ లియాఖత్ అండమాన్ దీవులలో 1892 మే 17న తనువు చాలించారు.◆



MOULVI LIAQUTH ALI KHAN (1817-1892)

Through the freedom struggle of 1857 was started by the sepoys, people from all walks of life took part in the war. Some scholars bade good bye to their pens and wielded swords to participate in the struggle for the independence of India. Moulvi Liaquth Ali Khan was one of them. He was born on 5 October, 1817 in a weavers family in Mahgaon village of Chayil Tahsil of Allhabad district, Uttar Pradesh. His mother was Aminabi and father was Syed Mehar Ali. He acquired religious knowledge and developed anti-British attitude right from his childhood. He joined British army and started indoctrinating anti-British ideas into the minds of Indian soldiers. East India company officers sensed this and expelled him form the army. Moulvi Liaquth Ali resumed his activities from his native village Mahagao giving religious guidance to the people on one hand and exhorting them to wage a righteous war against the British to secure our lawful rights and to reinstall native rule on the other. He started uniting anti-British groups in Allhabad. As his efforts yielded some result, he entered with his force Allhabad town, drove away East India Company force and officers and took control of the town. Moulvi declared himself as the representative of Delhi Emperor Bahadur Shah Jafar and ran the administration of the town from Kouserbagh as his head quarters. His wrote a song '*Peyam-e-Amal*' exposing the misdeeds of the British rule and seeking Hindu-Muslim-Sikh unity besides inspiring patriotism among countrymen and particularly Indian soldiers in the British army. It was published in '*Payam-e-Azadi*' an Urdu periodical edited by another freedom fighter Azeemullah Khan. General Neill of East India Company mobilised necessary forces and attacked Liaquth Ali's head quarters on 11 June 1857. Moulvi fought the battle valliantly till the end but left the battle field on 17 June under adverse circumstances. The company officers announced a huge reward on his head. Moulvi evaded capture for a period of 14 years. Later on, on a tip off from a traitor, he was captured by the British forces. In the trial that followed, he categorically declared that he had taken up arms only to emancipate his mother land from the yoke of the British. After the trial, Moulvi Liaquth Ali Khan was sentenced to life imprisonment and was extradited to Andamans, where he breathed his last on 17 May, 1892. ◆



MIRZA BIRJIS KHADIR BAHADUR

(1845-1892)

Source : http:/oudh.tripod.com/bq/bq.htm



మీర్జా బిర్జీస్ ఖదీర్ బహదూర్ (1845-1892)

పరాయిపాలకుల పెత్తనం నుండి స్వదేశాన్ని విముక్తం చేసేందుకు సాగిన పోరాటంలో భాగంగా చిన్న వయస్సులో స్వతంత్ర అవధ్ పాలనను చేపట్టిన మీర్జా బిర్జీస్ ఖదీర్ బహదూర్ 1845లో జన్మించారు. బేగం హజరత్ మహల్, అవధ్ నవాబు వాజిద్ అలీ షాహ్ తల్లితండ్రులు. ఆయన అసలు పేరు ముహమ్మద్ రంజాన్ అలీ బహదూర్. తండ్రి వాజిద్ అలీ షాహ్‌ను ఆంగ్లేయులు అరెస్టు చేసి అక్రమంగా ఆక్రమించుకున్న అవధ్ రాజ్యాన్ని తల్లి హజరత్ మహల్ మార్గదర్శకత్వంలో పునరాక్రమించుకుని 1857 జూలై 7న ఆయన అవధ్ పాలకుడయ్యారు. తల్లి హజరత్ మహల్ సమర్థవంతమైన మార్గదర్శకత్వం, స్వదేశీ యోధుల శౌర్యప్రతాపాల ఫలితంగా లక్నో నుండి ఆంగ్లేయులు పలాయనం చిత్తగించగా 10 మాసాల పాటు అవిచ్ఛిన్నంగా పాలన సాగించారు. 1858 నవంబర్ 1న విక్టోరియా మహారాణి విడుదల చేసిన ప్రకటనకు ధీటుగా స్వదేశీయులలో ధైర్యాన్ని నూరిపోస్తూ, విదేశీయుల కుయుక్తులను, కుట్రలను బహిర్గతం చేస్తూ బిర్జీస్ ఖదీర్ పేరిట 1858 డిసెంబర్ 31న చారిత్రాత్మక ప్రకటన విడుదలయ్యింది. బిర్జీస్ ఖదీర్ నుండి ఎదురైన పరాభవాన్ని భరించ లేని ఆంగ్ల సైన్యాధిపతులు కోలిన్ క్యాంప్‌బెల్, హ్యావ్‌లాక్, ఓట్రాంలు భారీ సైనిక బలగాలతో లక్నోను చుట్టుముట్టారు. ఆంగ్లేయులకు సిక్కులు, గూర్ఖా సైనిక బలగాలు అండగా నిలిచాయి. లక్నో ప్రజలు, స్వతంత్ర అవధ్ సైనికులు, ప్రజలు ప్రాణాలకు తెగించి పోరాడినా ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక బలగాలను ఓడించడం అసాధ్యమయింది. ఆ యుద్ధరంగంలో స్వయంగా పాల్గొన్న రాజమాత బేగం హజరత్ మహల్ చివరకు సహచరుల ఒత్తిడి మేరకు మిర్జా ఖదీర్‌తో నేపాల్ పర్వత ప్రాంతాల్లోకి నిష్క్రమించారు. ఆంగ్లేయుల మీద తిరిగి పోరాటానికి సన్నాహాలు చేస్తుండగా ఆయన తల్లి బేగం హజరత్ మహల్ 1879లో మరణించారు. కలకత్తాలో ఆంగ్లేయుల నిర్భంధంలో ఉన్న తండ్రి నవాబు వాజిద్ అలీ షాహ్ కూడా కన్నుమూశారు. తండ్రి వాజిద్ అలీషా మరణంతో అవధ్ వారసుడిగా మిగిలిన బిర్జీస్ ఖదీర్‌ను అవధ్ వారసత్వం నుండి తప్పించాలని ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు అనుకున్నారు. అందుకు గాను కుటిల యత్నాలను ప్రారంభించి చర్చల పేరుతో బిర్జీస్ ఖదీర్‌ను కలకత్తాకు రప్పించారు. ఆంగ్లేయుల కుట్రను గ్రహించలేకపోయిన బిర్జిస్ ఖదిర్ కుటుంబ సభ్యులతో కలకత్తా వచ్చారు. ఆ రాజకుటుంబం గౌరవార్థం ఆంగ్లేయులు విందు ఏర్పాటు చేశారు. 1893 ఆగస్టు 13న కుమారుడు ఖుర్షీద్ ఖదీర్, కుమార్తె జమాల్ ఆరా బేగంతో సహా ఆంగ్లాధికారులు ఇచ్చిన విందులో ఆయన పాల్గొన్నారు. ఆ విందులో ఆంగ్లేయులు ఏర్పాటు చేసిన విషాహారాన్ని ఆరగించటంతో బిర్జీస్ ఖదీర్ తన ఇరువురు బిడ్డలతో సహా ప్రాణాలు విడిచారు. భార్య మొహబత్ ఆరా బేగం, చిన్న కుమార్తె హుస్నా అదా బేగం ఆ విందుకు రాకపోవటంతో ఆ ప్రాణాంతక పన్నాగం నుండి బతికి బయపడ్డారు. ఈ విధంగా చివరి వరకు స్వతంత్ర అవధ్ కోసం తపించి, పోరాటం సాగించిన మీర్జా బిర్జీస్ ఖదీర్ బహదూర్ 1892 ఆగస్టు 14న ఆంగ్లేయుల కుట్రకు బలయ్యారు.◆



MIRZA BIRJIS KHADIR BAHADUR (1845-1892)

Mirza Birjis Khadir Bahadur, son of Wajid Ali Shah , the Nawab of Awadh and Begum Hazrat Mahal, was born in 1845. His original name was Mohammad Ramzan Ali Bahadur. He regained Awadh which was occupied illegitimately by the British and became the ruler of Awadh at a very younger age on 7 July, 1857, under the gurdianship of his mother Begum Hazrat Mahal. The British retreated from Lucknow because of the gallantry exhibited by the local warriors, native rulers under the able leadership of the Begum Hazarat Mahal. Later, Mirza Birjis Khadir was declared Nawab of Awadh. He ruled his kingdom Awadh for about 10 months. When Queen Victoria's proclamation was released on First November, 1858, a counter declaration was issued in the name of Birjis Khadir on 31 December, 1858. The British generals could not tolerate the challenge from Birjis Khadir. Consequently, the British generals Collin Campbell, Havelock, James Outram and others surrounded Lucknow with heavy troops. The Sikhs and Gurkhas fought on the side of the East India Company. Though the people of Lucknow and Awadh soldiers fought their level best, they could not win the battle. Left with no other option, Birjis Khadir and Begum Hazarat Mahal had to retreat to the Nepal forests. The Begum passed away in 1879 in Nepal and, later Wajid Ali Shah, the Nawab, too died in East India company prison at Calcutta. After the death of the Wajid Ali Shah, the British conspired to eliminate Birjis Khadir and his family. They invited him to Calcutta for discussions. Unaware of the cunning intentions of the British, Birjis Khadir reached Calcutta along with his family. Accompained by his son Khurshid Khadir and daughter Jamal Ara Begum, he attended the dinner hosted by the British on 13 August, 1893; they were served poisoned food. All the three died after consuming it. However, Mohabbat Ara Begum, wife of Birjis Khadir, and younger daughter Husna Ada Begum could survive, as they did not join for the dinner. Thus, Mirza Birjis Khadir Bahadur fell prey to the deceitful conspiracy of the British on 14 August, 1892.◆



RAHAMATULLAH MOHAMMAD SAYANI
(1847-1902)

Source : Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Somaiy, Mumbai, 1986.



రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని (1847-1902)

1885లో భారత జాతీయ కాంగ్రెస్ మొట్ట మొదటి సమావేశానికి మొత్తం 72 మంది హాజరు కాగా, అందులోని ఇరువురు ముస్లిం ప్రముఖులలో ఒకరైన రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని బొంబాయిలో 1847 ఏప్రిల్ 5న జన్మించారు. ఆంగ్లభాష పట్ల ముస్లిం సమాజంలో వ్యతిరేకత వ్యక్తమవుతున్న రోజుల్లో 1868లో ఆంగ్లంలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీని కూడా సాధించిన తొలిముస్లిం రహ్‌మతుల్లా. 1870లో న్యాయశాస్త్రం పూర్తి చేసిన ఆయన బొంబాయిలో సమర్థుడైన న్యాయవాదిగా పేర్గాంచారు. సంఘసేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననా పొంది 1876లో బొంబాయి మున్సిపల్ కార్పోరేషన్‌కు ప్రజాప్రతినిధిగా ఎన్నియ్యారు. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ 1888లో బొంబాయి కార్పోరేషన్ మేయర్ పదవి చేపట్టారు. 1888లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికైన రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని 1896 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఆ తరువాత 1896లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్లో సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. 1893లో బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ సమావేశాలకు, 1896 డిసెంబరులో కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ 12వ సమావేశానికి అధ్యక్షత వహించిన రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని అన్ని సాంఘిక జనసముదాయాల మధ్య ఐక్యత, మత సామరస్యం, శాంతి కోరుతూ ఆచరణాత్మకంగా విశేష కృషి సల్పారు. భారత జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ లాంటి ప్రముఖులు సాగించిన ప్రచార హోరుకు విరుద్ధంగా ముస్లింలు భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరాలని, ఉమ్మడి పోరాటాలలో భాగస్వామ్యం ఉన్నప్పుడే ఉమ్మడి సంపదలో వాటా పొందడానికి హక్కు లభిస్తుందని వాదించారు. జాతీయోద్యమం నిర్మాణానికి రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని గట్టి పునాదులు వేశారు. భారతదేశ సంపద తరలింపుకు గురవుతున్న విషయం, తద్వారా జరుగుతున్న నష్టాన్ని విశ్లేషణాత్మకంగా వివరిస్తూ, ప్రతి ఏడాది భారతదేశం నుండి ఇంగ్లాండుకు తరలించబతున్న సంపదకు సమానంగా అవసరమగు వాణిజ్య ప్రయోజనాలు భారతీయులకు దక్కడం లేదని గణాంకాలతో సహా సాధికారికంగా ప్రకటించారు. పన్నుల విధింపు విషయంలో ఆంగ్ల ప్రభుత్వం భారతీయుల పట్ల చూపుతున్న వివక్షను నిలదీశారు. సివిల్, మిలటరీ వ్యవస్థలలో అనుత్పాదక వ్యయం గణనీయంగా తగ్గాల్సిన అవసరాన్ని రహ్‌మతుల్లా వివరించారు. వ్యవసాయం, కరువు సమస్యలను అధ్యయనం చేసి 'ఆకలిని మించిన తిరుగుబాటు' ఉండదని సైద్ధాంతికంగా వివరిస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రిటిషర్ల బానిసత్వం, దోపిడి నుండి దేశాన్ని విముక్తం చేసేందుకు, ప్రజల స్థితిగతులలో మార్పు కోసం, శాంతి-సామరస్యం, సౌభాగ్యాల కోసం ఆహర్నిశలు శ్రమించి 'భారత దేశపు నిజమైన ముద్దు బిడ్డడు' గా ఖ్యాతిగాంచిన రహ్‌మతుల్లా మొహమ్మద్ సయాని 1902 జూన్ 4న అంతిమ శ్వాస విడిచారు. ◆



RAHAMATULLAH MOHAMMAD SAYANI (1847-1902)

Rahamatullah Mohammad Sayani was born on 5 April, 1847 in Bombay. He was one of the two famous Muslim representatives, who attended the first session of Indian National Congress in 1885, which was attended by 72 members only. Rahamatullah became the first post graduate in 1868 at a time when Muslims were highly averse to English education. Later, he obtained Law degree in 1870 and started practice as an advocate in Bombay and earned fame within a short span of time. He was able to attract the masses with his social work and got elected to Bombay Municipal Corporation in 1876. Later, he became the Mayor of Bombay Municipal Corporation in 1888 and, in the same year, became a Member of Bombay Legislative Council. He continued in the Bombay Legislative Council and was in that capacity till 1896. Rahamatullah Mohammad Sayani also became a member of the Imperial Legislative Council in 1896. He presided over the 12th session of the Indian National Congress. He worked hard for the promotion of religious harmony and peace among different sections of society. When Sir Syed Ahmed Khan was campaigning against the Indian National Congress, he powerfully countered the campaign. He appealed to the Muslims to join the Indian National Congress and pleaded that they could have the right to get their share in the collective wealth only when they joined the collective movements. Rahamatullah Mohammad Sayani laid strong foundations for the Indian national movement. He explained to people as to how national wealth eroded and consequent loss suffered by the people of India. He also challenged the bias in the British taxation system. Rahamatullah Mohammad Sayani made an authentic study on agriculture and famine problems and theoretically proved and warned the British rulers that there would not be any greater revolt than hunger. He sacrificed his life to liberate the country from the clutches of exploiting British rule and to change the lives of the people by bringing communal harmony. Rahamatullah Mohammad Sayani, who was adored by the people as the 'real fond son of India' passed away on 4 June, 1902. ◆



JUSTICE BRADRUDDIN TYABJI

(1844-1906)

Source : Bddruddin Tyabji, L Futehally, NBT, 1994.




జస్టిస్ బద్రుద్దీన్ తయబ్‌జీ (1844-1906)

జాతీయోద్యమంలో మూడుతరాల వ్యక్తులు ప్రధాన పాత్ర వహించిన ఘన చరిత్ర కలిగిన తయబ్ జీ కుటుంబానికి చెందిన జస్టిస్ బద్రుద్దీన్ తయబ్‌జీ. మహారాష్ట్రలోని కాంబేలో1844 అక్టోబర్ 8న జన్మించారు. ఆయన తండ్రి తయ్యబ్ ఆలీ, తల్లి అమినా తయబ్‌జీ. స్వదేశీ విదేశీ వ్యాపారాలలో తనదైన సామ్రాజ్యాన్ని సృష్టించుకు ప్రముఖ వ్యాపారవేత్త తయబ్ ఆలీ.ఆధునిక సత్సాంప్రదాయలను ఆయన గౌరవించారు. ఆచరించారు. సమకాలీన పరిస్థితులకు భిన్నంగా తయబ్ ఆలీ తన బిడ్డలకు ఆధునిక, ఆంగ్ల భాషల్లో చదువులు చెప్పించారు. ఆ వాతావరణంలో పెరిగిన బద్రుద్దీన్ తయబ్‌జీ చిన్న వయస్సులో ఉర్దూ, పర్షియన్, అరబిక్, గుజరాతి, మరాఠి భాషలను, కొద్దిగా ఆంగ్ల భాషను నేర్చుకున్నారు. 1865లో మోతి బేగంను బద్రుద్దీన్ వివాహమాడారు. 1867లో లండన్ వెళ్ళి న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకుని బొంబాయి వచ్చి అత్యధిక సంపాదన గల బారిస్టర్‌గా బద్రుద్దీన్ తయబ్‌జీ పేరు గాంచారు. బొంబాయిలో 'త్రీస్టార్స్'గా ఖ్యాతి గాంచిన ఫెరోజ్ షాహ్ మెహతా, కాశీనాథ్ తెలంగ్‌లతో తాను ఒకరిగా ప్రజల పక్షాన 1871లో ప్రారంభించిన ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రజా సేవారంగంలో ఆయన అడుగుపెట్టారు. ఆ క్రమంలో 1873లో బద్రుద్దీన్ తయబ్‌జీ బొంబాయి కార్పోరేటర్‌గా, 1882లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికయ్యారు. ఆంగ్ల ప్రభుత్వం భారతీయుల పట్ల అనుసరిస్తున్న విచక్షణా పూరిత విధానాలను ఆయన వ్యతిరేకించారు. 1885 డిసెంబర్‌లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడిన తరువాత బద్రుద్దీన్ తయబ్‌జీ ఆ సంస్థతో పూర్తిగా మమేకమయ్యారు. భారత జాతీయ కాంగ్రెస్ విధివిధాన నిర్ణయాలలో, రూపకల్పనలో బద్రుద్దీన్ తయబ్‌జీ ప్రధాన పాత్ర నిర్వహించారు. ముస్లింలను భారత జాతీయ కాంగ్రెస్‌కు దూరంగా ఉంచాలని ప్రయత్నించిన సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్, సయ్యద్ అమీర్ ఆలీ, నవాబు అబ్దుల్ లతీఫ్‌ల లాంటి ప్రముఖుల వాదనలను ఆయన సమర్థవంతంగా తిప్పికొట్టారు. 1887లో మద్రాసులో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ సమావేశాలకు బద్రుద్దీన్ తయబ్ జీ అధ్యక్షత వహించారు. 1895లో బొంబాయి ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించే వరకు భారత జాతీయ కాంగ్రెస్ పెరుగుదల, పటిష్టతకు ఆయన ఎంతగానో శ్రమించారు. సాంఘిక, విద్యా, ఆర్థిక రంగాలలో ముస్లింల పురోభివృద్ధిని, ముస్లిం సమాజంలో సంస్కరణలను కోరిన ఆయన ఆడపిల్లలకు ఆధునిక విద్య అవసరమన్నారు. ఈ మేరకు పలు సేవా-విద్యా సంస్థలను ఏర్పాటు చేసిన ఆయన పలు కార్యక్రమాలను చేపట్టారు. 1902లో బొంబాయి హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తయబ్‌జీ 1906లో పూర్తి స్థాయి న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అటు జాతీయవాదిగా, ఇటు ప్రధాన న్యాయమూర్తిగా, మరోవైపు ప్రజాసేవకుడిగా అపూర్వ సేవలందించారు. 'మొదట భారతీయుడుగా, ఆ తరువాత ముస్లింగా, తుదకు విశ్వమానవుడు'గా ఖ్యాతి గడించిన జస్టిస్ బద్రుద్దీన్ తయబ్‌జీ 1906 ఆగస్టు 19న ఇంగ్లాండులో కన్నుమూశారు.◆



JUSTICE BRADRUDDIN TYABJI (1844-1906)

Justice Badruddin Tyabji was born on 8 October, 1844 in Kambe, Maharashtra. He was from such a family from where its three generations participated in the Indian Independence Movement. His father was Tyyab Ali and mother Amina Tyabji. Tayyab Ali, who had built his own business empire of both domestic and foreign trade, gave English education to his children. Badruddin learned Urdu, Persian, Arabic, Gujarati, Marathi and a little English at a young age. He married Moti Begum in 1865. Tyabji went to London to study Bar-at-Law. He returned to India and set up legal practice in Bombay and became one of the highly paid Barristers of the day in Bombay. Along with his friends Feroz Shah Mehta and Kasinath Telang, he entred public life with an agitation of behalf of the people in 1871. The three friends were famously known as the 'Three Stars'. He became a corporator of Bombay Municipal Corporation in 1873 and later became a Member in the Bombay Legislative Council. He opposed the discriminating policies of the British. As one of the founding members of the Indian National Congress in December 1885, he dedicated himself to the cause of India's Freedom. He played a vital role in the Indian National Congress and was influential in its policy making. He also refuted the arguments of Sir Syed Ahmed Khan, Syed Amir Ali and Nawab Abdul Latif who had tried to wean the Muslims away from the Indian National Congress. Justice Badruddin Tyabji presided over the third session of the Indian National Congress in 1887 at Madras. He worked hard to strengthen the Indian National Congress until he became a Justice in the Bombay High Court in 1895. He sought socio-economic, educational reforms for the development of Muslims. He firmly believed that modern education was essential for girls not only for their development but also for the development of Muslim community as a whole. Hence he established several social service and educational institutions. He became the Acting Chief Justice of Bombay High Court in 1902, later became the full-fledged Chief Justice in 1906. He was the first Indian to have served the nation as a jurist and a nationalist. Justice Badruddin Tyabji, who was treated 'first as an Indian, next a Muslim and finally a universal human being', died on 19 August, 1906 in England.◆



MULLA ABDUL QAYYUM KHAN
(1853-1906)

Source : Artist imgae, based on the discription in books.




ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (1853-1906)

ప్రభువు ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిసినా ప్రజలపక్షం వహించి, జాతీయ ఉద్యమంలో భాగంగా బ్రిటిష్-నిజాం వ్యతిరేక పోరాటాల దిశగా ప్రజల్ని మేల్కొల్పిన తొలితరం వైతాళికులలో ఒకరైన ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ 1853లో మద్రాసులో జన్మించారు. ఆయన చిన్నతనంలోనే తల్లితండ్రులు హైదరాబాద్‌కు వచ్చి నైజాం సంస్థానంలో స్థిరపడ్డారు. అబ్దుల్ ఖయ్యూం దారుల్ ఉలూంలో పర్షియన్, అరబ్బీ భాషలను నేర్చుకున్నాక ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూరు వెళ్ళి ఉన్నత విద్య పూర్తి చేశారు. 1875లో హైదరాబాద్ సంస్థానంలో ఉద్యోగిగా ప్రవేశించి అచిరకాలంలో ఉన్నతాధికారిగా ఎదిగారు. 1880లో సరోజనీ నాయుడు తండ్రి డాక్టర్ అఘోరనాథ్ చటోపాధ్యాయతో అబ్దుల్ ఖయ్యూంకు కలిగిన పరిచయం హిందూ-ముస్లింల మధ్య ఐక్యతకు ప్రతీకగా నిలచి, హైదరాబాద్ సంస్థానంలో జరిగిన ప్రముఖ చారిత్రక సంఘటనలకు, ఇతర పరిణామాలకు కారణం అయ్యింది. ప్రజోపకర కార్యక్రమాల పట్ల చిన్నతనం నుండి శ్రద్ధ చూపుతూ వచ్చిన ఆయన ప్రజలలో విద్యావాప్తికి, నవ్య చైతన్యానికి ప్రాధాన్యత ఇచ్చి పలు సంస్థలను, సంఘాలను స్థాపించారు. డాక్టర్ అఘోరనాథ్‌తో కలసి, 1883 నాటి 'చందా రైల్వే పథకం వ్యతిరేక పోరాటం'లో స్వయంగా పాల్గొని ప్రజలకు నష్టదాయకమైన నైజాం నవాబు ఆజ్ఞలను సామాన్యప్రజలు కూడా వ్యతిరేకించ వచ్చన్న చైతన్యాన్ని ఆయన కల్గించారు. ఆ కారణంగా ప్రభువుల ఆగ్రహానికి గురైన అబ్దుల్ ఖయ్యూం హైదరాబాదు నగరం నుండి కొంతకాలం బహిష్కృతులయ్యారు. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరగ్గానే హైదరాబాద్ సంస్థానం నుండి సభ్యత్వం స్వీకరించిన మొట్టమొదటి ముస్లిం నేతగా ముల్లా అబ్దుల్ ఖయ్యూం చరిత్ర సృష్టించారు. సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ సాగిస్తున్న భారత జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారాన్ని ఎదుర్కొంటూ *Safir-e-Deccan* పత్రికలో ఆయన పలు వ్యాసాలు రాశారు. ఈ విషయమై 1905లో ఓ వివరణాత్మక కరపత్రం ప్రచురించి తన విమర్శకుల నోళ్ళు మూయించారు. ఆ క్రమంలో నిజాం ప్రభుత్వం తాఖీదులను కూడా ఏమాత్రం ఖాతరు చేయకుండా ముస్లింలను మాత్రమే కాకుండా సర్వజనులను భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరమని ఎంతో సాహసంతో అబ్దుల్ ఖయ్యూం పిలుపు ఇచ్చారు. 1905లో బెంగాలు విభజన వ్యతిరేకోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన ఆయన స్వదేశీ ఉద్యమానికి జవసత్వాలు అందించారు. మతసామరస్యం, శాంతి ప్రధాన ధ్యేయంగా హిందూ-ముస్లింల ఐక్యత దిశగా కృషి సాగించి, 'ఆయన హిందూ-ముస్లింల ఐక్యతా ప్రవక్త మాత్రమే కాకుండా ఐక్యతకు సజీవ రూపం' అని ప్రముఖులు, ప్రజల నుండి ప్రశంసలు పొందారు. ముల్లా అబ్దుల్ ఖయ్యూంలో పరిఢవిల్లిన పరోపకార భావనలు, దేశభక్తి సుగంధాలు, విశ్వమానవ సౌభ్రాతృత్వ గుభాళింపులు, ఆయనను 'గొప్ప ముస్లిం, గొప్ప భారతీయుడు, మరియు గొప్ప మనీషి' గా సరోజినీ నాయుడుచే అభివర్ణింప చేశాయి. ప్రజలలో విద్యావ్యాప్తికి, నవ చైతన్యానికి, జాతీయోద్యమానికి సేవలందించిన ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ 1906 అక్టోబరు 27న కన్నుమూశారు. ◆




MULLA ABDUL QAYYUM KHAN (1853-1906)

Mulla Abdul Qayyum Khan was born in Madras in 1853. He was one of the pioneers who awakened the people to fight against the British and the Nizam knowing pretty well that it meant facing the ire of the mighty powers. His parents settled in Hyderabad in his childhood. After learning Persian and Urdu in Dar-ul-Uloom he completed higher education in Mirzapur, Uttar Pradesh. He joined service in the princely state of Hyderabad as an employee and soon rose to a higher position. He met Aghoranath Chattopadhyaya, father of famous poetess Sarojini Naidu, in 1880. The friendship that developed between them stood as the symbol of Hindu–Muslim unity and lead to several historical events in Hyderabad State. Abdul Qayyum was interested in public service right from his childhood. He gave priority to spreading education and enlightenment and established various institutions and organizations for the same. Abdul Qayyum Khan took active part in "Anti-Chanda Railway Project Agitation" along with Dr. Aghoranath and with this, he created an awareness among the common people that they could disobey the orders of the Nizam, if they are not in the welfare of people at large. For this reason, he faced the ire of Nizam and was banished from Hyderabad state for some time. He created history as the first Muslim leader from Hyderabad state to join the Indian National Congress in 1885. He wrote essays in a newspaper called *'Safire-e-deccan'* to counter the anti congress campaign led by Sir Syed Ahmed Khan. He published a pamphlet in 1905 to silence his critics. He gave a call not only to Muslims but also to all the people to ignore the orders of Nizam and to join Indian National Congress. He played a prominent role in the agitation against the division of Bengal in 1905 and imparted velocity and vigour to the Swadeshi Movement. For his work of promoting communal harmony, he won laurels of the people not only as a 'Prophet of Hindu-Muslim unity' but also as an 'Embodiment of Hindu-Muslim unity.' His egalitarian ideas, patriotic fervour, ideals of universal brotherhood impressed Sarojini Naidu to describe him as 'a great Muslim, a great Indian and a great human being'. Such a great patriot Mulla Abdul Qayyum Khan breathed his last on 27 October, 1906. ◆




NAWAB MOHSIN-UL-MULK
(1837-1907)

Source : Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Somaiy, Mumbai, 1986.



నవాబ్ మొహ్‌సిన్-ఉల్-ముల్క్ (1837-1907)

నవాబ్‌మొహ్‌సిన్-ఉల్-ముల్క్‌గా ప్రసిద్ధులైన సయ్యద్ మెహిది అలీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఇటావాలో 1837 డిసెంబర్ 9న జన్మించారు. తండ్రి మిర్జా జమిన్ అలీ. పదిహేడవ ఏట ప్రభుత్వ ఉద్యోగంలో చేరి కార్యదక్షతతో చిన్నవయస్సులోనే ఉన్నత పదవులు చేపట్టారు. 1867లో 'ప్రొవిన్షియల్ సివిల్ సర్వీసస్' పోటీ పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్ అయ్యారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఉన్నతాధికారిగా పనిచేస్తూ ముస్లింలలో రాజకీయ చైతన్యం రగిలించడానికి, విద్యావికాసాన్ని ఆకాంక్షిస్తూ సర్ సయ్యద్ అహ్మద్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తోడ్పాటునిచ్చారు. 1874లో కంపెనీ ఉద్యోగానికి రాజీనామా చేసి నిజాం సంస్థానం ఆహ్వానం మేరకు ఉన్నతాధికారిగా నియుక్తులైన ఆయనకు 'నవాబ్ మొహ్‌సిన్-ఉల్-ముల్క్', 'మునీర్ నవాజ్ జంగ్' బిరుదులతో నిజాం నవాబు గౌరవించారు. ఆ తరువాత 'నవాబ్ మొహ్‌సిన్-ఉల్-ముల్క్'గా ఆయన ప్రసిద్ధులయ్యారు. 1893లో నిజాం ప్రభుత్వ సేవల నుండి విరమించుకుని అలీఘర్‌లో స్థిరపడ్డారు. అలీఘర్‌లో సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ నేతృత్వంలో సాగుతున్న 'ముహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజి' అభివృద్ధికి పూర్తిగా అంకితం అయ్యారు. సర్ సయ్యద్ కన్నుమూశాక 1899లో కాలేజి పూర్తి బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకున్నారు. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ భావాలను, 'ముహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజి'ని వ్యతిరేకిస్తున్న వ్యక్తులకు లౌక్యమైన సమాధానాలతో నచ్చచెబుతూ, పలు ప్రాంతాలను విస్తృతంగా పర్యటిస్తూ, ప్రముఖులను కలుస్తూ, ఆధునిక విద్యా కార్యక్రమాలకు వారి మద్దతు మాత్రమే కాకుండా 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి' అభివృద్ధికి నిధులను రాబట్టారు. ఉర్దూ భాషకు ప్రాధాన్యత తగ్గించేందుకు ఆంగ్ల అధికారులు 1900లో విడుదల చేసిన ఉత్తర్వులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ 'ఉర్దూ డిఫెన్స్ కమిటీ' ఏర్పాటు చేసి ప్రభుత్వ చర్యలకు నిరసనగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన చర్యలకు ఆగ్రహించిన ఆంగ్ల అధికారులు అలీఘర్ 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి' కి నిధులను నిలిపి వేస్తామని హెచ్చరించడంతో 'ఉర్దూ డిఫెన్స్ కమిటీ' నుండి వైదొలిగి, ప్రత్యక్ష కార్యచరణ నుండి విరమించుకున్నారు. ఆ తరువాత 'అంజుమన్-ఏ-తరఖ్కీ-ఏ-ఉర్దూ' ఏర్పాటు చేసి ఉర్దూ భాష రక్షణ కోసం కృషి చేశారు. ముస్లింలకు ప్రత్యేక రాజకీయ సంస్థ ఏర్పాటు అవసరాన్ని ముస్లిం నేతలకు వివరించి, వారితో ఆయన జరిపిన చర్చలు ఫలించి ఢాకా లో జరిగిన సమావేశంలో 1906లో 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్'కు అంకురార్పణ జరిగింది. రాజకీయ రంగంలో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం లభించాలంటే ప్రత్యేక నియోజకవర్గాలు అవసరం అంటూ ఆయన సాగించిన ప్రయత్నాలు ఫలించి మింటో-మార్లే సంస్కరణల ద్వారా ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమాలలో పూర్తిగా నిమగ్నమై అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అవిశ్రాంతంగా శ్రమిస్తూ రావడంతో ఆరోగ్యం మరింతగా క్షీణించింది. చివరకు1907 అక్టోబర్ ఏడున నవాబ్ మొహ్‌సిన్-ఉల్-ముల్క్ సిమ్లాలో కాలధర్మం చెందారు. ◆



NAWAB MOHSIN-UL-MULK (1837-1907)

Nawab Mohsin-ul-Mulk whose original name was Syed Mehadi Ali was born on 9 December, 1837 in Etawah, Uttar Pradesh. His Father was Mir Zamin Ali. He joined Government service at the age of 17 and was promoted to several higher posts. He appeared for the Provincial Civil Services Examination in 1867, secured the top rank and became Deputy Collector. While working as an officer in the East India Company, he had tried to create political consciousness among the Muslims. He resigned from the job in the in 1874 and joined in the service of the Hyderabad state as he was invited by the Nizam. The Nizam honoured him with the titles of 'Nawab Mohsin-ul-Mulk' and 'Munir Nawab Jung'. He withdrew from the service of Nizam in 1893 and settled down at Aligarh. Later on, he dedicated himself to the development of the 'Mohammadan Anglo-Oriental College' which was run by Sir Syed Ahmed Khan. When Sir Syed passed away in 1899, he took over the entire responsibility of the College. He convinced the people who opposed the ideology of Sir Syed and collected funds for the development of the college by meeting the elites. He opposed the British orders meant to degrade the status of Urdu language and organized several protest programmes establishing 'Urdu Defence Committee' in 1900. This irked the British officials who threatened to stop funding the Mohammadan Anglo-Oriental College. As a result, he withdrew himself from the direct activities and strove for the protection of Urdu language by establishing the 'Anjuman Taraqqi-i-Urdu'. He recognized the need of a separate political organization for Muslims and garnered support for the same from fellow Muslim leaders. As a result, the All India Muslim League was founded in 1906 at East Bengal-Assam Provincial Educational Conference in Dhaka in 1906. He also fought for the separate constituencies for Muslims, his efforts gave fruitful results in Minto-Morley reforms and thus, Muslims could get separate electorates for them. He did not even care for his health while he was busily engaged in his mission. Though he succeeded in his mission, his health deteriorated much. After prolonged illness Nawab Mohsin-ul-Mulk passed away on 7 October, 1907 in Simla. ◆



NAWAB SIR KHWAJA SALEEMULLAH BAHADUR
(1871-1915)

Source : Govt. of Pakistan Stamps Series of 'Pioneers of Pakistan'.




నవాబ్ సర్ ఖాజా సలీముల్లా బహదూర్ (1871-1915)

స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా స్వజనుల అభ్యున్నతి కోసం కృషిచేసిన నవాబ్ సర్ ఖాజా సలీముల్లా బహదూర్ 1871 జూన్ ఏడున ప్రస్తుత బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జన్మించారు. తండ్రి నవాబ్ అహ్సానుల్లా. 1893లో 'డిప్యూటీ మెజిస్ట్రేట్' ఉద్యోగం చేపట్టిన సలీముల్లా స్వదేశీ వర్తకులకు ప్రజలను యూరోపియన్ వర్తకులు, అధికారులు దోచుకుంటున్న తీరును, సాగిస్తున్న ఆధిపత్య ధోరణులను చూసి ఉద్యోగానికి 1895లో రాజీనామా చేశారు. ఆ తరువాత వ్యాపారరంగం తోపాటుగా ప్రజాసేవారంగంలో ప్రవేశించి, పేద ముస్లిం జనసముదాయాల అభ్యున్నతికి ఆయన నడుం కట్టారు. విద్యాగంధం లేనందువల్ల ప్రజలు అన్ని విధాల నష్టపోతున్నారన్న భావనతో విద్యా వికాస కార్యక్రమాలకు చేయూత నిచ్చారు. అలీఘర్‌లోని 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి' అభివృద్ధికి భూరి విరాళాలు అందజేశారు. 1901లో తండ్రి కన్నుమూయడంతో సర్ ఖాజా సలీముల్లా బహదూర్ ఢాకా కు నాల్గవ నవాబు అయ్యారు. భూస్వామ్య వర్గాల దోపిడికి గురవుతున్న పేద ముస్లిం రైతాంగానికి 'బెంగాల్ విభజన' మేలు చేస్తుందని ఆయన భావించారు. అ కారణంగా 1906 నాటి 'బెంగాల్ విభజన'ను ఆయన పూర్తిగా సమర్థించారు. ముస్లిం జనసముదాయాలలో విద్యాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా 1906లో స్వయంగా 'తూర్పుబెంగాల్-ఆస్సాం ప్రోవిన్షియల్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్' నిర్వహించారు. ముస్లింల విద్యావకాశాలను మెరుగుపర్చేందుకు ఢాకాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ ఆయన చేశారు. ముస్లింల సామాజిక-రాజకీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రత్యేక రాజకీయ పక్షం అవసరమని భావించారు. భారత దేశంలోని సుమారు రెండువేల మంది ముస్లిం ప్రముఖులకు స్వయంగా ఆయన లేఖలు రాసి ఈ విషయమై చర్చించేందుకు తన రాజప్రాసాదం 'అహ్సన్ మంజిల్'కు ఆహ్వానించారు. అలీఘర్‌లోని 'ముహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజి' విజ్ఞప్తి మేరకు స్వంత ఖర్చుతో 'ఆల్ ఇండియా ముహమ్మదన్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్' ను 1906 డిసెంబర్ 27 నుండి 30 వరకు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో భోపాల్ బేగం, అలీ సోదరులు, మౌలానా ఆజాద్ లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశం చివరి రోజున 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్' ప్రతిపాదనను ఆయన ప్రవేశపెట్టి 'లీగ్' అవసరాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఖాజా సలీముల్లా బహదర్ ప్రయత్నాల ఫలితంగా ఆవిర్భవించిన 'అల్ ఇండియా ముస్లిం లీగ్' కార్యక్రమాలకు చేయూతనిచ్చిన ఆయన పలు పదవులను కూడా నిర్వహించారు. 1911లో 'బెంగాల్ విభజన' ను ఆంగ్ల ప్రభుత్వం రద్దు చేయగా, ముస్లింల అభివృద్ధి-సంక్షేమం ఆశిస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన ఆంగ్ల ప్రభుత్వానికి అందచేశారు. 1914లో క్రియాశీలక రాజకీయాల నుండి వైదొలిగినా విద్యాలయాలు, విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటుకు తన సంపదను వ్యయం చేయడం మాత్రమే కాకుండా ప్రభుత్వ నిధుల కోసం శ్రమించిన నవాబ్ సర్ ఖాజా సలీముల్లా బహదూర్ 1915 జనవరి 15న ఢాకాలో కన్నుమూశారు.◆




NAWAB SIR KHWAJA SALEEMULLAH BAHADUR (1871-1915)

Nawab Sir Khwaja Saleemullah Bahadur, who worked not only for Indian Independence but also for the welfare of the Muslim community, was born on 7 June, 1871 in Dhaka, the capital of present Bangladesh. Nawab Saleemullah became Deputy Magistrate in 1893. But he quit the job in 1895 as he could not tolerate the exploitation by the European merchants and officials. He started his own business and entered the field of social service. He served in diffrent ways for the development of poor Muslims. He gave importance to educate people. He donated huge amount of money for the development of the Mohammedan Anglo-Oriental College in Aligarh. He became the fourth Nawab of Dhaka in 1901 after the demise of his father Nawab Ahasanullah. He supported the division of Bengal in 1906, as he thought that this measure would prove beneficial to the poor Muslim peasants who were being exploited by the Landlords. Aiming at the educational development of poor Muslims, he organized the East Bengal-Assam Provincial Educational Conference in 1906. He demanded for the establishment of a University in Dhaka to improve the academic opportunities for the Muslims. He wanted to form a separate political party for Muslims to protect their interests and wrote letters to about two thousand Muslim leaders in this regard. He invited them to discuss this matter at his palace, 'Ahasan Manzil' in Dhaka. He also organised All India Muhammadan Educational Conference from 27 December to 30 December, 1906 in Aligarh. Prominent personalities like the Begum of Bhopal, Ali Brothers, and Moulana Abul Kalam Azad attended the Conference. On the final day of the Conference, Nawab Sir Khwaja Saleemullah Bahadur moved the proposal of the All India Muslim League and explained the need for its establishment. His efforts led to the formation of the 'All India Muslim League', in which, he held different key posts. He submitted a representation to the British government in 1911 for the development and welfare of the Muslims. Though he had voluntarily stayed away from active politics since 1914, he not only spent his wealth for the development of educational institutions and student hostels but also restlessly worked to get the government funds for them. Nawab Sir Khwaja Saleemullah Bahadur passed away on 15 January, 1915.◆




NAWAB WAQAR-UL-MULK
(1841-1917)

Source : Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Somaiy, Mumbai, 1986.



నవాబ్ వఖార్-ఉల్-ముల్క్ (1841-1917)

అభివృద్ధికి విద్యావికాసాలు మాత్రమే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కూడా అత్యంత అవసరంగా భావించిన నవాబ్ వఖార్-ఉల్-ముల్క్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మురాదాబాద్‌లో 1841 మార్చి 24న జన్మించారు. తల్లి బతూలున్నిసా. చిన్నతనంలో సాంప్రదాయ విద్య తరువాత ప్రభుత్వ పాఠశాలలో చేరిన ఆయన తాను చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయునిగా, ఆంగ్ల ప్రభుత్వంలో ఉన్నత అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన అసలు పేరు షేక్ ముష్తాఖ్ హుసేన్ కాగా నిజాం నవాబు అందించిన 'నవాబ్ ముష్తాఖ్ హుసేన్ విఖారుల్ ముల్క్' బిరుదు లోని 'వఖార్-ఉల్-ముల్క్' కాస్త ఆయన పేరుగా స్థిరపడింది. 1861లో సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ పరిచయం కాగా ముస్లింల విద్యావికాసం లక్ష్యంగా అలీఘర్‌లో సర్ సయ్యద్ నిర్వహిస్తున్న 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి' కార్యక్రమాలన్నిటికి ఆయన తోడ్పడ్డారు. 1875లో నిజాం నవాబు ఆహ్వానం మేరకు ఉన్నతాధికారిగా హైదరాబాద్ రాష్ట్రంలో ప్రవేశించారు. ఏడాది గడవకుండానే నవాబ్ వఖార్-ఉల్-ముల్క్ ప్రతిభాపాటవాలు వెల్లడి కావడంతో నిజాం నవాబు ఆయనకు న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు అప్పచెప్పారు. 1878లో న్యాయవ్యవస్థలో రావలసిన ప్రగతిశీల సంస్కరణల మీద అధ్యయనం చేసి ఆయన పలు సంస్కరణలతో నివేదిక సమర్పించి అందచేసి శభాష్ అన్పించుకున్నారు. 1892లో నిజాం సంస్థానం నుండి ఉద్యోగ విరమణ చేసిన ఆయన కొంతకాలం తన స్వగ్రామం అమ్రూహాలో విశ్రాంతిగా గడిపారు. ఉర్దూ భాషను వ్యతిరేకిస్తూ ఆంగ్లేయాధికారి సర్ ఆంథోనీ అనుసరిస్తున్న ధోరణులకు వ్యతిరేకించారు. 1900లో నవాబ్ మొహిసినుల్ ముల్క్ ఆరంభించిన ఉర్దూ భాషా పరిరక్షణోద్యమానికి మద్దతు పూర్తి పలుకుతూ కార్యరంగంలోకి దిగారు. ముస్లింల ప్రజాస్వామ్య హక్కుల అమలుకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అత్యవసరమని ప్రకటిస్తూ అందుకు గాను ముస్లింలకు ప్రత్యేక రాజకీయపక్షం కావాలని ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. 1901 'ముహమ్మదన్ ఆంగ్లో-ఓరియంటల్ డిఫెన్స్ అసోసియేషన్'ను నవాబ్ వఖార్-ఉల్-ముల్క్ పునరుద్ధరించారు. 1906 అక్టోబర్‌లో ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటును కోరుతూ వైశ్రాయికి వినతిపత్రం అందించిన ప్రతినిధివర్గంలో ఆయన ప్రధానపాత్ర నిర్వహించారు. 1906 డిసెంబర్‌లో ఢాకా నవాబు సర్ ఖాజా సలీముల్లా బహదర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా ముహమ్మదన్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్'కు హాజరయ్యారు. ఆ సమావేశంలో చివరి రోజున వకారుల్ ముల్క్ కృషి ఫలితంగా నవాబ్ సలీముల్లా ప్రతిపాదించగా హకీం అజ్మల్ ఖాన్ సమర్థనతో 'ఆల్ ఇండియా ముస్లింలీగ్' ఆవిర్భవించింది. ఆప్పటి నుండి ఇటు ఆల్ ఇండియా ముస్లింలీగ్, అటు అలీఘర్‌లోని 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి'ల పురోగతికి అనారోగ్యాన్ని లెక్కచేయక అవిశ్రాంతంగా శ్రమించిన నవాబ్ వఖార్-ఉల్-ముల్క్ 1917 జనవరి 27న కాలధర్మం చెందారు. ◆



NAWAB WAQAR-UL-MULK (1841-1917)

Nawab Waqar-ul-Mulk, who believed that partnership in political power besides education is very essential for the development of Muslims, was born on 24 March, 1841 in Moradabad, Uttar Pradesh. His actual name was Sheik Mushtaq Hussain.After completing traditional education, he joined a government school. He became a teacher in the same school where he studied. Later, he served as an official in the British Government. The Nizam of Hyderabad honoured him with the title of 'Nawab Mushtaq Hussain Waqar-ul-Mulk'. Later he became famous as 'Nawab Waqar -ul-Mulk'. He met Sir Syed Ahmed Khan in 1861, after which, he began to help the activities of the Mohammedan Anglo-Oriental College run by the later in Aligarh. Upon the invitation of the Nawab of Nizam, he joined the service of state of the Hyderabad in 1875 as a first grade officer. The Nizam, who recognized his talents, appointed him as the Minister for Law. He was admired for the report he had submitted in 1878 suggesting reforms in the Judiciary. Nawab Waqar-ul -Mulk spent some time in his native village Amroha after returning from the service of Nizam Government. Later, he joined the movement for the protection of Urdu in 1900, which was started by Nawab Mohsin-ul-Mulk. He pleaded for Muslim participation in power politics as it was needed for the accomplishment of their democratic rights. He had renovated the Muhammadan Anglo-Oriental Defence Association in 1901. Nawab Waqar -ul -Mulk was one of the Muslim representatives who had submitted a memorandum to the Viceroy in October 1906 appealing for the political representation for Muslims. Meanwhile, Saleemullah, the Nawab of Dhaka, organized All India Mohammedan Educational Conference in December 1906. On the concluding day of the Dhaka conference, All India Muslim League was formed as proposed by Nawab Saleemullah and was supported by Hakim Ajmal Khan. Nawab Waqar -ul- Mulk played a vital role in the formation of the Muslim League. Since then, he dedicated his remaining life for the development of the Muhammadan Anglo-Oriental College and the All India Muslim League. He did not care for his health and being busily engaged in the activities of Muhammadan Anglo-Oriental College and the All India Muslim League, Nawab Waqar -ul -Mulk passed away on 27 January, 1917. ◆



MOULVI ABDUL RASOOL
(1872-1917)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987.



మౌల్వీ అబ్దుల్ రసూల్ (1872-1917)

భారత జాతీయోద్యమానికి మొట్ట మొదటి మెట్టుగా పరిగణించబడిన 'బెంగాల్ విభజన' వ్యతిరేక పోరాటంలో భాగస్వాములైన మౌల్వీ అబ్దుల్ రసూల్ 1872లో జన్మించారు. ఆయన తండ్రి మౌల్వీ గులాం రసూల్ బెంగాల్‌లో ప్రఖ్యాత జమిందారు. 1889లో ఇంగ్లాండ్ వెళ్ళి 1898లో న్యాయశాస్త్రంలో BCL డిగ్రీ పుచ్చుకున్న అబ్దుల్ రసూల్ ఆ డిగ్రీ తీసుకున్న ప్రథమ బెంగాలీగా చరిత్ర సృష్టించారు. 1905లో బెంగాల్‌ను విభజించిన లార్డ్ కర్జన్ చర్యలను వ్యతిరేకిస్తూ సాగిన చరిత్ర ప్రసిద్ధి గాంచిన 'బెంగాలు విభజన వ్యతిరేక ఉద్యమం'లో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా మౌల్వీ రసూల్ స్వాతంత్ర్య పోరాట యోధునిగా నూతన జీవితం ఆరంభించారు. 1905 ఆగస్టు 7న కలకత్తా టౌన్‌హాలులో జరిగిన సభలో పాల్గొన్న ఆయన ఉద్యమంలో పూర్తికాలం పనిచేసేందుకు న్యాయవాద వృత్తిని త్యజించారు. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమకారునిగా బెంగాల్ అంతటా పర్యటిస్తూ కర్జన్ ఎత్తుగడను ఎండగడ్తూ సభలు సమావేశాలు మౌల్వీ రసూల్ నిర్వహించారు. బెంగాల్ విభజనను వ్యతిరేకించాల్సిన అవసరాన్ని వివరిస్తూ, హిందూ-ముస్లింల స్నేహ సంబంధాల ఆవశ్యకతను ఉద్బోధిస్తూ అయన సాగిస్తున్న విస్తృత ప్రచారం ఆంగ్ల ప్రభుత్వానికి కంటక ప్రాయమయ్యింది. ఆ కారణంగా మౌల్వీ అబ్దుల్ రసూల్ కార్యక్రమాలను అడ్డుకునేందుకు, మానసికంగా, భౌతికంగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను ఇబ్బందులు పాల్జేసింది. బెంగాల్‌ను చీల్చినట్టు హిందూ-ముస్లింలను కూడా విభజించడానికి బ్రిటిష్ వలస పాలకులు పన్నుతున్న కుట్రలను ఆయన తూర్పారబట్టారు. ప్రజల మీద ఆయన సమరశీల ప్రసంగాల, ప్రచార కార్యక్రమాల ప్రభావం తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం అబ్దుల్ రసూల్ నిర్వహిస్తున్న అధికార పదవుల నుండి తప్పించడం మాత్రమే కాకుండా ఆయనను పలు శిక్షలకు గురిచేసింది. విదేశీ వస్తువులను నిరాకరించడం, స్వదేశీ వస్తువులను పూర్తిగా వాడడం మాత్రమే కాకుండా స్వదేశీ ఉత్పత్తుల వాడకాన్ని అన్ని విధాల ప్రోత్సహించడానికి ఆచరణాత్మక వ్యూహాన్ని అబ్దుల్ రసూల్ ప్రజలలో ఆచరణాత్మకంగా ప్రచారం గావించారు. ముస్లింల ప్రగతి, వికాసాన్ని ఆకాంక్షిస్తూ 'బెంగాల్ ముహమ్మదన్ అసోసియేషన్' లాంటి సంఘాలను స్థాపించి, వాటి ద్వారా జాతీయ, సెక్యులర్ భావాల పరివ్యాప్తికి, చైతన్యానికి మౌల్వీ రసూల్ అవిశ్రాంతంగా కృషి చేశారు. 1907 మార్చిలో జరిగిన మతకలహాల సందర్భంగా కల్లోలిత ప్రాంతాలకు స్వయంగా వెళ్ళి హిందూ-ముస్లింలు పరస్పర రక్షణకు సోదరులుగా 'రాఖీలు' కట్టుకోవాలని కోరుతూ 'రాఖీ బంధన్' కార్యక్రమానికి పిలుపునిచ్చి నిర్వహించారు. 1916లో అనిబిసెంట్ ఆరంభించిన హోంరూల్ ఉద్యమంలో ఆయన మార్గదర్శక పాత్రను పోషించారు. ఈ ఉద్యమాన్ని మౌల్వీ రసూల్ ఎంతగా ప్రేమించారంటే ఉద్యమం గుర్తుగల తన చేతిగడియారాన్ని తన భౌతికకాయం తోపాటుగా సమాధి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఆంగ్ల ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ, విమర్శిస్తూ, ఇబ్బందులను చవిచూస్తూ గడిపిన మౌల్వీ అబ్దుల్ రసూల్ 1917 సెప్టెంబరులో కన్నుమూశారు. ◆



MOULVI ABDUL RASOOL (1872-1917)

Moulvi Abdul Rasool, who actively participated in the movement opposing the division of Bengal, was born in 1872. His father Moulvi Ghulam Rasool, was a Zamindar in Bengal. Abdul Rasool went to England in 1889 to pursue higher education, from where he obtained a degree in Law in 1898. He was the first Bengali to have received a degree. He stoutly opposed the division of Bengal, and participated actively in anti-Beganl division movement and raised his voice against evil designs of Lord Curzon. Since then, he started a new life as a freedom fighter. He had participated in a meeting held at the Town Hall of Calcutta on 7 August, 1905 to protest against the division of Bengal. Later, he left his legal profession and got himself totally dedicated to the cause of India's Freedom Struggle. Moulvi Abdul Rasool organised several meetings all over Bengal criticizing the misdeeds of Lord Curzon. He explained to the people about the need for opposing the partition of Bengal and worked for the strong harmonious and friendly relations between Hindus and Muslims. The British Government could not tolerate his strident compaign and troubled his both physically and mentally. Moulvi Abudl Rasool criticized that the British rulers were trying to divide Hindus and Muslims the same way they divided Bengal. The British Government got him terminated from the posts he held and sent him to jail several times. Abdul Rasool adopted the 'Swadeshi policy' encouraging the use of domestic goods. He had established several associations like 'Bengal Mohammedan Association' for the progress and development of Muslims. Abdul Rasool worked untiringly to spread the ideology of secularism. When communal riots broke out in March 1907, he visited all those places and gave a call for 'Rakhi Bandhan' programme to ensure mutual security of Hindu and Muslims. Moulvi Abdul Rasool also played a vital role in the Home Rule Movement started by Annie Besant in 1916. He adored the movement to such an extent that he even wished that his wrist watch with the symbol of Home Rule Movement be buried along with his body after his demise. Moulvi Abdul Rasool passed away in the month of September 1917, after announcing his last wish. ◆



NAWAB SYED MUHAMMED
(1867-1919)

Source : Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Somaiy, Mumbai, 1986.




నవాబ్ సయ్యద్ ముహమ్మద్ (1867-1919)

బ్రిటిష్ వ్యతిరేక పోరాట యోధుల జాబితాలో ప్రముఖ స్థానం ఆక్రమించిన 'మైసూరు పులి' టిపూ సుల్తాన్ వంశజుడు నవాబ్ సయ్యద్ ముహమ్మద్ 1867లో మద్రాస్‌లో జన్మించారు. ఉన్నత విద్య ముగియగానే తండ్రి మీర్ హుమాయున్ మార్గదర్శకత్వంలో వాణిజ్యరంగ ప్రవేశం చేశారు. ఒకవైపు వ్యాపార బాధ్యతలు నిర్వహిస్తూనే రాజకీయ-ప్రజాసేవా రంగాల వైపు ఆయన దృష్టి సారించారు. 1894లో ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సభలో సభ్యత్వం స్వీకరించారు. 1896లో మద్రాసు నగరానికి తొలి ముస్లిం 'షరీఫ్'గా ఎంపికయ్యారు. 1897లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను 'నవాబు' బిరుదుతో సత్కరించింది. 1900లో నవాబ్ సయ్యద్ ముహమ్మద్ మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎంపికయ్యారు. 1901లో భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ సభ్యులయ్యారు. ప్రజల ఆర్థిక- రాజకీయ-సాంఘిక చైతన్యం కోసం కృషి ఆరంభించిన నవాబ్ సయ్యద్ 'మద్రాసు మహాజన సభ' అధ్యక్షునిగా బాధ్యతలను చేపట్టి సంపన్న కుటుంబీకుల విలాసవంతమైన జీవితాలకు పూర్తి భిన్నంగా, పేద ప్రజలు ప్రధానంగా ముస్లింల స్థితిగతులను మెరుగుపర్చడానికి పలు నూతన సంఘాలు-సంస్థలను స్థాపించారు. ప్రజల ఆర్థికాభివృద్ధికి సాంకేతిక విద్యకు ప్రభుత్వం తోడ్పడాలని, రైతాంగం మీద పన్నుల భారం గణనీయంగా తగ్గించాలని నవాబ్ సయ్యద్ ముహమ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1903లో మద్రాస్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలను ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా చక్కగా నిర్వహించి నేతల ప్రశంసలు అందుకున్నారు. 1905లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. 1906లో లార్డ్ మింటోను కలసి ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని కోరడానికి వెళ్ళిన ప్రతినిధి బృందంలో చేరడానికి నవాబ్ సయ్యద్ ముహమ్మద్ ఇష్టపడలేదు. జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు తనదైన రీతిలో ఆర్థిక-హార్థిక సహాయ సహకారాలు అందించిన ఆయన 1913లో కరాచిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణ కోసం భారీ విరాళం ఇవ్వడమే కాకుండా తన సంపదను కూడా ఎంతో వ్యయం చేశారు. ఆనాడు పలువురు ముస్లిం ప్రముఖులు భారత జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడ్తూ సాంఘిక జన సముదాయాల మధ్య ఏర్పడిన దృఢమైన ఐక్యత మాత్రమే ఉమ్మడి లక్ష్యమైన స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలను సాధించి పెట్టగలదన్నారు. ఉమ్మడి ప్రయోజనాల సాధనకు తోడ్పడిన ప్రజలకు మాత్రమే లభించిన ఆ ప్రయోజనాలలో వాటా కోరగల హక్కు ఉంటుందని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ సందర్భంగా హిందూ-ముస్లింలు సోదరుల్లా మెలగాలని, మతాలు వేరైనప్పటికి తమ పుట్టి పెరిగిన గడ్డ ఒక్కటే కనుక మత విభేదాలు వద్దని చివరి వరకు ఆయన ఉద్బోధించారు. ఈ విధంగా జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి, కార్యదక్షుడు, మంచి వదాన్యుడుగా ఖ్యాతిగాంచిన నవాబ్ సయ్యద్ ముహమ్మద్ 1919 ఫిబ్రవరి 12న మద్రాసులో కన్నుమూశారు.◆




NAWAB SYED MUHAMMED (1867-1919)

Nawab Syed Muhammed, who is a descendent of 'Mysore Tiger ' Tipu Sultan, was born in 1867 in Madras of Tamila-nadu State. After completing his higher education, he entered the field of his family business under the guidance of his father Mir Humayun. While doing business, he also took interest in public welfare and political activities. He joined Indian National Congress in 1894. He was elected Sheriff of Madras City in 1896. The British Government honoured him with the title of 'Nawab'. He was elected to the Madras Legislative Council in 1900 and also became a member in the Indian National Congress committee in 1901. Nawab Syed Muhammed became the President of the 'Madras Mahajan Sabha' which was formed in order to create socioeconomic and political awareness among the natives. He also established several new organizations for the development of the poor Muslims. Nawab Syed Muhammed demanded for decreasing the burden of tax on poor farmers and also wanted the government to help for promoting technical education. He successfully organized the meetings of the nineteenth session of Indian National Congress held in 1903 in Madras, as the President of its reception Committee, for which he received wide approbation. Syed Muhammed was elected member of the Imperial Legislative Council in 1905. But he declined to be a member of the delegation that went to meet Lord Minto to demand separate electorates for Muslims in 1906. He always supported the Indian National Congress on all issues of public interest. He presided over the Karachi session of Indian National Congress, which was held in 1913. Nawab Syed Muhammed donated huge amounts and spent a lot from his own property to propagate the progrmmes of Indian National Congress. He strived hard to strengthen it. At a time when several prominent Muslim leaders were opposing the Indian National Congress, he stood by it very firmly and countered their anti-congress propaganda. Nawab Syed Muhammed pleaded that unity alone could achieve the common goal of freedom and independence and that only those who supported common interests had the right to demand for their share in the common benefits. He also appealed for avoiding conflict between Hindus and Muslims, and advocated fraternity. Nawab Syed Muhammed who was called as 'A great son of India' passed away on 12 November, 1919 in Madras.◆



MOULVI ALI MUSSALIAR
(1853-1922)

Source : http://www.corbisimages.com




మౌల్వీ అలీ ముస్సలియార్ (1853-1922)

నూట ఇరవై సంవత్సరాల చరిత్ర గల మలబార్ మోప్లాల పోరాటాన్ని జాతీయోద్యమ చైతన్యంతో బ్రిటిష్ ప్రభుత్వం మీద పోరాటం దిశగా నడిపించిన మౌల్వీ అలీ ముస్సలియార్ 1853లో కేరళ రాష్ట్రంలో జన్మించారు. కేరళ లోని తూర్పు మంజేరిలోగల పండిక్కడ్ సమీపాన గల నెల్లిక్కుట్టు ఆయన స్వగ్రామం. తండ్రి ఇరిక్కున్నన్ పల్లట్టు మలయాలి కుంచి మొహిద్దీన్, తల్లి ఆమీనా. ప్రాథమిక స్థాయి ధార్మిక విద్య తర్వాత మక్కా వెళ్ళి ధార్మిక విద్యను అభ్యసించి వచ్చి ఉపాధ్యాయునిగా జీవితాన్ని ఆరంభించారు. ఆ సమయంలో మలబారు మోప్లా రైతు జనావళి పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం, భూస్వాముల క్రూర చర్యలను గమనించిన మౌల్వీ ఆంగ్లేయులను తరిమివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ దిశగా ముమ్మర ప్రయత్నాలు ఆరంభించిన మౌల్వీ 1916లో జాతీయోద్యమ పవనాలు మలబారును తాకడంతో గాంధీజి, అలీ సోదరుల ప్రభావంతో జాతీయోద్యమం బాట పట్టారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా యువతను కోరుతూ, సుశిక్షితులైన ప్రత్యేక పోరాట దళాలను ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో ఆయనను 'ప్రమాదకర వ్యక్తి'గా ఆంగ్ల ప్రభుత్వం ప్రకటించింది. మౌల్వీని అరెస్టు చేయాలనుకుంది. ఆ అరెస్టును అడ్డుకోవాలని నిర్ణయించిన ప్రజలు ఖిలాఫత్ నాయకుడు మౌల్వీ కున్‌యి ఖాదర్ నాయకత్వంలో తిరగబడ్డారు. కాల్పులు జరిపినా ప్రజలను పోలీసులు నిలువరించ లేకపోయారు. అసంఖ్యాకంగా తరలి వస్తున్న ప్రజలను ఎదుర్కోవడం ఆంగ్ల పోలీసు తుపాకులకు అసాధ్యం కావడంతో బ్రిటిష్ ఉన్నతాధికారులు పలాయనం చిత్తగించారు. ఆ అవకాశాన్ని వినియోగించుకున్న మౌల్వీ సుశిక్షితులైన దళాలతో స్వతంత్రంగా తిరుంగాడి ప్రాంతంలోని పాలనా కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు. ఆ పరిణామాలతో ఆగ్రహించిన ఆంగ్ల పాలకులు మౌల్వీని మట్టుబెట్టాలనుకున్నారు. ఆ ప్రమాదాన్ని పసికట్టిన మౌల్వీ తన వలన ప్రజలు ప్రాణాలు కోల్పోవటం సరికాదని భావించి, జాతీయోద్యమ నేతలు కేశవ మీనన్, ముహమ్మద్ అబ్దుర్రహమాన్, యు.గోపాలరావు, మౌల్వీ ఇ. మొయిదు తదితర ప్రముఖులతో మాట్లాడి ప్రభుత్వంతో చర్చలకు సిద్ధం అన్నారు. ఒకవైపు చర్చలంటూ మరోవైపున భారీ సంఖ్యలో తిరుంగాడి చేరుకున్న పోలీసు బలగాలు, మౌల్వీ బసచేసియున్న తిరుంగాడిలోని జుమా మసీదును చుట్టుముట్టాయి. అకస్మికంగా కాల్పులు ఆరంభించాయి. మౌల్వీ అలీ 114 మంది అనుచరులతో పోలీసుల చక్రబంధంలో చిక్కుబడిపోయారు. ఆ సందర్భంగా ఇరుపక్షాల మధ్య సాగిన పోరులో మౌల్వీ అనుచరులు 22 మంది, పోలీసు బలగాలలో 20 మంది వరకు చనిపోయారు. చివరకు మౌల్వీ అలీ ముస్సలియార్‌తో పాటుగా 32 మంది లొంగిపోయారు. మౌల్వీ ఆయన అనుచరులకు న్యాయవాదిని నియమించుకోడానికి, తమ వాదన విన్పించుకోడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ప్రత్యేక న్యాయస్థానం ద్వారా విచారణ జరిపారు. అనంతరం మౌల్వీతో పాటుగా 12 మందికి ఉరిశిక్ష, ముగ్గురికి ద్వీపాంతర శిక్ష, 33 మందికి జీవిత ఖైదు ఖాయం చేస్తూ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలుకాకముందే మౌల్వీ అలీ ముస్సలియార్ 1922 ఫిబ్రవరి 17న మరణించారు.◆



MOULVI ALI MUSSALIAR (1853-1922)

Moulvi Ali Mussaliar, who led with national spirit the Malabar Moplah Revolt, which had the history of about 120 years, was born in 1853 in Nellikkuttu village near Pandikkad in East Manjeri district of Kerala. His father was Irikkunnan Pallattu Malayali Kunchi Mohiddin and his mother Amina. Moulvi Mussaliar had his primary education in his native place and later, travelled to Mecca, where he received spiritual education. After returning to his native place, he started his career as a teacher. He closely observed the atrocities committed by the British Government officials and the native landlords on the Malabar Moplah farmers and decided to overthrow the British rule. While he started his attempts in 1916 in this regard, the winds of the Indian National Movement had reached the Malabar. He joined the National Movement under the influence of the leaders like Mahatma Gandhi and Moulana Mohammad Ali and others. He appealed to the youth to choose the path of revolt against the British and started revolutionary groups with well trained youth. The British Government declared him a 'Dangerous Person' and decided to arrest him. However, the people revolted against the British under the leadership of Moulvi Kunyi Khader, the Khilafat leader, to stop the arrest of Ali. The police could not control the people even by opening fire. As they failed to control the mob, the police officials retreated from the place. Moulvi utilized the situation and took up the administrative reins of the Tirungadi area with the help of his revolutionary groups. Irked by these developments, the British officials decided to eliminate Moulvi. Ali sensed the danger to his life and to his people. Moulvi Ali Mussaliar discussed the matter with the national leaders like Keshav Menon, Mohammad Abdur Rehaman, U. Gopal Rao, Moulvi E. Moidu and others. Since he wanted to cause no harm to the people, he declared his readiness for a dialogue with the British. The British officials agreed for the talks but reached Tirungadi with heavy Police force. They encircled the Jama Maszid in Tirungadi where Moulvi Ali was staying and opened fire. Along with his 114 followers the Moulvi was surrounded by the police. During the fight between the two sides, 22 people belonging to Moulvi group and 20 police personnel lost their lives. Finally, Moulvi Mussaliar and his 32 followers surrendered. The British Government did not even provide an opportunity to Moulvi and his followers to appoint an advocate on their behalf. The special court, which tried them, sentenced 12 persons including Moulvi to death, three to exile and 33 to life imprisonment. However, Moulvi Mussaliar died on 17 February, 1922 before the the death sentence could be implemented.◆



ABADI BANO BEGUM

(1852-1924)

Source : http://www.cybercity-online.net/pof/bi_amma.htm



ఆబాది బానో బేగం (1852-1924)

జాతీయోద్యమంలో పురుషు ప్రముఖులతో సరి సమానంగా అద్వితీయమైన భాగస్వామ్యాన్ని అందించిన ఆబాది బానో బేగం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మురాదాబాద్ జిల్లా అమ్రోహా గ్రామంలో 1852లో జన్మించారు. ఆమెకు రాంపూర్ సంస్థానానికి చెందిన అబ్దుల్ అలీ ఖాన్‌తో వివాహం జరిగింది. చిన్న వయస్సులో భర్తను కోల్పోయినా పునర్వివాహం చేసుకోకుండా బిడ్డలైన మౌలానా ముహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీల భవిష్యత్తు మీద దృష్టి సారించి, వారిని జాతీయోద్యమ నేతలుగా తీర్చిదిద్దారు. ఆబాది బానో బేగం రాజకీయ జీవితం హోంరూల్ ఉద్యమంతో ఆరంభమైంది. ఈ ఉద్యమం మరింతగా విస్తరించేందుకు ఆర్థిక, హార్థిక సహాయసహకారాలను అందించడమే కాకుండా నిబద్ధత గల ఉద్యమకారిణిగా ఆమె పనిచేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ఇండియన్ డిఫెన్స్ రెగ్యులేషన్స్ తెచ్చి జాతీయోద్యమకారులైన అలీ సోదరులను చిందన్‌వాడ గ్రామంలో నిర్బంధించగా ఆమె కూడా వారి వెంట వెళ్లారు. ఈ సందర్భంగా 'మాతృదేశం, జాతి జనుల కోసం కష్టనష్టాలను భరించేందుకు దేవుడు (తన బిడ్డలను) ఎంపిక చేయడం నిజంగా గర్వించదగిన విషయం' అని ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కుమారులు నిర్బంధంలో ఉన్నప్పుడు, వారి లొంగుబాటుకు ప్రతిపాదనను తెచ్చిన పోలీసు అధికారితో ఆబాదిబానో బేగం మాట్లాడుతూ 'నా బిడ్డలు ప్రభుత్వ ప్రతిపాదనలను అంగీకరిస్తే, నిస్సందేహంగా నేను వారి గొంతు పిసికి చంపేస్తాను. ఆ మహత్తర కర్తవ్య నిర్వహణకు దేవుడు ఈ వృద్ధురాలి చేతులకు అంతటి శక్తిని తప్పక ఇస్తాడు' అంటూ వచ్చిన దారిన వెళ్ళమని పోలీసు ఉన్నతాధికారిని బయటకు పంపారు. 1917లో మొట్టమొదటిసారిగా ఆబాది బానో బేగం గాంధీజీని కలిశారు. ఆమెను గాంధీజీ 'అమ్మ' అని పిలవటంతో, జాతీయోద్యమకారులకు ఆమె అమ్మ అయ్యారు. ఆమెను 'బీబి అమ్మ' అని ప్రతి ఒక్కరూ గౌరవంగా సంబోధించసాగారు. మహాత్ముడు సాగించిన పర్యటనలకు అవసరమగు నిధులను ఆమె సమకూర్చి పెట్టారు. 1917లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలు, అఖిల భారత ముస్లిం లీగ్ మహాసభలలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రజల మధ్య ఐక్యత సాధించడం ద్వారా మాత్రమే వలసపాలకుల నుండి సంపూర్ణ స్వేచ్ఛ పొందగలమని ఉద్ఘాటించారు. 1919 నాటి ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో గొప్ప నిర్మాణాత్మక పాత్రను పోషించారు. 'భారతదేశపు కుక్కలు, పిల్లులు కూడా బానిసత్వపు సంకెళ్ళలో బందీలుగా ఉండరాదన్నది నా అభిమతం' అని సభలలో ఆమె ప్రకటించారు. ఆంగ్ల పోలీసులు ఆమెను 'ప్రమాదకర విద్రోహి'గా పరిగణించారు. ఆ క్రమంలో రాజకీయ రంగంలోనే కాకుండా సామాజిక రంగంలో కూడా తనదైన భాగస్వామ్యాన్ని అందిస్తూ అఖిల భారత మహిళల సంఘాలకు ఆమె మార్గదర్శకం చేశారు. అనారోగ్యం, వృద్ధాప్యం, పోలీసుల ఆగడాలను, ఏమాత్రం లెక్క చేయకుండా జాతీయోద్యమంలో ఆఖరి క్షణం వరకు చురుకైన పాత్ర నిర్వహించిన ఆబాది బానో బేగం 1924 నవంబరు 13న కన్నుమూశారు.◆




ABADI BANO BEGUM (1852-1924)

Abadi Bano Begum, who took active part at par with men in the Indian National Movement, was born in 1852 in Amroha village, Moradabad district of Uttar Pradesh. She was married to Abdul Ali Khan of the Princely State Rampur. Though she lost her husband at a young age, she did not remarry. She had two sons Moulana Mohammed Ali, Moulan Showkath Ali, who were famous as 'Ali Brohters'. She nurtured her children, into becoming memorable leaders of the Indian Independence Movement. Her involvement in the freedom movement began with the Home Rule Movement, to which she rendered moral and most importantly, financial support. When the British government detained the Ali Brothers in Chindanwad village, under the Indian Defence Regulations, she went along with them. When a police official proposed for the surrender of her sons, she bluntly refused saying, 'If my sons agree to the proposal of the government, I will kill them by strangulation. I hope God will bestow enough energy into this old woman's hands'. Abadi Bano met Mahatma Gandhi in 1917 for the first time. There after Mahatma Gandhi always addressed her *'Ammijan'*, and all other freedom fighters followed Gandhi's address. She helped Mahatma Gandhi and other Khilafath leaders financially for undertaking all India tours. She attended the Indian National Congress and the All India Muslim League sessions in 1917, held at Calcutta. She spoke in those meetings emphasising that complete freedom could be achieved through unity between Hindus and Muslims. She also played a constructive role in the Khilafat and Non-Cooperation Movement in 1919. She declared in several meetings that 'it was her ambition that even the dogs and cats of her country should not be under the slavery of the British'. The fact that the British government official records treated her as a 'dangerous person', which established the kind of challenge she hurled at the colonial rule. Apart from participating in politics she also guided several women's organisations all over India. So intensely patriotic and nationalist that Abadi Bano Begum who played an active role in national movement with out caring old age, ill healtlh and cruel atrocities of police, breathed her last on 13 November, 1924.◆




MOHAMMAD UMER SOBHANI
(-1926)

Source : Mr. K Thmous Reddy, Author : India's road to freedom (A complete visual history of freedom struggle), Mumbai, 2014



మొహమ్మద్ ఉమర్ సోభాని (1890-1926)

'ప్రముఖ దేశభక్తుడ్ని దేశం కోల్పోయింది' అంటూ గాంధిజీచే నివాళులందుకున్న మొహమ్మద్ ఉమర్ సోభాని బొంబాయిలో 1890లో పుట్టారు. ఆయన తండ్రి యూసుఫ్ సోభాని వ్యాపారవేత్త. ఉమర్ తండ్రి నుండి వ్యాపార మెలుకువలు నేర్చుకుని చిన్నతనంలోనే మంచి వ్యాపారదక్షతను ప్రదర్శించారు. అనతికాలంలో 'కాటన్ కింగ్' ఆయన పేర్గాంచారు. ఒకవైపు వ్యాపారకార్యకలాపాలను కొనసాగిస్తూనే ఆయన జాతీయోద్యమం పట్ల ఆసక్తి చూపారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి చురుగ్గా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సభావేదికల మీద తాను కన్పించకుండా సభాకార్యక్రమాలను అతి నేర్పుతో నిర్వహిస్తూ మహాత్ముడి ద్వారా 'స్టేజ్ మేనేజర్'గా ప్రశంసలందుకున్నారు. అనీబిసెంట్ నేతృత్వంలో సాగిన హోమ్‌రూల్ ఉద్యమంలో ఆయన ప్రధాన బాధ్యతలు నిర్వహించారు. జాతీయోద్యమంలో భాగంగా జాతీయ కాంగ్రెస్ ఏ కార్యక్రమానికి పిలుపు ఇచ్చినా నిర్వహణా వ్యయాన్ని ఆయన భరిస్తూ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం బ్రిటిష్ అధికారులకు కంటగింపు అయ్యింది. 1921లో భారత జాతీయ కాంగ్రెస్ కోశాధికారిగా సహాయనిరాకరణ-ఖిలాఫత్ ఉద్యమంలో ఆయన క్రియాశీలక పాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత విలువైన విదేశీ వస్త్రాలను అగ్నికి ఆహుతిచ్చి 'విదేశీ వస్త్ర దహన' కార్యక్రమంలో అందరికి ఆదర్శంగా నిలిచారు. మహాత్ముని పిలపు మేరకు 'తిలక్ స్వరాజ్య ఫండ్' కోసం తాను 'బ్లాంక్ చెక్కు' ఇవ్వడం కాకుండా సహచర వ్యాపార ప్రముఖుల నుండి భూరి విరాళాలను ఇప్పించారు. ఖిలాఫత్ కమిటికి లక్ష రూపాయల విరాళం ఇవ్వడంతోపాటుగా తన బంగ్లా 'సోభాని విల్లా' ను బహుమతిగా రాసిచ్చేశారు. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఎప్పుడు ఎటువంటి ఆర్థిక అవసరం వచ్చినా కావాల్సినంత సొమ్మును అందిస్తున్న ఉమర్ సోభానిని వ్యాపారపరంగా దెబ్బ తియ్యడానికి ఆంగ్ల ప్రభుత్వం పలు వ్యతిరేక చర్యలను పూనుకుంది. ఉమర్ సోభాని ఏమాత్రం అధైర్యపడకుండా జాతీయోద్యమంలో భాగంగా పలు స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయి సమావేశాలు, సభలలో పాల్గొనసాగారు. చివరకు ఆంగ్ల ప్రభుత్వం ఆగ్రహ చర్యల ఫలితంగా ఆయన వ్యాపారం డోలయామాన పరిస్థితులను ఎదుర్కొనసాగింది. ఆయన వ్యాపారం ఎంతటి నష్టాలను, మరెంతటి కష్టాలను ఎదుర్కొన్నా భారత జాతీయ కాంగ్రెస్, ఖిలాఫత్ కమిటి కార్యకలాపాలకు ఉమర్ దూరం కాలేదు. చివరకు 'అంగోరా నిధి' సేకరణలో పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యి కృషి చేస్తున్నప్పుడు వ్యాపారంలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. 1922 ఫిబ్రవరిలో వ్యాపారంలో అనూహ్యంగా మూడు కోట్ల నలభై లక్షల భారీ నష్టం వాటిల్లింది. ఉమర్ సోభాని ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా చితికిపోయారు. అడిగిన వారికి లేదనకుండా ఆదుకున్న 'మహాదాత', జాతీయోద్యమానికి ఆర్థిక జవసత్వాలు అందించడం ఎంతో గౌరవంగా భావించిన ఆయన 'లేదు' అనడాన్ని భరించలేకపోయారు. ఆర్థికంగా ఏర్పడిన దైన్యస్థితి నుండి బయటపడలేక ఆరోగ్యరీత్యా కుంగిపోయిన మొహమ్మద్ ఉమర్ సోహాని 1926 జూలై ఆరున బొంబాయిలో బలవన్మరణం చెందారు. ◆



MOHAMMAD UMER SOBHANI (1890 - 1926)

Mohammed Umar Sobhani, who was praised by Mahatma Gandhi as 'great patriot', was born in Bombay in 1890. His father, Yusuf Sobhani was a famous businessman. He learnt the basics of business from his father at a very young age and achieved a good measure of business acumen. He was known as 'cotton king' in those days. While running his business, he evinced keen interest in Indian Independence Movement. He took the membership of Indian National Congress and actively organised the activities from behind the scene for which Gandhiji praised him as 'stage manager'. He played an important role in the 'Home rule Movement' under the stewardship of Anne Biesant. Whenever Indian National Congress gave a call for any agitation as part of Indian National Movement, he actively participated in each of them bearing all the expenses from his own sources. This became an eye sore for the British authorities. He played an active role in Khilafath and Non-cooperation movement in 1921. On this occasion, he consigned all his expensive cloths to flames during the burning of the foreign goods and thus stood exemplary to his country men. He offered blank cheques to Gandhiji for 'Tilak Swarajya Fund'. He collected huge donations from his fellow businessmen during the fund raising programme. He gifted his bungalow 'Sobhani Villa' to Khilafath committee along with a generous donation of one lakh rupees. Since he was financing the activities of the Indian National Congress, the British government imposed sanctions on his business. Undaunted by these measures, he went ahead taking part in all its activities and meetings. Even when his business ran into rough weather because of the sanctions imposed by British, he continued to be with Indian National Congress and Khilafath committee activities. Eventually, he faced severe troubles when he was collecting donations for 'Angora Fund'. He suffered a loss of three crore and forty lakh rupees during February 1922. This loss crippled him financially and depressed him mentally. The man who felt it a great honour to provide financial strength to Indian Independence Movement could not bear to say 'No'. Unable to come out of his financial and mental depression, he committed suicide on 6 July 1926. ◆



HAKIM AJMAL KHAN

(1868-1927)

Source : Hakeem Ajmal Khan, ZA Nizami, Govt. of India, New Delhi, 1988.




హకీం అజ్మల్ ఖాన్ (1868-1927)

భారతీయుల ఉమ్మడి లక్ష్యమైన స్వరాజ్యాన్ని సాధించేందుకు ఏకత్వంలో భిన్నత్వం, భిన్నత్వంలో ఏకత్వం ప్రాతిపదికగా ఆచరణాత్మక త్యాగాలకు సిద్ధపడిన హకీం అజ్మల్ ఖాన్ 1868 ఫిబ్రవరి 12న ఢిల్లీలో జన్మించారు. స్వదేశీ వైద్యంలో ప్రఖ్యాతిగాంచిన హకీం అబ్దుల్ గులాం ముహమ్మద్ ఖాన్ తనయుడిగా అజ్మల్ పలు వెద్య విద్యలలో ప్రావీణ్యత గడించారు. అనతి కాలంలో మంచి వైద్యులుగా పేర్గాంచారు. 1906 వరకు ప్రజాసేవకు, స్వదేశీ వైద్యరంగానికి పరిమితమైన అజ్మల్ ఖాన్ 1906 అక్టోబర్ 1న సిమ్లాలో వైశ్రాయిని కలిసిన ముస్లిం ప్రముఖుల బృందంలో సభ్యునిగా పాల్గొనడం ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆ తరువాత 'ఆల్ ఇండియా ముస్లిం ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్'లో ప్రవేశపెట్టిన 'ఆల్ ఇండియా ముస్లింలీగ్' ఏర్పాటు తీర్మానాన్ని సమర్థించిన ఆయన లీగ్ ఉపాధ్యక్షునిగా భాధ్యతలను చేపట్టారు. 1916లో భారత జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్యన దోస్తీ కుదిర్చిన 'లక్నో ఒప్పందం' అమలులోకి రావడానికి అజ్మల్ ప్రముఖపాత్ర నిర్వహించారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆంగ్ల ప్రభుత్వం అంద జేసిన కైజర్-ఇ-హింద్, Haziqul-Mulk బిరుదులను త్యజించిన తొలి భారతీయుడిగా అందరికి ఆదర్శప్రాయుడయ్యారు. 1917 నాటికి గాంధీజీకి సన్నిహితులైన ఆయన క్రమంగా లీగ్‌కు దూరమై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. 1918 డిసెంబర్ నాటి భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. ఖిలాఫత్ సమస్యపై 1920 జనవరిలో వైశ్రాయిని కలసిన ప్రతినిధివర్గంలో భాగస్వామి అయ్యారు. 1921లో అహ్మదాబాద్‌లో జరిగిన భారత కాంగ్రెస్ జాతీయ సమావేశాల అధ్యక్ష్యునిగా బాధ్యతలు చేపట్టారు. జాతీయ భావాలు గల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'జామియా మిలియా ఇస్లామియా' (National Muslim University) ప్రథమ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆ విద్యాసంస్థ పటిష్టతకు విశేష కృషిచేశారు. 1922 మార్చి 10న మహత్మాగాంధీ అరెస్టు కాగా ఆయన స్థానంలో శాసనోల్లంఘనోద్యమ నిర్దేశకులుగా అజ్మల్ ఖాన్ నియుక్తులయ్యారు. హిందూ-ముస్లింల ఐక్యత కోసం అవిశ్రాంతంగా శ్రమించిన అజ్మల్ ఖాన్ 1924 సెప్టెంబరులో ప్రముఖ హిందూ-ముస్లిం నాయకులను ఆహ్వానించి తన ఇంట్లో ఐక్యతా సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రధాన సాంఘిక జనసముదాయాల మధ్య స్నేహ సంబంధాల మెరుగుదలకు కృషి సల్పారు. ఒక వైపు వైద్యం, మరొక వైపు రాజకీయాలు, ఇంకోవైపు మత సామరస్యం, విద్యావ్యాప్తికి నిరంతరం శ్రమిస్తున్న అజ్మల్ ఖాన్ Shadia కలం పేరుతో ఉర్దూ, పర్షియన్ భాషలలో కవితలు రాశారు. ఆ సాహిత్యాన్ని Diwan-Shadia పేరుతో 1926లో డాక్టర్ జాకీర్ హుసేన్ సంకలనంగా తెచ్చారు. అనారోగ్యం కారణంగా 1925లో రాజకీయాల నుండి నిష్క్రమించినా బ్రిటిష్ వలస పాలకుల నుండి విముక్తి కోసం, హిందూ-ముస్లింల స్నేహ సంబంధాలను మరింత పటిష్టత పర్చేందుకు శ్రమించిన హకీం అజ్మల్ ఖాన్ 1927 డిసెంబర్ 29న కన్నుమూశారు.◆



HAKIM AJMAL KHAN (1868-1927)

Hakim Ajmal Khan, who was ever ready to make any number of sacrifices for achieving the common goal of India's-self rule,was born in Delhi on 12 February, 1868. His father, Hakim Abdul Ghulam Mohammad Khan, was a famous indigenous medical practitioner. Ajmal Khan learnt several subjects and like his father became famous as a doctor. He confined himself to medical practice and public service till 1906. He was one of the Muslim representatives, who met the Viceroy in Shimla on First October, 1906. Later, He became the Vice -President of the All India Muslim League. When the differences erupted between the Indian National Congress and the Muslim League, he played a vital role in getting the Lucknow Pact signed to make truce between these two organisations in 1916. He had close relations with Mahatma Gandhi which led him to joining the Indian National Congress in 1917, after quitting the Muslim League. He worked as the Chair person of the reception committee of the Delhi sessions of the Indian National Congress held in December 1918. He took part in the opening ceremony of the Khilafat, Non-Co-operation Movement, where he gave up his honorary titles like 'Kaisar-e-Hind', 'Haziqul-Mulk', which were conferred by the British government and thus became a role model. He was a member of the delegation that met the Viceroy in January 1920 on the Khilafat issue. He also presided over the Indian National Congress session in 1921, at Ahmedabad. He became the first Chancellor of the Jamia Millia Islamia (National Muslim University), which was started for the students holding nationalist ideology. In strengthening the institute as a Chancellor he strengthened nationalist ideology. When Mahatma Gandhi was arrested on 10 March, 1922, he led the non cooperation movement. He worked hard for harmonious relations between Hindus and Muslims and held a meeting in his house with the leaders of Hindus and Muslims in September 1924. He served the Indian people as a medical doctor, educationalist and politician. He was a poet as well. He wrote poems in Urdu and Persian languages, the anthology was brought out by Dr. Zakir Hussain with the title 'Diwan-Shadia' in 1926. Though Hakim Ajmal Khan retired from active politics in 1925 due to his poor health, he tirelessly worked for the promotion of communal harmony between the Hindus and Muslims till his death on 29 December, 1927.◆




ASHFAQULLA KHAN
(1900-1927)

Source : Ashfaqulla Khan's Grand son Ashafaqulla Khan, Shajahanpur, UP on 19-12-2007, at Vishakapatnam, AP



అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927)

మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్‌లోని సంపన్న జమిందారి కుటుంబంలో జన్మించారు. తల్లితండ్రులు మజహరున్నిసా బేగం, షఫీఖుల్లాఖాన్. చిన్ననాటి నుండే చదువరి అయిన తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకుని ఉర్దూ కవిగా రూపొందారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న అష్ఫాఖ్ పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన 'హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్' అధ్యక్షులు రాం ప్రసాద్ బిస్మిల్‌ను పరిచయం కోసం పరితపించారు. ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ తొలుత విప్లవ సంఘంలో అష్ఫాఖ్‌కు సభ్యత్వమివ్వడానికి సంశయించారు. అష్ఫాఖ్ పట్టుదల, విప్లవోద్యమం పట్ల గత నిబద్ధత వలన 'హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్'లో ఆయన్న చేర్చుకోక తప్పలేదు. బిస్మిల్ నేతృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో అష్ఫాఖ్ చురుగ్గా పాల్గొన్నారు. విప్లవ సంఘానికి ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు బిస్మిల్ పథకం రూపొందించారు. ఈ పథకం పట్ల అష్ఫాఖ్ తొలుత అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజనాను అపహరిస్తే ఆంగ్ల ప్రభుత్వం సర్వశక్తులతో విప్లవోద్యమం మీద విరుచుక పడగలదని, దాని వల్ల బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలుకోలేనంత దెబ్బ తినగలదని అష్ఫాఖ్ హెచ్చరించారు. చివరకు ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవం గల ఆయన తన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారు. 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను కైవసం చేసుకునేందుకు రూపొందిన పథకాన్ని విజయవంతం చేయడంలో అష్ఫాఖ్ ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారుల మీద విరుచుకపడింది. 'హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్' సభ్యుల అరెస్టులు సాగించింది. అష్ఫాఖుల్లా ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన మిత్రద్రోహి కారణంగా ఢిల్లీలో అరెస్టయ్యారు. చివరకు కాకోరి రైలు సంఘటన విచారణ సమయంలో నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించారు. కాకోరి రైలు సంఘటనకు పూర్తి బాధ్యత తనదంటూ న్యాయవాది సలహాకు భిన్నంగా ప్రీవికౌన్సిల్‌కు రాతపూర్వకంగా తెలిపారు. అంగ్ల న్యాయస్థానం అష్ఫాఖ్‌కు ఆయన సహచరులు మరో ముగ్గురికి ఉరిశిక్షలు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలు కోసం ఎదురు చూస్తూ జైలులో గడిపిన ఆయన 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి... నాదేముంది నేను ఉండొచ్చు, ఉండక పోవచ్చు' అంటూ ఆకాంక్ష వ్యక్తంచేశారు. చివరకు 1927 డిసెంబర్ 19న ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జైలులో ఉరిశిక్షను ఆనందంగా ఆహ్వానించిన అష్ఫాఖుల్లా ఖాన్ చిరస్మరణీయులయ్యారు.◆



ASHFAQULLA KHAN (1900-1927)

Ashfaqulla Khan, a nationalist revolutionary who revolted against the British empire risking his life for the liberation of his mother land, India, was born on 22 October, 1900 in Shahjahanpur of Uttar Pradesh in a wealthy zamindari family. Shafiqullah Khan and Mazaharunnisa Begum were his parents. Because of his mother's influence, he developed interest in literature and became an acclaimed poet in Urdu. He was involved in anti-government activities since his school days expressing his resentment against the government through his poems. He got himself introduced to Ram Prasad Bismil, who was the president of the 'Hindustan Republican Association'. Initially Bismil hesitated to give membership to Ashfaqulla in his revolutionary organization. Later, Bismil was convinced with the commitment of Ashfaqulla and allowed him to become the member of 'Hindustan Republican Association'. Ashfaqulla actively participated in several actions under the leadership of Bismil. During the initial days, Ram Prasad Bismil planned to rob a train containing the government treasure at Kakori, to procure arms and ammunition for the revolution. Ashfaqulla opposed the idea and warned that the government would oppress the revolutionaries with full force, if such a robbery took place. However as disciplined activist and a democract as he was, finally agreed to the idea of Bismil as a majority members of the organisaton had supported it. He played a vital role in getting the plan successfully implemented. When the train was passing through Kakori village on 9 August, 1925 carrying the government treasure, it was robbed. This incident shocked the British government. It relentlessly attacked the revolutionaries and arrested the members of the revolutionary organisation. Ashfaqulla went underground after the incident. After a year, he was arrested in Delhi because of a betrayer from his own village, who provided information to the police. During the trial, he wished to save Bismil by taking total responsibility for the Kakori train robbery incident over himself. He did not heed to the advice of his advocate and wrote to the Privy Council that he was responsible for the entire incident. Later on, the court sentenced Ashfaqulla Khan to death. He was executed on 19 December, 1927 in Fyzabad Jail.◆



MOULVI HAFIZ MUHAMMAD BARKATULLAH BHOPALI
(1854-1927)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987



మౌల్వీ హఫిజ్ ముహమ్మద్ బర్కతుల్లా భోపాలి (1854-1927)

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో 'అగ్ని యుగం'గా ఖ్యాతిగాంచిన సాయుధ పోరాటానికి అంకితమైన మౌల్వీ హఫిజ్ ముహమ్మద్ బర్కతుల్లా భోపాలి మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో 1854 జూలై ఏడున జన్మించారు. ఆయన తండ్రి ఖుద్రతుల్లా. జ్ఞాన సముపార్జన పట్ల మక్కువగల బర్కతుల్లా 1883లో ఇల్లు వదలి ప్రపంచ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆ పయనంలో బ్రతుకు తెరువు కోసం ఉపాధ్యాయుడిగా, పాత్రికేయునిగా పనిచేస్తూ 1895లో బర్కతుల్లా ఇంగ్లాడు వెళ్ళారు. ఇంగ్లాండ్‌లో స్వదేశీ విప్లవకారులతో కలిగిన పరిచయం ఆయన జీవితాన్ని సాయుధపోరాటం దిశగా మలుపు తిప్పింది. 1903లో అమెరికాకు వెళ్ళి స్థానిక గదర్ పార్టీ విప్లవకారులతో పరిచయాలు పెంచుకున్న ఆయన అమెరికా నుండి తిరిగి వచ్చాక పూర్తిగా విప్లవోద్యమం బాటపట్టారు. 1909లో జపాన్ వెళ్ళి అక్కడ ఆచార్యునిగా పనిచేస్తూ 'ఇస్లామిక్ సౌభ్రాతృత్వం' పత్రికను ప్రారంభించి బ్రిటిష్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ విప్లవకారుల వైఖరిని సమర్థించారు. ఆ కారణంగా ఆంగ్ల ప్రభుత్వం ఆగ్రహించటంతో 1912లో 'ఇస్లామిక్ సౌభ్రాతృత్వం' ప్రచురణ ఆగిపోయింది, ఆయన ఉద్యోగం కాస్తా ఊడిపోయింది. ఆ తరువాత మళ్ళీ అమెరికా వెళ్ళిన బర్కతుల్లా భోపాలి విప్లవోద్యమాన్ని సాగిస్తున్న గదర్ పార్టీలో చేరి, ఆ పార్టీ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 1914 తరువాత బర్కతుల్లా జర్మనీ వెళ్ళారు. అక్కడ విప్లవకారులు హర్‌దయాల్, చంపకరామన్ పిళ్ళెలతో కలసి 'భారత స్వాతంత్ర్య సమితి'ని స్థాపించారు. సంపూర్ణ స్వరాజ్య సాధన కోసం మిత్రదేశాల సహాయం అర్థించేందుకు పర్యటన ప్రారంభించారు. టర్కీ అధినేత అన్వర్ పాషాను కలిసి సాయుధ పోరాటానికి మద్దతు సంపాదించారు. 1915 అక్టోబరు 2న రాజా మహేంద్ర ప్రతాప్‌తో కలసి భారతదేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. ఆ తరువాత రాజా మహేంద్ర ప్రతాప్ రాష్ట్రపతిగా, తాను ప్రధాన మంత్రిగా, మౌల్వీ ఒబైదుల్లా సింధి హోమ్ మంత్రిగా 'స్వతంత్ర ప్రవాస భారత ప్రభుత్వం' ఏర్పాటు చేయడంలో భాగస్వాములయ్యారు. ఈ ప్రభుత్వానికి టర్కీ, జర్మనీ దేశాల గుర్తింపు లభించటంతో హడలిపోయిన బ్రిటిష్ పాలకులు ఆఫ్గన్ పాలకుల మీద ఒత్తిడి తెచ్చి బర్కతుల్లాను ఆఫ్గన్ నుండి సాగనంపారు. ఆ సమయంలో రష్యాలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం సహాయాన్ని కోరేందుకు బర్కతుల్లా రష్యా వెళ్ళారు. రష్యాలో లెనిన్‌ను కలిశారు. భారత స్వాతంత్ర్యోద్యమానికి కమ్యూనిస్టు ప్రభుత్వం సహాయం, చేయూత కోరారు. లెనిన్ నుండి ఆశించినంత తోడ్పాటు లభించక పోవటంతో బర్కతుల్లా భోపాలి తిరిగి జర్మనీ చేరుకున్నారు. జర్మనీలో రహస్యంగా పలు పత్రికలు ఆరంభించి, వాటి ద్వారా విప్లవకారులను ప్రోత్సహిస్తూ, విప్లవోద్యమానికి ప్రజల మద్దతు కూడ గట్టసాగారు. 1927లో బెల్జియంలో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక సదస్సుకు హజరై సామ్రాజ్యవాద శక్తులపై గర్జిస్తూ ప్రసంగించారు. ఒకవైపు వలసపాలకుల నుండి మాతృభూమి స్వాతంత్ర్యం కోసం, మరోకవైపు ప్రపంచ ప్రజలకే ప్రమాదకరంగా మారిన సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన మౌల్వీ హఫిజ్ ముహమ్మద్ బర్కతుల్లా భోపాలి 1927 సెప్టంబర్ 20న చివరిశ్వాస విడిచారు.◆



MOULVI HAFIZ MUHAMMAD BARKATULLAH BHOPALI (1854-1927)

Moulvi Hafiz Muhammad Barkatullah Bhopali, who dedicated his whole life to armed struggle for the liberation of his motherland from the clutches of the British, was born on 7 July, 1854 in Bhopal of Madhya Pradesh. His father was Khudratullah Bhopali. Since childhood Barkatullah was very much fond of acquiring knowledge and he left home in 1883 in pursuit of the same. In his tour, he worked as a teacher and journalist for his livelihood. He went to England in 1895, where he met fellow Indian revolutionaries supporting armed struggle against the British. Later, Barkathulla went to America in 1903. He met the revolutionaries of the Gadar Party of America. After returning from America he dedicated himself to the revolutionary movement. He went to Japan in 1909, where he worked as a professor. He started a journal 'Islamic Fraternity', while working as a professor. The 'Islamic Fraternity' was banned by the British in 1912 because of its anti-government stand and for supporting the revolutionaries. Meanwhile, he lost his job and went to America again, where he joined the Gadar Party and became its Vice President. Moulvi Muhammad Barkatullah Bhopali went to Germany in 1914, where he started the 'Indian Council for Independence' along with his fellow revolutionaries like Har Dayal and Champakaraman Pillai. From Germany, he went to Turkey to garner support for his cause. He met Anwar Pasha, the President of Turkey and successfully gained his support for the armed struggle. After that, he and his comrades declared independence for India on 2 October, 1915 and formed the 'Government of India in Exile' with Raja Mahendra Pratap, as its President and Barkathulla Bhopali as the Prime Minister. Turkey and Germany recognized the 'Government of India in Exile'. This alarmed the British who compelled the Afghan Government into denying shelter to Barkathullah. As a result, Barkathullah went to Russia to seek help where he met the Russian leader, Lenin. But, he could not get any positive response from Russia. He went back to Germany once again and started publishing several revolutionary newspapers secretely. He gathered support from the people to the armed struggle inspiring them through his newspapers. He also delivered a powerful speech against the imperialists in the Anti-Imperialist Conference held in Belgium in 1927. Moulvi Hafiz Muhammed Barkathulla Bhopali who struggled against the imperialists tirelessly, breathed his last on in 20 September, 1927 at Germany.◆




SYED AMEER ALI
(1849-1928)

Source : Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Somaiya, Mumbai, 1986.




సయ్యద్ అమీర్ అలీ (1849-1928)

ముస్లింలలో రాజకీయ చైతన్యం అవసరాన్ని గుర్తించిన తొలి ముస్లిం మేధావిగా గణుతికెక్కిన సయ్యద్ అమీర్ అలీ 1849 ఏప్రిల్ ఆరున ఒరిస్సా రాష్ట్రం, కటక్‌లో జన్మించారు. ఆయన తండ్రి సాదత్ అలీ ఖాన్ అరబిక్, పర్షియన్ భాషలలో పండితుడు. అమీర్ అలీ ఇంటి వద్దనే పలు భాషలతోపాటు ఆధ్మాత్మిక విద్యను అభ్యసించారు. ఆ తరువాత ప్రభుత్వ ఉపకారవేతనంతో ఇంగ్లాండ్ వెళ్ళి న్యాయశాస్త్రం అభ్యసించారు. 1873లో ఇండియా తిరిగి వచ్చి న్యాయవాదిగా కలకత్తాలో స్థిరపడి వివిధ సంస్థలలో పలు బాధ్యతలను, పదవులను నిర్వహిస్తూ న్యాయకోవిదుడుగా ప్రసిద్ధులయ్యారు. ముస్లింలలో రాజకీయ చైతన్యం కలిగించడం ప్రధాన లక్ష్యంగా 1877లో 'సెంట్రల్ నేషనల్ ముహమ్మదన్ అసోసియేషన్' స్థాపించారు. 1878లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికైన ఆయన ఆ తరువాత 1884లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. 1885 నాటి 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్' స్థాపనలో 'సెంట్రల్ నేషనల్ ముహమ్మదన్ అసోసియేషన్' ద్వారా భాగస్వామ్యం వహించారు. ఆ తరువాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందువుల సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తుందని అభిప్రాయపడుతూ, దాని నుండి తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకున్నారు. అప్పటి నుండి 'సెంట్రల్ నేషనల్ ముహమ్మదన్ అసోసియేషన్' ద్వారా ముస్లిం ప్రజానీకం ప్రగతిని కాంక్షిస్తూ ఆంగ్ల ప్రభుత్వంతో చర్చలు సాగించారు. విద్యా-ఉద్యోగ రంగాలలో ముస్లింలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 'సెంట్రల్ నేషనల్ ముహమ్మదన్ అసోసియేషన్' నాయకునిగా 25 ఏండ్ల పాటు ముస్లిం సమాజం అభ్యున్నతికి కృషి చేశారు. 1889లో 'ఆల్ ఇండియా ముహమ్మదన్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్' నిర్వహిస్తూ రాజ్యాధికారంలో భాగస్వామ్యం, విద్యావికాసం ద్వారా ప్రగతి కోసం ముస్లిం సమాజం కృషి సాగాలని పిలుపునిచ్చారు. 1890లో కలకత్తా ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1904లో రిటైర్డ్ ఆయ్యాక ఇంగ్లాండ్ వెళ్ళి స్థిరపడ్డారు. 1908లో 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్' లండన్ శాఖను ఆరంభించి ఆ శాఖ అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టారు. ముస్లింలకు చట్ట సభలలో, స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కోరుతూ ప్రత్యేక నియెజకవర్గాల డిమాండ్‌తో 1909లో లార్డ్ మింటో వద్దకు ప్రతినిధి వర్గాన్ని తీసుకెళ్ళారు. 1909లో 'ప్రివీ కౌన్సిల్' సభ్యునిగా బాధ్యతలు చేపట్టి, అటువంటి గౌరవాన్ని పొందిన తొలి భారతీయుడయ్యారు. 1912లో ఇటలీ-టర్కీల మధ్య రగిలిన బాల్కన్ యుద్ధం సందర్భంగా క్షతగాత్రులకు, బాధిత ప్రజలను ఆదుకోడానికి 'బ్రిటిష్ రెడ్ క్రీసెంట్ సోసైటీ' ద్వారా ప్రత్యేక బృందాలను పంపారు. 1919లో ఖిలాఫత్ పరిక్షణకు ఆగాఖాన్‌తో కలసి కృషి చేశారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'ది స్పిరిట్ ఆఫ్ ఇస్లాం', 'హిస్టరీ ఆఫ్ ది సరాసియన్స్' ఉద్గ్రంధాలను ఆయన రచించారు. అంతేకాకుండా న్యాయశాస్త్ర సంబంధిత విషయాల మీద ఎంతో సాధికారిక సాహిత్యాన్ని సృజియించారు. చివరి వరకు ముస్లింల రాజకీయ సాధికారికత, విద్యా-వికాసం, ఆర్థిక-సామాజిక ప్రగతి కోసం ఆలోచనలు సాగిస్తూ, ఆ దిశగా అవిశ్రాంతంగా కృషి సాగించిన సయ్యద్ అమీర్ అలీ 1928 ఆగస్టు మూడున లండన్‌లో అంతిమశ్వాస విడిచారు.◆




SYED AMEER ALI (1849-1928)

Syed Ameer Ali, the first Muslim scholar to recognise the need for creating political consciousness among Muslims, was born on 6 April, 1849 at Cuttack in Orissa. His father was Sadat Ali Khan, who was a scholar of Arabic and Persian. Ameer Ali learned those languages from his father along with Islamic scriptures. Later, he went to England, where he studied Law with the help of a scholarship provided by the Government. He returned to India in 1873 and started legal practice at Calcutta. He took membership in several organisations and held key posts in them. Upon becoming a famous advocate, he established the 'Central National Mohammadan Association' in 1877 to create political consciousness among Muslims. He got elected to the Bengal Legislative Council in 1878 and was elected a member of Imperial Legislative Council. Ali's 'Central National Mohammadan Association' played an important role in the foundation of the Indian National Congress in 1885. But he withdrew from the Indian National Congress alleging that the Congress was biased infavour of the Hindus. Since then, He worked for the development of Muslims through his 'Central National Mohammadan Association'and held discussions with the British Government. He led the association for about 25 years and demanded for special facilities for the Muslims in the fields of education and employment. He also organised and led the 'All India Mohammadan Educational Conference' in 1889 and called the Muslim society to work not only for the political power, but also for the educational advancement. He was appointed as a Justice in the Calcutta High Court in 1890. He settled down in England after his retirement in 1904. He became the first President of the London unit of 'All India Muslim League' in 1908. He led the delegation which met Lord Minto in 1909, demanding separate electorates for Muslims and proper representation in Legislature and Local Bodies. Ameer Ali was the first Indian to become a member in the Privy Council in 1909. He sent special teams to help the Balkan War victims in 1912 through the British Red Crescent Society, when the war between Italy and Turkey broke out. He worked for the protection of Khilafat along with Aga Khan in 1919. He wrote famous books like 'The Spirit of Islam', 'History of the Saracens' and number of books on Law. Syed Ameer Ali passed away on 3 August, 1928 in London.◆




MOULANA MAZHARUL HAQUE
(1866-1930)

Source : Indian Postal Stamp Relesed on 02.01.1981



మౌలానా మజహరుల్ హఖ్ (1866-1930)

ఉమ్మడి ప్రయోజనాల సాధనకు వ్యక్తి ప్రయోజనాలను త్యాగం చేయాలన్న మౌలానా మజహరుల్ హఖ్ బీహార్ రాష్ట్రం, పాట్నా జిల్లా బరహంపూర్ గ్రామంలో 1866 డిసెంబర్ 22న జన్మించారు. 1888లో న్యాయశాస్త్రం అభ్యసించేందుకు ఇంగ్లాండ్ వెళ్ళిన ఆయనకు అక్కడ మహాత్మాగాంధీ సహవిద్యార్థిగా పరిచయమయ్యారు. ఇంగ్లాండ్‌లో ఆయన ఆరంభించిన 'అంజుమన్-ఎ-ఇస్లామియా' స్వేచ్ఛా -స్వాతంత్ర్యాలు కోరుకుంటున్న భారతీయ విద్యార్థులకు కూడలి ప్రదేశమయ్యింది. 1891లో స్వదేశం వచ్చిన మౌలానా మజహరుల్ హఖ్ ప్రభుత్వ జుడీషియల్ సర్వీసులో ప్రవేశించారు. 1896లో ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన ఛాప్రాలో న్యాయవాదిగా ప్రాక్టీస్ ఆరంభించారు. న్యాయవాద వృత్తితోపాటుగా ప్రజాసేవా కార్యక్రమాల నిర్వహణతో ప్రజలతో సత్సంబధాలు నెలకొల్పుకున్న ఆయనకు స్థానిక సంస్థలలో ప్రజా ప్రతినిధిగా పలు పదవులు లభించాయి. 1906లో ఏర్పడిన ఆల్ ఇండియా ముస్లిం లీగ్ వ్యవస్థాపక కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ముస్లింలీగ్‌ను మతతత్వానికి దూరంగా ఉంచేందుకు చాలా కృషి చేశారు. 1908లో తన కార్యస్థానాన్ని ఛాప్రా నుండి పాట్నాకు మార్చిన మౌలానా మజహరుల్ హఖ్ రెండు దశాబ్దాల పాటు ఇటు జాతీయోద్యమంలో, అటు బీహార్ రాష్ట్రం రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. 1916లో భారత జాతీయ కాంగ్రెస్-అల్ ఇండియా ముస్లిం లీగ్‌ల మధ్య సయోధ్యకు కారణమైన 'లక్నో ఒప్పందం' కుదర్చడానికి ఆయన ఎంతగానో శ్రమించారు. 1916లో డాక్టర్ అనీబిసెంట్ ప్రారంభించిన హోమ్‌రూల్ ఉద్యమంలో పాల్గొన్న ఆయన బీహార్ రాష్ట్ర శాఖాధ్యక్షునిగా ప్రముఖ పాత్రవహించారు. 1919లో ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమం ఆరంభం కాగానే మహాత్ముని పిలుపుమేరకు ఉద్యమంలోకి ప్రవేశించారు. ఆ సందర్భంగా మౌలానా మజహరుల్ హఖ్ హిందూ-ముస్లింల మధ్య స్నేహసంబంధాల పెంపుదల, ఐక్యత ప్రధాన లక్ష్యంగా శ్రమించారు. ఆ సమయంలో మహాత్మా గాంధీ ప్రభావంతో పాట్నా నగర సరిహద్దులో 'సదాఖత్ ఆశ్రమం' (Abode of Truth) పేరిట ఒక సామాన్య ఆశ్రమాన్ని ఏర్పరచుకుని ఫకీర్ జీవితం గడిపారు. 1917, 1924లలో బీహార్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో జరిగిన మతకలహాలు ఆయనను మానసికంగా కుదిపివేయగా, మత సామరస్యం కాపాడటం కోసం హిందూ సోదరుల మత మనోభావాలకు విఘాతం కల్గించే విధానాల అనుసరణను విడనాడాలని ముస్లింలకు ఉద్బోధిస్తూ మౌలానా మజహరుల్ హఖ్ పలు పర్యటనలు చేశారు. 1926 తరువాత క్రియాశీలక రాజకీయాల నుండి పూర్తిగా వైదొలిగారు. మౌలానా రాజకీయ విరమణను ప్రకటించినా, అబుల్ కలాం లాంటి భారత జాతీయ కాంగ్రెస్ నేతలు మాత్రం చివరి వరకు ఆయనను దూరం చేసుకోలేదు. భారత రాజకీయాల మీద ప్రత్యేకంగా బీహార్ రాష్ట్ర ప్రజల హృదయాల మీద తనదైన విలక్షణ పంథాతో చెరిగిపోని ముద్రను వేసి, 'హిందూ-ముస్లింల ఐక్యతా ప్రవక్త'గా ఖ్యాతిగాంచిన మౌలానా మజహరుల్ హఖ్ 1930 జనవరి 2న కన్నుమూశారు. ◆



MOULANA MAZHARUL HAQUE (1866-1930)

Moulana Mazharul Haque, who strongly believed in sacrificing personal interests for achieving common interests, was born on 22 December, 1866 in Barhampur village of Patna district in Bihar. He went to England in 1888 to study Law, where he met Mahatma Gandhi. He started the *'Anjuman-e-Islamia'* in England, which became the central place for the Indian students there. He returned to India in 1891 and joined the Judicial Services, but resigned from his job in 1896 and started practice as an advocate in Chapra. As Moulana Mazharul Haque was very active in social welfare activities and maintained close relations with the people, he got elected to several public representative posts. He was the founder secretary to All India Muslim League which was started in 1906. He put his efforts to keep it away from communalism. He migrated to Patna in 1908 and participated actively in the Indian Independence Movement and played a key role in the politics of Bihar for about two decades. He also played an important role in the Lucknow pact between the Indian National Congress and the All India Muslim League in 1916. During the Home Rule Movement, which was started by Annie Besant in 1916, he played a key role as its Bihar unit president. He responded to the call given by Mahatma Gandhi for the Khilafat and Non Cooperation Movement in 1919, joined the movement and worked hard for strengthening friendly relationship between Hindus and Muslims. Influenced by Mahatma Gandhi, he too established an ashram called *'Sadaqat Ashram'* (Abode of Truth) near Patna and lived a very simple life like Faqir. During the communal riots in Bihar state in 1917 and 1924, he toured across the state and appealed to the Muslim community to avoid such activities which hurt the religious feelings of the Hindu fraternity. He was aptly described as the 'Prophet of Hindu-Muslim Unity' as he spent all his life to achieve harmony between the two communities. He declared his retirement from active politics in year 1926. But the leaders of the Indian National Congress like Abul Kalam Azad never abandoned him. Moulana Muzaharul Haque, who left an indelible impression with his distinctive style on the Indian politics in general and on Bihar people in particular, breathed his last on 2 January, 1930. ◆



MOULANA MOHAMMAD ALI JOWHAR

(1878-1931)

Source : http://www.storyofpakistan.com/person.asp



మౌలానా మొహమ్మద్ అలీ జౌహర్ (1878-1931)

జాతీయోద్యమానికి కలికితురాయి అనదగిన ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమాలకు ప్రాణం పోసిన మౌలానా మొహమ్మద్ అలీ జౌహర్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం రాంపూర్‌లో 1878 డిసెంబర్ 10న జన్మించారు. ఆయన తండ్రి అబ్దుల్ అలీ, తల్లి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు ఆబాదిబానొ బేగం. 1888లో అలీఘర్‌లో బి.ఎ. చేసి, ఆక్స్‌ఫర్డ్ వెళ్ళి బి.ఎ.(అనర్స్) చదివి ఇండియా వచ్చాక పలు సంస్థానాలలో ఉన్నత పదవులను చేపట్టారు. చివరకు అలీ జౌహర్ పాత్రికేయుడిగా స్థిరపడ్డారు. 1906లో అఖిల భారత ముస్లిం లీగ్ స్థాపనలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన హిందూ-ముస్లింలు ఐక్యతతో ముందుకు సాగినప్పుడు మాత్రమే లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేశారు. ప్రజలలో రాజకీయ చైతన్యం ప్రధాన లక్ష్యంగా 1911లో 'ది కామ్రేడ్' ఆంగ్ల వారపత్రికను, 1913లో 'హందర్ద్' ఉర్దూ దినపత్రికను స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కారణంగా కామ్రేడ్, హందర్ద్ పత్రికల మీద కత్తివేటు పడింది. ఆ తరువాత మౌలానా అలీ, ఆయన సోదరులు షౌకత్ అలీ 1915లో చిందన్‌వాడ్‌లో గృహనిర్బంధానికి గురయ్యారు. మహాత్మునితో సన్నిహిత సంబంధాలు గల అలీ సోదరులు ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో బహుముఖ పాత్ర నిర్వహించారు. ఇస్లామిక్ ధార్మిక ఆదేశాల పట్ల మంచి పరిజ్ఞానం గల మొహమ్మద్ అలీ ఖుర్‌ఆన్ సూక్తులను, ముహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను ప్రస్తావిస్తూ, ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనర్గళ ప్రసంగాలు చేస్తూ, సామాన్య ముస్లింలను మాత్రమే కాకుండా ధార్మిక పండితులను, అశేష ప్రజానీకాన్ని జాతీయోద్యమం దిశగా నడిపించారు. ఆయన పలుమార్లు నిర్బంధాలకు గురయ్యారు. జైలు శిక్షలు అనుభవించారు. 1923లో కాకినాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ సమావేశాలకు అధ్యక్షత వహించారు. మత వైషమ్యాలను నిరోధించి హిందూ-ముస్లింల ఐక్యతను పటిష్టం చేసేందుకు 1927లో ముహమ్మద్ అలీ జిన్నా రూపొందించిన ఢిల్లీ ప్రతిపాదనలను భారత జాతీయ కాంగ్రెస్ మద్రాసు సమావేశాలలో అంగీకరింప జేశారు. ఆ తరువాత 'నెహ్రూ కమిటీ రిపోర్టు' లోని పలు అంశాలతో విభేదించి, 1928లో జాతీయ కాంగ్రెస్‌కు దూరమైన ఆయనకు మహాత్ముడితో కూడా సంబంధాలు సన్నగిల్లాయి. 1930లో ప్రథమ రౌండ్ టేబుల్ సమావేశానికి లండన్ వెళ్ళారు. అక్కడ ఆరోగ్యం బాగా క్షీణించినా స్వేచ్ఛ-స్వాతంత్ర్యం గురించి నిరంతరం ఆలోచనలు సాగించారు. 1931 జనవరి 3న హిందూ-ముస్లింల సమస్యను చర్చిస్తూ, బ్రిటిష్ ప్రధానమంత్రికి సుదీర్ఘ లేఖ రాశారు. 'నా దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన ఫర్మానా నా చేతుల్లోకి వచ్చినప్పుడు మాత్రమే నేను తిరిగి నా మాతృభూమి మీద అడుగు పెడతాను. నా దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలి లేదా నా సమాధి కోసం రెండు గజాల స్థలమన్నా ఇవ్వాలి' అని ప్రకటించారు. చివరివరకు ఆంగ్ల వలసపాలకుల నుండి దేశ విముక్తి, హిందూ-ముస్లిం ఐక్యత కోసం శ్రమించిన మౌలానా మొహమ్మద్ అలీ జౌహర్ 1931 జనవరి 4న లండన్‌లో కన్నుమూశారు.◆



MOULANA MOHAMMAD ALI JOWHAR (1878-1931)

Moulana Mohammad Ali Jowhar, who spearheaded the Khilafat-Non Cooperation Movement, was born on 10 December, 1878. Abdul Ali and Abadi Bano Begum were his parents. Mohammad Ali obtained B.A. degree, from Aligarh and B.A.(Hons) from Oxford University. After returning to India, he took up many important jobs. Finally he settled as a journalist. He played an important role in laying the foundation of the All India Muslim League in 1906. He stated that we could achieve our goals only when Hindus and Muslims worked together in a friendly environment. He started an English daily newspaper 'The Comrade' in 1911 and an Urdu daily 'Humdard' in 1913 to create political consciousness among the people against the British. As both the dailies adopted a staunch anti-British stand, they were banned by the British Government. Moulana Ali and his brother Moulana Shaukat Ali were put under house arrest in 1915 at Chindanwada village. Ali brothers maintained close relations with Mahatma Gandhi and took active role in the Khilafat and Non-Cooperation movements. Mohammed Ali was adept in Islamic scriptures. He influenced not only the common Muslims but also the religious scholars with his speeches against the British government, quoting the holy Quran's tenets and Prophet Mohammad's teachings. And led them towards the Indian National Movement. He was arrested several times. He presided over the Indian National Congress session in December 1923 at Kakinada of Andhrapradesh. He got Mohammad Ali Jinnah's Delhi proposals approved in the Madras Congress sessions in 1927, which were meant for Hindu-Muslim harmony. On the issue of Nehru Report, his relations with Mahatma became strained in 1928. He quit the Indian National Congress. He took part in the First Round Table Conference held in London in 1930, despite his ill health. On this occasion, he wrote a letter to the then British Prime Minister on 3 January 1931 elaborating on the Hindu-Muslim conflict in India . In his letter, he declared: 'I will step on my mother land only when the proclamation declaring freedom to my country reaches my hands. They should give either independence to my country or two yards of land for my grave.' Thus he fought for the freedom of the country and Hindu-Muslim unity and harmony till the end of his life. Moulana Mohammed Ali Jowhar died on 4 January, 1931 in London.◆



ABDUL QADIR BAWAZIR

(-1931)

Source : Mr. K Thmous Reddy, Author of 'India's road to freedom' (A complete visual history of freedom struggle), Mumbai, 2014.



అబ్దుల్ ఖాదిర్ బవాజిర్ (-1931)

'బ్రిటిష్ వలస పాలకుల ఆధిపత్యం నుండి భారతీయులకు పూర్తిగా విముక్తి కల్గించాలన్న లక్ష్యంతో వైభవోపేత సంపన్న జీవితానికి స్వస్తి పలికి మహాత్మా గాంధి బాటలో సాగిన అబ్దుల్ ఖాదిర్ బవాజిర్ గుజరాత్ రాష్ట్రంలోని సంపన్న వ్యాపార కుటుంబాన జన్మించారు. చిన్నతనం నుండి వ్యాపారదక్షతను సంతరించుకున్న ఆయన దక్షణాఫ్రికా వెళ్ళి దశాబ్ద కాలంగా అరేబియా గుర్రాలు, గుర్రపుబండ్ల వ్యాపారం సాగించి సంపన్న వ్యాపారిగా ట్రాన్స్‌వాల్‌లో స్థిరపడ్డారు. అక్కడి జోహన్‌బర్గ్ మస్జిద్‌లో ఇమామత్ చేయడం వలన ఆయన 'ఇమాం సాహెబ్' అని కూడా పిలవబడ్డారు. 1903లో గాంధీజి ఆయనకు తొలిసారిగా పరిచయయ్యారు. అచిరకాలంలో గాంధీజితో మంచి సాన్నిహిత్యం ఏర్పడటంతో స్వేచ్ఛా-స్వతంత్ర భావనలు కలిగిన అబ్దుల్ ఖాదిర్ 1904లో మహాత్ముడు స్థాపించిన ఫినిక్స్ ఆశ్రమం చేరుకున్నారు. గుర్రాల వ్యాపారాన్ని పూర్తిగా మూసివేసి వైభవోపేత సంపన్న జీవితానికి స్వస్తి చెప్పి తన కుటుంబంతో సహా ఆశ్రమంలో 'ఫకీరు జీవితం' స్వీకరించారు. దక్షణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా భారతీయులు సాగించిన పలు ఉద్యమాల్లో, సత్యాగ్రహంలో ఆయన అగ్రభాగాన నిలిచారు. 1907లో ప్రతిష్టాత్మక హమిదియా ఇస్లామిక్ సోసైటీ అధ్యక్ష్యులుగా ప్రజలకు సేవలందించారు. 1908లో జైలుశిక్షలకు, నిర్బంధాలకు గురయ్యారు. 1914లో మహాత్ముడు ఇండియాకు వెళ్ళాలని నిర్ణయించుకున్నప్పుడు, ఇమాం అబ్దుల్ ఖాదిర్ తన గుర్రపుబండ్ల వ్యాపారానికి పూర్తిగా స్వస్తి పలికి 1916లో కుటుంబంతో సహా అబ్దుల్ ఖాదిర్ ఇండియాకు వచ్చేశారు. మహాత్ముని మార్గదర్శకత్వంలో సబర్మతీ ఆశ్రమవాసిగా 'శ్రమజీవి' రూపు ధరించారు. ఆశ్రమంలోని ప్రింటింగ్ ప్రెస్‌లో ఆయన కంపోజిటర్‌గా, ఆయన కుటుంబ సభ్యులు ఇతర పనులను నిర్వర్తించారు. 1924లో ఆయన పెద్దకుమార్తె ఫాతిమా 'నిఖా'ను సబర్మతీ ఆశ్రమంలో గాంధీజీ అధ్వర్యంలో సాదా సీదాగా జరిపించారు. ఈ సందర్భంగా ఇమాం సాహెబ్‌ను తన 'సోదరుడు'గా పేర్కొంటూ ఆ సోదరుని కుమార్తె వివాహానికి రావలసిందిగా మహాత్ముడు 'పెండ్లి పిలుపు' పంపారు. జాతీయోద్యమంలో భాగంగా వివిధ సందర్భాల్లో ఆయన నిర్బంధాలకు గురయ్యారు. ఆయన కుమార్తెలు ఆమనా, ఫాతిమాలు కూడా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుశిక్షలు అనుభవించారు. 1928లో సర్దార్ వల్లభాయి పటేల్ నేతృత్వంలో జరిగిన బార్డోలి రైతాంగ పోరాటంలో ఇమాం అబ్దుల్ ఖాదిర్ చురుగ్గా పాల్గొన్నారు. 1930లో మహాత్ముడు ఆరంభించిన దండియాత్రలో సబర్మతీ ఆశ్రమవాసిగా ఆయన అగ్రభాగాన నిలిచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దాష్టికానికి గురయ్యారు. ఆంగ్ల ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి జైలుపాల్జేసింది. జైలులో ఆయన ఆరోగ్యం పూర్తిగా చెడింది. 1931 డిసెంబరులో ప్రభుత్వం ఆయనను విడుదల చేసింది. 'సత్యాగ్రహం, హిందూ-ముస్లిం ఐక్యత కోసం మహాత్యాగం చేసిన' గొప్పవ్యక్తిగా మహాత్ముడి చేత కొనియాడబడిన ఇమాం అబ్దుల్ ఖాదిర్ బవాజిర్ 31 డిసెంబర్ 1931న కన్నుమూశారు.◆



ABDUL QADIR BAWAZIR (-1931)

Abdul Khadir Bawazir, who left the life of luxury and wealth to choose the path of struggle for the emancipation of the mother land from the shackles of British colonial rule, was born in a wealthy business family of Gujarath. Having acquired business acumen right from his childhood, he went to South Africa to trade in Arabian horses and horse carriages. He settled well in Transvaal as a rich merchant. As he did Imamath at Johannesburg Maszid, he was also called respectfully as '*Imam Saheb*'. He came into contact with Gnadhiji at South Africa for the first time in 1903. Being a man of independent ideas, Abdul Khadir soon developed intimacy with Ganhiji and joined him in Phoenix settlement established by Gandhiji in 1904. He gave up his horse trade and luxurious life to lead the life of a '*fakir*' in the Phoenix settlement with Gandhiji. He was in the vanguard of all the agitations undertaken by Indians against the apartheid in South Africa. In 1907 he served the people as the president of the prestigious 'Hamidia Islamic Society'. He was imprisoned in 1908. When Gandhiji returned to India in 1914, Abudl Khadir abandoned his trade in horse carriages and followed Gandhiji to India. He and his family members lived in Sabarmathi Ashram. They worked in the printing press organised by Ashram. While he worked as compositor in the press, his Begum and two daughters Amina and Fathima attended other tasks in the press and Ashram. When the marriage of his eldest daughter Amina took place in the Ashram, Gandhiji himself invited the guests instead of Imam saheb, decribing Imam Saheb as his brother. Imam Saheb and his daughters were arrested and imprisoned for taking part in the national movement on several occasions. In 1928, Abdul Khadir participated actively in the 'Bardoli Royts Sathyagraha' along with Sardar Vallabhai Patel. When Gandhiji started 'Dandi March' in 1930, Abdul Khadir walked in the forefront of the march due to which he was arrested and jailed. In jail, he fell sick and his condition deteriorated. He was released in 1931. Imam Saheb Abdul Khadir Bawazir, who was praised by the Gandhiji as a 'great man who sacrificed his life for sathaygraha and Hindu Muslim unity', passed away on 31 December, 1931.◆



SYED ALI IMAM
(1869-1932)

Source : http://www.biharanjuman.org/biographies.htm



సయ్యద్ అలీ ఇమాం (1869-1932)

స్వరాజ్య సాధనలో, సాధించిన స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలను జాగ్రత్తగా కాపాడుకోవటంలో ఆయా జన సముదాయాలు చేసిన త్యాగాల నిష్పత్తిని బట్టి దేశ సౌభాగ్యంలో తగిన వాటా లభించాలని ప్రకటించిన సయ్యద్ అలీ ఇమామ్ 1869 ఫిబ్రవరి 11న బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా నియోరా గ్రామంలో జన్మించారు. తండ్రి సయ్యద్ ఇందాద్ ఇమామ్. 1887లో సయ్యద్ అలీ ఇమామ్ లండన్ వెళ్ళి న్యాయశాస్త్రంలో పట్టా పొంది 1890లో స్వదేశం వచ్చి ప్రాక్టీస్ ఆరంభించారు. అచిరకాలంలోనే ప్రఖ్యాత న్యాయవాదిగా ఖ్యాతి గడించారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే రాజకీయ, ప్రజాసేవా కార్యకలాపాలలో ఆసక్తి చూపిన ఆయన బీహార్ జిల్లా బోర్డులో సభ్యునిగా ఎంపికయ్యారు. అల్ ఇండియా ముస్లింలీగ్ స్థాపనలో విశేష పాత్ర నిర్వహించిన సయ్యద్ అలీ ఇమామ్ 1908లో అమృతసర్‌లో జరిగిన ముస్లిం లీగ్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ I am pleased to be described as, first and foremost, an Indian అని సగర్వంగా ప్రకటించారు. 1909లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అధికారిక సభ్యునిగా నియమితులయ్యారు. 1917లో పాట్నా ఉన్నత న్యాయస్థానం న్యాయాధిపతిగా సయ్యద్ అలీ ఇమామ్ బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత హైదరాబాద్ సంస్థానం ప్రత్యేక ఆహ్వానం మీద కొంతకాలం నైజాం రాజ్యంలో మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. 1920లో తిరిగి వచ్చి న్యాయవాదిగా ప్రాక్టీస్ పునఃప్రారంభించారు. భారత జాతీయోద్యమంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. ఆఖిల భారత ముస్లింలీగ్ నాయకునిగా 1927లో సైమన్ కమీషన్ బహిష్కరణ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆయన 1928 నాటి నెహ్రూ కమిటీ నివేదికను సమర్థించారు. ప్రత్యేక నియోజకవర్గాలు ప్రజలలో జాతీయ భావనలకు విఘాతం కలిగిస్తాయని ఆయన ప్రకటించారు. 1931 నాటి ముస్లిం లీగ్ సమావేశంలో ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటును సయ్యద్ అలీ ఇమామ్ పూర్తిగా వ్యతిరేకించారు. జాతీయ భావాలను విభజన-వేర్పాటు వాదాల ద్వారా సాధించలేమంటూ, మతవాదుల ఆలోచనలను, వాదనలను ఆయన బలంగా పూర్వపక్షం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేసిన అలీ ఇమామ్ మత దురహంకార వైఖరి జాతీయోద్యమానికి, దేశ ప్రయోజనాలకు ప్రమాదకరమని ప్రకటించారు. రాజకీయ రంగాన కానీ మరే ప్రజా జీవనరంగాన కానీ, సాధికారతలో భాగస్వామ్యం అనేది, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయా సాంఘిక జన సముదాయాలు నిర్వహించిన పాత్ర, చేసిన త్యాగాల మీద ఆధారపడి మాత్రమే ఉండాలన్నారు. ముస్లింల నిజమైన విముక్తి స్వచ్ఛమైన జాతీయవాదంలో ఇమిడి ఉందని, మతతత్వ భావనల నుండి ముస్లింలు దూరంగా ఉండాలని ప్రచారం చేశారు. అలీ ఇమాం పలు భాషలలో మంచి పాండిత్యం సంపాదించిన మంచి వక్త. ఆయన తన భావాలను బలంగా మాత్రమే కాకుండా స్పష్టంగా చెబుతూ ప్రత్యర్థులను కూడా తన్మయత్వంలో ముంచడంలో దిట్టగా ఖ్యాతిగాంచారు. సయ్యద్ అలీ ఇమామ్ 1932 అక్టోబర్ 17న రాంచిలో చివరిశ్వాస విడిచారు.◆



SYED ALI IMAM (1869-1932)

Syed Ali Imam, who declared that the share of a community in the wealth of nation should be proportionate to its share of sacrifices in securing independence to that country, was born on 11 February, 1869 in Neora village, Bihar. His father was Syed Imdad Imam. He was the elder brother of freedom fighter Syed Hasan Imam. Syed Ali Imam went to London to study Law in 1887 and returned to India in 1890. He became a famous advocate within a short span of time. Despite having his busy legal practice, he was involved actively in public welfare activities, which made him popular among the people and a member in the Bihar District Board. He was appointed an official member in the Bengal Legislative Council in 1909. He played a vital role in the formation of the All India Muslim League and presided over the League's conference held at Amritsar in 1908. While addressing the conference, he said: 'I am pleased to be addressed as an Indian first and foremost'. Ali Imam was appointed as a Justice of the Patna High Court in 1917. Later, he worked as a minister in the Hyderabad State of Nizam on special invitation for a brief period. After that, he again started his practice as an advocate from 1920 and got himself completely involved in the Indian Freedom Movement. As a leader of the Muslim League, he moved the resolution for the boycott of the Simon Commission in 1927. He supported the Nehru Committee report in 1928. He opined that separate electorates would harm the national interests. Thus, he opposed the idea of separate electorates in the All India Muslim League Conference in 1931. He totally refuted the idea of the communal leaders for creating separate constituencies. He stated that nationalism cannot be achieved by division and separation. He said that the actual liberation of the Muslims was intertwined with real nationalism. He appealed to the Muslims not to indulge in communal politics. Ali Imam was a great scholar, who had the knowledge of several languages. He was a good orator too. Syed Ali Imam, who made even his staunch rivals spell bound with his arguments and speeches, passed away on 17 October, 1932 in Ranchi.◆



SIR MIAN MOHAMMAD SHAFI

(1869-1932)

Source : http://mianfamily.tripod.com/gallery/MianShafi.jpg




సర్ మియాన్ మొహమ్మద్ షఫి (1869-1932)

అధికార రాజకీయాలలో తగిన భాగస్వామ్యం కరువైన జన సమూహం ప్రగతిశీలంగా ముందుకు సాగటం కష్టతరమని భావించి, జాతి జనుల కోసం ఆ దిశగా తన కార్యక్రమాలను నిర్దేశించుకున్న సర్ మియాన్ మొహమ్మద్ షఫి లాహోర్‌కు చెందిన 'బాగ్‌బన్‌పుర' కుటుంబంలో 1869లో జన్మించారు. స్వస్థలంలో ప్రాథమిక విద్య తరువాత ఆధునిక ఆంగ్ల విద్యాభ్యాసం నిమిత్తం 1889లో ఇంగ్లాండ్ వెళ్ళారు. చిన్నతనం నుండి సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపిన మొహమ్మద్ షఫి ఇంగ్లాండ్‌లో 'అంజుమన్-యే-ఇస్లామియా'లో సభ్యత్వం స్వీకరించి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ఆ సంస్థ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. న్యాయవాద పట్టా చేతబట్టి ఇండియా తిరిగి వచ్చి న్యాయవాదిగా స్థిరపడ్డారు. 1906 నాటి సిమ్లా ప్రతినిధివర్గంలో మొహమ్మద్ షఫి పాల్గొన్నారు. స్వదేశంలో ముస్లిం సమాజం వెనుకబాటుతనాన్ని గమనించిన ఆయన ఆర్థిక-రాజకీయ-విద్యా రంగాలలో ప్రగతి దిశగా ముస్లింలను మార్గదర్శకం చేయడానికి 'ముస్లిం అసోసియేషన్' ఏర్పాటు చేశారు. ఆ ఆసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 1906 డిసెంబరు ఆరున ఢాకాలో నవాబు సర్ ఖ్వాజా సలీముల్లా ఆహ్వానం మేరకు జరిగిన వార్షిక 'ఆల్ ఇండియా ముహమ్మదన్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింల సర్వతోముఖ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల కోసం ఒక సంస్థను ఏర్పాటు చేయాలన్న విషయం మీద సయ్యద్ అమీర్ అలీ, మౌలానా ముహమ్మద్ అలీ, నవాబ్ వకార్-ఉల్-ముల్క్, నవాబ్ మొషిన్-ఉల్-ముల్క్ లాంటి హేమాహేమీల మధ్యన చర్చలు జరుగుతున్న సందర్భంగా మియాన్ షఫి చర్చలో పాల్గొంటూ 'అల్ ఇండియా ముస్లిం లీగ్' పేరును సూచించారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్ ఏర్పడిన తరువాత ఆయన లీగ్ విస్తరణకు పూర్తి స్థాయిలో నడుం కట్టారు. 1907, నవంబరులో 'పంజాబ్ ప్రాంతీయ ముస్లిం లీగ్' ఏర్పాటు చేసి, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బాధ్యతలను చేపట్టిన మియాన్ మొహమ్మద్ షఫి దానిని లీగ్ బలమైన శాఖలలో అగ్రగామిగా రూపొందించడంలో అ విశ్రాంతంగా కృషి సల్పారు. మహిళాభ్యుదయం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన ఆయన తన కుమార్తె బేగం జహనారాను రాజకీయ రంగం వైపుగా బాగా ప్రోత్సహించారు. 1909లో, 1912లో మొహమ్మద్ షఫి 'ప్రోవిన్షియల్ లెజిస్లేచర్ కౌన్సిల్' ఆ తరువాత 1911, 1914, 1917లలో 'ఇంపీరియల్ లెజిస్లేచర్ కౌన్సిల్' సభ్యులుగా ఎంపికయ్యారు. సమర్థుడైన న్యాయవాదిగా ఖ్యాతి గడించిన ఆయన 1919-24 వరకు 'వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్' సభ్యునిగా విద్య, ఆరోగ్యం, న్యాయశాఖల సమర్థవంతంగా నిర్వహించారు. ముస్లింల రాజకీయ సాధికారికత ప్రధాన లక్ష్యంగా పనిచేసిన మొహమ్మద్ షఫి సైమన్ కమీషన్ రాక సందర్భంగా ప్రముఖ పాత్ర పోషించారు. 1930లో జరిగిన ప్రపథమ రౌండ్ టేబుల్ కాన్ఫెరెన్స్‌కు ప్రతినిధిగా హాజరైన సర్ మియాన్ మొహమ్మద్ షఫి చివరివరకు రాజకీయ రంగాన చురుకైన పాత్ర నిర్వహిస్తూ 1932లో తనువు చాలించారు.◆




SIR MIAN MOHAMMAD SHAFI (1869-1932)

Sir Mian Mohammad Shafi, who believed that a community devoid of partnership in political power could not progress well and had designed his progrmme in that direction, was born in 'Baghban-pura' family at Lahore in 1869. He went to England in 1889 for higher studies. He showed keen interest in public service activities from a very young age. When he was studying in England, he took membership in the 'Anjuman-e-Islamia' and later became its president. After completing his Law course, he returned to India. Mian Mohammad Shafi believed that a community which did not have its due share in political empowerment cannot develop. He participated in the Simla delegation in 1906. As he observed the backwardness of the Muslim community in India, he started the 'Muslim Association' to guide and develop Muslims in political, conomical and educational fields. While organizing several programmes for the Muslims, Mian Mohammad Shafi participated in the 'All India Mohammedan Educational Conference' on 6 December, 1906 in Dhaka on the invitation of Nawab Sir Khwaja Saleemullah. When stalwarts like Syed Amir Ali, Moulana Mohammad Ali, Nawab Waqar-ul-Mulk, Nawab Mohasin-ul-Mulk, who participated in that conference, were discussing the issue of establishing an institution for the inclusive development of Muslims, Mian Mohammad Shafi suggested to them the name of the platform, 'All India Muslim League' to work on the political front. He worked for the expansion of the All India Muslim League after its formation. He also started the Punjab Regional Muslim League in November 1907. He worked as its General Secretary and developed it into a successful branch of the Muslim League. As he was keen on the development and welfare of women, he introduced his daughter Begum Jahanara to politics. Mian Mohammad Shafi got elected to the Provincial Legislative Council in 1909 and 1914 and also to the Imperial Legislative Council in 1911, 1914 and 1917. He earned name and fame as an able advocate and served the people as the Member of the Viceroy Executive Council from 1919 to 1924, and discharged the responsibilities of education, health and legal departments. Mohammad Shafi was ambitiously working for the political empowerment of Muslims and played a vital role during the arrival of the Simon Commission. He attended the first Round Table Conference in 1930. Sir Mian Mohammad Shafi breathed his last in 1932.◆




'KHILAFATHWALE' HAJI USMAN SAIT
(1887-1932)

Source : Mohammed Ali Javeed and Mohammed Ali Yusuf (Grand sons of Haji Usman Sait), Bangalore, August 2013.




'ఖిలాఫత్‌వాలే' హాజీ ఉస్మాన్ సేట్ (1887-1932)

మహాత్మా గాంధీచే 'క్యాష్‌బ్యాగ్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్' గా ప్రస్తావించబడిన త్యాగశీలి హాజీ ఉస్మాన్ సేట్ 1900లో కర్నాటక రాష్ట్రం బెంగళూరులోని సంపన్న వ్యాపారస్థుల కుటుంబంలో జన్మించారు. ఆయన పూర్వీకులు గుజరాత్ రాష్ట్రంలోని కూచ్ ప్రాంతం నుండి వచ్చి బెంగళూరు కేంద్రంగా స్థిరపడ్డారు. ఆయన తండ్రి మొహమ్మద్ ఇబ్రాహీం సేట్ ప్రముఖ వ్యాపారి. ఉస్మాన్ సేట్ చిన్న వయస్సులోనే వ్యాపార రంగంలో ప్రవేశించారు. మంచి వ్యాపార దక్షతను ప్రదర్శిస్తూ స్వదేశీవ్యాపారంతో పాటుగా విదేశీవ్యాపారం కూడా నిర్వహించి అపార సంపదను కూడబెట్టారు. ప్రస్తుత బెంగళూరు నగరంలోని ప్రధాని కూడలి ప్రదేశంలో 'క్యాష్ బజార్' దుకాణాల విశాల సముదాయాన్ని ఉస్మాన్ సేట్ ఏర్పాటు చేశారు. 1919లో 'ఖిలాఫత్ ఉద్యమం' ఆయన దృష్టికి రాగానే ఉద్యమంలో ప్రవేశించారు. ఆ తరువాత జాతీయోద్యమం యోధులు అలీ సోదరులు, మహాత్మా గాంధీల పరిచయం వలన ఖిలాఫత్, సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ బెంగళూరు ప్రజల చేత 'ఖిలాఫత్‌వాలే ఉస్మాన్ సేట్' పిలవబడ్డారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యత్వం స్వీకరించిన ఆయన మహాత్ముని మాటను తన బాటగా స్వీకరించి అనుసరించారు. స్వదేశీ ఉద్యమంలో భాగంగా 'క్యాష్ బజార్ స్టోర్స్'లోని లక్షలాది రూపాయల విలువగల విదేశీ వస్తువులను, వస్త్రాలను ఆయన బహిరంగంగా తగులబెట్టారు. ఈ చర్యతో ఆంగ్ల ప్రభువుల ఆగ్రహానికి గురయ్యారు. ఆంగ్లేయుల వ్యాపార బహిష్కరణ వలన బాగా నష్టపోయారు. మహాత్ముని సలహా మీదట 1920లో ప్రభుత్వ పాఠశాలలను బహిష్కరించిన విద్యార్థుల కోసం బెంగళూరులో తొలిసారిగా 'స్వదేశీ పాఠశాల'ను ఆయన స్థాపించారు. ఉస్మాన్ సేట్ ఎన్నడూ కూడా తన బిడ్డలను ఆంగ్లపాఠశాలకు పంపలేదు, ఇంగ్లీషు చదువులు చెప్పించలేదు. ఆయన చివరి వరకు ఖద్దరు వస్త్రాలను ధరించారు. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఎప్పుడు, ఏ ఆర్థిక అవసరం వచ్చినా 'బ్లాంక్ చెక్'ను ఇవ్వడం ఆయనకు పరిపాటి అయ్యింది. అలీ సోదరులకు, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూలకు బ్లాంక్ చెక్కులు, బంగారంతో కూడిన సంచులను అందించారు. చివరకు ఆయన విలాసవంతమై బంగ్లాలను కూడా ఒక్కొక్కటిగా విక్రయించి అవసరార్థులకు అందించి తన త్యాగశీలతను నిలుపుకున్నారు. ఒక సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్‌కు నిధులు సమకూర్చడానికి తన వద్ద డబ్బులేక తన జేష్ఠ్య కుమారుడు ఇబ్రహీంను బహిరంగ వేలంకు పెట్టారు. ఆయన సన్నిహిత మిత్రుడొకరు వేలంపాటలో ఇబ్రహీంను సొంతం చేసుకుని, వేలం సొమ్మును, కుమారుడ్ని ఉస్మాన్‌సేట్‌కు అప్పగించారు. ఆ సొమ్మును భారత జాతీయ కాంగ్రెస్‌కు నిధిగా ఆయన సమర్పించారు. ఆర్థికంగా బాగా చితికిపోయినా కూడా దాతృత్వాన్ని ఏనాడు వీడడని ఉస్మాన్ సేట్ చివరివరకు భారత జాతీయ కాంగ్రెస్ 'క్యాష్ బ్యాగ్' పేరును నిలబెట్టుకుంటూ బ్రతుకు సాగించారు. 'అపర కుబేరుడి'గా ఖ్యాతి గడించినా తన వారసులకు ఏమీ మిగల్చకపోయినా 'బ్రతికితే ఇండియా కోసం బ్రతకండి...మరణిస్తే ఇండియా కోసం మరణించండి' అంటూ చివరి సందేశమిచ్చిన 'ఖిలాఫత్‌వాలే' హాజీ ఉస్మాన్ సేట్ 1932లో బెంగళూరులో కన్నుమూశారు.◆




'KHILAFATHWALE' HAJI USMAN SAIT (1887-1932)

Haji Usman Sait, who was known for his generosity and acclaimed as the 'Cash bag of Indian National Congress' was born in 1900 in Bangalore, presently capital of Karnataka State. His ancestors hailed from Kuch region of Gujarath state and settled in Bangalore. Born into a wealthy family of merchants, Usman sait along with his father made a fortune in National and International trade which they did with good business acumen. They established a shopping complex called 'Cash Bazaar' in the heart of Bangalore City. He joined Khilafath Movement in 1919 soon after he came to know about it. When he came into contact with 'Ali Brothers' and Mahathama Gandhi, he participated in it very actively. He soon came to be called 'Khilafathwale' Usman sait. He took membership of Indian National Congress on the advice of Gandhiji and became his ardent follower. Haji Usman Sait made a bonfire publicly of all the foreign goods in his 'Cash Bazar' stores, worth lakhs of rupees as a part of Swdeshi Movement. He suffered great loss when the British Government was angered at this act of defiance and imposed sanctions on his business. On the advice of Gandhiji, Haji Usman Sait started 'Swadeshi School' in Bangalore in 1920 for the students who boycotted Government schools. He never sent his children to English school. He wore Khadi till his last breath. He used to give blank cheques to Indian National Congress whenever it had financial need. Haji Usman Sait handed over blank cheques and bags of gold coins to Ali Brothers, Gandhiji and Jawaharlal Nehru. He kept his generosity by selling his luxurious bungalows one after one. On one occasion, when Haji Usman Sait did not have money to donate it to Indian National Congress, he put his elder son Ebrahim to public auction. A close friend of Haji Usman sait took part in the auction and won the auction bid. He gave the total proceeds of auction as well as Ebrahim to Haji Usman Sait. Then Haji Usman happily donated the proceeds of auction to Indian National Congress. Haji Usman sait lived upto to the title 'Cash Bag of Indian National Congress' till his last breath and left nothing for his Children. Leaving the priceless message ' If you want to live, live for India...If you want to die, die for India' to his children. 'Khilafathwale' Haji Usman Sait passed away in 1932 in Bangalore.◆




SYED HASSAN IMAM
(1871-1933)

Source : http://www.congresssandesh.com/AICC/history/presidents/syed_hasan_imam.htm



సయ్యద్ హసన్ ఇమాం (1871-1933)

ప్రజలు ప్రగతిశీల దృక్పథాన్ని అలవర్చుకోనిదే సాధించిన స్వరాజ్యఫలాలను అనుభవించ లేరన్న సయ్యద్ హసన్ ఇమామ్ బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా, నియోరా గ్రామంలో 1871 ఆగస్టు 31న జన్మించారు. 1889లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఇంగ్లాండ్ వెళ్ళిన ఆయన బ్రిటిష్ వ్యతిరేక భావాలు కలిగిన భారతీయ విద్యార్థులతో కలసి వివిధ కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. 1892లో భారతదేశానికి తిరిగి వచ్చి న్యాయవాదిగా స్థిరపడ్డారు. 1910లో కలకత్తాకు నివాసం మార్చారు. కలకత్తాలో న్యాయవాదిగా మంచి ఖ్యాతిగడించారు. 1908లో భారత జాతీయ కాంగ్రెస్ మద్రాసు సమావేశంలో పాల్గొనటం ద్వారా సయ్యద్ హసన్ ఇమామ్ జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1909లో జరిగిన బీహార్ రాష్ట్ర విద్యార్థుల సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రగతి నిరోధక సాంప్రదాయాలను, ఆచారాలను, అలవాట్లను త్యజించి యువత అభ్యుదయ భావాలను సంతరించుకోవాలని పిలుపునిచ్చారు. 1911లో అలహాబాద్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ముస్లింల కోసం ప్రత్యేక నియోజక వర్గాల ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను ఆయన వ్యతిరేకించారు. 1916 నుంచి స్వరాజ్య సాధనా దిశగా తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. చివరకు తన ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి పదవికి రాజీనామా చేసి పూర్తికాలం జాతీయోద్యమకారునిగా బాధ్యతలు చేపట్టారు. బొంబాయిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షునిగా వ్యవహరించారు. హోమ్‌రూల్ ఉద్యమంలో హసన్ ఇమాం చాలా ప్రముఖ పాత్ర నిర్వహించారు. జాతీయ కాంగ్రెస్-ముస్లిం లీగ్‌ల మధ్యన అంతరం పెరగటం స్వరాజ్య సాధనకు మంచిది కాదని హెచ్చరించారు. ఈ సంస్థల మధ్యన సంబంధాలను మెరుగుపర్చేందుకు కాంగ్రెస్-లీగ్ పథకం రూపకల్పనకు ఆయన ప్రత్యేక ఆసక్తి చూపారు. 1919 నాటి రౌలత్ చట్టాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తూ భారీ ప్రజాప్రదర్శన నిర్వహించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవరపర్చి, ఆగ్రహానికి గురయ్యారు. ఇస్లాం మతంపట్ల ఎంతో గౌరవ భావం గల ఆయన మత దురహంకారం, మత నియంతృత్వాన్ని పూర్తిగా నిరసించారు. ఏ మతమైనా సమాజ ప్రగతికి ఆటంకం కారాదన్నారు. ప్రజల ఉమ్మడి సమస్యల పరిష్కారం విషయంలో మత మనోభావాలకు చోటు ఇవ్వడం సరికాదన్నారు. హిందూ-ముస్లిం జనసముదాయాల మధ్య ఐక్యత కొరవడితే స్వరాజ్యం అసాధ్యమని సయ్యద్ హసన్ ఇమామ్ హెచ్చరించారు. ఈ మేరకు ఇటు జాతీయోద్యమంలో, అటు సంస్కరణోద్యమంలో అవిశ్రాంతంగా గడిపారు. ఆయన సోదరులు సయ్యద్ అలీ ఇమాం జాతీయోద్యమంలో పాల్గొన్నారు. 1931 నాటి స్వదేశీ ఉద్యమంలో హసన్ ఇమాం పలు బాధ్యతలను చేపట్టి నిర్వహించారు. స్వదేశీ ఉద్యమాన్ని ప్రజానీకంలోకి తీసుకెళ్ళేందుకు ఏర్పడిన 'స్వదేశీ లీగ్' ప్రధాన కార్యదర్శిగా చురుగ్గా పనిచేస్తూ ఉత్తేజపూరిత ప్రసంగాల ద్వారా ప్రజలను కార్యాచరణకు పురికొల్పి వారిని ముందుండి నడిపించారు. ఆంగ్ల ప్రభుత్వ ఆగ్రహానికి గురై కష్టనష్టాలను సహించిన సయ్యద్ హసన్ ఇమామ్ 1933 ఏప్రిల్ 19న చివరిశ్వాస విడిచారు.◆



SYED HASSAN IMAM (1871-1933)

Syed Hassan Imam, who was of the opinion that people who do not have a progressive outlook, can not properly enjoy the fruits of self rule, was born in Neora village, Patna district of Bihar State on 31 Aug, 1871. He was the younger brother of freedom fighter Syed Ali Imam. He went to England in 1889 to pursue his higher education. He met Indian students , who were of anti-British ideology. He took active part in their activities. He returned to India in 1892 and started practice as an advocate. In 1910 he shifted to Calcutta , where he earned fame as a successful advocate. By attending Indian National Congress Madras sessions in 1908, Syed Hassan Imam joined Indian National Movement. He presided over the meeting held by the Bihar State Students to whom he appealed to adopt progressive thinking amd shun anti-progressive customs and habits. Imam opposed the proposal for separate constituencies for Muslims, which was moved in the Indian National Congress sessions in 1911, held in Allahabad. He totally dedicated himself to the Indian freedom movement since 1916, after his resigning from his job as Justice in the High Court. He took over the responsibilities as a full time freedom fighter. Syed Hassan Imam presided over the Indian National Congress Conference held in Bombay. Hassan Imam played a vital role in the Home Rule Movement. He wanted cordial relations between the Indian National Congress and the Muslim League. He thought that the differences between the Congress and the League would hamper the goal of Independence and therefore took initiative for the Congress-League Scheme. Syed Hassan Imam strongly opposed the Rowlatt Act of 1919 and conducted a huge rally, which sent shivers among the British. He had great respect towards Islam, but opposed religious bigotry. He opined that there should not be any religious interference in solving common problems. He warned that achieving freedom could be impossible in a hostile environment between Hindus and Muslims. Thus, he advocated for unity and religious harmony. Hassan Imam played different roles both in the Indian National Movement and the Movement for social reforms in the country. He led the 'Swadesi League' as its General Secretary, which was formed to garner public support for the Swadesi Movement. He attracted the masses with his impressive speeches, which irked the British Government. Syed Hassan Imam, who dedicated his life for the Indian National Movement till his last breath, passed away on 19 April, 1933.◆



TASADDUQ AHMED KHAN SHERWANI
(1885-1935)

Source : From a group photo published in Andhra Pathrika, Telugu Daily, Madras.




తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి (1885-1935)

స్వరాజ్య సాధన కోసం ఒకవైపు ఉద్యమిస్తూనే మరోవైపు సామాజిక రుగ్మతల మీద సంస్కరణల దండయాత్ర సాగించిన తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి 1885లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘర్ సమీపాన గల బిలోనా గ్రామంలో జన్మించారు. అలీఘర్‌లోని Mohammedan Anglo Oriental College లో ప్రవేశించి కళాశాల విద్యార్థి సంఘం నాయకుడయ్యారు. ఆ క్రమంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాగుతున్న పోరాటం పట్ల ఆకర్షితులయ్యారు. Mohammedan Anglo Oriental College కమిటీ అనుసరిస్తున్న ఆంగ్ల ప్రభుత్వ అనుకూల విధానాలను ఆయన బహిరంగంగా విమర్శించారు. ఆ కారణంగా తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి కళాశాల నుండి బహిష్కరణకు గురయ్యారు. ఆ తరువాత 1911లో లండన్ వెళ్ళి బారిస్టర్ పట్టా పుచ్చుకుని స్వదేశం వచ్చి న్యాయవాదిగా ఆలీఘర్‌లో ఆయన ప్రాక్టీస్ ప్రారంభించారు. 1916లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. జాతీయోద్యమం నాయకులు మోతిలాల్ నెహ్రూ, సి.ఆర్. దాస్, మహాత్మా గాంధీ, డాక్టర్ యం.ఎ. అన్సారి తదితర ప్రముఖ నేతల ప్రభావంతో ఆయన జాతీయ రాజకీయాలలో అడుగుపెట్టారు. 1916లో ప్రారంభమైన హోమ్‌రూల్ ఉద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణికి 1919లో జాతీయ కాంగ్రెస్ కమిటీలో స్థానం లభించింది. జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు జరుగుతున్న కార్యక్రమాలలో నిరంతరంగా పాల్గొంటూ జాతీయోద్యమకారునిగా తనదంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. మరోవైపున అఖిల భారత ముస్లింలీగ్ కార్యక్రమాలలో కూడా తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి చురుగ్గా పాల్గొన్నారు. స్వరాజ్యసాధన కోసం హిందూ-ముస్లింల మధ్యన సుదృఢమైన ఐక్యత చాలా అవసరమని ఆయన ప్రకటించారు. 1919లో అమృతసర్‌లో జరిగిన ముస్లిం లీగ్ సమావేశంలో గోవులను ఖుర్బాని ఇవ్వడాన్ని ముస్లింలు మానుకోవాలని కోరుతూ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ సమర్థించారు. మతోన్మాదాన్ని ఎవరు రెచ్చకొట్టినా అంతిమంగా అందరికీ అత్యంత ప్రమాదకారి కాగలదని ప్రజలను ఆయన హెచ్చరించారు. 1920 డిసెంబరులో జరిగిన ముస్లిం లీగ్ సమావేశంలో అహింసాయుత పోరాటం, సహాయ నిరాకరణోద్యమ కార్యక్రమాలకు పూర్తిగా మద్దతు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని ముస్లింలీగ్ సమర్థించేలా చూశారు. ముస్లింలీగ్-జాతీయ కాంగ్రెస్‌ల మధ్యన సయోధ్య కుదిర్చేందుకు అహర్నిశలు కృషి సల్పారు. 1920లో అఖిల భారత జాతీయ కాంగ్రెస్, ఖిలాఫత్ కమిటీల పిలుపు మేరకు భారతదేశం అంతటా ఆరంభమైన ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమాలలో తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి క్రియాశీలక భాగస్వాములు అయ్యారు. ఆ కారణంగా అహ్మద్ ఖాన్ షేర్వాణి 1921లో జైలుశిక్షకు గురయ్యారు. 1932లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నిషేధానికి గురైనప్పుడు ఆయన నిర్భందించబడ్డారు. జాతీయోద్యమ నాయకునిగా చివరివరకు జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్న తసద్దుఖ్ అహ్మద్ ఖాన్ షేర్వాణి 1935 మార్చి 22న కన్నుమూశారు.◆



TASADDUQ AHMED KHAN SHERWANI (1885-1935)


Tasadduq Ahmed Khan Sherwani, who fought not only against the British rule but also against the social inequalities and superstitions, was born in 1885 in Bilona village near Aligarh in Uttar Pradesh state. He joined the Mohammedan Anglo-Oriental College, Aligarh, where he became a leader of the Students' Union. Tasdduq Ahmed Khan Sherwani got attracted towards the Indian national movement and opposed the pro-British stance of the college and criticized the management, which resulted in his rustication. He later went to London, where he completed Bar-at-Law in 1911. He returned to India in 1912 and started legal practice in Aligarh. He joined the Indian National Congress in 1916, where he was influenced by the national leaders like Motilal Nehru, C.R.Das, Mahatma Gandhi, Dr. M.A. Ansari and others. Tasadduq Ahmed Khan Sherwani played a vital role in the Home Rule Movement in 1916 and became a member in the Indian National Congress Committee in 1919. Since then, he started participating extensively in national politics and got recognition for his relentless services. He participated in the activities of the All India Muslim League simultaneously. At a meeting held by the Muslim League in 1919 at Amritsar, Ahmed Khan strongly advocated mutual understanding and friendship between the Hindus and Muslims in order to achieve freedom for the country. He also strongly supported the resolution appealing to the Muslims to stop cow slaughter. He warned the people that communalism is dangerous to all. He influenced theAll India Muslim League to support the Non-Violence and Non-Cooperation Movements in the meeting held in December 1920. Tasdduq Ahmed Sherwani made his best efforts to bring harmony between the Muslim League and the Indian National Congress. Responding to the call given by the Indian National Congress and the Khilafat Committee, he actively participated in the Khilafat -Non Cooperation Movement in 1920, which led to his imprisonment in 1921. He was also imprisoned in 1932 when the Indian National Congress was banned by the British government. Tasadduq Ahmed Khan Sherwani breathed his last on 22 March 1935.◆



JUSTICE ABBAS TYABJI


(1854-1936)

Source : Anil Nauria, Advocate-Writer, New Delhi.



జస్టిస్ అబ్బాస్ తయబ్ జీ (1854-1936)

'మహా వ్యక్తులకు మరణం ఉండదు. దేశం కోసం వారు చేసిన అపూర్వ త్యాగాలు ఆ మహానీయులను చిరంజీవులను చేస్తాయి...ఆయన ఉత్తమోత్తముడు...ఆయనను కలుసుకోవటం మహద్భాగ్యం' అని గాంధీజీచే ప్రశంసలందుకున్న జస్టిస్ అబ్బాస్ తయబ్ జీ గుజరాత్ రాష్ట్రంలో 1854 ఫిబ్రవరి ఒకటిన సంపన్న తయ్యబ్జీల కుటుంబంలో జన్మించారు. చిన్ననాటనే చదువు కోసం ఇంగ్లాండ్ వెళ్ళిన ఆయన 1875లో బార్-ఎట్-లా చేసి ఇండియా వచ్చారు. 1893లో బరోడా ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిని చేపట్టారు. 1915లో మహాత్మా గాంధీజీతో కలిగిన పరిచయం అబ్బాస్ జీవితాన్ని మలుపు తిప్పింది. మహాత్ముడితో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ కారణంగా భారత జాతీయ కాంగ్రెస్ సహాయనిరాకరణ ఉద్యమాన్ని ఆరంభించక ముందే అబ్బాస్ నాయకత్వంలోని 'గుజరాత్ రాజకీయ పరిషత్' సహాయనిరాకరణ ఉద్యమంలోని వివిధ రూపాలను గుజరాత్‌లో ప్రయోగాత్మకంగా చేపట్టి విజయవంతంగా నిర్వహించింది. అత్యంత విలాసవంతమైన జీవితాన్ని సాగిస్తున్న అబ్బాస్ తయబ్‌జీ 1919లో అన్నిటికి స్వస్తిపలికి మహాత్ముని మార్గంలో అతి సామాన్యుడిగా స్వదేశీ ఉద్యమంలో భాగస్వామి అయ్యారు. ఖద్దరు ఉద్యమ కార్యకర్తగా ఖద్దరు తయారి, వాడకాన్ని ప్రోత్సహించారు. అబ్బాస్ తన ఎనభై సంవత్సరాల వయస్సులో కూడా ఏమాత్రం శ్రమ అనుకోకుండా ఎద్దుల బండిలో 'విముక్తి వస్త్రాన్ని' విక్రయిస్తూ గుజరాత్ రాష్ట్రంలోని పలు గ్రామాల్లో స్వయంగా తిరిగారు. భారతదేశంలోని హిందూ-ముస్లింల మధ్యన, ఐక్యత సన్నిహిత సంబంధాలు మరింత పటిష్టం కావాలని అబ్బాస్ తయబ్‌జీ నిరంతరం కోరుకున్నారు. 1928 బార్డోలి సత్యాగ్రహ కార్యక్రమంలో బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారు. దండియాత్ర సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని అరెస్టు చేసినప్పుడు గాంధీజి ఆదేశాల మేరకు 'డిక్టేటర్'గా అబ్బాస్ తయబ్‌జీ నాయకత్వం చేపట్టారు. ఈ సందర్భంగా జైలుపాలు కాగా పండు వయస్సులో కూడా మొక్కవోని ధైర్యంతో, అనారోగ్యాన్ని లెక్కచేయక విముక్తి పోరాటమే ఊపిరిగా ఆయన ముందుకు సాగారు. జాతీయోద్యమానికి పూర్తిగా అంకితమైన అబ్బాస్ తయబ్‌జీ నాయకత్వంలో గుజరాత్ కేంద్రంగా గాంధీజీ పలు ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన సహాయ నిరాకరణ ఉద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, పన్నుల వ్యతిరేక ఉద్యమం, విదేశీవస్తు బహిష్కరణ, మద్యపాన నిషేధం లాంటి ఉద్యమాలు తొలుత అబ్బాస్ మార్గదర్శకత్వంలో గుజరాత్ నుండే ప్రారంభమయ్యాయి. 'గుజరాతీ వజ్రం'గా మహత్ముడి చేత ప్రశంసించబడిన జస్టిస్ అబ్బాస్ తయబ్‌జీ చిట్టచివరి శ్వాస వరకు జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తయ్యబ్జీ వంశంలోని మూడు తరాల వ్యక్తులు భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించడం విశేషం. బ్రిటిష్ బానిసత్వం నుండి మాతృభూమి విముక్తి కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తూ 1936, మే తొమ్మిదిన జస్టిస్ అబ్బాస్ తయబ్‌జీ తనువు చాలించారు. ◆



JUSTICE ABBAS TYABJI (1854-1936)

Abbas Tayabji was born on 1 February 1854 in an aristocratic family of the Tayyabjis in Gujarat. 'There is no death to Great People...Their sacrifice for the nation will make them live long. He was the noblest soul...Meeting him was a great opportunity'. This was how Justice Abbas Tayabji was eulogized by Mahatma Gandhi. Abbas went to England at a very young age for Education, where he completed Bar-at-Law in 1875 and returned to India in the same year. He became a Judge in the Baroda High Court in 1893. His meeting with Mahatma Gandhi in 1915 changed his life. He became a very close associate of Gandhiji. He led the Gujarat Political Council, which had taken up the Non co-operation movement prior to the Indian National Congress. He had sacrificed his luxurious life in 1919 and took part in the national movement under the leadership of Mahatma Gandhi. Even at the ripe old age of eighty years, he traveled all over Gujarat in a bullock cart for selling Khadi cloth and to promote use of Khadi. He led the Bardoli Satyagraha successfully in 1928 and took the leadership of the National Movement as a 'Dictator', when Mahatma Gandhi was arrested during the Dandi March. He was arrested several times for leading the national movement. But he did not care about his health and marched ahead with the freedom movement despite his old age and other difficulties. Under the leadership of Tyabji in Gujarat, Mahatma Gandhi had successfully implemented several experiments in the national movement. Several other movements like Non Co-operation Movement, movement for boycotting the foreign goods, Anti-Liquor Movement, Civil Disobedience Movement were initiated first in Gujarat successfully under the leadership of Abbas Tayabji, which was later extended to the whole of the country. He was aptly praised as the 'Gujarat Diamond' by Gandhiji. Justice Abbas Tyabji played a leading role in the Indian national movement with a strong determination to free Mother India from the yoke of British imperialism till he breathed his last on 9 May 1936. ◆



DR. MUQTAR AHMED ANSARI
(1880-1936)

Source : Alumni Association of Madras Medical College, Madras.



డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి (1880-1936)

భిన్న జనసముదాయాల నిలయమైన భారతావనిలో ఐక్యత, ఉమ్మడి పోరాటాల ద్వారా మాత్రమే స్వరాజ్యం సిద్ధించగలదని విశ్వసించి, హిందూ-ముస్లింల ఐక్యత కోసం చరమాంకం వరకు కృషి సల్పిన డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘాజీపూర్ జిల్లా, యూసుఫ్‌పూరాలో 1880 డిసెంబర్ 25న జన్మించారు. హాజీ అబ్దుర్రహ్మాన్, ఇల్లహన్ బీబీల కుమారుడైన అన్సారి 1900లో నిజాం కళాశాల నుండి డిగ్రీ తీసుకుని ఉన్నత విద్య కోసం హైదరాబాద్ ప్రభుత్వం నుండి పొందిన ఉపకారవేతనంతో ఇంగ్లాండ్ వెళ్ళారు. 1908లో శస్త్రచికిత్సా విభాగం నుండి మాస్టర్ డిగ్రీ తీసుకుని 1910లో స్వదేశం వచ్చి మంచి వైద్యునిగా ఖ్యాతి గడించిన డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి సంపన్నుల డాక్టర్‌గా పేర్గాంచినా పేదవర్గాలకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. 1916 ప్రాంతంలో హోంరూల్ ఉద్యమంతో ఆరంభమైన అన్సారి రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించటంతో వేగాన్ని అందుకుంది. జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్య లక్నో ఒప్పందం కుదరటంలో విశేషమైన పాత్ర వహించిన డాక్టర్ అన్సారి రౌలత్ బిల్లు వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా గాంధీజీకి సన్నిహితులయ్యారు. 1920లో వైస్రాయిని కలసిన ఖిలాఫత్ ప్రతినిధి వర్గానికి అన్సారి నాయకత్వం వహించారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. 1920 అక్టోబర్ 29న ఆరంభమైన జామియా మిల్లియా ఇస్లామియా కళాశాలకు హకీమ్ అజ్మల్ ఖాన్ తరువాత ఛాన్సెలర్‌గా ఆయన బాధ్యతలను చేపట్టారు. హిందూ-ముస్లిల ఐక్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి 1921నాటి ముస్లింలీగ్ సమావేశంలో మాట్లాడుతూ హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ రోజున గోవులకు బదులుగా ఇతర జంతువులను ఖుర్బాని ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత కలహాలను నివారించేందుకు లాలా లజపతిరాయ్‌తో కలసి The Indian National Pact రూపొందించారు. హిందూ-ముస్లింల మధ్య ఐక్యతా ప్రయత్నాలలో భాగంగా 1924లో Unity Conference, 1927 అక్టోబరు 27న మరో ఐక్యతా సదస్సును నిర్వహించి మతాన్ని రాజకీయాలతో జత చేయరాదని డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి విస్పష్టంగా ప్రకటించారు. 1929 జూలై 27-28న జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జాతీయభావాలు గల ముస్లింలను ఏకతాటిపై నడిపేందుకు 'అఖిల భారత జాతీయ ముస్లిం పార్టీ' ఏర్పాటు చేసి దాని కోశాధికారిగా ఆయన ఆర్థిక బాధ్యతలను నిర్వహించారు. మహాత్ముడి ఆహ్వానం మేరకు 1927లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అన్సారి తన యావదాస్థిని పార్టీ కార్యకలాపాల కోసం వ్యయం చేసి చివరకు ఆర్థికంగా బాగా చితికిపోయారు. 1935లో ప్రజాజీవితం నుండి వైదొలిగిన డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి శేషజీవితాన్ని రచనల కోసం వినియోగిస్తూ, జామియా మిల్లియా ఇస్లామియా కళాశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ, 1936 మే10న చివరిశ్వాస వదిలారు.◆



DR. MUQTAR AHMED ANSARI (1880-1936)

Dr. Muqtar Ahmed Ansari, who laboured hard for achieving Hindu-Muslim unity with the firm belief that Indian independence could be achieved only through united struggles of various communities, was born on 25 December, 1880 in Yousufpura, Ghazipur District of Uttar Pradesh. His father was Haji Abdur Rehaman and mother Illahan Bibi. He graduated in medicine from the Nizam College in 1900 and went to England to pursue higher studies with the help of the Scholarship provided by the Hyderabad State. He obtained his Masters Degree in Surgery in 1908 and returned to India in 1910. Though he became very famous as a Medical professional among the rich, he served the poor without any fees. Dr. Muqtar Ahmed Ansari's political life started when he participated in the Home Rule Movement in 1916. He took membership in the Indian National Congress, which boosted up his political career. He played an instrumental role in the Lucknow Pact between the Congress and the Muslim League. He became very close to Mahatma Gandhi by participating in the Anti-Rowlatt Act Movement. He led the Khilafat delegation, which met the Viceroy in 1920 and played an active role in the Non-Cooperation Movement. He became the Chancellor of Jamia Milia Islamia after Ajmal Khan. He gave top priority to ensuring harmony between the Hindus and Muslims. He advocated respect for the feelings of the Hindus and appealed to the Muslims in the meeting held by the Muslim League to give up cow slaughter during Bakrid. He formulated the Indian National Pact along with Lala Lajapat Roy to prevent communal violence and conducted a Unity Conference in 1924 to bring harmony between the Hindus and Muslims. Once again, he conducted a Unity Conference on 27 October, 1927 and appealed that religion should not interfere with politics. He very actively participated in the Indian National Congress Sessions held on 27-28 July, 1929, where he successfully tried to gather Muslims having national feelings on one platform. He founded All India National Muslim Party and worked as its Treasurer. When he became the President of the Indian National Congress in 1927 on the invitation of Mahatma Gandhi, he spent all of his wealth for the Indian National Congress activities, which left him almost bankrupt. He spent his later life in writing and developing the Jamia Milia Islamia. Dr. Muqtar Ahmed Ansari passed away on 10 May ,1936.◆



BEGUM NISHATUNNISA MOHANI
(1884-1937)

Source : Hasarath Mohani Memorial Trust Library and Hall Trust (Regd), Karachi, Pakisthan.




బేగం నిషాతున్నిసా మోహాని (1884-1937)

'సంపూర్ణ స్వరాజ్యం' అను అంశం మీద మహాత్ముని వైఖరిని నిశితంగా విమర్శించి గాంధీజీచే స్వయంగా ప్రశంసలందుకున్న బేగం నిషాతున్నిసా మోహాని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అవధ్‌లో 1884 లో జన్మించారు. తండ్రి సయ్యద్ శబీబ్ హసన్ మోహానీ. చిన్నతనం నుండి సేవాభావంతో సాగిన నిషాతున్నిసాకు జాతీయోద్యమంలో 'చిచ్చరపిడుగు'గా ఖ్యాతిగాంచిన మౌలానా హసరత్ మోహానితో 1901లో వివాహం జరిగింది. ఆ తరువాత 1904లో బేగం నిషాతున్నిసా భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. బేగం నిషాతున్నీసా, మౌలానా మోహాని ఇరువురు కూడా జాతీయోద్యమానికి పూర్తిగా అంకితమయ్యారు. 1907లో కాంగ్రెస్ నాయకులు అతివాదులు-మితవాదులుగా చీలిపోగా భార్యభర్తలిద్దరూ బాలగంగాధర తిలక్ వెంట నడిచారు. మౌలానా మోహాని ఆరంభించిన 'ఉర్దూ-ఏ-ముల్లా' ఉర్దూ పత్రిక వెలువడడానికి బేగం నిషాతున్నిసా తోడ్పాటు అందించారు. 1908లో ఆ పత్రికలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మౌలానా వ్యాసం రాశారు. ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం తొలిసారిగా 1908 జూన్ 22న మౌలానాను అరెస్టు చేసినా బేగం నిషాతున్నిసా ఏమాత్రం భయపడకుండా, పోలీసుల దాష్టికాన్ని, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉద్యమకారిణిగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా భర్తకు ఆమె లేఖ రాస్తూ, 'మీ మీద విరుచుక పడిన ప్రమాదాన్ని ఎదుర్కోండి. నా గురించి ఆలోచించవద్దు. మీ నుండి ఎటువంటి బలహీనత ప్రదర్శితం కారాదు. జాగ్రత్త సుమా!' అంటూ ధైర్యం పలికింది. ఆ తరువాత మౌలానా ఎన్నిసార్లు జైళ్ళకు వెళ్ళినా ఆయన పక్షాన బేగం నిషాతున్నిసా మోహాని న్యాయ పోరాటాలు సాగించారు. భారతీయ మహిళా కాంగ్రెస్ ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా మాంటేగ్‌ను కలిసినప్పుడు 'ఐర్లండులోని విప్లవకారులను విడుదల చేస్తున్న మీరు నిర్బంధంలో ఉన్న భారతీయ యోధులకు ఎందుకు స్వేచ్ఛనివ్వరని' నిర్భయంగా ప్రశ్నించి అందర్ని ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఖిలాఫత్- సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆమె సహాయ నిరాకరణ ఉద్యమానికి ఊపిరిపోస్తూ 'అలీఘర్ ఖిలాఫత్ స్టోర్స్' ఏర్పాటు చేసి దేశంలో తొలిసారిగా స్వదేశీ ఖద్దరు బట్టల వ్యాపారం ఆరంభించిన వారయ్యారు. బేగం నిషాతున్నిసా మోహాని జాతీయోద్యమంలో నిర్వహించిన బృహత్తర పాత్రను కొనియాడుతూ 1920 మే 19 నాటి 'యంగ్ ఇండియా' పత్రికలో స్వయంగా మహాత్మా గాంధీ ప్రత్యేక వ్యాసం రాసి ప్రచురించారు. 1924 తరువాత రాజకీయాభిప్రాయాలలో వచ్చిన మార్పు దృష్ట్యా భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయాలతో విభేదించిన బేగం మోహాని భర్తతోపాటుగా కాంగ్రెస్ నుండి వైదొలిగారు. ఆ తరువాత సంపూర్ణ స్వరాజ్యం, ప్రజా సంక్షేమం ఆకాంక్షిస్తూ, భారత కార్మికోద్యమ నిర్మాణంలో భాగస్వామ్యం వహించిన బేగం నిషాతున్నిసా మోహాని 1937 ఏప్రిల్ 18న కాన్పూర్‌లో కన్నుమూశారు.◆



BEGUM NISHATUNNISA MOHANI (1884-1937)

Begum Nishatunnisa Mohani, who was praised by Gandhiji for her sharp criticism of his views and ideas on total independence concept, was born in 1884 in Awadh, Uttar Pradesh state. Her father was Syed Shabib Hassan Mohani. She was service oriented from a very young age. She got married to Moulana Hasrat Mohani, who was known for his militant approach in the Indian freedom movement. Begum Nishatunnisa Mohani joined the Indian National Congress in 1904. When there was a split among the Congress leaders as moderates and radicals in 1907, she went along with her husband who took the side of Bal Gangadhar Tilak. When the British government arrested her husband Moulana Hastath Mohani first time for publishing an anti-British article in his newspaper *'Urdu-e-Mualla'*, Nishatunnisa faced the critical situation with great courage. Begum Nishatunnisa wrote a letter to her husband, who was in Jail saying 'Face the dangers fallen upon you courageously. Do not think about me. No weakness should be expressed from you. Take care'. She fought several legal battles against the Government, whenever her husband was arrested. She continued the publication of the newspaper 'Urdu-e-Mualla', which was started by her husband, during his imprisonment. Begum Nishatunnisa Mohani questioned Mr.Montague 'Why are you not liberating the detained Freedom Fighters in India, while you are releasing the revolutionaries in Ireland?', when she met him along with the Congress representatives. She played an active role in the Khilafat and Non Cooperation Movement. Begum Nishatunnisa started 'Aligarh Khilafat Store', the first Khadi Garments Store in the country to support the Non Co-operation Movement. Mahatma Gandhi wrote an exclusive article applauding her role in the Movement in 'Young India' on 19th May 1920. Nishatunnisa Mohani distanced herself from the Indian National Congress and its politics after 1924 along with her husband Moulana Hasarath Mohani. Begum Nishatunnisa Mohani, who dedicated herself to the Trade Union Movement after leaving the Congress, passed away on 18 April 1937 at Kanpur.◆



NAWAB SAHIBZADA ABDUL QAYYUM KHAN
(1864-1937)

Source : Govt. of Pakistan Stamps Series of 'Pioneers of Pakistan'.




నవాబ్ సాహిబ్‌జాదా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (1864-1937)

లోధి రాజవంశానికి చెందిన నవాబ్ సాహిబ్ జాదా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ పాకిస్తాన్‌లోని పెషావర్‌కు సుమారు 75 కిలోమీటర్ల దూరాన గల స్వాబి(Swabi) తహ్సిల్ టోపి(Topi) గ్రామంలో గల ఆధ్యాత్మిక కుటుంబంలో 1864 డిసెంబర్ 12న జన్మించారు. తల్లి జైనబ్, తండ్రి సాహిబ్‌జాదా అబ్దుల్ రవూఫ్. ఆయన ధార్మిక పండితుడు, విద్యా బోధకుడు, బహుగ్రంధ రచయిత. 1873లో ధార్మిక విభేదాలు, వృత్తిపరమైన కక్షల వలన అబ్దుల్ రవూఫ్ హత్యకు గురయ్యారు. తండ్రి మరణానంతరం మేనమామ నివాసం కొథా (Kotha) గ్రామానికి వెళ్లిన ఖయ్యూం అక్కడ చిన్నతనంలో ధార్మిక విద్యను అభ్యసించారు. ఆ తరువాత పలువురు 'వస్తాద్'ల వద్ద విద్యాభ్యాసం చేసి చురుకైన విద్యార్థిగా, మంచి క్రీడాకారునిగా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ మన్నన పొందారు. పర్వతారోహణ పట్ల మక్కువ గల ఆయన ఈ రంగంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఉన్నత విద్య పూర్తిచేసి 1886లో 'నాయబ్ తహసిల్దార్' ఉద్యోగం చేపట్టి పలు పదోన్నతులు పొందారు. 1919లో అబ్దుల్ ఖయ్యూం ఖాన్ ఉన్నతాధికారిగా విరమణ చేశారు. ఉద్యోగ విరమణ తరువాత ప్రజాహిత కార్యక్రమాలు, జాతీయోద్యమ రాజకీయల పట్ల పూర్తి స్థాయిలో ఆసక్తి చూపిన అబ్దుల్ ఖయ్యూం ఖాన్ ఖిలాఫత్, హిజ్రత్ (Hijrat) ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. 1923లో ఇండియన్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి సభ్యునిగా ఎంపిక అయ్యారు. ఈ పదవిలో 1932 వరకు అబ్దుల్ ఖయ్యూం ఖాన్ కొనసాగారు. 1925 నుండి అఖిల భారత ముస్లింలీగ్ సభ్యునిగా లీగ్ కార్యక్రమాలలో ప్రముఖంగా పాల్గొనడం ఆరంభించారు. 1927లో ఢిల్లీలో జరిగిన ముస్లిం ప్రముఖుల సమావేశంలో పాల్గొని ముస్లిం జనసముదాయాల సంక్షేమం- అభ్యున్నతికి అబ్దుల్ ఖయ్యూం ఖాన్ పలు సూచలను చేశారు. 1930-31లో లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్న ఆయన ముస్లింల రాజకీయ సమస్యల మీద అద్భుతంగా ప్రసంగించి అంగ్ల ప్రభుత్వాన్ని ప్రభావితం చేశారు. 1932లో వాయవ్య సరిహద్దు రాష్ట్రం ప్రప్రథమ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టగా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ సోదరులు డాక్టర్ ఖాన్ సాహెబ్ నేతృత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వలన ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. అబ్దుల్ ఖయ్యూం ఖాన్ పూర్తిగా వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన మేధావి కనుక విద్యాగంధం లేకపోవడం వలన, ప్రజలకు ఎదురు అవుతున్న పలు సమస్యలను అనుభవంలో చూసిన ప్రముఖుడు కావడంతో విద్యాభ్యున్నతికి ఆయన కంకణ ధారులయ్యారు. అ కృషిలో భాగంగా పెషావర్‌లో 'ఇస్లామియా కళాశాల' స్థాపించి, ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శిగా విద్యావకాశాలను మెరుగుపర్చేందుకు శ్రమించారు. ఆ కారణంగా 'వాయువ్య సరిహద్దు ప్రాంతం సర్ సయ్యద్'గా ఖ్యాతి గడించిన నవాబ్ సాహిబ్‌జాదా అబ్దుల్ ఖయ్యూం ఖాన్ 1937 డిసెంబర్ మూడున స్వగ్రామం టోపి లో కన్నుమూశారు.◆




NAWAB SAHIBZADA ABDUL QAYYUM KHAN (1864-1937)

Nawab Sahibzada Abdul Qayyum Khan, who belong to the Lodhi dynasty, was born in Topi village of Swabi Tehsil, which is about 75 km. away from Peshawar in Pakistan on 12 December, 1864. His father was Sahibzada Abdul Rawoof, who was a religious preacher, scholar and a prolific writer, and her mother was Zainab. Unfortunately, his father was murdered because of religious disputes and professional grudges in 1873. After the death of his father, he reached his uncle's home at Kotha village. Nawab Sahibzada Abdul Qayyum Khan learned Islamic scriptures at a very young age and also received physical training as a wrestler . He got recognition as an intelligent student and an active sports person. He was fond of mountaineering and participated in several mountaineering programs. He finished his higher education from Calcutta University and joined Government service as a Naib Tehsildar. After enjoying several promotions he retired in 1919. After retirement, he began participating in public welfare programmes and also took active part in Khilafat and Hijrat movements. Nawab Sahibzada Abdul Qayyum Khan got elected to the Indian Legislative Assembly in 1923 as an Ex-officio member and continued in that post till 1932. He played an active role in the All India Muslim League since 1925. He attended the meeting organised by the Muslim leaders in 1927 at Delhi and made several suggestions for the development and welfare of Muslims in the country. He also attended the Round Table Conference at London in 1930-31 and impressed the British rulers on the problems of the Muslims by his electrifying speech. He became the first Chief Minister of the North-West Frontier Province in 1932. However he had to lose his position because of the non confedence motion Indian National Congress, moved under the leadership of Dr. Khan Saheb who was the brother of Khan Abdul Gafar Khan. As Abdul Qayyum hails from a backward region, he had practical knowledge of the problems faced by the people for lack of education in such remote areas. Thus, to improve such regions educationally, he established the Islamia College in Peshawar as its founder Secretary. Nawab Sahibzada Abdul Qayyum Khan, who was famously known as 'North-West Province's Sir Syed' passed away on 3 December, 1937 in his native village.◆




SYED BADRUL HASSAN
(1898-1937)

Source : Smt. Suraya Hassan (Daughter of Badrul Hassan), Hyderabad, 2009.



సయ్యద్ బద్రుల్ హసన్ (1898-1937)

అనాటి నిజాం రాజధాని హైదరాబాద్‌లోని సంపన్న కులీన కుటుంబంలో 1898లో సయ్యద్ బద్రుల్ హసన్ జన్మించారు. తండ్రి అమీర్ హసన్. స్వాతంత్ర్య సమరయోధురాలైన తల్లి ఫక్రుల్ హాజియా హసన్ వారసుడుగా బద్రుల్ హసన్ కూడా జాతీయోద్యమంలో భాగస్వామి అయ్యారు. జర్నలిస్టుగా గాంధీజీ వద్ద శిష్యరికం చేయాలన్న సంకల్పంతో సబర్మతి ఆశ్రమం చేరి గాంధీజీ సంపాదకత్వంలో ప్రచురితమవుతున్న 'యంగ్ ఇండియా' పత్రికలో వ్యాసాలు రాశారు. ఆ తరువాత అలహాబాద్ నుండి వెలువడుతున్న 'ఇండిపెండెంట్' అను ఆంగ్ల పత్రికకు విలేకరిగా బాధ్యతలను నిర్వహించారు. ఆ సమయంలో జాతీయవాదిగా వలస పాలకులకు వ్యతిరేకంగా జాతిని చైతన్యపరిచే పలు రచనలు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించడం నిజాం రాజ్యంలో కష్టతరంగా ఉన్న తరుణంలో బద్రుల్ హసన్ 1920లో 'తిలక్ స్వరాజ్య నిధి'కి విరాళాలు సమకూర్చేందుకు నడుంకట్టారు. స్వరాజ్యనిధికి 23 వేల రూపాయలను సేకరించి బొంబాయి వెళ్ళి నాయకులకు అందజేశారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన విదేశీ వస్తువులను, వస్త్రాలను త్యజించారు. బ్రిటిష్ రాకుమారుడు భారత సందర్శన సందర్భంగా విదేశీ వస్త్రాలను తగులబెట్టి, నిజాం రాజ్యంలో అటువంటి కార్యక్రమాన్ని ధైర్యసాహసాలతో నిర్వహించిన తొలి బిడ్డడయ్యారు. ఖద్దరు ఉద్యమానికి బద్రుల్ హసన్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఖద్దరు ఉత్పత్తిని అత్యధికం చేసేందుకు బొంబాయి నుండి రాట్నాలు తెప్పించి, హైదరాబాదు రాష్ట్రంలో ఆధునిక రాట్నాలను ప్రవేశపెట్టిన తొలి వ్యక్తిగా బద్రుల్ హసన్ ఘనత వహించారు. నిజాం పాలకుల అభీష్టానికి వ్యతిరేకంగా బద్రుల్ హసన్, ఆయన సోదరులు జాఫర్ హసన్‌లు ఖద్దరు ధోవతి, గాంధీ టోపిని ధరించారు. ప్రభువుల ఆగ్రహాన్ని లెక్కచేయక జాతీయోద్యమ ప్రచార కార్యక్రమాలను మరింత ముమ్మరం చేశారు. ఆ ప్రచారానికి సాహిత్యం అవసరాన్ని గుర్తెరిగిన బద్రుల్ హసన్, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి అవసరమగు సాహిత్యాన్ని స్వయంగా సృజియించారు. ఈ క్రమంలో ఆయన ఆరంభించిన 'హైదరాబాదు బుక్ డిపో' జాతీయోద్యమకారులకు రహస్య కూడలి స్థలమయ్యింది. అంతరించి పోతున్న కుటీర పరిశ్రమలను, గ్రామీణ వృత్తి పనులను పునరుద్ధరించేందుకు, మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా ఔత్సాహిక ప్రారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి కుటీర పరిశ్రమల స్థాపనకు ఆయన దోహదపడ్డారు. పరిశ్రమ స్థాపనకు అవసరమగు పెట్టుబడుల సమస్యను అధిగమించడానికి సహకారోద్యమం ప్రారంభించి హైదరాబాదులో సహకార వ్యవస్థకు ప్రాణప్రతిష్ట చేసినవారిలో బద్రుల్ హసన్ ఒకరయ్యారు. సహకారోద్యమ ప్రచారం లక్ష్యంగా 'ఇందాద్-ఏ-బాహమి' ఉర్దూ పత్రిక ఆరంభించారు. అటు బ్రిటిష్ ఇటు నిజాం పాలకవర్గాలకు వ్యతిరేకంగా నిజాం గడ్డ మీద స్వేచ్ఛా-స్వాతంత్ర్య భావనలను పరివ్యాప్తి చేయడంలో మాత్రమే కాకుండా, మహాత్ముని అడుగుజాడల్లో గ్రామీణాభివృద్ధికి కృషిసల్పిన సయ్యద్ బద్రుల్ హసన్ 1937లో కన్నుమూశారు.◆



SYED BADRUL HASSAN (1898-1937)

Syed Badrul Hassan was born in 1898 in a rich aristocratic family in Hyderabad, the then Capital of Nizam State. His father was Amir Hassan and mother Fakrul Hajia Hassan, a freedom fighter. Badrul Hassan too joined in the freedom movement. He went to the Sabarmati Ashram to become a journalist under the guidance of Gandhi and wrote several articles in 'Young India' which were published under the editorship of Mahatma Gandhi. Later, he joined the 'Independent' an English daily news paper, which was published from Allahabad. As a nationalist he wrote a number of articles criticizing the Imperialist rulers. When it was very difficult to think about the anti-British activities in the Nizam state, Badrul Hassan took initiative to collect fund for 'Tilak Swarajya Nidhi' in 1920. He collected 23,000 rupees and donated the amount to 'Tilak Swarajya Nidhi'at Bombay. Badrul Hassan actively participated in the Khilafat and Non-Cooperation Movement and boycotted foreign goods and clothes. He was the first person in the Nizam State, who burnt the foreign clothes during the visit of the British Prince to India. Badrul Hassan gave top priority to the Khadi Movement. He was the first person who brought modern Charkhas from Bombay to the Hyderabad state. Badrul Hassan and his brother Jafar Hussain wore Khadi Dhotis and Gandhi caps against the will of the Nizam rulers. Without caring the anger of the rulers they intensified the compaign for the National Movement. Syed Badrul Hassan created the required literature to inspire the people for the movement and started Hyderabad Book Depot, which became the centre for the leaders of the Indian National Movement. Badrul Hassan encouraged the amateur industrialists to promote cottage industries and handicrafts as per the ideology of Mahatma Gandhi. He led the co-operative movement to overcome the problem of investments and became one of the key persons who laid the foundation for the Co-operative sector in Hyderabad. Hassan started an Urdu magazine named *'Imdad-e-Bahami'* to promote and popularise the Co-operative Movement. Syed Badrul Hassan, who dedicated his total life for the Indian freedom movement and for the rural development under the leadership of Mahatma Gandhi, passed away in 1937.◆



ALLAMA MOHAMMED IQBAL
(1877-1938)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987.




అల్లామా మొహమ్మద్ ఇక్బాల్ (1877-1938)

సుప్రసిద్ధ ఉర్దూ గీతం 'సారే జహాఁసే అచ్ఛా ...హిందూస్తా హమారా'ను సృజియించిన కవి అల్లామా మొహమ్మద్ ఇక్బాల్ 1877 నవంబర్ 9న ప్రస్తుత పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం సియాల్ కోట్‌లో జన్మించారు. తల్లి ఇమాం బీబి, తండ్రి షేక్ నూర్ అహ్మద్. సుప్రసిద్ధ పండితుల వద్ద ఇక్బాల్ ధార్మిక విద్యాభ్యాసం సాగింది. ఆ తరువాత లాహోర్‌లో ఉన్నతవిద్య పూర్తి చేసి 1899లో తత్త్వశాస్త్రంలో ఎం.ఏ ఉత్తీర్ణత పొంది అధ్యాపకునిగా పనిచేశారు. ఉర్దూ కవిత్వం పట్ల మక్కువ పెంచుకున్న ఆయన స్వదేశం అనుభవిస్తున్న బానిసత్వం, స్వజనుల సమస్యలు, ధార్మిక అంశాలతోపాటుగా దేశభక్తి ప్రపూరితమైన కవిత్వం రాస్తూ మంచి కవిగా గుర్తింపు పొందారు. 1904లో ఆయన రాసిన 'సారే జహాఁసే అచ్ఛా... హిందూస్తాఁ హమారా' గీతం 1904 ఆగస్టు 16 నాటి *Ittehad* ఉర్దూ వారపత్రికలో ప్రచురితమై, ఆ తరువాత *Tarana-e-Hindi* శీర్షికతో 1923 నాటి *Bang-E-Dara* గ్రంథంలో చోటుచేసుకుంది. 1905లో ఉన్నతవిద్య కోసం లండన్ వెళ్ళిన ఆయన న్యాయశాస్త్రంలో డిగ్రీ చేసి, ఆ తర్వాత పిహెచ్.డి సాధించారు. 1906లో 'అఖిల భారత ముస్లింలీగ్' లండన్ శాఖ సభ్యత్వం స్వీకరించారు. స్వదేశీ ఉద్యమాన్ని పూర్తిగా బలపర్చారు. 1908లో ఇండియా వచ్చి న్యాయవాదిగా ప్రాక్టిస్ ఆరంభించినా, ఆ వృత్తిపట్ల శ్రద్ధ చూపలేదు. ఇంగ్లాండ్ నుంచి వచ్చాక ముస్లింల సమస్యలకు ధార్మిక దృష్టి కోణంతో పరిష్కారాలు ఆలోచిస్తూ తన తాత్విక భావజాలం వ్యక్తీకరణకు ఉర్దూ కంటె పర్షియన్ ఉపయుక్తమని భావించిన ఆయన పర్షియన్‌లో కవిత్వం రాస్తూ ప్రముఖ కవిగా, ఇస్లామిక్ తత్త్వవేత్తగా గణుతికెక్కారు. సర్ సయ్యద్ అహ్మద్ ప్రభావం వలన ముస్లింల విద్యపట్ల అధిక శ్రద్ధచూపిన అల్లామా మొహమ్మద్ ఇక్బాల్ రాజకీయాలలో ముస్లింలకు మార్గదర్శకం చేస్తూ ముస్లింల పేదరికం, వెనుకబాటుతనం గురించి 1926 నాటి ముస్లిం లీగ్ సమావేశంలో ప్రస్తావించారు. 1926లో పంజాబ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులయ్యారు. అలహాబాద్‌లో 1930నాటి 'ముస్లిం లీగ్' సమావేశం అధ్యక్షునిగా ఆయన చేసిన ప్రసంగం వివాదాస్పదమైంది. ఆయన పాకిస్తాన్ ఏర్పాటు కోరారని ఒకపక్షం, ముస్లింలు అత్యధిక సంఖ్యలో గల ప్రాంతాల ప్రత్యేక రాష్ట్రం మాత్రమే కోరారని మరోపక్షం వాదన ఆరభించగా ఈ విషయం మీద చాలా చర్చ జరిగింది. ఆయన మాత్రం 'మీరు నన్ను పాకిస్తాన్ సిద్ధాంతానికి అనుకూలుడుగా చిత్రించారు. కాని పాకిస్తాన్ నా లక్ష్యం కాదు' అన్నారు. 1931-32లో లండన్‌లో జరిగిన ద్వితీయ రౌండ్ టేబుల్ కాన్ఫెరెన్స్‌కు ముస్లిం లీగ్ ప్రతినిధిగా హాజరయ్యారు. ఒకవైపు రాజకీయలలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తూ, మరోవైపున కవిగా ఉర్దూ, పర్షియన్ భాషల్లో అత్యుత్తమ సాహిత్యాన్ని సృజియిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను అందుకున్న ఆయన పలు గ్రంథాలు ఇతర భాషల్లోకి అనువాదమయ్యాయి. చివరి రోజుల్లో తీవ్ర అనారోగ్యానికి గురైన అల్లామా మొహమ్మద్ ఇక్బాల్ సాహితీ సృజనతోపాటు, స్వజనుల సంక్షేమం కోసం కృషి చేస్తూ 1938 ఏప్రిల్ 21న లాహోర్‌లో అంతిమశ్వాస విడిచారు.◆



ALLAMA MOHAMMED IQBAL (1877-1938)

Allama Mohammed Iqbal, a famous poet, who authored the renowned Urdu anthem *'Sare Jahanse Achcha...Hindustan Hamara'*, was born on 9 November, 1877 in Sialkot in Punjab province, which is now in Pakistan. He learned Islamic scriptures from the famous scholars of the day and completed his higher education in Lahore. He got an M.A., in Philosophy in 1899 and worked as a Lecturer. He wrote the anthem, *'Sare Jahanse Achcha'* in 1904, which was published in the Urdu magazine *Ittehad*' on 16 August, 1904, which has brought him fame all over the nation. It was also published again in an anthology *Bang-E-Dara* in 1923 under the title of *Tarana-e-Hindi*. Iqbal went to London in 1905 for higher education. He studied for a Degree in Law and also obtained Ph.D. He took membership in the All India Muslim League's London Branch in 1906 and supported the Swadesi Movement. He came back to India in 1908 and started practice as an Advocate. But, he did not pay much interest in his legal practice. After returning from England, he was keen in finding solutions to the problems faced by the Muslims in a spiritual way. He penned his philosophy mainly in Persian rather than in Urdu and got fame as a Philosopher and a Poet. He was influenced by Sir Syed Ahmed Khan and took interest in educating Muslims. He was also guiding them in politics and raised alarm above the backwardness of the Muslims in the Muslim League Conference held in 1926. He became a Member in the Punjab Legislative Assembly in 1926. He presided over the Muslim League sessions at Allahabad in 1930, where his speech became controversial. One group in the League claimed that Iqbal wanted the formation of Pakistan, but the other group contented that he wanted a separate state only for Muslims where their population is more. But, he later clarified that formation of Pakistan was not his ambition. He attended the Second Round Table Conference held in London in 1931-32 as a representative of the Muslim League. While participating actively in politics, he created an excellent literature in Urdu and Persian, for which he received laurels worldwide. Allama Iqbal's books were translated into several other languages. Though he fell ill during his last days, he never left his mission for the welfare of the fellow Muslims and creating literature. At last Allama Mohammed Iqbal passed away in Lahore on 21 April. 1938.◆




MOULANA SHAUKAT ALI
(1873-1938)

Source : http://en.wikipedia.org/wiki/Maulana_Shaukat_Ali



మౌలానా షౌకత్ అలీ (1873-1938)

జాతీయోద్యమంలో అత్యంత ప్రధాన ఘట్టమైన 'ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమం'లో ప్రధానపాత్ర నిర్వహించిన అలీ సోదరులలో అగ్రజులు మౌలానా షౌకత్ అలీ 1873 మార్చి 10 ఉత్తరప్రదేశ్‌లోని బిజ్‌నోర్ జిల్లా నజిబాబాద్‌లో జన్మించారు. తల్లి ఆబాది బానో బేగం స్వాతంత్ర్య సమరయోధురాలు. తండ్రి అబ్దుల్ అలీ ఖాన్. 1880లో తండ్రిని కోల్పోయిన ఆయన తల్లి ప్రత్యేక సంరక్షణలో పెరిగారు. విద్యార్జన కోసం 1888లో షౌకత్ అలీ అలీఘర్‌కు వెళ్ళి ఉత్తమ విద్యార్థిగా మాత్రమే కాకుండా ఉత్తమ క్రీడాకారునిగా రూపొందారు. చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలను ప్రదర్శించిన ఆయన కళాశాల విద్యార్థి సంఘం నాయకులు ఎన్నిక కావటమే కాకుండా కళాశాల మ్యాగ్‌జైన్ సంపాదకులుగా బాధ్యతలు నిర్వహించారు. 1895లో బి.ఎ ఉత్తీర్ణత పొంది, 1896 నుండి 17 ఏండ్లపాటు ప్రభుత్వ ఉద్యోగం చేశాక అలీఘర్ విద్యాలయం అభివృద్ధికి నిధులను రాబట్టేందుకు ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1913లో 'కాబా సేవకుల సంఘం' ఏర్పాటు చేసి కాబా కట్టడాన్ని పరిరక్షించేందుకు, హజ్ యాత్రికులకు తగిన సౌకర్యాలు కల్పించటం కోసం ఆయన కృషిచేశారు. ఆ క్రమంలో వలస పాలకుల మీద పోరాటానికి ఉద్యమించారు. ఆయన సోదరులు మౌలానా మొహమ్మద్ అలీ సంపాదకత్వంలో వెలువడుతున్న ఆంగ్ల వారపత్రిక 'కామ్రేడ్', ఉర్దూ దినపత్రిక 'హందర్డ్' నిర్వహణ బాధ్యతలను మౌలానా షౌకత్ అలీ చేపట్టారు. అక్షరాయుధంతో ఆంగ్లపాలకుల మీద విరుచుకుపడినందున అలీ సోదరులను 1915 మే15న బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆస్తిపాస్తులను జప్తుచేసి అలీసోదరులను గృహ నిర్బంధానికి గురయ్యారు. 1919 డిసెంబరులో జైలు నుండి విడుదలకాగానే ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆయన క్రియాశీలక భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మహాత్మాగాంధీతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ తరువాత మహాత్మునితో కలసి దేశపర్యటన చేస్తూ అనర్గళ ప్రసంగాలతో, కార్యదీక్షతో ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమానికి ఆయన జవం-జీవం అయ్యారు. ఆ కారణంగా 1921లో జైలు పాలయ్యారు. మౌలానా షౌకత్ అలీ 'నెహ్రూ కమిటీ నివేదిక'తో ఏకీభవించ లేదు. ఆ తరువాత 1928లో జాతీయ కాంగ్రెస్‌కు దూరమైన అలీ సోదరులకు మహాత్మాగాంధీతో కూడా సంబంధాలు సన్నగిల్లాయి. 1929లో ఢిల్లీలో జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఆయన క్రియాశీలక పాత్రను పోషించారు. 1932లో జెరుసలెంలో షౌకత్ అలీ ప్రపంచ ముస్లింల మహాసభను ఘనంగా నిర్వహించారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకులతో సరిపడక కాంగ్రెస్ నుండి పూర్తిగా బయటకు వచ్చిన ఆయన అఖిల భారత ముస్లిం లీగ్ వైపు మొగ్గుచూపారు. 'ఖిలాఫత్-ఏ-ఉస్మానియా' అను ఉర్దూ పత్రిక ద్వారా ఆయన ముస్లింల సంక్షేమం కోసం కృషిచేశారు. 1936లో సెంట్రల్ అసెంబ్లీ సభ్యులుగా బాధ్యతలను మౌలానా చేపట్టారు. ఏ పదవిలోనున్నా ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఏమాత్రం రాజీపడకుండా వ్యవహరించిన మౌలానా షౌకత్ అలీ 1938 నవంబరు 26న తనువు చాలించారు.◆



MOULANA SHAUKAT ALI (1873-1938)

Moulana Shaukat Ali was the elder among the Ali Brothers, who played a leading role in the Khilafat and Non Cooperation Movements. He was born on 10 March, 1873 at Najibabad in Bijnore district, Utthar Pradesh. His father was Abdul Ali Khan and mother Abadi Bano Begum. Since he had lost his father in 1880, he was brought up by his mother. He went to Aligarh to pursue his higher studies, where he got recognition not only as the best student, but also as the best sports person. His leadership qualities from a very young age have made him a leader of the Aligarh Students' Union. He also worked as an editor for his college magazine. He obtained his B.A. in 1895 and joined the Government service in 1896. He continued in the Government service for about 17 years and resigned from job to raise funds for the development of the Aligarh College. He established Kaba Volunteers Association in 1913 to protect the Kaba structure and to provide facilities to Haj pilgrims. In this connection, he fought against the imperialist rulers and took part in the management of the English weekly the *Comrade* and the Urdu daily the *Humdard*, which were edited by his brother Moulana Mohammed Ali. The British government arrested Ali Brothers on 15 May, 1915 for their anti-government writings. Their properties were confiscated and they were imprisoned. Ali Brothers were released in December, 1919. After their release they took active role in the Khilafat and Non Co-operation Movement. By then Shaukat Ali became very close to Mahatma Gandhi. He travelled around the country along with Mahatma Gandhi and attracted the masses with his impressive speeches. He was again arrested in 1921 because of his role in the Khilafat Non Co-operation Movement. Shaukat Ali did not agree with the Nehru Committee Report and thus he distanced himself from the Indian National Congress. His relations with Mahatma Gandhi also affected as he quit the Congress. He played a vital role in the All Party Meeting in 1929 held in Delhi. He organized World Muslim Conference at Jerusalem in 1932 and got himself close to the All India Muslim League. He worked for the welfare of the Muslims through his magazine *Khilafat-e-Osmania*. He became a member in the Central Legislative Assembly in 1936. Irrespective of the posts held, he never compromised in solving the problems of the people. Moulana Shaukat Ali passed away on 26 November, 1938.◆



MUHAMMAD YAQUB HASSAN SETH
(1875-1940)

Source : Gandhi Album, Govt of India Publication, New Delhi,1994.



ముహమ్మద్ యాకుబ్ హసన్ సేట్ (1875-1940)

అహింసోద్యమాభిమాని ముహమ్మద్ యాకూబ్ హసన్ సేట్ 1875 జూన్‌లో నాగపూర్‌లోని సంపన్న వ్యాపార కుటుంబంలో జన్మించారు. అలీఘర్‌లోని ముహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజీలో విద్యాభ్యాసం చేసి వ్యాపార రంగంలో ప్రవేశించారు. 1893లో వ్యాపారాభివృద్ధి నిమిత్తం బెంగళూరుకు వెళ్ళిన ఆయన 1901లో మద్రాసు వచ్చి స్థిరపడ్డారు. ఒక వైపు వ్యాపారం మరోవైపున ప్రజాసేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మద్రాసు కార్పోరేషన్ ప్రజాప్రతినిధిగా ఎంపికయ్యారు. 1906 నుండి అఖిల భారత ముస్లింలీగ్ సభ్యులయ్యారు. మద్రాసు ప్రధాన కేంద్రస్థానం చేసుకుని ముస్లింలీగ్‌లో పలు ప్రధాన బాధ్యతలను నిర్వహించిన యాకూబ్ హసన్ దక్షిణ భారత దేశంలో ముస్లింలీగ్ విస్తరణకు కృషి చేశారు. జాతీయ భావాల ప్రచారం నిమిత్తం 'ముస్లిం పేట్రీయాట్' అను ఆంగ్ల వారపత్రికను, 'ఖౌమి హాల్‌చాల్' ఉర్దూ వారపత్రికను 1906లో ఆరంభించి రెండేళ్ళు నడిపారు. ముహమ్మద్ యాకూబ్ హసన్ సేట్ జైలులో ఉన్నప్పుడు 'ఖుర్‌అన్'ను వ్యాఖ్యానిస్తూ గ్రంథాన్ని రూపొందించి నిజాం ప్రభుత్వం ఆర్థిక సహాయంతో దానిని వెలువరించారు. ప్రభుత్వ ఉన్నత్యోద్యోగాలలో, సైన్యాధికారులలో భారతీయులకు తగినంత స్థానం లభించే అవకాశాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. 1915లో మహాత్మాగాంధి మద్రాసు పర్యటన సందర్భంగా ఆయనను కలసిన ముహమ్మద్ యాకుబ్ హసన్ ప్రభావితులు అయ్యారు. ఆ తరువాత అఖిల భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించిన ఆయన మహాత్ముడు ఎప్పుడు మద్రాసు వచ్చిన ఆయన కార్యక్రమంలో ప్రధాన పాత్ర నిర్వహించారు. 1916లో లీగ్-కాంగ్రెస్ మధ్య కుదిరిన 'లక్నో ఒప్పందం' ఉనికిలోకి రావడంలో భాగస్వాములు అయ్యారు. 1919 నాటి ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ అధికారిక పదవులన్నిటిని వదలుకున్నారు. ఖిలాఫత్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి లండన్ వెళ్ళిన ప్రతినిధి బృందంలో సభ్యునిగా పాల్గొన్నారు. 1921లో ఆంగ్ల ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఉల్లఘించి మలబార్ మోప్లాలలో మతసామరస్యం, అహింసా సిద్ధాంతాలను ప్రచారం చేసేందుకు కేరళ వెళ్ళిన కారణంగా ఆరు మాసాల పాటు ఆయన జైలుశిక్షకు గురయ్యారు. తంజావూరులో జరిగిన కాంగ్రెస్ ప్రాంతీయ సమావేశంలో ప్రభుత్వ చర్యలను విమర్శిస్తూ చేసిన ప్రసంగం పట్ల ఆగ్రహించిన ప్రభుత్వం యూకూబ్ హసన్ సేట్‌ను మరో రెండు సంవత్సరాలు జైలు పాల్జేసింది. 1929లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అటు లీగ్, ఇటు కాంగ్రెస్‌లో పలు బాధ్యతలు నిర్వహించిన ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని చిత్తూరు నియోజకవర్గం నుండి అసెంబ్లీకి ఎన్నికై రాజగోపాలచారి మంత్రివర్గంలో 1937-39 వరకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 'భారత విభజన' ఆలోచనల్ని ఆదినుండి వ్యతిరేకిస్తూ, ఐక్యత, అహింసాయుత పద్ధతుల ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని ముందుకు సాగిన ముహమ్మద్ యూకూబ్ హసన్ సేట్ 1940 మార్చి 23న కన్నుమూశారు.◆



MUHAMMAD YAQUB HASSAN SETH (1875-1940)

Muhammad Yaqub Hassan Seth, who had firm faith in non violent struggle, was born in June 1875 in a rich business family in Nagapur. He was educated in the Mohammedan Anglo-Oriental College at Aligarh and entered into business field. He left for Bangalore for the expansion of his business and reached Madras in 1901, where he settled down. Though he was doing his business, he was also taking part actively in public welfare activities. He got elected to the Madras Municipal Corporation. He joined the All India Muslim League in 1906 and held several posts in that party in Madras. He worked for the expansion of the Muslim League in South India. He started an English weekly *Muslim Patriot* and a Urdu Weekly *Quami Halchal* in 1906 and published those magazines with out interruption for about two years. When he was imprisoned, in jail he wrote a commentary on Quran, which was published with the financial help of the Nizam of Hyderabad. He demanded for the legitimate representation of Indians in key posts in the Government and in the Army. When Mahatma Gandhi visited Madras in 1915, Yaqub Hassan met him and was influenced by him. He took membership in the Indian National Congress and played an active role whenever Mahatma Gandhi visited Madras. He also played a key role in getting the Lucknow Pact approved by the Congress and the Muslim League. He participated actively in Khilafat and Non Co-operation Movement in 1919. He quit all his official positions as a respone to the call of Mahathma. He went to London with the Khilafat delegation to draw the attention of the British Government. Defying the orders of the British Government, he went to Malabar, where he campaigned for non violence and communal harmony among Hindus and Muslims in the year 1921. As a result, he was imprisoned for six months. He participated in the regional conference held by the Congress, where he criticized the British Government, for which he was imprisoned again for two years. He got elected to the Madras Legislative Council in 1929 and held different posts both in the Congress and the Muslim League. Later, he got elected from Chittoor Constituency in the undivided Madras Province and worked as a minister in Rajagopalachari's Cabinet during 1937-39. He strongly opposed the idea of division of India from the very beginning. Muhammad Yaqub Hassan Seth passed away on 23 March, 1940.◆



HAJI ABDULLAH HAROON SETH
(1872-1942)

Source : Government of Pakistan Stamps Series of 'Pioneers of Pakistan'.




హాజి అబ్దుల్లా హారూన్ సేట్ (1872-1942)

'వితరణశీలి'గా ప్రజాభిమానం పొందిన హాజి అబ్దుల్లా హారూన్ సేట్ 1872లో కరాచీలో పుట్టారు. ఆయన తండ్రి మియా హారూన్, తల్లి హనిఫా బాయి. 1886లో తండ్రి మరణంతో హారూన్ మీద కుటుంబ భారం పడింది. ఒకవైపు చదువుకుంటూ మరోవైపు బ్రతుకుదెరువు చూసుకుంటూ గడిపిన ఆయన 1889లో స్వంతంగా పంచదార వ్యాపారం ఆరంభించి అచిరకాలంలో తన శక్తిసామర్థ్యాలు, కార్యదక్షత ద్వారా 'షుగర్ కింగ్' అన్పించుకున్నారు. అబ్దుల్లా హారూన్ సేట్ విదేశీ వ్యాపార రంగాన సాధించిన విజయాలను గమనించిన ఆంగ్ల ప్రభుత్వం వివిధ సలహా సంఘాలలో ఆయనకు గౌరవ స్థానం కల్పించింది. ప్రజలకు వివిధ రంగాలలో సేవలందించే పలు సంస్థలకు ఆర్థిక సహాయ-సహకారాలు అందించిన ఆయన 1913లో కరాచి పురపాలక సంఘం సభ్యునిగా ఎన్నికయ్యారు. 1913లో ఆరంభమైన 'ప్రత్యేక సింధ్' ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలికి 1924లో ఈ సమస్యను అఖిలభారత స్థాయిలోకి తీసుకెళ్ళారు. ఆయన కృషికి అన్ని రాజకీయపక్షాల మద్దతు లభించడంతో 1932లో బొంబాయి ప్రెసిడెన్సీ నుండి సింద్‌ను బ్రిటిష్ ప్రభుత్వం వేరుచేసింది. 1917లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించిన అబ్దుల్లా కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ప్రధానంగా 1919 నాటి ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో ముఖ్యపాత్ర నిర్వహించారు. 'సింధ్ ఖిలాఫత్ కమిటి' అధ్యక్షునిగా ఎన్నికైన ఆయన ఉద్యమ కార్యక్రమాలన్నిటిని స్వంత నిధులతో నిర్వహించారు. 1924లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయిన ఆయన సింధ్ నుండి 1930లో, 1934లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి సభ్యునిగా ఎన్నికయ్యారు. భారత జాతీయ కాంగ్రెస్ తోపాటుగా 1917లో అఖిల భారత ముస్లిం లీగ్ సభ్యత్వం చేపట్టిన అబ్దుల్లా హారూన్ 1920లో లీగ్ సింధ్ శాఖ ఉపాధ్యక్షునిగా బాధ్యతలను నిర్వహించారు. ముస్లింల హక్కుల పరిరక్షణ-చైతన్యం ధ్యేయంగా 'అల్-వాహిద్' పత్రిక స్థాపించారు. ఈ సందర్భంగా హిందూ-ముస్లిం యువత భుజం భుజం కలుపుతూ సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. సామాజిక వికాసానికి విజ్ఞానార్జన ప్రధాన సాధనం కాగలదపి నమ్మిన అబ్దుల్లా హారూన్ సేట్ తన తల్లి పేరిట బాలికల పాఠశాలను ఆరంభించారు. అప్పటి నుండి సింధ్ ప్రాంతంలో పలు సాధారణ-సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల ఏర్పాటు మాత్రమే కాకుండా విద్యార్థుల వసతిగృహాలు, అనాథ శరణాలయాలు, క్రీడా ప్రాంగణాలు, మసీదులు, మదరసాల నిర్మాణాలకు ఎంతో ఉదారంగా తన సంపదను వ్యయం చేశారు. 1940లో అల్ ఇండియా ముస్లిం లీగ్ చేసిన 'పాకిస్తాన్' తీర్మానికి ఆయన తన మద్దతు ప్రకటించారు. కటిక పేదరికంలో పుట్టినా, వ్యాపారదక్షత, శక్తి సామర్థ్యాలతో కనకపు సింహాసనం అధిష్టించినా, సంపదలో అత్యధిక భాగాన్ని ప్రజా ప్రయోజనాల కోసం మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చుచేసి ప్రజల మనిషిగా గడిపిన హాజి అబ్దుల్లా హారూన్ సేట్ 1942 ఏప్రిల్ 27న తనువు చాలించారు.◆



HAJI ABDULLAH HAROON SETH (1872-1942)

Haji Abdullah Haroon Seth, who was very famous for his charity, was born in Karachi in 1872. His father was Mia Haroon and mother Haneefa Bai. When his father died in 1886, he had to bear the burden of maintaining the family. While pursuing his studies, he had to work for his livelihood. He started sugar business in 1889 and,within a short span of time, developed the business and became famous as the 'Sugar King'. The Government, which recognised the success of Haji Abdullah Haroon Seth in foreign trade, honoured him with different honorary posts and took him into several advisory bodies. He helped several charity associations financially. He got elected as a member of the Karachi Municipal Corporation in 1913. He supported the separate Sindh Movement, which was started in 1913 and took the movement to the national level in 1924. He was able to successfully garner support from all political parties for his demand, as a result of which the then British Government had to separate Sindh from Bombay Presidency in 1932. Haji Abdullah became a member in the Indian National Congress in 1917 and actively participated in its activities. He played a prominent role in the Khilafat and Non Co-operation Movement in 1919 and became the President of Khilafat Committee of the Sindh Province. He organized the activities of the movement with his own finance. He was elected to the Bombay Legislative Council in 1924. Later on, he got elected twice to the Central Legislative Assembly from Sindh, in 1930 and 1934. He also took the membership in the All India Muslim League in 1917 along with Congress membership and became the Vice President of the Sindh Branch of Muslim League. He started a magazine *Al-Wahid* to create awareness among the Muslims. He appealed to the Hindu and Muslim youth to fight unitedly to solve the common problems of the Indians. He believed that education was a the vital tool for social development. And therefore, started a Girls' school in the memory of his mother. Later, he started several technical educational institutions in Sindh Province. He also spent much of his wealth for the establishment of Students' Hostels, Orphanages, Mosques and Madarsas. He supported the Pakistan resolution of Muslim League in 1940. Haji Abdullah Haroon Seth was a self made man. Though he rose from rags to riches, he spent his wealth generously for public welfare. He passed away on 27 April, 1942.◆



ALLAH BAKSH SUMRO
(1887-1943)

Source : Dr Amir Sumro, Son of Allah Baksh Sumro.




అల్లాహ్ బక్ష్ సుంర్రో (1887-1943)

మత రాజకీయాలు మనుషుల మస్తిష్కాలను కలుషితం చేసి, నిష్పాక్షికత నుండి దూరం చేస్తాయని ప్రకటించిన నేరానికి మతోన్మాద రాజకీయ స్వార్థపర శక్తుల భయానక కుట్రలకు గురైన అల్లాహ్ బక్ష్ సుంర్రో ప్రస్తుత పాకిస్తాన్‌లో భాగమైన సింధ్ ప్రాంతం, శిఖాపూర్ పట్టణంలో 1887లో జన్మించారు. చిన్నతనంలోనే వ్యాపారం లోకి ప్రవేశించిన అల్లా బక్ష్, వ్యాపార దృక్పథానికి సేవా దృక్పథం జత చేయడంతో 23 సంవత్సరాల వయస్సులో జాకోబాద్ పురపాలక సంఘం సభ్యునిగా ఎన్నికయ్యారు. 1935లో భారత ప్రభుత్వ చట్టం ఉనికిలోకి వచ్చాక జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన సింధ్ ప్రాంతపు ప్రధాన మంత్రి అయ్యారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అల్లాబక్ష్ సుంర్రో, 38 ఏండ్ల వయస్సులో సింధ్ ప్రధానమంత్రి పదవి చేపట్టి చరిత్ర సృష్టించారు. మతాలకు అతీతంగా విశాల దృక్పథంతో ప్రజల మన్ననలు చూరగొంటూ భారత రాజకీయ రంగాన ముందుకు సాగిన అల్లాబక్ష్ జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. ఆయనను ఆకర్షించేందుకు అఖిల భారత ముస్లింలీగ్ నేతలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో మతతత్వ రాజకీయ శక్తులతో చేతులు కలపడానికి నిరాకరించడంతో అల్లాహ్ బక్ష్ సుంర్రో ప్రభుత్వం కూలిపోయింది. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో తిరిగి ఘన విజయం సాధించిన ఆయన సింధ్ ప్రధానిగా మరొకసారి అధికార పగ్గాలు చేపట్టారు. ఆయనను అఖిల భారత ముస్లిం లీగ్‌లో చేరమంటూ ముహమ్మద్ అలీ జిన్నా స్వయంగా కోరినా మతం ప్రాతిపదికన రాజకీయ పార్టీల ఏర్పాటు ఏమాత్రం ఇష్టంలేని సుంర్రో స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలను మతంతో ముడిపెట్టడం ఇస్లాం మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకమంటూ జిన్నా అభ్యర్థనను ఆయన తిరస్కరించారు. మతతత్వాన్ని, రాజకీయాలను రెచ్చగొట్టి రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోడానికి కుయుక్తులు పన్నుతున్న మతోన్మాద రాజకీయశక్తుల తీరును అతి ఘాటైన పదజాలంతో విమర్శిస్తూ సుంర్రో రాసిన లేఖ స్వాతంత్ర్యోద్యమ సాహిత్య చరిత్రలో అత్యంత విలువైన డాక్యుమెంటుగా పరిగణించబడింది. 1940 ఏప్రిల్ మాసంలో ఢిల్లీలో జరిగిన 'ఆజాద్ ముస్లింల సమావేశం'లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ఆల్ ఇండియా ముస్లింలీగ్ ప్రతిపాదించిన దేశవిభజన తీర్మానాన్ని అల్లాహ్ బక్ష్ సుంర్రో చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. 1942లో 'క్విట్ ఇండియా' ఉద్యమంలో భాగంగా పరాయిపాలకుల క్రూర చర్యలను నిశితంగా విమర్శించి పలుమార్లు ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యారు. మహాత్మా గాంధీ సూచనల మేరకు ఖాదిని, ఖాది ఉత్పత్తిని, విక్రయాలను ప్రోత్సాహించేందుకు నడుంకట్టారు. ఆయన వైఖరి నచ్చని ఆంగ్ల పాలకులు, ముస్లింలీగ్ నేతలు కొందరు మండిపడసాగారు. ఆ పరిస్థితులలో రానున్న దుష్పరిణామాల పట్ల సన్నిహితులు, మిత్రులు హెచ్చరించినా ఆయన ఖాతరు చేయలేదు. ఆత్మరక్షణకు జాగ్రత్తలు తీసుకోలేదు. ప్రజాపక్షంగా ఆయనను ఎదుర్కొన లేకపోయిన అరాచక ఉన్మాదశక్తులు 1943 మే 14న అల్లాహ్ బక్ష్ సుంర్రో మీద కాల్పులు జరిపించి భౌతికంగా అంతం చేశాయి.◆



ALLAH BAKSH SUMRO (1887-1943)

Allah Baksh Sumro, who decried communal politics and declared boldly that it pollutes the minds of the people rendering them incapable of unbiased thinking, was born in 1887 in Shikhapur town in Sindh Province, which is now in Pakistan. He entered into the business field at a very young age. But he did not confine to business alone. He took active part in social service activities, which facilitated him becoming a Member of Jakobabad Municipality, when he was only 23 years old. When the Government of India Act came into force in 1935, he became the Premier of the Sindh Province. He created history by becoming Premier at the age of 38. He was a leader who rose above communal feelings and was therefore adored by the masses. He attracted the people towards the Indian freedom movement. The leaders of the All India Muslim League made unsuccessful attempts to attract him to their side. Sumro bluntly denied any collaboration with the communal forces, which led to the fall of his government. When the elections were held after the collapse of his government, he again won with overwhelming majority and took the reins of the Sindh Province as its Premier. Mohammad Ali Jinnah approached him personally and requested him to join the All India Muslim League. Sumro sternly declined his request saying that establishing political parties on religious grounds was against the basic principles of Islam. He also wrote a letter to him criticizing the communal forces, which were conspiring to grab the political power by inciting communal feelings among the people. This letter was considered a valuable document in the literary history of the Indian freedom movement. He opposed and condemned the resolution for the division of India passed by Muslim League in 1940. He attended Aazad Muslim Conference held at Delhi. He also criticized the cruel repression by the British during the Quit India Movement in 1942. He encouraged the Khadi Movement under the guidance of Mahatma Gandhi. Both the British rulers and the Muslim League leaders were angry with him because of his attitude towards independence and his staunch anti communal approach. Though he was warned by his friends to be alert in these circumstances, he did not care and never took any steps for his self protection. The communal forces, which could not face Allah Baksh Sumro in the public life, assassinated him on 14 May, 1943.◆



MOHAMMED ABDUL QADIR

(1917 - 1943)

Source : Indian revolutionaries : a comprehensive study, 1757-1961, Volume Five, Page - 74, Prabhath Prakashan, 1999.




మొహమ్మద్ అబ్దుల్ ఖదిర్ (1917-1943)

మాతృభూమి విముక్తి కోసం చిన్న వయస్సు లోనే బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలకు సిద్ధపడిన మొహమ్మద్ అబ్దుల్ ఖదిర్ 1917 మే 25న కేరళ రాష్ట్రం త్రివేండ్రం జిల్లా వక్కాం గ్రామంలో జన్మించారు. తండ్రి పేరు యం.బోవా కుంజు. బ్రతుకుతెరువు కోసం అబ్దుల్ ఖదిర్ మలేషియా వెళ్ళారు. ప్రముఖ విప్లవకారుడు, గదర్ పార్టీలో చిరకాలం అనుభం గల నాయకుడు బాబా హరి సింగ్ అలియాస్ బాబా ఉస్మాన్ ఖాన్ మార్గదర్శకత్వంలో బ్రిటిష్ బంధనాల నుండి భారత దేశాన్ని విముక్తం చేయాలని సాగుతున్న ప్రయత్నాల పట్ల అబ్దుల్ ఖదిర్ ఆకర్షితులయ్యారు. బాబా ఉస్మాన్ ఖాన్ ప్రథమ ప్రపంచ యుద్ధం సందర్భంగా భారత దేశంలోకి ఆయుధాలు, మందుగుండు సామగ్రి తరలించడానికి పెద్ద ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నం ఇండో-జర్మనీ కుట్రగా ఖ్యాతిగాంచింది. దక్షణ అసియా ప్రాంతాల నుండి భారత విముక్తి ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్న 'ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్'లో ఆయన సభ్యులయ్యారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ సైన్యాలు షాంఘైను పూర్తిగా ఆక్రమించుకున్నాక బ్రిటిష్ వ్యతిరేకతను బ్రిటిష్ భారతీయ సైన్యంలో రెచ్చగొట్టాలని బాబా ఉస్మాన్ ఖాన్ పథకం రూపొందించారు. ఆ లక్ష్యసాధనకు దక్షణ అసియా ప్రాంతాలలో 'ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్' పలు శాఖలను హరిసింగ్ స్థాపించారు. ఈ శాఖలలోని దేశభక్తులైయ యువత ద్వారా బ్రిటిష్ పాలకులను వెడలగొట్టేందుకు భారత దేశం బయట నుండి పోరాటాలు సాగించాలని ఆయన భావించారు. భారత బ్రిటిష్ సైన్యంలోని స్వదేశీలను ఆకర్షించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పనిచేసేలా చేయాలనుకున్నారు. అలా వ్యతిరేకించిన వారిని భారత జాతీయ సైన్యంలో చేర్చాలని ఆయన సంకల్పించారు. ఆ లక్ష్యంతో బాబా ఉస్మాన్ ఖాన్ ప్రేరణ పొందిన అబ్దుల్ ఖదిర్ 'పెనాంగ్' లో ఏర్పడిన శిక్షణా కేంద్రంలో గూఢచర్యంలో శిక్షణ పొందారు. ఈవిధంగా 14 మంది యువకుల రెండు బృందాలను మలేషియా, థాయిలాండ్ ద్వారా రహస్యంగా ఇండియా పంపేందుకు తగిన ఏర్పాట్లు జరిగాయి. ఆ బృందాలు సముద్ర మార్గాన ఇండియా బయలు దేరాయి. ఆ విధంగా పంపబడిన ఐదుగురి దళంలో ఖదిర్ సభ్యులయ్యారు. ఆ సాహసికుల బృందం సముద్ర మార్గంలో ఇండియా సరిహద్దులు చేరుకుని కలకత్తా సమీపాన గల కాళిఘాట్ వద్ద ఇండియాలో ప్రవేశిస్తుండగా ఆంగ్ల ప్రభుత్వ గూఢాచారులు వారి రాకను పసిగట్టి మాటు వేసి నిర్బంధించారు. మొహమ్మద్ అబ్దుల్ ఖదిర్‌ను నిర్బంధించి మద్రాసులోని కారాగారానికి తరలించారు.దళం రహస్యాలను వెల్లడించమని చిత్రహింసల పాల్జేశారు. ఆంగ్లేయ సైనికాధికారులు తమ వృధా ప్రయాసలను మాని విచారణ తంతు జరిపించి అబ్దుల్ ఖదిర్ ఇతర విప్లకారులకు మరణశిక్షలు ప్రకటించారు. ఆ మరణశిక్ష 1943 సెప్టెంబర్ 10న అమలు చేస్తారనగా ముందు రోజు రాత్రంతా అబ్దుల్ ఖదిర్ 'సుభాష్ బాబు కి జై, బ్రిటిష్ ప్రభుత్వం నశించాలి, ఇండియాకు విజయం తధ్యం' అంటూ నినాదాలు చేస్తూ గడిపారు. ప్రకటించిన విధంగా ఆంగ్ల ప్రభుత్వం మద్రాసు కారాగారంలో మొహమ్మద్ అబ్దుల్ ఖదిర్‌ను ఉరితీసింది.◆



MOHAMMED ABDUL QADIR (1917 - 1943)

Mohammed Abdul Qadir was born on 25 May, 1917 in Vakkam village in Trivandrum district of Kerala state. He took part in anti British struggle at a young age with great zeal to liberate his mother land from the shackles of Colonial rule. His father's name was M. Bavo Kanzu. Abdul Qadir went to Malaysia in search of livelihood where he was attracted towards the attempts being made for the emancipation of India from the yoke of British rule under the guidance of an old member of Ghadar Party, Baba Hari Singh *alias* Baba Osman Khan. Baba Osman Khan played a prominent role in what the British termed 'Indo-German conspiracy' to smuggle arms and ammunition into India during the First World War. Mohammed Abdul Qadir became a member of Indian Independence League. Soon after the Japanese force occupied Shanghai during World War II Baba Osman Khan started several branches of Indian Independence League in South Asian Countries with the aim to fight against the British from out side India. Baba Osman Khan wanted to turn the rank and file of Indian British Army against the British rule. His aim was to motivate Indian solders to join Indian National Army. He secured a handful of young men and trained them in spying in a training camp set up at Penang. Qadir was one of the young men. He was well trained in Penang training camp. Abdul Qadir became member of one of the two teams dispatched secretly to India via Malaysia and Thailand. The two teams comprising fourteen young revolutionaries left for India. Abdul Qadir was in five member team. When Qadir and his team were trying to enter India through sea route, the British spies spotted them. They arrested Qadir and his team members and shifted to Madras Central Jail. There these revolutionaries were tortured to reveal secrets. At last Qadir and other revolutionaries were sentenced to death after an unfair trail. Abdul Qadir kept shouting the slogans such as 'Victory to Subhash Babu', 'British Government down down' and that 'victory to India was certain', during the whole night preceding his execution day. Thus Colonial rulers executed Mohammed Abdul Qadir in Madras jail on 10 September, 1943.◆



MOULANA OBAIDULLAH SINDHI
(1872-1944)

Source : India's struggle for Freedom-An Album, Govt. of West Bengal,1987.




మౌలానా ఉబైదుల్లా సింధి (1872-1944)

భారత స్వాతంత్ర సంగ్రామంలోకి దూసుకు వచ్చిన 'విప్లవాగ్ని శిఖ' మౌలానా ఉబైదుల్లా సింధీ ప్రస్తుత పాకిస్తాన్‌లోని సియోల్‌కోట్ జిల్లా చియాన్వాలి గ్రామంలో 1872 మార్చి 10న జన్మించారు. సిక్కు కుటుంబానికి చెందిన ఆయన 8వ తరగతి చదువుతున్నప్పుడు మౌలానా ఇస్మాయిల్ షహిద్ రాసిన *Taqwiat-ul-Iman* గ్రంథాన్ని పఠించడం ద్వారా ప్రభావితమై 17ఏండ్ల వయస్సులో ఇస్లాం స్వీకరించారు. ఆ తరువాత దేవ్‌బంద్‌లోని 'దారుల్-ఉలూమ్'లో విద్యార్థిగా ప్రవేశించి, ప్రధానాచార్యుడు మౌలానా ముహ్మదుల్ హసన్ ప్రభావంతో బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలకు అంకితమయ్యారు. 1915లో మౌలానా హసన్ పథకం మేరకు ఆయన ఆఫ్గనిస్థాన్‌కు వెళ్ళి వలసపాలకులకు వ్యతిరేకంగా విజృంభించమని స్వదేశీయులను ప్రేరేపిస్తూ, బయట నుండి పోరాటానికి అవసరమైన మద్దతు, సాధన సంపత్తిని కూడగట్టసాగారు. 1916లో రాజా మహేంద్ర వర్మ, ప్రొఫెసర్ బర్కతుల్లా భూపాలి తదితరులతో కలిసి ప్రప్రథమ ప్రవాస భారత ప్రభుత్వాన్ని కాబూల్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఆ ప్రభుత్వంలో విదేశీ రక్షణ వ్యవహారాల మంత్రిత్వశాఖ చేపట్టారు. భారత స్వాతంత్ర్యసంగ్రామంలో 'తహ్‌రీక్-ఏ-రేష్మి రుమాల్' పేరుతో ఖ్యాతిగాంచిన రహస్య పోరాట కార్యక్రమాన్ని రూపొందించటంలో ఉబైదుల్లా ప్రముఖ పాత్ర వహించారు. విప్లవకారుల ప్రయత్నాలు విజయవంతం కాకపోవటంతో పలువురు నేతల మీద 'కుట్ర' కేసులు నమోదయ్యాయి. ఆ కారణంగా మౌలానా ఉబైదుల్లా సింధీ అజ్ఞాతంలోకి వెళ్ళాల్సివచ్చింది. ఆయనను 'ప్రమాదకర వ్యక్తి'గా పరిగణించిన బ్రిటిష్ పాలకులు, ఆఫ్గనిస్తాన్ నుండి బయటకు పంపేందుకు గాని, వీలుచిక్కితే అంతమొందించటానికి ప్రయత్నాలు సాగించారు. ఆ ఒత్తిడి వలన ఉబైదుల్లా సింధీ చివరకు ఆఫ్గనిస్తాన్‌ను విడిచి మాస్కో చేరుకున్నారు. 1926లో ఇటలీ మీదుగా ఆయన హిజాజ్ చేరుకుని అరేబియాలో విప్లవ కార్యకలాపాలను నిర్వహిస్తూ 12 ఏండ్లు గడిపారు. స్వాతంత్ర్య సముపార్జన లక్ష్యంతో మొత్తం మీద 24 ఏండ్ల పాటు ప్రవాస జీవితం గడిపిన మౌలానా సింధీ 1939లో స్వదేశానికి వచ్చారు. 'ముస్లింలీగ్' వేర్పాటు వాదాన్ని విమర్శించారు. మౌలానా ఉబైదుల్లా సిందీ మతం ప్రాతిపదికన దేశాన్ని చీల్చటం సరికాదన్నారు. ఈ దేశంలో అన్ని జాతుల, ప్రాంతాల ప్రజలు సత్సంబంధాలతో కలసిమెలసి జీవించాలని ఆకాంక్షించారు. బహుళ సాంఘిక జన సమూహాలు నివసిస్తున్న భారతదేశానికి అనువైన రాజ్యాంగం ముసాయిదా రూపొందించారు. ఈ ముసాయిదా మన దేశానికి సరైనది మాత్రమే కాకుండా ఇది చాలా ఉన్నతమైనదని ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ లాంటి ప్రముఖుల ప్రశంసలను అందుకుంది. ఆయన ప్రజల-పండితుల ప్రశంసలందుకున్న పలు తాత్విక గ్రంథాలను రచించారు. భారత స్వాతంత్ర్యోద్యమ పోరాట చరిత్రలో సుదీర్ఘకాలం ప్రవాస జీవితం గడిపిన విప్లవకారుడిగా ఖ్యాతిగడించిన మౌలానా ఉబైదుల్లా సింధీ తాను కలలుగన్న స్వతంత్ర భారతదేశ పతాక రెపరెపలు చూడకుండానే, తీవ్ర అస్వస్థత వలన 1944 ఆగస్టు 22న కన్నుమూశారు.◆



MOULANA OBAIDULLAH SINDHI (1872-1944)

Moulana Obaidullah Sindhi, who came into Indian freedom struggle like a flame of revolution, was born at Chiyanwali village, Sialkot district ,which is now in Pakistan on 10 March, 1872 in a Sikh family. While he was in eighth standard, he read the book *Taqwiat-ul-Iman* written by Moulana Ismail Shahid and accepted Islam at the age of 17. He took admission in 'Dar-ul-Uloom' in Deoband. He was inspired by the Principal Maulana Mohammad-ul-Hassan, and dedicated himself to the anti-British revolts. Directed by Maulana Hassan he went to Afghanistan and inspired the fellow country men to revolt against the foreign rulers and garnered support and infrastructure for the same. He took active part in establishing the first Government of India in exile at Kabul in 1916 along with Raja Mahendra Varma and Professor Barkatullah Bhopali. Obidullah was Minister for the External Affairs in that Government of India in Exile. He played a key role in what came to be known as the 'Conspiracy of Silk Letters' in the history of Indian freedom struggle. As the attempts made by the revolutionaries did not yield any success, the British government booked them under criminal conspiracy cases. The British Government branded Obidullah as a 'Dangerous Person' and tried to send him away from Afghanistan and even tried to eliminate him. Under such critical circumstances, he left for Moscow. Later, he travelled to Hijaz via Italy and continued his revolutionary activities from Arabia for about twelve years. He spent in exile for about 24 years in his mission for independence and returned to the homeland, India, in 1939. He opposed the idea of dividing the nation on the basis of religion and strongly criticized the separatist ideology of the Muslim League. He desired harmony among the people of all sects and religions. Thus, he drafted a Constitution that was suitable to India, where different social and religious groups have been living. The draft constitution was praised by Jawaharlal Nehru. He said that it was not only fit one for our nation, but also the best draft constitution ever written. Obaidullah authored several books, which were equally praised by the scholars and the common readers. He was a great revolutionary, who spent most of his life in exile in the history of the Indian freedom movement. Maulana Obaidullah Sindhi could not see the independent India he dreamt of during his life time, as he passed away on 22 August, 1944.◆



DR. UMAR ALI SHAH
(1885-1945)

Source : Dr. Umar Ali shah (Junior), Grandson of Dr.Umar Ali shah, Pithapuram,East Godavary Dist., AP.




డాక్టర్ ఉమర్ అలీ షాహ్ (1885-1945)

జాతీయోద్యమం, ఆధ్యాత్మికోద్యమం, సాహిత్యోద్యమం చివరకు రాజకీయోద్యమాలలో ఏకబిగిన విజయవంతంగా ప్రయాణం సాగించిన డాక్టర్ ఉమర్ అలీ షాహ్ 1885 ఫిబ్రవరి 28న, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జన్మించారు. చిన్న వయస్సులోనే కవితలల్లడం ఆరంభించి 'కవిగారు' అని పిలవబడిన ఆయన పండితుల సహచర్యంలో సాహిత్యస్రష్టగా, బహు భాషాకోవిదునిగా రూపొందారు. జాతీయభావం, సమానత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం, సర్వమత సమభావనలతో పాటుగా సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా, మహిళల అభ్యుదయాన్ని, ప్రజాచైతన్యాన్ని కాంక్షిస్తూ అసంఖ్యాకంగా రచనలు చేసిన ఉమర్ అలీ షాహ్ మంచి విద్వత్తుగల ప్రముఖునిగా వెలుగొందారు. 1924లో All India Oriental Conference లో ఆయన 'పండిట్' బిరుదుతో సత్కరించబడ్డారు. అలీఘర్ విశ్వవిద్యాలయం ఆమనకు 'మౌల్వీ' బిరుదు ఇచ్చి గౌరవించగా, ఫ్రాన్స్‌కు చెందిన ఆరన్ విశ్వవిద్యాలయం Professor in Hindu- Muslim Culture అవార్డును ఇవ్వగా Academia International America ఉమర్ అలీ షాహ్ కు Doctor of Literature ను ప్రకటించాయి. 1916లో మహాత్మా గాంధి స్ఫూర్తితో ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. జాతీయోద్యమంలో భాగంగా సాగిన ఉద్యమ కార్యక్రమాలు అన్నింటిలో ఉమర్ అలీ షాహ్ ప్రముఖంగా పాల్గొన్నారు. 1923-1924లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సభలో అఖిల భారత ఖిలాఫత్ కమిటి ప్రధాన కార్యదర్శిగా, ముస్లిం లీగ్ మద్రాసు శాఖకు ఉపాధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా ఆయన పనిచేశారు. 'ఖిలాఫత్ వాలంటీర్ కోర్' కెప్టెన్‌గా ఉమర్ అలీ షాహ్ నియమితులయ్యారు. మంచి వాగ్ధాటిగల ఆయన తన అద్భుత ప్రసంగాలతో ప్రజలను జాతీయోద్యమం దిశగా కార్యోన్ముఖులను చేస్తూ రాష్ట్రమంతా ప్రసంగాలు చేస్తూ పర్యటించారు. డాక్టర్ ఉమర్ అలీషా వ్యక్తంచేసిన రాజకీయ భావాలను గమనించిన గాంధీజీ 'ఉదాత్తమైన రాజకీయ భావాల వ్యక్తి' గా ఆయనను ప్రశంసించారు. 1930 తరువాత ఏర్పడిన ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో డాక్టర్ ఉమర్ అలీ షాహ్ భారత జాతీయ కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఆ తరువాత 1935 లో అఖిల భారత శాసనసభకు జరిగిన ఎన్నికల్లో డాక్టర్ ఉమర్ అలీ షాహ్ విజయం సాధించారు. అఖిల భారత ముస్లింలీగ్ నేత ముహ్మద్ అలి జిన్నా ప్రత్యేక ఆహ్వానం మేరకు డాక్టర్ ఉమర్ అలీ షాహ్ ముస్లింలీగ్‌లో చేరారు. ముస్లిం లీగ్ కోరుతున్నట్టుగా దేశ విభజనను ఆయన చివరివరకు తిరస్కరించారు. భారత శాసనసభలో పలు చట్టాల రూపకల్పన సమయంలో బహుభాషా పండితుడుగా ఖ్యాతిగాంచిన ఉమర్ అలీ షాహ్ సలహాలను ఆనాటి సెంట్రల్ అసెంబ్లీ గౌరవంగా స్వీకరించింది. 1945 జనవరిలో గుంటూరు జిల్లా తెనాలిలో ముస్లింలీగ్ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఆయన తన చివరి రాజకీయ ప్రసంగం చేశారు. ఆ తరువాత తిరుగు ప్రయాణంలో పశ్చిమ గోదావరి జిల్లా వెళ్ళిన డాక్టర్ ఉమర్ అలీషా 1945 జనవరి 23న నరసాపురంలో ఆకస్మికంగా తనువు చాలించారు.◆



DR. UMAR ALI SHAH (1885-1945)

Dr. Umar Ali Shah, who met with equal success simultaneously in spiritual, literary and political movements, was born on 28 February, 1885 in Pithapuram, East Godavari district of Andhra Pradesh. A tall scholar of Telugu litarature, he composed poems at a very young age and was suitably called *Kavigaaru* (Mr. Poet). He was evovled into polyglot and creative writer in the company of scholarly persons. He wrote a number of articles preaching nationalism, patriotism, gender equality, fraternity and communal harmony. He also criticized social evils and desired the welfare of women, reforms in the society and postitive awareness among people. He was honoured with prestigeous 'Pundit' title in 1924 by the All India Oriental Conference. Aligarh Muslim University honoured him with the title of 'Moulvi' and the Aran University of France honoured him with 'Professor in Hindu-Muslim Culture' award. The Academia International America conferred the Doctor of Literature on him. Inspired by Mahathma Gandhi he took membership in the Indian National Congress in 1916 and participated in several agitations and programmes, which were held as a part of the Indian nationalist movement. He worked as the General Secretary of the All India Khilafat Committee in All India Congress Conference, which was held at Kakinada in 1923-24. He also led the Muslim League as its General Secretary and Vice-President. He was appointed the Captain of Khilafat Voluntary Corps. As he was a renowned orator, he used to be invited to deliver lectures in diffrent meetings and conferences held as a part of the Indian independence movemnet. He toured the whole Madras presidencey inspiring and attracting people towards freedom movement. He was praised by Gandhiji as a person of noble political thoughts. He resigned from the Indian National Congress in 1930 and won the elections for the Central Legislative Assembly in 1935 with the support of Muslim League. He joined the Muslim League, on the invitation of Jinnah. However , he rejected the proposal for the division of the nation on the basis of religion. When he was the member of the Central Legislative Assembly from 1935 to 1945, he was consulted in formulation of various legislations. He tookpart in the Conference of the All India Muslim League organised at Tenali of Andhra pradesh. Dr. Umar Ali Shah died suddenly at Narsapuram in West Godavari district of Andhra Pradesh on 23 January, 1945.◆



MOHAMMAD ABDUL REHAMAN SAHEB
(1898-1945)

Source : Indian Postal Stamp, Category No.1789, 1998.



మొహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ సాహెబ్ (1898-1945)

మొహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ సాహెబ్ 1898 లో కేరళ రాష్ట్రంలోని కనంగనోర్ సమీపాన గల అజ్‌హికోడ్ (AZHIKODE)లో జన్మించారు. తల్లితండ్రులు అయిసుమ్మ (AISUMMA), అబ్దుల్ రహ్మాన్ సాహెబ్. మహాత్మా గాంధీజీ పిలుపు మేరకు ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొనడానికి 1920లో కళాశాలను వదలిపెట్టారు. అప్పటి నుండి ఆయన ప్రజా జీవితం ప్రారంభమైంది. ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో అబ్దుల్ రహ్మాన్ ప్రముఖ పాత్ర వహించారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారాపడ్తూ ఆంగ్ల పత్రిక 'హిందూ'లో వ్యాసం రాసినందుకు ఆయన వెల్లూరు జైలులో రెండు సంవత్సరాల శిక్షను అనుభవించారు. జైలు నుండి విడుదలయ్యాక పాలకుల కిరాతక చట్టాలకు వ్యతిరేకంగా మరింతగా విజృంభించారు.ప్రజలను చైతన్య వంతుల్ని చేసి జాతీయోద్యమం దిశగా మళ్లించేందుకు 1928లో 'ఆల్-అమీన్' (AL-AMIN) పత్రికను ప్రారంభించారు. ఆ పత్రిక ఆంగ్ల ప్రభుత్వ ఆగ్రహం కారణంగా 1939లో నిషేధానికి గురయ్యింది. 1930లో కేరళ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ ఉప్పుసత్యాగ్రహం ప్రకటించింది. ఆ కార్యక్రమాలలో మొహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ అన్నీ తానై ఉద్యమించారు. ఉప్పు సత్యాగ్రహంలో భాగంగా ఆయన తొమ్మిది మాసాల జైలు శిక్షకు గురయ్యారు. ఆ సందర్భంగా పోలీసుల దాడితో తీవ్రంగా దెబ్బతిన్న ఆయన కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. ప్రజా నాయకుడిగా ప్రజాభిమానం గడించిన ఆయన 1931లో కాలికట్ పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలో ఘన విజయం సాధించి, అధికార రాజకీయాలలోకి ప్రవేశించారు. ఆతరువాత 1934లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికి 1937లో మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి సునాయాసంగా ఎన్నికయ్యారు. అబ్దుల్ రహ్మాన్ రాజకీయనాయకుడే కాదు, నిబద్ధతగల సంస్కరణాభిలాషి. ఆయన మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారు. మహాత్ముడి పిలుపు మేరకు దళితుల ఆలయ ప్రవేశం, దళిత జనోద్ధరణ, సామాజిక సంస్కరణల దిశగా పలు కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా నిర్వహించారు. ఆ తరువాతి పరిణామాలలో 1939లో భారత జాతీయ కాంగ్రెస్‌ను వదలిపెట్టి, స్వయంగా KERALA FORWARD BLOC సంస్థను ఏర్పాటు చేశారు. జాతీయోద్యమ కార్యక్రమాలకు ఏ మాత్రం దూరం కాకుండా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో అబ్దుల్ రహ్మాన్ పాల్గొనటంతో రాజద్రోహం నేరం క్రింద 1940లో జైలుకు వెళ్ళి, 1945 సెప్టెంబర్‌లో విడుదలయ్యారు. ఆ తరువాత అఖిల భారత ముస్లిం లీగ్ వైపు మొగ్గు చూపిన ఆయన ఆనాటి నాయకులలో 'సెక్యులర్ నేత'గా తనదైన ప్రత్యేకతను నిలుపుకున్నారు. సంపన్న కుటుంబం నుండి వచ్చిన ఆయన తన యావత్తు సంపదను జాతీయోద్యమ కార్యక్రమాల కోసం, సహచరుల కోసం, సంస్కరణల దిశగా వ్యయం చేశారు. మాతృభూమి విముక్తి, జాతి జనుల సంక్షేమం ప్రధాన వ్యాపకంగా అవిశ్రాంత కృషిచేసిన మొహమ్మద్ అబ్దుల్ రహ్మాన్ సాహెబ్ 1945 నవంబర్ 22న కన్నుమూశారు.◆




MOHAMMAD ABDUL REHAMAN SAHEB (1898-1945)

Mohammad Abdul Rehaman Saheb was born in 1898 at Azhikode near Kanamganor in Kerala. His father was Abdul Rehaman Saheb and mother Aisumma. He quit his college studies in 1920 in response to the call given by Mahatma Gandhi to participate in the Khilafat and Non Cooperation Movement. He played a vital role in the Khilafat and Non Co-operation movement. He wrote an essay criticizing the anti-people policies of the British Government in 'The Hindu' Daily News Paper, for which he was imprisoned for two years in the Vellore jail. After his release from the prison, he intensified his activities. He started a magazine *'Al-Amin'* in 1928 to mould the public opinion against the tyranny of the British rule. But the magazine was banned in 1939, because of its clear-cut Anti-British stand. When the Kerala regional Congress Committee declared Salt Satyagraha in 1930, He jumped into the movement, for which he was sentenced for 9 months imprisionment. He was even brutally tortured by the British police during the Salt Satyagraha. It took a long time for him to recover from the wounds inflicted by the British police. Winning admiration as a popular leader, he got elected to the Calicut Municipality in 1931. Though he was defeated in the Central Assembly elections in 1934, he could easily won in Madras Legislative Assembly elections held in 1937. Mohammad Abdul Rehaman was not only a politician, but also a committed social reformer. He fought against the superstitions, irrational customs and traditions. He organised several programmes successfully for the development of Dalits and for the entry of Dalits into temples in response to the call given by Mahatma. Though he left the Congress in 1939 and formed *'Kerala Forward Bloc'*, he never distanced himself from the Indian National Movement. The British Government imprisoned him on the charges of treason in 1940, and was released in September, 1945. Later, he supported the All India Muslim League and got recognition as a non communal secular leader. He hailed from a wealthy family and he spent all his riches for the Indian freedom movement. Mohammad Abdul Rehaman Saheb, who fought for the emancipation of the mother land from the yoke of the British and worked relentlessly for the welfare of the fellow people till his last, died on 22 November. 1945.◆




PROF. ABDUL BARI
(1892-1947)

Source : http://www.tataworkersunion.org/History_of_Past_Presidents/Prof_Abdul_Bari.htm




ప్రొఫెసర్ అబ్దుల్ బారి (1892-1947)

"సంపూర్ణ స్వరాజ్యం' డిమాండ్‌తో ఉత్తేజితుడై జాతీయోద్యమంలో ఉద్యమించిన శ్రామిక జన శ్రేయోభిలాషి ప్రొఫెసర్ అబ్దుల్ బారి 1892లో బీహార్ రాష్ట్రంలోని షహబాద్ జిల్లా కోయిల్‌వార్‌లో జన్మించారు. 1919లో పాట్నా విశ్వవిద్యాలయంలో చదువుతూ ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంతో ఆయన రాజకీయ జీవితం ఆరంభమైంది. ఖిలాఫత్ ఉద్యమంలో బీహార్ ప్రాంతీయ ఖిలాఫత్ కమిటీ సహాయకార్యదర్శి బాధ్యతలను నిర్వహించారు. ఆ తరువాత పాట్నా విశ్వవిద్యాలయం నుండి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1921లో జాతీయ భావాల వ్యాప్తికోసం ప్రారంభించిన 'బీహార్ విద్యాపీఠ్'లో ఆయన ఆచార్యులుగా సేవలందించారు. 1923లో మోతిలాల్ నెహ్రూ స్థాపించిన స్వరాజ్య పార్టీలో చేరిన ప్రొఫెసర్ అబ్దుల్ బారి ఆ పార్టీ బీహార్ శాఖకు కార్యదర్శిగా నియమితులయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుబాష్ చంద్ర బోస్‌ల మార్గదర్శకత్వంలో ఏర్పడిన INDIAN INDEPENDENCE LEAGUE సభ్యులుగా ఆయన క్రియాశీలక పాత్రను నిర్వహించారు. రాజకీయ రంగాన చిత్తశుద్ధితో, కార్యదక్షతతో రాణిస్తున్న డాక్టర్ అబ్దుల్ బారి బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. జాతీయోద్యమ పోరాట కార్యక్రమాలలో భాగంగా భారత జాతీయ కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు 1930లో కౌన్సిల్‌కు ఆయన రాజీనామా చేశారు. నిబద్ధత గల జాతీయవాది అయినటువంటి ఆయన 1931లో జరిగిన All India Nationalist Conference కార్యక్రమాలకు హాజరయ్యారు. వ్యక్తి సత్యాగ్రహ ఉద్యమానికి మహాత్ముడు పిలుపు ఇచ్చినప్పుడు బిహార్ సత్యాగ్రహ కమిటీ సభ్యునిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత ఉప్పుసత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్న నాయకునిగా ఆయన పలు శిక్షలకు గురయ్యారు. 1937లో జరిగిన ఎన్నికలలో ప్రజలు ఆయనకు మరోమారు బ్రహ్మరథం పట్టగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా పదవిని చేపట్టారు. సామ్యవాద భావాల పట్ల మొగ్గు చూపిన ప్రొఫెసర్ అబ్దుల్ బారి 1934లో 'బీహార్ సోషలిస్టు పార్టీ' స్థాపనలో, ఆ తరువాత పార్టీ అభివృద్ధికి అవిరళ కృషి చేశారు. 1934లో పాట్నాలో జరిగిన All India Conference of Socilists workers ను ఆయన విజయవంతంగా నిర్వహించారు. All India Conference of Socialists workers కార్యనిర్వాహక అధ్యక్షునిగా పూర్తికాలాన్ని వ్యయం చేస్తూ సోషలిస్టు పార్టీ అభివృద్ధికి, సోషలిస్టు భావాల ప్రచారానికి ఆయన పాటుపడ్డారు. 1936లో అబ్దుల్ బారి మార్గదర్శకత్వంలో 'టాటా వర్క్‌ర్స్ యూనియన్' ఏర్పడింది. 1941లో జరిగిన మతకలహాల సందర్భంగా హిందూ-ముస్లిం ప్రముఖులతో కూడిన శాంతి దళాలను ఏర్పాటు చేసి మతసామరస్యం, శాంతియుత వాతావరణం కోసం ఆయన చేసిన కృషి ప్రశంసలందుకుంది. ఒకవైపున స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల కోసం మరోవైపున శ్రామిక జన సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ఏ ప్రధాన లక్ష్యం కోసమైతే నిలిచారో, ఆ లక్ష్యానికి చేరువవుతున్న సమయంలో1947 మార్చి 28న సంఘవిద్రోహక శక్తుల తుపాకి గుళ్ళకు ప్రొఫెసర్ అబ్దుల్ బారి బలయ్యారు.◆




PROF. ABDUL BARI (1892-1947)

Prof. Abdul Bari, who was inspired by the demand for 'total independence' and who took part in Indian freedom movement, and worked for the welfare of workers, was born in Koilwar Village, Shahabad District of Bihar in 1892. While he was studying in Patna University, he gave up his studies to participate in the Khilafath and Non Co-operation Movement. He was elected as the joint secretary of the Bihar regional Khilafat Committee. Later on, he finished his post graduation from Patna University. He served as a Professor in the Bihar Vidya Peeth, which was started in 1921. He joined the Swarajya Party, founded by Motilal Nehru and became the Secretary of the Party's Bihar Branch. Abdul Bari also played a vital role in the Indian Independence League, which was formed under the guidance of Pandit Jawaharlal Nehru and Netaji Subhash Chandra Bose. He got elected to the Bihar Legislative Council. But, he resigned from the Council Membership in 1930 in response to the call given by the Indian National Congress. As a committed nationalist, he had attended the All India Nationalist Conference in 1931. When Gandhi gave a call for Satyagraha Movement, Professor Abdul Bari jumped into to it as a member in the Bihar Satyagraha Committee. He very actively took Part in the historical Salt Satyagraha, which led to his imprisonment. He won with thumping majority in the elections held in 1937 and became the Deputy Speaker of the Bihar legislative Assembly. Prof. Abdul Bari, who was a staunch protogonist of socialist ideology, played a vital role in the formation of the Bihar Socialist Party. He held the All India Conference of Socialists Workers successfully in 1934 at Patna of Bihar state. As a Working President of the Bihar Socialist Party, he devoted whole of his time for the building up of the party. Prof. Bari was a trade unionist. He was the guiding force in the formation of the 'Tata Workers' Union' in 1936. He formed Peace teams consisting of Hindu-Muslim leaders during the communal riots in 1941. While India was reaching the goal of Independence Professor Abdul Bari was shot dead by anti social elements on 28 March, 1947.◆




MOHAMMAD ALI JINNAH
(1876-1948)

Source : Mohammed Ali Jinnah, Matlubul Hasan Saiyid, Lahore, 1945.



మొహమ్మద్ అలీ జిన్నా (1876-1948)

భారత ఉపఖండం రాజకీయాలను భౌతికంగా, బౌద్ధికంగా ప్రభావితం చేసిన నేతగా చరిత్రలో నిలచిపోయిన మొహమ్మద్ అలీ జిన్నా 1876 డిసెంబర్ 25న జన్మించారు. తల్లితండ్రులు మితిబాయి జిన్నా, పూంజా జిన్నా భాయ్. 1892లో ఉద్యోగరీత్యా లండన్ వెళ్ళిన ఆయన పట్టుదలతో న్యాయశాస్త్రం అభ్యసించి 19ఏండ్ల వయస్సులో బారిష్టర్ అయ్యారు. ఇంగ్లాండ్‌లో దాదాభాయి నౌరోజీ లాంటి నేతలు ఆయనకు పరిచయమయ్యారు. 1896లో ఇండియా తిరిగి వచ్చి బొంబాయిలో న్యాయవాదిగా స్థిరపడ్డారు. ఆంగ్లేయులు భారతీయుల పట్ల చూపుతున్న వివక్షను ఆయన ఖండించారు. ప్రముఖ నాయకులు గోపాలకృష్ణ గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ లాంటి ప్రముఖులతో సత్సంబంధాలు ఏర్పర్చుకున్న జిన్నా 1906లో ముస్లింలీగ్‌ను కాదంటూ భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఆయన ఎంపికయ్యారు. జాతీయ కాంగ్రెస్‌లో కొనసాగుతూ 1913లో ముస్లింలీగ్‌లో చేరిన జిన్నా 1916 నాటికి లీగ్ అధ్యక్షులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య సఖ్యత కుదిర్చేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా 'లక్నో ఒప్పందం' ఉనికిలోకి వచ్చింది. 1919లో అనిబిసెంట్ నేతృత్వంలోని 'హోంరూల్' ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. 1920లో జాతీయ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. 1923లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ముస్లిం సభ్యునిగా ఎన్నికయ్యారు. 1924లో లీగ్‌ను జిన్నా పునర్‌వ్యవస్థీకరించారు. స్వాతంత్ర్య సాధనకు హిందూ-ముస్లింల మధ్య సఖ్యత అత్యవసరమని భావించి, ఐక్యత లక్ష్యంగా 1927లో జిన్నా రూపొందించిన 14 సూత్రాల కార్యక్రమాన్ని కాంగ్రెస్ తిరస్కరించింది. 1930 నాటి రౌండ్ టేబుల్ సమావేశం విఫలమయ్యాక స్థానిక రాజకీయాల మీద కినిసిన జిన్నా 1930లో ఇంగ్లాండ్ వెళ్ళి న్యాయవాదిగా స్థిరపడ్డారు. ముస్లిం లీగ్ నేత లియాఖత్ అలీ ఖాన్ లాంటి ప్రముఖుల విజ్ఞప్తుల మేరకు 1936లో ఆయన తిరిగి ఇండియా వచ్చి ముస్లింలీగ్‌ను బలోపేతం చేశారు. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా జరిగిన ఎన్నిల ఫలితాల నేపథ్యంలో ఐక్య భారతదేశంలో ముస్లింలకు తగినంత రాజకీయ భాగస్వామ్యం లభించడం అసాధ్యమని నిర్ణయానికి వచ్చారు. చౌదరి రహమత్ అలీ ప్రతిపాదించిన 'పాకిస్తాన్' ఆలోచనను గతంలో చిన్నపిల్లల చేష్టగా కొట్టిపారేసిన జిన్నా 1940లో లీగ్ చేసిన లాహోర్ తీర్మానం ద్వారా 'పాకిస్తాన్' దిశగా పావులు కదిపారు. పాకిస్తాన్ జాతీయోద్యమ ప్రచారం నిమిత్తం 1941లో Dawn పత్రికను ఆరంభించారు. అప్పటినుండి 'పాకిస్తాన్' లక్ష్యంగా సాగిన జిన్నా, భారత విభజన తరువాత పాకిస్తాన్ ప్రప్రథమ గవర్నర్ జనరల్‌గా, 1947 ఆగస్టు 11న పాకిస్తాన్ శాసనసభ, రాజ్యాంగ ఏర్పాటు తదితర కార్యక్రమాల ప్రారంభించారు. 1940 నుండి ఆయనను వేధిస్తున్న క్షయ వ్యాధి తీవ్రతరం కావడంతో, మహాత్మాగాంధీచే 'గొప్ప నాయకుడు' (Quaid-e-Azam) పాకిస్తాన్ ప్రజలచే 'జాతిపిత' (Baba-e-Qaum)గా గౌరవించబడిన మొహమ్మద్ అలీ జిన్నా 1948 సెప్టెంబర్ 11న కరాచీలో కన్నుమూశారు. ◆



MOHAMMAD ALI JINNAH (1876-1948)

Mohammad Ali Jinnah, who intellectually and physically influenced modern politics of the Indian Sub Continent, was born on 25 December, 1876. His parents were Poonja Jinnahbai and Mithibai Jinnahbhai. He went to England in 1892 for seeking employment, where he studied Law and became a Barrister at the very young age of 19 years. He met leaders like Dada Bhai Nouroji in England. Mohammad Ali Jinnah returned to India in 1896 and started practice as an advocate. He strongly condemned the bias shown against Indians by the British officials. He was closely moving with famous leaders like Gopala Krishna Gokhale, Surendranath Benarjee etc. He joined the Indian National Congress in 1906 rejecting to join the Muslim League. He got elected to Imperial Legislative Council. While continuing with the National Congress, he joined the Muslim League in 1913 and became its President in 1916. The Lucknow pact came into existence due to the efforts of Jinnah to bring about good relations between the Congress and the League. Jinnah participated in the 'Home Rule' Movement started by Anne Besant in 1919. Later, he distanced himself from the Indian National Congress in 1920. He got elected to the Central Legislative Assembly in 1923 as a Muslim Leauge Candidate. He reorganised the Muslim League in 1924 very actively. He believed that the harmony between the Hindus and Muslims is essential to achieve independence, so that he proposed 14 points plan. But, the Congress rejected it. When the first Round Table Conference in 1930 failed, he sulked on the Indian politics and migrated to England, where he started his legal practice. He returned to India in 1936 at the requests of the leaders like Liyakhat Ali Khan etc. and strengthened the Muslim League. After seeing the elections results, conducted as per the Indian Government Act 1935, he came to the conclusion that Muslims can not get their due share in the politics in undivided India. Though Jinnah initially rubbished the proposal of 'Pakistan' coined by Choudhury Rehamat Ali Khan, later, he himself took steps to form 'Pakistan' after the passing of Lahore resolution of Muslim Leauge in 1940. He started a newspaper 'Dawn' in 1941 to propagate the Pakistan National Movement. Since then, he moved forward towards the formation of Pakistan as his main ambition. He became the first Governor General of Pakistan after independence. As the first Governor General, he started the formulation of the Constitution and the formation of the Legislature on 11 August, 1947. By that time, his health deteriorated because of TB from which he had been suffering since 1940. Mohammad Ali Jinnah, who was praised by Mahatma Gandhi as 'Quaid-e-Azam' (Great Leader), by Gopalakrishna Gokhale as 'an ambassador of Hindu-Mulsim Unity' and adored by the people of Pakistan as ''Baba-i-Qaum' died on 11 September, 1948 in Karachi.◆



GHULAM HUSSAIN HIDAYATULLAH
(1879-1948)

Source : Govt. of Pakistan Stamps Series of 'Pioneers of Pakistan'.




గులాం హుసేన్ హిదాయతుల్లాహ్ (1879-1948)

'గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ అఫ్ సింధ్' గా ప్రఖ్యాతి గడించిన గులాం హుసేన్ హిదాయతుల్లాహ్ ప్రస్తుత పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రం, షికార్‌పూర్‌లోని జమీందారి కుటుంబాన 1879లో జన్మించారు. స్వస్థలంలో ప్రాథమిక విద్య తరువాత కరాచి, బాంబేలలో ఉన్నతవిద్య పూర్తిచేసి న్యాయవాదిగా ప్రాక్టిస్ ఆరంభించారు. ఆయన న్యాయవాద వృత్తి కంటె కూడా సమకాలీన రాజకీయాలు, సాంఘిక సంస్కరణలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.తొలిసారిగా హైదరాబాద్ (సింధ్) పురపాలక సంఘం ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యి, క్రమంగా సింధ్ ప్రాంతీయ బోర్డుకు అనధికారిక అధ్యక్షునిగా, 1912లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఆయన ఎదిగారు. అంటరానితనం, కులం, శాఖాపరమైన విభజనలను తొలుత నుండి వ్యతిరేకించిన ఆయన మహిళలకు చట్టబద్దమైన సమాన హక్కులను కల్పించాలని డిమాండ్ చేస్తూ, ఆ దిశగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. స్వయంగా ధనికుడు కాకపోయినా అవసరార్థులను ఆదుకునేందుకు ఎన్నడూ వెనుకాడని హిదాయతుల్లా ప్రతి ఒక్కరికి ప్రాథమిక విద్య తప్పనిసరి చేయాలని ప్రతిపాదించారు. 1920 వరకు బొంబాయి కౌన్సిల్ సభ్యునిగా కొనసాగిన ఆయన అన్ని సామాజిక జనసముదాయాల సమస్యల పరిష్కారం, బడుగు-బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు, మహిళలకు ఓటు హక్కు కల్పించటం కోసం నిరంతరం కృషి సాగించారు. మాంటేగ్-చేమ్స్‌ఫర్డ్ సంస్కరణ ఫలితంగా 1921లో బొంబాయి ప్రభుత్వంలో స్థానిక సంస్థల మంత్రిగా నియుక్తులై ఏడు సంవత్సరాల పాటు ఆ బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో 'బొంబాయి గవర్నర్ కార్యనిర్వాహక కమిటీ సభ్యుని'గా ఎంపికైన ఆయన చాలా కాలం బాధ్యతలను నిర్వహించి, చివరకు కౌన్సిల్ ఉపాధ్యక్ష పదవి నుండి విరమణ పొందారు. ఆయన ప్రతిభకు తార్కాణంగా 1934 నుండి 36 వరకు కేంద్ర అసెంబ్లీలో సభ్యునిగా నియుక్తులయ్యారు. ఆ తరువాత బొంబాయి ప్రెసిడెన్సీలో భాగంగా ఉన్న సింధ్‌ను ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించాలంటూ హిదాయతుల్లా తన సహచరులతో అవిశ్రాంతంగా ఉద్యమించారు. ఆ దిశగా ముమ్మరంగా సాగిన ప్రయత్నాల ఫలితంగా 1937లో బొంబాయి నుండి సింధ్ విడివడి ప్రత్యేక ప్రాంతమయ్యింది. స్వతంత్ర భావాలను వ్యక్తంచేయడంలో ఎన్నడూ వెనుకాడని ఆయన ప్రత్యేక నియోజకవర్గాలను, ముస్లిం లీగ్ వేర్పాటువాదాన్ని తీవ్రంగా నిరసించారు. స్వతంత్రంగా రాజకీయ భవిష్యత్తుకు బాట వేసుకుని సింధ్ ప్రాంతపు తిరుగులేని నాయకుడిగా ఎదిగిన ఆయన 1936లో అఖిల భారత ముస్లిం లీగ్ సభ్యత్వం స్వీకరించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 1937లో సింధ్ ప్రాంతం ప్రప్రథమ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1947నాటి విభజన తరువాత పాకిస్తాన్‌లో సింధ్ రాష్ట్రం తొలి గవర్నర్‌గా హిదాయతుల్లా నియుక్తులయ్యారు. చివరివరకు స్వతంత్ర భావాలను వ్యక్తంచేయడంలో ఏమాత్రం రాజీపడని నాయకుడిగా నిలచిన సింధ్ ప్రజల హృదయాధినేత గులాం హుసేన్ హిదాయతుల్లాహ్ 1948 అక్టోబర్ నాల్గున కరాచిలో కన్నుమూశారు.◆




GHULAM HUSSAIN HIDAYATULLAH (1879-1948)

Ghulam Hussain Hidayatullah, who was famous as the 'Grand Old Man of Sindh', was born at Shikarpur in Sindh Province, Pakistan in 1879. He had his primary education at Shikarpur, later he studied at Karachi and Bombay. After finishing his education, he started practice as an advocate. But, he gave more importance to the contemporary politics and social reforms than his legal practice. Ghulam Hussain Hidayatullah got elected as the Vice Chairman of Hyderabad Municipality (Sindh). Later on, he became an ex-officio president of the Sindh Regional Board. Hidayathullah was elected to the Bombay Legislative Council in 1921. He opposed the discrimination on the basis of caste, creed and religion and he also opposed untouchability. He advocated equal rights for women and organized several programmes accordingly. Though he was not wealthy, he never hesitated to help the needy. He proposed compulsory primary education for all. Ghulam Hussain Hidayatullah continued as the member of the Bombay Legislative Council till 1920. He worked for the welfare of all social groups and took more interest in protecting the rights of the backward people and the voting rights for women. He became the minister for Local Bodies in the Bombay Government as a result of Montague-Chelmsford reforms in 1921 and continued for about seven years in that post. Ghulam Hussain Hidayatullah was selected as the member of the Bombay Governor's Committee in 1928 and also successfully completed his term as the Deputy Chairman of the Council. He also continued in the Central Assembly from 1934 to 1936. He wanted separate Sindh Province by dividing it from Bombay Presidency and participated very actively in the movement for the formation of separate Sindh Province. As a result of which, Sindh was divided from Bombay Presidency in 1937. Ghulam Hussain Hidayatullah opposed the formation of separate constituencies for Muslims and Muslim League's separatist ideology. As a leader of prominence on the political arena of Sindh Province, Hidayathullah took membership in the League in 1936, won in the elections held in 1937. There upon he became the first Premier of Sindh. Later, he became the first Governor of Sindh Province, after the formation of Pakistan in 1947. Ghulam Hussain Hidayatullah who never hesitated to express his independent ideas till the end, passed away on 4 October, 1948 in Karachi.◆




MOHAMMED ISMAIL
(1892-1948)

Source : Md. Nafeezuddin, Son of Mohammed Ismail, Tenali, Guntur Dist., AP, 2004.



మొహమ్మద్ ఇస్మాయిల్ (1892-1948)

మహాత్ముని మార్గదర్శకత్వంలో ఖద్దరు ధారణ, ఖద్దరు ప్రచారాన్ని, ఖద్దరు విక్రయాన్ని ప్రధాన భాధ్యతలుగా స్వచ్ఛందంగా స్వీకరించిన మొహమ్మద్ ఇస్మాయిల్ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా నకరికల్లు గ్రామంలో 1892లో జన్మించారు. ఆయన తండ్రి మహమ్మద్ మస్తాన్ సాహెబ్. తల్లి కులుసుం బీబి. ఖద్దరు ప్రచార కార్యక్రమాలను తన జీవితంలో భాగం చేసుకున్న మొహమ్మద్ ఇస్మాయిల్ చివరకు 'ఖద్దరు ఇస్మాయిల్' గా స్థిరపడ్డారు. చిన్ననాటి నుండి గాంధీజీ పట్ల ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శిస్తూ వచ్చిన ఇస్మాయిల్ జాతీయ ఉద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. చిన్ననాటి మిత్రులు వేల్పుల గంగయ్యతో కలసి ఆయన జాతీయోద్యమం కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. మహత్ముడి స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం దిశగా కృషిచేస్తూ, ఖద్దరు ఉత్పత్తిని, ప్రజలలో ఖద్దరు వాడకాన్ని ప్రోత్సహించేందుకు నడుం కట్టారు. ఆ కృషిలో భాగంగానే తెనాలిలో ఆయన తొలి ఖాదీ షాపును 1926లో ఆరంభించారు. ఆ సంస్థను వ్యాపార దృష్టితో కాకుండా ప్రత్యేక జాతీయోద్యమ లక్ష్యంతో దాన్ని నడిపారు. రాట్నం, దారం తీయటానికి దూది, చిలపలు, తకలీలు తదితర సమస్త సామగ్రిని తెచ్చి, ఆసక్తిగల వారికి అందుబాటులో ఉంచారు. ఖద్దరు తయారీని, గ్రామీణ వృత్తి, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఆయన గ్రామాలు తిరిగారు. ఖద్దరు తయారీకి అవసరమైన సామగ్రిని తెచ్చి గ్రామాలలో గల ఆసక్తి గలవారికి అందించి ఆచరణాత్మకంగా సహకరించారు. ఆ రోజుల్లో తెనాలిలోని స్వాతంత్ర్య సమర యోధులకు ఇస్మాయిల్ ఖాదీ షాపు రహస్య కూడలి కేంద్రమయ్యింది. ఆ క్రమంలో మొహమ్మద్ ఇస్మాయిల్ కాస్తా 'ఖద్దర్ ఇస్మాయిల్' అయ్యారు. ఆయన భార్య హజరాబీబి కూడా భర్త మార్గదర్శకంలో జీవితాంతం ఖద్దరు ధరించారు. భార్యభర్తలు ఇరువురు జాతీయోద్యమంలో భాగస్వాములయ్యారు, ఆల్ ఇండియా ముస్లింలీగ్‌చే ప్రభావితులైన స్థానిక ముస్లింలు ఆయనను వ్యతిరేకించడమే కాకుండా సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. ఆ ప్రతికూల వాతావరణానికి కూడా ఏమాత్రం భయపడకుండా ఆయన జాతీయోద్యమంలో పాల్గొన్నారు. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నందుకు ఇస్మాయిల్‌ను 18 మాసాల జైలుశిక్షకు గురయ్యారు. ఆ శిక్షతో ఆరంభమై సుమారు ఆరేండ్ల జైలుజీవితాన్ని ఆయన అనుభవించారు. ఆయన తీరుతెన్నులు నచ్చని ముస్లిం లీగ్ నాయకులు కొందరు భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయాలను మానుకొమ్మని ఆయను హెచ్చరించారు. ఆ హెచ్చరికలను ఏమాత్రం ఖాతరు చేయ కుండా మతతత్వ రాజకీయాలకు అతీతంగా ఇస్మాయిల్ ముందుకు సాగారు. ఆయన వ్యతిరేకులు కొందరు ప్రాణాపాయస్థితిని కల్గించినా, జాతీయ భావాలు, ప్రజాతంత్ర లౌకిక వ్యవస్థ పట్ల అచంచల విశ్వాసం ప్రకటిస్తూ రాజీపడకుండా ముందుకు సాగారు. ఆయన రాయవెల్లూరు జైలులో ఉండగా వచ్చి కామెర్ల వ్యాధి ముదరడంతో ప్రభుత్వం ఆయనను విడుదల చేసింది. ఆ వ్యాధి తీవ్రత నుండి ఇస్మాయిల్ మళ్ళీ కోలుకోలేదు. అనారోగ్యంతో బాధపడుతూ మొహమ్మద్ ఇస్మాయిల్ స్వతంత్ర భారతంలో 1948 నవంబరు 19న ఆఖరిశ్వాస వదిలారు.◆



MOHAMMED ISMAIL (1892-1948)

Mohammed Ismail, who became synonymous with Khadi Movement in the foot steps of Mahathma Gandhi, was born in 1892 in Nakarikallu, Guntur district of Andhra Pradesh. His father was Mastan Saheb and mother Khulsum Bibi. He was inspired by Mahatma Gandhi since his childhood and was attracted towards the Indian Freedom Movement. Mohammed Ismail voluntarily took up the propaganda for and sale of Khadi in response to the call given by Mahatma Gandhi. He participated in the freedom movement along with his childhood friend Velpula Gangaiah. As he was inspired by the call of Mahatma for the Grama Swarajya, he compaigned for the use and production of Khadi among the people. He started the first khadi store in Tenali in 1926 and ran it without profit motive, but for the special cause of the National Movement. He brought cotton, charkha and other material for spinning yarn and made them available to the people who were interested in the Khadi Movement. Khaddar Ismail travelled extensively in rural areas encouraging the people to go for Khadi production and cottage industries. Khadi store of Ismail became the prime centre for the freedom fighters in Tenali for their secret meetings and activities. Thus, Mohammed Ismail became famous as ' Khaddar Ismail ' among the freedom fighters. Ismail and his wife Hajira Bibi wore Khadi till theit last breath. Though the fellow Muslims, who were under the influence of the All India Muslim League, boycotted him, he never distanced himself from the Nationalist Movement and consistently participated in it with out any fear. Mohammed Ismail was sentenced for 18 months of imprisionment for his active participation in the Civil Disobedience Movement. During the freedom struggle, he spent about six years in prison. Some of the fellow Muslims, who were under the influence of the Muslim League, had warned him to give up Congress Politics. Mohammed Ismail did not heed for such warnings and continued his mission, keeping himself above the communal politics. His attitude irked the communal forces who posed threat to his life and family. Ismail totally dedicated himself to the cause of secularism apart from freeedom stuggle. While he was in the Vellore jail he suffered from jaundice. After some time he was released as his illness became very severe. Mohammed Ismail could not recover from jaundice and succumbed to it in independent India on 19 November, 1948.◆



SHOYABULLAH KHAN

(1920-1948)

Source : Indian Express, English Daily, Dated 13-08-1995, Hyderabad.




షోయాబుల్లా ఖాన్ (1920-1948)

భారత ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామంలో ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా అక్షరాయుధాలను ఎక్కుపెట్టి హత్యకు గురైన 'ఢిల్లీ అక్బార్' సంపాదకులు ముహమ్మద్ బాఖర్ తరువాత నిజాం సంస్థానంలో పురుడు పోసుకున్న వేర్పాటువాద భావాలకు వ్యతిరేకంగా అక్షరాలనే ఆయుధాలుగా మలచుకుని పోరాటం సాగించిన అమరుడు షోయాబుల్లా ఖాన్ 1920 అక్టోబరు 17న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వరంగల్ జిల్లా, మహబూబాబాద్‌లో జన్మించారు. కుమారునిలో మహాత్ముని పోలికలున్నాయని భావించిన ఆయన తండ్రి హబీబుల్లా ఖాన్ ఆయనను 'షోయబుల్లా గాంధీ' అని పిలుచుకున్నారు. చిన్నతనం నుండి అహింసా సిద్దాంతాలకు షోయాబ్ ప్రభావితులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ చేశాక జర్నలిజంను ప్రధాన వృత్తిగా ఆయన స్వీకరించారు. జాతీయ భావాలను ప్రోత్సహిస్తున్న 'తేజ్' ఉర్దూ వారపత్రికలో జర్నలిస్టుగా ఉద్యోగం చేశారు. ఆ సందర్భంగా నిజాం నవాబు తాబేదార్ల అమానుష కృత్యాలను విమర్శిస్తూ పలు వ్యాసాలు రాశారు. ఆ విమర్శలు సహజంగా పాలక వర్గాలకు రుచించ లేదు.ఆ కారణంగా 'తేజ్' పత్రిక నిషేధానికి గురయ్యింది. ఆ తరువాత ఆయన యం.నరశింగరావు ఆధ్వర్యంలో నడుస్తున్న 'రయ్యత్' ఉర్దూ పత్రికలో చేరారు. ఆయన ఎక్కడున్నా ఎటువంటి రాజీలేకుండా తన వ్యాసాంగాన్ని కొనసాగించారు.పాలకవర్గాల దాష్టీకాలను, రజాకారుల దుర్మార్గాలను ఎండగడ్తూ రాస్తూ రావడంతో 'రయ్యత్' కూడా మూతపడింది. చివరకు భార్య, తల్లి ఆభరణాలను అమ్మి 1947 నవంబరు 15న 'ఇమ్రోజ్' ఉర్దూ పత్రికను ఆరంభించారు. నిబద్ధతగల కలం యోధునిగా మత దురహంకారం,నిరంకుశత్వం మీద రాజీలేని సమరం సాగించారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలంటూ ఆయన సంపాదకీయాలు రాశారు. ప్రజలు సాగిస్తున్న విలీనోద్యమానికి పూర్తి స్థాయి మద్దతు తెలుపుతూ, దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం అవసరాన్ని వివరిస్తూ నిజాం నిరాకరణ వెనుక గల స్వార్థ రాజకీయాలను బహిర్గతం చేస్తూ వ్యాసాలు ప్రచురించారు. ఈ రాతలు పాలకులకు కంటకప్రాయం కాగా నవాబు తొత్తుల నుండి ఆయనకు హెచ్చరికలు వచ్చినా, ఆయన భయపడ లేదు.1948 ఆగస్టు 21 అర్ధరాత్రి సమయంలో ఆయన, ఆయన సహచరుడు, బావమర్ది ముహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ 'ఇమ్రోజ్' కార్యాలయం నుండి ఇంటికి బయలుదేరారు. ఆ దారిలో పొంచి ఉన్న కిరాతక శత్రువు జరిపిన దాడి, కాల్పులలో షోయాబ్ నేల కూలారు. ప్రజలలో చైతన్యాన్ని రగిలిస్తూ ప్రభుతను కూడా భయకంపితుల్ని చేసినట్టి సంపాదకీయాలు రాసిన ఆయన చేతులను దుండగులు నరికివేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, 'మరణం అనివార్యం. చావు నుండి ఎవ్వరూ తప్పించుకోలేరు. ఆ మరణం ఒకలక్ష్యం కోసం సంభవిస్తే గర్వించాలి. నేను దేశం కోసం మరణిస్తున్నందుకు మీరు సంతోషించాలి' అని బంధు-మిత్రులను సముదాయించిన కలంయోధుడు షోయాబుల్లా ఖాన్ 1948 ఆగస్టు 22 తెల్లవారుజామున హైదరాబాద్‌లో కన్నుమూశారు.◆




SHOYABULLAH KHAN (1920-1948)

Shoyabullah Khan, who fought against the separatist ideas which arose in the Nizam State, with his powerful writings, was born on 17 October, 1920 in Mahaboobabad of Warangal district of Andhra Pradesh. Since he looked like Mahathama Gandhi, his father Habibullah Khan used to call him 'Shoyabullah Gandhi'. Shoyab was influenced by non-violence ideology of Mahathma Gandhi right from his childhood. He entered into journalism after graduating himself from the Osmania University. He worked for the Urdu weekly *'Tez'*, which encouraged and propagated the nationalist ideology. He wrote several articles criticizing the inhuman atrocities of the henchmen of the Nawab of Nizam. This led to imposition of ban on the *'Tez'* weekly by the Nizam Government. Later, he joined the *'Rayyath'* Urdu magazine, which was run by M.Narasingha Rao. He continued his pen in the launching of criticism on the cruelty of Razakars and inhuman acts of the Nizam government in that magazine also, which led to forcible closure of the magazine. After the closure of the *'Rayyath'*, Shoyabullah started his own Urdu magazine *'Imroz'* on 15 November, 1947, by selling the ornaments of his mother and wife. He fought against communalism and tyranny of the Nizam Government and its henchmen without compromise. When India got independence in 1947, he wrote editorials demanding the merger of the Hyderabad State with the Indian Union. He supported the People's Movement for the merger and wrote several articles explaining the necessity for the merger of the Nizam State with the Indian Union. He exposed the selfish motives of Nizam in opposing the merger. He was threatened by the Nizam's henchmen for his writings. But, he did not care their warnings and threats and continued his nationalist mission. As a result, while coming back from his 'Imroz' office with his collegue and brother-in-law Mohammed Khan, he was assaulted brutally by his opponents , who chopped off his hands and shot at him on 21 August, 1948 midnight. Shoyabullah Khan succumbed to the injuries in the early hours of 22 August ,1948 in Hyderabad. Prior to his death, while getting treatment in the hospital, he said to his relatives and friends, 'Death is inevitable. Nobody can escape from death. One must feel proud if the death occurs in course of the journey for a cause. You must feel proud of me, because I am dying for the Nation'.◆




MOULANA SHAFI DAWOODI
(1875-1949)

Source : Life and Times of Moulana Shafi Daudi, Imbesat Daudi (Grand Son of Shafi Daudi), Rajendra Prasad Academy, Delhi,2013.




మౌలానా షఫి దావూది (1875-1949)

రానున్న కాలంలో అధికార రాజకీయాలలో సమగ్రతా భావన కంటె సంఖ్యాబలం పెత్తనం చలాయిస్తుంది కనుక రాజ్యాధికారంలో తగినంత భాగస్వామ్యం లభించని అల్పసంఖ్యాక వర్గాల జన సమూహాల కోసం ప్రత్యేక ఏర్పాటు తప్పనిసరని ప్రకటించిన మౌలానా షఫి దావూది బీహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్ జిల్లా దావూద్‌నగర్‌లో 1875 అక్టోబర్ 27న జన్మించారు. 1895లో మెట్రిక్ పూరిచేసి కలకత్తా విశ్వవిద్యాలయంలో బి.ఎ, బి.యల్ చేసిన ఆయన న్యాయవాదిగా స్థిరపడ్డారు. 1917లో తొలిసారిగా మహాత్మా గాంధికి పరిచయమైన షఫీ దావూది ఇటు ఖిలాఫత్ ఉద్యమంలో, అటు సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొనేందుకు న్యాయవాద వృత్తిని వదలుకున్నారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులయ్యారు. 1920 అక్టోబర్ 21న బీహార్ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో బీహార్ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన షఫీ దావూది పూర్తి స్థాయిలో జాతీయోద్యమం బాట పట్టారు. ఆయన ఆధ్వర్యంలో 'ఖ్వామి సేవాదళ్' 'చరఖా సమతి' లు ఏర్పాటయ్యాయి. మహత్ముడి ఆదేశాల మేరకు మధ్యపాన నిషేధం, విదేశీ వస్తువుల బహిష్కరణ, వయోజన విద్య, ఖద్దర్ ధారణ తదితర కార్యక్రమాలను మౌలానా షఫి దావూది ముమ్మరంగా చేపట్టారు. మౌలానా చర్యల పట్ల, ఆయన కార్యక్రమాల పట్ల ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం 1921-22లో ఏడాదిపాటు జైలుశిక్షకు గురిచేసింది. భారత జాతీయ కాంగ్రెస్ ముజఫర్‌పూర్ జిల్లా అధ్యక్షులుగా ఆయన రెండుసార్లు బాధ్యతలు నిర్వహించారు. 1923లో చిత్తరంజన్ దాస్, పండిత మోతిలాల్ నెహ్రూల నేతృత్వంలో ఏర్పడిన 'కాంగ్రెస్ స్వరాజ్యపార్టీ'లో మౌలానా షఫి చేరారు. 1924లో, 1927లో 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ' సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యారు. 1928లో పండిత మోతిలాల్ నెహ్రూ రూపొందించిన 'నెహ్రూ నివేదిక'తో ఆయన విభేదించారు. ఆయన స్వరాజ్య పార్టీ నుండి వైదొలిగి మౌలానా ఫజల్-యే-హుసైన్‌తో కలసి 'ఆల్ ఇండియా ముస్లిం కాన్ఫెరెన్స్' ఏర్పాటు చేశారు. జాతీయోద్యమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించేందుకు 'ఇత్తేహద్' ఉర్దూ పక్షపత్రికను ఆరంభించారు. 1928 నుండి 1935 వరకు 'సెంట్రల్ కౌన్సిల్'లో సభ్యునిగా బాధ్యతలను నిర్వహించారు. 1931 నాటి ద్వితీయ రౌండ్ టేబుల్ సమావేశాలకు అల్లామా మహమ్మద్ ఇక్బాల్, మౌలానా షౌకత్ అలీలతో కలసి హజరయ్యారు. 1937 'మజ్లిస్-యే-అహారార్' లో చేరి 1937 నాటి ఎన్నికల్లో ఆయన ఓటమి పొందారు. ఆ ఓటమి తరువాత మౌలానా షఫి దావూది క్రియాశీలక రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకున్నారు. న్యాయవాద వృత్తిని పునఃప్రారంభించిన ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలలో నిమగ్నమైయ్యారు. 1947లో జరిగిన భారత దేశ విభజన జరిగిన సమయంలో స్వదేశం వదలి పాకిస్థాన్‌కు వెళ్ళవద్దదని స్థానిక ప్రజలకు ఆయన హితవు పలికారు. చివరివరకు న్యాయవాదిగా ప్రజల సమస్యలను గుర్తించి ప్రజల పక్షాన నిలచి స్వయంగా పరిష్కరిస్తూ, సంఘసేవా కార్యక్రమాలలో గడిపిన మౌలానా షఫి దావూది 1949 జనవరి ఒకటిన కన్నుమూశారు.◆




MOULANA SHAFI DAWOODI (1875-1949)

Moulana Shafi Dawoodi, who declared that a special arrangement is a must for the minority communities who may not get enough share in the political power as a result of having less numerical strength in the days to come, was born on 27 October, 1875 in Dawood Nagar of Mujafarpur district of Bihar state. His farther's name was Mohammed Hasan. Dawoodi completed matriculation in 1895 and did his B.A., and B.L. from Calcutta University. He started practising as an advocate in Calcutta. He came into contact with Mahathma Gandhi for the first time in 1917. There upon, he left his practice of law and joined Indian National Congress in 1920 to jump into Khilafath and Non-Cooperation Movements. He was elected chairman of Bihar Provincial Congress Committee on 21 October, 1920. He formed *'Quami Sewadal'* and 'Charakha Samithi' in response to Gandhiji's call and undertook programmes such as Prohibition of liquor, boycotting foriegn goods, Adult Education and wearing Khadi. Angered at his activities, the British Government imprisioned him for a year in 1921-1922. He worked twice as the chairman of Mujafarpur Congress Committee. In 1923 he joined 'Congress Swaraj Party' which was formed under the leadership of Chittaranjan Das and Mothilalal Nehru. He was elected Member of Central Legislative Assembly in 1924 and again in 1927. In 1928, he differed from 'Nehru Report' and left Swarajya Party to form 'All India Muslim Conference' in assocation with Fazal-e-Hussain. He started an Urdu forthrightly *'Ittehad'* to provide publicity to activities of National Movement. He served as a member of 'Central Council' from 1928 to 1935. He attended Second Round Table Conference that was held in London along with Moulana Showkath Ali in 1931. He joined *'Majlis-e-Ahara'* in 1937 and was defeated in the elections. Since then, he stayed away form politics and involved himself in social service activities while practising law. During partition of India, he appealed to Muslims not to leave India for Pakistan. Practising law and rendering service till his last breath, Moulana Shafi Dawoodi passed away on 1 January, 1949.◆




YOUSUF JAFAR MEHAR ALI
(1903-1950)

Source : Yusuf Meherally, M.Dandavathe, National Book Trust of India, New Delhi, 1993.




యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ (1903-1950)

జాతీయోద్యమ చరిత్రలోని ప్రధాన పోరాట ఘట్టాల నరనన నిలచిన 'సైమన్ గోబ్యాక్' ఉద్యమంలో విప్లవించిన యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ 1903 సెప్టెంబర్ 3న బొంబాయిలోని సంపన్న పారిశ్రామికవేత్తల కుటుంబంలో జన్మించారు. బ్రిటిష్ పాలకుల చర్యలకు వ్యతిరేకంగా నిప్పులు కురిపించే ఆయన విద్యార్థిగా నున్నప్పుడే, The British rulers are like dogs. If you kick them, they will lick you. But if you lick them, they will kick you అని నినదించారు. 1925లో 'యంగ్ ఇండియా సొసైటీ' ఆరంభించి యువజనుల ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 1928 జనవరి 21 నాటి సమావేశంలో సొసైటీచే 'సంపూర్ణ స్వరాజ్యం', 'సైమన్ కమీషన్ బహిష్కరణ' తీర్మానాలు చేయించారు. అనాడు 'సంపూర్ణ స్వరాజ్యం' పిలుపును కొందరు ప్రముఖ నాయకులు ఆ తీర్మానాన్ని 'చిన్నపిల్లల చేష్ట'లని ఎద్దేవా చేశారు. ఆ విమర్శకు సమాధానంగా THE CHILD IS THE FATHER OF THE MAN అని యూసుఫ్ మెహర్ అలీ ఘాటైన సమాధానమిచ్చారు. 1928 ఫిబ్రవరి 3న సైమన్ కమీషన్ బృందం బొంబాయి లోని మోల్ స్టేషన్‌లో ఓడ దిగగానే, పథకం ప్రకారంగా పోలీసు వలయాన్ని ఛేదించుకుని ముందుకెళ్ళి, 'సైమన్ గోబ్యాక్' అని నినదించి సంచలనం సృష్టించారు. ఆ చర్యకు ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం ఆయన మీద పలు ఆంక్షలు విధించింది. ఆయను న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు అనుమతిని నిరాకరించింది. యువతకు సైద్ధాంతిక అవగాహన, ప్రపంచ పరిణామాల చరిత్ర అధ్యయనం, సత్ఫలితాలను సాధించగల ఆచరణాత్మక వ్యూహాల పరిజ్ఞానం అవసరమని ఆయన భావించారు. ఆ దిశగా లక్ష్యాలను ప్రచారం గావించేందుకు VANGUARD వారపత్రికను ఆయన నడిపారు. యువతకు వివిధ జాతీయ-అంతర్జాతీయ అంశాల మీద ఆయన అధ్యయన తరగతులను నిర్వహించారు, పలు గ్రంథాలను ప్రచురించారు. ఈ చర్యల వలన యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ పలుమార్లు పోలీసుల దాష్టీకాన్ని, జైలు జీవితాన్ని రుచిచూడాల్సి వచ్చింది. జైలులో విచారణ ఎదుర్కొంటున్న నిందితులు, ఖైదీల హక్కుల కోసం పోరాడటమే కాకుండా దుర్భరంగా జీవితాలు గడుపుతున్న గుమాస్తాల బ్రతుకుల్లో వెలుగులు నింపిన SHOPS AND ESTABLISHMENT ACT ఉనికిలోకి రావడానికి కారణమయ్యారు. 1940లో ప్రారంభమైన వ్యక్తి సత్యాగ్రహోద్యమంలో ఆయన చురుకైన పాత్ర నిర్వహించారు. ఆంగ్ల ప్రభుత్వాన్ని భయకంపితుల్ని చేసిన 'క్విట్ ఇండియా' నినాదం సృష్టికర్తగా యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ ఖ్యాతిగడించారు. 1948 మార్చిలో జరిగిన బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలలో 'సోషలిస్టు పార్టీ' అభ్యర్థిగా విజయం సాధించారు. ఒక శాసనసభ్యుని పాత్రను ప్రజల ప్రతినిధిగా ఆచరణాత్మకంగా నిర్వహించి పలువురికి ఆదర్శమయ్యారు. జాతీయోద్యమంలో పలుమార్లు లాఠీ దెబ్బలను రుచి చూస్తూ, జైలు జీవితం గడిపిన యూసుఫ్ ఆ శిక్షలు, దెబ్బల ప్రభావం వలన ఎరవాడ జైలులో ఉన్నప్పుడు అనారోగ్యం పాలయ్యారు. ఆ ఆనారోగ్యం నుండి మళ్ళీ కోలుకోని యూసుఫ్ జాఫర్ మెహర్ అలీ 1950 జులై 2న తుదిశ్వాస వదిలారు.◆



YOUSUF JAFAR MEHAR ALI (1903-1950)

Yousuf Jafar Mehar Ali, who played an active role in 'Simon Go Back' movement which ranked as one among the prominent episodes in the history of Indian National Movemnet, was born on 3 September, 1903 in Bombay in a rich industrialist's family. He used to criticise the inhuman acts of the British rulers since his student days. He made a sharp comment on them as '*The British rulers are like dogs. If you kick them, they will lick you. But if you lick them, they will kick you*'. He started 'Young India Society' in 1925 and initiated the youth movement. He held a meeting of the society on 21 January, 1928 and made resolutions in favour of 'Total Independence' and on 'Boycott of Simon Commission'. But, some of the prominent leaders of the day described the resolutions as childish activities. He retorted by saying 'The child is the father of the man'. When Simon Commission reached Bombay and stepped down from the ship at Mole Station, he reached there escaping through the police cordon and shouted 'Simon Go Back'. As a result, the British Government debarred him from his legal practice. Yousuf Jafar Mehar Ali was of the view that youth require ideological awareness, study of history and knowledge of the practical strategies. Thus, he started '*Vanguard*' weekly magazine. He also conducted training classes for youth and published several books. Because of these activities, he had to face the atrocities from the police and imprisonment several times. During one of his imprisonment periods, he fought for the rights of the under trial prisoners. He also played a vital role in getting the enactment of the Shops and Establishments Act, which benefited the shop employees. He played an active role in the Satyagraha Movement in 1940 and became famous for his slogan 'Quit India' in 1942, which sent shivers down the spines of British rulers. He won the elections for the Bombay Legislative Assembly in March, 1948, in which he contested as a candidate of the Socialist Party. He became role model to all the peoples representatives, by his sacrifices and simple living, respecting every one of his staff on par with his colleagues. Yousuf Jafar Mehar Ali, who played a leading role in the freedom movement, fell ill while he was in Yerawada Jail because of police torture. He could not recover since then and breathed his last on 2 July, 1950.◆



MOULANA HASRAT MOHANI
(1878-1951)

Source : Photo published by Hasarath Mohani Memorial Trust Library and Hall Trust (Regd), Karachi, Pakisthan.




మౌలానా హస్రత్ మోహాని (1878-1951)

స్వరాజ్యం కాదు కావాల్సింది 'సంపూర్ణ స్వరాజ్యం' అంటూ ఎలుగెత్తిచాటి మహాత్మాగాంధి అభిప్రాయానికి వ్యతిరేకంగా సభికుల్ని ఆకట్టుకుని, గాంధీజిని సయితం కలవర పెట్టించిన 'చిచ్చర పిడుగు', మౌలానా హస్రత్ మోహాని 1878లో ఉత్తరప్రదేశ్ లోని మోహన్ పట్టణంలో జన్మించారు. ఆయన తల్లితండ్రులు ఆయనకు పెట్టిన పేరు సయ్యద్ ఫజ్లుల్ హసన్. చిన్న వయస్సు నుండి మంచి ఉర్దూ కవిగా ఖ్యాతి గడించిన ఆయన కలం పేరు 'హస్రత్' కావడంలో మౌలానా హస్రత్ మోహాని పేరుతో ఆయన విఖ్యాతుడయ్యారు. పదిహేడవ ఏటనే గజల్స్ రాయటం ప్రారంభించిన ఆయన 'ఉర్దూ-ఏ-ముఅల్లా' పత్రికకు ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అరవింద ఘోష్, బాలగంగాధర తిలక్‌ల విప్లవాత్మక భావాల పట్ల ఆకర్షితులైన ఆయన చదువు పూర్తి కాగానే ఆంగ్ల ప్రభుత్వ నౌకరుగా చాకిరి చేయటం ఇష్టంలేక స్వతంత్రంగా జర్నలిస్టు జీవితం ప్రారంభించారు. బానిసత్వాన్ని ఏ రూపంలో ఉన్నా సహించని మౌలానా హస్రత్ మోహాని ఆంగ్ల ప్రభుత్వం మీద తిరుగులేని పోరు సలిపేందుకు నడుంకట్టారు. 1903లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవాత్మక భావాలతో వలసపాలకుల చర్యలను విమర్శిస్తూ వ్యాసాలు రాశారు. ఆ కారణంగా 1909లో ఆయన మీద ఆంగ్ల ప్రభుత్వం రాజద్రోహం నేరం మోపి, విచారణ తంతు జరిపి జరిమానా, జైలుశిక్ష విధించింది. మౌలానా హస్రత్ మోహాని జరిమానా కట్టలేకపోవటం వలన ఆయన సమకూర్చుకున్న అమూల్య గ్రంథాలను పోలీసులు జప్తుచేశారు. జాతీయోద్యమ కాలంలో ఆయన అత్యధిక సమయం జైలులో గడిచింది. స్వదేశీ ఉద్యమానికి ఊపిరి పోసేందుకు భార్య నిషాతున్నిసా బేగంతో కలసి భారతదేశంలోని ప్రథమ 'స్వదేశీ స్టోర్స్' ఆయన ప్రారంభించారు. ఖిలాఫత్ ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించిన ఆయన పలుమార్లు హైదరాబాద్ సందర్శించి ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమ ప్రచారం గావించారు. 1921లో అహ్మదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన 'సంపూర్ణ స్వరాజ్యం' తీర్మానాన్ని ప్రతిపాదించారు. అహింసా సిద్ధాంతాలు అన్ని సమయాలలో అనుసరించదగినవి కావంటూ సాధికారికంగా విమర్శించి గాంధీజీ ప్రశంసలు అందుకున్నారు. చివరి పరిష్కారంగా సంపూర్ణ స్వరాజ్యం సాధించేందుకు హిందూ-ముస్లిం ఐక్యత ఎంతో అవసరమని ప్రకటించిన ఆయన ఆ దిశగా ఎంతో కృషి చేశారు. సమ సమాజాన్ని కాంక్షించిన ఆయన సామ్యవాద సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారు. మహాత్ముడి కొన్ని విధానాలు నచ్చక 1928లో జాతీయ కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి ముస్లిం లీగ్ వైపు ఆయన మొగ్గు చూపినా లీగ్ వేర్పాటువాదం సరికాదన్నారు. 1946 నాటి అసెంబ్లీ ఎన్నికలలో లీగ్ అభ్యర్థిగా ఎన్నికైనప్పటికి భారత విభజనను వ్యతిరేకించారు. 1947 తరువాత కూడా పలుమార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. స్వతంత్ర భారతావనిలో కూడా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తాను ఏర్పర్చుకున్న బాటన సాగిన విప్లవకారుడు మౌలానా హస్రత్ మోహాని లక్నోలో 1951 మే13న కన్నుమూశారు.◆




MOULANA HASRAT MOHANI (1878-1951)

Moulana Hasrat Mohani, who spoke eloquently on the necessity of 'Total Independence' opposing the 'Self Rule' concept of Gandhiji and impressed the audience while causing discomfiture to Gandhiji, was born in 1878 in a small town Mohan in Uttar Pradesh. His actual Name was Syed Fazl-ul-Hasan. He was recognized as a talented poet. He started writing ghazals when he was only 17 years of age under pen name 'Hasrat'. So he became popular as Moulana Hasrat Mohani. He also worked as the Editor of the *'Urdu-e-Muallah'* magazine. He was attracted to the revolutionary ideas of Aurabindo Ghosh and Bala Gangadhar Tilak. After completing his education, he did not want to serve in a job and therefore preferred to become a journalist. He opposed slavery in all forms and fought against the British. He joined the Indian National Congress in 1903. He wrote several articles criticizing the British rulers; as a result, he was accused of treason and was sent to jail by the British government in 1909. He was unable to pay the fine imposed on him and consequently the police seized the rare books collected by him. He spent most of his time in different jails during the National Movement. He started the first 'Swadeshi Stores' along with his wife Nishatunnisa Begum to support the cause of the National Movement. He played a vital role in the Khilafat Movement, during which he visited Hyderabad several times to propagate Khilafat and Non Co-operation Movements. Moulana Hasrat Mohani moved the resolution for 'Total Independence' at the Congress Session held in 1921 in Ahmadabad. He criticized the absolute application of Non-Violence saying that it was not suitable for all situations, for which he even received praise from Mahatma Gandhi. Later on, Moulana Hasrat Mohani was attracted towards socialist ideology. In the year 1928, he quit the Indian National Congress, because he differed from certain policies adopted by Mahatma Gandhi. Though he was supporting the Muslim League, he opposed the idea of the Muslim League for the division of the Nation. Moulana Hasrat Mohani got elected in the Assembly elections held in 1946 as a candidate of the Muslim League; but Hasrat Mohani opposed the division of India at every stage. Even after Independence, his commitment to his Socialist and Secular ideology continued unabated. Moulana Mohani, who got elected as a Member of Parliament several times even after 1947 served the people in his own way. At last on 13 May, 1951 Moulana Hasrat Mohani breathed his last in Lucknow.◆




MUFTI KIFAYATULLAH
(1872-1952)

Source : Mufthi Masood Ahamed, Nephew of Freedom Fighter Habib-ur-Rehman Ludhianvi, Pakistan.



ముఫ్తి ఖిఫాయతుల్లా 1872-1952

బ్రిటిష్ పాలకులతో పోరాడటం ముస్లింల తిరుగులేని విధిగా ప్రకటించటం మాత్రమే కాకుండా స్వరాజ్యం కోసం తానుగా ఉద్యమించి ఉద్యమ వారసులను కూడా తయారు చేసుకున్న ప్రముఖ ధార్మికవేత్త ముఫ్తీ ఖిఫాయతుల్లా 1872లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షాజహన్‌పూర్‌లో జన్మించారు. మదరసా విద్య పూర్తయ్యాక ప్రముఖ విద్యాసంస్థ దేవ్‌బంద్‌లో చేరారు. బ్రిటిషర్ల మీద తిరుగులేని పోరాటం సాగించిన యోధులు, ఆ విద్యాసంస్థ ప్రధానాచార్యులు మౌలానా మహమ్మద్ హసన్ ప్రభావంతో ఆయన జాతీయోద్యమంలో ప్రవేశించారు. విద్యాభ్యాసం పూర్తిచేసి ఢిల్లీ వచ్చిన ఆయన 'అంజుమన్-ఏ- హిదాయతుల్-అల్-ఇస్లాం' కు చెందిన పాఠశాల నిర్వహణా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలలో దిగజారి పోతున్న ధార్మిక, నైతిక విలువలను పెంపొందించేందుకు మౌల్వీ హఫీజ్ అబ్దుల్ ఘనీతో కలసి 'కితాబ్ ఖాన్-ఏ-రహిమియ్యా' అను ప్రచురణ సంస్థను స్థాపించారు. జాతీయోద్యమంలో ప్రధానపాత్ర పోషించిన 'జయాయత్-ఎ-ఉలేమా -ఏ హింద్' అధ్యక్షునిగా 1919 నుండి 1942 వరకు కిఫాయతుల్లా బాధ్యతలు నిర్వహించారు. మాతృదేశం పరాయి పాలనలో మగ్గుతున్నంత కాలం తమ ధార్మిక విద్యా ప్రచారానికి, మత స్వేచ్ఛకు, ప్రజల సంపూర్ణ స్వాతంత్ర్యానికి ఏమాత్రం అవకాశం ఉండదని ప్రకటిస్తూ ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆంగ్ల ప్రభుత్వం మీద తిరుగుబాటు మహాత్ముని మార్గ నిర్దేశనంలో సాగాలని, సాయుధ పోరాటాలు సత్ఫలితాలను సాధించలేవన్నారు. 1930లో శాసనోల్లంఘనోద్యమంలో ఢిల్లీ ప్రజానీకానికి నేతృత్వం వహించారు. ఆ కారణంగా ఖిఫాయుతుల్లాకు జైలుశిక్ష పడింది. అప్పటి నుండి కఠిన కారాగారవాస శిక్షలు ఆయనకు సాధారణ అనుభవాలయ్యాయి. జాతీయోద్యమం నుండి ఖిఫాయతుల్లాను దూరంచేయాలని బ్రిటిష్ పాలకులు ఆర్థిక సదుపాయాలు, అధికారిక హోదాలు లాంటి ప్రలోభాలు చూపారు. ఆంగ్లేయుల ఎత్తులను పూర్తిగా తిరస్కరిస్తూ 'స్వాతంత్ర్యం కోసం పోరాటం ముస్లింల మతపరమైన విధి' అని ఆయన స్పష్టం చేశారు. జహూళ జాతుల, మతాల ప్రజలు సహజీవనం సాగించే భరత గడ్డ మీద మత రాజ్యాన్ని స్థాపించ ప్రయత్నించటం సరికాదని అన్నారు. భారత విభజన, ద్విజాతి సిద్ధాంతాన్ని ఇస్లాం ధార్మిక సిద్ధాంతాల ప్రాతిపదికన ఖండించారు. హిందూ-ముస్లింల ఐక్యతను ఆకాంక్షిస్తూ నిరంతరం అందుకు కృషిచేశారు. ముస్లింలు-ముస్లిమేతరులను వివక్ష ఎంతమాత్రం తగదంటూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడు మాత్రమే ఉమ్మడి లక్ష్యం సిద్ధిస్తుందని ప్రచారం చేశారు. పాశ్చాత్య విద్య, సంస్కృతి వలన సమాజం రుగ్మతలకు గురవుతుందని భావించిన ఖిఫాయతుల్లా సంస్కరణోద్యమాన్ని నడిపారు. పురుషులతోపాటు మహిళలు కూడా విద్యావంతులు కావాలంటూ వారికోసం ప్రత్యేక పాఠశాలలను స్థాపించాలని కోరారు. మనుషుల్లో ఉచ్ఛ-నీచాలన్న విధానం స్వార్థపరుల సృష్టి మాత్రమేనంటూ సహపంక్తి భోజనాలలో, సహజీవనం సాగించటంలో ఏమాత్రం తప్పులేదన్నారు. మాతృభూమికి స్వాతంత్ర్యం లభించాక ధార్మిక విద్యాబోధన గావిస్తూ ఆయన పలు గ్రంథాలను రాశారు. భారతప్రభుత్వం పలు సౌకర్యాలను, ఆర్థిక సదుపాయాలను ప్రకటించగా, వాటిని స్వీకరించడం అంటే తమ దేశభక్తికి విలువ కట్టడమేనంటూ ఆ సౌకర్యాలను, సదుపాయాలన్నిటిని తిరస్కరించి అతి సామాన్య జీవితం గడిపిన ముఫ్తి ఖిఫాయతుల్లా 1952 డిసెంబరు 31న ఢిల్లీలో కన్నుమూశారు. ◆



MUFTI KIFAYATULLAH (1872-1952)

Mufti Kifayatullah, who declared that revolting against the British is the duty ordained on every Muslim and who himself revolted and took his kith and kin into Indian National Movement, was born in 1872 in Shahjahanpur, Uttar Pradesh. Kifayatullah, who was a great theologian, joined in a famous educational institution Darul Uloom of Deoband after his studies at local madarsa. He entered into the freedom movement influenced by Moulana Mohammad Hassan, the principal of the institution, who hismself was a great freedom fighter. He reached Delhi after the completion of his education, where he took up the responsibility of managing the school that belonged to *'Anjuman-e-Hidayatul-al-Islam'*. He started a publication house named *'Kitab Khan-e-Rahimiyya'* along with Moulvi Hafiz Abdul Ghani, in order to revive the deteriorating traditional and moral values among the people. He played a vital role in the National Movement and served as the President of the 'Jamayat-e-Ulema-e-Hind' from 1919 to 1942. He stated that there would not be any opportunity for the people for real religious freedom and complete independence as long as the country was under the foreign rule. He actively participated in the Khilafat Movement. He expressed his opinion that armed struggles would not yield any results and as such, the fight against the British rule should continue in a way preached by Gandhi. He led the Civil Disobedience Movement in 1930 in Delhi for which he was imprisoned. Since then, he was imprisoned several times for his role in the Indian National Movement. He strongly opposed dividing the Nation into India and Pakistan on communal lines and criticized the two-nation theory of the Muslim League. He countered the theory of the League on the basis of the spiritual texts of Islam. He relentlessly worked for the harmony between the Hindus and Muslims and opposed the discrimination between them. He also led the movement for social reforms, since he felt that Indian society was polluted because of the impact of western education and culture. He also opined that the discrimination between human beings is the creation of the selfish people and said that there was nothing wrong in the cohabitation of the people of different castes and races. He dedicated himself to the literary and spiritual works after the independence of the Nation. He refused to accept the facilities offered by the Government,saying that it would amount to attaching a price tag to his patriotism. Mufti Kifayatullah, who led a very simple life, breathed his last on 31 December, 1952.◆



MALICK MOHAMMAD YUNUS
(1884-1952)

Source : http://www.facebook.com/mohammadyunusindia



మాలిక్ మొహమ్మద్ యూనుస్ (1884-1952)

బీహార్ రాష్ట్రం ప్రథమ ప్రధాన మంత్రిగా ఎన్నికై చరిత్ర సృష్టించిన మాలిక్ మొహమ్మద్ యూనుస్ బీహార్ రాష్ట్రం పనేహార్ గ్రామంలో 1884 మే నాల్గున జన్మించారు. ఆయన తండ్రి ప్రఖ్యాత న్యాయవాది మౌల్వీ అలీ హసన్ ముఖ్తార్. మాలిక్ మొహమ్మద్ యూనుస్ పాట్నా కళాశాలలో విద్యానంతరం 1903లో ఇంగ్లాండ్ వెళ్ళి న్యాయశాస్త్రం అభ్యసిస్తూ, జర్నలిస్టుగా కూడా రాణించారు. 1906లో న్యాయవాదిగా ఇండియా తిరిగి వచ్చి కలకత్తాలో ప్రాక్టీస్ ఆరంభించారు. 1906లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో పాల్గొనడం ద్వారా ఆయన రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1908లో లాహోర్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ జాతీయ సమావేశాల్లో ప్రముఖ పాత్రవహించారు. అఖిల భారత ముస్లింలీగ్‌లో కూడా సభ్యులయ్యారు. ముస్లింలీగ్ కార్యదర్శి పాత్రను సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ యూనుస్ అందించిన సూచనలు 'మింటో-మార్లి' సంస్కరణలలో చోటు చేసుకున్నాయి. పలు సేవా కార్యక్రమాలతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయన పాట్నా నగరపాలక సంస్థలో ప్రజాప్రతినిధిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రజోపకరమగు పలు పథకాలకు రూపకల్పన చేశారు. ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి పోటీచేసి విజయం సాధించిన మాలిక్ మొహమ్మద్ యూనుస్ 1921లో బీహార్-ఒరిస్సా ప్రోవిన్షియల్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. 1924లో ఆయన ప్రారంభించిన 'పాట్నా టైమ్స్' వారపత్రిక అతి త్వరలో దినపత్రికగా మారి ప్రజా సమస్యల ప్రతిబింబంగా ప్రజాదరణ పొందింది. ముస్లిం లీగ్ రాజకీయాలు నచ్చని ఆయన 1936లో స్వయంగా 'బీహార్ ముస్లిం ఇండిపెండెంట్ పార్టీ'ని స్థాపించారు. ఆ పార్టీని ముస్లింలీగ్‌లో విలీనం చేయాల్సిందిగా మహ్మద్ అలీ జిన్నా సలహాను తిరస్కరించారు. 1937లో జరిగిన ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్‌తో కలసి 'బీహార్ ముస్లిం ఇండిపెండెంట్ పార్టీ' ముస్లింలకు రిజర్వు చేయబడిన 40 సీట్లల్లో 15 సీట్లను సాధించుకుని భారత జాతీయ కాంగ్రెస్ తరువాత రెండవ పెద్ద పార్టీగా అవతరించింది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు తిరస్కరించడంతో మాలిక్ మొహమ్మద్ యూనుస్ ముందుకు వచ్చి బీహార్ తొలి ప్రీమియర్ (ప్రధానమంత్రి)గా 1937 ఏప్రిల్ ఒకటిన బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చింది. ఉర్దూ భాషను అధికారిక భాషగా ప్రకటించింది. ప్రధాన రాజకీయపక్షాల సహాయనిరాకరణ, మతతత్వశక్తుల ప్రతిఘటన మూలంగా 'బీహార్ ముస్లిం ఇండిపెండెట్ పార్టీ' నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 1937 జూలై 19న రద్దయ్యింది. 1921 నుండి 1945 వరకు బీహార్-ఒరిస్సా ప్రోవిన్షియల్ కౌన్సిల్‌కు నిరాటంకంగా ఎన్నికవుతూ వచ్చారు. పలు సామాజిక సేవా సంస్థలకు, వ్యవస్థలకు సేవలందిస్తూ 'థియోసాఫికల్ సోసైటీ', 'మేల్ మిలాప్ అసోసియేషన్' బాధ్యతలు స్వయంగా నిర్వహించారు. ఆనారోగ్య కారణాల మూలంగా పూర్తిగా విశ్రాంతి తీసుకుంటూ కవిగా కూడా రాణించిన మాలిక్ మొహమ్మద్ యూనుస్ 1952 మే 13న లండన్‌లో కన్నుమూశారు.◆



MALICK MOHAMMAD YOUNUS (1884-1952)

Malick Mohammad Younus, who created history by getting elected as the first prime minister of Bihar state, was born on 4 May, 1884, in Panehar village of Bihar state. His father, Moulvi Ali Hasan Mukhtar, was a famous advocate. Malik Mohammad Younus completed his graduation in Patna and then studied law in England where he also succeeded as a journalist. He returned to India as an advocate and he set up practice in Calcutta in 1906. He entered into politics in 1906 during the Indian National Congress sessions held in Calcutta. He played a major role in Indian National Congress meetings held in Lahore in 1908. He worked efficiently as the secretary of the All India Muslim League and the suggestions made by him were incorporated in the Minto-Morley reforms. He designed various development programmes as a people's representative in Patna municipal corporation. He contested and won in the elections to the Imperial Legislative Assembly and was elected to Bihar–Orissa Provincial Council in 1921. In 1924, he started a weekly, 'Patna Times' which soon became a popular daily mirroring the problems of the people. In 1936, he started 'Bihar Muslim Independent Party' which he refused to merge in Muslim League even when Mohammed Ali Jinnah advised him to do so. His party contested in 1937 elections in alliance with Indian National Congress and won 15 seats out of 40 reserved for Muslims and emerged as the 2nd largest party after the Congress. As the Indian National Congress leadership refused to form the Government, Younus assumed charge as the first Premier (Prime Minister) of Bihar State on the 1st April, 1937. His government gave priority to agriculture and announced Urdu as the official language. As a result of noncooperation from the main political parties and protests by communal forces, his government fell on 19 July, 1937. He was elected to the Bihar provincial council uninterruptedly from 1921 to 1945 during which period he dedicated himself to social service. He shouldered various responsibilities in 'Theosophical Society' and 'Male Milaap Association'. He tried his hand in poetry and succeeded as a poet while taking rest due to illhealth. Malick Mohammad Younus died on 13 May, 1952 in London.◆



MOHAMMAD ASIF ALI

(1888-1953)

Source : Towards Freedom 1937-47, Dr. PN Chopra, INCHR, Newdelhi, 1985.



మొహమ్మద్ ఆసఫ్ అలీ (1888-1953)

భారత జాతీయ సైన్యం యోధులను, సర్దార్ భగత్‌సింగ్ ను కాపాడేందుకు న్యాయపోరాటం సాగించిన మొహమ్మద్ ఆసఫ్ అలీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బిజినోర్ జిల్లా నగిన గ్రామంలో 1888 మే 11న జన్మించారు. ఆసఫ్ అలీ ఉన్నతవిద్య కోసం లండన్ వెళ్ళి 1914లో ఇండియాకు తిరిగి వచ్చి ఢిల్లీలో న్యాయవాదిగా స్థిరపడ్డారు. డాక్టర్ అనీబిసెంట్ ఆరంభించిన 'హోంరూల్' ఉద్యమంలో పాల్గొనడం ద్వారా ఆసఫ్ అలీ క్రియాశీలక రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన అరుణా గంగూలిని మతాంతర వివాహం చేసుకున్నారు. ఆమె అరుణా ఆసఫ్ అలీగా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రఖ్యాతిగాంచారు. మొహమ్మద్ ఆసఫ్ అలీ ఉద్యమ ప్రసంగాలను, రాతలను ఆంగ్ల ప్రభుత్వం నిషేధించింది. ఆ చర్యకు నిరసనగా చగా ఆయన విజయవంతంగా న్యాయపోరాటం సాగించటంతో ఆసఫ్ అలీకి విశేష ప్రాచుర్యం లభించింది. డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారితో కలసి ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో ఆయన ప్రధాన పాత్ర నిర్వహించారు. భారత జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు న్యాయవాద వృత్తిని వదిలేసి పూర్తికాలపు జాతీయోద్యమ కార్యకర్తగా మారారు. ఢిల్లీలో జరిగిన జాతీయోద్యమ ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నందుకు ఆయన 18 మాసాల జైలుశిక్ష అనుభవించారు. 1924 నాటి ముస్లిం లీగ్ సమావేశంలో పాల్గొని 'స్వరాజ్యం' ప్రతిపాదన తీర్మానంగా రూపుదిద్దుకునేలా తోడ్పడ్డారు. 'భారత ప్రభుత్వం చట్టం 1919' స్థానంలో నూతన రాజ్యాంగం రచన కోసం ఏర్పడిన కమిటీలో సభ్యునిగా ఆసఫ్ అలీ తనదైన భాగస్వామ్యాన్ని అందించారు. మతతత్వానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం సాగించిన ఆసఫ్ అలీ మతతత్వాన్ని రెచ్చగొట్టి, మత మనోభావాల ఆధారంగా భారత విభజనకు పురికొల్పుతున్న రాజకీయవాదులను క్షమించలేదు. జాతీయోద్యమ నేతగా ఏ బాధ్యత చేపట్టినా కార్యదక్షతతో కార్యక్రమాలను నిర్వహించడం ఆయన ప్రత్యేకత కావడంతో ఆంగ్ల ప్రభుత్వ ఆగ్రహానికి గురై సంవత్సరాల తరబడి జైలుజీవితాన్ని చవిచూశారు. 1945లో జరిగిన ఎన్నికలలో ఢిల్లీ నుండి విజయం సాధించి పండిట్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పడిన మంత్రివర్గంలో చేరారు. ఆ తరువాత రాజ్యాంగ రచన సంఘం సాగించిన చర్చలలో పాల్గొని, లౌకిక భావాల పరిరక్షణాంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. సర్దార్ భగత్‌సింగ్ పక్షాన న్యాయ పోరాటం చేయడమే కాకుండా, Indian National Army యోధుల పక్షాన వాదించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన 'INA Defence Commitee' కార్యదర్శిగా ఆయన విజయవంతంగా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో పలు ఉన్నత పదవులను నిర్వహించిన ఆయన ప్రపంచ దేశాలలో భారతదేశం పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేశారు. ప్రజ్ఞావంతుడైన న్యాయవాదిగా, ఉత్తమ ఉర్దూ సాహిత్యవేత్తగా, సునిశిత విమర్శకుడిగా, నిబద్ధత గల నేతగా, అసాధారణ వక్తగా, సమర్థుడైన రాయబారిగా అన్ని రంగాలలో రాణించారు. భారత సాంఘిక, రాజకీయ రంగాలలో శాశ్వత ముద్రను ప్రతిష్టించుకున్న మొహమ్మద్ ఆసఫ్ అలీ 1953 ఏప్రిల్ 2న కన్నుమూశారు.◆



MOHAMMAD ASIF ALI (1888-1953)

Mohammad Asif Ali, who fought a legal battles to save Sardar Bhagat Singh and the warriors of the Azad Hind Fouj (Indian National Army), was born on 11 May, 1888 in Nagina village, in Bijnore district of Uttar Pradesh. He had his higher studies in London and started his legal practice in Delhi after returning to India. His political life commenced with his participating in the Home Rule Movement led by Anne Besant. He married Aruna Gangooly. who later became famous as Aruna Asif Ali in the history of freedom struggle. When the British Government imposed ban on his speeches and writings, he fought a legal battle against the Government, which brought him name and fame. Responding to the call given by the Indian National Congress, he joined it and dedicated himself as a whole time worker in the freedom movement giving up his legal practice. He was imprisoned for 18 months for participating in the propaganda for the Indian National Movement. Later, he attended the Muslim League Conference in 1924 and played a vital role in the formulation of the resolution of 'Independence'. He also played an active role in the drafting of new Constitution in place of the Government of India Act, 1919 as the member of the Committee for drafting the Constitution. He fought against communalism without compromise and never pardoned the leaders who were provoking the idea of dividing India on religious grounds. As a leader of the Indian National Movement, he led several programmes with utmost sense of responsibility, for which he had to spend much of his time in jail. He won in the elections held in 1945 from Delhi, and joined in Cabinet led by Pandit Nehru. Later, he took part in the discussions for the drafting of the Indian Constitution and took much interest for the protection and introduction of the secular ideology into constitution. During his legal practice career, he fought legal battles against the British Government on behalf of Sardar Bhagat Singh and also for the Indian National Army warriors.He worked as the secretary of the INA Defence Committee formed by the Indian National Congress. He held different posts after 1947 in Independent India and brought international fame for the Nation. Mohammad Asif Ali, who left indelliable impression on social and political spheres as an eminent advocate, a talented writer in Urdu, a sharp critic, a committed leader for the best cause of the nation, an excellent orator and an able ambassador, passed away on 2 April, 1953 .◆



RAFI AHMED KIDWAI

(1894-1954)

Source : Rafi Ahamed Kidwai, by Dr M. Hashim Kidwai, Govt. of India Publications, New Delhi, 1986.




రఫీ అహ్మద్ కిద్వాయ్ (1894-1954)

భారత ప్రధానిగా పండిట్ నెహ్రూ తరువాత ఎవరు? అన్న ప్రశ్నకు సమాధానంగా నిలచిన రఫీ అహ్మద్ కిద్వాయ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బారాబంకీ జిల్లా మసౌలి గ్రామంలోని ఇంతియాజ్ అలీ కిద్వాయ్, రషీద్-ఉల్-నిసాలకు 1894 ఫిబ్రవరి 18న జన్మించారు. పదేండ్ల వయస్సులో తల్లిని కోల్పోయిన ఆయన పినతండ్రి ఇనాయత్ అలీ వద్దకు చేరి ఆయన నుండి బ్రిటిష్ వ్యతిరేక భావాలను పుణికి పుచ్చుకున్నారు. అలీఘర్ విశ్వవిద్యాలయం విద్యార్థిగా బ్రిటిష్ వ్యతిరేక భావాలను ప్రదర్శించి 'ప్రమాదకర వ్యక్తి'గా కిద్వాయ్ ముద్రపడ్డారు. మహత్ముడి పిలుపు మేరకు అలీఘర్ విశ్వవిద్యాలంలో చదువును వదలి జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో క్రియాశీలకపాత్ర వహించిన రఫీ అహ్మద్ కిద్వాయ్ బారాబంకీ జిల్లా నాయకుడయ్యారు. అప్పటి నుండి ఇటు రాష్ట్ర స్థాయి అటు జాతీయ స్థాయి రాజకీయాలలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. జమిందారి కుటుంబీకుడైన రఫీ అహ్మద్ జమిందారీ వ్యవస్థను రద్దు చేయాలని ప్రకటించి సంచలనం సృష్టించారు. జాతీయ కాంగ్రెస్ రాజకీయ విధానాలలో మార్పును ఆశిస్తూ అసెంబ్లీ ప్రవేశాన్ని అంగీకరించి మోతీలాల్ నెహ్రూ పక్షాన నిలచి రఫీ అహ్మద్ కిద్వాయ్ 1935 నాటి ఎన్నికలలో ఘన విజయం సాధించి మంత్రి పదవిని చేపట్టారు.ఆ సందర్భంగా ప్రజల హితం ఆకాంక్షిస్తూ పలు సంస్కరణలను ప్రతిపాదించారు. 1940 అక్టోబర్‌లో ప్రారంభమైన యుద్ధ వ్యతిరేక సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించేందుకు జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ కిద్వాయ్‌కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆ సందర్భంగా అరెస్టయ్యి ఆయన జైలుశిక్షను అనుభవించారు. రఫీ అహ్మద్ కిద్వాయ్ మొత్తం మీద పదేండ్లకు పైగా వివిధ ప్రాంతాలలో జైలుశిక్షలను అనుభవించారు. క్విట్ ఇండియా ఉద్యమం తరువాత జరిగిన ఎన్నికల సందర్భంగా నాయకులంతా జైళ్ళల్లో ఉండటంతో బ్రిటిష్ ప్రభుత్వ సహకారంతో బలపడిన ముస్లింలీగ్‌ను ఎదుర్కొనేందుకు ఆయన చాలా శ్రమించారు. ముస్లిం లీగ్ వేర్పాటువాద రాజకీయాలను వమ్ముచేసేందుకు 'ఖౌమీ ఆవాజ్' పత్రికను ప్రారంభించారు. లౌకిక, ప్రజాస్వామ్య భావనలను స్పష్టంచేస్తూ 'నేషనల్ హెరాల్డ్' లాంటి పత్రికలకు ఆయన పలు వ్యాసాలు రాశారు. భారత జాతి ఉమ్మడి సంస్కృతి, సభ్యతల పట్ల అపార గౌరవం గల జాతీయవాదిగా ఆ సభ్యతా-సంస్కారాల పరిరక్షణకు నిరంతరం కృషి సాగించారు. భారత విభజనను వ్యతిరేకించారు. విభజన అంటే సుసంపన్నమైన ఉమ్మడి సభ్యతా సంస్కారాల విభజనగా ఆయన ప్రకటించారు. 1947 తరువాత పండిట్ నెహ్రూ మంత్రివర్గంలో పలు పదవులు చేపట్టారు. ఆ తరువాత అటు ప్రభుత్వం లోనూ, ఇటు ప్రజా సంఘాల లోనూ పలు ప్రధాన పాత్రలను సమర్థవంతంగా నిర్వహించిన కిద్వాయ్ ప్రజల ప్రశంసలను అందుకుంటూ దేశసేవ-ప్రజాసేవలో చివరి వరకు గడిపారు. 1954 అక్టోబర్ 24న ఢిల్లీలో జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గుండెనొప్పితో సభావేదిక మీదనే కుప్పకూలిన రఫీ అహ్మద్ కిద్వాయ్ కన్నుమూశారు.◆



RAFI AHMED KIDWAI (1894-1954)

Rafi Ahmed Kidwai, who stood as a answer to the big question 'Who was next to Nehru for the post of Prime Minister of India?', was born to Imthiaz Ali Kidwai and Rashi-ul-Nisa, in Masouli village of Barabanki district of Uttar Pradesh on 18 February,1894. Rafi lost his mother at the age of ten and was brought up by his uncle Inayat Ali, from whom he inherited the Anti-British ideology. When he was a student at the Aligarh Muslim University, he was branded as a 'Dangerous Person' for his open Anti-British ideas. In response to the call given by Mahatma Gandhi he left Aligarh to join the National Movement. He led the Khilafat Non Co-operation Movement in Barabanki district. Since then, he played a vital role in the National Movement both at State level and National levels. Though he hailed from a Zamindari family, surprisingly and in keeping with his ideology, he gave a call for the abolition of the Zamindari system. Hopeful of changes in the policies of the Indian National Congress, he agreed to enter the Assembly. He won the elections held in 1935 under the leadership of Motilal Nehru and became a minister. During his tenure as a minister, Rafi Ahemed proposed several reforms. The Indian National Congress assigned to him the responsibility of organizing the Anti War Satyagraha Movement in October, 1940, which he discharged successfully. Rafi Ahemed Kidwai was arrested during that movement. He spent a total period of ten years in the Jails during the National Movement. When most of the leaders were in Jails after the Quit India Movement, Muslim League started strengthening itself. At that time, he faced the League with all his capabilities. He started a magazine *'Quami Awaz'* to foil the divisionary tactics of the League and also wrote several articles in news papers like the 'National Herald' to disseminate the secular thoughts. He had enormous respect towards the culture of integrity and civilization of India. Thus he dedicated himself to the protection of Indian culture. He felt that, the division of India meant the division of the culture of common integrity. He held different posts in the Cabinet of Jawaharlal Nehru after 1947, when India became an Independent Nation. Rafi Ahemed Kidwai, who played an effective role both in the Government and in the Civil Society, was adored by the masses. He passed away on 24 October, 1954, when he collapsed with chest pain while addressing a public meeting in Delhi.◆



MOULANA ZAFAR ALI KHAN
(1873-1956)

Source : http://www.cybercity-online.net/pof/maulanazafaralikhan.gif




మౌలానా జఫర్ ఆలీ ఖాన్ (1873-1956)

'బ్రి'టిష్ పాలకుల మీద అటు తన రచనల్లో అక్షరాగ్నులు, ఇటు ప్రసంగాల్లో పిడుగులు దట్టించి ప్రయోగించిన మౌలానా జఫర్ అలీ ఖాన్ పాకిస్తాన్ లోని పంజాబ్ రాష్ట్రంలోని సియాల్‌కోట్ జిల్లా కోట్‌మార్టాలో 1873లో జన్మించారు. తండ్రి మున్షీ సిరాజుద్దీన్ తపాలాశాఖ ఉద్యోగి. ఉన్నతవిద్యను పాటియాలలో అభ్యసించిన జఫర్ అలీ కొంతకాలం తపాలాశాఖలో ఉద్యోగం చేసి ఆ తరువాత 1895లో అలీఘర్‌లోని 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజి'లో గ్రాడ్యుయేషన్ చేశారు. చిన్ననాటి నుండి సాహిత్యం పట్ల ఆసక్తి చూపిన ఆయన మంచి కవిగా ప్రసిద్ధులయ్యారు, చాలా గ్రంథాలను వెలువరించారు. నిజాం నవాబు సంస్థానంలో ఉర్దూ తర్జుమా విభాగంలో కొంతకాలం పనిచేశారు. ఆంగ్ల పాలకుల పట్ల ఉన్న వ్యతిరేకత వలన నిజాం కొలువు వదులుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులైన ఆయన 1906లో ముస్లిం లీగ్ స్థాపక సభ్యుడిగా కూడా వ్యవహరించారు. 1909లో తండ్రి మున్షీ సిరాజుద్దీన్ మరణంతో 1903లో ఆయన ప్రారంభించిన 'జమీందార్' ఉర్దూ పత్రికకు సంపాదకత్వం బాధ్యతలు చేపట్టి కొంతకాలం తరువాత దానిని దినపత్రికగా వెలువరించారు. జాతీయోద్యమానికి మంచి ప్రచార సాధనంగా ఉపయోగపడిన 'జమీందార్' పత్రికకు మౌలానా ముహమ్మద్ అలీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి ప్రముఖులు వ్యాసాలు రాశారు. ఆంగ్ల పాలకుల చర్యలను తొలినుండి వ్యతిరేకిస్తూ, ముస్లిం జనసముదాయాలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తీవ్రంగా స్పందిస్తూ, అధికారుల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడ్తూ ఆయన వ్యాసాలు రాశారు. సభలలో ఉత్తేజపూరిత ప్రసంగాలతో స్వేచ్ఛా-స్వతంత్ర భావనలను ప్రజానీకంలో ప్రోదిచేస్తున్న మౌలానా జఫర్ అలీ ఖాన్ పట్ల ఆంగ్ల పాలకులు రుసరుసలాడసాగారు. ఆ కారణంగా 1913లో పత్రిక మీద ఆంక్షలు విధించారు. ఆ ఆంక్షలను ఖాతరు చేయకపోవడంతో జాఫర్ అలీ ఆస్తులను జప్తుచేశారు. 1914-1919 వరకు కోట్‌మార్టా గ్రామ నిర్బంధంలో ఉంచారు. 1919లో ఖిలాఫత్ -సహాయ నిరాకరణ ఉద్యమ వ్యాప్తికి 'జమీందార్' పత్రిక మంచి ప్రచార సాధనమయ్యింది. చివరకు జమీందార్ పత్రికను నిషేధించిన ఆంగ్ల ప్రభుత్వం 1920లో ఆయనను అరెస్టు చేసి ఐదు సంవత్సరాల పాటు కారాగారం పాల్జేసింది. ఖిలాఫత్ ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 1928 నాటి నెహ్రూ నివేదికను ఆయన తిరస్కరించారు. 1932లో రెండు ఏండ్లు ఆయన మళ్ళీ కారాగారం పాలయ్యారు. ఆయన కార్యక్రమాలను నిర్బంధాలు, జైలుశిక్షలు ఏమాత్రం నియంత్రించలేక పోవడంతో1935 నుండి 1937 వరకు మరోమారు గ్రామ నిర్బంధానికి గురయ్యారు. 1937లో లీగ్ అభ్యర్థిగా పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన 1946 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. 1940 నాటి లీగ్ 'పాకిస్తాన్' తీర్మానాన్ని సమర్థించారు. భారత విభజన తరువాత పాకిస్తాన్‌లో పలు అధికార-అనధికార బాధ్యతలను నిర్వర్తిస్తూ చివరి వరకు ప్రజల పక్షం నిలచిన మౌలానా జఫర్ అలీ ఖాన్ 1956 నవంబర్ 27న అంతిమశ్వాస విడిచారు.◆




MOULANA ZAFAR ALI KHAN (1873-1956)

Maulana Zafar Ali Khan was born in 1873 in Kotmarta village, Sialkot district in Punjab province, which is now in Pakistan. His father, Munshi Sirajuddin was an employee in postal department. Zafar Ali Khan completed his higher education in Patiala and worked in the postal department for a short period. Later he did his graduation from Mohammadan Anglo-Oriental College, Aligarh. He was very much fond of literature from his young age, which moulded him into a famous poet. After his graduation, he worked in the Urdu translation department under Nizam State. He quit the job because of his Anti-British ideology. He was a member in the Indian National Congress and also a founder member of the Muslim League in 1906. He took charge of the Urdu magazine 'Zamindar' which was started by his father in 1903. He converted it into a daily news paper in 1909. The 'Zamindar' played an instrumental role in the propaganda of National Movement for which scholars like Mohammad Ali, Abul Kalam Azad contributed articles. Zafar Ali Khan reacted sharply to the problems faced by the Muslims for which he criticized the British rulers in his writings and speeches. Due to his writings, the British government imposed several sanctions against him. He was ordered not to leave Kotmarta village from 1914 to 1919. He used 'Zamindar' as an powerful instrument to spread the Khilafat Non Co-operation Movement in 1919. He did not mind the warnings and notices from the British officials, though they confiscated his properties and imposed ban on the 'Zamindar'. The British government arrested him in 1920 and sentenced him for five years of imprisonment. He rejected Nehru Report of 1928. He was put behind the bars once again in 1932. He was kept under house arrest during 1935-1937. Later on, he got elected to the Punjab Assembly in 1937 as a Muslim League candidate and continued as such till 1946. He supported the 'Pakistan' resolution of the League in 1940. After the division of India Moulana Zafar Ali Khan held different official and unofficial posts and fought for the people's cause and breathed his last on 27 November, 1956.◆




MOULANA HABIB-UR-REHAMAN LUDHIANVI
(1892-1956)

Source : Mufthi Masood Ahamed, Nephew of freedom fighter Moulana Habib-ur-Rehman Ludhianvi, Pakistan, 2013.




మౌలానా హబీబుర్‌హ్మాన్ లుధియాన్వి (1892-1956)

'ప్రమాదంలో ఇస్లాం' నినాదం వెనుక గల రాజకీయాలను బహిర్గతం చేస్తూ ప్రజా చైతన్యానికి అంకితమైన మౌలానా హబీబుర్‌హ్మాన్ లుధియాన్వి 1892 జూలై 3న పంజాబ్ రాష్ట్రం లూధియానాలో జన్మించారు. మౌలానా అబ్దుల్ అజీజ్ కుమార్తె బీబి షఫాతున్నీసాను ఆయన వివాహమాడారు. ఆమె కూడా మౌలానాతోపాటు భారత జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి ఖిలాఫత్ ఉద్యమంతో జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1921 డిసెంబరు 1న ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడమని చేసిన ప్రసంగం పట్ల ఆగ్రహించిన ప్రభుత్వం ఆయనను తొలిసారిగా అరెస్టు చేసింది. ఆ తరువాత మొత్తం పధ్నాలుగు సంవత్సరాలు పాటు మౌలానా హబీబుర్‌హ్మాన్ వివిధ జైళ్ళలో కారాగారవాస శిక్షలను అనుభవించారు, పలుమార్లు నిర్భంధాలకు గురయ్యారు. మౌలానా లుధియాన్వి బిడ్డలు, అన్నదమ్ములు కూడా ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయోద్యమంలో పాల్గొని దుర్భర జైలు జీవితాన్ని చవిచూశారు. ఆయన భార్య షఫాతున్నిసా బీబి పోలీసుల దాడులను, దాష్టికాలను అనుభవిస్తూ కూడా భర్త ఆలోచనలు, ఆచరణకు ఆలంబనగా నిలిచారు. *JAMIAT-UL-ULAMA* సంస్థలలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సలహా మేరకు 1920లో *MAJLIS-E-AHRAR* (The Society of Freemen) ఏర్పర్చారు. ప్రముఖ విప్లవకారుడు భగత్ సింగ్ అసెంబ్లీలో బాంబులు విసిరాక, ఆంగ్ల ప్రభుత్వం దమనకాండకు భయపడి ఆయన కుటుంబానికి ఆశ్రయం కల్పించేందుకు ఎవ్వరూ ముందుకు రాని భయానక వాతావరణంలో భగత్ సింగ్ కుటుంబీకులకు నెల రోజులపాటు మౌలానా తన ఇంట ఆశ్రయం కల్పించారు. 1931లో మూడు వందల మంది ఆంగ్ల ప్రభుత్వ పోలీసు అధికారులు, పోలీసుల సమక్షంలో నిర్భయంగా లుధియానలోని *Shahi Jama Masjid* వద్ద భారత జాతీయ కాంగ్రెస్ పతాకావిష్కరణ గావించి మౌలానా హబీబుర్‌హ్మాన్ లుధియాన్వి అర్టెయ్యారు. మతం ఆధారంగా ప్రజల విభజన లక్ష్యంగా చేసుకుని లుధియానా రైల్వే స్టేషన్‌లో 'హిందూ వాటర్' 'ముస్లిం వాటర్' అంటూ రెండు వేర్వేరుగా నీటి కుండలను ఆంగ్ల అధికారులు ఏర్పాటు చేశారు. ఆ దుశ్చర్యను తీవ్రంగా నిరసిస్తూ వందలాది హిందూ-ముస్లిం-సిక్కు సోదరులను కలుపుకుని మౌలానా హబీబుర్‌హ్మాన్ లుధియాన్వి స్వయంగా అధికారుల ఏర్పాటు చేసిన ఆ వేర్వేరు నీటి కుండలను పగులగొట్టి ఆరెస్టుకు గురయ్యారు. 1947 విభజన వలన ఏర్పడిన విద్వేష వాతావరణంలో స్వస్థలం లుధియానా వదలి ఢిల్లీలోని శరణార్థుల శిబిరంలో మౌలాన కుటుంబం గడపాల్సి రావడంతో మౌలానా దంపతులు విచలితులు అయ్యారు. లూధియాన విడిచి పాకిస్తాన్ వెళ్ళి పోవాల్సిందిగా సన్నిహితులు సలహా ఇచ్చినా ఆందుకు ఏమాత్రం అంగీకరించని మౌలానా దంపతులు పలు చేదు అనుభవాలను చవిచూచారు. చివరివరకు స్వేచ్చా-స్వాతంత్ర్యాల కోసం నిబద్ధతతో కృషిసల్పిన మౌలానా హబీబుర్‌హ్మాన్ లుధియాన్వి 1956 సెప్టెంబర్ రెండున కన్నుమూశారు.◆



MOULANA HABIB-UR-REHAMAN LUDHIANVI (1892-1956)

Moulana Habib-ur-Rehman Ludhianvi, who exposed the selfish motives hidden behind the 'Islam in Danger' slogan was born on 3 July, 1892 at Ludhiana in Punjab. He got married to Bibi Shafatunnisa, daughter of Moulana Abdul Aziz. He joined the Indian National Congress and entered into the Khilafat and Non Cooperation Movement. He was arrested for the first time on 1 December , 1921 for his inspiring speech appealing to the people to revolt against the British Government. Since then, he faced imprisonment several times and spent nearly 14 years in in different jails of the country. His kith and kin also suffered imprisonment, as they too participated in the Indian National Movement. His wife Shafatunnisa Bibi, who is also a freedom fighter, supported him inspite of the cruel repression unleashed by the British police on her family. Ludhianvi, who played a vital role in the Jamait-ul-Ulama-e-Hind, started *Majlis-e-Ahrar* (The Society of Freemen) in 1920 on the advice of Moulana Abul Kalam Azad. After Bhagat Singh hurled bombs in the central assembly, nobody came forward to give shelter to his family members fearing repression from British. Moulana Ludhianvi came forward to provide shelter to the family members of Bhagat Singh for about a month. He unfurled the Indian Flag in the presence of about three hundred British officials and police near Shahi Jama Masjid in 1931, for which act he was arrested. When the British officials arranged separate water pots for Hindus and Muslims at Ludhiana railway station, he got them broken with the help of Hindu, Muslim and Sikh activists for which he was Jailed. When the Nation was divided in 1947, he left Ludhiana on the advice of his friends, because of the hostile environment and took shelter in refugee camps at Delhi. This caused serious mental trauma in the Ludhianvi couple. Though they were advised to leave for Pakistan, they rejected the advice and stayed back in their native place Ludhiana, and they faced bitter experiences. Moulana Habib-ur-Rehman Ludhianvi, who was committed to the cause of Freedom and Independence of the people till his last moment, passed away on 2 September, 1956.◆



BATAQ MIA ANSARI
(1867-1957)

Source : Artist image based on the naration of writer and freedom fighter Syed Ibrahim Fikri of New Delhi, 2005.



బతఖ్ మియా అన్సారి (1867-1957)

ఆంగ్లేయులు కల్పిస్తామన్న మంచి ఉద్యోగం, ఆర్థిక సహాయతను తృణప్రాయంగా భావించి గాంధీమహాత్ముడి మీద సాగాల్సిన విష ప్రయోగాన్ని వమ్ము చేసిన బతఖ్ మియా అన్సారి 1867లో బీహార్ రాష్ట్రంలోని మోతిహారీ గ్రామంలో జన్మించారు. తండ్రి ముహమ్మద్ అలీ అన్సారి. ఆంగ్లేయ ప్లాంటర్లు రైతాంగంపై క్రూర చర్యలకు పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు భారత జాతీయ కాంగ్రెస్ 1917లో గాంధీజీని బీహార్ రాష్ట్రం, చంపారన్‌కు పంపింది. గాంధీజీ రైతులను కలసి విచారణ ప్రారంభించగా, ఆ విచారణలో తమ కిరాతకాలు బయట పడతాయన్న భయం పట్టుకున్న ఆంగ్లేయ ప్లాంటర్లు మోతీహార్ గ్రామం వచ్చిన గాంధీజీని విషాహారం ద్వారా అంతం చేయాలనుకున్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయుడి ద్వారా చేయిస్తే తమ చేతులకు మట్టి అంటదని భావించారు. ఆ పనికి ఆంగ్ల ప్రభుత్వంలోని చిరు ఉద్యోగి బతఖ్ మియా అన్సారిని ఎన్నుకుని, తాము చెప్పినట్టు నడుచుకుంటే స్వర్గసుఖాలలో ముంచెత్తుతామని లేనట్టయితే భయంకర నరకం చూపుతామని హెచ్చరించారు. ఆ హెచ్చరికలను ఖాతరు చేయని అన్సారి కుట్ర విషయాన్ని నేరుగా గాంధీజీకి తెలిపి విషాహారానికి మహాత్ముడు బలికాకుండా చూశారు. ఆ కారణంగా ఆంగ్లేయ ప్లాంటర్ల క్రూరత్వానికి బలైన ఆయన ఉద్యోగం కూడా పొగొట్టుకున్నారు. 1917నాటి ఈ సంఘటనకు ప్రత్యక్షసాక్షి అయిన డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ 1950లో స్వతంత్ర భారతదేశ రాష్ట్రపతి హోదాలో మోతిహారీ వచ్చినప్పుడు బతఖ్ మియాను గుర్తుపట్టి ఆయన దీనస్థితి చూసి ఆయనకు 50 ఎకరాల భూమిని మంజూరు చేయాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. అధికారుల అలక్ష్యం, అతి జాప్యం వలన రాష్ట్రపతి ఆదేశాలు త్వరితగతిన అమలు కాలేదు. 1957 అన్సారి మృతి చెందారన్న విషాదవార్త తెలుసుకున్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్సారి కుటుంబీకులను 1958 డిసెంబరు 3న రాష్ట్రపతి భవన్‌కు పిలిపించి యోగ క్షేమాలు కనుక్కుని, ఆ మీదట తగిన చర్యలు తీసుకున్న తర్వాత కాని అన్సారి కుటుంబీకులకు కొంత భూమి మాత్రమే లభ్యమయ్యింది. జాతీయోద్యమ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యతకు నోచుకోవాల్సిన బతఖ్ మియా అన్సారి త్యాగం, భారత ప్రభుత్వం సహకారంతో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు సయ్యద్ ఇబ్రహీం ఫిక్రి 1999లో ఉర్దూలో రాసిన 'హిందూస్థానీ జంగ్-ఏ-ఆజాది మేఁ ముసల్మానోఁకా హిస్సా' గ్రంథం వెలువడిన తర్వాత ప్రజాబాహుళ్యానికి పూర్తిగా తెలిసింది. ఆనాడు మహాత్మా గాంధీకి ఎటువంటి అపకారం జరగకుండా చూసి, ఆంగ్లేయ ప్లాంటర్ల దాష్టికానికి గురై కటిక దారిద్ర్యాన్ని తాను అనుభవించి జాతీయోద్యమానికి ఎంతో ఉపకారం చేసిన బతఖ్ మియా అన్సారి 1957లో తన 90వ ఏట చివరిశ్వాస విడిచారు. ఆనాటి నుండి పూర్తిగా అమలు కాని ప్రప్రథమ రాష్ట్రపతి ఆదేశానికి సంబంధించిన అంశం 2011 నాటి రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ జోక్యంతో మళ్ళీ కదిలికకు నోచుకుంది తప్ప బతఖ్ మియా అన్సారి కుటుంబానికి మాత్రం పూర్తి ప్రయోజనం ఇంకా దక్కకపోవడం విషాదం.◆



BATAQ MIA ANSARI (1867-1957)

Bataq Mia Ansari, who foiled the conspiracy of the British Indigo Planters to assasinate Mahathma Gandhi with poison, was born in Motihari village of Bihar state in 1867. His father was Mohammad Ali Ansari. The Indian National Congress sent Gandhiji to Champaran in Bihar to probe into the complaints made by the farmers on the atrocities of the British Indigo Planters in Bihar. As the British planters feared that, their atrocities would be exposed in the inquiry, they conspired to eliminate Gandhiji by serving him poisonous food. They also thought that, if the food was served by an Indian, they would not be exposed. Thus, they chose Bataq Mia Ansari, who was then a small employee in the British government. They exerted pressure on him to serve the poisonous food to Mahatma offering him luxurious life if he obliged while threatening him of dire consequences if he did not oblige. But, Ansari did not get tempted with their offer and also did not care their warnings. He just directly informed Mahatma Gandhi, about the conspiracy and alerted him before the feast, for which Bataq Mia was ousted from his job and treated cruelly by the British Planters. This incident happened in 1917, to which, Dr.Babu Rajendra Prasad was an eye witness. When Babu Rajendra Prasad visited Motihari in 1950 as the first president of independent India, he recognized Bataq Mia Ansari, who was in penury. Rajendra Prasad immediately sanctioned him 50 acres of land. But, the orders could not be implemented for a pretty long period because of the apathy of the officials. When Bataq Mia Ansari passed away in 1957, Dr. Rajendra Prasad came to know the news of his death and he invited his family members to Rashtrapati Bhavan on 3 December, 1958 and took immediate action to hand over the land to them. Bataq Mia Ansari's sacrifice which deserves a prominent place in the history of the Freedom Movement of India, came to limelight only when freedom fighter Syed Ibrahim Fikri (Delhi) released his book written in Urdu *'Hindustani Jung-e-Azadi mein Musalmanonka Hissa'* in 1999. Ansari, who foiled the conspiracy against Mahatma Gandhi, suffered utter penury through out his life. Though he rendered a great service to the Indian National movement and Nation, he could not get due recognition during his life time. The promise made by first President of India is yet to be implemented completely. Due to the efforts of Smt. Prathibha Patil, former President of India, the long pending file seems to be moving but the government is yet to provide help to Bataq Mia Ansari's family.◆



AGHA SULTAN MOHAMMAD SHAH
(1877-1957)

Source : http://simerg.files.wordpress.com/2009/10/npg-aga-khan-portrait-4354.jpg



ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ (1877-1957)

స్నేహసంబంధాల పటిష్టతకు 'గోమాంసం స్వీకరణ' లాంటి ఆచారవ్యవహారాలకు సెలవిచ్చినా తప్పులేదన్న ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ 1877 నవంబర్ రెండున ప్రస్తుత పాకిస్తాన్ లోని కరాచిలో అత్యంత సంపన్న ధార్మిక కుటుంబంలో జన్మించారు. తల్లి పర్యవేక్షణలో ధార్మిక విద్యతోపాటుగా లౌకిక విద్యను అభ్యసించి, పలు భాషలను ఆయన నేర్చుకున్నారు. 'ఆగాఖాన్-3' సుప్రసిద్ధుడైన ఆయన తండ్రి మరణం తరువాత ఎనిమిదేండ్ల వయస్సులో ఇస్మాయిల్-ఖోజాల (Islmaili Khojas) 'ఇమామ్'గా ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ వారసత్వ బాధ్యతలను స్వీకరించారు. ఆ హోదాలో వివిధ ప్రభుత్వాధినేతల ఆహ్వానం మేరకు ప్రపంచంలోని పలు దేశాల ఆతిథ్యాన్ని చవిచూసిన ఆయన కుటుంబం పట్ల బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యేక గౌరవాభిమానాల్ని వ్యక్తపర్చింది. 1902లో ఆయన ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికయ్యారు. ప్రపంచ ముస్లిం జన సముదాయాల అభ్యున్నతి, ఐక్యత ప్రధాన లక్ష్యంగా కృషి ఆరంభించిన ఆయన రాజకీయంగా ముస్లింల వెనుకబాటుతనానికి విద్యాగంధం లేకపోవడం కారణమని భావించారు.ఆ నేపథ్యంలో 1903లో 'అల్ ఇండియా ఎడ్యుకేషన్ కాన్ఫెరెన్స్' నిర్వహించి, సర్ సయ్యద్ అహ్మద్ అలీఘర్‌లో స్థాపించిన 'ముహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ'ని 'ఆక్స్‌ఫర్డ్' స్థాయి విశ్వవిద్యాలంగా తీర్చిదిద్దాలన్న ఆకాంక్ష వ్యక్తంచేశారు. ఆ లక్ష్యసాధనకు మౌలానా మొహమ్మద్ అలీతో కలసి భారతదేశమంతా పర్యటించి విరాళాలు సేకరించారు. అల్ప సంఖ్యాకుల ప్రయోజనాల కోసం, రాజకీయ హక్కుల రక్షణ కోసం ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటు కోరుతూ 1906 అక్టోబర్ ఒకటిన లార్డ్ మింటోను కలసిన 35 మంది ముస్లిం ప్రముఖుల ప్రతినిధివర్గానికి ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ నాయకత్వం వహించారు. 'అఖిల భారత ముస్లిం లీగ్' శాశ్వత అధ్యక్షునిగా నియుక్తులైన ఆయన 1906 నుండి 1913 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. సమాజంలో ఘర్షణ వాతావరణాన్ని నివారించేందుకు హిందూ-ముస్లింల ఐక్యతను ఆశిస్తూ 1911లో అలహాబాద్‌లో ఆయన 'యూనిటీ కాన్ఫెరెన్స్' నిర్వహించారు. 1931-32లో రౌండ్ టేబుల్ కాన్ఫెరెన్స్‌లో పాల్గొన్న ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ ముస్లింలు మాత్రమే కాకుండా అల్పసంఖ్యాకుల రక్షణకు ప్రత్యేక సూచనలు చేశారు. 1932లో 'లీగ్ ఆఫ్ నేషన్స్'కు భారతీయ ప్రతినిధివర్గం అధ్యక్షుడిగా ఆయన పలు బాధ్యతాయుత పదవులను చేపట్టారు. 1934నాటి నిరాయుధీకరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంచి వితరణశీలిగా ఖ్యాతి గాంచిన ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ పలు విద్యా-సాంస్కృతిక-క్రీడా సంస్థలను ఆరంభించడం, వ్యవస్థలను ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పలు సంస్థలకు -సంఘాలకు హార్థిక, ఆర్థిక చేయూతనిచ్చారు. 1945 నాటి ఎన్నికల్లో అఖిల భారత ముస్లింలీగ్‌ను సమర్థించారు. భారత విభజన, పాకిస్థాన్ ఏర్పాటుకు మద్దతునిచ్చిన ఆగా సుల్తాన్ మొహమ్మద్ షాహ్ 1957 జూలై 11న జెనీవాలో చివరిశ్వాస విడిచారు.◆



AGHA SULTAN MOHAMMAD SHAH (1877-1957)

Agha Sultan Mohammad Shah, who was bold enough to entertain an opinion that there was nothing wrong if Muslims gave up the customs like eating beef for the sake of strengthening friendly relations with Hindus, was born on 2 November, 1877 at Karachi of Pakistan, in an aristocratic and religious minded family. Along with spiritual education, he had his formal education under the supervision of his mother and learned several languages. He was famous as Agha Khan-III. After the demise of his father, he took up the hereditary responsibilities as 'Imam' for Ismail khojas. As an Imam, he visited several countries on the invitation from several quarters of the world. His family showed a special affection towards the British Government. He became a member in the Imperial Legislative Council in 1902. He worked for the welfare and integrity of the Muslim population all over the world. He identified that lack of education was the reason for their backwardness. Thus, he conducted All India Education Conference in 1903 and expressed his desire to develope Mohammedan Anglo Oriental College, founded in Alighar by Sir Syed Ahmed, as an institution on par with Oxford University. To achieve this, he travelled all over the country along with Moulana Mohammad Ali and collected donations for it. He led the delegation comprising of 35 Muslim leaders, which met Lord Minto on 1 October, 1906 for the protection of the interests and political rights of minorities. He was appointed as the permanent president of the All India Muslim League. He continued in that post from 1906 to 1913. To avoid conflicts in the society, he organized the Unity Conference at Allahabad in 1911 aiming for harmony between the Hindus and Muslims. He participated in the Round Table Conference in 1931-32, where he made several suggestions for the protection of the intrests of the minorities including Muslims. Agha Sultan Mohammad Shah was appointed as the president of the team of Indian representatives, which participated in the meetings of League of Nations in 1932. He held several positions and took part in the disarmament conference in 1934. He was renowned for his charity. As a philanthropist, he not only established several educational, cultural and sports institutions, but also financially helped several institutions and organisations world wide. He was with the All India Muslim League candidates during the elections held in 1945. He supported the formation of Pakistan. Agha Sultan Mohammad Shah died on 11 July, 1957 in Geneva.◆



MOULANA HASSAN AHMED MADANI

(1879-1957)

Source : Freedom Struggle and the Muslims, Fauzan Book Suppliers, Delhi, 1996.




మౌలానా హుసేన్ అహ్మద్ మదని (1879-1957)

భారతీయుల స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల కోసం ఆంగ్లేయులతో మాత్రమే కాకుండా విభజన వాదులతో కూడా పోరాడిన మౌలానా అహ్మద్ హుసేన్ మదని 1879 అక్టోబర్ ఆరున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జన్మించారు. 1889లో మక్కా-మదీనాకు వెళ్ళిన ఆయన ధార్మిక విద్యాభ్యాసం చేస్తూ పదహారేండ్లు గడిపి ఉత్తమ ధార్మిక పండితుడిగా ధార్మిక జ్ఞానాన్ని సంపాదించుకున్నారు. ప్రముఖ జాతీయోద్యమకారులు మౌలానా ముహమూదుల్ హసన్ సహచర్యంలో స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో 'సిల్కు రుమాలు కుట్రకేసు' సంఘటనలో ఆయన పాల్గొన్నారు. ఆ కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం 1916లో ఆయనను మూడేండ్లు నిర్బంధించింది. 1920లో భారతదేశం వచ్చి 'ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమం'లో చురుగ్గా పాల్గొన్నారు. బ్రిటిష్ సైన్యంలోని స్వదేశీయులను బయటకు రావాల్సిందిగా పిలుపిచ్చినందుకు రాజద్రోహం నేరం క్రింద మౌలానా అహ్మద్ హుసేన్ మదని నిర్బంధానికి గురయ్యారు. ఆంగ్లేయుల పాలనలో హిందువులు, ముస్లింలు ఒకే విధంగా బానిసత్వం అనుభవిస్తూ, ఆంగ్లేయుల అధిపత్యాన్ని భరిస్తున్నందున హిందూ-ముస్లింలు ఏకోన్ముఖంగా బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులపై, పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే హిందూ-ముస్లింల మధ్య స్నేహం, సామరస్య భావాలు పటిష్టం కావాలన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో, శాసనోల్లంఘన ఉద్యమంలో మౌలానా మదని చురుకైన పాత్రను నిర్వహించారు. 1942లో సాగిన క్విట్ ఇండియా ఉద్యమంలో జైలుశిక్షకు గురైన ఆయన పలుమార్లు జైలుజీవితాన్ని రుచిచూడాల్సి వచ్చింది. ఆల్ ఇండియా ముస్లిం లీగ్ వేర్పాటువాద రాజకీయాలను మౌలానా అహ్మద్ హుసేన్ మదని వ్యతిరేకించారు. మత దురహంకారం, మత విద్వేషం రెచ్చకొట్టడం, ఉమ్మడి ప్రయోజనాలకు మంచిది కాదని, 'ద్విజాతి సిద్ధాంతం' ప్రమాదకరమంటూ లీగ్ నేతల చర్యలను తూర్పార పడుతూ ప్రసంగాలు చేశారు, రచయితగా పలు గ్రంథాలు ప్రచురించారు. స్వతంత్ర భారతదేశంలో ప్రధానంగా విద్యా, ఆధ్యాత్మిక రంగాల మీద ఆయన దృష్టి సారించారు. చిన్ననాట తాను చదువుకున్న దేవ్‌బంద్‌లోని DAR-UL-ULOOM ప్రధాన ఆచార్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారు. జాతీయోద్యమంలో ప్రధాన పాత్రను పోషించిన Jamait-ul-Ulama-Hind నేతగా, ఆ సంస్థ మార్గదర్శకునిగా పని చేశారు. జాతికి మౌలానా మదని సేవలకు గుర్తింపుగా SHAIKHUL ISLAM అను బిరుదును అందించి Jamait-ul-Ulama-Hind ఆయనను సత్కరించింది. స్వాతంత్ర్యోద్యమంలోనూ, స్వతంత్ర భారతంలోనూ, మౌలానా మదని నిర్వహించిన నిర్మాణాత్మక పాత్రను ప్రస్తుతిస్తూ, భారత ప్రభుత్వం 1954లో 'పద్మ భూషణ్' అవార్డునిచ్చి గౌరవించింది. చివరివరకు మాతృభూమి మీద అత్యంత ప్రేమాభిమానాలు చూపిన మౌలానా మదని 'భారతదేశంలో మరణించాలనుకుంటున్నాను' అని ప్రకటించారు. ఆయన అభిలషించినట్టుగానే 'షేక్-ఉల్-ఇస్లాం' మౌలానా అహ్మద్ హుసేన్ మదని 1957 డిసెంబర్ 6న ఢిల్లీలో అంతిమశ్వాస విడిచారు.◆



MOULANA HASSAN AHMED MADANI (1879-1957)


Moulana Hassan Ahmed Madani, who fought not only against the British for freedom but also against the separatists who wanted the partition of India, was born in 6 October, 1879 in Utthar Pradesh. He travelled to Mecca and Madina, where he spent about 16 years in getting religious education and became a spiritual scholar. He participated in the 'Conspiracy of Silk Letters' along with the famous Nationalist Moulana Mohammed Hassan and was sentenced to prison in 1916 for three years by the British Government. He returned to India in 1920 and took active role in the Khilafat and Non Cooperation Movement. He gave a call to the Indians in the British Army to come out of it and fight for independence, for which he was detained under the charges of treason. Since Hindus and Muslims were both facing the atrocities of the British and spending life like slaves, he appealed to them that the right course of action was to fight against the British. He also declared that mutual friendship and harmony between the Hindus and Muslims should be strengthened to achieve the goal of defeating the British. Moulana Madani played a vital role in the Salt Satyagraha and Civil Disobedience Movements. He was imprisoned during the Quit India Movement in 1942. He was imprisoned several times during the Indian Freedom Struggle. Moulana Madani opposed the separatist ideology of the All India Muslim League. He warned that the provocation of communal hatred is not wise and the 'two nation' theory of the Muslim League is dangerous to the common interests of the people. He very severely criticized the the leaders of the Muslim League in his speeches and writings. During the post-Independence era he concentrated on spiritual and educational fields. Hassan Ahmed Madani worked as the Head Master of the *'Dar-ul-Uloom'* of Deoband where exactly he was educated during his childhood. He also led the *'Jamait-ul-Ulama-Hind'* and was its guiding sprit. He was regarded as *'Shaik-ul-Islam'*. He was honoured with 'Padma Bhushan' title by the Government of India in 1954 for his role in the Indian Freedom Movement and also in Independent India. He loved his motherland so much that he expressed his desire to take his last breath in India. As he wished for, Moulana 'Shaik-ul-Islam' Hassan Ahmed Madani breathed his last on 6 December, 1957 in Delhi, capital of India.◆



DR. KHAN ABDUL JABBAR KHAN


(1883-1958)

Source : Badsha Khan, Eknath Easwaran, Penguin, 1999.



డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ ఖాన్ (1883-1958)

'దా'క్టర్ ఖాన్ సాబ్'గా భారత జాతీయోద్యమ చరిత్రలో ప్రసిద్ధులైన డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ ఖాన్ ప్రస్తుత పాకిస్థాన్‌లో భాగమైన పెషావర్ జిల్లా, చార్‌సద్దా తహసిల్‌లోని ఉత్తమంజాయ్‌లో 1883లో పుట్టారు. పెషావర్‌లో ప్రాథమిక విద్య తరువాత బొంబాయి వెళ్ళి వైద్యవిద్య పూర్తిచేశారు. 1909లో ఉన్నతవిద్య నిమిత్తం ఇంగ్లాండ్ వెళ్ళారు. 1920లో స్వదేశం వచ్చి ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో ప్రవేశించారు. బ్రిటిష్ సేనలకు వైద్యసేవలు అందజేయటం ఇష్టంలేక ఆంగ్ల ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశారు. జాతీయోద్యకారుడు, తన సోదరుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మార్గంలో ప్రజల కోసం వైద్యశాలను ప్రారంభించి వైద్యసేవల నిర్వహణ ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1930లో గాంధీజీ పిలుపు మేరకు శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్న ఆయన తొలి రాజకీయ ప్రసంగం చేశారు. పెషావర్‌లోని ఖిస్సాఖాని బజార్‌లో ప్రజల మీద పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడిన కార్యకర్తలకు సేవలందించినందుకు జైలుశిక్షను అనుభవించారు. ఆ శిక్షాకాలం ముగిశాక డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ ఖాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రం నుండి బహిష్కరణకు గురయ్యారు. ఆ తరువాత జాతీయోద్యమానికి పూర్తికాలం వెచ్చించడం ద్వారా డాక్టర్ ఖాన్ సాబ్ వాయవ్య సరిహద్దు ప్రాంతపు భారత జాతీయ కాంగ్రెస్‌కు తిరుగులేని నేతగా ప్రజల అభిమానం, మన్ననా పొందారు. ఆ క్రమంలో 1935లో, 1940లో జరిగిన ఎన్నికలలో అఖిల భారత ముస్లిం లీగ్ అభ్యర్థులను పరాజితుల్ని చేస్తూ, భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం సాధించి పెట్టిన డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ వాయవ్య సరిహద్దు ప్రాంతపు రాష్ట్రం ముఖ్యమంత్రి అయ్యారు. 1942లో సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అఖిల భారత ముస్లిం లీగ్ చేస్తున్న 'విభజన' వాదనను వ్యతిరేకించిన ఆయన ద్విజాతి సిద్ధాంతాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టారు. 1946 ఆగస్టు 16న ముస్లింలీగ్ ప్రత్యక్షచర్యకు పిలుపునివ్వగా హిందూ- ముస్లింల మధ్య సామరస్య వాతావరణం చెడకుండా కాపాడేందుకు డాక్టర్ ఖాన్ సాబ్ స్వయంగా కష్టపడ్డారు. భారత జాతీయ కాంగ్రెస్ 1947 మే 1న విభజనకు సూత్రప్రాయంగా అంగీకరించగా డాక్టర్ ఖాన్ సోదరులు కాంగ్రెస్ తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. ఆ కారణం వలన నూతనంగా ఏర్పడిన పాకిస్థాన్ ప్రభుత్వం డాక్టర్ ఖాన్‌ను 'విద్రోహి'గా పరిగణించి ఆరేండ్లు గృహ నిర్బంధానికి గురి చేసింది. ఆనాటి నిర్బంధం నుండి చాలాకాలం డాక్టర్ ఖాన్ సోదరులకు పాకిస్థాన్ జైలులా మారింది. ఈ సందర్భంగా ఖాన్ సోదరులు పలుమార్లు బహిష్కరణకు కూడా గురయ్యారు. డాక్టర్ ఖాన్ సాబ్‌ను అటు బ్రిటిష్ ఇటు పాకిస్థాన్ ప్రభుత్వాలు ఎలా పరిగణించినా ప్రజలు మాత్రం ఆయనను తమ ప్రియతమ నేతగా గౌరవించారు. డాక్టర్ ఖాన్ ప్రత్యర్థులు ఆయన అడ్డు తొలిగించేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిసినా కూడా ప్రజలతో మమేకమై తిరగడాన్ని ఆయన మానలేదు. ప్రజల మధ్య స్వేచ్ఛగా తిరుగుతున్న డాక్టర్ ఖాన్ అబ్దుల్ జబ్బార్ ఖాన్ 1958 మే 9న దుండగుల తుపాకి కాల్పులకు గురై కన్నుమూశారు.◆



DR. KHAN ABDUL JABBAR KHAN (1883-1958)

Dr. Khan Abdul Jabbar Khan, who was famous as Dr. Khan Sab in the history of the Indian National Movement was born in 1883 in Uttamanjai village in Charsadda tahsil of Peshawar district of Pakistan. He had his primary education in Peshawar and finished his Medical Course in Bombay. Later, he travelled to England for higher studies in 1909 and returned to India and joined the Indian Medical Service in 1920. But, he resigned from the job as he was reluctant to treat the British soldiers. He started his own hospital to serve the people under the guidance of his brother Khan Abdul Ghaffar Khan and entered into the Indian National Movement. He joined in the Civil Disobedience Movement in 1930 in response to the call given by Mahatma Gandhi, during which he delivered his maiden political speech. He was sentenced by the British Government for treating the victims, who were wounded during the police firing at Khissakhani Bazar in Peshawar. After the completion of the sentence, he was exiled from the North West Frontier Province. Dr. Khan Saheb was a dedicated leader in the Freedom Movement and he was adored by the people as an un parallelled leader in the North West Frontier Province in the Indian National Congress. He defeated the Muslim League candidates in the elections held in 1935 and 1940 and became the Chief Minister. He actively participated in the Quit India Movement in 1942. He opposed the separatist ideology of the All India Muslim League and countered the two-nation theory of Jinnah. When the Muslim League conducted public debate on 16 August, 1946, he put all his efforts to ensure harmony between Hindus and Muslims. Though the Indian National Congress had agreed formally for the division of the Nation on 1 May, 1947, Dr. Khan brothers opposed it till the end. As a result, the Pakistan government branded Dr. Khan as a 'traitor' and put him under house arrest for six years. Even later, Khan Brothers were exiled several times. Not withstanding the treatment of the governments towards him, Dr.Khan was adored by the people as their beloved leader. Despite knowing the fact that, conspiracies were going on for his elimination; Dr. Khan did not distance himself from the people who loved him. Finally, Dr. Khan Abdul Jabbar Khan was assassinated on 9 May, 1958.◆



NAWAB MOHAMMAD ISMAIL KHAN
(1884-1958)

Source : http://www.cybercity-online.net/pof/nwabmismailkhan.gif



నవాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ (1884-1958)

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులతో పోరాడిన కుటుంబీకుల వారసుడు నవాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ 1884 ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో జన్మించారు. తండ్రి నవాబ్ ఇస్‌హాఖ్ ఖాన్ ఐ.సి.యస్ అధికారిగా, న్యాయమూర్తిగా పనిచేస్తూ ఆంగ్లేయుల పెత్తనం సహించక, రాజీనామా చేసి సర్ సయ్యద్ అహ్మద్ స్థాపించిన 'ముహమ్మదన్ ఆంగ్లో ఒరియంటల్ కాలేజీ' అభివృద్ధికి సేవలు అందించారు. ఆధునిక ఆంగ్ల విద్య ప్రాధాన్యత గ్రహించిన ఆయన తండ్రి ఇస్మాయిల్‌ను 12 ఏండ్ల వయస్సులో ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్ పంపారు. కేంబ్రిడ్జ్‌లో బి.ఏ చేసి, తరువాత న్యాయశాస్త్రం అభ్యసించి 1906లో ఇండియా తిరిగి వచ్చారు. ఆయనకు ఉన్నతాధికారిగా ఉద్యోగం లభించినా కాదంటూ తండ్రిలాగే స్వతంత్ర భావాలు గల న్యాయవాదిగా స్థిరపడ్డారు. పండిత మోతీలాల్ నెహ్రూ కుటుంబంతో తండ్రి కాలం నుండి ఏర్పడిన పరిచయాల వలన మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ భారత జాతీయ కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. 1910లో ఆయన అఖిలభారత ముస్లింలీగ్ సభ్యత్వం స్వీకరించారు. అన్ని రాజకీయ పక్షాలలో సమన్వయంతో వ్యవహరిస్తూ వచ్చిన ఆయన 1919 నాటి ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమం లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమవ్యాప్తికి ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన తన నివాసం 'ముస్తఫా క్యాస్టెల్'ను ఖిలాఫత్ నేతల సమావేశాలకు కూడలిగా, కార్యకర్తలకు కార్యాలయంగా రూపొందించారు. ఉత్తరప్రదేశ్ ముస్లిం లీగ్ ప్రధాన నాయకుల్లో ఒకరైన ఆయన 1923లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1926లో ముస్లింల సమస్యల పరిష్కారం విషయంలో భారత జాతీయ కాంగ్రెస్ విఫలమౌతుందని ఆరోపిస్తూ జాతీయ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. 1937లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ముస్లిం లీగ్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అటు కాంగ్రెస్ ఇటు లీగ్‌లకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన స్థానాలు లభించక పోవడంతో మౌలానా ఆజాద్ రంగంలోకి దిగారు. ఆయన లీగ్ నేతలు చౌదరి ఖలీఖుజ్జమా, ఇస్మాయిల్ ఖాన్‌లకు మంత్రివర్గంలో స్థానం కల్పించేందుకు అంగీకరిస్తూ, ఆ నేతలిద్దరి మద్దతు సంపాదించారు. ఆ తరువాత పండిత నెహ్రూ మంత్రివర్గంలో లీగ్‌కు ఒక స్థానం మాత్రమే కల్పిస్తామనడంతో మౌలానా చేసిన సయోధ్య ప్రయత్నం విఫలమైంది. ఆ తరువాత ముస్లింల హక్కుల పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా ఏర్పడిన 'ఆల్ ఇండియా ముస్లిం సివిల్ డిఫెన్స్ అసోసియేషన్' అధ్యక్షులుగా ఇస్మాయిల్ ఖాన్ బాధ్యతలు నిర్వర్తించారు. 1940లో లాహోర్ తీర్మానం ద్వారా వేర్పాటు వాదానికి లీగ్ పునాదులు వేయగా భారత విభజన కూడదన్నారు. భారత విభజన తరువాత ఆయన కుమారులు, బంధువులు సహచరులతో పాకిస్తాన్ వెళ్ళడానికి నిరాకరించారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా, 'అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం' ఉపాధ్యక్షునిగా సేవలందించిన నవాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ 1958 జూన్ 28న మీరట్‌లో కాలధర్మం చెందారు.◆



NAWAB MOHAMMAD ISMAIL KHAN (1884-1958)

Nawab Mohammad Ismail Khan, who was the scion of the family which fought against the British in the First war of Independence of 1857, was born in 1884 in Agra, Uttar Pradesh. His father was Nawab Ishaq Khan who was an ICS officer and a Jurist. Nawab Ishaq has resigned from his job because he could not tolerate the over bearing authority of the British. Later, he served at the Mohammedan Anglo Oriental College which was founded by Sir Syed Ahmed. He sent his son Ismail to England for higher education when he was only 12 years old. Ismail completed his B.A. and Law Course in Cambridge University and returned to India in 1906. Though he got a lucrative job as an official of high rank, he did not prefer the job, but started practising as an advocate. As he was having close relations with the family of Motilal Nehru since his father's time, he became close to the Indian National Congress. But, he joined All India Muslim League in 1910. He had cordial relations with all the parties and participated actively in the Khilafat and Non- Cooperation Movements. His residence 'Mustafa Castle' was a centre for the activists and leaders of the Movement. Since he was one of the prominent leaders of the Muslim League in Uttar Pradesh, he got elected to the Central Legislative Assembly unanimously in 1923. He distanced himself from the Indian National Congress in 1926, alleging that the Congress failed in addressing the problems faced by the Muslims. He again got elected in the Assembly elections in 1937 as a candidate of Muslim League. But, in those elections neither the Congress nor the League could get sufficient strength to form the Government. Thus, Maulana Abul Kalam Azad mediated the deal between the Congress and the League. Azad proposed two ministerial berths for Choudhry Khaleequzzaman and Ismail Khan, who would support the Congress. But the deal failed as Pandit Nehru offered only one berth. Later, Nawab Ismail Khan became the president of the All India Muslim Civil Defence Association. When the Muslim League moved the 'Lahore Resolution' in 1940 for the division of the nation, he did not support it. After the division of the nation, Ismail was reluctant to go to Pakistan along with his sons and co-leaders. As he remained in India, he worked as the member of the constituent assembly and as the Vice Chancellor of the Aligarh Muslim University. Nawab Mohammad Ismail Khan died on 28 June, 1958 in Meerut.◆



MOULANA ABUL KALAM AZAD
(1888-1958)

Source : Abul Kalam Azad (Telugu), Govt. of India Publications, New Delhi, 1983.




మౌలానా అబుల్ కలాం ఆజాద్ (1888-1958)

భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారు. తల్లి ఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్. ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్. చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. ఆయన తన 12వ ఏట 'నైరంగ్-ఎ-ఆలం' పత్రికను వెలువరించారు. ఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి 'విద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడు'గా ప్రశంసలందుకున్నారు. 1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారు. తొలుత ముస్లిం లీగ్ ఆలోచనలతో బయలుదేరిన ఆయన పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారు. 1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు. అబుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహకవిగా, పండితునిగా, అద్భుత మేధాశక్తిగల ధార్మికవేత్తగా ఎనలేని ఖ్యాతిని ఆర్జించారు. జాతీయోద్యమం దిశగా ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు 'అల్ హిలాల్', 'అల్ బలాగ్' లాంటి ఉర్దూ పత్రికలను వెలువరించారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవరపెట్టిన ఈ పత్రికలు పలుమార్లు నిషేధానికి గురయ్యాయి. ఈ ఉద్యమాల సందర్భంగా ఆరంభమైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు శిక్షల జీవితం పదేండ్ల ఏడు మాసాల పాటు దేశంలోని వివిధ జైళ్ళలో సాగింది. 1923లో ఢిల్లీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు 35 సంవత్సరాల వయస్సులో మౌలానా ఆజాద్ అధ్యక్షత చేపట్టారు. 1927లో కాంగ్రెస్-ముస్లిం లీగ్‌ల మధ్య ఏర్పడిన సయోధ్యకు మౌలానా తోడ్పడ్డారు. 1939లో మరోసారి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టి 1948లో స్వాతంత్ర్యం లభించేంత వరకు ఆ పదవి నిర్వహించిన మౌలానా ఆజాద్ చరిత్ర సృష్టించారు. ఆయన చివరివరకు వేర్పాటువాదాన్ని వ్యతిరేకించారు. హిందూ-ముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్తున్న మౌలానా 'స్వరాజ్యం' సాధన కంటే ఈ దేశంలోని హిందూ-ముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించారు. స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి మీద 1947 జనవరి 15న ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలుచేశారు. ఈనాడు ఆగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారు. అటు స్వాతంత్ర్యోద్యమంలో, ఇటు స్వతంత్ర భారతదేశంలో విశిష్ట పాత్రలను నిర్వహించి, చరమాంకం వరకు హిందూ-ముస్లింల ఐక్యతను ప్రగాఢంగా వాంఛిస్తూ సాగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1958 ఫిబ్రవరి 22న కన్నుమూశారు. ◆




MOULANA ABUL KALAM AZAD (1888-1958)

Moulana Abul Kalam Azad, who played a vital role in the Indian National Movement, was born on 11 November, 1888 in Mecca. His father was Moulana Khairuddin and mother Alia. The original name of Azad was Abul Kalam Mohiddin Khairuddin. He was a great scholar in Arabic, Persian, Turkish and Urdu languages. He started a magazine *'Nairang-e-Alam'* at the tender age of twelve years. At the age of thirteen, he wrote articles on literary criticism, for which he was praised as a great scholar, poet and an intellectual. He participated in the All India Muslim Educational Conference and All India Muslim Editors' Conference in 1904. He liked the ideology of the Muslim League during his earlier days. He was of the opinion, that armed struggle was the only solution to defeat the foreign rulers. During that period, he started several revolutionary organizations of his own. But, he left his revolutionary path from 1920 January when he first met Mahatma Gandhi. Since then, he supported Non-Violence Movement. He entered into the National Movement by participating very actively in the Khilafat and Non Co-operation Movement. He wrote several schloraly books and published several Urdu Magazines like *'Al Hilal', 'Al Balag'* and other papers in order to create awareness among the people against foreign rule. His wish was to inform about the Indian National Movement and inspire the people to fight against the British. His magazines were banned several times by the British government. During the Indian National Movement, he spent his life for a period of 10 years and seven months in diffrent jails of the country. He presided over the Indian National Congress sessions held in Delhi in 1923, when he was only 35 years old. He also played a vital role in the pact between the Muslim League and Indian National Congress in 1927. He became the president of the Indian National Congress once again in 1939 and continued in that post till 1948. He strongly opposed the separatist ideology and announced that harmony between the Hindus and Muslims was more important than the independence for the nation. After independence, he became the first education minister and implemented creative and constructive programmes and schemes in educational arena. During the Indian Freedom Struggle and even in the post independent era, Moulana Abul Kalam Azad longed for harmony between Hindus and Muslims till he breathed his last on 22 February, 1958.◆



MOULANA SAEED AHMED
(1888-1959)

Source : Mufthi Masood Ahamed, Sahiwal (Pakistan), Nephew of freedom fighter Habib-ur-Rehman Ludhianvi, from his family Album, 2013.



మౌలానా సయీద్ అహమ్మద్ (1888-1959)

'స్వాతంత్ర్యం కోసం పోరాడటం నా విధి. పోరాట యోధునిగా పెన్షన్ స్వీకరించడం నా ధర్మం ప్రకారం నిషిద్ధం', అంటూ భారతప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ సౌకర్యాన్ని తిరస్కరించిన సయీద్ అహమ్మద్ 1888లో ఢిల్లీ సమీపాన గల షాజానాబాద్‌లో జన్మించారు. చిన్ననాటి నుండే బానిసత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేసిన ఆయన మంచివక్తగానే కాకుండా చక్కని సాహిత్యాన్ని సృష్టించి మంచికవిగా సాహిత్యరంగంలో రాణించారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత అంతులేకుండా జరిగిన బ్రిటిషర్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఆరంభమైన 'వలీ ఇలాహీ' ఉద్యమంతో ప్రభావితులైన ఆయన ఆ ఉద్యమ ప్రేరణతో జాతీయోద్యమంలో ప్రవేశించారు. ఖిలాఫత్ ఉద్యమం నుంచి ప్రారంభమై, స్వాతంత్ర్యం సిద్ధించే వరకు సాగిన అన్ని జాతీయోద్యమ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. 1921లో ప్రారంభమైన మౌలానా సయీద్ అహమ్మద్ ఒక సంవత్సరం జైలు జీవితం 1930లో రెండు సంవత్సరాలు, 1932, 1940లలో ఏడాది చొప్పున సాగింది. ఆయనను ప్రభుత్వం 'అతిప్రమాదకారి'గా భావించడంతో 1942 లో మూడేండ్ల కఠిన కారాగారవాసమే కాకుండా, ఏకాంతంగా జైలులో గడపాల్సి వచ్చింది. ఈ సుదీర్ఘ జైలు జీవితం ఆయనలోని వక్తకు, కవికి మరింత తోడ్పాటునిచ్చింది. కఠిన కారాగారవాసం అనుభవిస్తూ, తన పూర్వీకుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్వేగానికి లోనైన ఆయన 'ఆసిర్' కలం పేరుతో పరవళ్ళుతొక్కే కవిత్వాన్ని పండించారు. 1919లో ఏర్పడిన *JAMAIATH-UL-ULMA-I-HIND* తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటమే కాక ఆ సంస్థకు కార్యదర్శిగా, అధ్యక్షునిగా కూడా బాధ్యతలను నిర్వహించారు. ఈ సంస్థ నేతృత్వంలో ఆయన కృషి ఫలితంగా ప్రజలను ప్రధానంగా ముస్లింలను జాతీయోద్యమంలో పాల్గొనాల్సిందిగా సుమారు 900 మంది ఉలేమాలు చారిత్రాత్మక పిలుపునిచ్చారు. శాంతియుత ప్రజాస్వామ్య పోరాటానికి ప్రాధాన్యత నిచ్చిన సయీద్ అహమ్మద్ అవసరమైతే సాయుధ పోరాటంలో ప్రాణత్యాగాలకు కూడా సిద్ధం కావాలన్నారు. మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టడాన్ని ఆయన అంగీకరించలేదు. ముస్లింలీగ్ విభజన రాజకీయాలను సయీద్ విమర్శించారు. భారతదేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. భారత విభజనకు మహమ్మదాలి జిన్నాతోపాటుగా నెహ్రూ, వల్లభాయ్ పటేల్‌లను కూడా బాధ్యుల్ని చేస్తూ వారిని దుయ్యబట్టారు. విభజన పరిణామాలలో భయభ్రాంతులైన ప్రజలలో ధైర్యాన్ని కలుగజేసేందుకు సదస్సులు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహంలో ఆయన వెంట ఉండి సయీద్ ప్రధానపాత్ర వహించారు. భారతదేశం 'సంపూర్ణ స్వరాజ్యం' సాధించాక జరిగిన తొలి రిపబ్లిక్ దినోత్సవం నాడు, చరిత్ర ప్రసిద్ధి చెందిన ఎర్రకోటలో జరిగిన 'ఉర్దూ ముషాయిరా' ను సయీద్ అహమ్మద్ ఘనంగా నిర్వహించారు. ఆరోజు ఆయన నిర్వహించిన ముషాయిరా సాంప్రదాయకంగా నేటికి కొనసాగుతోంది. ఈ విధంగా విముక్తి పోరాటాన్ని తన విధిగా ప్రకటించి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అ విశ్రాంతంగా పోరాడిన సమరశీలుడు, కవి, విఖ్యాత వక్త, కార్యశూరుడైన మౌలానా సయీద్ అహమ్మద్ 1959 డిసెంబరు 4న, తన జ్ఞాపకాలను భారతీయులకు వదలి, శాశ్వత విశ్రాంతికై తరలి వెళ్ళిపోయారు. ◆



MOULANA SAEED AHMED (1888-1959)

Moulana Saeed Ahmed, who refused to accept the pension granted by the Government of India stating that it was his spiritual duty to fight for the freedom of the country, was born in 1888 in Shahjahanabad near Delhi. He opposed slavery under the British rule since his very younger age. He proved himself not only a good writer and poet in the field of Urdu literature but also as an inspiring public orator. Moulana Saeed Ahmed entered into the Indian Freedom Movement through 'Wali Ilahi' Movement, which rose in protest against the unending atrocities of the British after the First War of Independence of India. Moulana Saeed Ahmed took part in almost all the movements and programmes including the Khilafat Movement during the Freedom Struggle till India got independence. He was imprisoned for one year in 1921 for the first time. Then he was again imprisoned in 1930 for two years, and for one year each in 1932 and 1940. Due to his uncompromised attitude towards the foreign rulers, Moulana Saeed Ahmed was again imprisoned in 1942 for three years and he had to spend time in a solitary cell. The prolonged prision life helped Moulana Saeed Ahmed to develop his poetic skills. He penned his poetry with his pen name *'Asir'*. Moulana Saeed Ahmed, though basically believed in nonviolence, appealed to the people to be prepared for the armed struggle if needed. He strongly opposed the interference of religion with politics. And, he strongly opposed the divisive communal politics of the All India Muslim League. Moulana Saeed Ahmed even, held Jawaharlal Nehru and Vallabhai Patel responsible along with Mohammad Ali Jinnah for the division of the nation. He conducted meetings and conferences to create confidence among the people, who got panic stricken after the division of the country. Moulana Ahmed Saeed also played a vital role, when Gandhi undertook Satyagraha after the eruption of communal riots during the partition of India. Moulana Saeed conducted *mushaira* in the Red Fort on the eve of the very first Republic Day. The tradition of *mushaira*, which was started by Moulana Ahmed, continues every year on the eve of the Republic Day at Red Fort. Moulana Saeed Ahmed, who was a great poet, an inspiring orator and a committed freedom fighter, passed away on 4 December, 1959.◆



SYED NASIR HASSAN
(1928-1960)

Source : Prajasahithi, Telugu Monthly, November, 2006 Issue, Vijayawada.




సయ్యద్ నాసిర్ హసన్ (1928-1960)

ఆజాద్ హింద్ ఫౌజ్ పోరాటయోధుల మీద దేశద్రోహం నేరం మోపి వారిని నిర్బంధాల పాల్జేసిన బ్రిటిష్ ప్రభుత్వ చర్యలకు మండిపడి నేతాజి సహచరుల విడుదలను కోరుతూ రాష్ట్రంలో ఉవ్వెత్తున ఎగసిన విద్యార్థి ఉద్యమ నాయకుడు సయ్యద్ నాసిర్ హసన్ హైదరాబాద్ చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో 1928 ఆగస్టు రెండున జన్మించారు. ఆయన తండ్రి సయ్యద్ ఆలం బర్దార్, తల్లి జొహరా. ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు ఫక్రుల్ హాజియా కుమార్తె. అమ్మమ్మ ఫక్రుల్ హజియా, జాతీయోద్యమకారులైన మేనమామలు ఆబిద్ హసన్ సఫ్రాని, బద్రుల్ హసన్, ప్రొఫెసర్ జాఫర్ హసన్ నుండి స్వేచ్ఛ-స్వతంత్ర భావనలను పుణికి పుచ్చుకున్న నాసిర్ హసన్ హైదరాబాద్ నగరంలోని సిటీ కాలేజీలో చదువుకున్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ యోధులను ఆంగ్ల ప్రభుత్వం నిర్బంధించడం పట్ల దేశవ్యాప్తంగా ఆగ్రహించిన విద్యార్థుల స్థానికనేతగా నాసిర్ హసన్ 1946 నాటి హైదరాబాద్ విద్యార్థి ఉద్యమంలోకి వచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించాక నైజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాల్సిందిగా ఉనికిలోకి వచ్చిన డిమాండ్‌కు నాసిర్ హసన్ సానుకూలత వ్యక్తంచేశారు. ఆనాటి విలీనోద్యమంలో విద్యార్థి నేతగా ప్రధానపాత్ర వహించారు. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనాన్ని డిమాండ్ చేస్తూ, నిజాం వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించమని ఒత్తిడి తెస్తూ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుని ఇంటిని చుట్టుముట్టిన విద్యార్థుల ఆందోళనలో నాసిర్ హసన్ క్రియాశీలక పాత్ర నిర్వహించారు. ఈ ఆందోళనను అణిచివేసేందుకు నల్గొండ జిల్లా సూర్యాపేటలో నిజాం పోలీసులు సాగించిన దారుణ దమనకాండ, నిర్బంధాలకు వ్యతిరేకంగా విద్యార్థులు-యువకులను పెద్ద ఎత్తున సమీకరించి 1946 సెప్టెంబరులో సయ్యద్ నాసిర్ హసన్ ప్రదర్శనను నిర్వహించారు. స్వాతంత్ర్యం సిద్ధించాక కమ్యూనిజం పట్ల ఆకర్షితులైన ఆయన అభ్యుదయ రచయిత సజ్జాద్ జహీర్ ఆహ్వానం మేరకు పార్టీ నిర్మాణానికి పాకిస్థాన్ వెళ్ళారు. పాకిస్థాన్‌లో రైతులు, శ్రామికుల పక్షాన ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రజా ఉద్యమాలను నిర్మిస్తున్న నాసిర్ పట్ల ఆనాటి పాకిస్తాన్ మిలటరీ ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఆ కారణంగా పాకిస్తాన్‌లో గడిపిన 13 ఏండ్లలో సయ్యద్ నాసిర్ హసన్ నాలుగు సంవత్సరాలు నిర్బంధంలో, మరో రెండు ఏండ్లు దేశ బహిష్కరణకు గురయ్యారు. ఆ బహిష్కరణ సమయంలో హైదరాబాద్ వచ్చి తల్లితండ్రులతో గడిపారు. ఆ సమయంలో తన ఉనికి వలన ఎవ్వరికి ఎటువంటి కడగండ్లు కలగకుండా ప్రచారానికి కడుదూరంగా ఉండి తిరిగి పాకిస్థాన్ వెళ్ళిపోయారు. ప్రజల పక్షంగా ఉద్యమిస్తున్న నాసిర్ హసన్ మీద పాకిస్తాన్ మిలటరీ ప్రభుత్వం పలు ఆరోపణలతో ఆయన మీద కేసులను నమోదు చేసి లాహోర్ కోటలోని జైలులో నిర్బంధించింది. ఆ తరువాత 1960 నవంబరు 13న పథకం ప్రకారంగా జరిగిన విషప్రయోగం వలన సయ్యద్ హసన్ నాసిర్ జైలులోనే కన్నుమూశారు.◆




SYED NASIR HASSAN (1928-1960)

Syed Nasir Hassan , who led the students' movement demanding the release of the soldiers of the Azad Hind Fouz, who were detained by the British Government under the charges of treason, was born on 2 August, 1928 in Hyderabad of Andhrapradesh state, in a freedom fighter's family. His father was Syed Alam Bardar and mother Zohra. Hassan's maternal grand mother Fakrul Hajia Hassan was a famous freedom fighter. His maternal uncles Abid Hassan Safrani, Badrul Hassan, Prof. Jafar Hassan had also played active roles in the Indian freedom movement. Nasir, while studying at the City College in Hyderabad, entered the students' movement in 1946 which demanded the release of the Azad Hind Fouz soldiers who were detained by the British Government. Nasir also supported the demand for the merger of the Nizam State with the Indian Union after Independence in 1947. He actively participated in this movement. He led the students, who encircled the house of the President of the Hyderabad State Congress, demanding him to pressurize the Nizam Government for the merger. When the Nizam Police unleashed repressive attacks on the pro-merger movement activists at Suryapet in Nalgonda district, Nasir led the agitation against the repression in September 1946. Nasir got attracted towards communism after India got Independence. He went to Pakistan on the invitation of the progressive writer Sajjad Zaheer. He led the people's agitations in Pakistan on behalf of farmers and labourers. He rose to the level of the Secretary of the Communist Party, Sindh Provincial branch. The military government of Pakistan, irked by the pro-people activities of the Nasir, exiled him for two years and prior to that had put him under detention for about four years. During the period of exile, he reached Hyderabad and spent time with his parents. During that time, he stayed away from publicity to avoid problems to the family and returned to Pakistan after the exile period was over. Later, the Military Government of Pakistan apprenhended and detained him in Jail in the Lahore Fort. And there Syed Nasir Hassan was poisned to death on 13 November, 1960.◆




SYED ATAULLAH SHAH BUKHARI
(1892-1961)

Source : http://images.mitrasites.com/icon/syed-ata-ullah-shah-bukhari.html



సయ్యద్ అతావుల్లా షా బుఖారి (1892-1961)

స్వరాజ్య సాధనకు సాగుతున్న సంగ్రామంలో భాగస్వాములై తమ ఉత్తేజిత ప్రసంగాల ద్వారా ప్రజలను జాతీయోద్యమం దిశగా కార్యోన్ముఖులను చేసిన అతికొద్ది మంది వక్తలలో ఒకరైన సయ్యద్ అతావుల్లా షా బుఖారి 1892 సెప్టెంబర్ 23న బీహార్ రాష్ట్రం పాట్నాలో జన్మించారు. ఆయన తల్లి ఫాతిమా, తండ్రి జియావుద్దీన్ అహ్మద్. సయ్యద్ అతావుల్లా షా బుఖారి చిన్నతనంలో ప్రస్తుత పాకిస్తాన్‌లో భాగమైన గుజరాత్ ప్రాంతానికి వెళ్ళి ఆయన కుటుంబం స్థిరపడింది. ఆక్కడ ఆయన పారశీ, అరబ్బీ, ఉర్దూ భాషలు నేర్చుకుని, ఆధ్యాత్మిక విద్యను పూర్తిచేశారు. మంచి విద్వత్తును సంపాదించిన ఆయన 1914లో పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్ వచ్చి బోధకునిగా జీవితాన్ని ప్రారంభించారు. బ్రిటిష్ పాలకుల పట్ల వ్యతిరేకత గల కుటుంబం నుండి వచ్చిన సయ్యద్ అతావుల్లా షా బుఖారి 1916 నుండి బ్రిటిష్ వ్యతిరేక బోధనలు ఆరంభించారు. 1921లో ఆరంభమైన ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ఆయన జాతీయోద్యమంలో ప్రవేశించారు. బ్రిటిష్ పాలకుల సామ్రాజ్యవిస్తరణ కాంక్షను, ఆంగ్లేయాధికారుల కుయుక్తులను ఎండగడ్తూ నిప్పులు చెరిగే ప్రసంగాలతో అతావుల్లా ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తూ మంచి వక్తగా ప్రసిద్ధిగాంచారు. ఆ దశలోనే పాలక వర్గాల దేగకళ్ళు ఆయన మీద పడడంతో లాఠీచార్జీల రుచితో పాటుగా దుర్భర జైలు జీవితాన్ని చవిచూడటం ఆరంభమైంది. మహాత్మా గాంధి పరిచయంతో ఆయనతో సన్నిహితంగా మెలుగుతూ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుండి మాతృభూమి విముక్తం కావాలంటే ప్రజలంతా ఏకోన్ముఖంగా ఉద్యమించాలని ఉద్బోధించారు. ఈ ప్రచారం కోసం సయ్యద్ అతావుల్లా షా బుఖారి భారతదేశమంతటా పలు మార్లు పర్యటనలు జరిపారు. హిందూ-ముస్లింలు ఏకం కావడం మాత్రమే కాదు, ఈ భరత గడ్డ మీద నివసిస్తున్న సర్వజనులు ఐక్యమవ్వాలని ఆయన విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. 1929 చివర్లో ముస్లింల లౌకిక-ధార్మిక ప్రగతి లక్ష్యంగా పంజాబు ప్రధాన కేంద్రంగా 'మజ్లిస్-ఏ- అహరర్ ఇస్లాం హింద్' సంస్థను సయ్యద్ అతావుల్లా షా బుఖారి స్థాపించారు. ఆ సంస్థ అధినేతగా శాసనోల్లంఘన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 'జామియతుల్-ఉల్మా-ఏ-హింద్'లో పలు బాధ్యతలు నిర్వహించారు. ఆ సందర్భంగా 'స్వాతంత్ర్యం కోసం పోరాడటం ప్రతి ఒక్కరి విధి' అని ఆయన ప్రకటించారు. అఖిల భారత ముస్లిం లీగ్ 1940 నాటి తీర్మానం ప్రకారంగా సాగుతున్న విభజన, వేర్పాటువాదాన్ని సయ్యద్ అతావుల్లా షా బుఖారి వ్యతిరేకించారు. భారత విభజన కోరుతూ, ముస్లింలను ఆకట్టుకోవడానికి అఖిల భారత ముస్లిం లీగ్ సాగించిన ప్రచారాన్ని తన ధార్మిక పరిజ్ఞానంతో, ప్రసంగాల ద్వారా అతావుల్లా షా బుఖారి సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం స్వగ్రామం వెళ్ళిన ఆయన రాజకీయాలకు దూరమయ్యారు. ఆనాటి నుండి సంస్కరణోద్యమాన్ని చేపట్టి ప్రజల లౌకిక-ధార్మిక అభ్యున్నతి, ప్రధానంగా మహిళల ప్రగతికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహిస్తూ గడిపిన సయ్యద్ అతావుల్లా షా బుఖారి 1961 ఆగస్టు 21న కన్నుమూశారు.◆



SYED ATAULLAH SHAH BUKHARI (1892-1961)

Syed Ataullah Shah Bukhari, one of the greatest orators who inspired the people towards the Indian National Movement with their fiery speeches, was born on 23 September, 1892 in Patna, Bihar. His mother was Fatima and father was Ziauddin Ahmed. His family migrated to Gujarat, which is now in Pakistan. He learnt Persian, Arabic and Urdu languages and finished his spiritual studies there. Ataullah Shah Bukhari came to Amritsar in Punjab in 1914, where he started his career as a teacher. Since he hailed from an Anti-British family, he started Anti-British teachings from 1916. He entered into the National Movement in 1921 participating in the Khilafat Movement. Ataullah Shah Bukhari got fame as an inspiring orator with his forceful lectures criticizing the imperialist nature of the British rulers and their conspiracies. This naturally irked the British Government, which used brutal force against him. He faced lathi charges and imprisonments for his role in the Indian National Movement. He was closely moving with Mahatma Gandhi. Ataullah Shah Bukhari travelled entire India, appealing people that they have to be united in the fight against the British to liberate themselves from their yoke. He campaigned for the unity not only between the Hindus and Muslims, but also among all the communities in the country. He started an association *'Majlis-e-Ahrar Islam Hind'* based in Punjab in 1929 for the spiritual and social development of the Muslims. Syed Ataullah Shah Bukhari and his followers participated actively in the Civil Disobedience Movement. He was very active in *Jamaiath-ul-Ulma-e-Hind.* Ataullah Shah declared that fighting for the freedom was everyone's duty. He strongly opposed the divisive politics of the Muslim League and countered the campaign of the Muslim League for the division of the nation with his spiritual knowledge and inspiring lectures. Syed Ataullah Shah Bukhari returned to his native village after independence and stayed away from politics. Ataullah confined himself to the activities of social reforms through which he worked for the empowerment of women and spiritual, social development of the people. Syed Ataullah Shah Bukhari breathed his last on 21 August, 1961.◆



MOULANA ABDUL KHASIM FAZAL-UL-HAQ

(1873-1962)

Source : http://connect.in.com/a-k-fazlul-huq/profile-2421.htm



మౌలానా అబ్దుల్ ఖాశిం ఫజ్లుల్ హఖ్ (1873-1962)

'బెంగాల్ పులి'గా ప్రస్తుతించబడిన మౌలానా అబ్దుల్ ఖాశిం ఫజ్లుల్ హఖ్ ప్రస్తుత బంగ్లాదేశ్‌లోని ఝలొకటి (Jhalokati) జిల్లా సటురియా (Saturia) లో 1873 అక్టోబర్ 26న జన్మించారు. ఆయన తల్లి సయీదున్నిసా ఖాతూన్, తండ్రి ప్రముఖ న్యాయవాది ఖాజి ముహమ్మద్ వాజిద్. స్వగృహంలో అరబిక్, ఉర్దూ, పార్శీ భాషలతోపాటుగా ఆధ్మాత్మిక విద్యను అభ్యసించిన ఫజ్లుల్ హఖ్ కలకత్తా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను పూర్తిచేసి 1806లో డిప్యూటీ మేజిస్ట్రేట్‌గా ఉద్యోగంలో చేరారు. ప్రజలకు స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలు, ముస్లింలకు రాజకీయాలు, విద్యపట్ల ఆసక్తి కలుగచేయాలన్న కృషి ఆరంభించిన ఆయన 1906లో ఢాకాలో ఏర్పడిన 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్' నిర్మాణంలో భాగస్వాములయ్యారు. 1811లో ప్రభుత్వం ఉద్యోగానికి రాజీనామా చేసి న్యాయవాదిగా తండ్రి బాటలో నడిచారు. ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి *'Daily Nabojug'* (The Daily New Age) పత్రికను వెలువరించారు. పలు సంస్థలను-సంఘాలను ఏర్పాటు చేసి ముస్లింల సంక్షేమం-అభ్యున్నతి లక్ష్యంగా కృషి సాగించారు. 1913లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. అఖిల భారత ముస్లింలీగ్, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా వివిధ బాధ్యతలను నిర్వహించారు. ఆ తరువాత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవి తోపాటు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1919 నాటి ఖిలాఫత్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. సహాయనిరాకరణ ఉద్యమంలో భాగంగా విద్యాలయాల నుండి విద్యార్థులు నిష్క్రమించడం నష్టదాయకమన్నారు. పేద ప్రజలు-రైతాంగం సంక్షేమం లక్ష్యంగా 1915లో 'కృషిక్ ప్రజాపార్టీ' స్థాపించారు. 1956 వరకు బెంగాల్ అసెంబ్లీ సభ్యునిగా కొనసాగిన ఆయన 1924లో బెంగాల్ విద్యామంత్రిగా, 1935లో కలకత్తా మేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1937లో ముస్లింలీగ్‌ను విడిచిపెట్టి, తన 'కృషిక్ ప్రజాపార్టీ' అభ్యర్థులను ఎన్నికల రంగంలోకి దించి, 250 సీట్లుగల బెంగాల్ అసెంబ్లీలో 35 సీట్లు గెలుచుకున్నారు. ఆనాడు భారత జాతీయ కాంగ్రెస్ కలసి రాకపోవడంతో ముస్లింలీగ్‌తో కలసి ఆయన ముఖ్యమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూస్వాములు, జమీందారులు వ్యతిరేకిస్తున్నా రైతాంగానికి మేలు చేసే పలు సాహసోపేత సంస్కరణలు తెచ్చారు. ముహమ్మద్ అలీ జిన్నా ముస్లింలీగ్‌ను పునర్వవస్థీకరించాక 'లీగ్'లో చేరిన ఆయన1940నాటి లాహోర్ సమావేశంలో పాకిస్తాన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1941లో లీగ్‌తో ఏర్పడిన విభేదాల వలన బెంగాల్ ప్రభుత్వం కూలిపోగా హిందూమహాసభ, ఫార్వర్డ్ బ్లాక్‌ల మద్దతుతో ఏర్పడిన ఆయన ప్రభుత్వం 1943 వరకు సాగింది. 1947లో పాకిస్తాన్ ఏర్పడ్డాక పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రిత్వశాఖలను నిర్వహించారు. 1954లో తూర్పుపాకిస్తాన్ ముఖ్యమంత్రిగా, 1956లో గవర్నర్‌గా బాధ్యతలను నిర్వహించారు. ఆయన 'రైతుజన బాంధవుడు'గా ప్రజలచే కొనియాబడ్డారు. బహళ ప్రజాదరణ పొందిన జాతీయోద్యమకారుడు మౌలానా అబ్దుల్ ఖాశిం ఫజ్లుల్ హఖ్ 1962 ఏప్రియల్ 27న ఢాకాలో కన్నుమూశారు.◆



MOULANA ABDUL KHASIM FAZAL-UL-HAQ (1873-1962)

Moulana Abdul Khasim Fazal-ul-Haq, popularly known as 'Bengal Tiger', was born on 26 October, 1873 at Saturia village, Jhalokati district which is now in Bangladesh. His father Khazi Mohammad Wajid was a famous lawyer and his mother was Saidunnisa Katun. Fazal-ul- Haq studied spiritual texts and learnt Arabic, Urdu, Parsi languages at home and finished his higher education from Calcutta University. He joined Government service in 1906 as a Deputy Magistrate. He played a vital role in the formation of the All India Muslim League in Dhaka in 1906. He resigned from his job in 1911 and started practice as an advocate. He started a news Paper *'Daily Nabojug'* (The Daily New Age) to create awareness among the people against the foreign rule. He also founded several societies and associations for the welfare of the Muslims. He was elected to the Bengal Legislative Council in 1913. He held different posts in the All India Muslim League and the Indian National Congress. He resigned from his General Secretary post in the Congress along with its primary membership in 1919 to participate in the Khilafat Movement. He appealed to the students during the Non Cooperation Movement not to boycott schools and colleges as it would damage their education. He started Krishak Praja Party in 1915 for the welfare of the poor and the peasants. He continued as a Member of Bengal Legislative Assembly till 1956. He was the Minister for Education in Bengal in 1924 and worked as Mayor of Calcutta in 1935. He left the Muslim League in 1937 and led the Krishak Praja Party in elections, in which his party won 35 seats out of 250 seats in the Bengal Assembly. Since the Indian National Congress didn't support him, he formed the Government with the help of the Muslim League and became the Chief Minister. During his tenure he brought several reforms for the welfare of the farmers despite the opposition from the Zamindars and Landlords. He joined the Muslim League again, when Jinnah reshuffled the party and supported the 'Lahore Resolution' in 1940 for the formation of Pakistan.When Bengal Government fell, due to the disputes that arose with the Muslim League, he formed the Government with the support of Hindu Mahasabha and the Forward Bloc. His ministry was in power till 1943. After Pakistan was formed in 1947, he held different Ministries in the newly formed Government. He also became the Chief Minister of East Pakistan in 1954 and Governor of East Pakistan in 1956. Moulana Abdul Khasim Fazal-ul-Haq, who was adored by the people as the 'Friend of Peasants' passed away on 27 April, 1962 in Dhaka.◆



ABDUL MAJID KHWAJA

(1885-1962)

Source : http:jmic.nic.in/Abdul Majeed.hmt




అబ్దుల్ మజీద్ ఖ్వాజా (1885-1962)

మహాత్ముడి మాట తన బాటగా జీవితాంతం సాగిన అబ్దుల్ మజీద్ ఖ్వాజా 1885లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అలీఘర్‌లో సంపన్న భూస్వామ్య కుటుంబం లో జన్మించారు. ఆయన తండ్రి ఖ్వాజా ముహమ్మద్ యూసుఫ్ ప్రముఖ న్యాయవాది. తల్లి బేగం అఖ్తర్ సర్‌బులంద్ జంగ్ (Begum Akhtar Sarbuland Jung). ఆధునిక శాస్త్రీయ విద్యావిధానం మీద మక్కువ గల యూసుఫ్ తన బిడ్డలకు గృహంలో ధార్మిక విద్యనందజేస్తూ, ప్రధానంగా ఆధునిక విద్య గరపడానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఉన్నత విద్య కోసం 1906లో కేంబ్రిడ్జ్‌కు వెళ్ళిన అబ్దుల్ మజీద్ ఖ్వాజాకు దక్షిణ ఆఫ్రికా ఉద్యమ నేతగా మహాత్మా గాంధీ పరిచయమయ్యారు. అనాటి నుండి మహాత్ముని మాట ఆయనకు బాటయ్యింది. 1910లో అలీఘర్ వచ్చిన అబ్దుల్ మజీద్ ప్రముఖ న్యాయవాదిగా వెలుగొందారు. జాతీయోద్యమంలో ప్రముఖ పాత్రవహిస్తున్న బేగం ఖుర్షీద్‌ను అబ్దుల్ మజీద్ ఖ్వాజా వివాహమాడారు. భార్యభర్తలిద్దరూ మాతృభూమి విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. 1919 ఖిలాఫత్-సహాయనిరాకరణోద్యమంలో భాగంగా గాంధీజీ పిలుపు మేరకు అబ్దుల్ మజీద్ ఖ్వాజా న్యాయవాద వృత్తిని వదలుకుని పూర్తి స్థాయిలో జాతీయోద్యమంలో ప్రవేశించారు. ఆ తరువాత పలు కార్యక్రమాల్లో పాల్గొంటు తొలిసారిగా ఆరు మాసాల జైలు శిక్షను అనుభవించారు. జాతీయోద్యమ రూపాల్లో భాగంగా ఏర్పడిన 'జామియా మిలియా ఇస్లామియా' (జాతీయ కళాశాల) ఏర్పాటులో భాగం పంచుకున్న ఆయన ప్రభుత్వ కళాశాలలను బహిష్కరించిన విద్యార్థుల కోసం నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటూ కళాశాల స్థిరత్వానికి, అభివృద్ధికి 1925 వరకు కృషిచేశారు. అనారోగ్యం, కుటుంబ పరిస్థితుల కారణంగా 1926లో న్యాయవాద వృత్తిని తిరిగి చేపట్టి 1943 వరకు రాజకీయాలకు దూరంగా గడిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రోద్బలం మీద 1936లో జాతీయ కళాశాల వైస్ ఛాన్స్‌లర్ బాధ్యతలు చేపట్టిన ఆయన, ఆ తరువాత ఛాన్స్‌లర్‌గా పదోన్నతి పొంది 1962 వరకు బాధ్యతలు నిర్వహించారు. 1940 తరువాత ఆల్ ఇండియా ముస్లింలీగ్ మత రాజకీయాల దూకుడును నిరసిస్తూ 1943లో ఆయన రాజకీయరంగాన పునఃప్రవేశం చేశారు. 'ఆల్ ఇండియా ముస్లిం మజ్లిస్' అను సంస్థ ఏర్పాటు చేసి భారత విభజన రాజకీయాలను, ద్విజాతి సిద్ధాంతాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ఉదార ఇస్లాం వాదం, లౌకిక జాతీయ వాదం ప్రధాన జీవన సూత్రాలుగా స్వీకరించిన ఆయన మత విద్వేషాలను నిరసిస్తూ హిందూ-ముస్లింల మధ్య ఐక్యతకు, మతసామరస్యం పటిష్టతకు కృషి చేశారు. ఆ తరువాత జరిగిన భారత విభజన, మహాత్ముడి హత్యాకాండతో కుంగిపోయిన అబ్దుల్ మజీద్ రాజకీయాల నుండి నిష్క్రమించారు. భారత రాజకీయ రంగాన ఆగ్రశ్రేణి నాయకులుగా వెలుగొందుతున్న ప్రముఖులు తన సన్నిహిత సహచరులైనా వ్యక్తిగతంగా ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా చరమాంకం వరకు అతి సాధారణంగా జీవితం గడిపిన అబ్దుల్ మజీద్ ఖ్వాజా 1962 డిసెంబర్ రెండున అలీఘర్‌లో కన్నుమూశారు.◆




ABDUL MAJID KHWAJA (1885-1962)

Abdul Majid Khwaja, who followed the path of Mahatma Gandhi through out his life, was born in Aligarh, Uttar Pradesh in a wealthy landlord family in 1885. His father Khwaja Mohammad Yousuf was a famous advocate and mother was Begum Akhtar Sarbuland Jung. Since Yousuf was fond of modern education, he got his children educated on modern lines along with spiritual education at home. Abdul Majid went to Cambridge for higher education in 1906. There Majid came to know Mahatma Gandhi, who was then leading the movement in South Africa. Since then, he became a very loyal follower of Mahatma Gandhi. He returned to Aligarh in 1910, where he started his legal practice and became one of the famous advocates in Aligarh. Abdul Majid Khwaja got married to Begum Khurshid, who was very active leader of Indian National Movement. Abdul Majid Khwaja and his wife Begum Khurshid Khwaja both took part in the Indian National Movement very actively. In response to the call given by Mahatma Gandhi, Abdul Majid gave up his lucrative practice as an advocate to participate in the Khilafat and Non Co-operation Movement started in 1919. He was arrested first time and imprisoned for a period of six months. He also took an active role in the establishment of *Jamia Milia Islamia* (National College), which was founded during the National Movement. He took several steps for the welfare of the students who had boycotted the colleges during the National Movement and also for the stability and development of the College till 1925. Abdul Majid Khwaja again started his legal practice in 1926 because of his ill health and family problems. Since then, he was away from the active politics till 1943. He opposed the divisive politics of the Muslim League after 1940 and reentered into active politics in 1943. He took up the responsibilities as the Vice Chancellor of the National College in 1936 on the request of Dr. Zakir Hussain. Later, he got promoted as its Chancellor and continued in that post till 1962. Abdul Majid Khwaja started the *All India Muslim Majlis* and campaigned against the two nation theory and the divisive politics of the League. He propagated liberal Islamism and Secularism to ensure harmony between Hindus and Muslims. But he was depressed after the partition of the Nation and the assassination of Mahatma Gandhi and totally stayed away from politics. Though his colleagues were in top positions after independence, he never aspired for any favour from them. Abdul Majid Khwaja, who led a very simple life till the end, breathed his last on 2 December, 1962.◆




MOULANA AHMED ALI LAHORI
(1887-1962)

Source : Mufthi Masood Ahamed, Sahiwal (Pakistan), Nephew of freedom fighter Habib-ur-Rehman Ludhianvi, 2013.



మౌలానా అహ్మద్ అలీ లాహోరి (1887-1962)

ప్రజలను వలస ప్రభువుల బానిసత్వం నుండి విముక్తి కల్గించాలన్న ఆకాంక్షతోపాటు, ప్రజల ధార్మిక ఉన్నతి ప్రధాన లక్ష్యంగా చరమాంకం వరకు కృషిచేసిన మౌలానా అహ్మద్ అలీ లాహోరి 1887 మే 25న ప్రస్తుత పాకిస్తాన్‌లో భాగమైన పంజాబ్ రాష్ట్రం గుజ్రన్‌వాలాలో జన్మించారు. బిడ్డను ధార్మిక పండితుడిగా తీర్చిదిద్దాలని సంకల్పించిన తల్లితండ్రులు ఆ దిశగా విద్యాబుద్ధులు గరపడం ఆరంభించి తొలుత గుజ్రన్‌వాలాలో ఖుర్-ఆన్ అధ్యయనానికి పంపారు. ఆ తరువాత భారత స్వాతంత్ర్యోద్యమంలో 'ప్రమాదకర వ్యక్తి' గా బ్రిటిష్ ప్రభుత్వం చేత ముద్రపడి, మాతృభూమి విముక్తి పోరాటంలో భాగంగా సుమారు రెండు దశాబ్దాల పాటు ప్రవాస జీవితం గడిపిన విప్లవకారుడు మౌలానా ఒబైదుల్లా సింధి 1901లో స్థాపించిన ధార్మిక విద్యాసంస్థలో చేరారు. చిన్నతనం నుండి స్వేచ్ఛాయుత భావాలు కలిగిన అలీ అహమ్మద్ తన గురువు ఒబైదుల్లా సింధి అభిప్రాయాలతో బాగా ప్రభావితులయ్యారు. అహ్మద్ అలీ లాహోరికి పారశీ, ఇతర భాషలను నేర్పిన ఒబైదుల్లా ఇతర ధార్మిక పండితుల వద్ద ఆయన విద్య గరపడానికి తగిన ఏర్పాట్లు చేయించారు. గురువు ఒబైదుల్లా పర్యవేక్షణలో ధార్మిక పండితుడిగా మంచి విద్వత్తును సంపాదించుకున్న ఆయన ఆంగ్ల వలస ప్రభువుల మీద పోరాటం చేస్తున్న గురువు మార్గాన్ని అనుసరించారు. ఆనాడు ఉత్తరప్రదేశ్ దియోబంద్‌లోని దారు-ఉలూం ప్రధానాచార్యుడు, స్వాతంత్ర్య సంగ్రామ యోదుడు మౌలానా మహమ్మదుల్ హసన్ ఆదేశాల మేరకు బ్రిటిష్ పాలకుల మీద సాయుధపోరాటానికి అవసరమగు ఆయుధ సంపత్తి, తగిన మద్దతును అఫ్ఘాన్ ప్రభువుల నుండి రాబట్టేందుకు ఒబైదుల్లా సింధిని కాబూల్ వెళ్ళారు. ఒబైదుల్లా సింధి కాబూల్ వెళ్ళి స్వదేశంలోని పోరాట యోధులను, బ్రిటిష్ సైన్యంలోని భారతీయులను బ్రిటిష్ పాలకుల మీద యుద్ధం ప్రకటించాల్సిందిగా, విప్లవకారులతో కలసి సాయుధపోరాటంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ, ప్రేరేపిస్తూ సందేశాన్ని పంపడానికి సాగించిన రహస్య ప్రయత్నాలలో అలీ అహ్మద్ భారత దేశంలోని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ చర్యలతో ఉలిక్కిపడిన బ్రిటిష్ ప్రభుత్వం విస్తృతంగా అరెస్టులను జరిపింది. ఆ క్రమంలో 1914లో బ్రిటిష్ పోలీసులు ఢిల్లీలో అహ్మద్ అలీ లాహోరిని అరెస్టు చేశారు. ఆయన నిర్భంధాన్ని కొనసాగిస్తూ సిమ్లా, కాశ్మీర్, జలంధర్‌లలోని జైళ్ళకు తరలించిన బ్రిటిష్ పోలీసులు మానసికంగా-భౌతిక హింసలకు గురిచేశారు. చివరకు లాహోర్ పట్టణ సరిహద్దులు దాటరాదన్న నిబంధనలతో విడుదల చేశారు. అప్పటి నుండి అహ్మద్ అలీ లాహోరి ధార్మిక గురువుల అనుమతి మేరకు లాహోర్ పట్టణం కేంద్రంగా ధార్మిక ప్రబోధం ఆరంభించి, అ చిరకాలంలో ప్రముఖ ధార్మిక గురువుగా ఖ్యాతిగాంచారు. 'జయాత్-యే-ఉలమా-యే-పాకిస్తాన్' అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన ఆయన పలు ధార్మిక గ్రంథాలను రచించారు. ఈ క్రమంలో పలు ధార్మిక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, అసంఖ్యాక శిష్యగణానికి ధార్మిక మార్గదర్శనం చేసిన మౌలానా అలీ అహమ్మద్ లాహోరి 1962 ఆగస్టు 16న లాహోర్‌లో చివరిశ్వాస విడిచారు.◆



MOULANA AHMED ALI LAHORI (1887-1962)

Moulana Ahmed Ali Lahori, who worked for the spiritual enlightenment of the people and fought for the liberation of the country from the yoke of British, was born on 25 May, 1887 in Gujranwala in Punjab Province, which is now in Pakistan. His parents wanted him to become a spiritual scholar, so they sent Ahmed Ali to study Holy Quran in Gujranwala. Later, he joined in a spiritual educational institution in 1901 started by the revolutionary leader, freedom fighter Moulana Obaidullah Sindhi, who was proclaimed a 'dangerous person' by the British government. Ahmed Ali, who was having independent thoughts and ideology, was greatly inspired by his mentor Obaidullah. Obaidullah taught him several languages including Persian and also made necessary arrangments for him to pursue his studies under several spiritual scholars. Ahmed Ali followed the path of his mentor Obaidullah in fighting against the British imperialist rulers. Meanwhile, Obaidullah Sindhi was sent by his mentor Moulana Mohammad-ul-Hassan. another freedom fighter, to garner support from Afghanistan king to launch armed struggle against the British from out side India. Moulana Obaidullah in his tour to Kabul, secretly met the freedom fighters and also Indian soldiers in the British Indian Army. He encouraged them not to cooperate British and to take part in the armed struggle against the British army. Ahmed Ali Lahori took very active part in several programmes organised and directed by Obidullah, staying in India. This led to massive arrests by the British Government. Moulana Ali Ahmed Lahori was arrested in 1914 in Delhi. He was detained in different jails at Simla, Kashmir and Jalandhar, where he was tortured physically and mentally. Later, he was released with a condition not to leave Lahore City limits. Since then, he started spiritual teaching making Lahore as the center of his activity and got fame as a spiritual guide. He led the *Jamaith-e-Ulma-e-Pakistan* for a long time as its president. He wrote several spiritual books, started several institutions and guided a number of disciples in spiritual education. Moulana Ahmed Ali Lahori passed away on 16 August, 1962.◆



DR. KUNWAR MOHAMMAD ASHRAF
(1903-1962)

Source : India's struggle for Freedom -An Album, Govt. of West Bengal, 1987.



డాక్టర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ (1903-1962)

సామ్యవాద వ్యవస్థ స్థాపన, సామ్రాజ్యవాద శక్తులకు చెర నుండి మాతృభూమి విముక్తి, హిందూ-ముస్లింల ఐక్యతకోసం చరిత్రకారుడిగా శ్రమించిన డాక్టర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ ఉత్తరప్రదేశ్‌లోని అలిఘర్ జిల్లా హత్రాస్ తహసిల్‌లోని దర్యాపూర్ గ్రామంలో 1903 నవంబర్ 25న జన్మించారు. మౌలానా ఒబైదుల్లా సింధీ, మహాత్మాగాంధి, అలీ సోదరుల ప్రభావంతో అలీఘర్ విద్యాలయంలో విద్యాభ్యాసం వదలి ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో ఆయన ప్రవేశించారు. 1922లో చౌరీ-చౌరా ఘటన తర్వాత గాంధీజీ నేతృత్వంలోని అహింసాయుత పోరాట పద్ధతులు ఇష్టం లేక ఉద్యమం నుండి వైదొలిగారు. ఆ క్రమంలో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ఆయన ఆకర్షితుడయ్యారు. ఆ తరువాత మళ్ళీ విద్యాభ్యాసం ఆరంభించి అలీఘర్ విశ్వవిద్యాలయం విద్యార్థి రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించారు. ఆశ్వార్ మహారాజా ఉపకార వేతనంతో ఇంగ్లాండ్ వెళ్ళారు. లండన్ యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ చేశారు. 1929 ప్రాంతంలో ఇంగ్లాండులో కమ్యూనిస్టుపార్టీ ఆయన సభ్యత్వం స్వీకరించారు. 1932లో భారతదేశం వచ్చి తిరిగి జాతీయోద్యమంలో పునఃప్రవేశం చేసిన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాలలో ప్రధాన బాధ్యతలను నిర్వహించారు. భారత జాతీయోద్యమ నేతగా, జాతీయోద్యమంలో వామపక్షాన్ని నిర్మించడానికి సహాయపడి, వామపక్ష ఉద్యమ నాయకుడిగా డాక్టర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ జాతీయ స్థాయికి ఎదిగారు. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడుగా జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, ఇ.యం.యస్.నంబూద్రిపాద్, డాక్టర్ జడ్.ఎ.అహ్మద్ సజ్జాద్ జహీర్, అశోక్ మెహతా, రామమనోహర్ లొహియా తదితరులతో కలసి ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. పండిట్ నెహ్రూ అభ్యర్థన మేరకు ముస్లిం ప్రజలకు సంబంధించిన 'మాస్ మూవ్‌మెంట్' కార్యక్రమాల బాధ్యతలను చేపట్టారు. ఆది నుండి హిందూ-ముస్లింల మధ్య ఐక్యతకు కృషి చేస్తూ వచ్చిన ఆయన ముస్లింలీగ్ వేర్పాటు రాజకీయాలలోకి ఆకర్షించబడుతున్న ముస్లిం ప్రజానీకాన్ని జాతీయ విమోచనోద్యమం దిశగా మళ్ళించేందుకు ఎంతో కృషి చేశారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆయన నిర్బంధానికి గురయ్యారు. 1943లో జైలునుండి బయటకు వచ్చిన తర్వాత బొంబాయిలోని కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు చేపట్టి పార్టీ ప్రముఖులలో ఒకరయ్యారు. 1946లో ఢిల్లీకి నివాసం మార్చిన ఆయన విభజన సమయంలో వ్యక్తిగత రక్షణ కూడా కరువైనప్పటికి విభజన బాధితులను ఆదుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తూ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన మిత్రుల సహకారంతో చికిత్స నిమిత్తం ఇంగ్లండ్ వెళ్ళారు. 1960లో జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ రాజధాని బెర్లిన్‌లోని హంబోల్ట్ యూనివర్శిటీకి అతిథి అధ్యాపకుడిగా ఆయన నియుక్తులయ్యారు. ఆ క్రమంలో పలు పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి ప్రచురిస్తూ మంచి పరిశోధకునిగా అంతర్జాతీయ ఖ్యాతి గడించిన డాక్టర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ 1962 జూన్‌లో బెర్లిన్‌లో చివరిశ్వాస విడిచారు.◆



DR. KUNWAR MOHAMMAD ASHRAF (1903-1962)

Dr. Kunwar Mohammad Ashraf, a great historian, who devoted his life for the harmony between Hindus and Muslims, for the establishment of Socialist Society and for emanicipating the motherland from the yoke fo imperialism, was born in Daryapur Tahsil of Aligarh district in Uttar Pradesh on 25 November, 1903. He gave up his studies while he was studying at Aligarh College, to join Khilafat and Non Cooperation Movement under the influence of Mahatma Gandhi, Moulana Obaidullaah Sindhi and Ali Brothers. But, he got attracted towards communism after Chowra-Chowri incident in 1922, after which he distanced himself from the Gandhian type of struggle. Later, he rejoined the Aligarh College to pursue his studies. He went to England with the help of the scholarship from Ashwar Maharajah and obtained his doctorate from London University. He joined the Communist Party in England in 1929. He returned to India in 1932 and joined the Indian National Movement. He played a vital role in the activities of the Indian National Congress. He also played an instrumental role in building the Socialist Party in India and he grew as a national leader. As a member of the national executive committee of the Socialist Party, he was working along with the leaders like Jayaprakash Narayan, Acharya Narendra Deo, E.M.S. Namboodripad, Dr.Z.A.Ahmed, Sajjad Zahir, Ashok Mehta, Ram Manohar Lohia and such others. Later, he took up the responsibility of leading the Mass Movement among the Muslims on the request of Jawaharlal Nehru. Since he was working for the harmony between the Hindus and Muslims, he strongly opposed the divisive ideology of the Muslim League and tried to attract the Muslims towards the National Movement. Dr. Ashraf was imprisoned during the World War-II. After his release from the Jail in 1943, he played an active role in the Communist Party and became a prominent leader. He shifted his residence to Delhi in 1946. Though there was no personal security for him, he worked hard to help the victims of partition and got sick. He went to England for medical treatment with the help of his friends. Later, he was appointed as a Guest Lecturer in the Hambolt University at Berlin, the capital of the German Democratic Republic. He conducted research there, and published several research books which made him internationally famous as a great researcher. Dr. Kunwar Mohammad Ashraf breathed his last in June, 1962 at Berlin.◆



HUSSAIN SHAHEED SUHRAWARDY
(1893-1963)

Source : Govt. of Pakistan Stamps Series of 'Pioneers of Pakistan'.



హుసేన్ షహీద్ సుహ్రావర్ది (1893-1963)

స్వాతంత్ర్యం సాధనతోపాటు సామ్యవాద వ్యవస్థ నిర్మాణాన్ని ఆకాంక్షించిన హుసైన్ షహీద్ సుహ్రావర్ది పశ్చిమ బెంగాల్‌లోని మిడ్నాపూర్‌లో 1893 సెప్టెంబర్ 8న విద్యాధికుల కుటుంబంలో జన్మించారు. తండ్రి జస్టిస్ జాహిద్ సుహ్రావర్ది, తల్లి ఖుజస్తా అఖ్తర్ బాను ఉర్దూ-పర్షియన్ సాహిత్యవేత్త. కలకత్తాలో చదువు తరువాత ఆక్సఫర్డ్ నుండి న్యాయశాస్త్రం అభ్యసించి ఇండియా వచ్చిన సుహ్రావర్ది న్యాయవాద వృత్తిని చేపట్టారు. చిన్నతనం నుండి ఉదారభావాలు కలిగి పేదా-సాదాతో కలివిడిగా గడిపిన ఆయన భారత జాతీయ కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. జాతీయోద్యమ నాయకులు చిత్తరంజన్ దాస్ సహచర్యంలో 'స్వరాజ్య పార్టీ' నాయకునిగా కలకత్తా కార్పోరేషన్‌లో డిప్యూటీ మేయర్‌గా మూడేండ్లు బాధ్యతలు నిర్వహించారు. ఖిలాఫత్ ఉద్యమంతోపాటు సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా వ్యవహరించారు. 1921లో తొలిసారిగా బెంగాల్ అసెంబ్లీ సభ్యునిగా ఎన్నికైన హుసైన్ షహీద్ సుహ్రావర్ది 1947 వరకు అసెంబ్లీకి వరుసగా ఎన్నికవుతూ పలు మంత్రిత్వ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. 1925లో చిత్తరంజన్ దాస్ మరణం తరువాత ఆయన భారత జాతీయ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. ఆ తరువాత ఆల్ ఇండియా ముస్లింలీగ్‌కు చేరువైన సుహ్రావర్ది లీగ్ నిర్మాణంలో, కార్యక్రమాలలో ప్రధాన పాత్ర పోషిస్తూ బెంగాల్ లీగ్‌లోని ప్రగతిశీల భావాల గ్రూపుకు ప్రాతినిధ్యం వహించారు. 1946లో హుసైన్ షహీద్ సుహ్రావర్ది బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పర్చారు. ముస్లింలీగ్ పిలుపు మేరకు 1946 ఆగస్టు 16న కలకత్తాను అతలాకుతలం చేసిన 'ప్రత్యక్ష చర్య' సందర్భంగా జరిగిన హింసాకాండ ఆయనకు అప్రతిష్ట తెచ్చిపెట్టింది. భారత విభజన తరువాత ఇతర ముస్లిం లీగ్ నాయకుల్లా ఆయన పాకిస్తాన్ వెళ్ళలేదు. తూర్పు బెంగాల్‌లోని పలు ప్రాంతాలలో చెలరేగిన మతకలహాలను చల్లార్చడానికి మహాత్ముడితో కలసి పర్యటనలు చేశారు. హిందూ-ముస్లింల మధ్య సత్సంబంధాలు ఏర్పర్చడానికి ఆయన తీవ్రంగా కృషి సల్పారు. 1949లో పాకిస్థాన్ వెళ్ళిన హుసైన్ షహీద్ సుహ్రావర్ది పాకిస్తాన్ ప్రధాని నవాబ్ లియాఖత్ అలీ ఖాన్‌తో ఏర్పడిన అభిప్రాయభేదాల మూలంగా ముస్లిం లీగ్‌తో సంబంధాలు తెంచుకుని స్వయంగా 'అవామీ లీగ్' ను ఏర్పాటు చేశారు. సామ్యవాద భావాలు కలిగిన నేతలతో, లీగ్ వ్యతిరేక నాయకులతో కలసి ఐక్యసంఘటనగా ఏర్పడి పాకిస్థాన్ తొలి సార్వత్రిక ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్‌లో తిరుగులేని ఆధిక్యతను సాధించారు. తొలుత ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా బాధ్యతలు నిర్వహించారు. 1956లో చౌదరీ ముహమ్మద్ అలీ ప్రభుత్వం రాజీనామా చేశాక పాకిస్తాన్ ఐదవ ప్రధానమంత్రిగా ఆయన బాధ్యతలను చేపట్టారు. ఆ తరువాత కాలంలో పాకిస్తాన్‌లో ఏర్పడిన పరిణామాల మూలంగా హుసైన్ సుహ్రావర్ది పదవిని కోల్పోయి, చివరకు బహిష్కరణకు గురయ్యారు. ఆ క్రమంలో తూర్పు పాకిస్తాన్‌కు స్వయం పాలనాధికారం కావాలన్న ఆలోచనలను ప్రజలలో రగిలించిన హుసేన్ షహీద్ సుహ్రావర్ది 1963 డిసెంబర్ ఐదున కన్నుమూశారు. ◆



HUSSAIN SHAHEED SUHRAWARDY (1893-1963)

Hussain Shaheed Suhrawardy, who aspired to build a socialistic pattern of society beside achieving independence , was born on 8 September, 1893 in an educated family at Midnapore in West Bengal. His father Justice Zahid Suhrawardy and mother Khujastha Akhtar Banu was a writer in Urdu and Persian. Hussain Shaheed Suhrawardy studied law at Oxford University after finishing his education at Calcutta. He started practice as an advocate after returning to India. Suhrawardy had liberal ideas from his childhood and was very close with the poor. Initially, he came close to the Congress. He later joined the Swarajya Party under the leadership of Chittaranjan Das. Hussain Shaheed Suhrawardy got elected as the Deputy Mayor of Calcutta Municipal Corporation. He continued in that post for about three years. He participated actively in the Khilafat and Non Co-operation Movements. He was elected to the Bengal Assembly in 1921 for the first time. He was elected several times till 1947 continuously and held different Ministries. He got himself close to the All India Muslim League after the demise of Chittaranjan Das in 1925. He played a vital role in the activities and the development of the League. He represented the progressive group of the League in Bengal. He became the Chief Minister of Bengal in 1946. He lost his reputation during the Calcutta riots in 1946, which happened due to the call given by the All India Muslim League for 'Direct Action'. He did not choose to migrate to Pakistan after Independence as some other Muslim leaders did. He travelled all over the East Bengal along with Mahatma Gandhi to restore peace, where communal riots took place. He tried hard to establish communal harmony between the Hindus and Muslims. In 1949 he migrated to Pakistan and started Awami League party, having differences with the then Pakistan Premier Nawab Liyakhat Ali Khan. With the support from the socialist leaders and opponents of Muslim League he could get thumping majority in East Pakistan in the first General Elections of Pakistan. Initially, he dischared his duties as an opposition leader. He became the fifth Prime Minister of Pakistan after the fall of Chowdhry Mohammad Ali's Government in 1956. Later, he lost his post and was exiled because of the developmments that took place in Pakistan. Hussain Hamid Suhrawardy demanded autonomy for the East Pakistan and he breathed his last on 5 December, 1963. ◆



DR. SAIFUDDIN KICHLOO

(1888-1963)

Source : Saifuddin Kitchlew, T.Kiichlew, National of Book Trust, New Delhi,1996.




డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ (1888-1963)

సమరోజ్వల భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడిన 'జలియన్‌వాలా బాగ్' సంఘటన నేపథ్యానికి నాయకులుగా వ్యవహరించిన వారిలో ప్రథములు, బ్రిటిష్ ప్రభుత్వ కారాగారాల్లో 14 ఏండ్ల పాటు శిక్షను అనుభవించిన యోధులు డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ 1888 జనవరి 15న పంజాబ్ రాష్ట్రం ఫరీద్‌కోట్‌లో జన్మించారు. ఆయన తండ్రి అజీజుద్దీన్. తల్లి జాన్ బీబి. సంపన్న కుటుంబంలో పుట్టిన సైఫుద్దీన్ కిచ్లూ లండన్ వెళ్ళి న్యాయశాస్త్రం, జర్మనీ వెళ్ళి తత్వశాస్త్రంలో డాక్టరేట్ చేసి 1913లో ఇండియా తిరిగి వచ్చారు. అనంతరం ఆయన అమృతసర్ వచ్చి న్యాయవాదిగా స్థిరపడ్డారు. 1915లో జాతీయోద్యమకారిణి, ప్రముఖ రచయిత్రి సాదత్ బానోను వివాహమాడారు. 1915లో హోంరూల్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేసిన డాక్టర్ కిచ్లూ మంచి వక్తగా ఖ్యాతిగడించారు. బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చిన రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా 1919 మార్చి 30న జలియన్‌వాలా బాగ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసి వలస పాలకుల మీద నిప్పులు కక్కుతూ సైఫుద్దీన్ కిచ్లూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలలో పెల్లుబికిన చైతన్యం, వ్యక్తమైన బ్రిటిష్ వ్యతిరేకత, ప్రజలలో ఐక్యత పాలకుల వెన్నులో చలి పుట్టించింది. ఆంగ్ల ప్రభుత్వం కుట్రపూరితంగా డాక్టర్ కిచ్లూ, డాక్టర్ డాంగ్‌లను చర్చలకు పిలిచి నేతలను నిర్బంధించి ప్రవాసానికి పంపింది. ఈ సంఘటనతో డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ Hero of Jallianwala Bagh గా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రఖ్యాతులయ్యారు. 1919 చివరిలో విడుదలైన డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ న్యాయవాద వృత్తిని మానేసి పూర్తిగా జాతీయోద్యమానికి అంకితమయ్యారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అఖిల భారత ఖిలాఫత్ కమిటీకి అధ్యక్షులు బాధ్యతలను నిర్వర్తించారు. ముస్లింల హక్కుల పరిరక్షణకు *Taharik-I-Tanzeem* సంస్థను ప్రారంభించారు. ఆ సంస్థ లక్ష్యాల ప్రచారానికి, ప్రజలలో చైతన్యం కలిగించడానికి *Tanzeem* అను ఉర్దూ పత్రిక ఆయన ఆరంభించారు. భారతదేశపు ప్రధాన జనశ్రేణులైన హిందూ-ముస్లింలలో ఐక్యత కోసం అహర్నిశలు శ్రమించారు. మతప్రసక్తి లేకుండా ప్రజలంతా ఉమ్మడిగా వలస పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రచారం చేశారు. ఆది నుండి ముస్లింలీగ్ వేర్పాటువాద రాజకీయాలను వ్యతిరేకించారు. 1924లో జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1929లో లాహోర్ జాతీయ కాంగ్రెస్ సమావేశాల ఆహ్వానసంఘం అధ్యక్షునిగా వ్యవహరించిన డాక్టర్ కిచ్లూకు గాంధీజీ అంటే వ్యక్తిగతంగా గౌరవం ఉన్నా రాజకీయంగా నేతాజీని అనుసరించారు. 1947 తరువాత కమ్యూనిజం పట్ల ఆకర్షితులై 'శాంతి-స్నేహం' లాంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా ప్రపంచశాంతి కోసం ఎనలేని కృషిచేశారు. ఆ కృషికి గుర్తింపుగా 1954లో డాక్టర్ కిచ్లూకు 'స్టాలిన్ శాంతి పురస్కారం' లభించింది. చివరి వరకు సామ్యవాద వ్యవస్థను కలగంటూ ప్రపంచశాంతి కోసం నిరంతరం కృషిచేసిన డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ 1963 అక్టోబర్ 9న తుది శ్వాసవిడిచారు.◆




DR. SAIFUDDIN KICHLOO (1888-1963)

Dr. Saifuddin Kichloo, hailed as the 'Hero of Jallianwala Bagh', was born on 15 January 1888 in Faridkot in Punjab state. His father was Azizuddin and mother Jaan Bibi. Saifuddin was born in a wealthy family. He studied law in London and obtained Doctorate in Philosophy in Germany. He returned to India in 1913 and settled as an advocate in Amritsar. He married Sadat Banu in 1915, who was also an activist in the Indian National Movement and a Urdu poet. Dr. Kichloo was a great orator. He entered into politics by participating in the Home Rule Movement. He conducted a public meeting at historical Jallianwala Bagh on 30 March, 1919, protesting against the Rowlatt Act during the Indian National Movement. There he delivered a lecture slamming the British imperialist rulers. His speech before the huge gathering at Jallianwala Bagh sent shivers into the spines of the British rulers. Then British government invited Dr. Kichloo and Dr. Dang for discussions, but took them into custody and sent them to exile. This incident made Dr. Kichloo the 'Hero of Jallianwala Bagh'. Later, he was released by the end of 1919. Dr. Saifuddin Kichloo left his legal practice to dedicate himself totally to the Indian National Movement. He participated actively in the Khilafat and Non Cooperation Movement and became the President of the All India Khilafat Committee. He started an association named *'Tahreek-i-Tanzeem'* and also a magazine in Urdu called *'Tanzeem'*. He desired harmony between the Hindus and Muslims and appealed to the people to involve in the National Movement irrespective of the religious feelings. He opposed the separatist ideology of the All India Muslim League from the very beginning. He worked as the General Secretary of the Indian National Congress in 1924. He was also the President of the reception Committee for the Indian National Congress Sessions in 1929, held at Lahore. Though Dr. Kichloo had respect towards Gandhi, he followed Netaji Subhash Chandra Bose. Thus, he distanced himself from Congress. He underwent rigorous imprisonment for a period of 14 years in British India. After 1947, he got attracted towards Communism and worked for world peace through the institutions like 'Peace and Friendship'. He was honoured with 'Stalin Peace Prize' in 1954. Dr. Saifuddin Kichloo, who dreamt of Socialist society and worked for world peace through out his life, passed away on 9 October, 1963.◆




ALLAMAH INAYATULLAH KHAN MASHRIQI
(1888-1963)

Source : wikimedia.org/wikipedia/commons/7/70/Allama_Mashriqi.jpg



అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి (1888-1963)

అతిపిన్న వయస్సులోనే మేధాసంపన్నుడిగా పేర్గాంచిన అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి 1888 ఆగస్టు 25న అమృతసర్‌లో జన్మించారు. తండ్రి ఖాన్ అతా ముహమ్మద్ ఖాన్. చిన్నతనం నుండి గణితశాస్త్రం పట్ల ప్రత్యేక అభిరుచి కనపర్చుతూ 19 ఏండ్ల వయస్సు లోనే పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీ పొంది చరిత్ర సృష్టించారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ళిన ఆయన తన ప్రతిభతో విశ్వవిద్యాలయాల రికార్డులను బద్దలుకొట్టారు. 1912లో ఇండియా విచ్చేసిన ఆయనకు సంస్థానాధీశులు, ఆంగ్ల ప్రభుత్వం రాజకీయ పదవులు చేపట్టమని ఆహ్వానించగా వాటన్నిటిని తిరస్కరించి, 1919లో పెషావర్‌లోని ఒక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టి ఆ తరువాత పలు పదోన్నతులు పొందారు. 1924లో ఖుర్-ఆన్ గ్రంథంలోని నిక్షిప్తమైన శాస్త్రీయాంశాలను ప్రస్తావిస్తూ *Tazkirah* గ్రంథాన్ని ప్రచురించగా, ఈ గ్రంథం నోబుల్ బహుమతికి నామినేట్ చేయబడింది. ఆయన విద్వత్తుకు గుర్తింపుగా పలు జాతీయ-అంతర్జాతీయ సంస్థలు, విశ్వ విద్యాలయాలు పురస్కారాలు, అవార్డులను ప్రకటించాయి. 1930లో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ఖాక్సార్ ఉద్యమానికి *(Khaksar Tehrik)* నాంది పలికిన అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి 'ఖాక్సార్ సంస్థ'ను ఏర్పర్చారు. అచిరకాలంలో అశేష ప్రజానీకాన్ని ప్రధానంగా యువతను ఆకట్టుకున్న ఖాక్సార్ ఉద్యమం, ఇస్లాం వ్యతిరేక ఆచార-సాంప్రదాయాల సంస్కరణకు పూనుకుని, ఆ తరువాత వలసపాలకుల ప్రజావ్యతిరేక చర్యల మీద యుద్ధాన్ని ప్రకటించింది. 1938లో ఇనాయతుల్లా మహాత్మా గాంధీని కలిసి ఉద్యమ స్వరూప స్వభావాలను వివరించగా, ఇనాయతుల్లా చిత్తశుద్ధిని, స్వాతంత్ర్యేచ్ఛను గౌరవిస్తూ ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ లాంటి పెద్దలు ఆయనను ప్రోత్సహించారు. చక్కని క్రమశిక్షణ, ప్రత్యేక వస్త్రధారణ, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకున్న ఖాక్సార్ ఉద్యమనేతగా అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి భారీ సంఖ్యలో కార్యకర్తలను రూపొందించుకున్నారు. ఆయన ఆదేశిస్తే ఎంతటి త్యాగానికైనా సిద్ధపడగల కార్యకర్తలు ఏర్పడ్డారు. 1940లో పోలీసులతో తలపడి ఖాక్సార్ కార్యకర్తలు అధికారుల గుండెల్లో గుబులు పుట్టించారు. ఆ కారణంగా ఇనాయతుల్లాను అరెస్టు చేయగా 80 రోజుల నిరాహారదీక్ష ఫలితంగా ఆయన విడుదలయ్యారు. భారత విభజన పట్ల ఆయిష్టత వ్యక్తం చేసిన ఇనాయతుల్లా స్వాతంత్ర్యం లభించాక కూడా పలు సంచలనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. 1957లో కశ్మీర్ విముక్తికి 30వేల మంది కార్యకర్తలతో అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి సన్నద్ధులు కాగా అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా పాకిస్తాన్ ప్రభుత్వం నచ్చజెప్పి ఆయనను విరమింపజేసింది. ఆ తరువాతి కాలంలో నిందలకు గురైన 'ఖాక్సార్ సంస్థ' పలుమార్లు నిషేధానికి గురయ్యింది. స్వేచ్ఛ-స్వాతంత్ర్యాలు-సంస్కరణ ప్రధాన భూమికగా నడిచిన ఖాక్సార్ ఉద్యమానికి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కల్పించిన అల్లామా ఇనాయతుల్లా ఖాన్ మష్రిఖి 1963 ఆగస్టు 27న లాహోర్‌లో కాలధర్మం చెందారు.◆



ALLAMAH INAYATULLAH KHAN MASHRIQI (1888-1963)

Allamah Inayatullah Khan Mashriqi, who got fame for his intellect at a very young age, was born on 25 August, 1888 in Amritsar of Paunjab. His father was Khan Ata Mohammad Khan. Inayatullah was very much fond of Mathematics since his childhood. He created history by obtaining a post graduate degree from the Punjab University at the age of 19 years. Later, he went to foreign countries for higher education, where he created new records in the universities with his academic abilities. He returned to India in 1912. Though he was offered lucrative political posts by the British government and the heads of the several princely states, he refused them and joined as a Head Master in a high school at Peshawar. He wrote a book on the scientific elements in Quran named *'Tazkirah'* in 1924, which was nominated for the Nobel Prize. Several national, international institutions and universities honoured him with honorary titles and awards in recognition of his intellect. Inayatullah Khan Mashriqi resigned from the government job in 1930 to initiate Khaksar Movement. The Khaksar Movement was able to attract the youth within a short span of time, which had basically introduced reforms in Islam and declared fight against the Imperialist rulers. He met Mahatma Gandhi in 1938 and explained to him the nature of his movement. Leaders like Khan Abdul Gaffar Khan encouraged Inayatullah, recognizing his honesty and his commitment for freedom of the Nation. Discipline, separate uniform code and clear goals of the Khaksar Movement under the leadership of Inayatullah was able to attract a number of committed activists. They were ready to sacrifice anything if ordered by Inayatullah. The activists of the Khaksar Movement terrified the British police in 1940 and sent shivers down their spine. During that period, the British police arrested Inayatullah. But he was released after his fasting for 80 days. He opposed the division of the nation. Even after independence, he conducted several service activities. When Inayatullah was getting ready for the liberation of Kashmir in 1957 along with 30,000 activists, the Pakistan government persuaded him to withdraw the agitation in view of international consequences. Later, the Khaksar Movement was banned several times as it was facing certain allegations. Allamah Inayatullah Khan Mashriqi, who led Khaksar Movement, which had its own place in the history of the Indian sub continent, passed away on 27 August, 1963 at Lahore.◆




DR. MAGFOOR AHAMED AJAZI
(1900-1966)

Source : Dr. Mansoor Ahamed Ajazi, Son of Dr. Magfoor Ahamed Ajazi, Patna, 2013.




డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి (1900-1966)

మహాత్ముని అభీష్టానికి వ్యతిరేకంగా 1921 అహమ్మదాబాద్ జాతీయ కాంగ్రెస్ మహాసభలో మౌల్వీ హసరత్ మోహాని ప్రతిపాదించిన 'సంపూర్ణ స్వరాజ్యం' డిమాండ్‌ను సమర్థించిన సాహసి డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి బీహార్ రాష్ట్రం షక్రా పోలీసు థానా పరిధిలోని ముజఫర్‌పూర్ సమీపగ్రామం 'దిహూలి'లో 1900 మార్చి మూడున జన్మించారు. ఆయన తల్లి మహఫూజున్నీసా తండ్రి మౌల్వీ హఫీజుద్దీన్ హుసైన్. 1919 నాటి 'రాక్షస' రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా విద్యార్థిదశలోనే ఉద్యమించిన ఆయన పాఠశాల నుండి బహిష్కృతులయ్యారు. మహాత్ముని పిలుపు మేరకు కళాశాల విద్యను బహిష్కరించి 1921లో ఖిలాఫత్ -సహాయ నిరాకరణ ఉద్యమంలోకి పరుగులెత్తారు. ఖిలాఫత్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ 'సెంట్రల్ ఖిలాఫత్ కమిటి'లో ప్రధాన బాధ్యతలను ఆయన నిర్వహించారు. భారత జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు ప్రతి కార్యక్రమంలో, ప్రతి ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. మహాత్ముని సందేశం మేరకు సంఘ సంస్కరణల దిశగా కృషిచేస్తూ, దురలవాట్ల నుండి ప్రజలను దూరం చేసేందుకు గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి విశేషకృషి సల్పారు. చరఖా సమితి, రామాయణ మండలి లాంటి సంస్థలను ఆయన ఏర్పాటు చేశారు. జాతీయోద్యమానికి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు 'గుప్పెడు గింజల' (*Muthia*) ఉద్యమాన్ని ఆయన విజయవంతంగా నిర్వహించారు. ఖాది ఉద్యమానికి ఎనలేని సేవలందిచారు. సరోజిని నాయుడు వినతి మేరకు 'సేవాదళ్' కార్యక్రమాలను బీహార్‌లో విస్తృతపర్చారు. ఆంగ్ల ప్రభుత్వం నిర్బంధాలకు, దాడికి, దాష్టికానికి, బహిష్కరణలకు ఆయన గురయ్యారు. 1928 నాటి నెహ్రూ నివేదికను వ్యతిరేకించారు. 'అర్‌హర్ పార్టీ' నాయకులుగా హిందూ-ముస్లింల ఐక్యత కోసం ఎనలేని కృషి చేశారు. మతతత్వాన్ని వ్యతిరేకించారు. ఆయనను ఆంగ్ల ప్రభుత్వం 'ప్రమాదకర వ్యక్తి'గా ప్రకటించగా అజ్ఞాతంలోకి వెళ్ళారు. 1940లో ముస్లింలీగ్ చేసిన 'విభజన' తీర్మానానికి వ్యతిరేకంగా ఉద్యమించి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి 'అల్ ఇండియా జంహూర్ ముస్లిం లీగ్'ను స్థాపించారు. ఆ కారణంగా లీగ్ కార్యకర్తలచే 'జాతి విద్రోహకుడు' (Ghaddar-e-Qaum)గా ముద్రపడ్డారు. స్వాతంత్ర్యం లభించాక అధికార రాజకీయాల నిచ్చెనమెట్లు ఎక్కడంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నారు. బీహార్ లెజిల్లేటివ్ కౌన్సిల్‌కు ఆయనను నామినేట్ చేస్తున్నట్టుగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చివరినిమిషంలో ఆ స్థానాన్ని ఇతరులకు కేటాయించడంతో ఆయన దిగ్భ్రమ చెందారు. 1962నాటి లోక్‌సభ ఎన్నికలలో 'స్వతంత్ర పార్టీ' అభ్యర్థిగా పోటీచేసి పరాజయం పాలయ్యారు. ఆ తరువాత సంఘ సంస్కరణ, ఉర్దూ భాషోద్యమం, కార్మిక సంక్షేమం, క్రీడారంగాన్ని కార్యక్షేత్రం చేసుకున్నారు. ఆ కృషిలో భాగంగా సంస్థలను స్థాపించి మార్గదర్శకత్వం వహించారు. 1936 నుండి ఉర్దూ భాషోద్యమానికి అందించిన సేవలకు ఫలితంగా 'బాబా-ఏ-ఉర్దూ బీహార్' గా ఆయన ప్రసిద్ధులయ్యారు. సంఘసేవా కార్యక్రమాలతో బీహార్ రాష్ట్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి 1966 సెప్టంబర్ 26న ముజఫర్‌పూర్ లోని 'ఎజాజి హౌజ్'లో కన్నుమూశారు.◆



DR. MAGFOOR AHAMED AJAZI (1900-1966)


Dr. Magfoor Ahamed Ajazi, who daringly supported, much against the wish of Mahathma Gandhi, the demand for 'total independence' proposed by Moulvi Hasrath Mohani in 1921 at Ahamedabad congress conference, was born on 3 March, 1900 in Dihuli near Muzaffarpur in Bihar.His parents were Mahfoozunnisa and Moulvi Hafizuddin Husain. He was expelled from school for participating in the agitation against Rowlat Act of 1919. Magfoor Ahamed Ajazi boycotted the College education in response to the call of Mahatma Gandhi and rushed into Khilafat and Non-Cooperation Movements in 1921. He took active part in Khilafat Movement as a member of Khilafat Central Committee. He was very much active in every agitation of Indian National Congress. Pursuant to Gandhiji's message he made special efforts for social reforms and to wean away people from social evils and bad habits. Dr. Magfoor Ahamed Ajazi helped to establish organisations such as *Ajazi volunteer corps, Ramayan Mandali, Charkha samiti, Kanoon-e-Nijaat*. Dr Ajazi successfully organised a programme called *Muthia* (A fistful of grain) to strengthen the National Movement financially. He rendered invaluable service to Khadi Movement. In response to the request of Sarojini Naidu, he expanded the activities of Sevadal in Bihar. Several times he became target in the oppressive measures taken by British Government. He opposed Nehru Report of 1928. As a leader of Ahrar Party, Ajazi worked for Hindu-Muslim Unity and opposed communalism. He was declared a 'dangerous person' by the British. As a result, he went underground. Ajazi opposed 'Pakistan Resolution' of Muslim league. For this, activists of League stamped him as '*Dr. Ajazi-Ghaddar-e-Qaum*' (Dr. Ajazi-anti Muslim). He faced adversity in politics in post independence period. He was disappointed when the congress party broke its promise and nominated some one to Bihar legislative Council. Since then, he distanced himself from the Congress Party and contested as an independent candidate to Loksabha elections in 1962, but suffred defeat. From then on he limited his activities to the fields of social reform, Urdu language, labour welfare and sports. He started several organisations and guided them ably. He was called as *'Baba-e-Urdu- Bihar'* for the service he rendered to Urdu movement since 1936. Doctor Magfoor Ahamead Ajazi who left an indelible mark in the hearts of Biharis with his self less services, breathed his last on 26 September, 1966 in Muzafarpur.◆



SYED SHAH KHADRI BIYABANI


(1894-1969)

Source : S.A. Biyabani, Nephew of Syed Shah Khadri Biyabani, Hyderabad, 2006.



సయ్యద్ షా ఖాద్రి బియాబాని (1894-1969)

ఆంగ్లేయుల గులాంగిరి నీడ కూడా ఏమాత్రం గిట్టక బ్రిటిష్ ప్రభుత్వం నుండి ఉన్నత ఉద్యోగాలకు ఆహ్వానాలు అందినా తిరస్కరించి స్వాతంత్ర్య పోరాటానికి అంకితమైన జాతీయోద్యమకారులు సయ్యద్ షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని. కర్నూలు జిల్లా కంభంలోని సంపన్న కుటుంబంలో ఆయన 1894లో జన్మించారు. తల్లి రుఖయా బీ. తండ్రి సయ్యద్ గౌస్ పీర్ ఖాద్రి బియాబాని. సయ్యద్ గౌస్ పీర్ 'అల్లాహ్‌షాఫి' గా పిలువబడిన ప్రఖ్యాత వైద్యులు. సయ్యద్ షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని కంభం ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం తరువాత మద్రాస్‌లోని ప్రెసిడెన్సీ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అలీఘర్‌లోని ముహమ్మడన్ ఆంగ్లో -ఓరియంటల్ కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించేందుకు వెళ్ళగా అక్కడ డాక్టర్ జాకిర్ హుసేన్‌తో ఏర్పడిన పరిచయం ఆయనను జాతీయోద్యమం వైపు మలుపుతిప్పింది. జాతీయోద్యమ నాయకుడు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను రహస్యంగా కలిసిన కారణంగా సయ్యద్ షా మొహిద్దీన్ ఖాద్రి అరెస్టుకు గురయ్యారు. ఆ పోలీసు చర్యకు నిరసనగా మూడు రోజుల పాటు అన్నం ముట్టకుండా కేవలం ఉప్పు మాత్రమే స్వీకరించి సయ్యద్ షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని సంచలనానికి కారణమయ్యారు. ఆగ్రా జైలులో సహఖైదిగా ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. తెలుగు, ఉర్దూ, కన్నడం, తమిళం, ఆంగ్ల భాషల్లో పాండిత్యం సంపాదించిన సయ్యద్ బియాబాని మౌలానా అబుల్ కలాం రూపొందించిన 'తఫ్‌సీర్-ఏ-ఖురాన్' రచనా కార్యక్రమంలో ఆయనకు సహకరించారు. అలీఘర్‌లో ఉన్నతవిద్య పూర్తిచేసిన బియబానీ, 'అంగ్రేజోంకి గులాంగిరి నహీ కరూంగా' అంటూ తన గడప వద్దకు వచ్చిన డిప్యూటీ కలక్టర్ ఉద్యోగాన్నిల ఆయన తిరస్కరించారు. 1923 మే నెలలో జరిగిన జాతీయ పతాక ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆంగ్ల ప్రభుత్వం ఆంక్షలను ధిక్కరిస్తూ కానాపూర్‌లో జరిగిన జాతీయపతాక సత్యాగ్రహానికి ఆంధ్ర ప్రొవిన్షియల్ కమిటీ దళం సభ్యుడిగా ఆయన వెళ్ళారు. జాతీయోద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ వచ్చిన బియబానీ 'క్విట్ ఇండియా ఉద్యమం'లో చురుగ్గా పాల్గొన్నందుకు గయ జైలులో పదకొండు మాసాల జైలుశిక్ష అనుభవించారు. 'నేను ముస్లింను. నేను నా మతాన్నీ, నా అల్లాహ్‌ను అమితంగా గౌరవిస్తాను. కానీ నేను ముందుగా భారతీయుడనని చెప్పుకోడం లోనే ఆనందిస్తా...గర్విస్తా,' అని ప్రకటించిన సయ్యద్‌షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని మహాత్మా గాంధీ మార్గాన్ని విశేషంగా అభిమానించారు, ఆచరించారు. జాతీయ కాంగ్రెస్‌ను వ్యవస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఐదు వందల ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. జాతీయోద్యమకారునిగా ఆయనకు లభించిన 15 ఎకరాల భూమిని కూడా పేద ప్రజలకు పంచి పెట్టారు. ప్రజాహిత కార్యక్రమాలో పాల్గొంటూ, అవసరార్థులను ఆదుకుంటూ బియాబాని దాతగా ఖ్యాతిగాంచారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ప్రజాసేవలో గడిపిన సయ్యద్‌షా మొహిద్దీన్ ఖాద్రి బియాబాని 1969 అక్టోబరు ఒకటిన హైదరాబాద్‌లో కన్నుమూశారు.◆



SYED SHAH KHADRI BIYABANI (1894-1969)

Syed Shah Mohiuddin Khadri Biyabani, who was a strong opponent of the British rule and who dedicated himself totally to the Indian Freedom Movement, was born in 1894 in Cumbum of Kurnool district of AP, in a wealthy family. His father was Syed Ghouse Peer Khadri Biyabani, a famous doctor known as *'Allah Shafi'* and mother Rukhiya Bi. Syed Shah Khadri Biyabani did his primary education at Cumbum high school. Later, he had his graduation from the Presidency College at Madras and joined the Law course in the Mohammedan Anglo-Oriental College at Aligarh. When he was at Aligarh, he got acquainted with Dr. Zakir Hussain, which made his life turn towards the Indian National Movement. When he was arrested for meeting the National Movement leaders like Dr.Babu Rajendra Prasad secretly, he protested against the detention by going on a hunger strike taking only salt for three days. He developed intimacy with Moulana Abul Kalam Azad when he was in Agra Jail. His fluency in Telugu, Urdu, Kannada, Tamil and English languages, enabled him assist Azad in the authoring *'Tafsir-e-Quran'*. He refused the post of the Deputy Collector offered by the British Government declaring that *'Angrezonka ghulamgiri nahin karoonga'* (I don't want to serve as a slave to the British). He participated in the Indian National Flag Movement in May 1923. He attended the National Flag Satyagraha at Khanapur, defying the government orders as a member of the Andhra Provincial Congress Committee. He was sentenced to eleven months imprison-ment for his participation in the Quit India Movement. He said that 'I am a Muslim. I respect my religion and I respect Allah. But, I feel proud to be called Indian'. He followed the path of Mahatma Gandhi in his life. He donated 500 acres of land to strengthen the Indian National Congress. He had even donated the 15 acres of land, which was offred to him by the Indian Government after Independence, recognizing his services in the Indian Freedom Movement. While working as the member of Andhra Pradesh Legislative Council, Syed Shah Mohiuddin Khadri Biyabani breathed his last on 1 October, 1969.◆



MOULANA MANZOOR AHSAN AJAZI
(1898-1969)

Source : Dr M.R Zama Ajazi, Son of Moulana Mazoor Ahsan Ajazi, Patna, Bihar, 2013.




మౌలానా మంజూర్ అహసన్ ఎజాజి (1898-1969)

మాతృభూమి విముక్తి కోసం సుదీర్ఘంగా సాగిన స్వాతంత్ర్య సమరంలో సుమారు 13 సంవత్సరాల పాటు జైల్లో నిర్బంధానికి గురైన మౌలానా మంజూర్ అహసన్ ఎజాజి బీహార్ రాష్ట్రం షక్రా పోలీసు థానా పరిధిలోని ముజఫర్‌పూర్ సమీపన గల 'దిహూలి' లో 1898లో జన్మించారు. తల్లి మహఫూజున్నీసా, తండ్రి మౌల్వీ హఫీజుద్దీన్ హుసైన్. పదమూడేండ్ల వయస్సులోనే విద్యార్థిగా 1913లో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ఆయన ఆ తరువాత విద్యార్థి సంఘం నాయకునిగా పలు కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. మహాత్ముని ఆదేశాల మేరకు 1917లో స్వదేశీ ఇండిగో రైతాంగం పక్షాన సాగిన సత్యాగ్రహంలో హస్రత్ మొహానితో కలసి చంపారన్ వెళ్ళి రౌలత్ చట్టాన్ని ధిక్కరించారు. 1919లో ఖిలాఫత్- సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని వదలి పూర్తిస్థాయిలో జాతీయోద్యమంలో ప్రవేశించారు. 'బల్కాన్‌వార్' యోధుల కోసం నిధుల సేకరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని మంచి గుర్తింపు పొందారు. 1920లో తొలిసారిగా భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా కలకత్తాలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలకు హాజరైన ఆయన చరమాంకం వరకు పలు బాధ్యతలను చేపట్టారు. అలీ సోదరులు, మౌలానా అబుల్ కలాం ఆజాద్, మహాత్మాగాంధీలతో సన్నిహిత సంబంధాలు నెరపిన మౌలానా ఎజాజి అఖిల భారత ఖిలాఫత్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు గాను 1921లో తొలిసారిగా నిర్బంధానికి గురైన ఆయన ఒకటిన్నర ఏడాది జైల్లో ఉన్నారు. 1930లో సాగిన దండి సత్యాగ్రహంలో పాల్గొన్న మౌలానా మీద ఆగ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం ఆయన మీద పలు విధినిషేధాలను విధించడం మాత్రమే కాకుండా ఏడాదిన్నరపాటు జైల్లో ఉంచింది. 1941లో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొన్న ఆయన మరోసారి జైలుపాలయ్యారు. 1942లో ముజఫర్‌పూర్ ప్రజల గౌరవాభిమానాలతో ముజఫర్‌పూర్ లోకల్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ప్రజాసేవాకార్యక్రమాల నిర్వహణలో తన ప్రత్యేకత చూపుతూ ప్రజల మన్ననలు పొందారు. 1942నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో అహసన్ ఎజాజి క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఆంగ్ల ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలనుకున్న ఉద్యమకారులకు అండ దండలిస్తూ, బీహార్ రాష్ట్రంలోని నలుచెరగులా పర్యటిస్తూ మహాత్ముని సందేశాన్ని, పోరాట రూపాలను, సంఘసంస్కరణ విధానాలను ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన ఆయన నాలుగు సంవత్సరాల పాటు జైల్లో గడిపారు. ఈ విధంగా స్వాతంత్ర్యం సిద్ధించేదాక పలుమార్లు అరెస్టయిన మౌలానా మంజూర్ అహసన్ దేశంలోని అలీపూర్, అలీఘర్, బక్సర్, ముజఫర్‌పూర్ తదితర జైళ్ళల్లో పదమూడు ఏండ్లు పాటు జైలు శిక్షను అనుభవించి చరిత్ర సృష్టించారు. స్వాతంత్ర్యం లభించాక 1957లో ఫతేపూర్ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 1962 వరకు శాసన సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన మౌలానా ఆ తరువాత హిందూ-ముస్లింల ఐక్యతకు, సంఘసంస్కరణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. ఆ క్రమంలో చివరి వరకు ప్రజాజీవితంలో గడిపిన మౌలానా మంజూర్ అహసన్ ఎజాజి 1969 మే 17న కన్నుమూశారు.◆



MOULANA MANZOOR AHSAN AJAZI (1898-1969)

Moulana Manzoor Ahsan Ajazi, who spent 13 years in jail during the struggle for the emancipation of India from the yoke of British, was born in Dihuli near Muzaffarpur with in the jurisdiction of Shakara police station in Bihar, in 1898. His parents were Mahfoozunnisa and Moulvi Hafizuddin Husain. Even at the age of 15, he participated in anti-British movement in 1913 and later he organised several agitations as a student union leader. He went to Champaran on the message of Mahathma Gandhi along with another firebrand of Indian National Movement Moulvi Hasrat Mohani in 1917 to defy Rowlat Act and to participate in the Sathyagraha organised by Swadeshi Indigo Farmers. Moulana Manzoor Ahsan Ajazi quit his job in 1919 to devote himself in the promotion of National Movement as a full time activist when Khilafath and Non-cooperation Movement was in the full swing. He got ample recognition for his active participation in the programme of collecting funds for the soldiers of Balkan War. He was imprisoned for the first time in 1921 and again in 1930 for taking part in anti British activities for a year and half a each time. His movements were restricted for his active participation in Dandi Sathygraha. In 1941, he undertook individual Sathyagraha and was sent to jail once again. He was elected chairman of Mujafarpur local Board in 1942. Moulana Manzoor Ahsan Ajazi won public admiration for several of his welfare activities. He took active part in Quit India Movement in 1942 . He toured extensively in Bihar extending support to anti-British activists and for spreading message of Gandhiji and his forms of struggle and social reforms. He was arrested again and sent to jail for a period of four years. Thus Moulana Ajazi spent a total 13 years in the jails of Alipur, Alighar, Buxor, Muzaffarpur and other Jails. In the post independence India, he was elected as a member of legislative assembly from Fathepur in Bihar in 1957. He carried out his responsibilities as an MLA till 1962. Later on he gave top priority to Hindu-Muslims unity and social reforms. Moulana Manzoor Ahsan Ajazi was in public life till he breathed his last on 17 May, 1969.◆



DR. ZAKIR HUSSAIN
(1897-1969)

Source : Dr Zakir Hussain, M Mujeeb, National Book Trust, New Delhi 1991.



డాక్టర్ జాకిర్ హుసేన్ (1897-1969)

భారత రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ జాకీర్ హుసేన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో 1897 ఫిబ్రవరి 8న జన్మించారు. జాకీర్ తండ్రి ఫిదా హుసేన్, తల్లి నాజ్‌నీన్. ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విద్యాభ్యాసం ఆరంభించారు. 1905లో తండ్రి కన్నుమూయడంతో తల్లితోపాటు బీహార్ రాష్ట్రంలోని ఖాశింగంజ్‌కు వెళ్ళారు. 1908లో ఇటావాలోని ఇస్లామియా ఉన్నతపాఠశాలలో చేరి, అలీఘర్‌లోని ముహమ్మడన్ ఆంగ్లో-ఓరియంటల్ కళాశాల నుండి 1918లో డిగ్రీ తీసుకున్నారు. ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రం ప్రధాన పాఠ్యాంశాలుగా ఎం.ఎ లో చేరిన ఆయన కళాశాల విద్యార్థుల సంఘం నాయకుడయ్యారు. జాతీయ,అంతర్జాతీయ రాజకీయాంశాల మీద కూడా మంచి అవగాహన కలిగి ఉంటూ మంచి వక్తగా పేర్గాంచారు. 1919లో మహాత్ముని మార్గంలో జాతీయోద్యమంలో ప్రవేశించి ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా ప్రభుత్వ కళాశాలను బహిష్కరించమని విద్యార్థులను కోరారు. ఆంగ్ల అధికారులు 'నాయబ్ తహసిల్దార్' ఉద్యోగం ఆశ చూపగా డాక్టర్ జాకీర్ హుసేన్ నిరాకరించారు. జాతీయ ఉద్యమంలో పాల్గొనడం కంటె దృఢచిత్తులైన జాతీయ భావాల యువతను తయారుచేయాలని సంకల్పించి ఖిలాఫత్- సహాయనిరాకరణ ఉద్యమంలో భాగంగా ఏర్పడిన 'జామియా మిల్లియా ఇస్లామియా' అధ్యాపకుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత ఉన్నత విద్య కోసం జర్మనీ వెళ్ళిన డాక్టర్ జాకీర్ హుసేన్ 1926 ఫిబ్రవరిలో తిరిగి వచ్చిన 'జామియా' విద్యా సంస్థకు పూర్తిగా అంకితమయ్యారు. ఆయన కృషి వలన ఆ విద్యాసంస్థ 'సహాయనిరాకరణ ఉద్యమానికి సంబంధించిన ఆరోగ్యకరమైన బిడ్డ'గా ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. 1930లో జరిగిన ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొనేందుకు జామియా విద్యార్థులను, అధ్యాపకులను ఆయన ప్రోత్సహించారు. మహాత్మా గాంధీ 'స్వరాజ్య ఫండ్' సేకరణ ఆరంభించగా జామియా విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు తొట్టతొలుతగా నిధికి తమ వాటాను అందించారు. ఆంగ్లేయుల బానిసత్వం నుండి విముక్తికి హిందూ-ముస్లింల ఐక్యతను అత్యవసరమని భావించిన డాక్టర్ జాకీర్ హుసేన్ ఆ దిశగా కార్యక్రమాలను రూపొందించి నిర్వహించి, ప్రచారం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించాక స్వతంత్ర భారత దేశంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విజ్ఞప్తి మేరకు అలీఘర్ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన విద్యావేత్త డాక్టర్ జాకీర్ హుసేన్ 1956 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1952, 1956లలో రాజ్యసభ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. 1957లో బీహార్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1967లో డాక్టర్ జాకీర్ హుసేన్ భారత రాష్ట్రపతి అయ్యారు. 1969 మే మొదటి వారంలో ఆయన అస్సాం పర్యటనకు వెళ్ళారు. ఆ పర్యటన పూర్తి చేసుకుని రాష్ట్రపతి భవన్ చేరుకున్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 1969 మే మూడున చివరిశ్వాస వదిలారు. జాతీయోద్యమాన్ని పరిపుష్టం చేసిన జాతీయ విద్య ఆవిష్కర్త, డాక్టర్ జాకీర్ హుస్సేన్ భౌతికకాయాన్ని 'జామియా మిల్లియా ఇస్లామియా' ఆవరణలోనే ఖననం చేశారు.◆



DR. ZAKIR HUSSAIN (1897-1969)

Doctor Zakir Hussain, who was the President of India (1967-1969), was born on 8 February, 1897 in Hyderabad, which is presently the capital of Andhra Pradesh. His father was Fida Hussain and mother Nazneen. He started his schooling at the Government high school, Hyderabad. When his father died in 1905, he migrated to Khasimganj of Bihar along with his mother. He joined the Islamia high school at Etawah in 1908 and completed his graduation from the Mohammedan Anglo-Oriental College at Aligarh in 1918. He studied M.A. in Economics and did Law. He became the leader of the Students' Union while he was in the college. He had an excellent knowledge in National and International affairs and got recognition as a very good orator. Zakir Hussain entered into the National Movement under the influence of Mahatma Gandhi and took part in Khilafat and Non-Cooperation Movements. He was offered Naib Tehsildar post by the British, which was refused by him true to his National ideology. He wanted to train the youth towards the National Movement. Thus, he joined as a Lecturer in the Jamia Milia Islamia College, which was founded during the Khilafat and Non Co-operation Movement. Upon his return from Germany in February, 1926, he totally dedicated himself to the institution. Due to the relentless efforts of Zakir Hussain, the institution has been praised as the 'Healthy child of the Non Co-operation Movement'. He encouraged the students and the teachers of the Jamia to participate in the Salt Satyagraha in 1930. When Gandhi started collecting 'Swarajya Fund', Jamia students, teachers and employees donated for the first time to the fund under his guidance. Dr. Zakir Hussain believed that Hindu-Muslim integrity was essential for the liberation of country from the British. Hence, he conducted several programmes and campaigns in this regard. After Independence, he took the responsibility as the Vice Chancellor of the Aligarh Muslim University on the request of Moulana Abul Kalam Azad and continued in that post till 1956. He was the member of Rajyasabha during 1952 and 1956. Dr. Zakir Hussain became the Governor of Bihar in 1957 and the President of India in 1967. He strengthened the Indian National Movement by imparting National Education in the minds of youth of the country. Dr. Zakir Hussain went on a tour to Assam and returned to the Rashtrapati Bhavan on 3 May, 1969. On the sameday in the evening he breathed his last. He was buried on the campus of the Jamia Milia Islamia, the institution which he adored very much.◆



DR. MAQDOOM MOHIUDDIN

(1908-1969)

Source : Telangana Wythalikulu (Telugu), ML Narasimha Rao, Hyderabad,1976.




డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్ (1908-1969)

జాతీయోద్యమంలో భాగంగా బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులు, ఆ శక్తుల మిత్రుల మీద తన కలం ద్వారా అక్షరాగ్నులు కురిపించిన డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్ 1908 ఫిబ్రవరి 4న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మెదక్ జిల్లా ఆందోల్ గ్రామంలో జన్మించారు. ఆయన పూర్తిపేరు అబూ సయీద్ ముహమ్మద్ మఖ్దూం మొహియుద్దీన్ ఖాద్రి. చిన్నతనంలో తండ్రిని కోల్పోయి పినతండ్రి బషీరుద్దీన్ ఇంట పెరిగిన ఆయనకు ఇటు జాతీయోద్యమం, అటు సామ్యవాద వ్యవస్థకు సంబంధించిన ప్రాథమిక సమాచారం పిన తండ్రి కుటుంబం ద్వారా పరిచయమయ్యాయి. 1929లో ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న మఖ్దూం మొహియుద్దీన్ చాల పేదరికాన్ని అనుభవిస్తూ 1937లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యం.ఏ చేసి, 'ఉర్దూ నాటకం' అను అంశం మీద పరిశోధనా పత్రం సమర్పించి డాక్టరేట్ పొందారు. 1929లో హైదరాబాద్ లోని సిటీకాలేజీలో అధ్యాపకునిగా ఉద్యోగబాధ్యతలు చేపట్టి నగరంలో స్థిరపడ్డారు. జాతీయోద్యమ కార్యకలాపాలలో పాలు పంచుకుంటూ వలస పాలకులకు వ్యతిరేకంగా తన కవితాస్త్రాన్ని పదునుపెట్టసాగారు. 1934లో 'టూర్' కవిత ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, ఫాసిజానికి వ్యతిరేకంగా ఉర్దూలో కవిత్వం రాయసాగారు. 1936లో కమ్యూనిస్టు భావాలు గల వివిధ గ్రూపులతో సంబంధాలు ఏర్పర్చుకున్న డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్ 1941లో కమ్యూనిస్టు పార్టీ హైదరాబాదు నగర శాఖను ప్రారంభించడంలో ప్రధాన పాత్ర వహించారు. ఆ తరువాత అటు జాతీయోద్యమం ఇటు కమ్యూనిస్టు ఉద్యమంలో పూర్తికాలం పనిచేసేందుకు మఖ్దూం మొహియుద్దీన్ తన అధ్యాపక ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1942లో 'క్విట్ ఇండియా ఉద్యమం'లో చురుగ్గా పాల్గొన్నందుకు డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్ జైలుశిక్ష అనుభవిచారు. 1946లో నిజాం సంస్థానంలోని పారిశ్రామిక వాడలలోని కార్మికులకు తగిన సంక్షేమ చట్టాలు లేకపోవడం గ్రహించి కార్మికోద్యమ నిర్మాణం కోసం నడుంకట్టారు. అనాటి నుండి డాక్టర్ మఖ్దూం నిర్వహించిన కార్మికోద్యమనేత పాత్ర ఆయన జీవిత చరమాంకం వరకు సాగి ఉన్నత శిఖరాలను అందుకుంది. ఈ క్రమంలో ఇటు నిజాం ప్రభుత్వం నుండి అటు ఆంగ్లప్రభుత్వం నుండి పలుమార్లు శిక్షలు-ఆంక్షలను చవి చూసినా వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా, 1947 తరువాత భారత దేశంలో నైజాంను విలీనం చేయాలని సాగిన 'నైజాం విలీనోద్యమం'లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. స్వతంత్ర భారతంలో తొలిసారిగా జరిగిన ఎన్నికలలో విజయుడై ప్రజాప్రతినిధిగా, శాసనమండలి సభ్యునిగా ప్రజలకు సేవలు అందించారు. ప్రముఖ ఉర్దూ కవిగా మఖ్దూం అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించారు. ఈ మేరకు డాక్టర్ మఖ్దూం రాసిన గీతాలు-గజళ్ళలో కొన్ని హిందీ చలన చిత్రాలలో కూడా చోటుచేసుకున్నాయి. జాతీయోద్యమకారునిగా, కవిగా, కార్మికోద్యమ నిర్మాతగా, ప్రజాప్రతినిధిగా, ప్రజాసేవకునిగా బహుముఖ పాత్రలను ప్రసంసాపూర్వకంగా నిర్వహించిన డాక్టర్ మఖ్దూం మొహియుద్దీన్ 1969 ఆగస్టు 25న కన్నుమూశారు.◆



DR. MAQDOOM MOHIUDDIN (1908-1969)

Dr. Maqdoom Mohiuddin, who attacked the Imperialist forces with his fierce poetry as a part of the Indian National Movement, was born on 4 February, 1908 in Andol village of Medak district in Andhra Pradesh. His original name was Abu Sayeed Mohammad Maqdoom Mohiuddin Khadri. He lost his father in his childhood. He was brought up at his uncle Bashiruddin's home, where he was acquainted with the Indian National and Communist movements. He reached Hyderabad in 1929 where he completed his M.A. in Urdu in 1937 despite his poverty. Later, he finished his doctorate by submitting a research thesis on Urdu drama. He joined the City College in 1929 as a lecturer. He started writing poetry against the British Imperialism and Fascism with his poem 'Tour', which was published in 1934. He got close relations with the Communist groups since 1936, thus, he played an instrumental role in the formation of the Hyderabad branch of the Communist Party in 1941. He resigned from his job in order to dedicate himself totally to the Indian National Movement and the Indian Communist Movement. He was imprisoned in 1942, for participating in the Quit India Movement. He observed that there were no laws for the welfare of the labour in the Industrial Areas under Nizam rule. Thus, he started the Trade Union Movement, in which he played the leading role till his last breath. Maqdoom Mohiuddin never cared the sanctions and punishments imposed by the Nizam and the British rulers for his role in the Trade Union Movement. Even his writings also were banned by the Nizam Government. He participated in the Unification Movement of Nizam in Indian Union. He won in the elections held after Independence and became Member of Legislature Assembly. He also worked as the Member of the Legislative Council. As a poet, Maqdoom earned fame beyond the boundaries. Some of his poems and ghazals even appeared in several Hindi movies. Dr. Maqdoom Mohiuddin, who was adored by the people as a poet, leader of the Indian national movement, trade unionist and the people's representative, died on 25 August, 1969.◆



SHAIK GHALIB SAHEB
(1904-1970)

Source : Photo Supplied By his son Mr. Shaik Ibrahim at Guntur in 2000.



షేక్ గాలిబ్ సాహెబ్ (1904-1970)

భారత జాతీయోద్యమానికి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు గడ్డ అందించిన యువజన-విద్యార్థి ఉద్యమ నేతలలో ఒకరైన షేక్ గాలిబ్ సాహెబ్ 1904 జూలై 15న గుంటూరులో జన్మించారు. షేక్ చింగిషా, షేక్ అమీనాబి ఆయన తల్లిదండ్రులు. బ్రిటిష్ దాస్యశృంఖలాల నుండి విముక్తి కోసం గుంటూరు యోధులు సాగిస్తున్న పోరాటాల ద్వారా ప్రేరణ పొంది 1928లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. జాతీయోద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు, ఉద్యమ లక్ష్యాలను మరింత వేగంగా, బలంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు యువజన-విద్యార్థి సంఘాల నిర్మాణం మీద దృష్టిసారించారు. గుంటూరు పట్టణంలో యువజన, విద్యార్థి ఉద్యమాలను పటిష్టం చేసి బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర నిర్వహించేట్టుగా సహచరులతో కలసి యువజన విద్యార్థి సంఘాలను తీర్చిదిద్దారు. ఆది నుండి గాంధీజీ ఆలోచనలు, సిద్ధాంతాల పట్ల అమిత గౌరవం గల ఆయన, మహాత్ముని ఆలోచనలన్నింటిని అలిఖిత ఆదేశాలుగా ఆచరించారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా వదలుకున్నారు. గుంటూరు బ్రాడీపేటలో తన సోదరుని పేరిట ఆయన నిర్వహించిన లాండ్రీ, ఆనాడు గుంటూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన జాతీయోద్యమకారులకు రహస్య కూడలి కేంద్రంగా పేర్గాంచింది. మహాత్మాగాంధీ పిలుపుమేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని శిక్షలను అనుభవించారు. ముస్లిం ఉలేమాల నుండి స్ఫూర్తి పొందిన గాలిబ్ సాహెబ్, హిందూ-ముస్లింల ఐక్యతను ప్రగాఢంగా వాంఛిస్తూ ఆ దిశగా నిరంతరం కృషి సల్పారు. 1937 నుండి 1941 వరకు ఆయన ముస్లిం మాస్ కాంటాక్ట్ మూమెంట్ కార్యదర్శిగా బృహత్తర బాధ్యతలను నిర్వహించారు. ఆ సమయంలో 1937 నుండి 1941 వరకు గుంటూరు పురపాలక సంఘం సభ్యులుగా ఎన్నికై బాధ్యతలను చేపట్టారు. 1940లో జరిగిన వ్యక్తిగత సత్యాగ్రహంలో, 1942లో సాగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అనుభవించిన కఠినకారాగార శిక్షల వలన గాలిబ్ సాహెబ్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. ఆల్ ఇండియా ముస్లిం లీగ్ రాజకీయాలను నిశితంగా విమర్శిస్తూ రానున్న ప్రమాదాల పట్ల ప్రజలను హెచ్చరిస్తూ ఆయన ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. 1947 తరువాత అనారోగ్యం నుండి పూర్తిగా బయట పడి బాగా కోలుకున్నాక షేక్ గాలిబ్ సాహెబ్ 1950లో ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యులయ్యారు. తొలినాటి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన ఆయన ఓటమి చెందారు. 1954లో రాజ్యసభ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన గాలిబ్ సాహెబ్ పార్టీ విజ్ఞప్తి మేరకు 1958లో పదవికి రాజీనామా సమర్పించారు. ఆ తరువాత 1958 నుండి 1969 వరకు రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టి నిర్వహించారు. ప్రతిష్టాత్మక గుంటూరు అంజుమన్ ఇస్లామియా కు సుదీర్ఘ కాలం అధ్యక్షులుగా పనిచేసి చరిత్ర సృష్టించారు. జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించి, ప్రజాప్రతినిధిగా ప్రజాసేవకు పూర్తిగా అంకితమైన షేక్ గాలిబ్ సాహెబ్ 1970 ఆగస్టు 21న కన్నుమూశారు.◆



SHAIK GHALIB SAHEB (1904-1970)

Shaik Ghalib Saheb, who groomed the students and youth organisations to play key role in the Indian freedom movement against the British, was born on 15 July, 1904 in Guntur of Andhra Pradesh state. His father was Shaik Chingi Shah and mother Ameenabi. He was inspired by the selfless activities of the freedom fighters at Guntur and took membership in the Indian National Congress in 1928. As he wanted to intensify the National Movement, he concentrated on the formation of the students' and youth organizations. Since Shaik Ghalib Saheb had great respect towards the ideology of Mahatma Gandhi, he followed the thoughts and deeds of Mahatma in religious spirit. Though he was offered a government job, he refused to join the same in order to dedicate himself to the Indian National Movement. He was running a laundry at Brodipet in Guntur town in his brother's name. It became the centre for the freedom fighters for their secret meetings. He was jailed for participating in the Salt Satyagraha in response to the call given by Mahatma Gandhi. Inspired by the Muslim ulemas, Galib saheb wanted harmony between the Hindus and Muslims and made good efforts in this regard. He led the Muslim Mass Contact Movement from 1937 to 1941 as its Secretary. During that period, he also discharged several responsibilities as the member of the Guntur Municipal Council. He also participated in the Individual Satyagraha in 1940 and the Quit India Movement in 1942, for which he was imprisoned. His health was spoiled because of the rigorous imprisonments. Shaik Ghalib Saheb opposed the divisive politics of the Muslim League and alerted people of the future dangers by organising several activities and programmes. After his recovery from the ill health in 1947, he became the provisional parliament member in 1950. Shaik Ghalib Saheb contested as Congress candidate in the first Loksabha Elections but suffred defeat. Later on, he became the Rajyasabha member in 1954, but resigned in 1958 on the request of the party. Later he worked as the Member of the State Legislative Council from 1958-1969. He was the president of the prestigious 'Anjuman Islamia of Guntur' for a pretty long period and thus creating history. Shaik Ghalib Saheb, who played a key role in the Indian National Movement and dedicated his life to serve the people, passed away on 21August, 1970.◆



SYED FAKRUL HAJIYA HASAN
(-1970)

Source : Photo supplied by her grand daughter Suraya Hassan, Hyderabad, 2009.



సయ్యద్ ఫక్రుల్ హజియా హసన్ (-1970)

భారత స్వాతంత్ర్యసంగ్రామంలో స్వయంగా తాను పాల్గొనడమే కాకుండా తన బిడ్డలను విముక్తి పోరాటం దిశగా నడిపిన సయ్యద్ ఫక్రుల్ హజియా హసన్ ఇరాక్ నుండి వచ్చి ఇండియాలో స్థిరపడిన కుటుంబంలో జన్మించారు. జాతీయోద్యమంలో స్వయంగా తాను పాల్గొనడం మాత్రమే కాకుండా 'హైదరాబాద్ హసన్ సోదరులు'గా విఖ్యాతిగాంచిన తన ముగ్గురు కుమారులను స్వాతంత్ర్య సమరయోధులుగా తీర్చిదిద్దారు. ఆమె ఉత్తరప్రదేశ్ నుండి హైదరాబాదు రాష్ట్రం వచ్చిన అమీర్ హసన్‌ను వివాహం చేసుకున్నందున ఆమెకు హైదరాబాద్ స్థిరనివాసం అయ్యింది. భర్త అమీర్ హసన్ హైదరాబాద్ సంస్థానంలో ఉన్నతాధికారి. ఆయన ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలను పర్యటిస్తున్నందున ఆమె కూడా ఆయా ప్రాంతాలలోని ప్రజల భాషల పట్ల అమితాసక్తి చూపుతూ ఉర్దూతోపాటుగా ఆంగ్లం, మరాఠీ, కన్నడ, గుజరాతీ, భాషలే కాకుండా తెలుగును కూడా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళల దుస్థితిని స్వయంగా గమనించిన ఆమె మహిళల ముఖ్యంగా బాలికల అభ్యున్నతికి ఎంతో కృషి ఆరంభించారు. బ్రిటిషర్ల ఆధిపత్యం సాగుతున్న హైదరాబాదు సంస్థానంలో నివసిస్తున్నా స్వతంత్ర భావాలు గల మహిళగా వ్యవహరించారు. జాతీయోద్యమంలోని కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర నిర్వహించారు. 1920లో మహాత్మా గాంధి పిలుపు మేరకు, ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో భాగంగా నైజాం సంస్థానం రాజధాని హైదరాబాద్ నగరంలోని త్రూప్ బజార్‌లోని తమ నివాసమైన 'అబిద్ మంజిల్'లో విదేశీ వస్త్రదహనం గావించారు. ఆ క్రమంలో ఆమె ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమాలలో చురుకైన పాత్ర వహించారు. 1945లో భారత జాతీయ సైన్యంలోని ప్రతి ఒక్కరిని తన బిడ్డగా భావించిన ఫక్రుల్ హాజియా భారత జాతీయ సైన్యంలోని యోధులు అరెస్టులకు గురైనప్పుడు వారి విడుదల కోసం సరోజినీ నాయుడి సహకారంతో ఎనలేని కృషి సల్పారు. అలీసోదరుల తల్లి అబాది బానోను గౌరవించినట్టే మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్ర బోస్, మౌలానా అబుల్ కలాం అజాద్ లాంటి యోధులు ఫక్రుల్ హజియా హసన్ పట్ల ఎంతో మర్యాద మన్నన చూపుతూ ఆమెను 'అమ్మా జాన్' అని సంబోధిస్తూ గౌరవించారు. అమ్మా జాన్ స్వతంత్ర భావాలు ఆమె కుమారులను కూడా ఉద్దీపింప చేశాయి. ఆ క్రమంలో ఆమె పెద్ద కుమారుడు బద్రుల్ హసన్ జాతీయోద్యమకారుడిగా మహాత్ముని బాటన నడిచారు. ఆమె రెండవ కుమారుడు జాఫర్ హసన్ విద్యావేత్తగా హైదరాబాదు సంస్థానంలో బాధ్యతలు నిర్వహిస్తూ, మహాత్ముని బాటలో తల్లి పక్షాన నిలిచారు. చివరి కుమారుడు అబిద్ హసన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ సహచరుడిగా ముందుకు సాగారు. భారత స్వాతంత్ర్య సంగ్రామ సాహిత్య చరిత్రలో విలక్షణ నినాదాలుగా నిలచిన 'నేతాజీ', 'జైహింద్'లను సృష్టికర్తగా అబిద్ హసన్ ఖ్యాతిగాంచారు. మాతృభూమి విముక్తి కాంక్షిస్తూ పోరాటాల దిశగా తన కుటుంబాన్ని నడిపించిన సయ్యద్ ఫక్రుల్ హజియా హసన్ 1970లో కన్నుమూశారు.◆



SYED FAKRUL HAJIYA HASSAN (-1970)

Syed Fakrul Hajiya Hassan, who not only participated in the Indian freedom movement but also encouraged her children to participate in the National Movement was born in the family which migrated to India from Iraq. She groomed her children as freedom fighters who became famous as 'Hyderabad Hassan Brothers'. Hajiya married Amir Hassan who had come from Uttar Pradesh to Hyderabad settled in the city. Thus she became Hyderabadi. Her husband Amir Hassan was a high ranking officer in Hyderabad Government. As a part of his job, he had to travel to various places. She accompanied her husband and showed a great interest in languages of those places and thus she learned English, Marathi, Kannada, Gujarathi, Telugu along with Urdu. During these tours, she observed the misery of women in India. She worked a lot for the development of the girl child. Even though she resided in Hyderabad which was under the control of the British, she participated actively in the Indian Freedom Movement, as a woman with independent ideas. Responding to the call of Mahatma, she burnt foreign clothes in her Abid Manzil which was located in Troop bazaar in Hyderabad. She participated in Khilafat and Non cooperation movement. She treated every member of Indian National Army as her child. Fhakrul Hajiya worked hard for the release of Azad Hind Fouz heroes along with Smt. Sarojini Naidu. The famous leaders of Indian National Congaress like Mahatma Gandhi, Nehru, Subash Chandra Bose, Moulana Abul Kalam Azad showed much respect towards Hajiya Hassan. They used to call her 'Amma Jan'. Her independent ideas inspired her three children. Her elder son Badrul Hassan followed Mahatma Gandhi in the freedom movement. Her younger son Abid followed Netaji Subash Chandra Bose. Abid Hassan became familiar as the creator of the slogans 'Jai Hind' and 'Netaji', which are memorable in the literatarature history of Indian freedom movement. Her second son Jafar Hassan became an educationist in Hyderabad Government and he followed Gandhiji like his mother. Syed Fakrul Hajiya Hassan who fought for the freedom of her motherland and who led her family also in that noble direction died in 1970.◆



DR. SYED MEHMOOD
(1889-1971)

Source : Celebrating India, Mehar Fatima Hussain, Manak, New Delhi, 2009.




డాక్టర్ సయ్యద్ మెహమూద్ (1889-1971)

భారత స్వాతంత్రోద్యమం చివరి దశలో ఉనికిలోకి వచ్చిన ద్విజాతి సిద్ధాంతం, పాకిస్థాన్ భూభాగం ముస్లింల సొంత గడ్డగా సాగిన ప్రచారం భారతీయుల భవిష్యత్తుకు ప్రమాదకరమని ప్రజానీకాన్ని హెచ్చరించి, మాతృభూమి ముక్కలు కాకుండేందుకు చివరి క్షణం వరకు కృషిచేసిన డాక్టర్ సయ్యద్ మెహమూద్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ఘాజిపూర్ జిల్లా సయ్యద్‌పూర్ గ్రామంలో 1889లో జన్మించారు. అలీఘర్‌లో చదువుతున్నప్పుడు, బ్రిటిష్ ప్రిన్సిపల్ చర్యలకు వ్యతిరేకంగా సాగిన సమ్మెలో చురుకైన పాత్ర నిర్వహించారు. ఆ కారణంగా ఆంగ్లేయాధికారుల ఆగ్రహానికి గురైన ఆయనను కళాశాల నుండి బహిష్కరించారు. ఆ తదుపరి సయ్యద్ మహమూద్ ఆంగ్ల ప్రభుత్వ వ్యతిరేకిగా పరిగణించబడ్డారు. 1905లో బెనారస్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్ ఏర్పాటైన తొలి రోజులలో డాక్టర్ సయ్యద్ మహమూద్ క్రియాశీలక పాత్ర నిర్వహించారు. 1911లో న్యాయశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందిన ఆయన పాట్నాలో ప్రాక్టీస్ ప్రారంభించారు. 1915లో బొంబాయిలో జరిగిన లీగ్ సమావేశంలో పాల్గొన్నారు. 1919లో మహత్ముడి పిలుపు మేరకు ఖిలాపత్ -సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న ఆయన పలుమార్లు జైలు శిక్షలను అనుభవించారు. 1935 భారత ప్రభుత్వం చట్టం ప్రకారంగా 1937లో జరిగిన ఎన్నికల్లో ఆయన దక్షిణ చంపారన్ నియోజక వర్గం నుండి విజయం సాధించారు. 1946లో బీహార్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి మరోసారి ఎన్నికైన డాక్టర్ సయ్యద్ మెహమూద్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారు. సోషలిస్టు వ్యవస్థ పట్ల అనురక్తుడైన ఆయన చిన్నతరహా కుటీర పరిశ్రమల స్థాపనకు, సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకు ఎంతగానో సహకరించారు. ఆదాయం పంపిణీలో తేడాలు ఉన్నంత వరకు, ప్రజలు అంతరాలను అనుభవిస్తున్నంత వరకు భారత దేశ సంపూర్ణ ప్రగతి ఏమాత్రం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అఖిల భారత ముస్లిం లీగ్ వేర్పాటువాద రాజకీయాలను డాక్టర్ సయ్యద్ మెహమూద్ తీవ్రంగా నిరసించారు. భారత విభజనను కోరుతున్న నేతల నైజాన్ని బహిరంగ వేదికల ద్వారా దుయ్యబట్టారు. భారత విభజన సందర్భంగా పెచ్చరిల్లిన దురదృష్టకర హింసాకాండకు బలైన హిందూ, ముస్లిం, సిక్కు సోదరులకు పునరావాసం కల్పించేందుకు ఆయన తీవ్రంగా కృషిసల్పారు. ఆ బాధిత జనసమూహాలలో ఆత్మస్థైర్యం పెంపొందిచేందుకు డాక్టర్ సయ్యద్ మెహమూద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. 1952లో జరిగిన ప్రథమ సార్వత్రిక ఎన్నికలలో తూర్పు చంపారన్ నుండి లోక్‌సభకు ఎన్నికైన సయ్యద్ మెహమూద్ పలు పదవులను చేపట్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మతోన్మాద రక్కసిని మట్టి కరిపించేందుకు పలు ఎన్నికల సంస్కరణలను సూచించారు. హిందూ-ముస్లింల ఐక్యతను మరింత పటిష్ట పర్చేందుకు పలు గ్రంథాలను ప్రచురించారు. జాతీయోద్యమ కాలం నుండి బహుముఖ పాత్రలు నిర్వహించిన డాక్టర్ సయ్యద్ మెహమూద్ 1971 సెప్టెంబర్ 28న ఢిల్లీలో మృతిచెందారు.◆



DR. SYED MEHMOOD (1889-1971)

Doctor Syed Mehmood, who warned people that the two nation theory and the campaign that Muslims were the sons of Pakistani soil were dangerous to themselves as well as the future of India, was born in 1889 in Syedpur village, Ghaziapur district of Uttar Pradesh. While he was studying at Aligarh, he actively participated in the strike against the British principal, for which he was debarred from the college and branded as Anti-British. He took part in the Indian National Congress Conference which was held at Benaras. He played an active role in the All India Muslim League during the early days of its formation. He obtained a doctorate in Law in 1911 and started practice in Patna. He attended the meeting of the Muslim League, which was held in Bombay in 1915. He also took active role in the Khilafat and Non Co-operation Movement in 1919 in response to the call given by Mahatma Gandhi and was imprisoned several times for his participation in the Indian National Movement. He contested in the elections of 1937 held as per the Government of India Act 1935 and won from South Champaran constituency to Bihar Legislative Assembly. He was again elected in 1946 to the Bihar Legislative Assembly and became a Minister. He was interested in the socialist system of society. He encouraged the cottage industries and co-operative farms. He opined that as long as economic inequalities among the people were not wiped out, India won't achieve total development. He strongly opposed the divisive politics of the Muslim League. He criticized the leaders who were demanding a separate nation. He worked for the rehabilitation of Hindu, Muslim and Sikh victims, who suffered huge losses during the riots after the division of the nation. Later, he was elected from the East Champaran constituency to Loksabha in the first general elections held in 1952. He made several suggestions for the election reforms in order to curtail communalism. He wrote several books for the promotion of harmony between the Hindu and Muslim communities. Dr. Syed Mehmood, who played multi faceted role in the Indian National Movement, died on 28 September, 1971 in Delhi.◆



MUFTI MOHAMMAD NAEEM LUDHIYANVI
(1888-1971)

Source : Mufthi Masood Ahamed, Sahiwal (Pakistan), Nephew of freedom fighter Habib-ur-Rehman Ludhianvi, 2013.




ముఫ్తి మొహమ్మద్ నయీమ్ లుధియాన్వి (1888-1971)

'ఆంగ్ల వలస పాలకులకు వ్యతిరేకంగా వంశ పారంపర్యంగా పోరాటాలు చేస్తున్న మేము జన్మతః స్వాతంత్ర్య సమర యోధుల' మని సగర్వంగా ప్రకటించిన ముఫ్తి మొహమ్మద్ నయీమ్ లుధియాన్వి పంజాబ్‌లోని లుధియానలో 1888లో జన్మించారు. ఆయన తాత మౌలానా అబ్దుల్ ఖాదిర్ లుధియాన్వి 1857 నాటి పోరాటయోధులు. ఆయన తండ్రి మౌలానా అబ్దుల్లా 1888లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడటం ముస్లింల విధిగా పేర్కొంటూ చారిత్రాక 'నుస్రత్-ఉల్-అబ్రార్' ఫత్వాను జారీచేసిన సాహసి. మొహమ్మద్ నయీమ్ లుధియాన్వి పద్నాలుగు ఏండ్ల వయస్సులో ఉన్నత ధార్మిక విద్యను అభ్యసించడానికి దేవ్‌బంద్‌లోని దారుల్ ఉలూంలో వెళ్ళారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దారుల్ ఉలూం ప్రధానాచార్యులు మౌలానా ముహమ్మద్ హసన్‌కు ఆయన ప్రియ శిష్యులయ్యారు. దారుల్ ఉలూంలో విద్యాగరిపిన తరువాత అజాంఘర్‌లోని కళాశాల ప్రధానాచార్యులుగా ఆరు సంవత్సరాలు పనిచేశారు. ఆంగ్లేయులతో సాయుధపోరాటానికి సిద్ధపడి ఆయన గురువు మౌలానా ముహమ్మద్ హసన్ రూపొందించిన ఫథకం అమలులో భాగస్వాములయ్యేందుకు ఆయన ముందుకు వచ్చారు. ఆ పథకంలో భాగంగా మౌలానా హసన్ ఆదేశాల మేరకు పెషావర్ వెడుతుండగా మార్గమధ్యంలో ఆంగ్ల పోలీసుల నిర్బంధానికి గురయ్యారు. ఆంగ్లేయుల చెరలో మూడు సంవత్సరాలు గడిపారు. జాతీయోద్యమంలో బృహత్తర పాత్ర నిర్వహించిన జమాత్-ఉలమా-యే-హింద్ ఉపాధ్యక్షులుగా, జమాయత్-ఉలమా-యే-హింద్ పంజాబ్ శాఖ అధ్యక్షులుగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. జన్మతః తాను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడనని ప్రకటించుకున్న ఆయన 29 ఏండ్ల పాటు వరుసగా లుధియాన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 1930లో పెషావర్‌లోని ఖిస్సాఖాని బజార్‌లో 'ఖుదా-యే-ఖిద్మత్‌గార్' కార్యకర్తల మీద ఆంగ్ల ప్రభుత్వ పోలీసులు సాగించిన దారుణ మారణకాండ మీద మౌలానా అజాద్‌తో కలసి విచారణ జరిపి ఆంగ్ల ప్రభుత్వ రక్కసి చేష్టలను బట్టబయలు చేస్తూ నివేదికను తయారు చేసి ప్రజలకు అందించారు. 1930లో అమ్రోహ్‌లో జరిగిన జమాయత్-ఉలమా-యే-హింద్ సమావేశంలో 'సంపూర్ణ స్వరాజ్యం' తీర్మానాన్ని ముఫ్తి మొహమ్మద్ నయీమ్ స్వయంగా ప్రవేశ పెట్టారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకునిగా, జమాయత్-ఉలమా-యే-హింద్ నేతగా ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన కారణంగా మొత్తం మీద ఏడు సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపారు. భారత విభజనను ఆయన వ్యతిరేకించారు. భారత విభజన జరిగినప్పటికి పాకిస్తాన్ 'ఇస్లామిక్ స్టేట్' కాజాలదని ఆయన ప్రకటించారు. నేను భారతీయుడ్ని, నేను ముస్లింను ఈ రెండింటిలో ఒకటి నా విశ్వాసానికి చిహ్నం కాగా మరొకటి నా ఉనికికి ప్రతిరూపం అని విస్పష్టంగా ప్రకటించిన ఆయన 1947 విభజన తరువాత పాకిస్తాన్ వెళ్ళారు. ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకం చేస్తూ గడిపిన ముఫ్తి మొహమ్మద్ నయీమ్ లుధియాన్వి 1971లో కన్నుమూశారు.◆




MUFTI MOHAMMAD NAEEM LUDHIYANVI (1888-1971)

Mufti Mohammad Naeem Ludhiyanvi, who very much proudly declared that "we are freedom fighters by birth because we have been fighting against the British since generations", was born in 1888 in Ludhiyana in Punjab state of India. Maulana Muhammad Abdullah Ludihanavi was his father and Moulana Abdul Khadir Ludhiyanvi was his grand father. Abdul Khadir was a freedom fighter in 1857. Naeem's father was the person who passed a fatwah called *'Nusrath-Ul-Abrar'*. It meant that fighting against the British was the fundamental duty of every Muslim. Mufti Mohammad Naeem went to Darul Uloom in Deoband for his religious education. There he became a follower and favourite student of freedom fighter Maulana Mohammad Hasan. He was greatly inspired by Hasan. After his education Naeem worked as the principal of the college at Azamgarh for six years and then he decided to fight against the British. He was arrested while he was going to peshawar in obidence to the intructions of his teacher. He was in jail for three years. He played a major role in the national movement as a vice president of *Jamiath-Ulema-e-Hind* and president of its Panjab branch. He declared himself as an Indian by birth. He worked as the president of Ludhiyana district congress committee continueously for a period 29 years. In 1930, British police opened fire on the activists of Khudha-e-Khidmathghar and killed many of them. He prepared a report on this brutal incident and submitted it to the people along with Abul Kalam Azad. He introduced complete independence resolution in Jamiath-Ulema-e-Hind conference at Amroha in 1930. He spent seven years in jail for participating in national movement as a leader of Indian National Congress and *Jamiath-Ulema-e-Hind.* He opposed the division of India He said that Pakistan will never be an Islamic state and "I am an Indian, I am a Muslim. In these two, one is for my belief, and another is for my existence. These are the symbols of mine." He went to Pakistan after Independece in 1947. Mufti Mohammad Naeem Ludhiyanvi spent his remaining life giving spritual speeches to the people and died in 1971.◆




MOHAMMAD ISMAIL
(1896-1972)

Source : Indian Postal Stamp, Serial Number No.1670, issued on 05-06-1996.



మొహమ్మద్ ఇస్మాయిల్ (1896-1972)

విద్యాదానం అన్ని దానాల కంటె గొప్పదని భావించిన మొహమ్మద్ ఇస్మాయిల్ తమిళనాడు రాష్ట్రంలోని తిరున్వేలి జిల్లా పెట్టాయ్‌లో 1896 జూన్ 5న జన్మించారు. తండ్రి మౌల్వీ కె.టి. మియా ఖాన్ రౌతర్ బహు భాషా పండితులు. చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకున్న ఇస్మాయిల్ తిరున్వేలిలో ప్రాథమిక విద్య, మద్రాసులో ఉన్నతవిద్య పూర్తి చేశారు. మహాత్మాగాధీ ప్రభావం వలన మద్రాసులోని కళాశాలను బహిష్కరించి ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి జాతీయోద్యమం పిలుపుమేరకు జరిగిన పలు ఉద్యమ కార్యక్రమాలలో తన సోదరుడు ఇబ్రహీం అహ్మద్‌తో కలసి భాగస్వాములయ్యారు. యువకులను సంఘటితం చేస్తూ వారిని వక్తలుగా, కార్యదక్షులుగా తీర్చిదిద్దేందుకు, సమకాలీన రాజకీయాల మీద అవగాహన కల్గించేందుకు యువజన సంస్థలు, సంఘాలు ఏర్పాటు చేసి నిర్వహించారు. మంచితనంతోపాటు నిజాయితీ, నిక్కచ్చితనం వ్యవహార సరళికి పేర్గాంచిన మొహమ్మద్ ఇస్మాయిల్ ప్రముఖ వాణిజ్యవేత్త జమాల్ ముహమ్మద్ ప్రోత్సాహంతో ఎగుమతి-దిగుమతి వ్యాపారంలో తిరుగులేని వ్యాపారవేత్తగా ఎదిగారు. ఒకవైపు వర్తకం మరోవైపున రాజకీయ రంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నా రాజ్యాధికారం కంటె విద్యారంగం ప్రధానమని విశ్వసించిన ఇస్మాయిల్ పలు విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. స్వతహాగా వితరణశీలి అయినటువంటి ఆయన ఇతర సంపన్నవర్గాల నుండి కూడా విరాళాలు సేకరించి పలు విద్యాసంస్థల స్థాపనకు తోడ్పడ్డారు. ప్రభుత్వ విద్యాలయాలలో ధార్మిక విద్యను నిషేధించినందున ముస్లిం బాలబాలికులకు ధార్మికవిద్య నేర్పడం కోసం ప్రత్యేకంగా మదరసాలను, మక్తబాలను స్వయంగా ఏర్పాటు చేయించారు. దక్షిణభారత దేశంలోని వర్తక-వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలలో పలు ప్రధానమైన పదవులను నిర్వహించిన మొహమ్మద్ ఇస్మాయిల్ ఆయా రంగాలకు బహుముఖ సేవలందించారు. 1936లో ఎన్నికల్లో మతం ప్రాతిపదికన అభ్యర్థుల జయాపజయాలు నిర్ణయం కావడంతో కినిసిన ఆయన అఖిల భారత ముస్లింలీగ్ సభ్యత్వం స్వీకరించారు. తమిళనాడులో లీగ్‌ను బలోపేతం చేసి, 1946 ఎన్నికల్లో పలువురు లీగ్ అభ్యర్థులను గెలిపించుకుని ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు స్వీకరించారు. భారత విభజన తరువాత పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళిన ఆయన భారతీయ ముస్లింల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, భారతీయ ముస్లింలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా పాకిస్తాన్‌లోని మైనార్టీలకు మాత్రం ఎటువంటి కష్టం-నష్టం కలగకుండా చూడాల్సిందిగా పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీ ఖాన్‌ని కోరారు. భారత దేశంలోని రాష్ట్రాల పునర్విభజన జరిగి కేరళ రాష్ట్రం ఏర్పడ్డాక ఆయన మద్రాసు నుండి కేరళ వెళ్ళి స్థిరపడ్డారు. అక్కడ 'ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్' పటిష్టం చేసి, 1962, 67, 71లలో మంజేరి లోక్‌సభ స్థానం నుండి ఘన విజయాలు సాధించారు. చివరి వరకు ప్రజలతో మమేకమై పనిచేసి 'జాతి నాయకుడు' గా పిలువబడ్డ మొహమ్మద్ ఇస్మాయిల్ 1972 ఏప్రిల్ నాలుగున కన్నుమూశారు.◆



MOHAMMAD ISMAIL (1896-1972)

Mohammad Ismail, who believed that the charity towards education is the best among all charities, was born on 5 June, 1896 in Pettai, Tirunalveli district in Tamil -nadu. His father Moulvi K. T. Miakhan Rowther was a multi lingual scholar. Ismail lost his father during his childhood. He had his primary education in Tirunalveli and higher education in Madras. He boycotted the college under the influence of Mahatma Gandhi to participate in Khilafat and Non Cooperation Movement. He took membership in the Indian National Congress and took active part in its several programmes along with his brother Ibrahim Ahmed, during the freedom struggle. Mohammad Ismail mobilised the youth towards the National Movement and groomed them as committed activists for which he had established several organizations. Mohammad Ismail, who was known for his honesty, became a successful entrepreneur in the export and import business with the help of the renowned businessman Jamal Mohammad. Though engaged in business, he actively participated in politics and worked for the establishment of several educational institutions. As a philanthropist, he not only donated huge amounts of money, but also collected donations from the rich for the establishment of several educational institutions. Mohammad Ismail was displeased at the results of the elections in 1936, which were entirely decided on religious grounds. So he joined All India Muslim League. He strengthened the Muslim League in Tamil Nadu and got several candidates of the League elected during the 1946 elections and led the opposition in the Assembly. After the division of the country, he toured Pakistan and advised the then Pakistan Premier Mr. Liyakath Ali Khan not to cause any trouble to the minorities in Pakistan, even though Indian Muslims face any troubles. When the States were reorganized in India, he settled down in Kerala after its formation. He got elected from the Manjeri Loksabha Constituency in Kerala in year 1962, 1967 and 1971 as a candidate of the Indian Union Muslim League. He was respectfully called as *'Quaid-e-Millat'* (leader of Nation). Mohammad Ismail, who dedicated his life and worked for the welfare of the people till to the end of his life, breathed his last on 4 April, 1972.◆



DR. KHWAJA ABDUL HAMEED

(1898-1972)

Source : http://twocircles.net/2011jan03/khwaja_abdul_hamied_18981972.html



డాక్టర్ ఖ్వాజా అబ్దుల్ హమీద్ (1898-1972)

మహత్మాగాంధీ, అలీ సోదరుల పిలుపుకు స్పందిస్తూ జాతీయోద్యమంలో ప్రవేశించిన డాక్టర్ ఖ్వాజా అబ్దుల్ హమీద్ 1898 అక్టోబర్ 31న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అలీఘర్‌లో జన్మించారు. ఆయన తండ్రి కె.ఎ.అలీ. 1913లో కాన్పూరు మసీదు విధ్వంసం సంఘటనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమంలో ఆంగ్లేయ అధికారులు, పోలీసులు సాగించిన దారుణ మారణకాండ స్వయంగా చూసిన అబ్దుల్ హమీద్‌లో వలసపాలకుల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అబ్దుల్ హమీద్ కళాశాలలో డిగ్రి చదువుతుండగా అలీ సోదరులు, గాంధిజీ నేతృత్వంలో ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమం ఆరంభమైంది. ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న విద్యాలయాలను బహిష్కరించమని మహాత్ముడు పిలుపు ఇవ్వగా ఆయన కళాశాలను బహిష్కరించారు. అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు నాయకత్వం వహించి బహిష్కరణ దిశగా ఉద్యమించారు. ఆ కారణంగా అంగ్ల ప్రభుత్వాధినేతల ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయం యాజమాన్యం అయనను కళాశాల నుండి తొలగించింది. 1921లో భారత జాతీయ కాంగ్రెస్ కార్యకర్తగా ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అలీ సోదరులు, మహాత్మాగాంధి అలీఘర్ వచ్చి విద్యార్థులలో జాతీయ భావనలను ప్రోది చేయడానికి, ప్రభుత్వ కళాశాలలను వదులుకున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం 'జాతీయ ముస్లిం విశ్వ విద్యాలయం' (జామియా మిల్లియా ఇస్లామియా) ఏర్పాటు ప్రతిపాదన చేసినప్పుడు అబ్దుల్ హమీద్ మద్దతు తెలిపారు. ఆ తరువాత జామియా మిలియా ఇస్లామియాలో రసాయనశాస్త్రం అధ్యాపకునిగా సేవలందిస్తూ సహచరుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్‌తో కలసి జాతీయోద్యమంలో తనదైన పాత్రను నిర్వహించారు. 1924లో సహాయ నిరాకరణ ఉద్యమం విరమణ జరిగాక అబ్దుల్ హమీద్ విద్యాభ్యాసం నిమిత్తం ఇంగ్లాడ్ పయనం సాగించారు. ఆంగ్ల వలసపాలకుల ఇంగ్లాడ్‌లో చదవడం ఇష్టంలేక ఆయన జర్మనీ వెళ్ళారు. బెర్లిన్ విశ్వవిద్యాలయంలో 1927లో రసాయన శాస్త్రంలో డాక్టరేట్ తీసుకుని, ఇతర దేశాలను పర్యటించి ఔషధాల తయారీ వ్యవస్థల ఏర్పాటు, ఔషదాల తయారి మీద మంచి పరిజ్ఞానం సంపాదించి తిరిగి ఇండియా వచ్చారు. 1931లో బొంబాయిలో స్థిరపడ్డ అబ్దుల్ హమీద్ ఔషద తయారి కర్మాగారాల ఏర్పాటు, విభిన్న పరిశోధనల అవిష్కరణతో అత్యున్నత స్థానాన్ని చేరుకున్నారు. ఔషధ తయారి రంగాన్ని ప్రధాన కార్యక్షేత్రం చేసుకున్నప్పటికి ప్రజాజీవనానికి ఆయన దూరం కాలేదు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ మార్గదర్శకత్వంలో జామియా మిలియా ఇస్లామి లాంటి కళాశాలలకు ఆర్థిక సహాయసహకారాలు అందించారు. 1937లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు స్వతంత్ర అభ్యర్థిగా ఆయన పోటీ చేశారు. మహ్మదాలి జిన్నా మరొకర్ని ఎన్నికల రంగాన నిలబెట్టి స్వయంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినా అబ్దుల్ హమీద్ విజయాన్ని అడ్డుకోలేక పోయారు. 1940 నాటి ముస్లిం లీగ్ 'విభజన' తీర్మానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1937 నుండి 1962 వరకు ప్రజా ప్రతినిధిగా సేవలను అందించిన డాక్టర్ ఖ్వాజా అబ్దుల్ హమీద్ 1972 జూన్ 23న కన్నుమూశారు.◆



DR. KHWAJA ABDUL HAMEED (1898-1972)

Dr. Khwaja Abdul Hameed, who joined National Movement in response to the call given by Gandhiji and Ali brothers, was born on 31 October, 1998 in Aligarh in Uttar Pradesh. His father was K A Ali. He developed resentment against the colonial rule after witnessing the high handedness of the British officials and the police during the agitation against to Kanpur Maszid Demolition in 1913. When Khilafat and Non-cooperation movement commenced under the leadership of Ali brothers and Gandhiji, he was studying degree in a college. In response to the call given by Gandhiji to boycott the colleges run with Government funds, he left the college and led the students of Allahabad University in the movement. Due to this act of defiance, the college management, on the orders of the British authorities, expelled him from the college. In 1921, he took active part in Khilafat and Non-cooperation movement as an activist of Indian National Congress. He supported the proposal of Ali Brothers and Gandhiji, to establish a Jamia Milla Islamia for those students who boycotted the Govt. colleges, in order to instill nationalist ideas in the Students. Later, he worked in Jamia Millia Islamia as a lecturer in chemistry. He along with his colleague Dr. Jakir Hussain, played his role in the National Movement. When Non-cooperation movement was called off in 1924, he went to England to pursue higher education and later he moved to Germany as he disliked to study in the colonialist country. He did his doctorate in Chemistry from Berlin University and toured several other countries in 1927 to acquire deep knowledge in establishing Pharmaceutical industry and manufacturing medicines. He settled in Bombay in 1931 and reached the pinnacle of his career in pharmaceutical Industry undertaking a variety of research projects successfully. Though he made pharmaceutical industry his main career, he was not aloof from public life. He extended support to Jamia Millia Islamia running under guidance of Dr. Jakir Hussain. He contested as an independent candidate for Bombay's Legislative Council in 1937 and won. Even though Mohammed Ali Jinnah fielded someone against him and campaigned personally, he could not thwart Hameed's victory. He vehemently opposed Muslim League's reslution of partition of India. Dr. Khwaja Abdul Hameed, who served the country in the capacity of People's representative from 1937 to 1962, passed away on 23 June, 1972.◆



MOHAMMAD GHULAM MOHIUDDIN
(1882-1973)

Source : Photo provided by Lanka Venkata Ramana, senior journalist and eminent writer, Vijayawada, 2000.



మొహమ్మద్ గులాం మొహియుద్దీన్ (1882-1973)

మహాత్మా గాంధి పిలుపు మేరకు సహాయ నిరాకరణ-ఖిలాఫత్ ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ నుండి తొట్ట తొలుతగా ప్రభుత్వ పదవులను త్యజించిన మొహమ్మద్ గులాం మొహియుద్దీన్ కృష్ణా జిల్లా విజయవాడలోని సంపన్న జాగిర్దార్ కుటుంబంలో 1882లో జన్మించారు. చిన్నతనం నుండి స్వతంత్ర-స్వేచ్ఛాభిలాషను వ్యక్తంచేసిన గులాం మొహియుద్దీన్ ఇటు భారత జాతీయ కాంగ్రెస్, అటు అఖిల భారత ముస్లిం లీగ్‌లో సభ్యత్వం స్వీకరించారు. 1919లో ఆరంభమైన సహాయనిరాకరణ-ఖిలాఫత్ ఉద్యమంలో భాగంగా ఆంగ్ల ప్రభుత్వం ఇచ్చిన గౌరవ మేజిస్ట్రేటు పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మహాత్మాగాంధి తన 'యంగ్ ఇండియా'లో ప్రస్తావించారు. ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో మొహమ్మద్ గులాం మొహియుద్దీన్ చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమ కమిటి విజయవాడ శాఖకు ఆయన అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. సన్నిహిత మిత్రుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అయ్యదేవర కాళేశ్వరావుతో కలసి జాతీయోద్యమంలో ప్రతి కార్యక్రమంలో క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 1921లో విజయవాడలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాల నిర్వహణకు సంకల్పించి, మిత్రులు అయ్యదేవరతో కలసి ఆయన మహాత్మాగాందీని కలవడానికి కలకత్తా వెళ్లారు. జాతీయ స్థాయి సమావేశాలను విజయవాడలో నిర్వహించేందుకు గాంధీజీ నుండి అనుమతి సంపాదించారు. ఆ సమావేశాలలో మహాత్మాగాంధీ, అబ్బాస్ తయాబ్ జీ, హకీం అజ్మల్‌ఖాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, మొహమ్మద్ అలీ, షౌకత్ అలీ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తదితర ముస్లిం ప్రముఖులు విజయవాడకు విచ్చేశారు. ఆనాడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాల కోసం మొహమ్మద్ గులాం మొహియుద్దీన్ తన ధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అఖిల భారత ముస్లింలీగ్‌లో ఆయన కూడా ప్రధాన పాత్ర నిర్వహించారు. ఆయనకు ముస్లిం లీగ్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నా లీగ్ వేర్పాటు వాదాన్ని సమర్థించ లేదు. మతం ప్రాతిపదికన విభజనను ఆయన పూర్తిగా వ్యతిరేకించారు. హిందూ-ముస్లింల మధ్య సయోధ్యకు, సామరస్యానికి గులాం మొహిద్దీన్ ఎంతగానో కృషి సల్పారు. భారత విభజన తరువాత విజయవాడలో ఏర్పడిన కల్లోల పరిస్థితుల సమయంలో విభిన్న సాంఘిక జనసముదాయాల మధ్య ఏర్పడిన వైషమ్యాల నివారణకు ఆయన నడుం కట్టి పనిచేశారు. గులాం మొహియుద్దీన్ స్వయంగా గుర్రం మీద విజయవాడలోని వీధుల్లో కలయ తిరుగుతూ శాంతంగా, సామరస్యంగా ఉండమని అన్ని మతాల ప్రజానీకాన్ని కోరుతూ మత సామరస్యం కాపాడేందుకు విశేషంగా కృషి సల్పారు. ఆయన విజయవాడ పురపాలక సంఘం కౌన్సిలర్‌గా, ఉపాధ్యక్షునిగా చాలా కాలం బాధ్యతలు నిర్వహించారు. మహాత్ముని మాట ప్రకారంగా ఆయన చలువ ఖద్దరు వస్త్రాలను మాత్రమే ధరించారు. చివరివరకు మహాత్ముని మార్గాన శాంతి-సామరస్యవాతావరణ కోసం కృషిసల్పిన మొహమ్మద్ గులాం మొహియుద్దీన్ 1973 మార్చి 13న విజయవాడలో కన్నుమూశారు.◆



MOHAMMAD GHULAM MOHIUDDIN (1882-1973)

Mohammad Ghulam Mohiuddin was the first leader from Andhra Pradesh to quit his Government post in order to join the Khilafat and Non Co-operation Movement, responding to the call given by Mahatma Gandhi. He was born in 1882 in Vijayawada, Krishna district of Andhra pradesh. He was from a very wealthy Jagirdari family. He resigned from the post of honorary magistrate and joined the movement, which was started in 1919. Mahatma mentioned the sacrifice of Ghulam Mohiuddin in his magazine 'Young India'. He led the Khilafat Non Co-operation Movement Committee of Vijayawada city as its president. He participated in the Indian National Movement actively along with his close friend and famous freedom fighter Ayyadevara Kaleswara Rao. He went to Calcutta with Ayyadevara Kaleswara Rao, where they met Mahatma Gandhi and obtained permission to organize the general session of Indian National Congress in Vijayawada in the year 1921. Prominent leaders of Indian National Congress like Mahatma Gandhi, Abbas Tyabji, Hakim Ajmal Khan, Moulana Abul Kalam Azad, Mohammad Ali, Shoukat Ali, and Khan Abdul Gafar Khan and others attended the sessions at Vijayawada. Ghulam Mohiuddin spent huge amount of his hard earned money for organizing the session of Indian National Congress at Vijayawada. Though he maintained cordial relations with the All India Muslim League, he did not support the divisive ideology of the League. He opposed the idea of dividing the nation on religious grounds. He worked for harmony among the Hindus and Muslims. When communal riots erupted in Vijayawada city soon after the division of the nation, he took initiative to pacify the situation and bring it under control. He appealed to the people of all communities to maintain peace by moving in the streets of Vijayawada riding on a horse. He worked as the Councilor and the Vice Chairman of Vijayawada Municipality for a long period. Mohammad Ghulam Mohiuddin, who was committed to the Khadi Movement, wore Khadi robes till his demise on 13 March, 1973.◆



CHOUDHRY KHALIQUZZAMAN
(1889-1973)

Source : Sardar Patel and Indian Muslim, Rafiq Zakari,Bharathiya Vidya Bhavan, Mumbai,1996.



చౌదరి ఖలిఖుజ్జమాఁ (1889-1973)

భారత ఉపఖండం రాజకీయాలను ప్రభావితం చేసిన ఒక ప్రధాన సంఘటనలో పాత్రధారి అయినటువంటి చౌదరి ఖలిఖుజ్జమాఁ ఉత్తరప్రదేశ్ మీర్జాపూర్ జిల్లా చునార్ గ్రామంలో 1889లో జన్మించారు. తండ్రి షేక్ ముహమ్మద్ జమాఁ, తల్లి మఖ్బాలున్నిసా బేగం. అలీ సోదరులతో ప్రభావితులైన చౌదరి ఖలిఖుజ్జమాఁ 1912లో డాక్టర్ ముక్తార్ అహ్మద్ అన్సారి నేతృత్వంలోని వైద్యబృందం సభ్యునిగా క్షతగాత్రులకు సేవలందించడానికి టర్కీ వెళ్ళారు. 1916లో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి రౌలత్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత అఖిల భారత ముస్లింలీగ్‌లో సభ్యులయ్యారు. 1919లో ఖిలాఫత్, సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన 'ఆల్ ఇండియా ఖిలాఫత్ కమిటీ' ని ఏర్పాటు చేశారు. లక్నోలో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించాక ప్రజా సేవా కార్యక్రమాల ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసి లక్నో మున్సిపల్ బోర్డు సభ్యునిగా ఎన్నికై బోర్డు ఛైర్మన్‌గా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించారు. అనిబీసెంట్ నేతృత్వంలోని 'హోం రూల్ లీగ్' ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 1921లో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాక సందర్భంగా 'బహిష్కరణ' కార్యక్రమాన్ని నిర్వహించి కారాగారం పాలయ్యారు. 1923లో స్వరాజ్యపార్టీ సభ్యత్వం చేపట్టారు. 1937లో జరిగిన ఎన్నికల సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించిన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతలలో ఏర్పడిన అవగాహనతో యూనియనిస్ట్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అటు కాంగ్రెస్ ఇటు లీగ్ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన స్థానాలు గెలుపొందక పోవడంతో మౌలానా అజాద్ సలహా మీదట రెండు మంత్రిత్వ శాఖలు పొంది కాంగ్రెస్ పక్షం చేరడానికి ఆయనతో ఆవగాహన కుదిరింది. ఆ అవగాహన కాస్తా ఒక స్థానం మాత్రమే పండిత నెహ్రూ ఇస్తాననడంతో విచ్ఛిన్నమైంది. ఈ సందర్భంగా ముహమ్మద్ అలీ జిన్నా ఖలిఖుజ్జమాఁకు నచ్చజెప్పి లీగ్‌లో ప్రధాన పాత్ర సంక్రమింప చేశారు. ఆ చర్యతో ఉత్తరప్రదేశ్‌లో ఉనికిని కోల్పోతున్న ముస్లిం లీగ్‌కు చౌదరి ఖలిఖుజ్జమా జవజీవాలు అందించారు. ఆ కారణంగా భారతదేశ రాజకీయ చిత్రపటం మీద ఆఖిల భారత ముస్లిం లీగ్ ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకోగలిగిందని మౌలానా ఆజాద్ 'ఇండియా విన్స్ ఫ్రీడం'లో వ్యాఖ్యానించారు. ఆ తరువాత జిన్నాకు అత్యంత సన్నిహితుడుగా, లీగ్‌లో ప్రముఖనేతగా ఎదిగిన చౌదరి ఖలిఖుజ్జమా 1940లో లాహోర్‌లో జరిగిన లీగ్ సమావేశంలో పాకిస్తాన్ తీర్మానాన్ని సమర్థించారు. భారత విభజన తరువాత జిన్నా సలహా మీద స్థానికంగా ముస్లిం లీగ్ బాధ్యతలు చూసేందుకు కొంతకాలం ఇండియాలో గడిపిన ఆయన ఆ తరువాత పాకిస్థాన్ వెళ్ళి, పలు ప్రధాన పదవులను చేపట్టి నిర్వహించారు. భారత విభజన వలన ఉపఖండంలోని ముస్లింలు అందరూ అత్యధికంగా నష్టపోగా భారతీయ ముస్లింలకు పెనునష్టం జరిగిందని తన 'పాత్‌వే టు పాకిస్థాన్' గ్రంథంలో ఆవేదన వ్యక్తంచేసిన చౌదరి ఖలిఖుజ్జమా 1973లో మరణించారు.◆



CHOUDHRY KHALIQUZZAMAN (1889-1973)

Choudhry Khaliquzzaman, who played a very important role in the British India, which influenced the politics of Indian sub continent, was born in Chunar Village, Mirzapur district in Uttar Pradesh in 1889. His father was Sheik Mohammad Jaman and mother Maqbul unnisa Begum. He was influenced by Ali brothers and went to Turkey in 1912 along with the medical team under the leadership of Dr. Muqtar Ahmed Ansari to serve the wounded soldiers of Balkan war. He took membership in the Indian National Congress in 1916 and became the member in the Anti-Rowlatt Committee. Later, he became a member in the All India Muslim League. He participated in the Khilafath Movement actively and formed the All India Khilafath Committee. He started his practice in Lucknow as an advocate and entered into politics by taking up public welfare programmmes. He got elected to the Lucknow Municipal Board and continued as its Chairman for a pretty long period. He participated in the Home Rule Movement. He boycotted the Prince of Wales visit in 1921, for which, he was imprisoned. Later, he joined the Swarajya Party in 1923. He played a key role in the Uttar Pradesh elections in 1937 and won as a candidate of Unionist Party with the support of the Congress leaders. Neither Congress nor the League could get enough seats to form the government in those elections. Moulana Abul Kalam Azad advised him to join hands with Congress in the formation of the Government, promising two Ministries. Against the wishes of Moulana, Jawaharlal Nehru anounced one ministry only. Thus, the pact could not work out. Meanwhile, Mohammad Ali Jinnah convinced Choudhry Khaliquzzaman to shake hands with Muslim League and offered him a key role in the party. After joining the Muslim League, he strengthened the party in Uttar Pradesh. Moulana Azad also acknowledged in his book 'India Wins Freedom' that the joining of Choudhry strengthened the Muslim League. Choudhry was very close to Jinnah and became a prominent leader in the Muslim League. He supported the resolution for the formation of Pakistan in Lahore Meeting in 1940. After the division of the country, he remained in India for some time to look after the affairs of the League on the advice of Jinnah. Later, he migrated to Pakistan and held various key posts. At last he admitted in his book 'Pathway to Pakistan' that the division of the country caused a huge loss for the Muslim Community in the sub-continent in general and Indian Muslims in particular. Choudhry Khaliquzzaman passed away in 1973.◆



‘KAKA BABU’ MUZAFFAR AHMED
(1889-1973)

Source : India’s struggle for Freedom -An Album, Govt.of West Bengal, 1987.



'కాకా బాబు' ముజఫర్ అహ్మద్ (1889-1973)

స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడం మాత్రమే కాదు అన్నిరకాల అనమానతలు లేని నమ సమాజాన్ని కూడా మనమే నిర్మించుకోవాలన్న సంకల్పంతో 'కాకా బాబు' గా ఖ్యాతిగాంచిన ముజఫర్ అహ్మద్ ప్రస్తుత బంగ్లాదేశ్‌లోని నౌఖాళి జిల్లాలోని సాండ్విప్ (SANDWIP)లో 1889 ఆగష్టు 5న జన్మించారు. కుటుంబం ఆర్థిక దుస్థితి కారణంగా విద్యాభ్యాసం చేస్తూనే ఆయన పలు పనులు చేయాల్సి వచ్చింది. చిన్నతనం నుండి ఒకవైపు విద్యాభ్యాసం కానిస్తూ మరోవైపున దొరికిన ప్రతి పనిని చేస్తూ ఆయన తన కుటుంబాన్ని పోషించారు. అధ్యయనం పట్ల అమితాసక్తి గల ఆయన ప్రతి పుస్తకాన్ని, పత్రికను వదలకుండా చదవటం ద్వారా మంచి రచయితగానేకాక మంచి వక్తగా కూడా రూపొందారు. చిన్న వయస్సులోనే 1906 నాటి బెంగాల్ విభజనను, ఆంగ్ల ప్రభుత్వం ఎత్తులను ఆయన వ్యతిరేకించారు. 1916 నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ప్రవేశించారు. 1917లో రష్యాలో బొల్షివిక్ విప్లవం సాధించిన విజయం ముజఫర్ అహ్మద్ ఉత్తేజపర్చింది. ఆ తరువాత 1919 నాటి రౌలత్ చట్టాన్ని నిరసిస్తూ ఉద్యమించారు. బెంగాల్‌లోని విప్లవకారులకు చేయూతనిస్తూ ఆయా విప్లవ సంఘాలతో సత్సంబంధాలు సాగించారు. రష్యా నుండి తిరిగి వచ్చిన ముహాజరిన్ల ద్వారా రష్యా ప్రజలు సాధించిన విజయాలు, కమ్యూనిస్టు సిద్ధాంతాలు, సామ్యవాద వ్యవస్థ గురించి ఆయన తెలుసుకున్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంతో సంబంధాలు ఏర్పర్చుకున్నారు. స్వదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి నడుం కట్టిన ముజఫర్ అహ్మద్ బెంగాల్‌లో కమ్యూనిష్టు ఉద్యమ నిర్మాతగా గణుతికెక్కారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచి వేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం పలువురు ఇతర నేతలతోపాటుగా ఆయన మీద పెషావర్ కుట్ర కేసు ను బనాయించింది. 1924-25లలో ముజఫర్ అహ్మద్ ఉద్యమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేశారు. రచయితగా తనదైన కృషిని సాగిస్తూ, భారత జాతీయ కాంగ్రెస్‌లో పలు బాధ్యతలను ఆయన నిర్వహించారు. 1926-27లో బెంగాల్ ప్రొవెన్షియల్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా చురుకైన పాత్ర నిర్వహించారు. 1927 నుండి 29 వరకు అఖిల భారత కాంగ్రెస్ జాతీయ కమిటీ సభ్యునిగా పనిచేశారు. 1939లో ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే యుద్ధవ్యతిరేక ప్రదర్శనలలో చురుగ్గా పాల్గొనడంతో ఆయన మీద ప్రభుత్వం నిషేధాజ్ఞలను విధించి పలుమార్లు నిర్బంధించింది. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో కమ్యూనిస్టులు పాల్గొనక పోయినప్పటికి రచయితగా ఆయన జాతీయోద్యమకారుల పక్షాన నిలిచారు. బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకాంక్షను, దోపిడిని వ్యతిరేకిస్తూ జాతీయ ఉద్యమకారునిగా ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఆ కారణంగా సంవత్సరాల తరబడి జైలుగోడల మధ్య గడిపారు. చివరిక్షణం వరకు స్వాతంత్ర్య సమరయోధుడిగా, కమ్యూనిస్టు యోధునిగా, ప్రజల మనిషిగా బహుళ ఖ్యాతిని గడించిన 'కాకా బాబు' ముజఫర్ అహ్మద్ 1973 డిసెంబర్ 18న కలకత్తాలో కన్నుమూశారు.◆



'KAKA BABU' MUZAFFAR AHMED (1889-1973)

Muzaffar Ahmed, who was popularly known as 'Kaka Babu', and who desired an eglatarian society besides independence from the Imperialist British rule, was born on 5 August, 1889 in Sandwip, Noukhali district in East Bengal, which is presently called Bangladesh. He had to feed his family while pursuing his studies because of poverty from his childhood. His fondness for reading and dedication for learning made him a good writer and an appealing orator. He opposed the division of Bengal in 1906 at a very young age. Muzaffar Ahmed entered into direct politics in 1916. He was inspired by the success of the Bolshevik Revolution in Russia in 1917. Later, he led the movement opposing the cruel Rowlatt Act of 1919. He had cordial relations with the revolutionaries in Bengal. He got acquainted with the Communist ideology from the Muhajarins, who returned to India from Russia after their historical 'Hizarath'. Thus, he established relations with the International Communist Movement and started building Indian Communist Movement in Bengal. As the British government wanted to curb the Communist Movement in its budding stage itself, it implicated Muzaffar Ahmed in the well known Peshawar conspiracy case. Though he was facing harassment from the British government, he further intensified his activities during 1924-25. While continuing his writings , he held different posts in the Indian National Congress. He played an active role as a member of the Bengal Provincial Congress Committee during 1926-27 and as a member of the All India National Congress Committee during 1927-29. When World War-II started in 1939, he activley participated in several anti-war demonstrations, for which he was arrested several times by British Government. Though the Communists did not take part in the Quit India Movement of 1942, Muzaffar Ahmed, as a writer stood along with the activists of Indian National Movement. He spent many years behind bars because of his fighting nature against the Imperialistic rule of the British. Muzaffar, who was famous not only as a committed freedom fighter and a communist leader, but also as a man of the people. 'Kaka Babu' Muzaffar Ahmed breathed his last on 18 December, 1973 in Calcutta.◆



BAQAR ALI MIRZA
(1900-1973)

Source : Hyderabad Swathantrodyama Charitra (Telugu), V.M Rao, Hyderabad, 1992.



బాఖర్ అలీ మీర్జా (1900-1973)

నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయమని నిజాం సంస్థానాధీశుడికి సలహా ఇస్తూ వెలువడిన చారిత్రాత్మక ప్రకటనను రూపొందించిన బాఖర్ అలీ మీర్జా 1900 మార్చి ఏడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుండి సామ్రాజ్యవాద శక్తులను వ్యతిరేకిస్తూ వచ్చిన ఆయన ఆక్స్‌ఫర్డ్‌లో చదువుతున్న జాతీయ భావాలు గల విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రస్సెల్‌లో జరిగిన అంతర్జాతీయ సామ్రాజ్యవాద వ్యతిరేక సభలకు హాజరయ్యారు. బి.ఏ (ఆనర్స్) తరువాత నిజాం ప్రభుత్వంలోని అటవీశాఖలో సహాయ కన్సర్వేటర్ ఉద్యోగంలో చేరారు. ఆయనను బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను గమనించిన ప్రభుత్వాధికారులు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనని పూచీకత్తు ఇవ్వమని పాలకులు కోరారు. ఆ విధంగా పూచీకత్తు ఇవ్వడం అంటే ఆది తన స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలకు వ్యతిరేకమని నిరాకరిస్తూ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి బాఖర్ అలీ ప్రజాసేవకు పూర్తిగా అంకితమయ్యారు. ఆ తరువాత కార్మికోద్యమంలో ప్రవేశించారు. కార్మికులను సంఘటితపరుస్తూ, మూడులక్షల మంది శ్రామికుల సభ్యత్వం గల జనపనార కార్మికుల సంఘాన్ని బలోపేతం చేశారు. ఆ కార్మికులను సమ్మె దిశగా నడిపి కార్మికుల డిమాండ్లను సాధించారు. ఈ సమ్మె సందర్భంగా అరెస్టుకు గురయిన ఆయన చాలాకాలం కారాగారంలో గడిపారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుండి స్వజనుల విముక్తిని కోరుకున్న భాఖర్ అలీ మీర్జా 1947లో ఇండియన్ యూనియన్‌లో నిజాం సంస్థానం విలీనం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికి స్వయంగా పూనుకున్నారు. ఈ మేరకు ప్రచారం సాగించారు. చివరకు ఇండియన్ యూనియన్‌లో నిజాం సంస్థానాన్ని విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ నిజాం నవాబుకు నేరుగా లేఖ రాయాలన్న మిత్రుడు ఫరీద్ మీర్జా ఆలోచన సమర్థించారు. ఆ తరువాత రజాకార్ల హెచ్చరికలను ఏమాత్రం ఖాతరు చేయకుండా 'నిజాంకు ఏడుగురు ముస్లిం ప్రముఖుల లేఖ'గా ఖ్యాతిగాంచిన చారిత్రాత్మక ఉత్తరాన్ని భాఖర్ అలీ మీర్జా రూపొందించారు. ఆ లేఖను రూపొందించడం మాత్రమే కాకుండా దానిని 'పయాం', 'ఇమ్రోజ్' ఉర్దూ పత్రికలలో ప్రచురింప చేసి సంచలననానికి కారణం అయ్యారు. ఈ చర్యల వలన నిజాం ప్రభుత్వం ఆయనను కొంతకాలం గృహనిర్బంధంలో ఉంచింది. 1948 సెప్టెంబరులో జరిగిన పోలీసు యాక్షన్ తరువాత ఆయన విడుదలయ్యారు. 1950-52లో ప్రొవిన్షియల్ పార్లమెంటు సభ్యునిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశాలకు పార్లమెంటరీ ప్రతినిధిగా హాజరయ్యారు. 1953 నాటి భారత జాతీయ కాంగ్రెస్ నానాల్‌నగర్ సమావేశాలకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వానికి ప్రెస్ సలహాదారునిగా బాఖర్ అలీ విశిష్ట సేవలు అందించారు. 1962 నుండి 1972 వరకు లోక్‌సభ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన బాఖర్ అలీ మీర్జా 1973 జనవరి ఒకటిన కన్నుమూశారు.◆



BAQAR ALI MIRZA (1900-1973)

Baqar Ali Mirza, who drafted the historical statement advising the Nawab of Nizam to merge the Nizam State with the Indian Union, was born on 7 March, 1900 in Hyderabad, capital of Andhrapradesh. He strongly opposed the imperialist forces from his student days. While he was studying at Oxford University, he was the president of the Students' Union, which was formed with a group of students having nationalist ideology. After finishing his B.A (Hons) he joined Nizam Government service as an assistant conservator of forests. He was asked to give a declaration promising not to participate in any Anti-British activities. He resigned from the job saying that the condition was against his freedom and independence. Later he dedicated himself to the public service. He entered into the Trade Union Movement and strengthened the Jute Mill Labour Union which had over three lakh members. He led the strike of the Jute Mill workers and successfully got their demands fulfilled. But he was arrested during the strike and spent a pretty long period behind the bars. He strongly longed for the liberation of country from the British power and garnered public support for the merger of Nizam State with the Indian Union in 1947. As per the advice of his friend Farid Mirza, he drafted an open letter to the Nawab of Nizam demanding the merger with the Indian Union. It was titled 'Letter to Nizam from Seven Renowned Muslims'. He got the letter published in the Urdu news papers 'Payaam' and 'Imroz' without caring the threats from Razakars. The Nizam government, which was irked by the letter, put him under house arrest. He was released after the police action on Nizam in September, 1948. Baqar Ali Mirza, later became the member of the Provincial Parliament, and continued in that post from 1950 to 1952. He represented India in the Inter Parliamentary Union Summit held at Istanbul in Turkey. He worked as the general secretary of the Indian National Congress session at Nanal Nagar in 1953. He also worked as the press advisor to the Government of Afghanistan. Baqar Ali Mirza, who was the member of Loksabha during period of 1962-1972, breathed his last on 1 January, 1973.◆



ABDUL QAYYUM ANSARI

(1905-1973)

Source : Indian Postal Stamp, Published on 1 July, 2005.




అబ్దుల్ ఖయ్యూం అన్సారి (1905-1973)

స్వరాజ్యం కోసం సామాజిక, ఆర్థిక రంగాలలో అసమానతల తుడిచివేత కోసం నడుం కట్టి సాగిన అబ్దుల్ ఖయ్యూం అన్సారి బీహార్ రాష్ట్రం షాహబాద్ జిల్లా దెహ్రీ గ్రామంలోని ఒక చేనేత వృత్తిదారుల కుటుంబంలో 1905 జూలై ఒకటిన జన్మించారు. తండ్రి మున్షీ అబ్దుల్ హఖ్ చేనేత వ్యాపారి, తల్లి సఫియా బేగం. అన్సారి ఉన్నత పాఠశాలలో చదువుతుండగా, అలీ సోదరుల స్ఫూర్తితో చిన్న వయస్సులోనే జాతీయోద్యమంలో ప్రవేశించారు. ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రజలను, జాతీయోద్యమం పెద్దలను ఆకట్టుకున్నారు. పదిహేను సంవత్సరాల వయస్సులో ఖిలాఫత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ సమావేశాలకు ఆయన బీహార్ ప్రాంతం షాహబాద్ జిల్లా ప్రతినిధిగా హాజరయ్యారు. ఆంగ్ల ప్రభుత్వం అబ్దుల్ ఖయ్యూం అన్సారిని ప్రమాదకారిగా పరిగణించి 1922లో అరెస్టు చేసింది. జాతీయోద్యమంలో భాగంగా ఆయన సాగించిన కార్యక్రమాల ఫలితంగా పలు సంవత్సరాలు ఆయన జైలు గోడల మధ్య గడిపారు. జాతీయ కాంగ్రెస్ పిలుపు నిచ్చిన ప్రతి కార్యక్రమ నిర్వహణలో ఎంతో కార్యదక్షతను ప్రదర్శిస్తూ ప్రజల, ప్రముఖుల మన్ననా పొందారు. అఖిల భారత ముస్లింలీగ్ విభజన, వేర్పాటువాదం వలన సంపన్న పెట్టుబడిదారులు, భూస్వాములు, కులీన వర్గాలు, స్వార్థ రాజకీయ నాయకులు, ఉన్నత ఉద్యోగాలు కోరుకుంటున్న విద్యావంతులకు ప్రయోజనం తప్ప సామాన్య ప్రజానీకానికి ప్రయోజనం లేకపోగా కడగండ్లు తప్పవని ఆయన బహుళ ప్రచారం చేశారు. భారత విభజన ప్రయత్నాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. స్వాతంత్ర్యం లభించాక 1946లో బీహార్ విధానసభకు ఎన్నికైన ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1952లో పరాజయం పాలైనప్పటికీ 1962, 1967 ఎన్నికలలో తిరిగి ఘన విజయం సాధించిన అబ్దుల్ ఖయ్యూం అన్సారి పలు మంత్రివర్గాలలో వివిధ బాధ్యతలను నిర్వహించారు. అన్సారి తాను ఏ పదవిలో ఉన్నా సమాజంలో వెనుకబడినవర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. ప్రధానంగా మొమిన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన పలు ప్రజా సంఘాలను, సంస్థలను స్థాపించి ఎంతగానో కృషి సల్పారు. ఉర్దూ భాషాభివృద్ధికి పాటుపడిన ఆయన *AL ISLAH, MASWAT, TAHZEEB* లాంటి ఉర్దూ పత్రికలను ఆరంభించి ప్రజలతో తన భావాలను పంచుకున్నారు. విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టిగల అన్సారి పాట్నా విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగా 1940-57 వరకు, అలీఘర్ విశ్వవిద్యాలయం బోర్డు సభ్యునిగా 1951-52 వరకు బాధ్యతలను నిర్వహించారు. 1970లో రాజ్యసభ సభ్యులయ్యారు. జంతువులు, పక్షుల పెంపకం పోషణ మీద కూడా ఆసక్తి గల ఆయన *ZOOLOGICAL SOCIETY OF BIHAR* చైర్మన్ గా చాలాకాలం పనిచేసారు. అర్ధ శతాబ్దానికి పైగా స్వాతంత్ర్య సంగ్రామయోధునిగా, సంఘ సంస్కర్తగా, పలు ప్రజా-కార్మిక సంఘాల స్థాపకునిగా చిరస్మరణీయమైన ఖ్యాతి గడించిన అబ్దుల్ ఖయ్యూం అన్సారి 1973 జనవరి 18న తనువుచాలించారు.◆




ABDUL QAYYUM ANSARI (1905-1973)

Abdul Qayyum Ansari, who fought not only for independence but also against the social and economic inequalities, was born on 1 July, 1905 in Dehri village, Shahabad district in Bihar. His father Munshi Abdul Haq was a business man and mother was Safia Begum. Ansari entered into the Khilafat and Non Co-operation Movement under the influence of Ali brothers, when he was in high school. At the tender age of 15 years, he was appointed general secretary of the All India Khilafat Committee and attended the Indian National Congress sessions at Calcutta as a representative of Shahabad district. The British government branded him 'dangerous' and arrested him in 1922. Later, on several occassions he spent several years behind the bars.He was very much committed to the agitational programmes of the Indian National Congress for which he was applauded by the people. He campaigned against the divisive ideology of the All India Muslim League. He explained to the people that the division of the nation would only benefit the wealthy capitalists, landlords, aristocratic groups and the selfish politicians. He was elected to the Bihar Assembly after Independence and became a minister. Though he was defeated in 1952 elections, he won in 1962 and 1967. He held different ministerial posts and irrespective of the posts he held, he took special interest in the backward classes. He tried to address the Momin issues by forming various organisations. He also worked for the development of Urdu. In this process, he started magazines like *'Al Islah'*, '*Maswat*' and '*Tahzib*' etc. Ansari, had a special interest in the development of education. He worked as a member of senate in Patna University from 1940 to 1957 and member of the board of Aligarh Muslim University from 1951-52. He was elected to Rajyasabha in 1970. Inspite of his busy political and academic activities, he was very much fond of rearing animals and birds. He worked as the chairman of the Zoological Society of Bihar for a pretty long period. Abdul Qayyum Ansari, who dedicated his life for the Indian freedom struggle and social work, breathed his last on 18 January, 1973.◆




KHAN ABDUS SAMAD KHAN
(1907-1973)

Source : www.khyberwatch.com



ఖాన్ అబ్దుస్ సమద్ ఖాన్ (1907-1973)

మహాత్మాగాంధీ మార్గాన నడిచి ఆయన ప్రతిరూపాలుగా అంతర్జాతీయంగా ఖ్యాతి గాంచిన 'సరిహద్దు గాంధీ' ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తోపాటుగా జాతీయస్థాయిలో 'బెలూచీ గాంధీ' గా ఖ్యాతిగడించిన ఖాన్ అబ్దుస్ సమద్ ఖాన్ ప్రస్తుత పాకిస్తాన్‌లో భాగమైన బెలూచిస్థాన్ లోని క్వెట్టా పట్టణం సమీప గ్రామమైన గులిస్తాన్‌లో 1907 జూలై ఏడున జన్మించారు. తండ్రి నూర్ ముహ్మద్ ఖాన్ యుద్ధ యోధుడు. స్వతంత్ర-సంస్కరణ భావాలుగల సమద్ ఖాన్ 13 సంవత్సరాల వయస్సు నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాద కాంక్షకు వ్యతిరేకంగా సాగిన కార్యక్రమాలలో పాల్గొనడం ఆరంభించారు. పరాయి పాలకుల పెత్తనం నుండి, అనాచారాల నుండి స్వజనం విముక్తి కోరుతూ చైతన్యం లక్ష్యంగా 'అంజుమన్-ఏ-వతన్' (మాతృభూమి కోసం సంఘం) స్థాపించారు. ఆ తరువాత 'అంజుమన్-ఏ-వతన్'ను భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధం చేసి జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1920 నుండి మహాత్ముని అహింసా సిద్ధాంతాలతో మమేకమైన ఆయన విప్లవ సంఘాలతో కూడా సంబంధాలు ఏర్పరచుకున్నారు. ప్రజలను జాతీయోద్యమంలో భాగస్వాములు చేస్తూ మరోవైపున బలూచీ ప్రజల ప్రత్యేక వెతలను, బ్రిటీష్ పాలకవర్గాల దోపిడిని వివరించేందుకు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలను వేదికగా చేసుకున్నారు. ఖాన్ అబ్దుస్ సమద్ ఖాన్ ప్రసంగాలలోని వాస్తవికత, విమర్శను ధాటికి తట్టుకోలేకపోయిన ఆంగ్ల ప్రభుత్వం ఆయనను, ఆయన సోదరులను జైళ్ళ పాల్జేసింది. ఆ విధంగా ఆరంభమైన ఆయన జైలుశిక్షల అనుభవం అటు బ్రిటిష్ ఇండియాలో, ఇటు పాకిస్థాన్‌లో మొత్తం మీద 35 ఏండ్లు సాగింది. జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు అబ్దుస్ సమద్ యుద్ధ వ్యతిరేక పోరాటంలో పాల్గొని, ఆ ఉద్యమాన్ని బలూచిస్తాన్‌లో మహోదృతం చేశారు. 'సెక్యులర్ యునైటెడ్ ఇండియా'లో ఫక్తూన్ల ప్రత్యేక ప్రతిపత్తి కావాలని డిమాండ్ చేస్తూ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌తో కలసి ఆయన ఉద్యమించారు. 1942 నాటి 'క్విట్ ఇండియా' పోరాటంలో క్రియాశీలక పాత్ర వహించినందుకు ఆంగ్ల ప్రభుత్వం మూడేండ్ల జైలుశిక్షను విధించింది. ఈ విధంగా ప్రభుత్వం ఎన్నిసార్లు జైళ్ళ పాల్జేసినా ఆయన ప్రతి అడుగు గాంధీమార్గంలో సాగింది. అఖిల భారత ముస్లిం లీగ్‌కు, భారత జాతీయ కాంగ్రెస్‌కు మధ్య ప్రారంభమైన నిశ్శబ్ద సైద్ధాంతిక యుద్ధంలో అబ్దుస్ సమద్ ఖాన్ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పక్షం వహించారు. అబ్దుస్ సమద్ ఖాన్ ద్విజాతి సిద్ధాంతాన్ని, దేశ విభజన ఆలోచనలను విస్పష్టంగా వ్యతిరేకించారు. ఆయన రాజకీయ వైఖరి ముస్లిం లీగ్ నాయకుల తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. భారత విభజన తరువాత 1947లో పాకిస్తాన్ ఆవిర్భవించగానే పాకిస్తాన్ పాలకపక్షం అబ్దుస్ సమద్ ఖాన్ మీద కన్నెర్ర చేసింది. ఆ కారణంగా పలుమార్లు ఆయన నిర్బంధాలకు గురయ్యారు. అయినా ఏమాత్రం వెరవకుండా, వృద్ధాప్యాన్ని కూడా లెక్కచేయక బలూచి ప్రజల హక్కులు, పురోభివృద్ధి కోసం ప్రధానంగా బలూచీ ప్రజల స్వయం ప్రతిపత్తి కోసం పాలకపక్షంతో చివరివరకు పోరాడిన అబ్దుస్ సమద్ ఖాన్ 1973 డిసెంబర్ రెండున హత్యకు గురయ్యారు.◆



KHAN ABDUS SAMAD KHAN (1907-1973)

Khan Abdus Samad Khan, who was famous as 'Baluchi Gandhi' on par with Khan Abdul Gafar Khan who was a pure Gandhian to the core and was internationally acclaimed as 'Frontier Gandhi' , was born on 7 July, 1907 at Gulistan, near by city of Quetta in Pakistan. At the young age of 13, he took part in the anti-imperialism campaign organised in his area. He was a strong opponent of the foreign rulers and the superstitions among the fellow country people. He started '*Anjuman-e-Watan*' (The Society for the Motherland) for the liberation of the nation from the British yoke. Later, he merged it with the Indian National Congress. Though he was initially attracted towards the Non-Violence ideology of Gandhi during 1920, he also maintained close relations with the revolutionary organizations. He utilized the Indian National Congress as a forum to bring out the woes of the Baluchi people into limelight and to criticize the misrule of the British. He was a powerful orator. The British government could not tolerate his powerful and punching speeches exposing their mis deeds. As such, British rulers imprisoned him along with his brothers. He campaigned for the Pashtun Autonomy in a united secular India, along with Khan Abdul Ghaffar Khan in the then North-West Frontier Province. Abdus Samad participated in the anti-war campaign in response to the call given by the Indian National Congress and spread the movement in various areas of Baluchistan. He played an active role in the Quit India Movement, for which he was imprisoned for three years. When there was an ideological war between the Congress and the Muslim League, he supported the Congress and strongly opposed the two-nation theory of the League. This aroused ire among the Muslim League leaders. When Pakistan was formed in 1947, the ruling party harassed him with frequent arrests. He spent 35 years in different jails both in the British India and in Pakistan. But, Khan Abdus Samad Khan never stepped back from his ideology and fought for the rights of the Baluchi people till to his end. While he was continuing the movement for the autonomy for Baluchistan, he was assassinated on 2 December, 1973.◆



MOULANA MAZAHAR ALI AZHAR
(1895-1974)

Source : http://www.indianetzone.com/62/mazhar_ali_azhar.htm




మౌలానా మజహర్ అలీ అజహర్ (1895-1974)

అభ్యర్థనల ద్వారా ఆంగ్ల ప్రభుత్వం మాట వినదంటూ ఉద్యమాల దిశగా ప్రజలను నడపడంలో అధిక శ్రద్ధచూపిన మౌలానా మజహర్ అలీ అజహర్ పంజాబ్ రాష్ట్రం గుర్‌దాస్‌పూర్ జిల్లా బటాలలోని బారాముల్లాలో 1895 ఏప్రిల్ 13న జన్మించారు. ఆయన తండ్రి అబ్దుల్లా. 1915లో డిగ్రి చేసిన అజహర్ 1917లో న్యాయశాస్త్రం పూర్తిచేసి లాహోర్‌లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమం ద్వారా 1919లో జాతీయోద్యమంలో ప్రవేశించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహానిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం వలన తొలిసారిగా ఏడాదిన్నర జైలుశిక్షను అనుభవించారు. అప్పటి నుండి భారత జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలక సభ్యునిగా పలు బాధ్యతలను నిర్వహిస్తూ ఉద్యమాలలో అగ్రభాగాన నిలిచారు. 1924లో పంజాబ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎంపికైన ఆయన 1926 వరకు బాధ్యతలు నిర్వహించారు. 1928లో జరిగిన ముస్లింలీగ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ-ముస్లింలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మాని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగడ్తూ కలసిమెలసి ప్రజలను చైతన్యపర్చాలని పిలుపు నిచ్చారు. జాతీయ కాంగ్రెస్‌తో ఏర్పడిన విభేదాల కారణంగా 1929లో ఏర్పడిన 'అల్ ఇండియా మజ్లిస్-ఏ-అహ్రార్-ఏ-ఇస్లాం'కు ఆయన అండగా నిలిచారు. 1930లో కాశ్మీర్‌లో ముస్లింల సమస్యల మీద నిజనిర్ధారణ కోసం, సమస్యల పరిష్కారం కోరుతూ వెయ్యిమంది అహ్రార్ కార్యకర్తలతో సియాల్‌కోట్ నుండి కాశ్మీర్‌కు నడిపించి సంచలనం సృష్టించారు. భారత జాతీయ కాంగ్రెస్ పంజాబ్ కమిటి ప్రధాన కార్యదర్శిగా 1931 నాటి శాసనోల్లంఘన ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారు. ఆ కారణంగా ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం ఆరేండ్ల జైలుశిక్షను విధించింది. 1934 నుండి 1937 వరకు పంజాబ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఆయన మరోమారు పనిచేశారు. 1935లో పంజాబ్‌లోని షాహిద్ గంజ్ గురుద్వారా వివాదం సందర్భంగా ముస్లింలు-శిక్కుల మధ్య సామరస్యం, ఐక్యతను ఆశిస్తూ పోరాడారు. 1937లో అర్‌హర్ పార్టీ అభ్యర్థిగా పంజాబ్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన 1945 వరకు ప్రజలకు సేవలందించారు. 1940లో ముస్లింలీగ్ 'విభజన తీర్మానం' చేయగా అజహర్ అయిష్టత వ్యక్తంచేశారు. మహమ్మద్ అలీ జిన్నా రాజకీయలు, విధానాలను ససేమిరా అంగీకరించని ఆయన చివరకు జిన్నాను 'ఖాయిద్-ఏ-ఆజం' అని పిలవడానికి ఇష్టపడలేదు. 1946లో అర్‌హర్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటిచేసి పరాజయం పాలయ్యారు. స్వాతంత్ర్యం సాధించేందుకు హిందూ సోదరులతో కలసికట్టుగా ఆంగ్లేయుల మీద పోరాడాలని చివరివరకు అయన భావించారు. భారత విభజన మనస్కరించకున్నా సంఖ్యాపరంగా తక్కువగా ఉన్న ముస్లింలకు ప్రజాస్వామిక ఎన్నికల్లో సరైన న్యాయం జరగదని భావిస్తూ 'పాకిస్తాన్' ఏర్పాటుకు ఆయన మద్దతు తెలిపారు. అర్‌హర్ పార్టీలో ఏర్పడిన చీలికల కారణంగా 1946 అర్‌హర్ పార్టీ వీడి 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్'లో చేరారు. ప్రజాజీవితాలతో ముడివేసుకుని సాగిన మౌలానా మజహర్ అలీ అజహర్ 1974 నవంబర్ నాల్గున లాహోర్‌లో కన్నుమూశారు.◆



MOULANA MAZAHAR ALI AZHAR (1895-1974)


Moulana Mazhar Ali Azhar, who focused more on leading people in the direction of agitations than on making appeals stating that British government would not take heed of requests, was born on 13 April, 1895 in Baramullah near Batala in Gurudaspur district in Punjab. His father was Abdullah. Azhar obtained his degree in 1915 and completed Law in 1917. He started practice in Lahore. He joined National movement in 1919 through Khilafath and Non-cooperation movements against British government. He was jailed for one and a half year as a result of his active participation in the Non-cooperation movement. Since then he had been an active member in Indian National Congress and was in the forefront of all its agitational programmes. He was elected to Punjab legislative council in 1924 and was its member till 1926. While speaking in the Muslim League session of 1928, he gave a call to Muslims and Hindus to stop blaming each other and to work together to enlighten the people by exposing the anti-people's policies of the British. He stood by *All Indian Majlis-e-Ahrar-e-Islam* which was formed in 1929 as a result of fissures in Indian National Congress. He created sensation by organizing a march of one thousand Ahrar activists form Sialkot to Kashmir in 1930 demanding solution to the problems of Kashmir people. As a general secretary of the Indian National Congress, he strove hard to spread civil disobedience movement of 1931, for which he was jailed for six years. He was elected to Punjab Legislative Council for another term from 1934 to 1937. He worked hard for the harmony and unity between Hindus and Sikhs, when a controversy arose about Shahidganj Gurdwara in Punjab in 1935. He was elected to the Punjab Legislative Assembly in 1937 on the ticket of Ahrar party and he served the people till 1945. Azhar expressed his unwillingness to the partition resolution of Muslim League. Mohammad Ali Jinnah's politics and policies are anathema to Azhar and Jinnah's title *Qaid-e-Azam* was not palatable to him. In 1946 he contested elections on the ticket of Ahrar party and suffered defeat. He strongly believed that Muslims should work shoulder to shoulder with Hindu brethren to achieve Independence to India. Though he was not willing to partition of India, he extended his support to the formation of Pakistan, feeling that Muslims, numerically a minority, would not get proper justice in a parliamentary democracy. As a result of fissures in Ahrar party, he left it in 1946 and joined All India Forward Bloc. Moulana Mazhar Ali Azhar's life, which was inseparably intertwined with the public life, ended when he breathed his last on 11 November, 1974 in Lahore.◆



MOHAMMAD GHOUSE BAIG


(1885-1976)

Source : Swathntrodymam Desanayakulu (Telugu), VL Sundararao, Tirupathi, 1989.



మొహమ్మద్ గౌస్ బేగ్ (1885-1976)

జాతీయోద్యమంలో భాగంగా ఆంధ్రరాష్ట్రంలో సాగిన చరిత్రాత్మక 'చీరాల-పేరాల' పోరాటంలో క్రియాశీలక పాత్రను పోషించిన మొహమ్మద్ గౌస్ బేగ్ ప్రకాశం జిల్లా చీరాల మండలం గంటాయ పాలెంలో 1885 సెప్టెంబరు 12న సంపన్నుల కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లి ఫాతిమా తండ్రి హాజీ మొహియుద్దీన్ బేగ్. తండ్రి ప్రముఖ వ్యాపారస్థులు. 1907లో విద్యార్థిగానే వందేమాతరం ఉద్యమ రోజుల్లో ఆయన జాతీయోద్యమంలో ప్రవేశించారు. బాపట్లకు చెందిన బేగ్ 'చీరాల-పేరాల ఉద్యమం' నిర్మాత దుగ్గిరాల గోపాలకృష్ణయ్యకు సన్నిహితులయ్యారు. ఆయన దుగ్గిరాలతో కలసి 1920లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజయ్యారు. ఆంగ్ల ప్రభుత్వం చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘం ఏర్పాటు చేసింది. ఆ తరువాత ప్రజల మీద మోపిన అధిక పన్నులను వ్యతిరేకిస్తూ ఆరంభమైన 'పన్నుల నిరాకరణ ఉద్యమం'లో మొహమ్మద్ గౌస్ బేగ్ చురుగ్గా పాల్గొన్నారు. ఆ ఉద్యమం సందర్భంగా ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులలో ఆర్థికంగా ఇక్కట్లు పడుతున్న ప్రజలను ఆయన ఆర్థికంగా ఆదుకున్నారు. దుగ్గిరాల స్థాపించిన 'రామదండు' స్వచ్ఛంద సేవకుల దళానికి ఆయన నాయకత్వం వహించి ఉద్యమబాటన సాగారు. మహాత్ముని మార్గదర్శకత్వంలో సాగిన ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నందున పలుమార్లు ఆరెస్టులు,జైలుశిక్షలు అనుభవించారు. 1930-32 ప్రాంతంలో ఉప్పు సత్యాగ్రహంలో విజృంభించిన యువతకు ఆయన ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. శాసనోల్లంఘన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నందుకు జైలుశిక్ష అనుభవించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్తిపాస్తులు జప్తుకు గురయ్యాయి. మొహమ్మద్ గౌస్ దంపతులు ఉద్యమంలో ఎదురైన ప్రతి కష్టాన్ని-నష్టాన్ని చిరునవ్వుతో ఎదుర్కొన్నారు. ఆ దంపతులు చివరివరకు ఖద్దరు ధరించడం మాత్రమే కాకుండా మహాత్ముని మార్గంలో ఖాదీ ఉద్యమానికి చేయూత ఇచ్చారు. మంచి వక్తగా ఖ్యాతిగడించిన ఆయన గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ సభలు, సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యి ఉత్తేజపూరిత ప్రసంగాలతో ప్రజలను భారత జాతీయోద్యమం దిశగా నడిపించడంలో విశేష కృషి సల్పారు. ఆయన ప్రసంగాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రత్యక్ష కార్యాచరణకు కూడా సుప్రసిద్ధులయ్యారు. ఆయన అరెస్టులకు, జైలుశిక్షలకు ఏమాత్రం వెరవలేదు. ముస్లింలీగ్ వేర్పాటువాదం ప్రమాదకరమని హెచ్చరికలు చేస్తూ విభజన ప్రతిపాదనలను తొలుత నుండి ఆయన వ్యతిరేకించారు. 1947 తరువాత పురపాలక సంఘంలో ప్రజాప్రతినిధిగా కొంతకాలం ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత మత దురహంకారాన్ని నిరసిస్తూ, విభిన్న మతస్తుల మధ్య సద్భావన, సదవగాహన కలిగించడం ద్వారా ప్రజల మధ్య మతాలకు అతీతంగా స్నేహభావాలను మరింతగా పటిష్ట పర్చేందుకు ఆయన శ్రమించారు. ఆ లక్ష్యసాధన దిశగా చివరివరకు కృషిచేసిన మొహమ్మద్ గౌస్ బేగ్ 1976 సెప్టెంబరు 19న తనువు చాలించారు.◆



MOHAMMAD GHOUSE BAIG (1885-1976)

Mohammad Ghouse Baig, who played an active role in 'Chirala-Perala' struggle, which went on as a part of Indian National Movement in Andhra pradesh, was born on 12 September, 1885 in Gantayapalem village, Chirala mandal in Prakasam district of Andhrapradesh, in a wealthy family. His father was Haji Mohiuddin Baig and mother Fatima. He entered into the Freedom Movement in 1907, when he was a student. Baig attended the All India Congress Session in 1920 at Calcutta along with Duggirala Gopalakrishniah, who was the leader of the famous Chirala-Perala Movement of AP. The British government merged Chirala and Perala villages into a municipality and imposed heavy taxes on the people, which led to the revolt by the people. Baig, who opposed the heavy taxes levied, participated in the Tax non payment movement and financially helped the suffering people. He also took part in Khilafat and Non Cooperation movement, for which he was imprisoned. He led the 'Ramadandu' force, formed by Duggirala Gopla Krishnaiah. Mohammad Ghouse Baig even led the youth, who participated in the Salt Satyagraha in 1930-32. He was arrested for participating in the Civil disobedience movement. His properties were seized by the British government. Mohammad Ghouse and his wife faced several woes for their active role in the Indian National Movement, but they never lost confidence. They wore Khadi till their end, and helped the Khadi movement to spread into villages under the leadership of Mahatma Gandhi. Mohammad Ghouse Baig being a good orator, inspired the people with his patriotic speeches in the meetings held in Guntur and Prakasam districts of AP. He actively participated in the movements without fear of arrest and harassment by the British. He strongly opposed the divisive theory of the All India Muslim League. He warned about the dangers of the divisive theory of the League. He worked for the harmony between Hindus and Muslims. He was elected as a Municipal Councillor in 1947 for a brief period. Later, he dedicated himself for the programmes meant to improve the communal harmony. Mohammad Ghouse Baig, who was a dedicated leader and worked for the Hindu-Muslim unity and freedom of the people, passed away on 19 September, 1976.◆



KHAZI NAZRUL ISLAM
(1899-1976)

http://www.bengaliwiki.com/page/Kazi+Nazrul+Islam



ఖాజి నజ్రుల్ ఇస్లాం (1899-1976)

అక్షరాగ్నులతో పరాయి పాలకుల మీద విరుచుకపడ్డ ఖాజి నజ్రుల్ ఇస్లాం పశ్చిమబెంగాల్ బర్ద్వాన్ జిల్లా చురిలియాలో 1899 మే 25న జన్మించారు. తండ్రి ఖాజి ఫకీర్ సాహెబ్, తల్లి జాహెదా ఖాతూన్. చిన్నవయస్సులో తండ్రిని కోల్పోవడంతో కుటుంబం కోసం పలు ప్రాంతాలలో చాకిరి చేస్తూ అతికష్టం మీద ఆయన చదువు సాగించారు. చిన్ననాటనే నాటక సమాజంలో చేరి, జానపద సాహిత్యం పట్ల మక్కువ పెంచుకున్న ఆయన నాటక సమాజం కోసం పాటలు, నాటికలు, కవితలు సృజియిస్తూ తన కవితాప్రస్థానాన్ని ఆరంభించారు. భారతీయుల మీద పెత్తనం చలాయిస్తున్న పరాయి పాలకులను తరిమి కొట్టేందుకు పనికొస్తుందన్న ఆలోచనతో 1917లో మిలటరీలో చేరిన ఆయన 1919లో తిరిగి స్వస్థలం చేరుకున్నప్పటి నుండి కవిగా సాహిత్య సృజనలో స్థిరపడ్డారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి జాతీయోద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, తనకు నచ్చని పోకడలను విమర్శించడంలో ఏమాత్రం వెనుకాడలేదు. ఆంగ్ల పాలకులను తరిమికొట్టేందుకు యువతను ప్రేరేపిస్తూ సాహిత్యం సృష్టిస్తున్నందున 'తిరుగుబాటు కవి'గా ఆయన ముద్రపడ్డారు. ఆంగ్ల ప్రభుత్వ దుష్ట చర్యలను తూర్పారాపడుతూ పలు పత్రికల్లో రాయడం, కవితా సంపుటాలు వెలువరించడంతో బ్రిటిష్ ప్రభుత్వం ఆయన మీద కన్నెర్ర చేసింది. ఆ కారణంగా జైలుపాలైన ఆయన ఖైదీల స్థితిగతులను మెరుగుపర్చడానికి 40 రోజుల పాటు నిరాహారదీక్ష పూనారు. జైలు నుండి విడుదలయ్యాక 'సంపూర్ణ స్వరాజ్యం' లక్ష్యంగా 1925లో 'శ్రామిక ప్రజా స్వరాజ్య దళ్' ఏర్పాటు చేసి, దళ్ లక్ష్యాల ప్రచారం కోసం Langal (నాగలి) ఆను పత్రిక వెలువరించారు. ఈ క్రమంలో కమ్యూనిస్టు నాయకులు ముజఫర్ అహ్మద్‌తో పరిచయం కావడం, రష్యా విప్లవం పరిణామాల ప్రభావంతో స్వరాజ్య సాధనతోపాటుగా, సామ్యవాద వ్యవస్థ పట్ల కూడా నజ్రుల్ ఇస్లాం ఆకర్షితులయ్యారు. ఈ వైఖరి ఆంగ్ల ప్రభువులకు మరింత కంటగింపు కావడంతో పలుమార్లు జైలుపాలయ్యారు. నజ్రుల్ ఇస్లాం కవిత్వం, వెలువరించిన పత్రికలు నిషేధానికి గురయ్యాయి. ఆంగ్ల పాలకులు, భూస్వాములు, సామ్రాజ్యవాదుల లక్ష్యాలు-చర్యలను విమర్శిస్తూ అద్భుత కవిత్వం సృజియిస్తూ 'మహాకవి' గా ఆయన ప్రజల మనస్సులను అమితంగా చూరగొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న లక్ష్యసాధన నుండి ఏమాత్రం మార్గం మళ్ళని ఆయన 1942లో అనారోగ్యానికి గురయ్యారు. మంచి వక్త మాత్రమే కాకుండా మంచి గాయకుడు, సంగీతకారుడుగా ఖ్యాతిగాంచిన ఆయన గొంతు పూర్తిగా మూగబోవడంతో మూడు దశాబ్దాల పాటు 'మౌనముని'గా గడిపారు. స్వతంత్ర భారతదేశంలో అటు బంగ్లాదేశ్ ఇటు భారత దేశంలోని సాహిత్య-కళా సంస్థలు అవార్డులు-పురస్కారాలు, ప్రముఖ విశ్వవిద్యాలయాలు డాక్టరేట్లు అందించి ఆయనను గౌరవించాయి. 1960లో భారత ప్రభుత్వం నుండి 'పద్మభూషణ్' పురస్కారం పొందిన ఖాజి నజ్రుల్ ఇస్లాం చివరిక్షణం వరకు అధర్మం-అన్యాయం మీద అక్షర పోరాటం సాగిస్తూ 1976 ఆగస్టు 29న ఢాకాలో అంతిమశ్వాస విడిచారు.◆



KHAZI NAZRUL ISLAM (1899-1976)

Khazi Nazrul Islam, who used his pen as a weapon in the fight against foreign rulers, was born on 25 May, 1899 in Churilia village, Burdwan district in West Bengal. His father was Khazi Fakir Saheb and mother Zaheda Khatoon. He lost his father in his childhood. Thus he had to work in several places to feed his family. He worked with a theatre group and wrote lyrics and plays for it. He joined military in 1917 to get training in the use of arms, with the object that it would be useful for him to send the foreign rulers away. But when he returned to his native place in 1919, he settled down in literary work. He took membership in the Indian National Congress and participated actively in the programmes during the National Movement. He never hesitated to criticise the wrongs, which his conscience did not accept. He created revolutionary literature inspiring the youth to join in the National Movement to overthrow the British rulers. As a result, he was branded as a 'Rebel Poet'. He made sharp criticism in his writings against the misrule of the British. The British government, irked by his writings, sent him to jail. Even in jail, he revolted against the authorities. He launched hunger strike and continued it for 40 days in the prison demanding the improvement in the conditions of the inmates. After his release from the prison, Islam started 'Shramika Praja Swarajya Dal' in 1925 to achieve total self rule. He launched a magazine *'Langal'* to promote the ideology of the Dal. Meanwhile, he met the communist leader Muzaffar Ahmed and was influenced by the developments of the Russian Revolution. This caused ire among the British rulers. They sent him to jail several times and imposed ban on his magazines and his poetry. But, Nazrul Islam never stopped writing. Despite illness and poverty, he continued writings criticizing the British rulers, landlords and imperialists. He was not only an orator, but also a gifted singer. Islam fell ill in 1942 and lost his voice completely. He spent about three decades in mere silence. After Inde-pendence, Nazrul Islam was honoured by the Governments of India and Bangladesh with several awards and honorary doctorates. Khazi Nazrul Islam was honoured by the Government of India with the 'Padmabhushan' in 1960. He breathed his last on 29 August, 1976 in Dhaka.◆



DR. FAKHRUDDIN ALI AHMED

(1905-1977)

Source : khabarexpress.com



డాక్టర్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (1905-1977)

బ్రిటిష్ వాణిజ్యవర్గాల ఆగ్రహాన్ని ఏమాత్రం లెక్కచేయని శ్రామిక జనం పక్షపాతి డాక్టర్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1905 మే 13న ఢిల్లీలో జన్మించారు. ఆయన తండ్రి బ్రిటిష్ సైన్యంలో కల్నల్ బాధ్యతలు నిర్వహిస్తున్న జల్‌నూర్ అలీ. బ్రిటిష్-భారతీయ సైనిక అధికారుల మధ్య ఆంగ్లేయ అధికారులు చూపుతున్న వివక్షను తీవ్రంగా వ్యతిరేకించిన ఆత్మాభిమాని ఆయన. అలీ అహ్మద్ పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పొందాక 1923లో ఇంగ్లాండ్‌లో న్యాయశాస్త్రం అభ్యసించారు. ఆయనకు లండన్‌లో జవహర్‌లాల్ నెహ్రూతో మంచి స్నేహం ఏర్పడింది. ఇండియా తిరిగి వచ్చాక 1928లో న్యాయవాదిగా లాహోర్‌లో ప్రాక్టీస్ ఆరంభించారు. 1931లో అలీ అహ్మద్ భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి జాతీయోద్యమంలో ప్రవేశించారు. ప్రస్తుత అస్సాం రాష్ట్ర రాజధాని గౌహతిలో తమ కుటుంబానికి గల వందలాది ఎకరాల భూమి నిర్వహణా వ్యవహారాలను చూసేందుకు లాహోర్ నుండి అస్సాం వెళ్ళిన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ అస్సాం శాఖలో ప్రధాన బాధ్యతలను చేపట్టారు. ముస్లింలీగ్ నేతలు పలు పలు మార్లు ఆహ్వానాలు పంపినా తిరస్కరించిన అహ్మద్ అలీ కాంగ్రెస్ ప్రతినిధిగా 1935లో ముస్లింలీగ్ అభ్యర్థిని పరాజితుడ్ని చేసి అస్సాం అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ సందర్భంగా రెవిన్యూ-శ్రామిక మంత్రిత్వ శాఖను చేపట్టి ఆంగ్లేయ వాణిజ్యవర్గాలు ఆగ్రహిస్తున్నా వెరవక 'అస్సాం అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ బిల్లు', తేయాకు తోటల్లో, ఇతర సంస్థల్లోని శ్రమజీవులకు అనుకూలంగా బిల్లులను తెచ్చారు. 1940నాటి వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆంగ్లేయ ప్రభుత్వం ఆగ్రహానికి గురై జైలుపాలయ్యారు. ఆ తరువాత 'క్విట్ ఇండియా' ఉద్యమంలో చురుకైన పాత్రను నిర్వహించారు. ఆ కారణంగా 1945 ఏప్రిల్ వరకు కారాగారశిక్షను అనుభవించారు. 1945లో ఆయన బేగం ఆబెదాను వివాహమాడారు. స్వాతంత్ర్య సాధనకు హిందూ-ముస్లింల ఐక్యత అత్యంత ప్రధానమని ప్రకటించిన ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ముస్లింలీగ్ వేర్పాటువాదాన్ని వ్యతిరేకించారు. స్వాతంత్ర్యం లభించాక అస్సాం అసెంబ్లీకి, రాజ్యసభకు పలుమార్లు ఎన్నికైన ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. 1966లో నెహ్రూ ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రివర్గంలో చేరిన అలీ ఆహమ్మద్ 1971లో పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారు. 1969లో కాంగ్రెస్‌లో చీలిక వచ్చినప్పుడు ఆయన ఇందిరాగాంధీ పక్షం వహించారు. 1974లో భారత రాష్ట్రపతిగా డాక్టర్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఎన్నికయ్యారు. భారత ఐదవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తూ, క్రీడలు-సాంస్కృతిక-కళా రంగాల పట్ల వ్యక్తిగతంగా ఆసక్తిగల అలీ ఆహమ్మద్ ఆయా రంగాల అభివృద్ధికి ఎంతగానో చేయూతనిచ్చారు. 1975 నాటి 'అత్యవసర పరిస్థితి' ప్రకటన సందర్భంగా ఆయన వ్యవహార సరళి పలు విమర్శలకు గురైనప్పటికి శుద్ధమైన వ్యక్తిత్వం, నిజాయితీ, లౌకిక వ్యవస్థపట్ల ప్రగాఢ విశ్వాసం, కార్యదక్షతల విషయంలో విమర్శలకు అతీతంగా నిలచిన డాక్టర్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1977 ఫిబ్రవరి 11న రాష్ట్రపతి భవన్‌లో తుదిశ్వాస విడిచారు.◆



DR. FAKHRUDDIN ALI AHMED (1905-1977)

Dr. Fakhruddin Ali Ahmed, who was prepared to face the warth of the British trading community to defend the rights of labourers, was born in Delhi on 13 May, 1905. His father was Colonel Jalnoor Ali, who opposed the discrimination shown by the British officials against the Indian officials in the Army. Ali Ahmed was graduated from Punjab University and studied law in England where he met Jawaharlal Nehru. He started his practice in 1923 as an advocate at Lahore and took membership in the Indian National Congress in 1931 to enter into the National Movement. He went to Gowhati, the present Capital of Assam, to look after his family estate. In Gowhathi he took up the key responsibilities of Assam branch of the Indian National Congress. He rejected the invitations by the Muslim League leaders and continued in the Congress only. He defeated the Muslim League candidate in 1935 elections and got elected to the Assam Assembly and became Minister for Revenue and Labour Welfare. During his tenure, he brought several pro-labour bills like Agricultural Income Tax Bill etc., defying the ire of the British traders. He participated in the individual Satyagraha in 1940, for which he was jailed by the British. Later, he was once again imprisoned for his role in the Quit India Movement and was in Jail till April, 1945. Dr Fhakruddin Ali Ahamed got married to Begum Abeda in 1945. He declared that the unity among the Hindus and Muslims is essential to achieve independence and strongly opposed the divisive politics of the Muslim League. He got elected to the Assam Assembly and Rajyasabha several times after independence and held different ministries in Govt. of India. He joined the Central Cabinet on the invitation of the Pandit Nehru. When Indian National Congress was split in 1969, he supported Indira Gandhi. He was elected to the Parliament in 1971. In the later political developments, Dr Ali was elected as the President of India in 1974. As the fifth President of India, he helped the development of Sports and Cultural activities, since he was personally interested in those fields. Though he was criticized for the declaration of Emergency in 1975, he was respected for his honesty, integrity and secular ideology. Dr. Fakhruddin Ali Ahamed took his last breath on 11 February, 1977 at Rashtrapati Bhavan, New Delhi.◆



MOULANA ABDUL HAMEED KHAN BHASHNI


(1880-1976)

Source : https://www.youtube.com/watch?v=PSjA5nsSyoE




మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాష్ని (1880-1976)

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడంతోపాటు సామ్యవాద వ్యవస్థ నిర్మాణం లక్ష్యంగా చరమాంకం వరకు శ్రమించిన యోధులు మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాష్ని బంగ్లాదేశ్‌లోని సిరాజ్‌గంజ్ జిల్లా, ధన్‌గరా గ్రామంలో 1880 డిసెంబర్ 12న జన్మించారు. ఆయన తండ్రి హజి షరాఫత్ అలీ ఖాన్. ప్రాథమిక విద్య స్వగ్రామంలో పూర్తిచేశారు. 1907లో విద్యాభ్యాసాన్ని పునఃప్రారంభించి 1909 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దేవ్‌బంద్‌లోని దారుల్ ఉలూంలో ఆధ్యాత్మిక విద్యను పూర్తి చేశారు. ఆ సమయంలో ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు మౌలానా మహమ్మదుల్ హసన్ తదితరుల పరిచయంలో బ్రిటిష్ పాలకులకు పట్ల వ్యతిరేకతను పెంచుకున్నారు. 1909లో కాగ్‌మారీలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందించడం ఆరంభించిన ఆయన 1913 వరకు సాయుధపోరాట యోధులకు సహకరించారు. 1917లో 'దేశబంధు' చిత్తరంజన్ దాస్ సాన్నిహిత్యంలో 'నేషనల్ పార్టీ'లో చేరిన మౌలానా హమీద్ తన క్రియాశీలక రాజకీయాలకు నాంది పలికారు. ఆ తరువాత మౌలానా ముహమ్మద్ అలీ వలన స్ఫూర్తి పొందిన ఆయన 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్' సభ్యత్వం చేపట్టి బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నారు. ఆ కారణంగా 1920లో తొలిసారిగా జైలుశిక్షకు గురయ్యారు. జైలు నుండి విడుదలకాగానే 'ఖిలాఫత్-సహాయనిరాకరణ' ఉద్యమంలో ప్రవేశించి మళ్ళీ నిర్బంధానికి గురయ్యారు. సామ్యవాద వ్యవస్థపట్ల ఆకర్షితులైన మౌలానా స్వాతంత్ర్యం సాధనతోపాటుగా సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుకు కృషి ఆరంభించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా నిరసిస్తూ మౌలానా తన కార్యకలాపాలను కొనసాగించారు. 1930లో అల్ ఇండియా ముస్లిం లీగ్ సభ్యత్వం స్వీకరించిన మౌలానా 1937లో అస్సాంలోని దుబ్రి నియోజకవర్గం నుండి అస్సాం శాసన సభకు తొలిసారిగా ఎన్నికయ్యారు. ఇస్లాం మౌలిక సూత్రాల నేపథ్యంలో సామ్యవాదానికి తనదైన భాష్యం చెబుతూ రావడంలో ఆయన ప్రబోధం 'ఇస్లామిక్ సోషలిజం'గా నామకరణమయ్యింది. ప్రకృతి ప్రసాదించిన ఒనరులన్నీ సర్వజనుల ఉమ్మడి ఆస్తిగా పరిగణించాలని ఆయన ప్రకటించారు. 1944 తరువాత నుండి పాకిస్థాన్ జాతీయోద్యమంతో అనుబంధం పెంచుకున్నారు. సర్వదా కార్మికుల, కర్షకుల పక్షంగా పోరుబాట నడుస్తూ, సామ్యవాద భావజాలం భూమికగా తన ఆలోచనలు-ఆచరణ సాగించడంతో ఆయనను 'లాల్ మౌలానా' గా ప్రజలు పిలువసాగారు. మౌలానా హమీద్ ఖాన్ 'ఇత్తెఫాఖ్' (Iteefaq), 'హఖ్ కథా' (Haq Katha) అను బెంగాలి వారపత్రికలను ప్రారంభించి ప్రజల పక్షంగా నిర్వహించారు. భారత విభజన తరువాత పాకిస్థాన్, ఆ తరువాత బంగ్లాదేశ్ పౌరుడిగా నిలచిన మౌలానా భాష్ని పాకిస్థాన్ రాజకీయ-భౌగోళిక-చారిత్రిక స్వరూప-స్వభావాలను తీవ్రంగా ప్రభావితం చేసిన పలు రాజకీయ పక్షాల స్థాపనలో, ప్రజాస్వామ్య ఉద్యమాల నిర్వహణ-వ్యాప్తిలో ప్రధాన పాత్ర నిర్వహించారు. చివరి వరకు అధికార పదవులకు దూరంగా నిలచిన మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాష్ని 1976 నవంబర్ 17న ఢాకాలో కన్నుమూశారు.◆



MOULANA ABDUL HAMEED KHAN BHASHNI (1880-1976)

Moulana Abdul Hameed Khan Bhashni, who strove hard in freedom movement and in the movement for a socialist society till his last stage in life, was born on 12 December, 1880 in Dhongra, a village in Sirajgunj district in Bangladesh. His father was Sharafath Ali Khan. He discontinued his education after completing primary education. In 1907, he restarted it and completed his religious education in 1909 in Darul Uloom in Deoband Uttara Pradesh. During that period, his association with famous freedom fighters like Moulana Mohammdul Hasan made him to understand the ills of British imperialism. Ever since he started working as teacher in a school at Kagmaari in 1909, he extended his cooperation to armed revolutionaries till 1913. In 1917, he moved closely with Desabandhu Chittaranjan Das and took a plunge into active politics by joining 'National Party". Later, he was inspired by Moulana Mohammed Ali and took membership in Indian National Congress. He started participating in the anti British activities. As a result, he was imprisoned in 1920. Soon after his release from the jail, he joined in Khilafath and Non cooperation movement and was jailed again. Moulana started working for Independence and Socialism since he was attracted towards Socialist ideology. He continued his activities condemning severely the British Imperialism. In 1930 Moulana took membership in All India Muslim League and was elected for the first time to Assam Assembly from Dubri constituency. He used to explain socialism in the back drop of the basic tenets of Islam during his discourses. Thus his teachings gained the name of 'Islamic Socialism'. He declared that all the natural resources are the common property of all the people. He always fought on behalf of toiling people with his thought and practice based on socialist ideology. People started calling him 'Red Moulana'. He started two Bengali weeklies '*Ittefaq*' and '*Haq Katha*' to serve the interests of the people. He played pivotal role in founding political parties and organizing democratic movements which profoundly influenced the Political and Geographical history of Pakistan. Moulana Abdul Hameed Khan Bhashni was always averse to power and position and was on the side of the people till he breathed his last on 17 November, 1976 in Dhaka.◆



SHOUKATH USMANI
(1901-1978)

Source : India's struggle for Freedom -An Album, Govt. of West Bengal, 1987.



షౌకత్ ఉస్మాని (1901-1978)

మాతృభూమి నుండి సామ్రాజ్యవాద దోపిడి శక్తులను తరిమివేయడం మాత్రమే కాకుండా సామ్యవాద వ్యవస్థ ఏర్పాటు కోసం ఉద్యమించిన షౌకత్ ఉస్మాని 1901 డిసెంబర్ 21న రాజస్థాన్ రాష్ట్రం బీకనీర్‌లోని ఒక కళాకారుల కుటుంబంలో జన్మించారు. ఆయన అసలు పేరు మౌలా బక్ష్ ఉస్తా (Maulla Bux Usta) కాగా విప్లవకారుడిగా పలు పేర్లతో వ్యవహరించిన ఆయన చివరకు 'షౌకత్ ఉస్మాని'గా స్థిరపడ్డారు. చిన్ననాటనే ప్రముఖ జాతీయోద్యమ నాయకులు సంపూర్ణానంద గురుత్వం లభించటం వలన షౌకత్ ఉస్మాని చిన్నవయస్సులోనే జాతీయ భావనలను సంతరించుకున్నారు. ఖిలాఫత్ ఉద్యమంతో జాతీయోద్యమంలో నేరుగా ప్రవేశించిన షౌకత్ ఉస్మాని 1920 జూన్ మాసంలో మౌల్వీ అబ్దుల్ బారి పిలుపు మేరకు భారతదేశం వెలుపల నుండి బ్రిటిషర్ల మీద యుద్ధం ప్రకటించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం మేరకు లక్ష్యసాధన కోరకు స్వదేశం వదలి వెళ్ళిన యువకుల్లో షౌకత్ ఉస్మాని చేరారు. ఆ విధంగా సాహసోపేత చారిత్రక 'హిజ్రత్'కు పూనుకున్న షౌకత్ ఉస్మాని తీవ్ర ప్రతికూల పరిస్థితులలో రష్యా చేరుకున్నారు. ఆయన కమ్యూనిజం పట్ల ఆకర్షితులు కావడం, అధ్యయనం చేయడం మాత్రమే కాకుండా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ఒకరయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వం మీద కత్తికట్టేందుకు, కమ్యూనిస్టు ఉద్యమాన్ని మాతృదేశంలో నిర్మించేందుకు బ్రిటిష్ గూఢచారి దళాల కన్నుగప్పి రష్యా నుండి చాకచక్యంగా ఆయన స్వదేశం చేరుకున్నారు. కమ్యూనిస్టుల మీద కన్నేసిన బ్రిటిష్ రహస్య పోలీసుల దళం 1923 మే 11న షౌకత్ ఉస్మాని కన్నేసి అనుసరించి అరెస్టు చేయడంతో చరిత్రాత్మక పెషావర్ కుట్ర కేసులో ఆయన నిందితులయ్యారు. ఈ కేసులో ఆయనకు 16 సంవత్సరాల జైలుశిక్ష విధించారు. ఆ కారణంగా ఆయన సంవత్సరాల తరబడి దుర్భర జైలు జీవితాన్ని చవిచూశారు. విడుదల తరువాత జాతీయోద్యమంలో పాల్గొంటూనే భారత దేశంలో సామ్యవాద భావజాలాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు 1925 డిసెంబర్‌లో స్వదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన వారిలో ఒకరయ్యారు. ఆ క్రమంలో జాతీయ కాంగ్రెస్‌కు దూరమైనప్పటికి బ్రిటిష్ వలసపాలకులకు వ్యతిరేకంగా సాగుతున్న జాతీయోద్యమానికి ఆయన సహకరించారు. రచయితగా, కమ్యూనిస్టుగా, జాతీయోద్యమకారుడిగా షౌకత్ ఉస్మాని తనదైన తీరులో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమించారు. స్వాతంత్ర్యం లభించాక షౌకత్ ఉస్మాని ప్రస్తుతం పాకిస్తాన్‌లో భాగమైన కరాచి పట్టణానికి వెళ్ళిపోయారు. కరాచిలో కూడా కార్మిక జనసముదాయాల పక్షం వహించి కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారు. అక్కడ కొంతకాలం గడిపాక పలు దేశాలు పర్యటిస్తూ జర్నలిస్టుగా అంతర్జాతీయ వ్యవహారాల మీద సైద్ధాంతిక వ్యాసాలను రాస్తూ కమ్యూనిస్టు మేధావిగా ఆయన బహుళ ప్రాచుర్యం పొందారు. చివరికంటా బ్రిటిష్ వలసపాలకుల పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ, విముక్తిపోరాట యోధుడుగా, శ్రామికజన పక్షపాతిగా పోరాటాలు సాగించిన షౌకత్ ఉస్మాని 1978లో కన్నుమూశారు.◆



SHOUKATH USMANI (1901-1978)

Shoukath Usmani, who not only revolted against the British imperialist forces to drive them out of the country but also to establish a socialist state, was born on 21 December, 1901 in Bikaner, Rajasthan. His actual name was Maulla Bux Ustad. But, as a revolutionary, he was known to people by different names. Finally, he settled as Shoukath Usmani. He was the desciple of the nationalist leader Sampoornananda at a very young age and got attracted towards nationalist ideology. He entered into Nationalist Movement by giving entry into Khilafat Movement. Later, he left the country to declare war against the British from outside India in June, 1920, responding to the appeal by Moulvi Abdul Bari. He initiated the adventurous 'Hijrath' and reached Russia sailing on the troubled waters. He was attracted towards the ideology of Communism and became one of the founders of Communist Party in India. He returned to India without the knowledge of the British intelligence to fight against the British and to build Communist Movement in India. The British Secret Police arrested him on 11 May, 1923 and implicated him in the Peshawar Conspiracy case. He was sentenced to 16 years rigorous imprisionment in this case. While participating in the Indian National Movement, he took active part in establishing Communist Party of India in 1925 to spread the socialist ideology in India. Though he distanced himself from the Indian National Congress he helped the Indian National Movement which was continuing against the imperialist rulers. He continued his revolt against the British rulers as a writer and as an activist in the National Movement as a Communist. He migrated to Karachi after Independence. Even in Karachi, he led the Communist Movement by supporting the cause of the toiling people. After spending some time in Karachi, he travelled extensively in several countries as a journalist and wrote articles on international affairs. He gained much popularity as a world class communist intellectual. Shoukath Usmani, who organized several movements supporting the labour cause and opposed the rule of the British imperialists till his end, breathed his last in 1978.◆



ALLAMA SYED ABDUL KARIM GHANI
(1907-1978)

Source : http://malayaburmastar.tumblr.com/



అల్లామా సయ్యద్ అబ్దుల్ కరీం గని (1907-1978)

భారత జాతీయ ప్రభుత్వాధినేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రధాన సలహామండలిలో ఒకరుగా బాధ్యతలు నిర్వర్తించిన అల్లామా సయ్యద్ అబ్దుల్ కరీం గని 1907లో తమిళనాడు రాష్ట్రం శివగంగ జిల్లా సొడుగుడి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి ముహమ్మద్ ఇబ్రహీం బ్రతుకుదెరువు నిమిత్తం బర్మాలోని రంగూన్ చేరుకోగా కరీం గని విద్యాభ్యాసం రంగూన్‌లో సాగింది. చిన్ననాటి నుండి స్వతంత్ర భావాలను వ్యక్తంచేస్తూ కవి, రచయితగా మాత్రమే కాకుండా రంగూన్ నుండి వెలువడుతున్న వివిధ పత్రికల్లో బాధ్యతలు నిర్వహించిన ఆయన నిబద్ధతగల పాత్రికేయునిగా గుర్తింపు పొందారు. ఆంగ్లం, తమిళం, ఉర్దూ, అరబిక్, ఫార్సి, బర్మీస్ భాషలలో ప్రావీణ్యం సంపాదించి మంచి వక్తగా ఆయన ఆదరణ పొందారు. 1928లో జాతీయోద్యమ నాయకులు మౌలానా ముహమ్మద్ అలీ జౌహర్ పరిచయం కావడంతో భారత జాతీయోద్యమం దిశగా ఆయన ఆలోచనలు మళ్ళాయి. 1930లో 'ఉదయ సూరియన్' అను పత్రికను బర్మాలో ఆరంభించారు. ప్రజల సంక్షేమం-అభివృద్ధి కోసం ప్రధానంగా ముస్లిం యువత కోసం ఆమన పలు సంస్థలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆ క్రమంలో సయ్యద్ కరీం గని బర్మా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ సమయంలో అజాద్ హింద్ ఫౌజ్ అధినేత సుభాష్ చంద్రబోస్‌తో అల్లామా సయ్యద్ అబ్దుల్ కరీం గని మంచి పరిచయం ఏర్పడింది.ప్రజాప్రతినిధిగా, సంపాదకునిగా ఖ్యాతి గడించిన ఆమర శక్తిసామర్థ్యాలు, విద్వత్తు తెలుసుకున్న నేతాజీ, అబ్దుల్ కరీం గని తనతో కలసి పని చేయుటకు ఆయనను ఆహ్వానించారు. 1943 జూలైలో సుభాష్ చంద్ర బోస్ భారత జాతీయ సైన్యాన్ని పునర్‌వ్యవస్థీకరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక భారత జాతీయ ప్రభుత్వం స్వభావాన్ని, స్వరూపాన్ని, సైద్ధాంతికతను ప్రజలకు వివరించే బాధ్యతను ఆయనకు అప్పగించారు. భారత జాతీయ సైన్యంలోని యోధులను ఉత్తేజపర్చి 'ఛలో ఢిల్లీ' నినాదాన్ని సాకారం చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రిని రూపొందించడం లాంటి బాధ్యతలను కరీం గని చేపట్టారు. నేతాజీ ప్రధాన సలహాదారుల బృందంలో ఒకరుగా, మంత్రిత్వశాఖ కేటాయించని మంత్రిగా భారత జాతీయ ప్రభుత్వంలో కరీం గని బాధ్యతలను నిర్వహించారు. 1945 ఆగస్టులో ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జపాన్ పరాజయం కావడంతో భారత జాతీయ సైన్యం వెనుకడుగు వేయగా ఆయన మలయా వెళ్ళారు. ఆయనను బ్రిటిష్ ప్రభుత్వ సైన్యం మలయాలో అరెస్టు చేసింది. ఆ తరువాత నిర్బంధం నుండి విడుదలైన కరీం గని బర్మా, మలయా, ఇండియా, పాకిస్తాన్ లోని వివిధ భాషా పత్రికల సంపాదకవర్గం సభ్యునిగా పనిచేశారు. ప్రజల పక్షంగా ఉద్యమాలలో పాల్గొంటూ వచ్చిన ఆయన పలుమార్లు ప్రభుత్వాల ఆగ్రహానికి గురయ్యారు. పలు ప్రచురణ సంస్థలకు మార్గదర్శకం చేస్తూ, వివిధ భాషలలో ఆయన గ్రంథాలను రచించారు. పాకిస్తాన్ నుండి వెలువడుతున్న DAWN ఆంగ్ల దినపత్రిక సంపాదకవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తూ 1978లో అల్లామా సయ్యద్ అబ్దుల్ కరీం గని అంతిమశ్వాస విడిచారు.◆




ALLAMA SYED ABDUL KARIM GHANI (1907-1978)

Allama Syed Abdul Karim Ghani, who was one of the members in the Advisory Council of Netaji Subhash Chandra Bose, was born in 1907 in Sodugudi village of Siva Ganga district in Tamil Nadu, India. Since his father Mohammad Ibrahim migrated to Burma for livelihood, he had his primary education at Rangoon. As he had an independent thought process since his young age, he expressed his ideas as a poet and writer. He worked for various newspapers published from Rangoon and got recognition as a committed journalist. He met Moulana Mohammad Ali Jouhar, a leader of the Indian national movement in 1928. This led him to think about the national movement. He started his own newspaper *'Udaya Suryan'* in 1930 from Burma. He founded several voluntary organizations for the welfare of the people in general and for the development of the Muslim youth in particular. He got elected to the Burma Legislative Assembly. Meanwhile, he met Netaji Subhash Chandra Bose. As Netaji came to know about the achievements and abilities of Syed abdul Karim Ghani as an editor and a legislator, he invited him to work with him. Netaji revamped the Indian National Army and established the Indian National Government in July, 1943. During that period, Netaji assigned publicity responsibilities to Karim Ghani in order to realize the 'Chalo Delhi' slogan. Ghani, then became one of the members in the Advisory Council of Netaji and a minister without portfolio in the Indian National Government. But, when Japan was defeated in World War-II in August, 1945, Karim Ghani also went into exile to Malaya along with Netaji. Later on he was arrested in Malaya by the British government. After his release from detention, he started working as a journalist once again. He worked with several newspapers published from Burma, India, Pakistan and Malaya. While guiding several other publications, he also wrote a number of books in several languages. Since he was actively participating in the people's movements, he had to face the ire of the government. Lastly, he joined the 'Dawn' newspaper, published from Pakistan as a member of its editorial board. While working with the 'Dawn', Allama Syed Abdul Karim Ghani passed away in 1978.◆




MAJOR RAJAH HABIB-UR-REHMAN KHAN
(1913-1978)

Source : My Adventures with The INA, K.R.Patla, Lahore, 1946.




మేజర్ రాజా హబీబుర్రహమాన్ ఖాన్ (1913-1978)

ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత సుభాష్ చంద్ర బోస్ తుది సందేశాన్ని భారతీయులకు అందించిన యోధులు రాజా హబీబుర్రహమాన్ 1913లో ఆజాద్ కశ్మీర్‌లోని భింబర్ జిల్లా పంజేరిలోని సంపన్న, ఉన్నతాధికారుల కుటుంబాన జన్మించారు. తండ్రి రాజా మంజూర్ అహ్మద్ ఖాన్. ప్రాథమిక విద్యను స్వస్థలంలో, వివిధ పాఠశాలల్లో ఉన్నతవిద్య చేశారు. ఆ తర్వాత డెహరాడూన్‌లోని 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీ'లో సైనికాధికారిగా శిక్షణ పొంది 1933లో 'బ్రిటిష్ ఇండియా ఆర్మీ' అధికారిగా బాధ్యతలు చేపట్టారు. బ్రిటిష్ సైనికాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ 1941 ఫిబ్రవరిలో మలయా వెళ్ళారు. 1941 డిసెంబర్‌లో 'పెరల్ హార్బర్' మీద జపాన్ బాంబింగ్ చేయడంతో అమెరికా జపాన్ మీద యుద్ధాన్ని ప్రకటించింది. ఆ సమయానికి మలయా తదితర ప్రాంతాల మీద పట్టు సంపాదించిన జపాన్ సైన్యం అమెరికా మిత్రదళంలో భాగమైన బ్రిటిష్ సైన్యం మీద విరుచుకపడటంతో హబీబ్ సైనిక దళం మొత్తం 1941 ఫిబ్రవరి 15న జపాన్ సైన్యానికి బందీలయ్యారు. ఆ పరిస్థితులలో స్వదేశాన్ని వలస పాలకుల నుండి విముక్తి కల్గించాలన్న ఉన్నత లక్ష్యంతో కెప్టెన్ మోహన్ సింగ్ నేతృత్వంలో, జపాన్ సహకారంతో భారతీయ యుద్ధ ఖైదీలతో ఏర్పడిన 'భారత జాతీయ సైన్యం'లో ఫిబ్రవరి 17న హబీబ్ చేరారు. ఆ తరువాత జపాన్ అధికారులు, కెప్టెన్ మోహన్ సింగ్‌ల మధ్య ఏర్పడిన విభేదాల వలన రద్దు చేయబడిన 'భారత జాతీయ సైన్యం' కార్యకలాపాలను విప్లవ యోధులు రాష్ బిహారి బోస్ సూచన మేరకు హబీబ్ నిర్వహించారు. 1943లో జర్మనీ నుండి సుభాష్ చంద్ర బోస్ సింగపూర్ వచ్చారు. భారత జాతీయ సైన్యాన్ని పునర్నిర్మించి, 'చలో ఢిల్లీ' అంటూ బ్రిటిష్ ప్రభుత్వం మీద ఆయన యుద్ధం ప్రకటించాక 1944 అక్టోబర్ 15న సుభాష్‌ను హబీబ్ కలిశారు. 'నెహ్రూ బ్రిగేడ్' కమాండర్‌గా ప్రధాన బాధ్యతలు సుభాష్ ఆయనకు అప్పగించారు. హబీబ్ నేతృత్వంలో పలు విజయాలను సాధించిన 'నెహ్రూ బ్రిగేడ్' నేతాజి అభినందనలు అందుకుంది. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జర్మనీ-జపాన్‌ల సైన్యాల పరాజయంవలన, జపాన్ తోడ్పాటుతో పోరాడుతున్న 'భారత జాతీయ సైన్యం' కూడా వెనక్కు తగ్గాల్సివచ్చింది. శత్రువుకు పట్టుబడే ప్రమాదం నుండి తప్పించుకునేందుకు నేతాజి సాగించిన చివరి విమాన ప్రయాణంలో హబీబుర్రహమాన్ కూడా అయన వెంట సాగిన ఏకైక సహచరుడయ్యారు. ఆ విమాన ప్రమాదంలో కన్నుమూసిన నేతాజీ, ప్రమాదం నుండి బ్రతికి బయటపడిన హబీబ్ ద్వారా తన చివరి సందేశాన్ని భారతీయులకు అందించారు. అంగ్ల ప్రభుత్వం ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని యోధులందర్ని అరెస్టు చేసి 'కోర్టు మార్షల్' నిర్వహించి శిక్షలు విధించింది. రాజా హబీబుర్రహమాన్ కూడా శిక్షలకు గురయ్యారు. అయినప్పటికి ప్రజల నిరసనకు భయపడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. భారత విభజనానంతరం స్వస్థలం వెళ్ళిన హబీబ్ ఉన్నతసైన్యాధికారి హోదాలో పాకిస్థాన్ ప్రభుత్వానికి సేవలను అందించారు. చివరకు మేజర్ రాజా హబీబుర్రహమాన్ 1978 డిసెంబర్ 26న అంతిమశ్వాస విడిచారు.◆




MAJOR RAJAH HABIB-UR-REHMAN KHAN (1913-1978)

Major Rajah Habib-ur-Rehman Khan, who conveyed the last message of Netaji Subhas Chandra Bose to Indians, was born in 1913 in Panjeri village of Bhimbar district in Kashmir, in a wealthy family. His father was Rajah Munzoor Ahmed Khan. He had his primary education at his native place and secondary education in different high schools. Later, he joined the Prince of Wales Royal Indian Military College at Dehradun. After getting military training, he joined the British Indian Army in 1933 as an officer. He went to Malaya in February, 1941. During his stay in Malaya, Japan bombarded the Pearl Harbor in December, 1941, as a result of which, America declared war against Japan. By that time, Japan could seize several British areas like Malaya etc. British Army, which was an ally of America, was defeated by Japan. Thus, the troops under the leadership of Habib Khan were detained by Japan as war prisoners on 15 February, 1942. By that time, Captain Mohan Singh had formed the Indian National Army with Indian War Prisoners with the help of Japan. Habib joined Indian National Army on 17 February, 1942. But, the Indian National Army was disbanded because of the disputes between Captain Mohan Singh and Japan officials. Habib had taken the leadership of the Indian National Army by that time as per the advice of Rash Bihari Bose, a senior revolutionary leader of India. Later, Subhash Chandra Bose reached Singapore from Germany in 1943 and re-organized the Indian National Army and declared war against the British. He gave a slogan 'Chalo Delhi' which became a war cry. Habib met Bose on 15 October, 1944. Bose promoted him as the Commander of the 'Nehru Brigade' and gave him crucial responsibilities. Nehru Brigade was praised by Netaji for its victories. But, the Indian National Army which was supported by Japan had to retreat because of the defeat of Germany and Japan during the Second World War. Habib was the only aide who accompained Netaji Subhash Chandra Bose during his final retreat on a flight, which is believed to have crashed killing Netaji. Habib, who survived, reached India and announced the last message of Netaji to people. The British Government conducted Court Marshal against the wariors of the Azad Hind Fouz after the war. But, it did not implement any sentence against them fearing public out cry. Habib reached his native place after the division of the country and served as a senior army officer in the Pakistan Government in diffrent postions. Major Habib-ur-Rehman Khan breathed his last on 26 December, 1978.◆




ABDUL LATHEEF FHAROOQI
(1893-1982)

Source : Ali Imran, Grand Son of Abdul Latheef Fharooqi, Chennai, Tamilanadu, 2009.




అబ్దుల్ లతీఫ్ ఫరూఖి (1893-1982)

ప్రజలలో స్వేచ్ఛా-స్వాతంత్ర్య ఆకాంక్షను మరింతగా ప్రజ్వరిల్లచేయడం, బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలకు ప్రచారం కల్పించడం, జాతీయోద్యమ యోధులను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం కార్యాచరణగా ముందుకు సాగిన అబ్దుల్ లతీఫ్ ఫరూఖి 1893 మార్చి 15న తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నయ్‌లో నవాబుల కుటుంబంలో జన్మించారు. మద్రాస్ విశ్వవిద్యాలంలో విద్యాభ్యాసం సాగించిన ఆయన ఉర్దూ, తమిళం, ఆంగ్ల భాషలతోపాటుగా అరబిక్, పర్షియన్, హిందూస్థాని భాషలో ప్రత్యేక పాండిత్యం సంపాదించారు. ఆంగ్ల పాలకుల చర్యల పట్ల వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వచ్చిన ఆయన 1920 ప్రాంతంలో ఆరంభమైన ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమం ద్వారా తొలిసారిగా అబ్దుల్ లతీఫ్ జాతీయోద్యమంలో ప్రవేశించారు. మహాత్మాగాంధీ మార్గాన అహింసాయుత ఉద్యమంలో పాల్గొనడం ఆరంభించారు. జాతీయోద్యమం లో చురుగ్గా పాల్గొంటున్న ఆయన చర్యల పట్ల పలుమార్లు ఆంగ్ల ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ఆగ్రహాన్ని ఫరూఖి లెక్కచేయకపోవడంతో నవాబుల కుటుంబ సభ్యుడిగా ఆయనకు లభిస్తున్న వంశపారంపర్య 'పెన్షన్'ను ఆంగ్ల ప్రభుత్వం రద్దు చేసింది. ఆర్థిక ఇబ్బందులను ఎదర్కొంటూ కూడా జాతీయోద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టేందుకు ఆయన సిద్ధయయ్యారు, ఆంగ్ల ప్రభుత్వ అక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ఆయన 'ఆజాద్ హింద్' అను హిందూస్థాని దినపత్రికను ఆరంభించారు. ఆంగ్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలను విమర్శిస్తూ ఆయన ప్రకటిస్తున్న సమాచారం పట్ల ప్రభుత్వం కన్నెర్రచేసింది. ఆ కారణంగా అదనపు సెక్యూరిటీ సమర్పణను డిమాండ్ చేస్తూ, 'అజాద్ హింద్' పత్రిక మీద నిషేధం విధించి, పత్రిక కార్యాలయాన్ని అధికారులు జప్తు చేశారు. 1926లో మద్రాస్ సెంట్రల్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వరాజ్య పార్టీ అభ్యర్థిగా పాల్గొన్న అబ్దుల్ లతీఫ్ విజయం సాధించారు. జాతీయోద్యమకారునిగా ఆయన భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన ప్రతి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1940లో ముస్లింలీగ్ చేసిన విభజన తీర్మానాన్ని వ్యతిరేకించారు. హిందూ-ముస్లిం ఐక్యతకు విభజన ప్రమాదకరం కాగలదని ఆయన హెచ్చరించారు. ప్రతిష్టాత్మక మద్రాస్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యునిగా 1942 నుండి 1945 వరకు పనిచేసిన అబ్దుల్ లతీఫ్ మద్రాసు అసెంబ్లీలోని ఎగువసభలో ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు నిర్వహించారు. మద్రాసు నార్త్ సెంట్రల్ నుండి మద్రాస్ శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ మద్రాస్ వక్ఫ్‌బోర్డు సభ్యునిగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అవిశ్రాంతంగా అబ్దుల్ లతీఫ్ విశేష కృషి జరిపారు. జాతీయోద్యమకారునిగా, పత్రికాధిపతిగా, ప్రజా ప్రతినిధిగా బహు రంగాలలో బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించిన అబ్దుల్ లతీఫ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1972 ఆయనను ఘనంగా సత్కరించి గౌరవించింది. చివరి క్షణం వరకు ప్రజలతో ప్రత్యక్ష్యసంబంధాలను నెరపిన మౌలానా అబ్దుల్ లతీఫ్ ఫరూఖి 1982లో కన్నుమూశారు.◆




ABDUL LATHEEF FHAROOQI (1893-1982)

Abdul Latheef Farooqui, who marched ahead with the action plan aimed at intensifying people's desire to become free, providing publicity to anti-British struggle and giving active support to activists of Indian National Movement, was born in family of Nawaba's in Chennai of present Tamilanadu state in 1893. He studied in Madras University and acquired proficiency in Arabic and Hindustani besides Udru, Tamil and English. Having been critical of the misrule of the British right from his student days, he took a plunge into National Movement by joining Khilafat and Non-cooperation movement which started in 1920. He actively but non violently took part in the movement as a true follower of Gandhiji, much to the chagrin of British authorities in Chennai. As Farooqui did not care their anger, the British Government stopped the hereditary pension he was getting by virtue of his being a family member of Nawabs. Even while facing financial trouble, he started a Hindusthani Daily '*Azad Hind*' to spread the news about the misdeeds of the British Government. Being intolerant of the anti-British stance of the daily, the government banned *'Azad Hind'* and confiscated its office. Later Abdul latheef was elected to Madras Assembly as Swarjya Party candidate in 1926. He actively participated in all the agitations organised by Indian National Congress. He opposed the Pakistan Resolution of Muslim League and warned that partition of India on the lines of religion would harm Hindu-Muslim unity. He rendered service as a member of Governing council of the prestigious Madras University from 1942 to 1945. When he was elected to the Madras Legislative Council from Madras North constituency, he became the leader of opposition in the Upper House of Madras state. In the post Independence India, he worked for the welfare of the people and strove untiringly for the protection of Wakf properties as a member of the Wakf Board. Government of India recognised the great services he rendered as an activist of the Indian National Movement, as the owner of a news paper and as a peoples representative. And he was honoured in a grand felicitation programme in 1972. Abdul Latheef Farooqui, who was in direct contact with the people till his last breath, passed away in 1982.◆




SHABBIR HASSAN KHAN MALIHABADI
(1894-1982)

Source : Sardar Patel and Indian Muslim, Rafiq Zakaria, Bharathiya Vidya Bhavan, Bombai, 1996.




షబ్బీర్ హసన్ ఖాన్ మలిహాబాది (1894-1982)

ఆంగ్లపాలకుల మీద అక్షరాయుధాలను ప్రయోగించి విప్లవ కవిగా ప్రసిద్ధులైన షబ్బీర్ హసన్ ఖాన్ మలిహాబాది 1894 డిసెంబర్ ఐదున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో జిల్లా, మలిహాబాద్‌లో జన్మించారు. ఆగ్రా, శాంతినికేతన్‌లో విద్య గరిపిన ఆయన 1914లో తండ్రి మరణంతో చదువు చాలించారు. అరబిక్, పర్షియన్, ఉర్దూ, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం సంపాదించారు. ఆయన తాత, తండ్రి బషీర్ అహ్మద్ ఖాన్ కవి, పండితులు కావడంతో ఆ వారసత్వాన్ని చేపట్టారు. ప్రఖ్యాత కవి వహీదుద్దీన్ సలీం పానిపాతి మార్గదర్శకత్వంలో కవిత్వం రాయడం ఆరంభించారు. ఆ కవిత్వం ఉద్వేగభరితంగా ఉండటం, ఆయన స్వగ్రామం మలిహాబాద్ కావడంతో ఆయన పేరు కాస్తా 'షబ్బీర్ హసన్ ఖాన్ జోష్ మలిహాబాది'గా స్థిరపడింది. 1920లో ఆయన తన తొలి కవితా సంపుటి 'రూహ్-ఏ-ఆదాబ్' వెలువరించారు. నిజాం సంస్థానం రాజధాని హైదరాబాద్‌లో అనువాద విభాగంలో 1924 నుండి 1934 వరకు ఉద్యోగం చేశారు. ఆంగ్లేయులతో మిత్రుత్వం నెరుపుతున్న నిజాం నవాబు వైఖరిని నిరసిస్తూ, ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కవిత్వం రాయడం వలన చేస్తున్న ఉద్యోగాన్ని అర్ధంతరంగా వదలిపెట్టాల్సి వచ్చింది. 1935లో 'కలీం' ఉర్దూ సాహిత్యపత్రిక స్వయం సంపాదకత్వంలో వెలువరించారు. ఈ పత్రిక ద్వారా ఆంగ్ల ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను తూర్పారపడుతూ, ప్రజల ఇక్కట్లను వెల్లడి చేస్తూ కవిత్వం రాయడం మాత్రమే కాకుండా వ్యాసాలు ప్రచురించారు. భారత స్వాతంత్ర్యోద్యమానికి బహిరంగంగా మద్దతు పలుకుతూ, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహిస్తూ, జాతీయ ఉద్యమకారులను ఉత్తేజపర్చుతూ రాసిన 'ఈస్ట్ ఇండియా కంపెనీ పుత్రుల పేరిట', 'తిరుగుబాటు', 'ఓడిపోయిన ఖైది కలలు', 'కూలిన జైలు గోడలు' లాంటి కవితలు బహుళ ప్రాచుర్యం పొందటంతో ఆయనను 'విప్లవ కవి'గా ప్రజలు గౌరవించగా, ఆంగ్ల ప్రభుత్వం ఆగ్రహించింది. భారత విభజన పట్ల విముఖత చూపిన ఆయన 1947 విభజన తరువాత ఎంత ఒత్తిడి వచ్చినా ఇండియా విడిచి వెళ్ళలేదు. ఆ తరువాత 1948 నుండి 1955 వరకు భారత ప్రభుత్వం ప్రచురించిన 'ఆజ్‌కల్' ఉర్దూ పత్రికకు సంపాదకులుగా వ్యహరించారు. పలు హింది చలన చిత్రాలకు ఆయన పాటలు రాశారు. భారత దేశంలో ఉర్దూ భాషకు సరైన న్యాయం జరగదని భావించిన ఆయన సన్నిహిత మిత్రులు జవహర్ లాల్ నెహ్రూ వద్దని వారిస్తున్నా వినకుండా 1956లో పాకిస్తాన్ వలస వెళ్ళారు. కరాచీ కేంద్రంగా సాగిన ఉర్దూ భాషా పరిరక్షణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 'యాదోం కి బారాత్' శీర్షికతో షబ్బీర్ హసన్ ఖాన్ రాసిన జీవిత చరిత్ర బహుళ ప్రశంసలు పొందింది. ఉర్దూ సాహిత్యంలో ఆయన చూపిన అద్భుత ప్రతిభ కారణంగా 'ఉర్దూ రారాజు'గా గణుతికెక్కారు. ఆయన 27 సాహిత్య సంపుటాలను వెలువరించారు. ఆనాటి రాజకీయ వ్యవస్థలో ఇమడలేక ఆయన పలు ఇక్కట్లు పడ్డారు. అయినా చివరిక్షణం వరకు ప్రజలపక్షం వహించిన షబ్బీర్ హసన్ ఖాన్ మలిహాబాది 1982 ఫిబ్రవరి 22న ఇస్లామాబాద్‌లో కన్నుమూశారు.◆




SHABBIR HASSAN KHAN MALIHABADI (1894-1982)

Shabbir Hassan Khan Malihabadi, who got fame as a revolutionary poet by attacking the British rulers with his literary skills, was born on 5 December, 1894 in Malihabad, Lucknow district in Uttar Pradesh. He got educated in Agra and Shanti Niketan. But he had to stop his studies because of the sudden demise of his father in 1914. He learned Arabic, Persian, Urdu and English by self study. He inherited the poetic talents of his grand father and father Bashir Ahmed Khan. He started writing poetry under the guidance of the famous poet Wahiduddin Saleem Panipati. Hassan's poems were emotional and heart touching. Since his native village is Malihabad, as a poet he became famous as 'Shabbir Hassan Khan Josh Malihabadi'. His first anthology of poems *'Ruh-e-Adaab'* was released in 1920. He worked in the translation department of Nizam State from 1924-34. But he opposed the Nizam Nawab's friendship with the British rulers and quit his job. He started an Urdu literary magazine *'Kalim'* in 1935. He published number of articles and poems criticizing the atrocities of the British government and narrating the woes of the people under the misrule of the British. He openly supported the Indian freedom struggle and encouraged the people towards the movement. He wrote several poems like 'In the name of the sons of the East India Company', 'Revolt','The Broken Walls of the Jail', 'Dreams of Defeated Prisoner' to inspire the freedom fighters. British government was irked by his revolutionary writings. His writtings brought him fame as a 'Revolutionary Poet' among the people. After the division of the country in 1947, he did not leave India despite pressures on him from his friends. He worked as the Editor for 'Aajkal' Urdu daily news paper published by the Government of India from 1948-55. He also wrote lyrics to several Hindi movies. As he felt that there will be no justice would be done to Urdu language in India, he migrated to Pakistan in 1956, defying the requests made by close friends like Jawaharlal Nehru and others. Hassan Khan Malihabadi actively led the Urdu Movement even from Karachi. His auto biography *'Yaadon ki Baaraat'* was applauded by the readers. He got fame as the 'King of Urdu' for his excellent scholarly skills in that language and litaratuare. He released a total of 27 anthologies. He faced troubles in Pakistan because of the local politics. But, Shabbir Hassan Khan Malihabadi, who was committed to the people as a poet, breathed his last on 22 February, 1982 in Islamabad.◆




ANIS BEGUM KIDWAI
(1906-1982)

Source : From Pluralism to Seperatism, M. Hussain, OUP, 2004.



అనీస్ బేగం కిద్వాయ్ (1906-1982)

జాతీయోద్యమంలో అత్యంత నిబద్ధతతో పాల్గొన్న అనీస్ బేగం కిద్వాయ్ ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో 1906లో జన్మించారు. ఆమె తండ్రి షేక్ విలాయత్ అలీ, కట్టుకున్న భర్త షఫీ అహ్మద్ కిద్వాయ్. కన్న తండ్రి, కట్టుకున్న భర్త ఇరువురు కూడా జాతీయ ఉద్యమకారులు కావడంతో ఆమెకు చిన్నతనం నుండి జాతీయోద్యమంలో పాల్గొనే అవకాశం లభించింది. ఆమె భర్త మాత్రమే కాకుండా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు రఫి అహ్మద్ కిద్వాయ్ స్వయానా ఆయన బావగారు కావడంతో యావత్తు కుటుంబం నుండి ఆమెకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ కారణంగా అనీస్ బేగం ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనటం ఆరంభించారు. కిద్వాయ్ కుటుంబం లోని స్త్రీ, పురుషులు కూడా జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనడం మూలాన ఆమె కుటుంబానికి పోలీసుల బెడద తప్పలేదు. కుటుంబంలోని ఆర్జనావరులు ఉన్నత ఉద్యోగాలను వదలుకుని జాతయోద్యమ బాట పట్టడంతో ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అటు పోలీసులుగాని ఇటు ఆర్థిక ఇబ్బందులుగాని దృఢచిత్తంగల అనీస్ బేగం ఏమీ చేయలేకపోయాయి. స్వరాజ్యం సాధించేందుకు జాతీయోద్యమ కార్యక్రమాలలో ఆమె చివరికంటా ఆమె చురుగ్గా పాల్గొన్నారు. ఆకాంక్షించిన స్వరాజ్యం సిద్ధించి ఆనందించినా, ఆశించని విధంగా జరిగిన భారతదేశ విభజన ఆమెను, ఆమె కుటుంబాన్ని బాధించింది. ఆ సంక్షిష్ట సమయంలో హిందూ-ముస్లిం ఐక్యతాభిలాషి, విభజన వ్యతిరేకి అయిన ఆమె భర్త షఫీ అహ్మద్‌ను మతోన్మాదశక్తులు బలితీసుకున్నాయి. ఆ దుస్సంఘటనతో అనీస్ బేగం తీవ్రంగా చలించిపోయారు. ఏ మతోన్మాద రక్కసి నుండి ప్రజలను కాపాడాలని ఆ దంపతులు నిరంతరం పనిచేశారో ఆ ఉన్మాదానికి ఆమె భర్త బలయ్యారు. ఆ పరిస్థితి ఆమెలో సరికొత్త ఆలోచనలకు కారణమైంది. ఆమె ఢిల్లీలో ఉన్న మహాత్మాగాంధీని కలుసుకుని ఆయన మార్గదర్శకత్వంలో భర్తను కోల్పోయిన బాధను దిగమింగు కుంటూ, సుభద్రా జోషి, మృదులా సారాబాయిలతో కలసి విభజన బాధితలు, అనాధలు, ప్రధానంగా ఆకృత్యాలకు గురవుతున్న మహిళలను ఆదుకొనేందుకు ఆమె రంగంలోకి దిగారు. శరణార్థి శిబిరాలు ఏర్పాటు చేసి అవిశ్రాంతంగా శ్రమిస్తూ, బాధితుల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాల వలన ఆమె వారికి 'అనీస్ ఆపా' (అనీస్ అక్కయ్య) అయ్యారు. 1957 నుండి 1968 వరకు రాజ్యసభ సభ్యురాలుగా ఆమె బాధ్యతలను నిర్వహించారు. ఆ తరువాత అలనాటి తన భారత విభజన అనుభవాలను *Azadi Ki Chaon Mein* పేరుతో అక్షరబద్ధం చేశారు. మతోన్మాదం సాగించిన రాక్షసత్వాన్ని వివరిస్తూ *Zulum, Ab Jinke Dekhne* లను వెలువరించారు. ఆమె వ్యాసాలు 1976లో *Nazre Khush Guzre* శీర్షికతో సంకలనమయ్యాయి. ఆమె సాగించిన సాహిత్య కృషికి గుర్తింపుగా ఆమెకు సాహిత్య కళా పరిషత్ అవార్డు లభించింది. అటు రాజకీయం ఇటు సాహిత్యం, మరోవైపున ప్రజా సేవారంగాలలో చివరికంటా సాగిన అనీస్ బేగం కిద్వాయ్ 1982 జూలై 16న కన్నుమూశారు.◆



ANIS BEGUM KIDWAI (1906-1982)

Anis Begum Kidwai, who participated in the Indian National Movement with commitment, was born in 1906 in Barabanki, Uttar Pradesh. Her father was Shaik Wilayat Ali. Anis Begum was married to Shafi Ahmed Kidwai. Her father Wilayat Ali and her husband both were freedom fighters. Her brother-in-law Rafi Ahamed Kidwai was also a leader of Indian National Movement. They were all very actively participating in the Khilafat Movement. As a result, Anis Kidwai family had to face the ire of the British police. Since the earning members of the family quit their jobs to participate in the Indian National Movement, her family had to face financial woes also. But, neither police, nor financial troubles could do anything to diminish her commitment. Anis Begum Kidwai participated in the Indian National Movement till the end. Though India achieved independence in 1947, she was hurt by the partition of the country. By that time, her husband Shafi Ahmed Kidwai, who worked for harmony among the Hindus and Muslims and opposing the division of the nation, was killed by the communal forces. The loss of her husband hurt her very badly. After this bad incident, she met Mahatma Gandhi in Delhi after the demise of her husband. She started working along with women leaders like Subhadra Joshi, Mridula Sarabhai and such others under the guidance of Mahatma Gandhi to support and help the women who were suffering like her due to division of the country. She started rescue camps for the victims and supported them in all respects. They affectionately called her 'Anis Aapa' (Sister Anis). After Independence, she became the Member of Rajyasabha in 1957 and continued till 1968. She penned her experiences during the division of the Nation in her book *'Azadi Ki Chaon Mein'*. Anis Begum Kidwai also wrote books *'Zulum'* and *'Ab Jinke Dekhne'*, in which she described and decried the cruelty of the communal forces. She also published an anthology of essays *'Nazre Khush Guzre'* in 1976. Her literary skills were recognized by the Government of India . She was honoured by Sahitya Kala Parishad. Anis Begum Kidwai, who was successful simultaneously in politics, literature and public service, passed away on 16 July, 1982.◆



MAJOR GENERAL SHAH NAWAZ KHAN
(1914-1983)

Source : My Adventures with The INA, K.R.Patla, Lahore, 1946.



మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ (1914-1983)

భారత స్వాతంత్ర్యోద్యమం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న 'ఆజాద్ హింద్ ఫౌజ్' సేనానులలో ఒకరైన మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ 1914 జనవరి 24న పాకిస్తాన్‌లోని రావల్పిండిలో జన్మించారు. తండ్రి తిక్కాఖాన్ బ్రిటిష్ సైన్యంలో ఉన్నతాధికారి. ప్రాథమిక విద్య తరువాత సైనిక విద్యను పూర్తిచేసుకున్న షానవాజ్ 1935లో బ్రిటిష్ సైన్యంలో అధికారిగా చేరారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆహ్వానం మేరకు ఆయన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో బాధ్యతలు చేపట్టారు. నేతాజీ స్వయంగా ఆయనను ఆజాద్ హింద్ ఫౌజ్ మేజర్ జనరల్‌గా నియమించారు. 1944లో భారత్ సరిహద్దులకు చేరుకున్న ఆజాద్ హింద్ ఫౌజ్ రెండు చోట్ల బ్రిటిష్ సైన్యాలను ఎదుర్కొని మట్టి కరిపించిన దళానికి మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ నాయకత్వం వహించారు.ఈ అపూర్వ విజయం తెచ్చిపెట్టిన ఆనందం నుండి తేరుకోక ముందే, అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా జపాన్ తన స్వీయరక్షణ కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను యుద్ధరంగంలో ఒంటరిని చేసి తప్పుకుంది. ఆ క్లిష్ట సమయంలో సైనికులలో ఆత్మవిశ్వాసం నూరిపోస్తూ, అందరిలో తానొకడిగా అన్నిరకాల కడగండ్లను అనుభవిస్తూ, షానవాజ్ ఖాన్ తన కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు కృతనిశ్చయంతో నిలిచారు. 1945లో ఆజాద్ హింద్ ఫౌజ్ మీద బ్రిటిష్ సేనలు విరుచుకుపడ్డాయి. ఆ భీకర పోరులో చాలామంది అమరత్వం పొందగా, ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులను, మేజర్ జనరల్ షానవాజ్ లాంటి ఇతర అధికారులను మే 13న బ్రిటిష్ సైన్యం నిర్బంధించి, వారిని రాజద్రోహులుగా పరిగణిస్తూ, ప్రకటిస్తూ 1945 నవంబర్ 5న డిల్లీలోని ఎర్రకోటలో సైనిక విచారణ జరిపింది. ఆ సందర్భంగా మేజర్ జనరల్ షానవాజ్ పక్షాన మాత్రమే వాదించేందుకు ముస్లింలీగ్ నాయకులు ముహమ్మద్ అలీ జిన్నా సంసిద్ధత ప్రకటించగా, We have stood shoulder to shoulder in the struggle for freedom. My comrades have died on the field of battle inspired by our leadership. We stand or fall together అంటూ జిన్నా ప్రతిపాదనను తిరస్కరించారు. 1946 జనవరి 3న మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ తదితరులకు బ్రిటిష్ ప్రభుత్వం ఆజన్మ ద్వీపాంతరవాస శిక్షను ప్రకటించింది. ఈ విచారణ సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్ నేతలతో ఏర్పడిన సఖ్యత, ప్రధానంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో కలిగిన స్నేహం వలన మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ ఆ తరువాత భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. ఆయన ప్రధానంగా భిన్న మతస్థుల మధ్య స్నేహ సంబంధాలను పునరుద్దరించేందుకు కృషిచేశారు. 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం లభించాక 1951లో లోక్‌సభకు ఎన్నికైన ఆయన 1957, 1962, 1971లలో పార్లమెంటు సభ్యునిగా విజయం సాధించారు. భారత ప్రభుత్వంలో పలుమార్లు కేంద్ర మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని సేనా నాయకుడిగా తన అనుభవాలతో కూడిన My Memories of the INA and its Nethaji గ్రంథాన్ని ఆయన వెలువరించారు. నేతాజి అంతర్ధానం మీద ప్రభుత్వం ఏర్పరచిన కమీషన్‌కు నాయకత్వం వహించిన మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ 1983 డిసెంబర్ 9న లక్నోలో అంతిమశ్వాస విడిచారు.◆



MAJOR GENERAL SHAH NAWAZ KHAN (1914-1983)

Major General Shah Nawaz Khan, who was one of the Generals in the Indian National Army (Azad Hind Fouj), was born on 24 January, 1914 in Rawalpindi, Pakistan. His father Tikka Khan was a high rank official in the British Indian Army. After completing his initial education, Shah Nawaz got military training and joined the British Indian Army in 1935. At the time of Second World war, he joined the Indian National Army on the invitation of Netaji Subhash Chandra Bose, who appointed him as Major General. He led the troops of the Indian National Army, which defeated the British troops near the Indian Borders in 1944. The overwhelming joy of this victory could not last long because Japan left the Indian National Army to its own fate due to international situation prevailed upon. During that critical situation Major General Shah Nawaz led his troops against the British Forces in 1945. Indian National Army suffered a huge loss in that battle. Most of its soldiers lost their lives and the remaining troops including Shah Nawaz were detained on 13 May, 1945. The British government charged them with treason and conducted trial in the Red Fort in Delhi on 5 November, 1945. During that trial, Mohammad Ali Jinnah, the leader of the Muslim League, offered to plead on behalf of Shah Nawaz only. But, Shah Nawaz rejected the offer by saying 'We have stood shoulder to shoulder in the struggle for freedom. My comrades have died on the field of battle inspired by our leadership. We stand or fall together'. Finally, the British government sentenced him to life term in exile but released him due to the new political situation that arose in the country. During that trial he grew close to the Indian National Congress leaders including Jawaharlal Nehru. This led him to join in the Congress in the later stages. He worked for the harmony among different communities. After independence, he got elected to the Loksabha in 1951, 1957, 1962 and 1971. He lost in the 1967 and 1977 in Lok Sabha election from Meerut. He served the country as a Union Minister. He penned his experiences in the Indian National army in his book 'My memories of the INA and its Netaji'. Major General Shah Nawaz Khan died on 9 December, 1983 in Lucknow.◆



FAREEDUL ZAMA

(1907-1983)

Source : Photo supplied by Shehanaz Begum, grand daughter of Fareedul Zama, Vishakapatnam, 2004.




ఫరీద్దుల్ జమా (1907-1983)

మహాత్మా గాంధీ మార్గంలో జీవితాంతం పయనించి 'విశాఖ గాంధీ' గా గణుతికెక్కిన ఫరీద్దుల్ జమా 1907లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించారు. ఆయన చిన్నతనం విశాఖపట్నంలోని ఖిలా బజారు ప్రాంతంలో సాగింది. చిన్ననాటి నుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గోనడం ఆరంభించారు. ఆ తరువాత మహాత్మాగాంధీ అహింసోద్యమ మార్గం పట్టారు. ఆయుధాలకంటె అహింసోద్యమంతో విముక్తి పోరాటంలో ఆంగ్లేయుల మీద విజయం సాధించవచ్చని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. సత్యాగ్రహోద్యమాన్ని ఆయుధం చేసుకుని జాతీయోద్యమంలో ఫరీద్దుల్ జమా మరింత చురుగ్గా ముందుకు సాగారు. 1824లో మద్రాసులో జరిగిన నీల్ సత్యాగ్రహంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా ఫరీద్దుల్ జమా విశాఖపట్నం నుండి మద్రాసు వెళ్ళారు. అంత దూరం వెళ్ళి ఆ కార్యక్రమంలో చురుగ్గా వ్యవహరించిన కారణంగా ఆంగ్ల ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి జైలుశిక్ష విధించింది. అయినా ఆరెస్టులకు, జైళ్ళకు వెరవని ఉత్సావంతుడైన ఫరీద్దుల్ జమా ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమం, వ్యక్తి సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన ఒకవైపున మహాత్మాగాంధీ మార్గంలో సత్యాగ్రహ ఉద్యమాలలో పాల్గొంటూ జాతీయోద్యమంలోని అగ్రనాయకులతో సన్నిహిత సంబంధాలను సాగించారు. అహింసోద్యమంలో క్రియాశీలకంగా కృషి చేస్తున్నా కూడా ఆయన తన చిన్ననాటి విప్లవకారులతో సత్సంబంధాలను నెరిపారు. విప్లవోద్యమ కార్యక్రమాలకు చేయూత నిచ్చారు. ఆ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయన పలుమార్లు అరెస్టయ్యారు. ఒకసారి మహాత్మా గాంధీని నిర్బంధించిన జైలులోనే ఫరీద్దుల్ జమాను కూడా పోలీసులు నిర్బంధించారు. అప్పటి నుండి ఆయన 'విశాఖ గాంధి'గా ప్రజల గుర్తింపు పొందారు. ఆయన స్వయంగా ఖద్దరు ధారణ చేయడం మాత్రమే కాకుండా ఖద్దరు ప్రచారానికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు. జాతీయోద్యమంలో భాగస్వామ్యం వహించడమే కాకుండా సాంఘిక-సంస్కరణోద్యమాల పట్ల కూడా ఆయన అమితాసక్తి చూపారు. అస్పృశ్యత నివారణకు, గ్రంథాలయోద్యమ వ్యాప్తికి ఆయన అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. విశాఖపట్నం జిల్లాలో తొలి ఉర్దూ గ్రంథాలయాన్ని ఆయన స్వయంగా స్థాపించగా అది 'బాబులాల్ గ్రంథాలయం' గా సుప్రసిద్ధి చెందింది. స్వాతంత్ర్యం లభించాక సమాజంలో శాంతి, ప్రజల మధ్యన సఖ్యతల పటిష్టత కోసం, కులమతాలకు అతీతంగా కృషిచేస్తూ ముందుకు సాగిన ఫరీద్దుల్ జమా ప్రజల మన్ననా పొందారు. మతసామరస్య వాతావరణం కాపాడటంలో నిరంతరం కృషిచేశారు. అటు స్వాతంత్ర్య సమరయోధునిగా, ఇటు సంఘ సేవకునిగా విశాఖ ప్రజలకు సేవలందించారు. చివరి వరకు ప్రజల సేవలో గడిపి, 'విశాఖ గాంధీ', 'బాబూలాల్' పేర్లతో సుప్రసిద్ధులైన ఫరీద్దుల్ జమా 1983 డిసెంబరు రెండున కన్నుమూశారు.◆



FAREEDUL ZAMA (1907-1983)

Fareedul Zama, who followed in the path of Mahatma Gandhi throughout his life and became familiar as "Vishakha Gandhi", was born in 1907 in Vishakhapatnam in Andhra Pradesh. He lived in Khila bazaar in Vishakhapatnam during his childhood. He was attracted towards Indian freedom movement since his childhood and he started to participate in Indian National Congress programmes. After that, he began to follow Mahatma Gandhi's path. He thought that the British could be defeated by using nonviolent methods and he participated actively in the freedom movement. Fareedul Zama participated in "Neil Satyagraha" in 1824 in Madras. To participate in this movement, he went to Madras from Vishakhapatnam. Because of his active participation in that movement, he was arrested by the British government. He very actively participated in almost all agitational programmes of Indian freedom movement like Non-Cooperation Movement, Individual Satyagraha, Salt Satyagraha, Quit India and similar other movement. Fareedul Zama also maintained good relations with revolutionaries who are fighting against British, though he was basically a staunch follower of Gandhian thought of non violence. He helped revolutionary fighters of his area. Due to this, he was arrested several times. On one occassion he was in a jail along with Mahatma Gandhi. From that time onwards, Fareedul Zama became very familiar as "Vishakah Gandhi". He wore khaddar himself and gave importance to khaddar. Besides participating in the national movement, he showed interest in social reform activities. He gave more importance to the movements meant to remove untouchability, and to educate the people. To reach his goal, he started working in Library Movement. He himself established the first Urdu library in Vishakha-patnam which became familiar as "Babulal Grandhalayam". After independence, he worked for peace and harmony among the people. He was respected by the people irrespective of caste and religion. He worked continuously to protect religious harmony. In the recognition of his services as a freedom fighter and as social worker, he was identified as a Vishakha Gandhi. On 2 December, 1983 Babulal Fareedul Zama breathed his last in Vishakapatnam.◆



SYED ABID HASSAN SAFRANI


(1911-1984)

Source : Indian Express, English Daily, Dated 13-08-1995, Hyderabad.




సయ్యద్ ఆబిద్ హసన్ సఫ్రాని (1911-1984)

ఆజాద్ హింద్ ఫౌజ్ యోధులుగా ఆయుధాలు చేతబట్టి యుద్ధరంగానికి సాగిన సయ్యద్ ఆబిద్ హసన్ సఫ్రాని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో 1911 ఏప్రిల్ 11న జన్మించారు. తండ్రి అమీర్ హసన్. తల్లి ఫఖ్రుల్ హాజియా బేగం. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలుగా ఖ్యాతి గడించిన ఆమె ఖిలాఫత్- సహాయ నిరాకరణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. ఆ తల్లి వారసత్వంగా ఆబిద్ కూడా చిన్నతనం నుండి జాతీయోద్యమ జెండాను చేతపట్టారు. శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా మహాత్ముని పిలుపు మేరకు తన కళాశాల చదువుకు స్వస్తిచెప్పి 1931లో సబర్మతి ఆశ్రమం చేరుకున్నారు. సబర్మతి ఆశ్రమర కొంతకాలం గడిపిన తరువాత వలసపాలకుల తరిమివేతకు అహింసోద్యమం కంటె సాయుధ పోరాటమే సరైన మార్గమనుకున్నారు. ఈ మేరకు నాసిక్ జైలుకు చెందిన రిఫైనరీని నాశనం చేయ సంకల్పించిన విప్లవకారుల దళంతో కలసి అబిద్ హసన్ పనిచేశారు. ఆ కారణంగా ఏడాదిపాటు ఆయన కారాగార శిక్షకు గురయ్యారు. ఆ శిక్షాకాలం పూర్తికాక ముందే 'గాంధీ-ఇర్విన్ ఒడంబడిక' ఫలితంగా అబిద్ జైలు నుండి విడుదల అయ్యారు. ఆ తరువాత భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాలలో దాదాపు దశాబ్దంపాటు చురుగ్గా అబిద్ పాల్గొన్నారు. ఆయన ఇంజనీరింగ్ విద్యాభ్యాసం కోసం జర్మనీ వెళ్ళారు. జర్మనీలో అబిద్ హసన్‌కు ఆజాద్ సుభాష్ చంద్ర బోస్‌తో పరిచయం కలిగింది. ఆ పరిచయం వలన 1942 నుండి రెండు సంవత్సరాలు ఆయన నేతాజీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ క్రమంలో ఆబిద్ పలుదేశాలు చుట్టివచ్చారు. 1943 ఫిబ్రవరి 8న నేతాజీ బెర్లిన్ నుండి పెనాంగ్ వరకు సాగించిన సాహస జలాంతర్గామి ప్రయాణంలో అబిద్ హసన్ సఫ్రాని ఆయన వెంట ఉన్నారు. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ నాయకత్వం స్వీకరించాక భారతీయులందరికి స్ఫూర్తిదాయకంగా నిలచిన 'జైహింద్' నినాదాన్ని అబిద్ సృజియించారు. ఆ క్రమంలో సుభాస్ చంద్రబోస్ పేరును కూడా మర్చిపోయేలా చేసిన 'నేతాజీ' అను పదాన్ని ఆబిద్ జర్మనీలో ఉండగా సృష్టించారు. భారత జాతీయ సైన్యంలో మొక్కవోని దీక్షతో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన నేతాజీ ద్వారా 'గాంధీ బ్రిగేడ్' కమాండర్‌గా నియమితులయ్యారు. ఆ తరువాత అంతర్జాతీయ ఏర్పడిన ప్రతికూల పరిణామాలు, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జపాన్ ఓటమి ఫలితంగా 'ఆజాద్ హింద్ ఫౌజ్' సైన్యాధికారులతోపాటు ఆయన కూడా ఆరెస్టయ్యారు. ఆయన మీద సైనిక విచారణ సాగింది. ఆయన కూడా కొంత కాలం నిర్భంధంలో గడిపారు. చివరకు 1947లో స్వాతంత్ర్యం లభించాక ప్రధాని జవహర్‌లాల్ సూచన మేరకు ఆబిద్ హసన్ సఫ్రాని విదేశాంగ మంత్రిత్వశాఖలో బాధ్యతలను నిర్వహిస్తూ, పెకింగ్, కైరోలలో భారత ప్రభుత్వ ప్రప్రథమ కార్యదర్శిగా, డెమాస్కస్, బాగ్దాద్, డెన్మార్క్‌లలో కౌన్సల్-జనరల్ గా పనిచేశారు. అత్యున్నత స్థాయి పదవుల నిర్వహణ నుండి విశ్రాంతి పొందిన సయ్యద్ ఆబిద్ హసన్ సఫ్రాని హైదరాబాద్ చేరుకుని ప్రశాంతంగా గడుపుతూ 1984లో కన్నుమూశారు.◆



SYED ABID HASSAN SAFRANI (1911-1984)

Syed Abid Hassan Safrani, who fought against the British as a soldier of Indian National Army (Azad Hind Fouj), was born on 11April, 1911 in Hyderabad of Andhra Pradesh. His father was Amir Hassan and mother Fakrul Hajia Begum. His original name was Zainul-al-Abidin Hassan. His mother Farkrul Hajia was a freedom fighter. Abid continued the spirit of his mother and entered into the Indian National Movement. He quit his college education to participate in the Civil Disobidence Movement and reached Sabarmati Ashram in 1931, where he spent a brief period. Later, he thought that only armed struggle could bring freedom to India. Thus, he worked with the revolutionaries. As a member of revolutionary association he took part in the attempt to destroy the refinery in the Nasik Jail. This act resulted in one year imprisonment for him. But, he was released prior to the completion of the sentence because of the 'Gandhi-Irwin Pact'. He participated in the activities of the Indian National Congress for about a decade. Later, he went to Germany to study Engineering, where he met Netaji Subhash Chandra Bose, the leader of the Indian National Army. He worked as the Secretary to Netaji for about two years from 1942 and travelled extensively around the world. Abid accompanied Netaji Subhash Chandra Bose during his adventurous journey in a Sub-Marine on 8 February, 1943. Abid created and popularised the slogan 'Jai Hind', which inspired the Nation and also initiated the title 'Netaji' to Subhash Chandra Bose when he was in Germany. Subhash Chandra Bose, there after, was popularised and remembered as 'Netaji' by the whole Nation. Abid was later appointed as the Commander of the Gandhi Brigade of Indian National Army by Netaji. Abid was also arrested by the British along with other commanders of the Indian National Army and he spent some time in prison. When India got Independence in 1947, Abid joined in the Ministry for External Affairs on the request of Jawaharlal Nehru. He worked as the first Secretary in Peking (Now Beijing) and in Cairo. He also worked as the Consul-General in Damascus, Bagdad and Denmark. Syed Abid Hassan Safrani, after retirement returned to his home city Hyderabad where he breathed his last in 1984.◆



BIBI AMATUS SALAM
(1907-1985)

Source : Gandhi Album, Govt of India, New Delhi, 1994.




బీబి అమతుస్సలాం (1907-1985)

మహాత్మా గాంధీ మార్గాన మాతృదేశాన్ని పరాయి పాలకుల బానిసత్వం నుండి మాత్రమే స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలు సాధించడం సాధ్యమని నమ్మిన బీబి అమతుస్సలాం 1907లో పాటియాలా రాజపుతాణా పరివారంలో జన్మించారు. తల్లి పేరు అమతుర్రహమాన్. తండ్రి కల్నల్ అబ్దుల్ హమీద్. ఆరుగురు అన్నదమ్ములకు చెల్లెలిగా అల్లారి ముద్దుగా పెరిగిన అమతుస్సలాం చిన్ననాటి నుండి ఆరోగ్యపరంగా బలహీనురాలు. ఆయన చిన్నన్న ముహమ్మద్ అబ్దుర్రషీద్ ఖాన్ ప్రజాసేవా కార్యక్రమాల తోపాటుగా జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనడం ఆమె మీద ప్రభావం చూపింది. ఆ కారణంగా ఆమె తన చిన్నతనం నుండి ప్రజాసేవ చేయాలన్న నిర్ణయానికొచ్చారు. అన్న మార్గదర్శకత్వంలో స్వయంగా ఖద్దరు ధరించడం, విక్రయించడం మాత్రమే కాకుండా జాతీయోద్యమ సభలు సమావేశాలకు హాజరు కాసాగారు. ఆ క్రమంలో ఆమె మహాత్ముని అహింసా సిద్ధాంతం, కార్యాచరణ పట్ల ఆకర్షితురాలయ్యారు. మహాత్ముని మార్గాన ముందుకు సాగాలని ఆమె నిర్ణయించుకున్నారు. 1931లో అతి ప్రయాసతో గాంధీజీ నిర్వహిస్తున్న సేవాగ్రాం చేరారు. ఆశ్రమం నిర్దేశించిన కఠిన నియమ నిబంధనలను పాటిస్తూ, అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తూ గాంధీజీ దంపతులకు 'ప్రియపుత్రిక' అయ్యారు. జాతీయోద్యమంలో భాగంగా 1932లో మహాత్ముని అనుమతితో అనారోగ్యాన్ని లెక్కచేయక ఆశ్రమంలోని ఇతర మహిళలతోపాటు ఆమె జైలు కెళ్ళారు. జైలు నుండి విడుదల కాగానే తిరిగి సేవాగ్రాం వచ్చి బాపూజీకి వ్యక్తిగత సహాయకురాలిగా బాధ్యతలు చేపట్టారు. స్వరాజ్య సాధనతోపాటుగా హిందూ-ముస్లింల ఐక్యత, హరిజనుల సంక్షేమం మహిళాభ్యుదయం తన జీవిత లక్ష్యాలుగా ఆమె ప్రకటించారు. మతకలహాలు విజృంభించినప్పుడు వాయవ్య సరిహద్దులు, సింధ్, నౌఖాళి ప్రాంతాలలో శాంతి-సామరస్య స్థాపనకు గాంధీజీ దూతగా ఆయా ప్రాంతాలు పర్యటించి, ఘర్షణల నివారణకు 20 రోజులపాటు సత్యాగ్రహదీక్ష చేసి గాంధీజీ వారసురాలు అన్పించుకున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించాక ప్రజాసేవకు పూర్తిగా పునరంకితమయ్యారు. జాతి సమైక్యత, సమగ్రతలను పటిష్టపర్చేందుకు, హిందూ ముస్లింల మధ్య ఐక్యతాభావాలను ప్రచారం చేసేందుకు 'హిందూస్తాన్' అను ఉర్దూ పత్రికను చాలాకాలం నడిపారు. చివరివరకు ప్రజా సేవలో గడిపిన అమతుస్సలాం 1961లో భారతదేశం పర్యటనకు వచ్చిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వెంట ఉండి ఆయనకు సపర్యలు చేస్తూ, సేవలందిస్తూ ఆయన సాగించిన దేశవ్యాప్త పర్యటనలో పూర్తిగా పాల్గొన్నారు. 1962లో చైనాతో, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు తన దత్త కుమారుడు సునీల్ కుమార్ సహాయంతో దుర్గమ పర్వత ప్రాంతాలకు అతికష్టం మీద చేరుకుని మన వీర జవానులను ఉత్సాహపర్చుతూ ఆమె సేవలందించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ, చరమాంకం వరకు మహాత్మా గాంధి తాత్విక భావజాలానికి వారసురాలుగా నిలచిన బీబీ అమతుస్సలాం 1985 అక్టోబర్ 29న మృతిచెందారు.◆



BIBI AMATUS SALAM (1907-1985)


Bibi Amatus Salam, who strongly believed that freedom from the slavary of British could be achieved, through the Gandhian methods only, was born in 1907 in Patiala of Punjab in Rajputhana family. Her father was Colonel Abdul Hamid and her mother Amatur Rehaman. Amatus Salam was the younger sister of six elder brothers. Her health was very delicate since her childhood. She was inspired by her eldest brother, freedom fighter Mohammad Abdur Rashid Khan. Following the footsteps of her brother, she decided to serve the people of the country. Amatus Salam participated in the Khadi Movement and attended the meetings of the Indian National Movement along with her brother. She was attracted towards the Non-Violence theory of Mahathma Gandhi and Sevagram Ashram. She decided to join Sevagram Ashram, and went there in 1931. She joined Ashram and followed the strict principles of the Ashram. With her selfless service she became very close to Gandhi couple. They considered Amatus Salam as their beloved daughter. During the Indian National Movement, she went to jail along with other women in 1932 despite her illness with the permission of Gandhi. After being released from Jail, she reached Sevagram and took over the respon-sibilities as Personal Assistant of Gandhi. She said that besides achieving independence, harmony between the Hindus and Muslims, Welfare of the Harijans and Women were her life ambitions. When communal riots erupted, she toured North-West Frontier, Sindh and Noukhali areas as an ambassador of Gandhi. She held Satyagraha for 20 days to normalize the situation in those areas. After Independence, she rededicated herself to the Public Service. She published an Urdu Magazine called *'Hindustan'* to promote national integration and communal harmony. When Khan Abdul Gaffar Khan toured in India in 1961, she travelled with him as his personal assistant. When India was at war with China in 1962 and with Pakistan in 1965, she took all the pains in reaching the mountains or war area along with her adopted son Sunil Kumar to encourage our soldiers and to serve them. Bibi Amatus Salam, who spent all her life following the Gandhian ideology, breathed her last on 29 October, 1985.◆



MUNSHI SYED MEHABOOB

(-1985)

Soruce : Booklet published as an Annual Report of First Guntur Dist Muslim League Conference, 1945-1946 (Telugu).



మున్షీ సయ్యద్ మెహబూబ్ (-1985)

ఆల్ ఇండియా ముస్లిం లీగ్‌ను మద్రాసు నగర వాసుల పెత్తనం నుండి ఆంధ్రలోని పల్లెవాసుల గడపల్లోకి మళ్ళించిన నాయకుడు మున్షీ సయ్యద్ మెహబూబ్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా యడ్లపల్లి గ్రామంలో జన్మించారు. 'అదీబ్-ఏ-ఫాజిల్' చేసి మహబూబ్ కాస్తా 'మున్షీ మెహబూబ్' అయ్యారు. స్వతంత్ర జాతీయ భావాలను పెంపొందించుకున్న ఆయన జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆల్ ఇండియా ముస్లింలీగ్‌లో సభ్యత్వం సీకరించిన ఆయన 1945లో తెనాలి కేంద్రంగా రాష్ట్రంలో ముస్లింలీగ్ స్థాపనకు నడుంకట్టారు. ముస్లింలీగ్‌లో నాయకత్వాన్ని తమ గుప్పెట బంధించిన నగరవాసుల, మద్రాసు నేతల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సామాన్యకార్యకర్తల పక్షాన పోరాడారు. ప్రజలను భారీగా సమీకరించి గుంటూరు జిల్లా ముస్లింలీగ్ ప్రథమ సమావేశాలు తెనాలిలో నిర్వహించారు. ఆ సమావేశాలకు ప్రముఖ లీగ్ నేతలతోపాటుగా జాతీయోద్యమకారులు, కవి డాక్టర్ ఉమర్ అలీషా హాజరయ్యారు. ఆంధ్రాలో ముస్లింలీగ్ నిర్మాణం కోసం ఎంతో కార్యదక్షతతో ఆయన పనిచేశారు. అధ్యయన తరగతులు, కళా-సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వినూత్న పద్ధతులలో లీగ్‌ను విస్తరింపచేశారు. అనంతర కాలంలో ముస్లింలీగ్‌లో పొడచూపిన ప్రమాదకరమైన విభజన-వేర్పాటు ధోరణులను తీవ్రంగా వ్యతిరేకించారు. మతం ప్రాతిపదికన ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టిన లీగ్ నాయకుల చర్యలను విమర్శిస్తూ, విభజన భారతీయుల భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఆయన మీద లీగ్ సహచరులు ఎంతటి ఒత్తిడి తెచ్చినా తన అభిప్రాయాలను వెల్లడించడం మానలేదు. చివరకు ముస్లింలీగ్‌కు రాజీనామా చేసిన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ నేతృత్వంలో సాగుతున్న జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. సమసమాజం, సామ్యవాద సిద్ధాంతాలతో ఆకర్షితులైన మున్షీ మహబూబ్ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. 1951లో అంజుమన్-ఏ-వతన్ అను సంస్థను ప్రారంభించి పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. మౌలానా ఆజాద్ పేరుతో స్వంత ఖర్చులతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. మంచి కళాకారుడు మాత్రమే కాకుండా మంచి వక్తగా కూడా పేర్గాంచిన మున్షీ సయ్యద్ మెహబూబ్ 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఆంధ్ర ప్రాంతం నుండి పోటీచేసిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి సల్పారు. ఆయన కృషికి గుర్తింపుగా మున్షీ మహబూబ్‌ను ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యత్వం వరించింది.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తొలిసారిగా 'ఆంధ్ర ముస్లిం వక్ఫ్ ఆస్తుల సంరక్షణ సంఘం' ఏర్పాటు చేసి, ఆ సంఘం అధ్యక్షులుగా వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతాన్ని నిరోధించేందుకు పలు ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ మేరకు విజయవాడకు చెందిన స్వాతంత్ర్య సమర యోధులు ఎండి.ఆదంతో కలసి ఒక గ్రంథాన్ని వెలువరించారు. చివరి ఘడియ వరకు ప్రజల సంక్షేమం, సమసమాజ స్థాపన లక్ష్యంగా శ్రమించిన మున్షీ సయ్యద్ మెహబూబ్ 1985 ఫిబ్రవరిలో కన్నుమూశారు.◆



MUNSHI SYED MEHABOOB (-1985)

Munshi Syed Mehaboob, who brought the All India Muslim League to Andhra villages away from the domination of Madras City League leaders, was born in Yedlapalli village, Tenali Taluk of Guntur district in Andhra Pradesh. Syed Mehaboob became Munshi Syed Mehaboob as he completed *'Adeeb-e-Fazil'*. Since he developed nationalist thoughts from his younger age, he actively participated in the National Movement. He took membership in the All India Muslim League and established the League in the State in 1945 in Tenali. He fought against the hezemony of the leaders of the League in Madras on behalf of the common activists. He organised the first meeting of Muslim League's, Guntur district branch first meeting at Tenali. It was attended by top leaders of the Muslim League including the nationalist leader and famous poet Dr. Umar Ali Shah and some others. He worked hard for the organization of the Muslim League in Andhra and developed the Muslim League by conducting cultural activities and study classes in and around Tenali. He opposed the separatist ideas which cropped up later in the League. He strongly opposed the two nation theory of the Muslim League and warned that the division of the country on the basis of religion would be dangerous for Indians. Despite the pressures from his party colleagues he never stopped expressing his views freely. Finally, he resigned from League and started participating in the Indian National Movement under the leadership of the Indian National Congress. Later, he got attracted towards the socialist ideology and took membership in the Communist Party of India. He started a service organization named *'Anjuman-e-Watan'* and also started a library in the name of Abul Kalam Azad with his own expenditure. Syed Mehaboob was not only a famous and good artist, but also an an inspiring orator. He helped the candidates of the Communist Party of India who had contested from Andhra region in the undivided Madras province, in their victory in 1952 General Elections. In recognition of his service, he became a Member of the Legislative Council in the undivided Madras province. He established 'Association for the Protection of Andhra Muslim Waqf Properties' to protect the Waqf properties. As a President of this Association, he made several proposals to the Government. He authored a book on the Waqf Properties along with the freedom fighter Mohammad Adam, who belonged to Vijayawada City of Krishna District of AP. Munshi Syed Mehaboob, who dedicated his life for the welfare of the poor and dreamt of a socialist society, passed away in February, 1985.◆




MAJOR GENERAL MOHAMMAD ZAMAN KIANI
(1910-1986)

Source : My Adventures with The INA, K.R.Patla, Lions Press, Lahore, 1946.



మేజర్ జనరల్ మొహమ్మద్ జమాన్ కియాని (1910-1986)

'నా'కు కియాని లాంటి యోధులు మరో పది మంది ఉంటే ఇండియా ఎప్పుడో విముక్తమయ్యేది' అంటూ ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రశంసలందుకున్న మొహమ్మద్ జమాన్ కియాని 1910లో ప్రస్తుతం పాకిస్తాన్‌లో భాగమైన పంజాబ్‌లో జన్మించారు. చిన్ననాటి నుండి చురుకైన విద్యార్థిగా గుర్తింపు పొందిన కియాని 1931లో డెహరాడూన్‌లో ఏర్పడిన ఇండియన్ మిలటరీ అకాడమీలో తొలిజట్టు క్యాడెట్‌గా ప్రవేశించారు. అకాడమీలో అత్యుత్తమ క్యాడెట్‌గా Sword of Honour, బంగారు పతకంతో ఆయన చరిత్ర సృష్టించారు. బ్రిటిష్ ఇండియా ఆర్మీలోని పద్నాల్గవ పంజాబ్ రెజిమెంట్, ప్రథమ బెటాలియన్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన 1941లో స్టాఫ్ ఆఫీసర్ ఇన్‌చార్జీగా మలయా యుద్ధరంగానికి వెళ్ళారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ ధాటికి బ్రిటిష్ సైన్యం పరాజయం తరువాత 1942 సెప్టెంబర్‌లో కెప్టెన్ మాన్‌సింగ్ నేతృత్వంలో ఏర్పడిన భారత జాతీయ సైన్యంలో Chief of General Staff బాధ్యతలు చేపట్టి జాతీయ సైన్యం పటిష్టతకు కృషి చేశారు. 1942 డిసెంబర్‌లో కెప్టెన్ మాన్‌సింగ్ భారత జాతీయ సైన్యాన్ని రద్దుచేసినప్పుడు ఇండియన్ ఇండిపెండెంట్ లీగ్ అధ్యక్షులు రాష్ బిహారి బోస్ వినతి మేరకు 1943 జూలైలో సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చేంతవరకు బాధ్యతలు నిర్వహించారు. భారత జాతీయ ప్రభుత్వం ఏర్పాటు చేసి భారత జాతీయ సైన్యాన్ని పునర్వవస్థీకరించిన సందర్భంలో ఆయన నేతాజీ సరసన నిలిచారు. భారత జాతీయ సైన్యంలోని సుభాష్ బ్రిగేడ్, గాంధీ బ్రిగేడ్, ఆజాద్ బ్రిగేడ్‌లతో కూడిన ప్రపథమ సైనిక దళం కమాండర్‌గా జమాన్ కియాని నియుక్తులు అయ్యారు. నేతాజీ 'ఛలో ఢిల్లీ' నినాదాన్ని సాకారం చేసేందుకు 1944లో బర్మా యుద్ధక్షేత్రంలో ప్రవేశించి తొలి విజయాలు సాధించిన భారత జాతీయ సైన్యం యోధులకు కియాని సమర్థవంతమైన మార్గదర్శకత్వం వహించారు. ఇండియన్ ఇండిపెండెంట్ లీగ్ ఆధ్వర్యంలోని యుద్ధ మండలి ప్రధాన కార్యదర్శిగా జపాన్ అధినేతలతో చర్చల నిమిత్తం నేతాజీ వెంట 1944 సెప్టెంబర్‌లో టోక్యో వెళ్ళారు. ఈ సందర్భంగా జమాన్ కియాని మేజర్ జనరల్‌గా పదోన్నతి పొందారు. చివరకు ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జపాన్ ఓడిపోవడంతో భారత జాతీయ సైన్యం కూడా వెనకడుగు వేసింది. 1945 ఆగస్టులో నేతాజీ ఆదేశాల మేరకు నేతాజీ స్థానంలో భారత జాతీయ ప్రభుత్వం పగ్గాలను చేపట్టారు. బిట్రిష్ ప్రభుత్వం మొహమ్మద్ జమాన్ కియాని అరెస్టు చేసి విచారణ పేరుతో వివిధ జైళ్ళలో నిర్బంధించింది. 1945 డిసెంబరులో విడుదలయ్యాక ఢిల్లీ చేరుకున్న కియాని భారత జాతీయ సైన్యం యోధుల సంక్షేమం కొరకు శ్రమించారు. భారత విభజన సందర్భంగా శాంతి సంఘాలను ఏర్పాటు చేసి శాంతి-సామరస్యం కాపాడేందుకు కృషి సల్పారు. 1979లో 'India's Freedom Struggle and The Great INA' గ్రంథాన్ని రూపొందించారు. పాకిస్తాన్ ప్రభుత్వంలో వివిధ బాధ్యతలను నిర్వహించిన మేజర్ జనరల్ మొహమ్మద్ జమాన్ కియాని 1986లో తనువు చాలించారు. ◆



MAJOR GENERAL MOHAMMAD ZAMAN KIANI (1910-1986)

'If I had got ten more warriors like Kiani with me, India would have been freed long ago'- this is the comment by Netaji Subhash Chandra Bose on the ability of Mohammad Zaman Kiani, who was born in 1910 in the Punjab province, which is now in Pakistan. He was an intelligent student from his childhood. He joined as a cadet in the first batch of the Indian Military Academy at Dehradun in 1931. He stood as the best cadet, and received Sword of Honour, a gold medal for his achievements. He joined the British Indian Army, took responsibilities in the 14th Punjab regiment of the First Battalion. He travelled to Malaya in 1941 as a Staff Officer-in-Charge. When the British Army was defeated by Japan during the World War-II, he joined the Indian National Army under the leadership of Captain Mohan Singh in September, 1942. He took the reins as the Chief of General Staff and strengthened the Indian National Army. When Mohan Singh dissolved the Indian National Army in December, 1942, he continued his duties on the request of Rash Bihari Bose, president of the Indian Independence League, till the arrival of Subhash Chandra Bose to Singapore in July, 1943. He stood with him during the establishment of the Indian National Government and the revamping of the Indian National Army. He was appointed as the Commander of the first division of the Indian National Army, which included Subhash Brigade, Gandhi Brigade and Azad Brigade. He entered into the battle field in Burma in 1944 to materialise *'Chalo Delhi'* call of Netaji. He led the troops of the Indian National Army during the initial triumphs. He went to Tokyo as the General Secretary of War Council in September, 1944, along with Netaji to participate in the discussions with Japanese leaders. He got promoted as Major General during that time. Indian National Army had retreated because of the defeat of the Japan in the World War-II. He took the reins of the Indian National Government in August, 1945 under the directions of Netaji in Nataji's place. British Government arrested and detained him in several Jails on the pretext of trial. In December, 1945, after his release, Kiani reached Delhi and worked for the welfare of the soldiers of the Indian National Army and established Peace Committees during the division of the country in order to restore peace and harmony among the people. He penned a book titled 'India's Freedom Struggle and the Great INA' in 1979. Major General Mohammad Zaman Kiani who held several posts in Pakistan after the division of the nation, breathed his last in 1986.◆



KULSUM SAYANI
(1900-1987)

Source : The Hindu, English Daily, Sunday, Aug 15, 2010.




కుల్సుం సయాని (1900-1987)

భారత జాతీయోద్యమంలో సాగుతూ, సామాజిక ప్రగతికి ఆటంకం అవుతున్న రుగ్మతలకు వ్యతిరేకంగా చివరివరకు పోరాడిన కుల్సుం సయాని గుజరాత్ రాష్ట్రంలో 1900 అక్టోబర్ 21న జన్మించారు. 1917లో తండ్రితోపాటుగా మహాత్మా గాంధీని కలిసిన ఆమె అహింసోద్యమ బాటను ఎంచుకున్నారు. జాతీయోద్యమంలో భాగంగా సంఘ సంస్కరణల దిశగా నడుంకట్టారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ జాన్ ముహమ్మద్ సయానీని వివాహమాడారు. ఆమెకు భర్త తోడ్పాటు లభించడంతో నిరక్షరాస్యులలో అక్షరజ్యోతులను వెలిగించేందుకు సంకల్పబద్ధులయ్యారు. 'చర్ఖా క్లాసు' సభ్యత్వాన్ని స్వీకరించి చర్ఖా ఉద్యమంతోపాటుగా జాతీయోద్యమంలో భాగంగా సాగిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా వ్యవహరించారు. సామాజిక ప్రగతికి ఆటంకం అవుతున్న రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఉద్దేశించబడిన 'జనజాగరణ' కార్యక్రమాలలో ఆమె భాగస్వామి అయ్యారు. బొంబాయి నగరం, ఆ పరిసర ప్రాంతాలలోని పేటలు, మురికివాడలలో నిరంతరం పర్యటిస్తూ, వయోజన విద్యా కార్యక్రమాలను పర్యవేక్షించసాగారు. ముస్లిం జనసాంద్రత గలిగిన ఆయా ప్రాంతాలలో కులుం సయానికి పెరుగుతున్న పలుకుబడిని గమనించిన ముస్లింలీగ్ కార్యకర్తలు ఆమెకు వ్యతిరేక ప్రచారాలకు దిగారు. ఆమె మీద నిందారోపణలు చేశారు. ముస్లిం జన సముదాయాలలో సయాని కార్యక్రమాల పట్ల విముఖత కలిగించేందుకు విఫల ప్రయత్నాలు చేశారు. ఖద్దరు ధరించి వయోజన విద్యా కార్యక్రమాల పేరిట ముస్లిం మహిళలను జాతీయ కాంగ్రెస్ వైపుకు సయానీ ఆకర్షిస్తున్నారని కొందరు ముస్లింలీగ్ నేతలు భావించి సమాంతర కార్యక్రమాలను నిర్వహించాలని ఆలోచనలు చేశారు. అటువంటి ప్రతికూల వాతావరణాన్ని కూడా ఏమాత్రం లెక్కచేయక దుష్ప్రచారాన్ని తన కార్యాచరణతో చాలా చాకచక్యంగా ఎదుర్కొని మరింత చురుగ్గా సయాని తన పని తాను చేసుకపోసాగారు. ఆమె వయోజన విద్యా పాఠకుల కోసం 'రహబర్' ఉర్దూ పక్షపత్రికను ప్రారంభించారు. స్వతంత్ర భారతదేశం అవతరించాక భవ్యభారతాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేస్తూ ఆమె వివిధ దేశాలు పర్యటించారు. జాతీయ అంతర్జాతీయ సమావేశాలలో భారత ప్రతినిధిగా పాల్గొన్న కులుం సయాని తన బహుముఖ ప్రజ్ఞతో మాతృభూమి ప్రతిష్టను ఇనుమడింప చేశారు. వయోజన విద్య వ్యాప్తి కార్యక్రమాలు, స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర, సమాజసేవ, భారత్-పాకిస్తాన్‌ల మైత్రి, తదితర అంశాలను స్పృశిస్తూ, *'ప్రౌఢ శిక్షా మేరే అనుభవ్'*, *'భారత్-పాక్ మైత్రి మేరే ప్రయత్న్'*, *'భారతీయ స్వతంత్ర సంగ్రాం మేఁ మహిళావోం కీ భూమిక'*, *'భారత్ మేఁ ప్రౌఢశిక్షా'* తదితర గ్రంథాలను రాశారు. ఆమె కృషికి గుర్తింపుగా 1959లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో గౌరవించింది. 1969లో నెహ్రూ లిటరసీ అవార్డు అందించి భారత రాష్ట్రపతి ఘనంగా సత్కరించారు. చివరిఘడియ వరకు మహిళల అభివృద్ధికి అంకితమైన కుల్సుం సయాని 1987 మే 27న కన్నుమూశారు.◆



KULSUM SAYANI (1900-1987)


Kulsum Sayani, who fought against social evils while participating in the Indian National Movement,was born on 21 October, 1900 in Gujarat. She met Mahatma Gandhi in 1917 along with her father. Since then she followed the path shown by Gandhi. She fought and for social reforms during the Indian National Movement. She married another famous freedom fighter Dr. Jaan Mohamad Sayani. As she got support from her husband, she took very active part in various activities of the Indian Freedom Struggle. She started teaching the illiterates and took membership in the Charkha Class. She also played a vital role in the 'Jan Jagaran' programmes of Indian National Congress to create awareness among the people on social evils. Sayani's activities covered Mumbai city and its suburbs. The leaders of the Muslim League could not digest her activities. They thought that she was attracting the poor towards Indian National Congress and decided to conduct parallel programmes to counter her efforts. Despite in this kind of hostile environment, she did not step back, but further intensified her activities. She started an Urdu fortnightly by name *'Rehbur'* (Helper) for the use of adult education readers. She extensively travelled to various countries and took part in several International conferences the repre-sentative of India. She wrote a number of books touching upon the subjects like adult education progra-mmes, role of the women in the Indian freedom movement, social service, Indo-Pak friendship etc. She penned books in Hindi language like '*Proudha Siksha mein Mere Anubhav*', '*Bharat-Pak Maitri - Mere Prayatn*', '*Bharateeya Swatantra Sangram mein Mahilaon ki Bhumika*', '*Bharat mein Proudh Siksha*'etc. The Government of India, recognizing the efforts of Sayani, honoured her with 'Padmasri' in 1959. And in 1969 with the Nehru Literacy Award by the President of India. Kulsum Sayani, who worked for the overall development of the women and society, passed away on 27 May, 1987.◆



KHAN ABDUL GHAFFAR KHAN


(1890-1988)

Source : Badsha Khan, Eknath Easwaran, Penguin, 1999.




ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ (1890-1988)

'సరిహద్దు గాంధీ'గా విఖ్యాతుడైన ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ 1890లో ప్రస్తుత పాకిస్తాన్‌లోని పెషావర్ జిల్లా, చార్‌సద్దా తహసిల్, ఉత్తమంజాయ్ గ్రామంలో జన్మించారు. తండ్రి ఖాన్ బెహ్రాం ఖాన్ ఉత్తమంజాయ్ గ్రామ సర్దార్. విద్యాభ్యాసం తరువాత బ్రిటిష్ సైన్యంలోని విభాగంలో చేరిన ఆయన తన భారతీయ సహచరుల పట్ల ఆంగ్లేయాధికారుల అనుచిత ప్రవర్తనను సహించలేక 1906లో సైన్యం నుండి వైదొలిగి 1908లో చదువుకోసం అలీఘర్ వెళ్ళారు. తల్లి కోరిక మేరకు తిరిగి స్వగ్రామానికి వచ్చి ప్రజల దుస్థితిని, ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అధ్యయనం చేశారు. ప్రజల ప్రగతికి విద్యా-వికాసాలే సోపానాలుగా భావించి మిత్రుడు అబ్దుల్ అజీజ్ సహకారంతో ప్రజాసేవా కార్యక్రమాలకు ఉద్యమించారు. ఆ దిశగా 1910లో ఉత్తమంజాయ్‌లో 'ఆజాద్ జాతీయ పాఠశాల'ను ప్రారంభించారు. ఈ పాఠశాల పరంపరను వాయవ్య సరిహద్దు ప్రాంతంలో ముమ్మరంగా సాగించారు. పఠాన్ల జీవితాలలో గుణాత్మక మార్పులకు, పలు సంస్కరణలకు ఆయన కారణమయ్యారు. 1919లో రౌలత్ వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనటం ద్వారా ఆయన జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1928 నాటి కలకత్తా సమావేశంలో మొట్టమొదటి సారిగా గాంధీజీని కలుసుకున్న ఆయన మహాత్ముని మాటను తన బాటగా స్వీకరించారు. 1929లో ఖుదా-ఏ-ఖిద్మత్‌గార్ (భగవత్సేవకులు) స్వచ్ఛంద సేవాసంస్థను స్థాపించారు. గఫ్ఫార్ ఖాన్ నిరంతర కృషి ఫలితంగా 'అనాగరికులు', 'మృగప్రాయులు', 'పులిలాంటి క్రూరులు', 'విశ్వాసఘాతకుడైన హంతకులు' అని ఆంగ్లేయుల శాపనార్థాలకు గురైన పఠాన్లు శాంతియుత భగవత్సేవకులు అయ్యారు. 1930లో పెషావర్‌లోని ఖిస్సాఖాని బజారును విచక్షణారహిత కాల్పులతో ఆంగ్ల పోలీసులు శవాలదిబ్బగా మార్చినా ప్రతిఘటనగా చిన్నరాయి ముక్కను కూడా ఆంగ్లేయాధికారులు, సైనికులు, పోలీసుల మీద విసరకుండా తుపాకిగుళ్ళకు ఎదురొడ్డి ప్రాణత్యాగాలతో భగవత్సేవకులు ప్రపంచ ప్రజల ప్రశంసలు అందుకుని చరిత్ర సృష్టించారు. 1931 మార్చి 31న కరాచిలో అఖిల భారత కాంగ్రెస్ సమావేశానికి ఖుదా-ఏ-ఖిద్మత్‌గార్ సభ్యులతో సహా హాజరైన గఫ్ఫార్ ఖాన్ ప్రత్యేక గుర్తింపు పొందారు. జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నందుకు 15 ఏండ్లు దుర్భర జైలుశిక్షను అనుభవించారు. 1947 మేలో విభజనను అంగీకరిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ చేసిన ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించి ముస్లింలీగ్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని 'మమ్మల్ని తోడేళ్ల పాల్జేశారు' అని గాంధీజీతో ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన చర్యల పట్ల ఆగ్రహించిన పాకిస్తాన్ ప్రభుత్వం గఫ్ఫార్ ఖాన్‌ను ద్రోహిగా పరిగణించింది. ఆ కారణంగా పాకిస్తాన్‌లో మరో 15 ఏండ్ల జైలు జీవితాన్ని, మరో ఆరేండ్ల ప్రవాస జీవితం గడపాల్సి వచ్చింది. 1987లో ఖాన్‌సాబ్ ఇండియా వచ్చారు. ఆ సందర్భంగా భారతరత్న అవార్డుతో భారతీయులు గౌరవించారు. చివరివరకు మహాత్ముని వారసుడిగా సాగిన 'సరిహద్దు గాంధి' ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ 1988 జనవరి 20న కాలధర్మం చేశారు.◆




KHAN ABDUL GHAFFAR KHAN (1890-1988)

Khan Abdul Ghaffar Khan, who was famous as the 'Frontier Gandhi', was born in 1890 in Uttamanzai village of Charsaddah tehsil in Peshawar district of Pakistan. His father Khan Behram Khan was the Sardar of his village Uttamanzai. He joined in the British Indian Army after completing his studies. But, he quit the army because of the misbehaviour of a British Officers towards Indian colleagues, in 1906. Later, he went to Aligarh to pursue his higher education. He returned to his native village as desired by his mother with out completing his studies. He made several tours in his area and observed the woes of the people. He thought that education the was only way for the development of the people. Thus, he started 'Azad National School' with the help of his friend Abdul Aziz in 1910 in Uttamanzai. His efforts led to the qualitative change in the lives of the Pathans. He entered into the Indian National Movement by participating in the Anti-Rowlatt agitation in 1919. He met Mahatma Gandhi in 1928 at Calcutta. Since then he followed the Gandhian ideology. He started a society named '*Khuda-i-Khidmatgar*' (Servants of God) in 1929. His services changed the image of the Pathans. Prior to his intervention, they were cursed by the British as 'uncivilized', 'beast like', 'cruel tigers', 'murderers' etc. Such a people became 'the Servants of God' with the efforts of Ghaffar Khan. When the British Police turned the Khissa Khani Bazar in Peshawar into a heap of corpses, 'the Servants of God' did not even pelt a single stone against police, but faced the bullets. Ghaffar Khan attended the All India Congress meeting at Karachi on 31 March, 1931 along with the volunteers of the '*Khuda-i-Khidmatgars*'. He spent 15 years in jail for participating in the Indian National Movement. He opposed the resolution passed by the Congress in May 1947 for the division of the nation, for which he had to face the ire of the leaders of the Muslim League. He expressed his anguish to Gandhi and said 'you left us to the wolves'. The Government of Pakistan was irked by his comments and declared him a covert and imprisoned him. As a result, Ghaffar Khan had to spend 15 more years in jail and 6 years in exile. The Government of India honoured him with the highest civilian award 'Bharat Ratna' in 1987. 'Frontier Gandhi' Khan Abdul Ghaffar Khan, who followed the path laid by Gandhiji till his end, passed on 20 January, 1988.◆




AMIR HYDER KHAN
(1900-1989)

Source : Swathantrsamaramlo Comunist Deshabhakthulu (Telugu), Parakala Pattabhiramarao, VPH, 2000.



అమీర్ హైదర్ ఖాన్ (1900-1989)

బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులను పారద్రోలడం మాత్రమే కాకుండా సామ్యవాద వ్యవస్థ నిర్మాణం లక్ష్యంగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని దక్షిణ భారత దేశానికి పరిచయం చేసిన అమీర్ హైదర్ ఖాన్ పాకిస్తాన్‌లో భాగమైన ఉత్తర పంజాబ్ రాష్ట్రంలోని గుజ్జర్‌ఖాన్ ప్రాంతానికి చెందిన కలియన్-సియలిన్ గ్రామంలోని సామాన్య రైతు కుటుంబాన 1900లో జన్మించారు. ఇల్లు వదలి పెట్టి వెళ్ళిన పెద్దన్నను వెతుక్కుంటూ ఆయన బయలుదేరారు. చివరకు బొంబాయి చేరుకుని లండన్ వెడుతున్న నౌకలో కూలి పనిచేస్తూ తోటి పిల్లలకు కూలి విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి విజయం సాధించారు. 1919లో న్యూయార్క్‌లో గదర్ పార్టీతో పరిచయం ఏర్పడటంతో అమెరికాలో ఏర్పడిన 'భారత స్వాతంత్ర్య మిత్రమండలి'లో చేరడం, జపాన్‌లో ఉన్న విప్లవకారుడు రాస్ బిహారి బోస్‌ను కలవడంతో బ్రిటిష్ పోలీసుల కన్ను ఆయన మీద పడింది. ఆయనను అరెస్టు చేయగా అమెరికన్ నావికుల ప్రమేయంతో బయటపడి తిన్నగా అమెరికా చేరుకున్నారు. కార్మికుల అనుకూల సంస్థ 'అమెరికన్ వర్కర్స్ పార్టీ'లో సభ్యత్వం స్వీకరించి, ఆ పార్టీ సహకారంతో రష్యా వెళ్ళారు. అక్కడ కమ్యూనిజాన్ని అధ్యయనం చేస్తూ గడిపిన ఆయన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న స్వదేశీయులతో కలసి సామ్రాజ్యవాద శక్తులను ఎదుర్కొవాలన్న నిర్ణయానికొచ్చారు. ఆ సమయంలో భారతదేశంలో ఉప్పు సత్యాగ్రహం సాగుతుంది. ఆ ఉద్యమంలో పాల్గొనేందుకు 1930 చివరి భాగంలో ఆయన మారువేషంలో మాస్కో నుండి బొంబాయి వచ్చి అక్కడి నుండి మద్రాస్ చేరుకున్నారు. మద్రాసు కేంద్రంగా దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించేందుకు నడుంకట్టారు. ఆ క్రమంలో ఆయనకు తారసపడ్డ కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్యలను స్వయంగా వెతుక్కుంటూ వెళ్ళి కమ్యూనిస్టు ఉద్యమాన్ని వారికి పరిచయం చేశారు. అటు జాతీయోద్యమ కార్యక్రమాలు, ఇటు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నమైన దాదా అమీర్ హైదర్ ఖాన్‌ను 'అత్యంత ప్రమాదకారి'గా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను పలుమార్లు జైళ్ళ పాల్జేసింది. ఒకసారి ఆయన జైలులో ఉన్నప్పుడు సుభాష్ చంద్ర బోస్‌తో పరిచయం కలిగింది. ఆ పరిచయం వారి మధ్యన స్నేహంగా మారింది. 1941లో బ్రిటిష్ పాలకుల కళ్ళుగప్పి నేతాజీ జర్మనీ వెళ్ళినప్పుడు ఆ స్నేహం ఎంతగానో ఉపయోగపడింది. ఆ తరువాత 1945లో అమీర్ హైదర్ ఖాన్ పాకిస్తాన్‌లోని తన స్వగ్రామానికి వెళ్ళారు. ఆక్కడ నుండి సాగిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలలో ఆయన పాల్గొన్నారు. భారత విభజన తరువాత పాకిస్తాన్‌లో ప్రజల పక్షంగా జరిగిన పలుపోరాటాలలో ఆయన పాల్గొని పాకిస్తాన్ ప్రభుత్వం ఆగ్రహానికి గురయ్యారు. పాకిస్తాన్ కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ పాత్ర వహించారు. 1988లో భారతదేశం వచ్చి కమ్యూనిస్టు మిత్రులను కలుసుకుని దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమం వికసించిన తీరు తెన్నులను తెలుసుకుని ఆనందించిన దాదా అమీర్ హైదర్ ఖాన్ 1989 డిసెంబర్ 26న రావల్పిండిలో చివరిశ్వాస విడిచారు.◆



AMIR HYDER KHAN (1900-1989)

Amir Hyder Khan, who fought not only against British Imperialism but also to establish socialist order of the society, and introduced the Communist movement to South India, was born in 1900 in a small peasant family at Kalian Sialian village in Gujjar Khan region of North Punjab Province, which is now in Pakistan. He left his house in search of his eldest brother, who went out of the house. He reached Bombay, where he worked in a London bound ship. He fought with the management for the injustice done to his co-workers and succeeded. Meanwhile, he reached New York in 1919. He got acquainted with the Gadar Party and joined the Indian Independence Friends' Council. He met the revolutionary leader Ras Bihari Bose, who was in Japan. This led to his arrest by the British Police. But, he could escape with the help of the American Mariners and reached America. Later, he joined the American Workers' Party, which was a pro-labour organization. Amir Khan went to Russia with the help of the Gadar party, where he studied Communism. He decided to join the freedom fighters in India to fight against the British. At that time, Salt Satyagraha was going on in India. To participate in that movement, he travelled to India from Moscow in disguise. He reached Bombay, from where he went to Madras. He took initiative to build Communist Movement in South India from Madras as his center. During that time, he met Kambhampati Satyanarayana and Puchchalapalli Sundariah, who became stalwarts of the communist party in later period. Since then he actively participated in the Indian National Movement as well as Communist movement. The British Government branded him as a 'very dangerous person' and imprisoned him several times. Once during his stay in the Jail, he met Netaji Subhash Chandra Bose, who was also an inmate there. Soon they became friends. Amir Hyder Khan helped Nethaji in his journey to Berlin in disguise, which was termed as 'Great Escape'. Later on, Amir Hyder Khan reached his native place in 1945 and took part in Anti-British agitations. He took very active part in the Pakistan Communist Party. In 1988 He visited India and met his Communist comrades. Amir Hyder Khan passed away on 26 December, 1989 in Rawalpindi with great satisfaction over the spread of Communist Movement in South India.◆



MASUMA BEGUM
(1902-1990)

Source : Mahilavaranam-Woman Scape, ASMITHA, Secunderabad, 2001.



మాసుమా బేగం (1902-1990)

'ఆంధ్రప్రదేశ్ తొలి మంత్రివర్గంలో ప్రథమ మహిళా మంత్రి, మొదటి ముస్లిం మంత్రి, మొత్తం భారత దేశంలోనే మంత్రిపదవిని నిర్వహించిన మొట్టమొదటి ముస్లిం మహిళ' మాసుమా బేగం 1902లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో జన్మించారు. తల్లి తయ్యిబా బేగం (Tyaba Begum Bilgrami) మంచి విద్యావంతురాలు. తండ్రి ఖదీఫ్ జంగ్ (Khadif Jung) ఉన్నతాధికారి. హైదరాబాద్‌లోని మహబూబియా బాలికల పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఆమె 1922లో సమీప బంధువు హుసైన్ అలీ ఖాన్‌ను వివాహమాడారు. మంచి విద్వత్తు, స్వతంత్ర, ఉదార భావాలు గల వ్యక్తి భర్తగా లభించటంతో సమాజ సేవా కార్యక్రమాలలో మాసుమా ఉత్సాహంగా పాల్గొన్నారు. 1921లో విద్యావ్యాప్తి ప్రధాన లక్ష్యంగా కృషిచేస్తున్న అంజుమన్‌కు అధ్యక్షురాలుగా ఆమె ఎన్నికయ్యారు. విద్యావ్యాప్తి కోసం మాత్రమే కాకుండా సంఘసేవా కార్యక్రమాలు, సామాజిక రుగ్మతల నివారణకు ఆమె నడుంకట్టారు. పలు విద్యా, సాంఘిక సేవా సంస్థల ఏర్పాటుకు కృషి చేయడమే కాకుండా ఆయా సంస్థలలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. ప్రధానంగా మహిళాసంఘాల కార్యక్రమాలకు ఎక్కువ సమయాన్ని కేటాయించిన మాసుమా బేగం వివిధ జాతీయ-అంతర్జాతీయ మహిళా-ప్రజాసంఘాలలో ఉన్నత స్థాయి పదవులను నిర్వహించారు. జాతీయ సేవా భావాలు గల ఆమె భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపుతూ జాతీయోద్యమంలో భాగంగా ఉనికిలోకి వచ్చిన పలు ప్రజా, మహిళా సేవా సంస్థల ఏర్పాటులో మాత్రమే కాకుండా ఆయా సంస్థల కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. అటు సమాజ సేవా కార్యక్రమాల ద్వారా, ఇటు రాజకీయ కార్యక్రమాల వైపు మొగ్గు చూపిన కారణంగా ప్రజల, ప్రముఖుల మన్ననలు పొందారు. 1952లో తొలిసారిగా, ఆ తరువాత 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా మాసుమా బేగం విజయం సాధించారు. ఈ విజయాల ద్వారా ఆమెకు ఎనలేని కీర్తిప్రతిష్టలను తెచ్చిపెట్టిన పదవులు లభించాయి. 1957లో Congress Legislative Party Deputy Leader గా ఆమె నియమితులయ్యారు, Member-in-Charge-International Relations గా నియుక్తులయ్యారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమం, ముస్లిం ఎండోమెంట్స్‌శాఖ మంత్రి పదవి మాసుమా బేగంకు లభించింది. 1960 నుండి 1962 వరకు పదవీబాధ్యతలను ఆమె సమర్థవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ తొలి మంత్రివర్గంలో ప్రథమ మహిళా మంత్రిగా, మొట్టమొదటి ముస్లిం మంత్రిగా, మొత్తం భారతదేశంలోనే మంత్రిపదవిని నిర్వహించిన మొదటి ముస్లిం మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. 1962 ఎన్నికల్లో ఆమె ఓటమిని చవిచూశారు. ఆ పరాజయం తరువాత ఆమె పూర్తిగా సేవాకార్యక్రమాలకు పరిమితం అయ్యారు. 1974లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను సత్కరించి గౌరవించింది. చివరివరకు ప్రజల, ప్రధానంగా మహిళల సేవా కార్యక్రమాలలో నిమగ్నమైన మాసుమా బేగం 1990లో కన్నుమూశారు.◆



MASUMA BEGUM (1902-1990)

Masuma Begum, who was the first women Minister in the Council of Ministers of Andhra Pradesh, and the first Muslim woman minister in the country, was born in 1902 in Hyderabad, the present capital of Andhra Pradesh. Her father Khadif Jung was a bureaucrat and her mother Tyaba Begum Bilgrami was a well educated lady. Masuma Begum had her education in the Mehabubia Girls' High School in the city of Hyderabad. She married Hussain Ali Khan in 1922, who was a very close relative of her family. Masuma Begum's husband was a well educated scholar with liberal ideas; As such, she could participate actively in social service programmes. Masuma got elected as the President of 'Anjuman', which was started with an ambition to spread education among the people in general and amoung the women in particular. She did not confine herself to the field of education alone, but also took part very actively in social reforms movements and social service programmes, influenced by the Indian National Movement. She worked for the establishment of several educational, social service and women's welfare organisations. Masuma held several key posts in different national and international women's and social organisations. Her social service activities brought her good reputation, which proved helpful in her political career. She got elected to the Andhra Pradesh Legislative Assembly in 1952 and 1957. Masuma became the Deputy Leader of the Congress Legislative Party in 1957 and was appointed as the Member-in-Charge for the International Affairs. Later, she became the Minister for Social Welfare and Muslim Endowments in the Cabinet led by Damodaram Sanjeevaiah. She continued in that post from 1960 to 1962. She created history as the first Muslim woman in India to become a minister. But, she distanced herself from active politics after her defeat in elections held in 1962. Since then she, totally dedicated herself to the social welfare programmes. She was honoured by the Government of India with 'Padmasree' in 1974. Masuma Begum, who dedicated her life mainly for the welfare of women and people, breathed her last in 1990.◆



MIAN AKBAR SHAH
(1889-1990)

Source : The Great Escape, Sisir Kumar Bose, Nethaji Research Bureau, Calcutta, 2000.



మియాన్ అక్బర్ షాహ్ (1889-1990)

స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో 'ది గ్రేట్ ఎస్కేప్' గా అభివర్ణించబడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'కలకత్తా-బెర్లిన్' సాహస ప్రయాణానికి తోడ్పాటు ఇచ్చిన యోధులు మియాన్ అక్బర్ షాహ్ ప్రస్తుత పాకిస్తాన్‌లోని Khyber-Pakhtunkhwa ప్రాంతానికి చెందిన నౌషేరా జిల్లా బద్రషి (Badrashi) గ్రామాన 1889లో జన్మించారు. ఉన్నత విద్య తరువాత ఆయన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌తో కలసి 'ఖుదా-యే-ఖిద్మత్‌గార్' సంస్థ స్థాపనలో ప్రముఖ పాత్ర వహించారు. వాయవ్యసరిహద్దు ప్రాంతంలో ఆ సంస్థ విస్తరణకు అయన పాటుపడ్డారు. అబ్దుల్ గఫార్ ఖాన్‌తో కలసి పఠాన్ విద్యాభివృద్ధి, ఆ జాతిజనులలో చైతన్యం సంస్కరణకు మియాన్ అక్బర్‌షాహ్ ఎనలేని కృషి చేశారు. 1920లో మౌల్వీ అబ్దుల్ బారి ఫిరంగి మహాల్ ఇచ్చిన 'హిజ్రత్' (వలస) పిలుపు మేరకు ఇండియా బయట నుండి బ్రిటిషర్ల మీద యుద్ధం సాగించాలన్న లక్ష్యంతో వలస వెళ్ళిన సాహసికులతో కలసి మియాన్ అక్బర్ షాహ్ ఆఫ్గనిస్థాన్‌కు హిజ్రత్ చేశారు. ఆఫ్గనిస్థాన్ అధినేత అమానుల్లా వారిని తన దేశంలోకి అనుమతించక పోవడంతో అక్బర్ షాహ్ అటునుండి రష్యా వెళ్ళారు. రష్యాలో కమ్యూనిజంను అధ్యయనం చేసిన స్వదేశం వచ్చారు. స్వదేశం రాగానే పెషావర్ కుట్రకేసులో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టుచేసి మూడేండ్లపాటు జైలుశిక్ష విధించింది. శిక్షాకాలం ముగిశాక ఆయన అలీఘర్ విశ్వవిద్యాలయం నుండి 1930 న్యాయశాస్త్రంలో పట్టా పొంది పెషావర్ పట్టణంలో న్యాయవాదిగా స్థిరపడ్డారు. ఆ తరువాత వాయవ్య సరిహద్దు ప్రాంతంలో సాగిన స్వాతంత్ర్యోదమంలో భాగస్వామిగా, సమసమాజం లక్ష్యంగా ఆయన తన కార్యక్రమాలను పునఃప్రారంభించారు. ఈ క్రమంలో పలుమార్లు ప్రభుత్వ నిర్బంధాలకు, అరెస్టులకు గురయ్యారు. జైలుశిక్షలు అనుభవించారు. 1939లో సుభాష్ చంద్రబోస్ స్థాపించిన 'ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్'లో చేరి ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాయవ్యసరిహద్దు ప్రాంతంలో తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. 1941 జనవరిలో కలకత్తా నుంబి బెర్లిన్‌కు సుభాష్ చంద్రబోస్ సాగించిన 'గ్రేట్ ఎస్కేప్' రూపకల్పన నుండి అమలు వరకు ప్రధాన పాత్ర నిర్వహించారు. సుభాష్ కలకత్తాలోని స్వగృహం నుండి బయలుదేరినాక ఆయనను పెషావర్ చేర్చడానికి అవసరమైన ఏర్పాట్లను చేసి బోస్‌ను భద్రంగా అఫ్ఘనిస్తాన్ సరిహద్దులను దాటించారు. ఆనాటి సాహసిక చర్యకు ఆగ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం 1941 ఏప్రిల్ మాసంలో అక్బర్ షాహ్‌ను నిర్భదించి పలు జైళ్ళకు తరలించి, అనేక ఇక్కట్లు పెట్టి చివరకు 1943లో విడుదల చేసింది. ఆ తరువాత స్వస్థలం చేరుకుని స్వేచ్ఛ-సామ్యవాద వ్యవస్థ స్థాపన ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్న అక్బర్ షా వాయవ్య సరిహద్దు ప్రాంతంలో 'ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్' ప్రధాన నాయకుడిగా నిర్బంధాలు, అరెస్టులు, జైలుశిక్షలు అనుభవిస్తూ ప్రజాపక్షంగా సాగారు. 1951లో ఆయన శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత నౌషేరా ప్రాంత రాజకీయాలకు పరిమితమై, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాల పట్ల శ్రద్ధచూపుతూ వచ్చిన మియాన్ అక్బర్ షాహ్ 18 ఏప్రిల్ 1990లో కన్నుమూశారు.◆



MIAN AKBAR SHAH (1889-1990)

Mian Akbar Shah, who extended all his help to Subhash Chandra Bose during his adventurous journey from Calcutta to Berlin which is described as 'the great escape' in the history of Independence Movement, was born in Badrashi, a village in Nowshera district in Khyber-Pakhtunkhwa province of Pakistan, on 18 January, 1899. After completing higher education he became a close associate of Khan Abdul Gaffar Khan and took active part in organising *'Khuda-e-Khidmathgar'* in North West Frontier Region. He went to Afghanistan along with a group of patriots in response to 'Hijrath' call given by Moulvi Abdul Bari Fhirangi Mahal in 1920. They are intended to wage war against the British from outside India. From there Akbar shah went to Russia, since they were not allowed into Afghanistan. He studied Communism in Russia and returned to India. Soon after coming to India, the British government arrested him in Peshawar conspiracy case and sentenced him to three years Imprisonment. After release he once again continued his studies and obtained law degree in 1930. He settled in Peshawar as an advocate. Akbar restarted his activities for Independence and secularism. He was arrested and imprisoned several times as a result of his political activities. In 1939 he joined 'All India Forward Bloc' and intensified his activities against the British in North West Frontiers Region. He played a major role from planning to execution of the 'great escape' of Subhash Chandra Bose from Calcutta to Berlin, in 1941. He helped Bose in crossing Afghanistan Border safely with the help of his comrades. Angered at this adventurous action, the British Government arrested Akbar Shah in April 1941. He was shifted to several jails, put to several hardships and was finally released in 1943. Subsequently Mian Akbar shah reached his native place and started working for Independence and for socialist society, as a prominent leader of All India Forward Bloc in NWFP. In 1951 he was elected as a Member of Assembly. Later, he concentrated on Local politics and reconstruction of villages in Nowshera district. He faced arrests and imprisonments during his struggles for the rights and welfare of people. Mian Akbar Shah breathed his last on 18 April, 1990.◆



MOHAMMAD GHOUSE KHATOON

(-1990)

Source : Andhra Prabha, Telugu Daily, Vijayawada.




మొహమ్మద్ గౌస్ ఖాతూన్ (-1990)

భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్ష, పరోక్ష కార్యాచరణ కలిసికట్టుగా సాగగా, పరోక్ష కార్య కలాపాలకు త్యాగం, సమర్పణ, సహనం, ఓర్పు, సాహసం పంచప్రాణాలు కాగా, ఆ లక్షణాలన్నిటినీ పుణికి పుచ్చుకున్న మొహమ్మద్ గౌస్ ఖాతూన్ స్వాతంత్ర్య సమర యోధులు ముహమ్మద్ గౌస్ బేగ్ జీవిత సహచారిణి. ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా బాపట్ల పట్టణం బిడ్డ. జాతీయోద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానంపొంది మహాత్ముని అభినందనలు అందుకున్న 'చీరాల-పేరాల పోరాటం', 'పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమం', 'ఉప్పు సత్యాగ్రహం'లో చురుగ్గా పాల్గొన్న భర్తకు ఆమె చివరివరకు అండగా నిలిచారు. జాతీయోద్యమ నేతలు భోగరాజు పట్టాభిసీతారామయ్య, దుర్గాబాయమ్మ, టంగుటూరి ప్రకాశంపంతులు లాంటి ప్రముఖులకు తన ఇంట ఆశ్రయం, ఆతిథ్యం కల్పించి ఆమె ఆదుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పట్ల ఎంతో ఆదరణ, ఆప్యాయతలు చూపారు. ఆమె ఇల్లు జాతీయోద్యమ నేతలకు, ఉద్యమకారులకు స్వంత ఇల్లయ్యింది. జాతీయోద్యమ కార్యకలాపాల రూపకల్పనకు ఆమె ఇల్లు సురక్షిత కేంద్రస్థానంగా మారింది. 1921 నాటి ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో గౌస్ బేగ్‌ను ప్రభుత్వం అరెస్టు చేసి జైలుశిక్ష, జరిమానా విధించింది. జరిమానా కట్టడానికి చేతిలో చిల్లిగవ్వ లేని సమయంలో ఖాతూన్ తన ఆభరణాలను అమ్మి జరిమానా కట్టారు. గుంటూరు జిల్లా, పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించిన గౌస్ బేగ్‌ను మరోసారి అరెస్టు చేసిన ప్రభుత్వం ఏడాది జైలు, వెయ్యి రూపాయల జరిమానా విధించగా, ఆమె చివరకు తన వంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను అమ్మి జరిమానా చెల్లించారు. సంపన్న కుటుంబం నుండి వచ్చినా ఆడంబరాలెరుగని గౌస్ ఖాతూన్ ఆ తర్వాత మరెప్పుడూ బంగారం ధరించలేదు. శాసనోల్లంఘన ఉద్యమంలో గుంటూరు జిల్లా ఉద్యమ బాధ్యతలను చేపట్టిన గౌస్ బేగ్ మీద ఆగ్రహించిన ప్రభుత్వం ఆస్తిపాస్తులను జప్తు చేసింది. ఆర్థిక పరిస్థితులు పూర్తిగా దిగజారినా, కడగండ్లు చుట్టుముట్టినా చలించని ఖాతూన్ మాతృభూమి రుణం తీర్చుకునే అవకాశం ఈ విధంగానైనా లభించిందని సంతోషించారు. జాతీయోద్యమం కారణంగా బంగారం, నగదు నట్రా, పొలం పుట్రా అంతా కర్పూరంలా కరిగిపోయినా, దారిద్ర్యం చుట్టుముడుతున్నా అన్నింటినీ గౌస్ ఖాతూన్ బేఖాతర్ అన్నారు. మాతృభూమి సేవలో సర్వం త్యాగం చేయగలిగిన అదృష్టం తమ కుటుంబానికి లభించిందంటూ ఆమె ఆనందించారు. జాతీయోద్యమంలో పాల్గొంటున్న ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తమ తమ కుటుంబాలను వదలి వచ్చి బ్రిటిష్ ప్రభుత్వపు కిరాకత్వానికి గురవుతున్నప్పుడు, ఆ మాత్రం సేవలందించి మాతృభూమి రుణం తీర్చుకోలేకపోతే ఎలా? అని ప్రశ్నించిన గౌస్ ఖాతూన్ తన భర్త జైలు కెళ్ళిన ప్రతిసారి ఎంతో గర్వించారు. స్వదేశీ వస్త్రధారణకు, స్వదేశీ వస్తు వినియోగానికి ఆమె అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఖాదీ ధరిస్తూ, చివరి వరకు ఖాదీ ప్రచారంలో శ్రద్ధగా పాల్గొన్న మొహమ్మద్ గౌస్ ఖాతూన్ 1990 నవంబరు 20న తనువు చాలించారు.◆



MOHAMMAD GHOUSE KHATOON (-1990)

Mohammad Ghouse Khatoon, who contributed indirectly to Indian national movement with her good qualities such as sacrifice, dedication, tolerance, endurance and courage, was the wife of the freedom fighter Mohammad Ghouse Baig. She belongs to Bapatla Town of Guntur dist, Andhra Pradesh. She supported her husband who took very active part in Chirala -Perala Agitation, Pedanandipadu Non payment of taxes and Salt Sathyagraha Movements, which had their own place in the history of the Indian Freedom Movement and which were also praised by Mahatma Gandhi. She played a supporting role in the National Movement, providing shelter to leaders of Indian National Congress like Bhogaraju Pattabhi Seetaramiah, Durga Bai Deshmukh, Tanguturi Prakasham Pantulu. She was very kind and affectionate towards the leaders and activists of the Indian National Congress. In those days, her home was the care of address and shelter home for many leaders and activists of Indian National Movement. Her husband Ghouse Baig was jailed for participating in the Khilafat and Non Cooperation Movement in 1921. When the British Government also imposed heavy fine on him, Khatoon paid the fine by selling her own Jewellery. She also paid fine by selling her remaing jewellery when her husband was once again arrested for participating in the Pedanandipadu Non payment of Tax Movement. Ghouse Khatoon, though hailed from a wealthy family, lived a simple life. After selling her ornaments to pay the fine imposed on her husband, she never wore any jewellery again. When her husband Ghouse Baig took part in the Civil Disobedience Movement, the Government seized his properties. Though the financial conditions of her family deteriorated, Khatoon did not worry, rather felt happy that even in that way she was able to serve the nation. She cared little even when her family lost all its immovable properties. She felt very happy for the opportunity she got to sacrifice for the nation. She also felt proud of her husband for getting arrested again and again in the Indian National Movement. Mohammad Ghouse Khatoon, who was keen on the Khadi Movement and committed to wearing Khadi till her last breath, passed away on 20 November, 1990.◆



COLONEL MEHBOOB AHMAD

(1920-1992)

Source : Photo provided by Dr. Imran Vali Ahmad, son of Colonel Mehaboob Ahmad on 01.04.2013.




కల్నల్ మెహబూబ్ అహ్మద్ (1920-1992)

'నా'ది ఒక్క జన్మ మాత్రమే, నాకు మరో వంద జన్మలున్నా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ కోసం స్వచ్ఛందంగా అర్పించేవాడ',నుఅంటూ మాతృభూమి విముక్తి ప్రధాన లక్ష్యంగా బర్మా యుద్ధ రంగంలోకి పరుగులెత్తిన 'భారత జాతీయ సైన్యం'లో ప్రధాన పాత్ర వహించిన యోధులు కల్నల్ మెహబూబ్ అహమ్మద్. ఆయన బీహార్ రాష్ట్రం పాట్నాలోని చౌహట్‌లోని విద్యావంతుల కుటుంబంలో 1920 మార్చి 19న జన్మించారు. మహబూబ్ అహమ్మద్ తల్లి బేగం హస్మత్ జహాన్, తండ్రి ఖాన్ బహదూర్ డాక్టర్ వలి అహమ్మద్. స్థానికంగా ప్రాథమిక విద్య పూర్తి చేసిన మెహబూబ్ అహ్మద్ డెహరాడూన్ లోని 'ఇండియన్ మిలటరీ అకాడమీ'లో సైనిక విద్య గరిపారు. ఆ తరువాత 1939లో ఆయన బ్రిటిష్ భారత సైన్యంలో చేరి కెప్టన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1939లో ఆరంభమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం సందర్భంగా మెహబూబ్ అహమ్మద్ తన సైనిక దళాలతో కలసి మలయాకు వెళ్ళారు. జపాన్, బ్రిటిష్ సైన్యాల మధ్య జరిగిన యుద్ధంలో భాగంగా బ్రిటిష్ సైన్యం బర్మాలోని కోటభారూ వద్ద జపాన్ చేతిలో పరాజం పాలయ్యింది. ఆ ఓటమితో బ్రిటిష్ భారత సైన్యంలోని కెప్టన్ మహబూబ్ అహమ్మద్ ఇతర అధికారులు, సైనికులతోపాటుగా జపాన్ 'యుద్ధ ఖైదీలు' అయ్యారు. ఆ క్రమంలో 1941లో కెప్టన్ మోహన్ సింగ్ ఏర్పాటుచేసి 'భారత జాతీయ సైన్యం'లో ఆయన చేరారు. భారత జాతీయ సైన్యాన్ని సుభాష్ చంద్రబోస్ పునరుద్దరించాక ఆయన 'కల్నల్'గా పదోన్నతి పొంది బాధ్యతలను చేపట్టారు. భారత జాతీయ సైన్యం ప్రధాన కార్యాలయంలో మహబూబ్ అహమ్మద్ 'సైనిక కార్యదర్శి'గా బాధ్యతలు చేపట్టారు. భారత జాతీయ సైన్యం ప్రధాన కార్యాలయంలోని ప్రత్యేక సేవల విభాగం అధికారిగా తన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. ద్వితీయ ప్రంచ సంగ్రామంలో జపాన్ పరాజయం తరువాత ఏర్పడిన ప్రతికూల వాతావరణంలో భారత జాతీయ సైన్యానికి అవసరమగు, అహారపదార్థాలు, యూనిఫాంలు, ఆరోగ్యసౌకర్యాలు కల్పించడం, ఆనారోగ్యం వాతపడిన సైనిక యోధులకు సత్వరం చికిత్స అందించడంలో అహర్నిశలు శ్రమించారు. భారత జాతీయ సైన్యంలో పిన్నవయస్కుడైన సైన్యాధికారిగా కార్యదక్షత చూపిన కల్నల్ మెహబూబ్ 1945లో ఇతర భారత జాతీయ సైన్యాధికారుల తోపాటుగా అరెస్టు అయ్యారు. ఆయన ఢిల్లీలోని ఎఱ్ఱకోటలో జరిగిన సైనిక విచారణను ఎదుర్కొన్నారు. 1954లో భారత ప్రభుత్వం ఆయనను ఇరాక్ దౌత్యవేత్తగా నియమించాక, ఆ క్రమంలో పలు బాధ్యతాయుత పదవులను ఆయన జాతీయ-అంతర్జాతీయ రంగంలో నిర్వహించారు. భారత దౌత్యవేత్తగా, ప్రత్యేక సేవల అధికారిగా, సంచాలకునిగా, హై కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రతి రంగంలోనూ ఆయన తనదైన ప్రతిభతో ప్రజల-ప్రభుత్వాధినేతల మన్ననా పొందారు. 1980లో ఉద్యోగ విరమణ గావించిన మెహబూబ్ అహమ్మద్ స్వస్థలం పాట్నాలో స్థిరపడ్డారు. అనాటి నుండి పలు సాహిత్య, సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్న కల్నల్ మెహబూబ్ అహమ్మద్ 1992 జూన్ తొమ్మిదిన కన్నుమూశారు.◆



COLONEL MEHBOOB AHMAD (1920-1992)

Colonel Mehaboob Ahamed, who declared ' I have only one birth. If I had another thousand births, I would voluntarily submit them all to Subhas Chandra Bose to achieve his aim' played an important role in Indian National Army for the emancipation of the motherland India, was born on 19 March, 1920 in Chouhat in Patna of Bihar state. His mother was Begum Asmath Jahan and his father Khan Bahadur Doctor Vali Ahmad. Mehboob Ahmad completed his education at Indian Military Academy in Deharadun and joined Indian Army as a captain in 1939. He was sent to Malaya warfare as a British Army officer during Second World War which started in 1939. He was taken as a prisoner of war along with other officers and soldiers when the British Indian Army faced defeat in the hands of Japan at Kota Bharu. Later in 1941, he joined Indian National Army formed by Captain Mohan Singh. In 1943, when Subhas Chandra Bose came to Rangoon from Germany and took up the reins of Indian National Army, Mehboob was promoted as 'Colonel'. Later he was appointed as 'Army Secretary' in INA. He played an important role as a coordinator between Indian National Army, Azad Hind Government and its leader Subhas Chandra Bose. As the army secretary of INA, he was always very close to Nethaji and was privy to all the major decisions taken by Bose. When INA was facing untold sufferings in the adverse atmosphere of Burma warfare due to the setback of Japan in the world War, he worked round the clock in providing the required food, uniforms, medicines and medical facilities and timely treatment to the injured and sick soldiers. Colonel Mehboob who won the admiration of Subhas and other superior officers as a young and efficient army officer, was arrested along with other INA officers in 1945. Later he faced the trial in Red Fort. Post Independence, Government of India appointed him as a diplomat to Iraq. As a diplomat, officer on special duty, director and High Commissioner he discharged his duties with the proven ability at home and abroad and won accolades from people as well as Heads of Governments. He left his powerful imprint on all the fields he touched. After retirement in 1980, he settled down in his native place Patna. Ever since he kept participating actively in literary, social activities of Bihar. Colonel Mehboob Ahmad breathed his last on 9 June, 1992.◆



MOULANA MINNATHULLA RAHAMANI
(1912-1991)

Source : Photo provided by Imarat Shariah, Phulwari Sharif, Patna, Bihar, 2013.




మౌలానా మిన్నతుల్లా రహమాని (1912-1991)

మాతృభూమిని బానిస బంధనాల నుండి విముక్తం చేయడానికి ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఆశ్రయం కల్పిస్తూ జాతీయోద్యమ ప్రచారకార్యక్రమాలను నిర్వహణకు తన 'ఖాన్‌ఖా రహమాని' రహస్యకేంద్రంగా మార్చి, జాతీయోద్యమంకారులకు సహకరించిన మౌలానా మిన్నతుల్లా రహమాని బీహార్ రాష్ట్రంలో 1912లో జన్మించారు. జాతీయోద్యమంలో పాల్గొనడం ప్రతి ముస్లిం విధి అంటూ ఆంగ్లేయ ప్రభుత్వం మీద ఉద్యమించాల్సిందిగా ముస్లింలకు పిలుపునిచ్చిన మిన్నతుల్లా ఒక క్రమబద్ధమైన ప్రణాళికతో జాతీయోద్యమంలో పాలుపంచుకున్నారు. బీహార్ రాష్ట్రం నుండి సంపూర్ణ స్వరాజ్యం కోసం పోరాడుతున్న ప్రతిఒక్కరికి చేయూత మౌలానా మిన్నతుల్లా రహమాని ఇచ్చారు. ఆ కారణంగా ఆంగ్లేయ ప్రభుత్వం ఆగ్రహానికి గురైన మిన్నతుల్లా రెండుసార్లు కారాగారవాస శిక్షను అనుభవించారు. జాతీయోద్యమ ప్రచార కార్యక్రమాల కోసం అవసరమగు ప్రచార సామగ్రి 'ఖాన్‌ఖా రహమాని'లో రూపుదిద్దుకుని బీహార్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు రహస్యంగా సరఫరా అయ్యేది. మహాత్మా గాంధి ఇరత ప్రముఖ జాతీయోద్యమకారులు మౌలానా మిన్నతుల్లా నిర్వహిస్తున్న 'ఖాన్‌ఖా'ను పలుమార్లు సందర్శించారు. ఆయన కారాగారవాస శిక్షను అనుభవించాక జాతీయోద్యమ కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా ప్రజలను మిన్నతుల్లా నేరుగా ఉద్బోధ సాగించారు. ఆంగ్ల ప్రభుత్వ పీడన నుండి రక్షణ పొందడానికి జాతీయోద్యమకారులకు 'ఖాన్‌ఖా' ఆయన పర్యవేక్షణలో ఆశ్రయదుర్గంగా మారింది. 1934లో బీహార్ రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించినప్పుడు సహాయకార్యక్రమాల నిర్వహణకు మౌలానా మిన్నతుల్లా 'ఖాన్‌ఖా' ప్రధాన కేంద్రమయ్యింది. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఖాన్ అబ్దుల్ గఫార్ తదితర నేతలు 'ఖాన్‌ఖా' కేంద్రంగా జరిగిన పలు కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. జమాత్-ఉలేమా-యే-హింద్ నిర్వహిస్తున్న జాతీయోద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్న మౌలానా మిన్నతుల్లా 1936లో 'ముస్లిం ఇండిపెండెంట్ పార్టి' అభ్యర్థిగా ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. 1940 నాటి ముస్లింలీగ్ విభజన తీర్మానాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆంగ్లేయ ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, జాతీయోద్యమ కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో తోడ్పాటు అందిస్తూ 1947 వరకు మిన్నతులాల ఆయా కార్యక్రమాలో పాల్గొన్నారు. స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడ్డాక ఆయనను రాజ్యసభకు ఎంపికచేయాలని సంకల్పించిన జవహర్‌లాల్ నెహ్రూ ఆ విషయాన్ని బీహార్ ముఖ్యమంత్రి క్రిష్ణ సింగ్ ద్వారా ప్రయత్నించగా మౌలానా మిన్నతుల్లా సున్నితంగా ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. ఆ తరువాత ఇస్లామిక్ జ్ఞాన సముపార్జనకు 'ఖాన్‌ఖా రహమాని'ని ప్రధాన కేంద్రంగా మార్చారు. ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలు, ఆధ్యాత్మిక విద్యాబోధన, సంఘం సంస్కరణ కార్యక్రమాల వైపు దృష్టిసారించిన ఆయన పలు గ్రంథాలను రచించారు. ప్రజల చేత, ఆధ్యాత్మిక పండిత ప్రముఖుల చేత 'అమీర్-యే-షరియత్'గా గౌరవంతో పిలువబడిన మౌలానా మిన్నతుల్లా రహమాని 1991లో కన్నుమూశారు.◆



MOULANA MINNATHULLA RAHAMANI (1912-1991)


Moulana Minnathulla Rahamani, who provided shelter to freedom fighters and who made his house '*Khankha Rehamani*' a secrete center for the activities of freedom struggle, was born in 1912 in Bihar state. He gave a call that it was the primary duty of every Muslim to take part in the National Movement and fight against the British rule. He participated in the movement with a systematic plan. He supported every one from Bihar who fought for total independence. He served two terms in prison as his activities angered the British government. All the publicity material meant for the independence movement that used to be designed and prepared at '*Khanqah Rahmani*' was supplied secretly to all parts of Bihar. Khanqah Rahmani was visited by Gandhiji and several other top leaders of Indian National Movement. When he was released form jail, he started appealing directly to the people to take part in the freedom movement. Under the supervision of Minnathullah, *Khanqah Rahmani* became a 'refugee camp' to all the activists of National Movement during the oppression of British government. During the earth quake in Bihar in 1934, Khanqah Rahmani served as the head quarters for all the activity of help and rehabilitation. National leaders of Indian freedom movement such as Mahathama, Khan Abdul Gaffar Khan, Jawaharlal Nehru organised several programmes from *Khanqah Rahmani* as head quarters. He actively tookpart in the programmes of National Movement organised by J*amath-e-Ulma-e-Hind* and won the elections of 1936 as a candidate of Muslim Independent Party. He opposed the Pakistan resolution. He kept resenting the actions of British and continued supporting the activities of freedom movement. He politely refused the seat for Rajyasabha offered by Jawaharlal Nehru through then the Chief Minister of Bihar Krishna Singh in the post independence India. Later on he turned '*Khanqah Rahmani*' into a 'Centre for Islamic Knowledge'. He participated in religious and social reform activities and wrote several books, widely acclaimed as '*Amir-e-Shariat*' by people and scholars alike. Moulana Minnathulla Rehamani passed away in 1991.◆



VAIKKAM MOHAMMAD BASHEER


(1908-1994)

Source : oilpaintingsonline.com



వైక్కం మొహమ్మద్ బషీర్ (1908-1994)

మాతృభూమి విముక్తి పోరాటంలో అక్షరాలను ఆయుధాలుగా మలచుకున్న వైక్కం మొహమ్మద్ బషీర్ 1908 జనవరి ఒకటన కేరళ రాష్ట్రం, ఉత్తర ట్రావన్‌కోర్‌లోని తలయోలపరాంబు గ్రామంలో జన్మించారు. స్వస్థలంలో చదువు పూర్తయ్యాక 1924లో వైక్కంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో చదువుతున్నప్పుడు తొలిసారిగా మహాత్ముడిని చూసే అవకాశం చిక్కడంతో స్వదేశీ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ఖద్దరు ధరించసాగారు. జాతీయోద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేందుకు పాఠశాలను వదలిపెట్టి భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. 1931లో జాతీయోద్యమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు కోచికోడ్ చేరుకుని ఉప్పు సత్యాగ్రహంలో క్రియాశీలకంగా పాల్గొన్నందుకు మూడు మాసాల జైలుశిక్షకు గురయ్యారు. ఆ తరువాత సాయుధ పోరాట యోధుల ప్రభావానికి గురైన బషీర్ ఆంగ్ల ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మొత్తం మీద ఏడున్నర ఏండ్ల పాటు వివిధ జైళ్ళల్లో శిక్షలను అనుభవించారు. ప్రజలను ఉద్యమబాట నడిపించేందుకు, విప్లవ భావాల ప్రచారం నిమిత్తం 'ఉజ్జీవనం' అను పత్రికను నడిపారు. ఆంగ్ల ప్రభుత్వం ఆ పత్రికను నిషేధించి, ముహమ్మద్ బషీం ఆరెస్టుకు వారెంటు జారీకాగా 1931లో అజ్ఞాతంలోకి వెళ్ళిన బషీర్ ఏడు ఏండ్ల పాటు అష్టకష్టాలు పడుతూ, పలు పనులు చేస్తూ, వివిధ ప్రాంతాలు తిరిగారు. 1937 ప్రాంతంలో తిరిగి వచ్చి కార్యక్రమాలను ముమ్మరం చేసిన మొహమ్మద్ బషీర్‌ను ప్రమాదకర వ్యక్తిగా పరిగణించిన ప్రభుత్వం 1941లో నిర్బంధించింది. ఆ సమయంలో విచారణ కోసం నిరీక్షిస్తూ మూడు మాసాలు లాకప్‌లో గడిపిన మొహమ్మద్ బషీర్ పోలీసులు -ప్రజల వ్యవహారాలను కథాంశం చేసుకుని తొలి రచన చేశారు. అప్పటి నుండి నవలలు, కథలు, కథానికలు శర పరంపరగా రాస్తూ మంచి ప్రజా రచయితగా బషీర్ పాఠకుల ఆదరణ సంపాదించారు. ఆ విధంగా లాకప్ అనుభవాలతో ఆరంభమైన మొహమ్మద్ బషీర్ రచనా వ్యాసాంగం కొనసాగుతూ జైలు శిక్షలు అనుభవిస్తున్న సమయంలో పేరుప్రతిష్టలు తెచ్చి పెట్టిన నవలలు, కథలను బషీర్ సృజియించారు. ఆయన సాహిత్యం చాలా వరకు భారతీయ భాషలన్నిటిలోకి తర్జుమా అయ్యింది. ఉత్తమ సాహిత్యాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న లక్ష్యంతో స్వయంగా మొహమ్మద్ బషీర్ తన సాహిత్యాన్ని, ఇతరుల సాహిత్యాన్ని వెంటపెట్టుకుని ప్రతి ఇల్లు తిరిగి విక్రయిస్తూ సాహిత్య ప్రచారంలో నూతన వరవడికి నాంది పలికారు. ప్రభుత్వ -పోలీసు చర్యలను దుయ్యపట్టే విధంగా, ప్రజలను ఐక్యతతో ఉద్యమించాల్సిందిగా ఉద్బోధిస్తున్న బషీర్ సాహిత్యం పలుమార్లు నిషేధానికి గురయ్యింది. భారత విభజనను పూర్తిగా వ్యతిరేకించిన బషీర్ స్వాతంత్ర్యం సిద్ధించాక రాజకీయాలకు పూర్తిగా దూరమై ప్రజల పక్షంగా సాహిత్య సృజనకు అంకితమయ్యారు. 1982లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించగా, ప్రజల పరంగా 'బోయిపూర్ సుల్తాన్' అని ప్రేమాభిమానాలతో పిలిపించుకున్న వైక్కం మొహమ్మద్ బషీర్ బోయిపూర్ గ్రామంలో 1994 జూలై ఐదున తనువుచాలించారు.◆



VAIKKAM MOHAMMAD BASHEER (1908-1994)

Vaikkam Mohammad Basheer, who used his literary skills as weapons in the struggle for the emancipation of the mother land India from the yoke of the British,was born in Thalayola-parambu village, North Traven-core district in Kerala on 1 January, 1908. After completing his primary education in his native village, he joined an English Medium School at Vaikkam, where he saw Mahatma Gandhi for the first time in 1924. Since then, he got attracted towards the Swadesi Movement and started wearing Khadi. He quit his education to join the national movement and joined the Indian National Congress. He reached Kozhikode to participate in the Salt Satyagraha, for which he was imprisoned for nine months. Later, he was influenced by the armed struggle against the British. As a result of his participation in the Anti British revolutionary activities, he had to spend about seven and half years in several jails. He started a newspaper '*Ujjeevanam*' to spread the revolutionary ideology among the people. The British Government banned the news paper and issued an arrest warrant against him in 1931. Then, Basheer went underground to avoid the arrest. He spent about seven years underground doing several works in different places for his survival. He returned in 1937 and intensified his activities. The British Government declared him a 'dangerous person' and arrested him in 1941. He spent three months as an under trial prisoner. During that period he penned his first book about the police and public affairs narrating his lock up experiences. Since then, he continued his writing activity and brought out several novels, short stories etc. He was able to win the hearts of the readers with his mesmerizing literary talent of writing. He wrote most of his books during his imprisonment only. His books were translated into several Indian languages. He started a novel way of selling his literature taking it personally from door to door in order to bring the literature close to the masses. Since he criticised the police atrocities and the misrule of the British, his books were banned several times. Basheer was strongly opposed to the idea of the division of the nation. He was totally dedicated to his litarary work after independence. The Government of India honoured him with 'Padamsri' in 1982 recognizing his literary efforts and his contribution towards the Indian freedom movement. He was adored by the people as 'Boipur Sultan'. Vaikkam Mohammd Basheer, freedom fighter, man of letters and the man of the masses, passed away on 5 July, 1994 in Boipur.◆



MIR AKBAR ALI KHAN
(1899-1994)

Source : http://upgovernor.gov.in/khanbio.htm



మీర్ అక్బర్ అలీ ఖాన్ (1899-1994)

స్వాతంత్ర్యోద్యమంలోని ప్రధాన పోరాట రూపాలలో ప్రథమస్థానం అనదగ్గ ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో మహాత్ముని పిలుపు మేరకు జాతీయోద్యమ బాట పట్టిన అలిఘర్ విద్యార్థుల బృందంలో ఒకరైన మీర్ అక్బర్ అలీ ఖాన్ 1899 నవంబరు 20న, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో జన్మించారు. తండ్రి మీర్ మహబూబ్ అలీ ఖాన్. అత్యంత సంపన్న కుటుంబంలో జన్మించిన అక్బర్ స్థానికంగా ప్రాథమిక విద్యను పూర్తిచేశారు. 1920లో ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా అలీఘర్‌లో చదువుతున్న అక్బర్ అలీ ఖాన్ కళాశాలను బహిష్కరించి జాతీయోద్యమంలో ప్రవేశించారు. ఈ సందర్భంగా కళాశాల బహిష్కరణలను వ్యతిరేకించమని కోరుతూ నిజాం పంపిన, సర్ అక్బర్ హైదరి, సర్ రోజ్ మసూద్, లతీఫ్ యార్ జంగ్, హబీబుర్రహ్మన్ షేర్వాణి లాంటి ప్రముఖులతో కూడిన ప్రతినిధివర్గం చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ తరువాత 'జామియా మిల్లియా ఇస్లామియా'లో ప్రవేశించి ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేశారు. లండన్ వెళ్ళి న్యాయశాస్త్రంలో పట్టా పొంది తిరిగి వచ్చిన ఆయన 1927లో న్యాయవాదిగా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అక్బర్ అలీ ఖాన్ న్యాయవాదిగా సంపాదనే ప్రధానం అనుకోకుండా మానవీయ విలువల పెంపుదల దిశగా కృషి ఆరంభించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థల, సంఘాల నిర్మాణం, తద్వారా ప్రజోపకర సేవాకార్యక్రమాల వైపు ఆయన దృష్టి సారించారు. నిజాం సంస్థానంలో హిందూ-ముస్లిం మధ్య ఐక్యతను, సామరస్య వాతావరణాన్ని ప్రగాఢంగా వాంఛించిన అక్బర్ అలీ ఆ దిశగా జీవితాంతం కృషి సల్పారు. 1929లో 'Society of Union and Progress' సంస్థను ఆరంభించారు. మత సామరస్యం, శాంతి-ప్రగతి లక్ష్యంగా ఈ సంస్థ కార్యక్రమాలను నిర్వహించారు. 1939లో హిందూ-ముస్లింల విభేదాల పరిష్కారం, స్నేహ సంబంధాల పటిష్టత లక్ష్యంగా శ్రీనివాస అయ్యంగార్ సహకారంతో ప్రత్యేక పథకాన్ని రూపొందించారు. 1940లో Majlis-e-Iltahadul Muslaminలో చేరమని ముహమ్మద్ అలీ జిన్నా ఇచ్చిన సలహాను కాదన్నారు. 1946లో Majlis-e-Iltahadul Muslamin సభ్యత్వం తీసుకున్నట్టయితే హైదరాబాద్ రాష్ట్రం ప్రధానమంత్రి పదవి కూడా అప్పగిస్తామని ఖాశిం రజ్వి చేసిన ప్రతిపాదనను తిరస్కరించారు. 1949లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి 1956 ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన మీర్ అక్బర్ 18 ఏండ్ల పాటు ఆ పదవిలో బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తరువాత 1972 నుంచి 74 వరకు ఉత్తరప్రదేశ్, 1974 నుంచి 1976 వరకు ఒరిస్సా రాష్ట్రాల గవర్నర్‌గా పదవీ బాధ్యతలను గౌరవప్రదంగా నిర్వహించారు. అటు జాతీయోద్యమంలో ఇటు స్వతంత్ర భారత దేశంలో ఆయన కృషికి, సేవలకు గుర్తింపుగా 1965లో భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారంతో గౌరవించింది. చివరి క్షణం వరకు ప్రజాజీవన రంగాలతో మమేకమై నిరంతరం సేవలు అందించిన మీర్ అక్బర్ అలీ ఖాన్ 1994లో కన్నుమూశారు.◆



MIR AKBAR ALI KHAN (1899-1994)

Mir Akbar Ali Khan was one among the students of Aligarh who entered into the Indian National Movement by participating in the Khilafat and Non Cooperation Movement from Nizam State, was born on 20 November, 1899 in a wealthy family of Hyderabad, presently capital of Andhrapradesh. His father was Mir Mehaboob Ali Khan. Mir Akbar had his primary education at his native place. He boycotted the college when he was studying at Aligarh to participate in the Khilafat, Non Co-operation Movement. He rejected the request to oppose the boycott by the representatives of Nizam including Sir Akbar Hyderi, Sir Ross Masood, Latif Yaar Jung, Habib ur Rehaman Sherwani etc. He took an active role in the National Movement. Later, he joined the Jamia Milia Islamia, where he completed his higher education. He went to London and obtained a degree in Law. He returned to Hyderabad and started practice in 1927. He never gave priority for income, but worked with a humanitarian approach. He started several voluntary organizations to improve the basic amenities to the people. He wanted harmony among the Hindus and Muslims and worked for this through out his life. In 1929 he started 'Society of Union and Progress' to work for the communal hormony, peace and progress of the people. He formulated a special programmme along with Srinivas Aiyengar to address the disputes between the Hindus and Muslims and bring harmony among them. In 1940 he refused the advice of Mohammad Ali Zinna to join in Majlis-e-Iltahadul Muslimeen. Later he even rejected the offer made by Khasim Rizwi in 1946, who wooed to make him the Prime Minister of Hyderabad. He joined the Indian National Congress in 1949. He got elected as a member of Rajya-sabha in April, 1956 and continued in that post for a period of 18 years. Later, he was appointed by Govt. of India as the Governor of Uttar Pradesh from 1972-74. Once again he was sent to Orissa as a Governor in 1974. He was in that post upto 1976. In 1965 he was was honoured with 'Padmabhushan' by Government of India, recognizing his services during the pre and post Independent India. Mir Akbar Ali Khan, who dedicated himself to serve the people through out his life, died in 1994.◆



HAJARA BIBI ISMAIL
(-1994)

Source : Proto proived by Md. Nafeezuddin, Son of Hajara Bibi Ismail, Tenali, AP, 2002.




హాజరా బీబి ఇస్మాయిల్ (-1994)

జాతీయోద్యమకారుడైన భర్తతోపాటు అన్ని కడగండ్లను ఎదుర్కొనడం మాత్రమే కాకుండా భర్త మరణానంతరం భర్త ఆశయాలకు అనుగుణంగా నడిచిన మహిళ హాజరా బీబి ఇస్మాయిల్. ఆమె స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ భార్య. మహాత్ముడి ప్రబోధంతో ప్రభావితులైన ఆ దంపతులు ఖద్దరు ప్రచారోద్యమంలో పాల్గొన్నారు. గుంటూరు జిల్లాలో తొలి ఖద్దరు దుకాణం ప్రారంభించి, ఖద్దరు ప్రచారంలో అనునిత్యం నిమగ్నమై ఉండే భర్తకు ఆమె తోడ్పాటునిచ్చారు. ఆనాడు ముస్లింలీగ్‌కు తెనాలి ప్రధాన కేంద్రం కావడంతో లీగ్ నేతల, కార్యకర్తల, కార్యక్రమాల హల్‌చల్ ఉండేది. ఆ వాతావరణంలో హాజరా దంపతులు భారత జాతీయ కాంగ్రెస్‌లో కొనసాగడం, గాంధీజీ విధానాల పట్ల అత్యంత గౌరవభావంతో ఉండడం లీగ్ కార్యకర్తలకు ఇష్టం లేకపోయింది. ఆ కారణంగా ఆ దంపతులు అవస్థలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ సమయంలో హజరా బీబి ఎంతో ఓర్పుతో కుటుంబ వ్యవహారాలను సరిచూసుకుంటూ, తన ఇంటికి వచ్చే జాతీయోద్యమ కార్యకర్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ భర్తకు అన్నివిధాల అండగా నిలిచారు. ఖద్దరు విక్రయశాల ఆరంభించి, 'ఖద్దరు ఇస్మాయిల్'గా ప్రసిద్ధిగాంచిన ముహమ్మద్ ఇస్మాయిల్ పలుమార్లు జైలు శిక్షకు గురైనా ఆమె అధైర్యపడలేదు. పిల్లలకు జాతీయవిద్యను అందించాలన్న లక్ష్యంతో స్వసమాజం నుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఆడబిడ్డలను జాతీయ విద్యాబోధన గావించే హిందీ పాఠశాలకు పంపారు. ఈ పద్ధతులు నచ్చని వ్యక్తులు ఇస్మాయిల్ కుటుంబాన్ని అప్రకటిత సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. ఆ చర్యకు ఆమె ఏ మాత్రం చలించలేదు. మహాత్మా గాంధీ మార్గాన తాము నడుస్తున్నందున ఎవరు ఏమనుకున్నా, ఎన్ని అవరోధాలు కల్పించిన ఆ మార్గం నుండి వెనుదిరిగేది లేదని ప్రకటించారు. జాతీయోద్యమంలో ముహమ్మద్ ఇస్మాయిల్ వివి జైళ్ళల్లో సంవత్సరాల పాటు శిక్షలను అనుభవించిన కారణంగా కలిగిన అనారోగ్యం 1948లో ఆయనను కబళించింది. ఇస్మాయిల్ కన్నుమూశాక స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే భూమిని ఆమెకు ప్రభుత్వం కేటాయించిందని అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధురాలుగా తమ దేశభక్తిని ప్రభుత్వం ఇచ్చే భూమితో విలువ కట్టడం ఇష్టం లేదంటూ ప్రభుత్వ ప్రతిపాదనను ఆమె తిరస్కరించారు. తెనాలి సమీపాన గల కావూరు వినయాశ్రయానికి భూమిని ఇస్తానని భర్త ఇస్మాయిల్ గతంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు కుటుంబానికి మిగిలి ఉన్న రెండున్నర ఎకరాల మాగాణి భూమిని కావూరు వినయాశ్రమానికి ఆమె దానం చేశారు. ఆనాడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల సమావేశస్థలిగా భాసిల్లిన తెనాలిలోని తమ 'ఖద్దరు విక్రయశాల'ను భర్త మరణానంతరం తన బిడ్డల ద్వారా నిర్వహింపచేశారు. చివరివరకు ఖద్దరు ధరిస్తూ గాంధీజీ బాటలో భర్త ఆశయాలకు అనుగుణంగా అంతిమక్షణం వరకు నడిచిన హాజరా బీబి ఇస్మాయిల్ 1994 జూన్ 16న తెనాలిలో తుదిశ్వాస విడిచారు.◆



HAJARA BEEBI ISMAIL (-1994)

Hajara Beebi Ismail was the wife of Mohammed Ismail Saheb, who was a freedom fighter from Tenali of Guntur district in Andhra Pradesh. The couple were influenced by Mahatma Gandhi and dedicated themselves to the Khadi Campaign Movement. Hajara Beebi supported her husband who was busy with the activities of Khadi Movement. Her husband Mohammed Ismail started the first Khaddar Store in Guntur district for which he got fame as 'Khaddar Ismail'. In those days, Tenali was the headquarters for the Muslim League in Andhra area where it was very active with its different programmes. Since Hajara and her husband were following the ideology of Mahatma Gandhi, the activists of the Muslim League caused them several troubles. She was very supportive to her husband even in such a situation, helped the activists of the Indian National Movement, who visited their home. Hajara Beebi never lost courage even though her husband was arrested several times for his role in the national movement. Ismail couple wanted their children to be educated where nationalism was taught. Thus, they sent their girl children to a Hindi School, which was having an educational system with Nationalist spirit. People of their own community did not take kindly to these acts of nationlism and declared social boycott. Hajira Beebi did not care that act and made it clear that her family was following the ideals of Gandhiji and won't step back from the path they were following whatever be the consequences. She lost her husband Khaddar Ismail in 1948. He succumbed to the illhealth caused by repeated imprisonments. The Government offered her land after the demise of her husband under freedom fighters category. But, she refused politely to take the land and said that she does not want to get her patriotism valued in the form of asset. More over, she donated her family's own land to'Kavuru Vinayashram' to keep the promise made by her husband. Even after the demise of her husband, she followed his ideals. She got their Khadi Store run by her children after her husband and she wore Khadi till her last breath. Hajara Beebi Ismail, who was a dedicated Khadi activist like her husband, passed away on 16 June, 1994 in Tenali.◆



MOULVI ELAYADATHA MOIDU
(1890-1995)

Source : Mr.Sidheeq Kappan, Thejas Daily (Web Edition), Calicut, Kerala, 2010.




మౌల్వీ ఇలయాదత మొయిదు (1890-1995)

మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ఆజన్మాంతం పోరాడిన మౌల్వీ ఇలయాదత మొయిదు 1890లో కేరళ రాష్ట్రం, మలబారు జిల్లా పొన్నాని సమీప గ్రామమైన మారన్‌చెరిలో జన్మించారు. ప్రాథమిక విద్య కొండెన్‌చెరిలో, వజహక్కడ్‌లోని అరబిక్ కళాశాలలో ఉన్నత విద్యను ఆయన చేశారు. 1919లో హోంరూల్ ఉద్యమంలో పాల్గొనడం ద్వారా జాతీయోద్యమంలో ఆయన ప్రవేశించారు. ఆ సందర్భంగా మౌల్వీ ఇలయాదత్ భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. జాతీయోద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ కార్యదక్షాపరునిగా మాత్రమే కాకుండా వక్తగా ఆయన ప్రసిద్ధిగాంచారు. మౌల్వి ప్రభావంతో కేరళ రాష్ట్రంలో ప్రముఖ జాతీయోద్యమ నేతగా వెలుగొందిన ముహమ్మద్ అబ్దుల్ రహిమాన్ సాహెబ్ స్వాతంత్ర్యోద్యమం వైపు మళ్ళారు. అలీ సోదరులు, మహాత్మాగాంధీ ప్రభావంతో 1921లో ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో మౌల్వీ చాలా చురుగ్గా పాల్గొన్నారు. ఆ కారణంగా రెండున్నర ఏండ్ల జైలుశిక్షకు గురయ్యారు. మలబారు మోప్లా సమాజంలో సంస్కరణలను తీసుకొచ్చేందుకు *Majlisul Ulema* స్థాపించి, ఆ సంస్థ కార్యదర్శిగా ఎంతో శ్రమించారు. మలబారు మోప్లా ప్రజల తిరుగులేని నాయకుడు, స్వాతంత్ర్యసమరయోధులు మౌల్వీ అలీ ముస్సలియార్‌తో స్వయంగా చర్చలు జరిపి జాతీయోద్యమం దిశగా మోప్లా ప్రజానీకం మరింత ముందుకు సాగటంలో ప్రధాన పాత్ర నిర్వహించారు. జాతీయ భావాల ప్రచారం నిమిత్తం అబ్దుల్ రహ్మన్‌తో కలసి కాలికట్ కేంద్రంగా 1929లో ఆరంభించిన *Al-Ameen* పత్రికను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. 1930 నాటి శాసనోల్లంఘన కార్యక్రమంలో 'పయ్యన్నూర్ ఉప్పు సత్యాగ్రహం'లో పాల్గొని ప్రధాన పాత్ర పోషించినందుకు పోలీసుల దాష్టికానికి గురికావడం మాత్రమే కాకుండా ఆయన తొమ్మిది మాసాల జైలుశిక్ష అనుభవించారు. 1938లో మలబారు జిల్లాబోర్డు సభ్యునిగా ప్రజలకు సేవలందిన మౌలీ ఇలయాదత 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో కేరళ రాష్ట్రమంతా పర్యటించి ఉద్యమాన్ని బలోపేతం చేశారు. ఆ కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను మూడేండ్ల పాటు జైలు శిక్షకు గురిచేసింది. ఆది నుండి ముస్లింలీగ్ మత రాజకీయాలను తీవ్రంగా నిరసించిన మౌల్వీ 'ముస్లిం లీగ్ మతతత్వ సంస్థ కానట్టయితే ప్రపంచంలో మరే సంస్థ మతతత్వ సంస్థ కాజాలదు' అని వ్యాఖ్యానించి ముస్లిం లీగ్ నేతల ఆగ్రహానికి గురయ్యారు. ఆరంభం నుండి విభజన రాజకీయాలను ఆయన ప్రత్యక్షంగా ఎదుర్కొన్నారు. పలు భాషల్లో మంచి ప్రవేశం కలిగిన మౌల్వీ ఇలాయదత అనేక రచనలు చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించాక పార్లమెంటు ప్రవేశానికి అవకాశం ఆయన తలుపుతట్టగా వలదన్న ఆయన విద్యాభివృద్ధి, సాంఘిక సంస్కరణలకు మాత్రం పరిమితం అయ్యారు ఆ తరువాత రాజకీయ-సాంఘిక-సంస్కరణోద్యమాలలో అంకితభావంతో కృషి సాగించి, చిత్తశుద్ధి, నిజాయితీ, కార్యదక్షతకు మారుపేరుగా నిలచిన మౌల్వీ ఇలయాదత మొయిదు 1995లో కన్నుమూశారు.◆




MOULVI ELAYADATHA MOIDU (1890-1995)

Moulvi Elayadatha Moidu, who fought against communal politics through out his life, was born in 1890 in Maranchery village near Ponnani in Malabar district in Kerala. He had his primary education at Kodenchery and higher education in the Arabic College at Vazhakkad. He took membership in the Indian National Congress in 1919, when he participated in the Home Rule Movement. While leading the activities of the Indian National Movement, he became famous not only as an able organizer, but also as a good orator. Mohammad Abdul Rehaman, who became a famous freedom fighter of Kerala, was inspired by Moulvi to join the Indian national movement. Moulvi participated actively in the Khilafat Non Co-operation Movement in 1921 under the influence of Mahatma Gandhi and Ali brothers. He was imprisoned for two and a half years for his participation in the Non Co-operation Movement. He started *'Majlisul Ulema'* to bring reforms in the Moplah society of Malabar area and he worked as its secretary. He held discussions with the Moplah leader, Moulvi Ali Mussaliar in order to involve Moplahs in the stream of National Movement. He started a newspaper *'Al-Ameen'* in 1929 from Calicut with the help of Abdul Rehaman to propagate Nationalist ideology among the people. But, it was banned by the British. He participated in Salt Satyagraha at Payyannur as a part of the Civil Disobedience Movement in 1930, for which he had to face the cruelty of the British police and imprisonment for nine months. He served the people as a member of the District Board of Malabar in 1938. He travelled extensively in Kerala in 1942 to strengthen the Quit India Movement, for which he was again imprisoned for three years. Moulvi strongly opposed the communal politics of the Muslim League from the very beginning. He said ''If the Muslim League is not a communal organisation, there will be no communal organisation in the world.'. His comment irked the leaders of the All India Muslim League. He resented the divisive politics of the Muslim League from the beginning with great courage. Moulvi was acquainted with different languages and wrote several books on different subjects. He got an opportunity to enter the Parliament after independence. But, he confined himself to social reforms and literary activities. Moulvi Elayadatha Moidu, who was a freedom fighter, committed social reformer and a writer, passed away in 1995.◆




MUHAMMAD HANEEF
(1914-1995)

Source : Photo provided by Shaik Gulzar Taibunnisa Begum daughter of Muhammad Haneef on 03-03-2013 at Bapatla.




ముహమ్మద్ హనీఫ్ (1914-1995)

చిన్నతనం నుండి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముహమ్మద్ హనీఫ్ 1914 మార్చి 15న బాపట్ల ప్రాంతంలో జన్మించారు. తండ్రి షేక్ మీరా సాహెబ్ బ్రిటిష్ ప్రభుత్వంలో ఉద్యోగి అయినప్పటికి భారత జాతీయ కాంగ్రెస్‌కు సేవలు అందించారు. 1922లో ఆయన బదిలీ కారణంగా హనీఫ్ కూడా మద్రాసుకు వెళ్ళి విద్యాభ్యాసం సాగించారు. 1924లో జాతీయోద్యమకారుడు శ్రీపాద శంకర్‌తో కలిగిన పరిచయం వలన సత్యాగ్రహం, పికెటింగ్ కార్యక్రమాలలో పాల్గొన్న హనీఫ్ చిన్న వయస్సు వలన అరెస్టులను తప్పించుకున్నారు. 1927లో వరహగిరి వెంకటగిరి నాయకత్వంలో జరిగిన రైల్వే ఉద్యోగుల సమ్మెకు మద్దతునిస్తూ సమ్మె ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. 1928 నాటి సైమన్ బహిష్కరణోద్యమంలో పాల్గొన్న ఆయన ఉప్పుసత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్నందుకు 15రోజుల కస్టడీలో పోలీసుల చిత్రహింసకు గురయ్యారు. 1931లో మోతీలాల్ నెహ్రూ మృతికి సంతాపసూచకంగా మద్రాసులో అప్రకటిత హర్తాల్ చేయించి, భారీసభను నిర్వహించి జాతీయోద్యమ నేతలను ఆకర్షించారు. మద్రాసు నగరం నడిబొడ్డు నుండి ఆంగ్లేయాధికారి మన్రో (Munroe) శిలావిగ్రహం తొలిగింపుకు సాగిన కార్యక్రమాల్లో పాల్గొని పోలీసుల ఆగ్రహాన్ని చవి చూశారు. 1932 ద్వితీయ శాసనోల్లంఘన కార్యక్రమంలో పాల్గొన్నారు. 1936 నాటి ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి తోడ్పడ్డారు. 1939 నాటి వ్యక్తి సత్యాగ్రహంలో కార్యకర్తల మీద ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతిఒక్కరూ పాల్గొనే అవకాశం కల్పించాలని నాయకులతో వాగ్యుయుద్ధం చేసి వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు. 1940లో మద్రాసు నుండి ఆంధ్రలోని నరసాయపాలెం చేరుకున్న ఆయనకు కమ్యూనిస్టు ఉద్యమకారులు కొల్లా వెంకయ్య, దున్నా అశీర్వాదంల పరిచయం కలిగింది. ఆ పరిచయంతో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించి, బాపట్ల మున్సిపల్ వర్కర్ల స్థితిగతులను మెరుగుపర్చేందుకు 1941లో తొలిసారిగా 'మున్సిపల్ వర్కర్ల యూనియన్' స్థాపించారు. 1939 నాటి యుద్ధ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా బాపట్ల రైల్వేగేటు విధ్వంసం కార్యక్రమంలో పాల్గొని నిర్భంధానికి గురయ్యారు. 1942లో 'క్విట్ ఇండియా ఉద్యమం'లో పాల్గొనకున్నా ఉద్యమకారులకు చేయూతనిచ్చారు. గాంధీజీ-జిన్నా చర్చలు విఫలమయ్యాక 1942లో ఏర్పడిన ప్రత్యేక పరిణామాల ఫలితంగా పాకిస్తాన్ డిమాండ్ ఊపందుకోగా, ముస్లిం లీగ్ వేర్పాటువాదాన్ని నిరశించారు. 1946లో కమ్యూనిస్టు నేత వేములపల్లి శ్రీకృష్ణ నేతృత్వంలో ముహమ్మద్ హనీఫ్ దండల మార్పిడి పద్ధతిలో ఆధునిక వివాహం చేసుకుని సంచలనానికి కారణం అయ్యారు. ఒకవైపు జాతీయోద్యమ కార్యకర్తగా రాజగోపాలాచారి, కామరాజ్ నాడర్‌లతో మరొకవైపున కమ్యూనిస్టు ఉద్యమకారునిగా పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్యలతో ఆయన మంచి సంబంధాలు నెరిపారు. బాపట్ల పురపాలక సంఘంలో కౌన్సిలర్‌గా కొంత కాలం ప్రజలకు సేవలందించిన ముహమ్మద్ హనీఫ్1995లో కన్నుమూశారు.◆




MUHAMMAD HANEEF (1914-1995)

Muhammad Haneef, who took part in the Indian freedom movement since his young age, was born on 15 March, 1914 in Bapatla of Guntur district, Andhra pradesh. His father Shaik Mira Saheb was a British Government employee.Though he was a British Government employee, he rendered his services to the Indian National Congress. Haneef reached Madras in 1922, consequent to the transfer of his father, where he got educated. Haneef met Shreepada Shankar, a freedom fighter in 1924 and started participating in the activities of the National Movement. Though he participated in satyagraha and picketing activities, he was able to escape arrests because of his young age. He supported the strike by the Railway Employees Union in 1927 under the leadership of V.V.Giri and campaigned infavour of the strike. He also took paart in the Anti-Simon Commission Agitation in 1928 and Salt Satyagraha, for which he was detained for 15 days and tortured by the police. He organised hartal and condolence meeting in Madras, when Motilal Nehru passed away in 1931. This act drew the attention of the Indian National Congress Leaders. He also participated in the agitation, which demanded the removal the statue of Munro, a British official, in Madras for which he faced the ire of the British rulers. He also participated in the Second Civil Disobedience Movement in 1932 and also helped in the winning of the candidates of the Indian National Congress during the elections held in 1936. He argued with the local Congress Committee to provide equal opportunity to all the activists to participate in Individual Satyagraha. As a result, he lost the opportunity to participate in the Satyagraha. He returned to Narasayapalem from Madras in 1940, where he met communist leaders like Kolla Venkayya, Dunna Ashirwadam. This led to his joining Communist Party of India. Later, for the first time in the state, he started the Bapatla Municipal Workers' Union to improve the working conditions of the Municipal Workers. He was detained in 1939 for breaking the Bapatla Railway Gate during the Anti-War protests. Though he could not participate actively in the Quit India Movement in 1942, he helped the activists of the Movement. When the demand for 'Pakistan' gathered momentum in 1942 after the failure of discussions held between Jinnah and Gandhi, he opposed the divisive politics of the Muslim League. His marriage was a sensation in those days, as he married in 1946 in a simple way just by exchanging garlands under the leadership of the Communist leader Vemulapalli Srikrishna with out any traditional rituals. As an activist of Indian National Movement he had good relations with top level leaders like Rajagopalachari, Kamaraj Nadar and as a Communist activist Haneef had also maintained very close relationship with the Communist leaders like Puchchalapalli Sundariah, Makineni Basava Punniah. Muhammad Haneef who served the people of Bapatla as a councilor of Bapatla Municipality for some time, passed away in 1995.◆




MAJOR NAKKI AHMED CHOUDHRY
(1914-1996)

Source : Mr. F.Ahmed, Journalist, Jiriban, Manipur on 28-11-2004.




మేజర్ నఖ్ అహ్మద్ చౌదరి (1914-1996)

నేతాజి సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో ఆంగ్ల ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు నఖీ అహ్మద్ చౌదరి మణిపూర్ రాష్ట్రం తూర్పు ఇంఫాలాలోని కెకూహా (KEIKHU) గ్రామం లోని మౌల్వీ అమీరుల్లా, బీబి ఖతిజా అలియాస్ హోటోమ్‌బి బీబీ (HAOTOMBI BIBI) 1914 డిసెంబర్ 25న జన్మించారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్ పరీక్ష పాసయ్యాక మణిపూర్‌లో కళాశాల లేకపోవడంతో అంతటితో ఆయన విద్యాభ్యాసాన్ని ముగించారు. చిన్ననాటి నుండే సమాజ సేవా భావనలను పుణికి పుచ్చుకున్న నఖీ అహ్మద్ 'నిఖిల్ మణిపూర్ మహాసభ' సభ్యత్వం స్వీకరించి సంఘ సేవాకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ క్రమంలో 1939లో పరాయి పాలకుల తొత్తులు సాగించిన దోపిడి-దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మణిపూరు మహిళలు సాగించిన మేయిటైయి మహిళా తిరుగుబాటు కు ఆయన మద్దతు పలికారు. MEITEI WOMEN'S REVOLT గా ఖ్యాతిగాంచిన ఆ తిరుగుబాటులో నక్కీ అహమ్మద్ చురుకైన పాత్ర నిర్వహించారు. ఆ తరువాత బ్రతుకుదెరువు వెతుక్కొంటూ అస్సాంలోని జోర్‌హట్‌కు వెళ్ళారు. 1941 ఆరంభంలో ఆయన బ్రిటిష్ ఇండియా ఆర్మీలో చేరారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం నేపధ్యంలో మలయాకు వెళ్ళారు. ఆ పోరాటం ప్రధమార్ధంలో జపాన్ బ్రిటిష్ సైనిక బలగాల మీద విజయం సాధించటంతో బ్రిటిష్ ఇండియన్ సైనికులు జపాన్‌కు యుద్ధ ఖైదీలయ్యారు. ఆ తరువాతి పరిణామాలలో యుద్ధఖైదీలు తొలుత కెప్టన్ మోహన్ సింగ్ నేతృత్వంలో ఆ తరువా క్రమంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నాయకత్వం లోని భారత జాతీయ సైన్యంలో చేరారు. ఈ సందర్భంగా నేతాజీ స్వయంగా నఖీ అహ్మద్‌కు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు. యుద్ధరంగంలో ఆజాద్ హింద్ ఫౌజ్ బయలు దేరిన మార్గాన అందరి కంటే ముందుగా ఆ స్థానాలకు చేరుకుని ఆ ప్రాంతాలలోని ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకుని శత్రువును ఎదుర్కొనేందుకు ప్రజలను సిద్ధం చేసి ఆజాద్ హింద్ ఫౌజ్‌కు అనుకూల వాతావరణం ఏర్పచడంలో నఖీ అహ్మద్ సమర్థవంతంగా విధులను నిర్వహించి శభాష్ అన్పించుకున్నారు. ఆయనకు సైన్యంలో 'మేజర్'గా పదోన్నతి లభించింది. ఆ తరువాత సాగిన ప్రతికూల పరిణామాల ఫలితంగా బ్రిటిష్ గూఢచారులు ఆయనను అరెస్టు చేశారు. చివరకు భారత జాతీయ కాంగ్రెస్ కృషి, సైనిక న్యాయస్థానంలో సాగిన విచారణ ఫలితాలు అనుకూలించడంతో 1946 మే మాసంలో స్వేచ్ఛగా నఖీ అహ్మద్ చౌదరీ స్వగృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రముఖుడు స్వయంగా ఉన్నతాసనం నుండి దిగి వచ్చి నఖీ అహమ్మద్‌కు గౌరవంగా వందనం చేసి స్వాగతం పలకడం చరిత్ర సృష్టించింది. ఆ తరువాత బ్రతుకుదెరువు కోసం స్వగ్రామంలో ఆయన పలు ఉద్యోగాలు చేశారు. చివరివరకు ఆజాద్ హింద్ ఫౌజ్ వీరుల త్యాగాలను సాహసాలను బాలబాలికలకు వివరిస్తూ యోధుల అపూర్వ ఆత్మబలిదానాలతో లభించిన స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతలను యువకులకు గుర్తు చేస్తూ గడిపిన నఖీ అహ్మద్ చౌదరీ 1996 డిసెంబరు 6న ఆఖరిశ్వాస విడిచారు.◆



MAJOR NAKKI AHMED CHOUDHRY (1914-1996)

Nakki Ahmed Choudhry, a member of the Indian National Army led by Nethaji Subhash Chandra Bose, was born on 25 December, 1914 to Moulvi Ameerullah and Bibi Khadija alias Hatom bibi in Keikhu village in East Imphal, Manipur state. He did his Matriculation from Calcutta University, but could not pursue higher education since there was no college in Manipur by that time. As he was fond of social service since his young age, he became a member in the 'Nikhil Manipur Mahasabha' and participated actively in its service activities. He also played an active role in the 'Meitei Women's Revolt', when the women of Manipur revolted against the atrocities of the British rulers. He went to Jorhat in Assam state in search of livelihood in 1941, where he joined the British Indian Army. During Second world was he went to Malaya. When Japan defeated the British and captured its areas during the first half of the war, the British Indian troops were caught as war prisoners by Japan Nakki was also one of the prisoners. The war prisoners of the British Indian Army under leadership of Captain Mohan Singh later joined in Indian National Army led by Subhash Chandra Bose. Nakki Ahamed was entrusted with some special responsibilities by Subhash Chandra Bose personally. He used to reach the targeted areas prior to the troops and motivate the people towards the revolt against the British to create a positive environment for the Indian National Army. After the successful completion of this task, Nakki was promoted as Major. As the situation changed, he was caught by the British spies. He faced trial in the Military Court, where he was acquitted. After his acquittal, he returned to his native place in May 1946. When he reached his native place, he was welcomed by a local village leader, who rose from his seat and saluted him in the public progra-mme. He had to work in several odd jobs for his livelihood in his native place. He spent his later life narrating the sacrifices of the heroes of the Indian National Army to youth about their responsibility towards the protection of the Independence of the country. Major Nakki Ahmed Choudhry, who was a lifelong patriot, died on 6 December, 1996.◆



COLONEL BURHANUDDIN CHITRAL
(1915-1996)

Source : My Adventures with The INA, K.R.Patla, Lions Press, Lahore, 1946.



కల్నల్ బుర్హానుద్దీన్ చిత్రాల్ (1915-1996)

ఆజాద్ హింద్ ఫౌజ్‌లో సైన్యాధికారిగా మాతృభూమి విముక్తి పోరాటంలో తనదైన పాత్రను నిర్వహించిన కల్నల్ బుర్హానుద్దీన్ చిత్రాల్ 1915 సంవత్సరంలో ప్రస్తుత పాకిస్తాన్‌లోని Khyber Pakhtunkhwa ప్రాంతానికి చెందిన చిత్రాల్‌లోని రాజరికపు కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి చిత్రాల్ పాలకుడు షుజా-ఉల్-ముల్క్. పెషావర్‌లోని ఇస్లామియా కళాశాలలో స్థానిక చదువు పూర్తి చేసిన బుర్హానుద్దీన్ 1932లో డెహరాడూన్‌లో ఏర్పడిన 'ఇండియన్ మిలటరీ అకాడమీ'లో ప్రవేశించారు. 1936లో సైన్యాధికారిగా శిక్షణ గరిపిన ఆయన బ్రిటిష్ ఇండియా ఆర్మీలోని 2/10 బెలూచ్ రెజిమెంట్‌లో కెప్టన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత రెండవ ప్రపంచ సంగ్రామంలో బ్రిటిష్ సైన్యాధికారిగా మలయా యుద్ధరంగానికి కెప్టన్ బుర్హానుద్దీన్ వెళ్ళారు. ఈ సంగ్రామం తొలి రోజుల్లో బ్రిటిష్ మిత్రపక్ష సైన్యాలు జపాన్ చేతుల్లో పరాజయం పొందడంతో మలయా, బర్మా ప్రాంతాలలోని యుద్ధరంగంలోని బ్రిటిష్ సైన్యంలోని అధికారులు, సైనికులు జపాన్‌కు యుద్ధఖైదీలుగా చిక్కారు. ఆ సందర్భంగా మాతృభూమి విముక్తి లక్ష్యంగా సాయుధపోరాటానికి సమాయత్తమైన సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలోని భారత జాతీయ సైన్యంలో బుర్హానుద్దీన్ చేరారు. 1943 ఏప్రిల్ 17న ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని ప్రత్యేక గెరిల్లా రెజిమెంట్‌కు చెందిన బహుదూర్ గ్రూపుకు ఆయన కమాండర్‌గా నియుక్తులయ్యారు. ఆ సమయంలో ఆయనతోపాటుగా ఆయన సోదరుడు ముతా-ఉల్-ముల్క్ కూడా సుభాష్ చంద్రబోస్ పక్షాన నిలచి అజాద్ హింద్ ఫౌజ్‌కు సేవలందించారు. ఈ సోదరులిరువురు కూడా తమదైన ప్రతిభతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. చివరకు రెండం ప్రపంచ యుద్ధంలో జర్మనీ-జపాన్‌లు బ్రిటిష్ మిత్ర సైన్యాల చేతుల్లో పరాజయం పాల్గొవడంతో జపాన్‌తో పాటుగా ఆజాద్ హింద్ ఫౌజ్ యుద్ధరంగం నుండి వైదొలగక తప్పలేదు. 1945 మే 3న రంగూన్ పతనం కాగానే అజాద్ హింద్ ఫౌజ్ అధికారులను, సైన్యాలను బ్రిటిష్ సైన్యాలు అదుపులోకి తీసుకున్నాయి. కల్నల్ బుర్హానుద్దీన్‌ను బ్రిటిష్ బలగాలు అరెస్టుచేసి పలు ఆరోపణలను ఆయన మీద మోపి సైనిక న్యాయస్థానం ఎదుట ముద్దాయిగా నిలిపారు. ఆనాడు సైనిక న్యాయస్థానం విచారణ జరిపిన ఆరుగురు అధికారుల్లో ఒకరైన బుర్హానుద్దీన్ పక్షాన ఆల్ ఇండియా ముస్లింలీగ్ న్యాయస్థానంలో న్యాయ పోరాటం సాగించింది. ఆ విచారణ తరువాత న్యాయస్థానం బుర్హానుద్దీన్‌కు ఏడు సంవత్సరాల కారాగారశిక్షను విధించింది. అజాద్ హింద్ ఫౌజ్ యోధులకు విధించిన శిక్షలను రద్దు చేయమని అటు భారత జాతీయ కాంగ్రెస్, ఇటు అల్ ఇండియా ముస్లింలీగ్, యావత్తు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆ ప్రజా ఉద్యమాల ఫలితంగా అజాద్ హింద్ యోధులకు విధించిన శిక్షలన్నీ రద్దయ్యాయి. భారత విభజన జరిగాక బుర్హానుద్దీన్ పాకిస్తాన్‌లోని చిత్రాల్‌లో స్థిరపడ్డారు. నూతనంగా ఏర్పడిన పాకిస్తాన్ ప్రభుత్వానికి సైన్యాధికారిగా సేవలందించిన కల్నల్ బుర్హానుద్దీన్ చిత్రాల్ 1996లో కన్నుమూశారు.◆



COLONEL BURHANUDDIN CHITRAL (1915-1996)

Colonel Burhanuddin Chitral, who played a vital role as a commander in the Indian National Army, was born in 1915 in Chitral village of Khyber Pakhtun-khwa area in Pakistan. He is from famous Chitral Royal Family. His father Shuja-ul-Mulk was the ruler of Chitral. Burhanuddin joined the Indian Military Academy at Dehradun in 1932 after completing his studies at Islamia College in Peshawar. He took charge as the captain of the 2/10 Baluch regiment in the British Indian Army. He went to the battle field in Malaya during World War-II as a British Army official. When the British allied forces in Burma and Malaya were defeated by the Japannese Army during the early days of the War, the soldiers and the officers of the British Indian Army were detained by Japan as war prisoners. Captain Burhanuddin Chitral was also one of the war prisoners. Later he joined the Indian National Army formed by Captain Mohan Singh and later reorganised and led by Netaji Subhash Chandra Bose. Captain Burhanuddin was appointed as the Commander of the Bahadur group in the special guerilla regiment. During that period, Muta-ul-Mulk, brother of Burhanuddin also joined in the Indian National Army and discharged his duties as an Officer. Both the brothers discharged their responsibilities efficiently. When Germany and Japan were defeated by the British allied forces in second world war, the Indian National Army which was fighting with the support of Japan, was forced to retreat. When Rangoon was captured on 3 May, 1945, the British forces detained the officers and the soldiers of the Indian National Army. Colonel Burhanuddin was also one among them. He faced trial in the Military Court on several allegations. The All India Muslim League fought the legal battle on behalf of the Burhanuddin who was one among the six commanders arrested by the British. He was sentenced to seven years imprisionment. But, the sentence on him was cancelled as a result of the massive movement by the Indian National Congress and the All India Muslim League. After the divison of the country Burhanuddin settled in his native place Chitral and served the Pakistan Government as an army officer. Colonel Burhanuddin Chitral, who was a committed officer of Indian National Army, passed away in 1996.◆



MOHAMMAD RAJAB ALI
(1920-1996)

Source : Swathantrsamaramlo Communist Deshabhakthulu (Telugu), Parakala Pattabhi Ramarao, VPH, 2000.



మొహమ్మద్ రజబ్ అలీ (1920-1996)

జాతీయోద్యమంలో పాల్గొనడం మాత్రమే కాకుండా నైజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని కోరుతూ సాగిన విలీనోద్యమం, ఆ తరువాత స్వతంత్ర భారతంలో ప్రజాపక్షంగా సాగిన పోరాటాలలో అవిశ్రాంతంగా పాల్గొన్న మొహమ్మద్ రజబ్ అలీ ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లా పాపటపల్లి గ్రామంలో 1920 జనవరి ఒకటిన జన్మించారు. ఆయన తల్లి ఆమీనాబీ, మహబూబ్ అలీ. స్వగ్రామంలో ప్రాథమిక విద్యానంతరం, ఉన్నత పాఠశాలలో తొమ్మిదివరకు చదివి, ఉట్కూరు గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. తరువాత ఆ ఉద్యోగాన్ని వదలి తెలుగు-ఉర్దూ అనువాదకునిగా హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో కొంతకాలం పనిచేశారు. ఆ ఉద్యోగం వదలి తిరిగి స్వగ్రామం వచ్చి ఆయన గ్రామ కరణంగా బాధ్యతలు చేపట్టారు. చిన్న వయస్సు నుండి స్వతంత్ర భావాలు గల రజబ్ అలీ 1944లో ఆంధ్ర మహాసభలో పూర్తిస్థాయి సభ్యత్వం స్వీకరించారు. భారత జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు ఆంధ్రమహాసభ నిర్వహించిన 'భూమి-భుక్తి' లాంటి పోరాటాలలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అందుకు ఆగ్రహించిన ప్రభుత్వం ఆయనను 'డిటెన్యూ'గా ప్రకటించి మూడున్నర ఏండ్లపాటు నిర్బంధంలో ఉంచింది. ఆ తరువాత కూడా ఉద్యమ కార్యకలాపాలను కొనసాగించడంతో 1946లో నైజాం సైన్యాలు ఆయనను వరంగల్ జైలులో మూడు మాసాల పాటు నిర్బంధంలో ఉంచాయి. స్వాతంత్ర్యానంతరం 1947లో ఆరంభమైన నైజాం విలీనం పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆ తరువాతి క్రమంలో కమ్యూనిస్టులతో ఏర్పడిన సాన్నిహిత్యం, సామ్యవాద భావనల పట్ల కలిగిన ఆసక్తి ఫలితంగా 1947లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఆ కారణంగా 36 నెలల పాటు జైలుజీవితం గడిపారు. ఆ తరువాత ఆరంభమైన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో క్రియాశీలక పాత్ర నిర్వహించిన ఆయనను యూనియన్ సైన్యం అరెస్టు చేసింది. ఆయనతోపాటు అరెస్టయిన వారినందరిని కాల్చి చంపిన సైన్యం రజబ్ అలీని మాత్రం జైలుకు పంపడంతో ఆయన బ్రతికి బయటపడ్డారు. భారతదేశంలో రైతాంగం పక్షాన, శ్రమజీవుల పక్షాన నిలిచిన మొహమ్మద్ రజబ్ అలీ నందికొండ ప్రాజెక్టు సాధన కోసం జరిగిన యాత్రలో పాల్గొన్నారు. 1964లో చైనా యుద్ధం సందర్భంగా 18 మాసాల పాటు నిర్బంధానికి గురయ్యారు. ప్రజాపక్షపాతిగా పేరు సంపాదించుకున్న ఆయన 1967లో సిపిఎం పార్టీ టిక్కెట్టు మీద ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థిగా శాసనసభకు తొలిసారిగా ఎన్నియ్యారు. 1971లో చారిత్రాత్మక 'ఆకలియాత్ర'ను రజబ్ అలీ స్వయంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించారు. ఆ తరువాత మొహమ్మద్ రజబ్ అలీ 1978 నాటి ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత 1983, 1985, 1989, 1994లలో జరిగిన ఎన్నికలలో సుజాతనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ప్రజల హితైషిగా సామాన్యప్రజల అంతులేని అభిమానాన్ని తన సొంతం చేసుకున్న మొహమ్మద్ రజబ్ అలీ 1996 మార్చి ఒకటిన కన్నుమూశారు. ◆




MOHAMMAD RAJAB ALI (1920-1996)

Mohammad Rajab Ali, who took part in the Indian National Movement and led the movement for the merger of the Nizam State with the Indian Union, was born on 1st January, 1920 in Papatapalli village of Khammam district, Andhra Pradesh. His parents were Aminabi and Mahaboob Ali. He studied upto 9th class in his native village. After that he worked as a teacher in the Government School at Utkur. Later, he worked as a Telugu-Urdu translator in the Government Press of Hyderabad State. After some time, he came back to his native village and took up charge as Village Karanam. Since, Rajab Ali had independent ideas from his young age, he got attracted towards the programmes of the Andhra Mahasabha. At the age of 24, he took ful fledged membership in the Andhra Mahasabha in 1944. He started participating in the activities of the National Movement in response to the call given by the Indian National Congress. The British Government detained him for three and a half years for his participation in the movement for 'Land and Food' (Bhoomi-Bhukti). As he was continuing his activities in the movement even after his release, the Government forces again detained him in Warangal jail for three months. He actively led the movement for the merger of the Nizam state with the Indian Union in 1947. He later took membership in the Communist Party India, as a result of which he was again detained for about three years and three months in several Jails. Later, he was again arrested by the Army of the Indian Union, for his participation in the Armed Struggle of Telangana farmers. The Army shot dead the colleagues of Mohammad Rajab Ali and sent him to Jail. Rajab Ali fought for the rights of the farmers and labour class in independent India. He also faced detention again in 1964 during the war with China for 18 months. He was elected to the Assembly from Khammam constituency in 1967 as a Communist Party of India (M) candidate. He led the historic 'Hunger March' in 1971 in Khammam district. He won in the general elections to Andhrapradesh legislative Assembly in 1972 and became the Member of Legilative Assembly, but was defeated in 1978. Later on once again he won in the elections in 1983, 1985, 1989 and 1994 from Sujatanagar constituency of Khammam district. Mohammad Rajab Ali, who was the man of masses and stood as a role model to the legislators, breathed his last on 1 March, 1996. ◆



MUKHIUDDIN FAROOQI
(1920-1997)

Source : Photo taken on 29 Sept 1996, at CPM Office New Delhi by The Times Of India Group.



ముఖియుద్దీన్ ఫరూఖి (1920-1997)

'గాంధేయ మార్క్సిస్ట్' గా ప్రజల, సహచరుల మన్ననలు పొందిన ముఖియుద్దీన్ ఫరూఖి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సహరాన్‌పూర్ జిల్లాలోని అంబేహటా గ్రామాన 1920లో జన్మించారు. 1857లో ఆయన పూర్వీకులను ఆంగ్లేయులు ఉరితీశారు. ఆ తరువాత సాగిన భారత జాతీయోద్యమంలో ముఖియుద్దీన్ తండ్రి, సోదరులు పాల్గొన్నారు. 1923లో తండ్రి మౌలానా మొయినుద్దీన్ ఫరూఖి కన్నుమూయడంతో 1927లో ఢిల్లీలో ఉంటున్న సోదరుడి వద్దకు చేరారు. 1934లో సెయింట్ స్టీఫన్ కళాశాలలో చేరిన ముఖియుద్దీన్ ఖాది వస్త్రధారణతో తన ప్రత్యేకత చాటుకున్నారు. 1936 జూలైలో జవహర్‌లాల్ నెహ్రూ, ముహమ్మద్ అలీ జిన్నాలు పాల్గొన్న అఖిల భారత విద్యార్థి సమావేశాన్ని ఆహ్వానసంఘం అధ్యక్షునిగా ఆయన నిర్వహించారు. ఉద్యమకారుల కుటుంబం నుండి వచ్చిన ఆయన కళాశాల విద్యార్థిగా 1936 నుండి జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనడం ఆరంభించారు. 1940 నవంబరులో జవహర్ లాల్ నెహ్రూ అరెస్టు, ఆంగ్ల ప్రభుత్వం నిరంకుశ చర్యలకు, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా సమ్మె ప్రకటించి విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆ కారణంగా ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆయనను బహిష్కరించి, ఆయన ఎం.ఏ డిగ్రీని రద్దుచేసింది. 1940లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి, సమాఖ్య పటిష్టత -విస్తరణకు అవిశ్రాంతంగా శ్రమించిన ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించినా ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక కమిటి సభ్యునిగా 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొన్నారు. అందుకుగాను ముఖియుద్దీన్ 14 మాసాల జైలుశిక్షను అనుభవించారు. మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టరాదన్న భావన కలిగిన ముఖియుద్దీన్ మతం పేరిట లీగ్ సాగించిన వేర్పాటు ఉద్యమాన్ని, విభజనను వ్యతిరేకించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో సాధించిన విజయానికి చిహ్నంగా ఆంగ్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను బహిష్కరించమని, హర్తాల్ పాటించమని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చినందుకు ఆయన నిర్బంధానికి గురయ్యారు. 1947 నాటి విభజన సందర్భంగా తలెత్తిన కల్లోల పరిస్థితులను చక్కదిద్దేందుకు, మత సామరస్యం కాపాడేందుకు మహాత్ముడు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్గదర్శకంలో ఎంతో శ్రమించారు. స్వాతంత్ర్యానంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో పూర్తి స్థాయి కార్యకర్తగా పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ పదవులు ఆయన గడప వద్దకు వచ్చినా ముఖియుద్దీన్ చేపట్టలేదు. చివరకు రాష్ట్ర గవర్నర్ పదవి చేపట్టమని ప్రధాన మంత్రి హెచ్.డి.దేవగౌడ స్వయంగా ఆహ్వానించినా ఆయన వద్దన్నారు. 1940లో రద్దుచేయబడిన ఆయన ఎం.ఏ డిగ్రీ సర్టిఫికేట్‌ను మాజీ రాష్ట్రపతి శంకర దయాల్ శర్మ సమక్షంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవంగా 1989లో అంద చేసింది. చివరివరకు ప్రజాసేవకుడిగా అతి సాధారణంగా జీవితం గడపిన ముఖియుద్దీన్ ఫరూఖి ఢిల్లీలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ 1997 సెప్టెంబర్ మూడున ఆఖరిశ్వాస విడిచారు.◆



MUKHIUDDIN FAROOQI (1920-1997)

Mukhiuddin Farooqi, who was adored by the people and his colleagues as the 'Gandhian Marxist', was born in 1920 in Ambehata, Saharanpur district in Uttar Pradesh. His ancestors were sent to the gallows for their revolt against the British in 1857. Later, his father and brothers also particpated in the Indian Freedom Movement. Since his father Moulana Moinuddin had passed away in 1923, he went to Delhi in 1927 to stay with his brother. Mukhiuddin who joined St.Stephen College in 1934, was specially recognized for his Khadi dress. He organised the All India Students' Conference in July, 1936, which was attended by Jawaharlal Nehru and Mohammad Ali Jinnah. Since he hailed from a family of revolutionaries, he started participating in the National Movement from 1936, when he was a student. He announced a strike in Delhi University and organised a demonstration with students in 1940, protesting against the arrest of Jawaharlal Nehru. So he was debarred from the University and his M.A.degree was also cancelled. He became the General Secretary of the All India Students' Federation in 1940. He worked for the expansion of the Federation and took membership in the Communist Party of India. Though he was a member of the Communist Party, he actively participated in the Quit India Movement as a member of the Delhi Pradesh Congress Committee, for which he was imprisoned for 14 months. Since he was against the communalisation of politics, he strongly opposed the movement of the Muslim League for a separate nation. He was detained by the British police for appealing to the people to boycott the celebrations of the British Government for its victory in World War-II. He also worked hard to maintain harmony and peace under the guidance of Mahatma Gandhi and Moulana Abul Kalam Azad, when communal riots erupted after the division of the country in 1947. Later on, he became a whole timer of Communist Party of India. Though he refused to join, he was offered several honorary and constitutional posts in Government of India. He even refused the offer of Governor post by the then Prime Minister H.D.Deve Gowda. He was honoured in 1989 with his M.A. degree from Delhi University by the then President of India Dr. Shankar Dayal Sharma. Mukhiuddin Farooqi, who led a very simple life breathed his last on 3 September, 1997, while speaking at a meeting in Delhi.◆



DR. ZAINUL ABEDEEN AHMED
(1909-1999)

Source : Mera jeevan ki kuch yaden (Hindi), Dr. Z.A Ahamed, Lucknow, 1997.



డాక్టర్ జైనుల్ ఆబిదీన్ అహ్మద్ (1907-1999)

పరపాలకుల పీడన నుండి మాతృదేశాన్ని విముక్తం చేయడమే కాకుండా శ్రమజీవులను దోపిడి నుండి విముక్తం లక్ష్యంతో జాతీయోద్యమానికి, ఇటు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమైన డాక్టర్ జైనుల్ ఆబిదీన్ అహ్మద్ 1907 సెప్టంబర్ 29న ప్రస్తుత పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతంలోని ఒమర్‌కోట్‌లో జన్మించారు. ఆయన తండ్రి పేరు జియావుద్దీన్ అహ్మద్ ఆంగ్ల ప్రభుత్వంలో ఉన్నతాధికారి. ఆయన తల్లి ఇక్బాల్ బేగం. ఆయన చిన్నతనంలో తల్లిని పొగొట్టుకున్నారు. ఉన్నతపాఠశాల తరువాత 1923లో కశాశాల విద్యకోసం ఆయన అలీఘర్ వెళ్ళారు. అక్కడ బి.ఎ ఆనర్స్ చేసి 1928లో ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్ వెళ్ళారు. 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్' నుండి ఆయన 1935లో డాక్టరేట్ పట్టాను పొందారు. 1936లో ఇండియా వచ్చి అటు జాతీయోద్యమం పట్ల ఇటు కమ్యూనిజం పట్ల ఆకర్షితులయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వం డాక్టర్ అహ్మద్‌ను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆహ్వానించినా జాతీయ భావాలతో ప్రభావితుడైన ఆయన బ్రిటీష్ ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించారు. ఆయన మనస్సు వలస పాలకులకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో పాలు పంచుకోవాలని, అనంతరం అసమానతలు, అంతరాలు లేని భవ్య భారతదేశ నిర్మాణం కోసం కృషి సాగించాలని నిర్ణయించుకుంది. ఆయనకు ఇంగ్లాండ్‌లో పరిచయమైన హాజరా బేగంను 1936లో వివాహం చేసుకున్నారు. జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొంటూ వచ్చిన ఆయన 1938లో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, ఆర్థిక వ్యవహారాల సలహాదారునిగా నియమితులయ్యారు. డాక్టర్ అహ్మద్ బహిరంగంగా వ్యక్తం చేస్తున్న కమ్యూనిస్టు భావజాలం పట్ల విముఖత గల భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు కొందరు ఆయన్ను కాంగ్రెస్ కమిటీ నుండి తొలగించమని ఒత్తిడి తెచ్చినా జవహర్‌లాల్ నెహ్రూ అందుకు తిరస్కరించారు. జాతీయోద్యమం ఊపందుకుని ప్రజలు ఉద్యమిస్తున్న తరుణంలో డాక్టర్ అహ్మద్ దంపతులు అద్భుతమైన కార్యదక్షత చూపుతూ ముందుకు సాగారు. ఆ కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను పలుమార్లు జైలుకు పంపింది, అనేక ఆంక్షలను విధించింది. 1943లో భారత జాతీయ కాంగ్రెస్ కంటే భారత కమ్యూనిస్టు పార్టీ పట్ల మొగ్గు చూపిన డాక్టర్ అహమ్మద్ భార్య హాజరా బేగంతో కలసి కాంగ్రెస్‌కు దూరమయ్యారు. ఆనాడు కమ్యూనిస్టుపార్టీ మీద నిషేదం ఉన్నా, అంతులేని ఆంక్షలున్నా డాక్టర్ అహ్మద్ దంపతులు కష్టనష్టాలకు సిద్ధమయ్యారు. స్వతంత్ర భారత దేశంలో ఆయన 1958లో ఒకసారి 1996లో మరోసారి రాజ్యసభ సభ్యులుగా ఎంపికయ్యారు. ఆ తరువాత లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికయ్యి 1999 వరకు ప్రజల ప్రతినిధిగా డాక్టర్ అహమ్మద్ కొనసాగారు. భారతీయ రైతుల సమస్యల పట్ల మంచి అవగాహన గల ఆయన రైతు ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ అఖిల భారత కిసాన్ సభకు అధ్యక్షులుగా చిరకాలం బాధ్యతలు నిర్వహించారు. ఆర్థిక-సాంఘిక అసమానతలు లేని సమ సమాజాన్ని ఆకాంక్షించిన డాక్టర్ జైనుల్ ఆబిదీన్ అహ్మద్ ఆ దిశగా కృషి సాగిస్తూ 1999 జనవరి 17న కన్నుమూశారు.◆



DR. ZAINUL ABEDEEN AHMED (1907-1999)

Dr. Zainul Abedeen Ahmed was born in an educated family on 29 September 1907 at Umarkote of Sind Provice in Pakistan. He was a dedicated leader who wanted to liberate not only the Nation from the yoke of foreign rulers but also to free the people from exploitation. His father Ziavuddin Ahamed is higher official in British Government. His mother's Name is Iqbal Begum. He lost his mother in his younge age. He went to Aligarh Muslim University in 1923 for his college education. He did B.A (Honors) in Alighar. In 1928 he went to England, where he obtained his doctorate from the London School of Economics in 1935. He returned to India in 1936. He got attracted towards the Indian National Movement and Communist Movement. Though the British Government offered him the post of the Principal of a Government College, he refused the offer as he was influenced by the nationalist spirit. He decided to take part in the National Movement against the imperialist rulers and to work for the building of an independent nation. He got married to Hajara Begum in 1936, who met him in England. He was appointed as the secretary of Uttar Pradesh Congress committee and Advisor of its economic affairs. But, he was opposed by some of the Congress leaders for his open statements supporting Communist ideology. They suggested sacking him even from the party. But, Jawaharlal Nehru refused to do so. When the National Movement was in its full swing, Dr Ahmed and his wife Hajara Begum actively led the Movement. As a result, he was imprisoned by the British Government and it also imposed several sanctions against him. Later, he distanced himself from the Indian National Congress along with his wife, because of his pro-communist stand. Though the Communist Party was facing severe repression in those days, Dr. Ahmed copule chose to face the critical situation. He got elected to the Rajyasabha in 1958 and in 1996. Since he had a good knowledge of the problems of the people, particularly the problems of the farmers, he actively took part in the Peasant Movement. In the process, he was made the President of the All India Kisan Maha Sabha. Dr. Zainul Abedeen Ahmed, who wanted a society without inequalities, passed away on 17 January, 1999.◆



MUNSHI SYED MOHAMMED MASTAN BAIG
(1913-1999)

Source : Photo supplied by Freedom Fighter Syed Abdul Azeem, Tenali, AP, 2000.



మున్షీ సయ్యద్ మొహమ్మద్ మస్తాన్ బేగ్ (1913 -1999)

'మ'హాత్ముని మాట నాకు బంగారు బాట' అంటూ చరమాంకం వరకు సాగిన గాంధేయవాది మున్షీ సయ్యద్ మొహమ్మద్ మస్తాన్ బేగ్ గుంటూరు లోని సంగడిగుంటలో 1913 జూలై ఒకటిన జన్మించారు. తండ్రి మీరాసాహెబ్, తల్లి హుస్సేన్‌బీ. విద్యార్థిగా జాతీయోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి 1932 నాటి శాసనోల్లంఘన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తొలిదశలో మాతృభూమి కోసం ప్రాణ త్యాగాలు చేయడానికి సిద్ధమవుతున్న విప్లవకారుల పంధా తొలిదశలో ఆయన్ను అమితంగా ఆకర్షించింది. భారత జాతీయ కాంగ్రెస్ నిరసనలు, పికిటింగులు ఆయనకు నచ్చలేదు. 1935లో విప్లవకారులైన జాతీయ కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి రహస్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రముఖ విప్లవకారుడు అన్నాప్రగడ కామేశ్వరరావు నాయకత్వంలో ప్రకాశం జిల్లా కొత్తపట్నం గ్రామంలో 1936లో జరిగిన రహస్య రాజకీయ శిక్షణాశిబిరానికి హాజరయ్యారు. ఆ కారణంగా 21 రోజుల పాటు పోలీసులు కస్టడీలో ఉంచుకుని ఆయను శారీరక-మానసిక హింసలకు గురిచేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో ఉర్దూభాషలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన మస్తాన్ 1942లో తెనాలి తాలూకా ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనడం కొనసాగించారు. క్విట్ ఇండియా పోరాటంలో భాగంగా 1942 అగష్టు 12న తెనాలిలో జరిగిన పోలీసు కాల్పులలో ఆయన వెంట్రుకవాసిలో మృత్యువు నుండి తప్పించుకున్నారు. 1943లో అన్నాప్రగడ నాయకత్వంలో రానున్న స్వాతంత్ర్యోత్సవ సంబరాలను పురస్కరించుకుని జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ నేరానికి 1943 జనవరి 24 నుండి, ఫిబ్రవరి 7 వరకు జైలు పాలయ్యారు. ఆ తరువాత కార్యక్రమాలను మరింత ఉధృతం చేయగా ఆయన మీద అరెస్టు వారెంటు జారీ అయ్యింది. మస్తాన్ బేగ్ అజ్ఞాతంలోకి వెళ్ళి పార్టీ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ, 1942 జూన్ నుండి 1943 డిసెంబరు వరకు పోలీసులకు చిక్కలేదు. ముస్లింలీగ్ ద్వారా ప్రభావితులైన తెనాలి ప్రాంతంలోని కొందరు ఆయన వ్యవహారసరళి పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికి ప్రాణం ఉన్నంత వరకు భారత జాతీయ కాంగ్రెస్‌లో కొనసాగుతానని ఆయన ప్రకటించారు. స్వాతంత్ర్య సిద్ధించే తరుణం సమీపించే కొద్ది ఒక సమస్యగా వ్యాపించిన 'భారత విభజన'ను వ్యతిరేకిస్తూ ఆయన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఉర్దూ భాష భారతీయుల ఉమ్మడి సంస్కృతికి చిహ్నమని ప్రకటించిన ఆయన ఆ మేరకు ప్రచారం చేశారు. స్వతంత్ర భారతంలో ఎదురైన ఆర్థిక కడగండ్ల కారణంగా రోజు గడవని దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. మిత్రుల బలవంతం మీద పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1998లో పెన్షన్ మంజూరై బకాయిలుగా 21 వేలు రాగా ఆ మొత్తాన్ని ఉర్దూ భాషాభివృద్ధికి విరాళంగా సమర్పించిన ఉదార హృదయులు మున్షీ సయ్యద్ మొహమ్మద్ మస్తాన్ బేగ్ 1999 సెప్టెంబరు 29న తెనాలిలో చివరిశ్వాస విడిచారు.◆



MUNSHI SYED MOHAMMED MASTAN BAIG (1913-1999)


Munshi Syed Mohammed Mastan Baig, who publicly declared that "The word of Gandhi is a golden word to me", and followed Mahatma Gandhi's path throughout his life,was born on 1 July, 1913, in Sangadigunta in Guntur city of Andhrapradesh. His parents were Meera Saheb and Hussain Bi. He was attracted towards national movement as a student and took membership in Indian National Congress. He participated actively in civil dis-obedience movement. In the begining, he was much attracted towards the revolutionary way that was adopted by many around him. He did not like strikes and picketings organised by Indian National Congress. He participated in many programmes secretly with revolutionary members of INC. He took part in secret political training camps conducted by famous revolutionary Annapragada Kameshwara Rao. As a result of that he was taken into police custody for 21 days. He suffered physical and mental tortures in police custody. He did his graduation in Urdu from Madras University. Later on, he was appointed as an Urdu teacher in 'Tenali Taluka High School' in 1942. He very actively participated along with his profession in Indian National Movement. He was in forefront in Quit India Movement. He was within hair's breath of being killed in police firing on 12 August, 1942 in Tenali Town. He participated in the prospective independence celebrations organised in 1943 under the leadership of Annapragada Kameswara Rao. For that he was arrested and jailed. After that he was arrested because he gave a strong push to many national activities. He went underground and the police could not catch him from June 1942 to December 1943. He continued his under-ground activities . Some people who were influenced by Muslim League in Tenali area did not like his attitude threatened him. Even then, he announced that he would continue in Indian National Congress upto the end of his life. As the day of Indian independence was coming close, division of India into two countries became a tough problem. He opposed India's division into two countries. He announced that Urdu language is the common symbol of Indian culture. Due to financial problems in his final days of his life, he applied for pension under the pressure brought upon him by his friends. In 1998 he got 21,000 rupees as pension arrears. He donated that amount for the development of Urdu language. Munshi Syed Mohammed Mastan Baig died on 29 September, 1999 in Tenali.◆



ABDUL MAJEED S.


(1909-2000)

Source : http://indianmuslimlegends.blogspot.in/2011/12/288-vakkom-majeed.html



అబ్దుల్ మజీద్ యస్ (1909-2000)

ప్రజాస్వామ్య విలువలతో కూడిన స్వచ్ఛమైన రాజకీయాల పట్ల శ్రద్ధ-నిబద్ధతను ప్రకటించిన యస్.అబ్దుల్ మజీద్ 1909 డిసెంబర్ 20న పలువురు ప్రముఖులకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందిన కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం జిల్లా వక్కోం గ్రామంలో జన్మించారు. చిన్ననాటి నుండి బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ సంఘసంస్కర్త, దార్శనికుడిగా ఖ్యాతిగాంచిన ఆయన మేనమామ మౌల్వి వక్కోం అబ్దుల్ ఖాదర్ స్వేచ్ఛాయుత భావాలతో మజీద్ ప్రభావితులయ్యారు. పాఠశాల విద్యార్థిగా బ్రిటిష్ వ్యతిరేక రాజకీయాలు, సంఘసంస్కరణ కార్యక్రమాల పట్ల ఆకర్షితులయ్యారు. ప్రధానంగా కులవ్యవస్థను ఖండించిన ప్రముఖ తాత్వికవేత్త నారాయణగురు మార్గాన ఆయన ప్రయాణించారు. ప్రముఖ సంఘ సేవాతత్పరుడు, సంస్కర్తగా ఖ్యాతి గడించిన అబ్దుల్ ఖాదర్ కుమార్తె సులేహా బీబిని యస్.అబ్దుల్ మజీద్ వివాహమాడారు. జాతీయోద్యమం ఊపందుకుంటున్న దశలో కేరళ రాష్ట్రంలో సాగుతున్న జాతీయోద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ఆనాటి జాతీయోద్యమం నాయకత్వంలో ఆయన తన కార్యకలాపాలతో అగ్రభాగాన నిలిచారు. ప్రధానంగా ట్రావన్‌కోర్ ప్రాంతంలో భారత జాతీయ కాంగ్రెస్ విస్తరణకు, పటిష్టతకు యస్.అబ్దుల్ మజీద్ విశేష కృషి చేశారు. పరాయి పాలకుల నుండి విముక్తి మాత్రమే కాదు సామాజిక రుగ్మతలను నుండి ప్రజలకు విముక్తి లభించడం అత్యవసరమని భావించిన అబ్దుల్ మజీద్ జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనటం తోపాటుగా సంఘసంస్కరణ దిశగా సాగారు. 1940లో ముస్లిం లీగ్ చేసిన పాకిస్తాన్ తీర్మానాన్ని ఆయన వ్యతిరేకించారు. లౌకిక-జాతీయవాద భారతదేశం మాత్రమే అన్ని మతాల, ప్రాంతాల ప్రజల ఐక్యంగా ఉంచగలదని మజీద్ ప్రచారం చేశారు. 1942లో ట్రావన్‌కోర్ ప్రాంతం నుండి 'క్విట్ ఇండియా' ఉద్యమంలో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన అతి కొద్దిమంది జాతీయోద్యమకారులలో అగ్రగణ్యుడిగా అబ్దుల్ మజీద్ ఆంగ్ల ప్రభుత్వ పోలీసు రికార్డులల్లోకి నమోదయ్యారు. ఆ కారణంగా పలు మాసాలు ఆయన జైలులో గడిపారు. ఇండియా నుండి ట్రావన్‌కోర్‌ను వేరు చేయాలన్న లక్ష్యంతో ఆరంభమైన స్వతంత్ర ట్రావన్‌కోర్ ఉద్యమాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆ కారణంగా కూడా అబ్దుల్ మజీద్ పలుసార్లు కారాగారంలో గడపాల్సి వచ్చింది. 1948లో ట్రావన్‌కోర్-కొచ్చిన్ రాష్ట్ర అసెంబ్లీకి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజాప్రతినిధిగా తన పదవీకాలం 1952లో పూర్తయ్యాక క్రియశీలక రాయకీయాలకు ఆయన దూరమయ్యారు. 1972లో స్వాతంత్ర్యసమరయోధునిగా ఆయనను భారత ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. సంఘసంస్కరణల ప్రచారానికి అక్షర సహాయం తీసుకున్న అయన మానవీయ విలువలతో కూడిన అధునిక-స్వేచ్ఛాయుత స్వతంత్ర వాతావరణం సమాజంలో ఏర్పడాలన్న ప్రధాన లక్ష్యంతో రచనలు చేశారు. చివరి వరకు అధ్యయనం-రచన-ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ, సంఘసంస్కరణల దిశగా ప్రజలను మార్గదర్శకం చేస్తూ గడిపిన యస్.అబ్దుల్ మజీద్ 2000 జూలై 10న కన్నుమూశారు.◆



ABDUL MAJEED S. (1909-2000)

S. Abdul Majeed, who showed high degree of commitment towards politics with democratic values, was born on 20 December, 1909 at a village called Vakkom in Thiruvanthpuram district of Kerala state, from which several prominent leaders hailed. Right from his childhood, he came under the enlightening influence of the liberal ideas of his maternal uncle Moulvi Vakkon Abdul Khader who was a multifaceted personality, renowned social reformer and visionary. In his school days, Abudl Majeed was attracted towards the anti British policies and social reforms and particularly towards the philosophical path shown by Narayana Guru, who denounced Caste System. He married Suleha Bibi, daughter of Moulvi Khader. At a time when National Movement was gaining momentum, he participated actively in it in Kearala. He was among the top leadership of the movement and exerted great efforts in expanding and consolidating Indian National Congress in Travencore. He strongly felt that liberation form social maladies was as important as emancipation form foreign rule and as such worked on both the fronts. Abdul opposed the Pakistan resolution of Muslim League in 1940. He advocated for a secular and Nationalist India which alone could keep people of all regions and religions united. The British Government records reckon him as the first among the few activists of National Movement in Travancore area who had exhibited high degree of courage during the Quit India Movement in 1942. On account of that, he was in jail for several months. He opposed the Independent Travancore Movement which demanded secession of Travancore form India, as a result of which he had to be in jail again and again. In 1948, he was unanimously elected to Travancore-Cochin state assembly. He retired from politics after completing his tenure as the people's representative in 1952. In 1972 the Government of India honoured him as a freedom fighter with a grand felicitation. He wrote several books propagating social reform and seeking the creation of a society imbibed with human values and an of modernity and freedom. He involved himself in reading, writing and guiding people towards reforms till the end of life. S.Abdul Majeed breathed his last on 10 July, 2000.◆



DR. SADIQ ALI
(1910-2001)

Source : http://www.indianautographs.com/productdetail-118680.html



డాక్టర్ సాధిక్ అలీ (1910-2001)

విద్యార్థిగా జాతీయోద్యమంలో ప్రవేశించిన డాక్టర్ సాధిక్ అలీ 1910లో రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో జన్మించారు. తండ్రి తాహిర్ అలీ. అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థిగా ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమాలలో పాల్గొన్నారు. మహాత్మాగాంధి మార్గంలో జవహర్‌లాల్ నెహ్రూకు సన్నిహితంగా మెలుగుతూ భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. విదేశీ వస్త్రాల బహిష్కరణ, మద్యపాన వ్యతిరేక ఉద్యమంలో భాగంగా అలహాబాద్ విశ్వవిద్యాలయంలో పికిటింగ్ నిర్వహించారు. ఆయనను ఆంగ్ల ప్రభుత్వం అరెస్టు చేసి జైలుశిక్ష విధించింది. 1930లో ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా జవహర్‌లాల్‌తో కలసి బ్రిటిష్ ప్రభుత్వ ఆంక్షలకు వ్యతిరేకంగా ఉప్పు తయారుచేసి మోతిలాల్ నెహ్రూ సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం ఆయనను జైలు పాల్జేసింది. జైలుశిక్షను అనుభవించి బయటకు వచ్చిన సాధిక్‌అలీ మహాత్ముని మార్గంలో గ్రామసీమల అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి సారించారు. 1937 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. భారత జాతీయ కాంగ్రెస్ శాశ్వత కార్యాలయ కార్యదర్శిగా 1938 నుండి 1948 వరకు ఆయన బాధ్యతలు నిర్వహించారు. 1942లో మహాత్ముని సేవాగ్రాంలో గడిపిన ఆయన వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని 1943 జనవరిలో రెండు సంవత్సరాల జైలుశిక్షకు గురయ్యారు. అఖిల భారత ముస్లిం లీగ్ ప్రతిపాదించిన 'విభజన' ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. స్వాతంత్ర్యం లభించి, విభజన సరిగాక ఆయన నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టి 1948 నుండి 50 వరకు గ్రామీణ అభివృద్ధికి కృషిచేశారు. ఆయన తన విరామ సమయాల్లో నూలు వడుకుతూ నిబద్ధతగల గాంధేయవాదిగా ఆదర్శంగా నిలిచారు. 1950 తరువాత క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించిన సాధిక్ అలీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి 1950-52 వరకు ప్రోవిజినల్ పార్లమెంటరీ సభ్యులుగా వ్యవహరించారు. 1951లో ఆచార్య కృపలానీ నేతృత్వంలో ఏర్పడిన 'కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ' సభ్యత్వం చేపట్టిన ఆయన ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహించారు. 1952లో జరిగిన లోక్‌సభ ఎన్నిల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఆ తరువాత 1957లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు మీద నిలచినా విజయం సాధించలేకపోయారు. చివరకు రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఆయన ఎంపికయ్యారు. 1958 నుండి 1970 వరకు రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. 'అల్ ఇండియా కాగ్రెస్ కమిటి రివ్యూ', 'పొలిటికల్ అండ్ ఎకనమిక్ రివ్యూ'లకు సంపాదకత్వం బాధ్యతలు నిర్వర్తించిన సాధిక్ అలీ పలు గ్రంథాలను రాసి వెలువరించారు. 1977 నుండి 1980 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, 1980 నుండి 1982 వరకు తమిళనాడు రాష్ట్రం గవర్నర్‌గా వ్యవహరించారు. చిట్ట చివరివరకు గాంధేయ మార్గంలో సోషలిస్టు భావజాలంతో గడుపుతూ, పంచాయితీ రాజ్ వ్యవస్థ, జాతీయ విద్యారంగం, గ్రామీణాభివృద్ధి మీద అత్యధిక శ్రద్ధ చూపిన డాక్టర్ సాధిక్ అలీ 2001 ఏప్రిల్ 17న కన్నుమూశారు.◆



DR. SADIQ ALI (1910-2001)

Dr. Sadiq Ali, who joined Indian National Movement as a student, was born in Udaipur in Rajasthan State in 1910. He took part in Khilafath and Non-cooperation movement as student of Allahabad University. He participated in the activities of Indian National Congress in the Gandhian way moving closely with Pandit Jawahar Lal Nehru. He organised picketing in Allahabad University as part of the boycotting foreign goods and alcoholism. The British Government arrested and sent him to jail. In 1930, he along with Jawahar Lal Nehru prepared salt and auctioned it in the presence of Mothi Lal Nehru, defying the sanctions imposed by the British Government. Angered by this act of violation, the British Government sent Dr . Sadiq Ali to jail. When released from the jail, he focused on rural development programmes in tune with the way shown by Mahathma Gandhi. Dr . Sadiq Ali was on the work of rural development programmes in Uttar Pradesh till 1937. He served as the permanent secretary of the office of Indian National Congress from 1938 to 1948. In 1942 he lived in Sevagram with Mahatham Gandhi. Dr . Sadiq Ali was in jail for two years for undertaking Individual Sathyagraha in January 1943. He vehemently opposed the 'Pakistan' resolution of All India Muslim League. After independence and partition, he once again under took constructive programmes concentrating on rural development from 1948 to 1950. He used to spin cotton thread in his leisure time and led his life as true Gandhian. Later on, Doctor Sadiq Ali entered into active politics in 1950 and as a provisional parliamentary member from Uttar Pradesh from 1950 to 1952. When Kisan Mazdoor Praja Party was formed by Acharya Kripalani in 1951, he took its membership and worked as its general secretary. He contested in Lok Sabha elections as a KMPP party candidate in 1952 and suffered defeat. He could not win in 1957 elections even though he contested as Congress party candidate. At last Dr . Sadiq Ali was elected to Rajyasabha form Rajasthan. Dr . Sadiq Ali was in Rajyasabha from 1958 to 1970. He served as Governor of Maharashtra from 1977 to 1980 and as Governor of Tamilanadu from 1980 to 1982. Doctor Sadiq Ali, who led his life till the end as a true Gandhian with socialist ideology, breathed his last on 17 April 2001.◆



HAJARA BEGUM
(1910-2003)

Source : Mera jeevan ki kuch yaden (Hindi), Dr.ZA Ahamed, Lucknow, 1997.



హాజరా బేగం (1910-2003)

బ్రిటిషర్ల నుండి మాతృదేశాన్ని విముక్తం చేయటం కోసం పోరాడుతూనే, స్వతంత్ర భారతంలో శ్రమజీవుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పోరుబాటన సాగిన హాజరా బేగం 1910 డిసెంబరు 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సహరన్‌పూర్‌లో జన్మించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న యోధుల గురించి పోలీసు అధికారి అయిన తండ్రి ద్వారా పరోక్ష పరిచయం లభించింది. వివాహం విఫలం కావడంతో 1933లో విద్యాభ్యాసం కోసం లండన్ వెళ్ళిన ఆమెకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులతో ఏర్పడిన పరిచయం మూలంగా బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో పలు అంతర్జాతీయ వేదికల మీద నుండి బ్రిటిష్ ప్రభుత్వ చర్యలను విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యారు. ఇండియా వచ్చి 1935లో లక్నోలోని 'కరామత్ హుస్సేన్ బాలికల కళశాల'లో ఆమె అధ్యాపకురాలిగా చేరారు. 1935లో ప్రముఖ కవి సజ్జాద్ జహీర్‌తో కలసి 'అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం' ఏర్పాటుకు కృషిచేశారు. 1935లో ప్రముఖ జాతీయవాది డాక్టర్ జైనుల్ ఆబిదీన్ అహ్మద్‌ను వివాహమాడారు. ఆ తరువాత 1935లో బేగం హాజరా, డాక్టర్ ఆహ్మద్‌లు కలసి భారత జాతీయ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించారు. ఆంగ్ల ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో చురుగ్గా వ్యవహరిస్తున్న ఆ దంపతుల రహస్య కార్యకలాపాలు పోలీసు అధికారుల దృష్టిలో పడిన కారణంగా ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చి పూర్తికాలపు ఉద్యమకారులయ్యారు. పోలీసుల కళ్ళుగప్పి భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాలను మాత్రమే కాకుండా కమ్యూనిస్టు పార్టీ ప్రచారాన్ని కూడా ఆమె సమర్థవంతంగా నిర్వహించారు. ఆనాడు జరిగిన పలు ఎన్నికల ప్రచార సభలలో పాల్గొని, భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ఆమె కారణమయ్యారు. పలు భాషలను నేర్చుకున్న ఆమె 1937 మే మాసంలో ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తపట్నంలో జరిగిన రహస్య రాజకీయ శిక్షణాశిబిరంలో పాల్గొని అధ్యాపకురాలిగా వ్యవహరించారు. చిన్ననాటి నుండి ఎటువంటి లింగ వివక్షతను ఏమాత్రం అంగీకరించని మనస్తత్వం గల హాజరా అన్నిరకాల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పలు విజయాలు సాధించారు. 1940 ప్రాంతంలో హాజరా బేగం భర్తతో కలసి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చినప్పటి నుండి అసంఘటిత కార్మికులను సంఘటితం చేసి కార్మిక సంఘాలను స్థాపించటంలో ప్రధాన భూమిక నిర్వహించారు. ఆమెను శ్రామిక జనులు, ప్రధానంగా మహిళలు 'హజరా ఆపాఁ' (హజరా అక్కయ్య) అంటూ ఆప్యాయంగా పిలుస్తూరావడంతో హజరా బేగం కంటె 'హజరా ఆపాఁ' గా ఆమె సుప్రసిద్ధులయ్యారు. ఆమె సాగించిన కృషికి గుర్తింపుగా 1960లో జరిగిన కామ్రేడ్ లెనిన్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సోవియట్ యూనియన్ ప్రభుత్వం 'సుప్రీం సోవియట్ జూబ్లీ అవార్డు' ప్రకటించింది. చివరిక్షణం వరకు ప్రజాసేవలో పూర్తిగా గడిపిన హాజరా బేగం 2003 జనవరి 20న తనువు చాలించారు.◆



HAJARA BEGUM (1910-2003)

Hajara Begum, who fought against the British to liberate the Nation and worked for the welfare of the toiling masses of the country, was born on 22 December, 1910 at Saharanpur in Uttar Pradesh. She came to know about the sacrifices of the freedom fighters who were fighting against the British from her father, who was a police officer. After the failure of her marriage, she went to London to pursue her higher education, where she got acquainted with the anti-British forces. This led her to decide to fight against the British Imperialist forces to liberate the nation. She had to face the anger of the British Government as she was criticizing their acts in several International fora. She returned to India and joined as a lecturer in the Karamat Hussain women's College at Lucknow in 1935. She also worked along with famous poet Sajjad Zahir in the formation of All India Progressive Writers' Association. She got married to a nationalist leader Dr. Zainul Abedeen Ahmed in 1935 and in the same year both of them took membership in the Indian National Congress. Since the police were after them for their anti-British activities, they resigned their jobs and dedicated themselves totally to the Indian National Movement. While participating in the activities of the Indian National Congress, Hajara Begum also campaigned for the Communist Party without the knowledge of the Police. She actively took part in the election campaign in those days, and as a result of this a number of Congress leaders could get elected. She attended a secret political workshop at Kotthapatnam in Andhra Pradesh in 1937. She spoke on diffrent subjects in the workshop as a lecturer. Hajara Begum was against the gender bias since her younger age. She fought against all types of inequalities successfully. She left the Indian National Congress in 1940 along with her husband. Since then, she played a vital role in organizing the unorganized labour sector. She become very popular as 'Hajara Aapa' in the circles of toiling people and women. The Soviet Union honoured her with 'Supreme Soviet Jubilee Award' in 1960 in recognition of her work for the downtrodden people on the eve of the birth centenary of Lenin. Hajara Begum, who spent her entire life in the service of the country, breathed her last on 20 January, 2003.◆



MAJOR GENERAL AZIZ AHMED KHAN

(1906-)

Source : http://www.indianetzone.com/2/images/azad-hind-fauz1_805.jpg



మేజర్ జనరల్ అజీజ్ అహ్మద్ ఖాన్ (1906-)

ఆజాద్ హింద్ ఫౌజ్‌లో ప్రధాన భూమిక నిర్వహించిన మేజర్ జనరల్ అజీజ్ అహ్మద్ ఖాన్ పంజాబ్ రాష్ట్రం కపుర్తలా జిల్లాలోని బెగోవాల్ పట్టణంలో 1906 ప్రాంతంలో జన్మించారు. బ్రిటిష్ సైన్యంలోని కపుర్తలా పదాతిదళంలో మేజర్‌గా పనిచేస్తూ, ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ చేతిలో బ్రిటిష్ సైన్యం పరాజయం పొందినందున సింగపూర్ వద్ద ఆయన దళం జపాన్ సైన్యానికి లొంగిపొయింది. జపాన్ పాలకుల చిత్తశుద్ధి మీద నమ్మకం కుదరని అహ్మద్ ఖాన్ జపాన్ సహాయం స్వీకరించి భారత జాతీయ సైన్యం ఏర్పాటు చేయాలన్న ఆలోచనల పట్ల తొలుత విముఖత చూపారు. బ్రిటిష్ సైన్యంలోని భారతీయ యుద్ధఖైదీల సంక్షేమం దృష్ట్యా 1942 మేలో ఆయన 'ఇండియన్ ఇండిపెన్‌డెన్స్ లీగ్' పక్షం వహించారు. 1942 జూన్ మాసంలో బ్యాంక్‌కాక్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. కెప్టన్ మోహన్ సింగ్ నేతృత్వంలోని 'భారత జాతీయ సైన్యం'లో 'నెహ్రూ బ్రిగేడ్' బాధ్యతలను చేపట్టారు. భారత జాతీయ సైన్యాన్ని మోహన్ సింగ్ రద్దు చేసినప్పుడు ఆయనకు మద్దతుగా నిలిచారు. జపాన్ సైనికాధికారులు, భారతీయ విప్లవకారుడు రాష్ బిహారి బోస్ భారత జాతీయ సైన్యం కమాండర్‌గా బాధ్యతలు చేపట్టమని కోరగా నిరాకరించారు. సుభాష్ చంద్రబోస్ వచ్చి భారత జాతీయ సైన్యం బాధ్యతలు చేపడ్తారని చెప్పినాక, ఆయన పట్ల గౌరవాభిమానాలు గల అజీజ్ బాధ్యతలు చేపట్టారు. భారత జాతీయ సైన్యాన్ని సుభాష్ పునఃనిర్మించిన తర్వాత నెహ్రూ బ్రిగేడ్ సారధ్యాన్ని చేపట్టారు. భారత జాతీయ ప్రభుత్వంలోని మంత్రిగా ఆయన నియమితులయ్యారు. 1944 మేలో మలయా నుండి తన బలగాలతో బర్మా వచ్చిన అజీజ్‌కు నూతనంగా ఏర్పడిన భారత జాతీయ సైన్యం రెండవ డివిజన్‌ను పూర్తి స్థాయిలో పటిష్టపర్చేందుకు బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత రెండవ డివిజన్‌తో 1944 అక్టోబర్‌లో రంగూన్ వచ్చిన అజీజ్‌ను 'వార్ కౌన్సిల్' సభ్యునిగా నేతాజి నియమించారు. సుభాష్ చంద్రబోస్ టోక్యో సమావేశానికి వెడుతూ 'సుప్రీం కమాండర్'గా ఆయనను నియమించారు. 1945లో బర్మా యుద్ధక్షేత్రం దిశగా సాగుతున్నప్పుడు అజీజ్ బాంబుదాడికి గురికావడంతో మేజర్ జనరల్ షానవాజ్ ఆయన స్థానాన్ని భర్తీచేశారు. 1945 ఏప్రియల్‌లో మొదటి డివిజన్ బాధ్యతల ఆయనకు చేపట్టారు. ఆహారం-ఆయుధాల కొరత, దుర్భర వాతావరణ పరిస్థితులలో రవాణా సదుపాయాలు లేమి వలన బలగాలు ఆనారోగ్యంతో సతమతయ్యాయి. ఆ సంక్లిష్ట సమయంలో జియావాడి వద్ద బ్రిటిష్ బలగాలు చుట్టుముట్టడంతో ఇక గత్యంతరం లేక 1945 ఏప్రిల్‌లో ఆయన నేతృత్వం లోని మొదటి డివిజన్ సైనిక దళం బ్రిటిష్ సైన్యానికి లొంగిపోయింది. జపాన్ ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో పూర్తిగా ఓడిపోవడంతో భారత జాతీయ సైన్యం 1945 మే మాసంలో వెనక్కు తగ్గింది. మాతృభూమి విముక్తి పోరాటంలో పాల్గొన్న యోధుడు, శ్రోతలను, ప్రజలను బాగా ప్రభావితం చేయగల మంచి వక్త, ప్రత్యేక సైనిక దళాలను ఏర్పాటు చేయడంతో దిట్టగా మేజర్ జనరల్ అజీజ్ అహ్మద్ ఖాన్ ఖ్యాతిగాంచారు. ◆



MAJOR GENERAL AZIZ AHMED KHAN (1906-)

Major General Aziz Ahmed Khan, who played a vital role in the Indian National Army, was born in 1906 at Begowal town in Kapurtala district in Punjab state of India. He worked as a Major in Kapurtala Infantry of the British Indian Army. When the British Army was defeated by Japan in the World War-II, his troops also surrendered themselves to Japanese Army in Singapore. Since, he was not confident about the honesty of Japanese rulers, he opposed the idea of the formation of the Indian National Army with the help of Japan. But, he supported the Indian Independence League in May, 1942 for the welfare of the Indian war prisoners. Aziz Ahmed Khan took part in the conference of Indian Indendence League held at Bangkok in June, 1942. He led the Nehru Brigade of the Indian National Army, which was formed under the leadership of Captain Mohan Singh. He supported Mohan Singh in dissolving the Indian National Army. He refused to take up the responsibilities as the Commander of the Indian National Army, when he was requested by the revolutionary leader Rash Bihari Bose and the Japanese Commanders after its dissolution. Later, Aziz Ahmed Khan was convinced to rejoin the Indian National Army, after being told that it would be led by Subhash Chandra Bose. Since Aziz had great respect towards Chandra Bose, he again took up the charge of the Nehru Brigade after the revival of INA. He was also appointed as the Minister in the Azad Hind Government, which was formed under the leadership of Subhash Chandra Bose. When Aziz Ahmed Khan reached Burma from Malaya in May, 1944, he was assigned the responsibility of strengthening the newly formed second division of the INA. Later, he was appointed as the member of the War Council, when he reached Rangoon with his second division of the INA in October, 1944. When Subhash Chandra Bose went to Tokyo to attend a conference, he appointed Aziz as the Supreme Commander in his place. But, Aziz was severely injured in bombing while moving towards the battle field in Burma with his troops in 1945. During that time, Major General Shah Nawaz took up his charge. Later, Aziz was assigned charge of the first division of the INA in April, 1945 by Bose. But, it surrendered to the British Army under the compelling situation that arose because of the shortage of ammunitions, food an bad weather. When Japan was totally defeated in the World War-II, the Indian National Army retreated in May, 1945. Major General Aziz Ahmed Khan was famous for his warrior spirit,and impressive oratory skills. ◆



ABDUL GAFOOR

(1918-2004)

Source : http://www.brandbihar.com/english/abdul_gafoor.html



అబ్దుల్ గఫూర్ (1918-2004)

మాతృభూమి విముక్తికి హిందూ-ముస్లిం జనసముదాయాల మధ్యన ఐక్యత అవసరం అంటూ ఆచరణాత్మక ప్రతిపాదనలతో కృషిచేసిన అబ్దుల్ గఫూర్ 1918 మార్చి 18న బీహార్ రాష్ట్రం గోపాల్ గంజ్ జిల్లా సరేయాఅఖ్తియార్ గ్రామంలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. 1935లో ఉన్నతపాఠశాల విద్య తర్వాత ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో చేరారు. అలీఘర్ విద్యార్థిగా జాతీయోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన మహాత్మా గాంధీని అభిమానించినా నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాటను మాతృభూమి విముక్తి బాటగా స్వీకరించారు. జాతీయోద్య కారక్రమాలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ దేశంలోని లౌకిక వ్యవస్థ మరింతగా పటిష్ట పర్చేందుకు అవసరమైన చర్యలలో భాగంగా విశ్వవిద్యాలయాల పేర్లతో ముడిపడి ఉన్న 'హిందూ-ముస్లిం' పేర్లను తొలిగించాలని ఆయన భావించారు. 1937 నాటి అఖిల భారత విద్యార్థుల సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రతిపాదించి ఆయన సంచలనం సృష్టించారు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుండి తప్పనిసరి పరిస్థితిలో వైదొలిగిన సుభాష్ చంద్రబోస్ 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్'ను ఏర్పాటు చేసినప్పుడు, బీహార్ రాష్ట్ర ప్రతినిధిగా అబ్దుల్ గఫూర్ పలు కార్యక్రమాలు నిర్వహించారు. మాతృభూమి విముక్తికి సుభాష్ ఆలోచనలు ఆచరణాత్మకమని విశ్వసించిన ఆయన ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షునిగా నేతాజి సాగించిన బీహార్ రాష్ట్ర పర్యటలో గఫూర్ ఆయన వెంట ఉన్నారు. 1941లో సుభాష్ జర్మనీ వెళ్ళాక జాతీయ ఉద్యమంలో పూర్తిస్థాయిలో పాల్గొన్న అబ్దుల్ గఫూర్ 1942 నాటి 'క్విట్ ఇండియా' ఉద్యమంలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. బ్రిటిష్ ప్రభుత్వం విధించిన నిషేదాజ్ఞలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రసంగాలు చేశారు. ఆగ్రహించిన ఆంగ్ల ప్రభుత్వం ఆయన్ని రెండున్నర ఏండ్ల పాటు జైలు పాల్జేసింది. కారాగారంలో అబుల్ కలాం ఆజాద్, రఫీ అహమ్మద్ కిద్వాయ్ లాంటి నేతలకు ఆయన సన్నిహితులయ్యారు. ఆ తరువాత కూడా పలుమార్లు జైలు శిక్షలకు గురైన అబ్దుల్ గఫూర్ బీహార్ రాష్ట్రంలో సాగిన జాతీయోద్యమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ముస్లింలీగ్ వేర్పాటువాదాన్ని నిరశిస్తూ ఆయన ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. విభజన ప్రయత్నాలను ఆయన వ్యతిరేకించారు. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించాక అసెంబ్లీకి పలుమార్లు ఎన్నికవుతూ పలు మంత్రిత్వ శాఖలను నిర్వహించిన ఆయన 1973 జూలై నుండి 1975 ఏప్రిల్ వరకు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా అవినీతి నిర్మూలనకు పలు నిర్దుష్ట చర్యలు చేపట్టారు. ఆ తరువాత జయప్రకాష్ నారాయణ నేతృత్వంతో వెల్లువెత్తిన ఉద్యమం, తత్ఫలితంగా ఇందిరా గాంధీ ప్రకటించిన అత్యాయికపరిస్థితి లాంటి సంక్లిష్ట రాజకీయ వాతావరణంలో ఆయన చర్యలు పలు విమర్శలకు గురయ్యాయి. 1984లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై కేంద్రమంత్రిగా కొంతకాలం బాధ్యతలను నిర్వహించిన అబ్దుల్ గఫార్ ఆ తరువాత అతి సామాన్య జీవితం గడుపుతూ 2004 జూలై 10న కాలధర్మం చెందారు.◆



ABDUL GAFOOR (1918-2004)

Abdul Gafoor, who worked for the harmony between Hindus and Muslims, which he believed was essential for the liberty of the motherland, was born on 18 March 1918 in Sareya Akhteryar, Gopalgunj district in Bihar in a peasants' family. He joined the Aligarh Muslim University in 1935 to pursue higher education. He got attracted towards the Indian National Movement, when he was a student at Aligarh. Though he adored Gandhi, he followed the path of Netaji Subhash Chandra Bose for liberating the mother land. He created sensation at the All India Students' meeting, which was held in 1937 by forwarding a proposal to remove the words of 'Hindu' and 'Muslim' in the names of Universities to strengthen secularism. When Subhash Chandra Bose quit as the President of the Indian National Congress under compelling situation and started the Forward Bloc, he was with Bose and organised several programmes as a state representative of the Forward Bloc in Bihar. He believed that the ideas of Netaji for the liberation of the nation were practical. when Subhash Chandra Bose went to Germany in 1941, he dedicated himself totally to the Indian National Movement. He played an active role in the Quit India Movement in 1942. delivered inspiring lectures defying the prohibitory orders by the British Government and appealed to the people to revolt against the British rule. The British Government, which was irked by his activities, imprisoned him for two and a half years. He became close to the leaders like Abdul Kalam Azad and Rafi Ahmed Kidwai during his stay in the Jail. Even later, Abdul Gaffoor was imprisoned several times. But, he carried on his activities by actively participating in the Indian National Movement in Bihar. He also campaigned against the divisive politics of the Muslim League. He got elected to the Assembly several times after independence. He held several Ministerial posts and also worked as the Chief Minister of Bihar from July, 1973 to April, 1975. During his tenure as Chief Minister, he took several effective steps to eradicate corruption. But, he faced criticism during the complex political situation arising out of the declaration of 'Emergency' by Indira Gandhi, consequent upon the movement started under the leadership of Lokanayak Jayaprakash Narayan. Later, he got elected to the parliament in 1984 and served as a minister in the union cabinet for some time. Abdul Gafoor, who led a simple life, breathed his last on 10 July, 2004.◆



SHAIK MOULA SAHEB

(1922-)

Source : Photo Taken by Author of this Album on 21-04-2002 at Paritala village of Krishna Dist. AP.




షేక్ మౌలా సాహెబ్ (1922-2013)

భారత స్వాతంత్ర్యసంగ్రామ చరిత్రలో సంచలనాత్మక ఘట్టమైన 'పరిటాల రిపబ్లిక్' ప్రకటన సందర్భంగా పరిటాల రిపబ్లిక్ జెండాను తొలిసారిగా వినువీధుల్లో ఎగురవేసి 'పరిటాల రిపబ్లిక్ పతాక వీరుడు'గా ఖ్యాతిగాంచిన షేక్ మౌలా సాహెబ్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత కృష్ణాజిల్లా కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో 1922లో జన్మించారు. తల్లితండ్రులు ముహమ్మద్ బీ, షేక్ మీరా సాహెబ్. గ్రామంలో ఫోర్తు ఫారం చదువుకున్న ఆయన చదువు మానేసి కట్టెలు కొడుతూ కుటుంబానికి ఆధారమయ్యారు. తెలుగు, ఉర్దూ భాషలు తెలిసిన మౌలా స్వతంత్ర ఆలోచన గల మిత్రుల సహచర్యంలో జాతీయోద్యమ విశేషాల పట్ల ఆసక్తి చూపారు. 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం లభించినా నిజాం సంస్థానంలోని 'పరిటాల ఖానత్ తాలూకా' స్వతంత్రం కాలేదు. పరిటాల ప్రజలు 'మాకొద్దు తెల్ల దొరతనం' స్థానంలో 'మాకొద్దు నిజాం దొరతనం' అంటూ నినదించారు. 'పరిటాల ఖానత్ తాలూకా' లోని ఏడు గ్రామాల ప్రజలు ఏకమై మాదిరాజు దేవరాజు నాయకత్వంలో స్వతంత్రం ప్రకటించుకున్నారు. పరిటాల ప్రజలు స్వతంత్రతకు చిహ్నంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలని సంకల్పించారు. పరిటాల నిజాం సంస్థానంలోని భూభాగం కనుక నైజాం రాజ్య పతాకం తప్ప ఇతర పతాకాన్ని ఎగుర వేయడం రాజ ద్రోహం. ఆ నేరానికి మూడు సంవత్సరాల జైలుశిక్ష. పరిటాల యోధులు ఏంచేయాలన్న మీమాంసలో పడ్డారు. ఆ సమయంలో షేక్ మౌలా సాహెబ్ ముందుకు వచ్చి పరిటాల గ్రామ కచ్చేరి మీద మువ్వన్నెల జెండాను ఎగురవేసి 'దూర్ హటో దునియా వాలో...' పాటను పాడారు. మౌలా గావించిన పతాకావిష్కరణతో పరిటాల రిపబ్లిక్ సర్వసత్తాక స్వతంత్ర పాలన ప్రారంభమై పలు కడగండ్ల నడుమ 18 నెలలపాటు సాగింది. పరిటాల రిపబ్లిక్ ఏర్పాటు, పతాకావిష్కరణ విషయం తెలుసుకున్న ఆ ప్రాంతపు జాగీర్దార్ పరిటాల మీద దాడిచేశాడు. పరిటాలలో మత పంచాయితి పెట్టించి మౌలా సాహెబ్ కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణకు గురిచేశాడు. ఆయన నెత్తిన చెప్పులు పెట్టి గ్రామం వీధుల్లో నడిపించాడు. ఆ కారణంగా కొంత కాలం ఆయన అజ్ఞాతవాసం కూడా చేశారు. ఆ దాష్టికాలకు, అవమానాలకు మౌలా చలించలేదు. చివరకు పరిటాల రిపబ్లిక్ వ్యవహారం మహాత్మాగాంధి దృష్టికి వెళ్ళింది. ఈలోగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 1948 సెప్టెంబర్‌లో నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం అయ్యింది. 'పరిటాల ఖానత్ తాలూకా' కూడా ఇండియన్ యూనియన్‌లో భాగమైపోయింది. షేక్ మౌలా సాహసం సుఖాంతమైంది. ఆనాటి మౌలా సాహెబ్ సహచరులందరికి స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు లభించిప్పటికి 2010 తరవాత గాని మౌలాకు ఆ అదృష్టం దక్కలేదు. అలనాటి సంఘటనలు గుర్తు తెచ్చుకుంటూ 'పరిటాల రిపబ్లిక్ వీరోచిత పోరాటం' విశేషాలను వివరిస్తూ 'దూర్ హటో దునియా వాలో...హిందూస్థాన్ హమారా హై' పాటను కోరిన వారికి ఉద్వేగభరితంగా పాడి విన్పిస్తూ వచ్చిన 'పరిటాల రిపబ్లిక్ పతాక యోధుడు' షేక్ మౌలా సాహెబ్ 2013లో కన్నుమూశారు.◆



SHAIK MOULA SAHEB (1922-2013)

Shaik Moula Saheb, who hoisted the flag of 'Paritala Republic' for the first time during the historic announcement of 'Paritala Republic', was born in 1922 in Paritala village of Kanchikacharla Mandal of Krishna district, in Andhra Pradesh. After that incident, he got into fame as the 'Flag Bearer of the Paritala Republic'. His parents were Mohammad Bi, Shaik Mira Saheb. He discontinued his studies in the fourth form to support his family by cutting firewood. He was well acquainted with Telugu and Urdu languages. He developed keen interest in the National Movement in the friendship of like minded people and friends. Though India got independence in 1947, Paritala Khanat Taluk was not liberated, as it was then under the Nizam rule. Then, people of Paritala started a revolt against the Nizam Lordship. The people of seven villages under Paritala Khanat Taluk had declared freedom by themselves under the leadership of Madiraju Devaraju, a friend of Moula Saheb. The people of Paritala, then decided to hoist the National Flag as a symbol of independence. But, as per the Nizam law, hoisting any flag other than Nizam's amounted to treason, and it was a punishable offence, which attracts three years of imprisonment. Paritala freedom fighters, who were aware of this law, were undecided over hoisting the flag. In such a situation, Shaik Moula Saheb came forward to hoist the National Flag at the village office of Paritala and sang 'Door hato Duniya waalo..' song. Paritala, then became a republic after the flag hoisting by Shaik Moula and the rule of the Republic started and continued for 18 months. The Jagirdar, who came to know about the flag hoisting incident, attacked the village. He conducted Communal Panchayat and forced social boycott on Shaik Moula's family. And the Jagirdar paraded Moula in the village streets carrying shoes on his head. But, Moula saheb did not bother for such incidents. Later, he went underground for some time. Finally this incident came to the notice of Mahatma Gandhi. Meanwhile, Nizam state was merged with in the Indian Union in September, 1948, and Paritala too became a part of the Indian Union, and Shaik Moula's adventure came to a positive conclusion. Though several colleagues of Shaik Moula got recognition as freedom fighters, he could not get it till 2010. He used to spread his spirit of those days to the present youth. Whenever he is requested, Moula Saheb is use to sing the song 'Door hato...Duniya waalo..Hindustan Hamaraa Hay.'emotionally. At the ripe age of ninty one Shaik Moula saheb breathed his last in 2013.◆



MULLA ABDUL BASITH


(1889–)

Source : Hyderabad Swathntrodyama Charitra, V.M. Rao, Hyd 1992.



ముల్లా అబ్దుల్ బాసిత్ (1889-)

స్వదేశీ పాలకుల మీద పరాయి ప్రభువుల పెత్తనం అంగీకరించలేక ఆంగ్ల వలస పాలకులను పాలద్రోలాలన్న లక్ష్యానికి కట్టుబడి కృషిచేసిన యోధుల కుటుంబీకుడు ముల్లా అబ్దుల్ బాసిత్ 1889లో కర్నాటక రాష్ట్రం గుల్బర్గాలో జన్మించారు. పునర్వికాసోద్యమ నాయకునిగా ఖ్యాతి గడించిన ముల్లా అబ్దుల్ ఖయ్యూం ఆయన తండ్రి. సోదరుడు అబ్దుల్ మునీం కూడా జాతీయ భావాలు కలిగిన రచయిత. అబ్దుల్ బాసిత్ తండ్రి మార్గంలో జాతీయ భావాలను అంది పుచ్చుకున్నారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఫాజిల్ పూర్తిచేశారు. తండ్రి బాటలో నడుస్తూ 'ది రెడ్ క్రైసెంట్ సోసైటీ' అను స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించారు. 1912నాటి బల్కన్ యుద్ధంలోని టర్కీ క్షతగాత్రులకు మూడు లక్షల రూపాయలను విరాళం అందచేశారు. 1905లో తండ్రి ప్రోత్సాహంతో ఏర్పడిన 'అంజుమన్ మారిఫ్'లో ప్రధాన బాధ్యతలు స్వీకరించి ప్రజల ఆర్థిక, సామాజిక, మేధోపరమైన అభివృద్ధికి మార్గదర్శకత్వం వహించారు. 1905లో అక్బర్ అలీ సంపాదకత్వంలో ఆరంభమైన 'సహిఫా' ఉర్దూ పత్రికను దినపత్రికగా మార్చి జాతీయ భావాల ప్రచారానికి ప్రాధాన్యత కల్పించారు, జాతీయవాదులకు తోడ్పాటునిచ్చారు. అబ్దుల్ ఖయ్యూం జాతీయభావాల మీద వెలువడిన విమర్శలను పదునైన సమాధానాలతో విమర్శకుల అట కట్టించారు. ఈ విధంగా జాతీయోద్యమానికి ఆయన వెన్నుదన్నుగా నిలిచారు. విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 1915లో హైదరాబాద్ ఎడ్యుకేషనల్ కాన్ఫెరెన్స్ స్థాపించి అవసరార్థులైన పేద విద్యార్థులకు ఉపకారవేతనాలను అందించారు. అబ్దుల్ బాసిత్ ఆరంభించిన 'ఖాదిం' ఉర్దూ పత్రిక సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా, జాతీయవాదుల పక్షంగా నిలచి నైజాం విలీనోద్యమంలో ప్రముఖపాత్ర వహించింది. రజాకార్ల వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ, ఇండియన్ యూనియన్‌లో నైజాం సంస్థానాన్ని విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ నిజాం నవాబుకు బహిరంగ లేఖ రాయాలని సంకల్పించిన ఫరీద్ మీర్జా ఆలోచనలకు 'ఖాదిం'లో అక్షరరూపం కల్పించారు. ఆ ప్రకటనను ఉపసంహరించుకుని, తన హాజరీకి రావాలని నిజాం ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను అబ్దుల్ బాసిత్ ఖాతరు చేయలేదు. ఆ కారణంగా 'ఖాదిం' పత్రిక నిషేదానికి గురయ్యింది. ఇండియన్ యూనియన్‌లో నైజాం విలీనం కోరుతున్న ప్రముఖులను 'దేశ ద్రోహులు', 'భారత ప్రభుత్వ ఏజెంట్లు' అని నిందిస్తూ 'ఇత్తెహదుల్ ముస్లీమీన్' అనుకూల పత్రికలు కుమ్మరిస్తున్న ఆరోపణలను తన పత్రిక ద్వారా ఆయన పూర్వపక్షం చేశారు. జాతీయోద్యమానికి దోహదపడుతున్న ఆయన చర్యలతో మండిపడిన నిజాం ప్రభుత్వం విశ్రాంత ప్రభుత్వాధికారిగా బాసిత్‌కు లభిస్తున్న పెన్షన్‌ను నిలిపివేసింది. ఆ తరువాత భారతప్రభుత్వం తీసుకున్న 'పోలీసుచర్య' తదుపరి ఏర్పడిన మిలటరీ ప్రభుత్వంలో ప్రజల పునరావాస కార్యక్రమాల కమిటీలో సభ్యునిగా బాధిత ప్రజానీకానికి సేవలందించారు. ప్రజా చైతన్యానికి, సేవలు లక్ష్యంగా ఏర్పాటు చేసిన సంస్థలను, పత్రికలను నిర్వహిస్తూ ముల్లా అబ్దుల్ బాసిత్ హైదరాబాద్‌లో ప్రశాంత జీవితం గడిపారు.◆



MULLA ABDUL BASITH (1889–)

Mulla Abdul Basith, who hailed from a family which could not accept the hegemony of the foreign rulers over the native rulers committedly strove for a decade for the ideal of driving away the imperial rulers. He was born in 1889 in Gulbarga, which is presently in Karnataka state. Mulla Abdul Khayyum, the renowned renaissance leader of Hyderabad of Deccan, was his father. His brother Abdul Muneem was a great writer with nationalist ideas.Abdul Basith completed Fazil course from Punjab University. The inspiration for his nationalist ideas came from his father, who was a district judge in Nizam Government. Stepping in to his father's shoes he established an organization called 'The Red Crescent Society' to which he donated three lakh rupees to be used for the wounded soldiers in the Balkan war in 1912. He played a major role in '*Anjuman-e-Mariff*', an organisation established by his father in 1905.Through this organisation, he worked for socio-economic and intellectual development of the people of Hyderabad. He started a magazine in 1905 titled 'Sahifa' edited by Akbar Ali, to spread nationalistic ideas in the people. He tranformed it into a daily later on. He wrote regularly for this daily in support of Indian national movement. He countered the criticism against his father and silenced the ill-intentioned critics with his apt replies.He organised Hyderabad educational conference in 1915 for the development of education and gave scholarships for the poor students. He played an active role in public life and started another Urdu paper called '*Khadim*'. This paper opposed Imperial powers and stood in support of Indian National leaders and played a major role in the movement to merge Nizam state into Indian Union. He supported the demand of Fareed Mirza, to abolish Razakars system and to merge Nizam state in Indian Union. The letter addressed to Nizam, prepared on Fareed Mirza's ideas, was first published in 'Khadim. Nizam Government passed an order to withdraw that letter and issued summons for his appearance before Nizam. But Basith did not obey. Due to this disobidence 'Khadim' was banned by Nizam Government. Through his paper, Basith condemned the statements publihed in pro Ithehadul Muslimeen news papers describing the Nationalists as 'traitors' and 'agents of Indian Union'. The Nizam Government stopped his pension since his writings and actions were supporting the Indian National Movement. He also rendered his services as the member of Rehabilitation Committee formed by the Indian Government as a consequence of brutal acts by the police at time of so called 'Police Action'. Subsequently he led a peaceful life publishing Urdu papers, creating litarature and serving the people through several service organisations.◆



COLONEL ESHAAN QADRI

(1916-)

Source : My Adventures with The INA, K.R.Patla, Lion Press, Lahore, 1946.




కల్నల్ ఇషాన్ ఖాద్రి (1916-)

ఆజాద్ హింద్ ఫౌజ్ బ్రిటిష్ సైన్యాల మీద సాగించిన పోరాటంలో భాగంగా శత్రువు సైనికులను ఆకర్షించడం, సహచర సైనికులలో ఆత్మవిశ్వాసం పెంచడం లాంటి బృహత్తర ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంలో దిట్టగా ఖ్యాతిగాంచిన కల్నల్ ఇషాన్ ఖాద్రి ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రం లాహోర్‌లో 1916 ప్రాంతంలో జన్మించారు. ఆయన తండ్రి సర్ అబ్దుల్ ఖాద్రి. 1935లో 'ఇండియన్ మిలట్రీ అకాడమి'లో సైనిక శిక్షణ పొందిన ఇషాన్ ఖాద్రి బ్రిటిష్ సైన్యంలోని పంజాబ్ రెజిమెంటులో కెప్టెన్‌గా పనిచేశారు. 1939 నాటి ద్వితీయ ప్రపంచ సంగ్రామం సమయంలో ఆయన సింగపూర్ వెళ్ళారు.ఆ యుద్ధం తొలిదశలో జపాన్ సైనికబలగాలకు సింగపూర్‌లోని బ్రిటిష్ సైన్యం లొంగిపోగా, యుద్ధఖైదీలుగా వారంతా నిర్భంధానికి గురయ్యారు. కెప్టన్ ఇషాన్ ఖాద్రి బలగాలను 1942 జనవరిలో కౌలాలంపూర్ వద్ద జపాన్ సైన్యాలు పట్టుకున్నాయి. ఆ తరువాత విప్లవకారుడు రాస్ బిహరి బోస్ మార్గదర్శకత్వంలో 1942 సెప్టంబర్ ఒకటిన ఏర్పడిన 'ఆజాద్ హింద్ ఫౌజ్' అధినేత కెప్టన్ మోహన్ సింగ్‌ను ఇషాన్ కలుసుకున్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌కు ఇటు ప్రజల నుండి అటు జపాన్ యుద్ధఖైదీలుగా ఉన్న భారతీయ సైనికుల నుండి మద్దతు కూడగట్టేందుకు సైగాన్ నుండి, రేడియో ప్రచార కార్యక్రమాల నిర్వహించేందుకు ఇషాన్ ఖాద్రిని కెప్టన్ మోహన్ సింగ్ పంపారు. ఆంగ్లం, హిందూస్థానీ భాషలలో ఆనాడు సైగాన్‌లోని ఆజాద్ హింద్ రేడియో నుండి ప్రసారం చేయబడ్డ కార్యక్రమాలను ఇషాన్ ఖాద్రి పర్యవేక్షించారు. ఆ తరువాత కెప్టన్ మోహన్‌సింగ్ 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను రద్దుచేయాలని భావిస్తున్నప్పుడు ఆ ప్రయత్నాన్ని నివారించడం కోసం ఇషాన్ ఖాద్రి సైగాన్ నుండి వచ్చేశారు. కెప్టన్ మోహన్ సింగ్ రద్దుచేసిన ఆజాద్ హింద్ ఫౌజ్‌ను పునరుద్దరించాక ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని సంఖ్యాపరంగా మరింత బలోపేతం చేసేందుకు 'రిక్రూట్‌మెంట్' బాధ్యతను ఆయన చేపట్టారు. ఆజాద్ హింద్ ఫౌజ్ పగ్గాలను సుభాష్ చంద్రబోస్ చేపట్టాక ఏర్పాటు చేసిన 'భారత జాతీయ ప్రభుత్వం'లో మానవ వనరుల శాఖామంత్రిగా, 'వార్ కౌన్సిల్' సభ్యునిగా ఇషాన్ ఖాద్రి నియమితులయ్యారు. నేతాజీతోపాటుగా సింగపూర్ నుండి రంగూన్‌కు తరలి వచ్చిన ఆయన మంచి వ్యూహకర్త, వక్త, సంభాషణ చాతుర్యం గల దిట్టగా ఖ్యాతిగాంచారు. ప్రజలను, పౌరులను, యుద్ధ ఖైదీలను ఆజాద్ హింద్ పౌజ్‌లోకి ఆహ్వానించి, వారికి తగిన శిక్షణ కల్పించడంలో ఆయన రాత్రింబవళ్ళు శ్రమించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాధీనంలోకి వచ్చిన భారత భూభాగాలను అజమాయిషీ చేసేందుకు ఏర్పాటుచేసిన 'ఆజాద్ హింద్ దళ్' కార్యకలాపాలను కూడా ఆయన నిర్వహించారు. 1944 ఏప్రిల్‌లో యుద్ధక్షేత్రానికి వెళ్ళి, భారత జాతీయ సైన్యాలను ముందుకు నడిపిన ఇషాన్ ఖాద్రి డిసెంబర్‌లో తిరిగి రంగూన్ చేరుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఒటమికి గురవ్వడంతో 1945 అక్టోబర్‌లో ఆయన తన భారత జాతీయ సైనికులతో బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాధికారులతోపాటు కల్నల్ ఇషాన్ ఖాద్రి సైనిక విచారణకు గురయ్యారు. ◆



COLONEL ESHAAN QADRI (1916-)

Colonel Eshaan Qadri, who was famous for his warrior skills exhibited in the Indian National Army, was born in 1916 at Lahore in the Punjab Province, which is now in Pakistan. His father was Sir Abdul Qadri. Eshaan Qadri was trained in the Indian Military Academy of Deharadun in 1935. He worked as the Captain in the Punjab regiment of the British Indian Army. During second world war he was sent to Singapore in 1939. When the British troops surrendered to the Japanese Army during the first phase of the World War-II, troops led by Qadri were detained by Japan forces at Kaulalampur in January, 1942. Later, Qadri met Captain Mohan Singh, the leader of the Indian National Army, which was formed on 1 September, 1942. Eshaan was assigned responsibilities to organize radio propaganda to garner public support for the war prisoners of British Indian Army held by Japan in the world war. He supervised the radio programmes broadcast from Saigan. But, he returned from Saigan to prevent Captain Mohan Singh from his plans to dissolve the Indian National Army. When the Indian National Army was revived and taken over by Subhash Chandra Bose, Qadri was given the charge of recruitment for the INA. He was appointed as the Minister for the Human Resources Development and member of the 'War Council' in the Azad Hind Government which was formed under the leadership of Nethaji Subhash Chandra Bose. Qadri went to Rangoon from Singapore along with Subhash Chandra Bose. He was a good strategist and also an appealing orator. He toiled hard to recruit civilians and the war prisoners for Indian National Army and to train them as wariors. He also led the activities of the 'Azad Hind Dal', which was formed to admister the areas captured and occupied by the Indian National Army. Qadri went to the battle field in April, 1944 and reached back to Rangoon in December, 1944. When Japan was defeated in the World War-II, Qadri along with his troops of Indian National Army was caught by British Indian Army. Along with other Azad Hind Fouz officers, Colonel Eshaan Qadri too had undergone militarty trial at Delhi Red fort. ◆



COLONEL SHOUKAT ALI MALIK

(-)

Source : My Adventures with The INA, K.R.Patla, Lion Press, Lahore, 1946.




కల్నల్ షౌకత్ అలీ మలిక్

బ్రిటిష్ పాలకుల చెర నుండి మాతృభూమిని విడిపించడానికి ఆజాద్ హింద్ ఫౌజ్ సాగించిన పోరాటంలో అద్వితీయ పోరాట పటిమను చూపించి 'సర్దార్-ఏ-జంగ్' పురస్కారాన్ని అందుకున్న కల్నల్ షౌకత్ అలీ మలిక్ ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రం, ముల్తాన్‌లో జన్మించారు. బ్రిటిష్ భారత సైన్యంలోని భవాల్‌పూర్ కాల్బలంలో నాయక్ సుబేదార్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఆయన సింగపూర్ వెళ్ళారు. బ్రిటిష్ సైన్యం జపాన్ సైనిక బలగాలకు లొంగిపోగా కెప్టన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన తన బలగాలతో యుద్ధఖైదీ అయ్యారు. భారత స్వాతంత్ర్యోద్యమానికి గట్టి మద్దతుదారుడైన ఆయన భారత జాతీయ సైన్యంలో బాధ్యతలు చేపట్టారు. 1942 జూన్ మాసంలో బ్యాంక్‌కాక్‌లో జరిగిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ నేతల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్నారు. 1942 సెప్టంబర్ ఒకటిన ఏర్పడిన 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను కెప్టన్ మోహన్ సింగ్ రద్దు చేసినప్పుడు, ఇషాన్ ఖాద్రి ఆయన పక్షాన నిలిచారు.1943 ఫిబ్రవరి 15న ఆజాద్ హింద్ ఫౌజ్ పునర్వవస్థీకరణ జరిగాక 'ఇంటెలిజెన్సీ గ్రూపు' కమాండర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆ విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ 'మాస్టర్ మైండ్ ఆఫ్ ఇంటెలిజెన్సీ సర్వీస్'గా పేర్గాంచారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'చలో ఢిల్లీ' నినాదమిచ్చి, బ్రిటిష్ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించాక ఎస్.ఏ.మల్లిక్ సింగపూర్ నుండి నేరుగా బర్మా యుద్ధ క్షేత్రానికి చేరుకున్నారు. జపాన్ సేనల సహకారంతో బ్రిటిష్ సైనిక బలగాల మీద విరుచుకుపడిన ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రప్రథమదళం ఆయన నాయకత్వంలో విజయపథం దిశగా దూసుకెళ్ళింది. 1944 ఏప్రిల్ 18న తన సహచరులకు మార్గదర్శకం చేస్తూ తెగువతో ముందుకు సాగిన షౌకత్ అలీ శత్రువును తరిమికొట్టి మణిపూర్ లోని మొయిరంగ్ వద్ద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగుర వేశారు. ఈ విధంగా త్రివర్ణ పతాకాన్ని బ్రిటిష్ పాలనలో ఉన్న స్వదేశీ గడ్డ మీద ఎగురవేసిన తొలి సైనికాధికారిగా షౌకత్ అలీ మలిక్ ఎనలేని గౌరవాన్ని పొందారు. బ్రిటిష్ పాలన నుండి విముక్తమైన భూభాగంలో పరిపాలనా వ్యవహారాలను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. 1944లో అనారోగ్యం కారణంగా రంగూన్ వెళ్ళి 1945 ఫిబ్రవరిలో మళ్ళీ యుద్ధక్షేత్రం చేరుకున్న ఆయన బ్రిటిష్ సైన్యాలతో సాహసోపేతంగా పోరాడారు. మాండలే వద్ద శత్రుసైన్యాలు భారీ సంఖ్యలో ఆయన దళాన్ని చుట్టుముట్టగా అతి లాఘవంగా ఆ పద్మవ్యూహం నుండి తప్పించుకున్నారు. జపాన్ పరాజం పాలయ్యాక ఝాన్సీ రెజిమెంటులోని మహిళలను సురక్షిత ప్రాంతానికి తరలించడానికి సాగిన ప్రమాదకర ప్రయాణంలో ఆయన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వెంట ఉన్నారు. ప్రబలమైన స్వాతంత్ర్య కాంక్ష, సుభాష్ చంద్రబోస్ పట్ల ప్రత్యేక అభిమానం గల ఆయన ఎర్రకోటలో ఆంగ్ల ప్రభుత్వం నిర్వహించిన సైనిక విచారణకు గురయ్యారు. ఆ తర్వాత ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యుల సంక్షేమం లక్ష్యంగా ఏర్పడిన 'సలహా కమిటి'లో ప్రత్యేక ఆహ్వానితుడిగా కల్నల్ షౌకత్ అలీ మలిక్ సేవలందించారు.◆



COLONEL SHOUKAT ALI MALIK

Colonel Shoukat Ali Malik, who was honoured by Netaji Subhash Chandra Bose with 'Sardar-e-Jung' for his gallantry shown in the war waged by the Azad Hind Fouj against the British to liberate the Nation, was born in Multan, now in the Punjab Province of Pakistan. He was sent to Singapore while he was working as the Naik Subedar in the British Indian Army of Bhawalpur Infantry. He was leading the troops, when British Army surrendered to the Japan during the World War-II. He was a great supporter of the Indian National Movement. He held responsibilities in the Indian National Army from the very beginning. He attended the International Conference of the leaders of the Indian Independence League, which was held in Bangkok in June, 1942. He joined in Indian National Army formed on 1 September, 1942 by Captain Mohan Singh. He supported him when it was dissolved by Captain Mohan Singh. Later, he was appointed as the Commander of the Intelligence group after the reorganisation of the Indian National Army on 15 February, 1943. He became famous as the 'Master Mind of the Intelligence Service' because of his able leadership. When Subhash Chandra Bose gave a call for 'Chalo Delhi' and declared war against the British, Malik directly reached the battle field in Burma from Singapor. Malik's troops won the first victory over the British forces with the help of Japanese Army. Malik, who led his troops successfully to make entry into the enemy forces, hoisted the National Flag in Moirang of Manipur on 18 April, 1944. Thus Malik created history as the first Indian officer to hoist the National Flag on the native land. He also looked after the administrative affairs successfully in the liberated areas. He went to Rangoon in 1944 because of his illness. Later on he reached the battle field at Mandale again in February, 1945 to lead his troops against the British Army. He escaped narrowly from the British forces which had encircled him and his force. He went along with Subhash Chandra Bose to lead the female troops of the Jhansi regiment of Indian National Army to a safer location after the defeat of Japan in the world war. Colonel Malik had a strong desire for freedom and a special affection towards Netaji. He faced the trial by the British Government in the Red Fort. Later, Colonel Shoukat Ali Malik served as a special invitee in the Advisory Committee, formed for the welfare of the members of the Azad Hind Fouj.◆



CAPTAIN ABBAS ALI
(1920-2014)

Source :https://www.youtube.com/watch?v=t3WJBkhAW-A




కెప్టన్ అబ్బాస్ అలీ (1920-2014)

మాతృభూమి విముక్తి కోసం అటు భారత జాతీయ సైన్యం యోధునిగా ఆంగ్లసైన్యాలతో తలపడి, ఇటు సామ్యవాదం లక్ష్యంగా ఎంచుకుని సాగుతున్న రాజకీయ పోరాటాలలో ఈనాటికి చురుగ్గా పాల్గొంటున్న కెప్టన్ అబ్బాస్ అలీ 1920 జనవరి మూడున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బులంద్‌షహర్ జిల్లా ఖుర్జా గ్రామంలోని జమీందారి కుటుంబాన జన్మించారు. ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని ఆంగీకరించని ముస్లిం రాజపుత్ర కుటుంబం నుండి వచ్చిన అబ్బాస్ అలీ ఉన్నత పాఠశాల విద్యార్థిగా సర్దార్ భగత్ సింగ్ స్థాపించిన 'నౌజవాన్ భారత్ సభ'లో సభ్యులయ్యారు. ఆ తరువాత ఉన్నత విద్యకోసం అలీఘర్ విశ్వవిద్యాలయానికి వెళ్ళిన ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ కున్వర్ ముహమ్మద్ అష్రాఫ్ శిష్యరికంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య సభ్యత్వం చేపట్టారు. అష్రాఫ్ ప్రేరణతో బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో తిరుగుబాటుకు ప్రోత్సాహించాలన్న ఉద్దేశ్యంతో అబ్బాస్ అలీ వ్యూహాత్మకంగా 1939లో బ్రిటిష్ సైన్యంలో చేరారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో భాగంగా 1941లో ఆయన సింగపూర్ వెళ్ళారు. 1942లో జపాన్ సైన్యాలకు బ్రిటిష్ బలగాలు లొంగిపోవడంతో ఇతర సైనికులు, సైన్యాధికారులతోపాటుగా అబ్బాస్ అలీ యుద్ధఖైది అయ్యారు. ఆ సందర్భంగా, 1943లో చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షాహ్ జఫర్ సమాధి వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన ప్రసంగం మాతృభూమి విముక్తి కోసం అంకితమయ్యేందుకు అబ్బాస్‌ను సంసిద్ధం చేసింది. భారత జాతీయ సైన్యంలో చేరిన ఆయనకు 'కెప్టన్' హోదా లభించింది. సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన 'చలో ఢిల్లీ' నినాదానికి అనుగుణంగా అంగ్ల సైన్యాలతో పోరాటానికి అబ్బాస్ అలీ అరకాన్ యుద్ధక్షేత్రం వెళ్ళారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ పరాజయంతో భారత జాతీయ సైన్యం వెనకడుగు వేయాల్సి వచ్చింది. ఆ క్రమంలో బ్రిటిష్ సైన్యం భారత జాతీయ సైన్యం యోధుల తోపాటుగా ఆయనను అరెస్టు చేసింది. అరెస్టు తరువాత బ్రిటిష్ సైన్యాధికారులు కోర్టు మార్షల్ జరిపి అబ్బాస్‌కు మరణశిక్ష ప్రకటించారు. ఈలోగా బ్రిటిష్ వలస పాలకుల నుండి భారత దేశానికి పూర్తిగా స్వాతంత్ర్యం లభించడంతో ఆయనకు విధించిన మరణశిక్ష రద్దయ్యింది. స్వాతంత్ర్యం లబించాక 1948లో ఆచార్య నరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ, డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా సహచర్యంలో సోషలిస్టు పార్టీ నాయకులుగా అబ్బాస్ అలీ ఉత్తర ప్రదేశ్ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ కృషిలో భాగంగా ప్రజల పక్షంగా అబ్బాస్ అలీ సాగించిన పోరాటాల ఫలితంగా 1948 నుండి 1974 వరకు ఆయన 50 సార్లకు పైగా అరెస్టు, ప్రభుత్వ నిర్బంధాలకు గురయ్యారు. చివరకు 1975లో ఏర్పడిన అత్యాకపరిస్థితి, నియంతృత్వ పోకడలను వ్యతిరేకించినందుకు గాను అబ్బాస్ అలీ 19 మాసాలు జైలులో గడపాల్సి వచ్చింది. 1978లో ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఆయన ఎన్నికయ్యారు. సమ సమాజ స్థాపన ప్రధాన లక్ష్యంగా సాగుతానని ప్రకటించి న్యూఢిల్లీ కార్యక్షేత్రంగా శ్రమించిన కెప్టన్ అబ్బాస్ అలీ 2014 అక్టోబర్ 11న అలీఘర్‌లో కన్నుమూశారు.◆



CAPTAIN ABBAS ALI (1920-2014)

Captain Abbas Ali, born on 3 January, 1920 in a Zamindar family in Khurja village in Buland Shahar district of Uttar Pradesh. He is from a Muslim Rajput family which never accepted the supremacy of the British. Abbas fought for the liberation of his mother land as a captain in the Indian National Army and was active in political activities for his object of socialistic pattern of society. While he was a high school student, Abbas became a member of 'Nowjawan Bharath Samithi' founded by Sardar Bhagat Singh and others. He went to Aligarh University for further studies, where he came under the influence of another freedom fighter and a communist Dr. Kunwar Ahamed Ashraaf. Abbas took membership in All India Student Federation. Later he joined British Indian Army on the advice of Dr. Ashraaf to bring about a rebellion in the British Indian Army. During the second world war he was sent to Singapore in 1941. When the British forces surrendered themselves to the Japanese Army, Abbas Ali was taken as a prisoner of war. He was later inspired by the speech made by Subhash Chandra Bose in 1943, near the grave of Bahadur Shah Zafar, the last Mogul Emperor. He deiced to dedicate his life for the emancipation of his motherland. Abbas joined Indian National Army wherein he was promoted as a captain. He was sent to Arkan war field in pursuance of the 'Chalo Delhi' call given by Subhash Chandra Bose. The Indian National Army was forced to retreat with the defeat of Japan in the Second World War. The British Army arrested Abbas and sentenced him to death after conducting so called court martial. But the death sentence was revoked when India became independent. Abbas played an active role in Uttar Pradesh politics in Independent India. He worked with stalwarts like Achaya Narendra Dev, Jayaprakash Narayan and Ram Manohar Lohia. Abbas was arrested more than 50 times during his political career from 1948 to 1974. He spent 19 months in Jail during emergency. He was elected to Uttar Pradesh legislative Council in 1978. Captain Abbas Ali breathed his last on 11 October, 2014 at Alighar.◆



COLONEL INAYAT KHAN KIANI

(-)

Source : My Adventures with The INA, K.R.Patla, Lion Press, Lahore, 1946.



కల్నల్ ఇనాయత్ ఖాన్ కియాని

బ్రిటిష్ వలసపాలకులను మాతృభూమి నుండి పారద్రోలేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ సాగించిన పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన కల్నల్ ఇనాయత్ ఖాన్ కియాని పాకిస్తాన్‌లోని రావల్పిండిలో జన్మించారు. తండ్రి పేరు రాజా గులాబ్ ఖాన్. పాకిస్తాన్‌లోని పోతోర్ పరిసర ప్రాంతాలను ఏడు వందల ఏండ్లు పాలించిన 'గాఖర్స్' సమరవీరుల వంశావళికి చెందిన ఇనాయత్ బ్రిటిష్ సైనికాధికారి. 1939 నాటి ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో భాగంగా మలయాలో బాధ్యతలు నిర్వహించారు.ఆ యుద్ధంలో బ్రిటిష్ మిత్రపక్ష కూటమితో యుద్ధం చేస్తున్న జపాన్-జర్మనీల సైన్యాలు మలయాను ఆక్రమించుకున్నాయి. ఆ కారణంగా 'యుద్ధ ఖైదీలు'గా పరిగణించబడిన బ్రిటిష్ సైన్యంలోని భారతీయ అధికారులు, సైనికులు ప్రముఖ విప్లవకారుడు రాష్ బిహారి బోస్ మార్గదర్శకత్వంలో, కెప్టన్ మోహన్ సింగ్ నేతృత్వంలో ఏర్పడిన 'భారత జాతీయ సైన్యం'లో చేరారు. ఆ సందర్భంగా ఇనాయత్ ఖాన్ కూడా భారత జాతీయ సైన్యంలో అధికారిగా బాధ్యతలు చేపట్టారు. జపాన్ ప్రభుత్వంతో ఏర్పడిన పొరపొచ్చాల వలన భారత జాతీయ సైన్యాన్ని మోహన్ సింగ్ రద్దు చేయగా, ఆనాటి సంక్షోభ సమయంలో రాష్ బిహారి సలహా మేరకు భారత జాతీయ సైన్యం బాగోగులు చూసేందుకు సలహా మండలి సభ్యునిగా ఇనాయత్ పలు బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత సుభాష్ చంద్రబోస్ వచ్చి భారత జాతీయ సైన్యం నాయకత్వం చేపట్టాక ఏర్పడిన 'గాంధీ రెజిమెంటు' కమాండర్‌గా ఆయన నియమితులయ్యారు. సుభాష్ 'చలో ఢిల్లీ' పిలుపునిచ్చాక మలయా నుండి నేరుగా బర్మా యుద్ధ క్షేత్రానికి విచ్చేసిన ఇనాయత్ ఖాన్ బ్రిటిష్ సైన్యాలు కురిపిస్తున్న బాంబుల, తుపాకి గుళ్ళ వర్షాన్ని తప్పించుకుంటూ తాను ముందు నడుస్తూ తన బలగాలను విజయపథం వైపు నడిపించారు.1944 మే రెండున పాలెల్ విమాన స్థావరాన్ని 'గాంధి రెజిమెంటు' స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇనాయత్ నేతృత్వంలో మరో మూడు విజయాలలో ఆ రెజిమెంట్ భాగస్వామి అయ్యింది. ఆ సందర్భంగా భారత్‌లోని రెండు వందల చదరపు మైళ్ళ భూభాగం ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాధీనమయ్యింది. సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసిన 'వార్ కౌన్సిల్'లో 'ఆచరణాత్మక వ్యూహాలతో సాహసోపేత ఎదురు దాడులు జరపగల ధైర్యశాలి' గా ఖ్యాతిగడించిన ఇనాయత్‌కు స్థానం కల్పించారు. జపాన్ సైన్యం బ్రిటిష్ కూటమికి లొంగి పోయాక ఆజాద్ హింద్ ఫౌజ్ పక్షాన పోరాడుతున్న ఇనాయత్ బలగాలను బ్రిటిష్ సైన్యాలు నిర్భంధించాయి. ఆ తరువాత ఎర్రకోటలో ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాధికారుల, సైనికుల మీద జరిగిన విచారణకు 'ప్రతివాది సాక్షి'గా ఆయన ఢిల్లీకి తరలించబడ్డారు. ఆ తరువాతి కాలంలో ఆజాద్ హింద్ ఫౌజ్ సహచరుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఏర్పడిన పునరావాస-సహాయక కమిటీలో సభ్యునిగా ఇనాయత్ అవిశ్రాంతంగా కృషి సల్పారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక స్వగ్రామం చేరుకున్న కల్నల్ ఇనాయత్ ఖాన్ కియాని పాకిస్తాన్ ప్రభుత్వంలో పలు పదవులు నిర్వహించారు.◆



COLONEL INAYAT KHAN KIANI

Colonel Inayat Khan Kiani, who played a vital role in the Azad Hind Fouj, under the leadership of Netaji Subhas Chandra Bose, was born in Rawalpindi in Pakistan. His father was Raja Gulab Khan. Inayat hailed from the 'Gakhars' dynasty, which ruled the Potor area in Pakistan for about seven hundred years. He was an officer in the British Indian Army. The British forces were defeated by the Japan-Germany troops while he was rendering his duties as an official of the British Army. Kiani was caught along with the other Indian officials of the British Army as a war prisoner. During his detention, he joined the Indian National Army led by Captain Mohan Singh under the guidance of the revolutionary leader Ras Bihari Bose. When Captain Mohan Singh dissolved the Indian National Army, because of the differences that cropped up with Japan, he worked as a member of the Advisory Council of the Indian National Army on the advice of Ras Bihari Bose. Later, he was appointed as the Commander of the Gandhi regiment in the Indian National Army, when INA leadership was taken over by Subhash Chandra Bose. Responding to the call of Subhash Chandra Bose 'Chalo Delhi', Inayat Khan reached Burma battle field from Malaya, where he led his troops towards victory. Gandhi regiment, under the leadership of Inayat, was able to capture the Palell Airport on 2 May, 1944. It also had its share in three other victories. The Indian National Army could capture an area of 200 Sq. Miles of Indian territory during that war. Inayat was appreciated by Subhash Chandra Bose for his abilities in formulating the strategies and conducting ambushes and thus, he was given a place in the 'War Council' of the Indian National Army. But, the troops led by Inayat were detained by the British Indian Army, when the Japan Army surrendered in the world war-II. Later, he was presented at Delhi as the witness of the respondents for the trial held in the Red Fort. Later, Inayat worked as the member of the Rehabilitation and Renovation Committee for the welfare of his colleagues of the Indian National Army and of their family members. When India got independence, Colonel Inayat Khan Kiani, reached his native village in Pakistan, where he held different high profile posts in the newly formed Government of Pakistan.◆



ABUDL HABEEB YUSUF MARFHANI

(-)

Source : The Times of India, Ahamedabad Edition Dated July 14, 2012.



అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మర్ఫాని

'సంపూర్ణ సమర్పణ' విషయంలో ప్రతి భారతీయుడు 'హబీబ్‌ను అనుసరించాలి' అంటూ భారత జాతీయ సైన్యం సర్వ సైన్యాధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ ప్రశంసలు అందుకున్న అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మర్ఫాని గుజరాత్ రాష్ట్రంలోని సౌరాష్ట్రకు చెందిన ధోరాజి పట్టణంలో జన్మించారు. సంపన్న వ్యాపార కుటుంబానికి చెందిన ఆయన వ్యాపారం నిమిత్తం బర్మా వెళ్ళారు. బర్మా రాజధాని రంగూన్ కేంద్రంగా చేసుకుని వ్యాపారం నిర్వహిస్తూ ప్రముఖ వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. 1943లో జర్మనీ నుండి రంగూన్ చేరుకున్న సుభాష్ చంద్రబోస్ మాతృభూమిని విముక్తి లక్ష్యంగా భారత జాతీయ సైన్యాన్ని పునరుద్దరించి, ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పర్చాక భారతీయుల నుండి ఆర్థిక, వ్యక్తిగత సహకారం ఆశిస్తూ 'సంపూర్ణ సమర్పణ'కు పిలుపునిచ్చారు. ఆ పిలుపుకు అబ్దుల్ హబీబ్ పూర్తి స్థాయిలో స్పందిస్తూ, తక్షణమే తన సర్వస్వం త్యాగం చేస్తూ భారత జాతీయ సైన్యం నిర్మాణ చరిత్రలో 'సంపూర్ణ సమర్పణ' అధ్యాయానికి తలమానికం అయ్యారు. 1944 జూలై తొమ్మిదిన రంగూన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన కోటి మూడు లక్షల రూపాయల విలువ గల స్థిరాస్తులను, ఇతర వివిధ ఆస్తుల యాజమాన్య పత్రాలు, బంగారు ఆభరణాలను, నగదును ఒక పళ్ళెంలో పోసి బహిరంగంగా బోస్‌కు సమర్పించారు. ఆ సంపదతో ఆజాద్ హింద్ బ్యాంకు తన కార్యకలాపాలను ఆరంభించగా, ఇటు భారత జాతీయ సైన్యం నిర్మాణానికి, అటు ఆజాద్ హింద్ ప్రభుత్వం కార్యకలాపాలకు ఆర్థికత ఏర్పరచిన తొలి వ్యక్తిగా అబ్దుల్ హబీబ్ చరిత్ర సృష్టించారు. చివరకు తనకంటూ స్వగృహాన్ని కూడా ఉంచుకోని ఆయన తనకు రెండు జతల 'భారత జాతీయ సైన్యం యూనిఫాం' ప్రదానం చేసి, తన పూర్తి సమయాన్ని స్వచ్ఛంద సేవకునిగా ఆజాద్ హింద్ ప్రభుత్వం సేవలో గడపడానికి తనను అనుమతి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అబ్దుల్ హబీబ్ ప్రదర్శించిన 'సంపూర్ణ సమర్పణ' చర్యతో ఆనందానుభూతికి లోనైన సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ 'సోదరులారా ఈ రోజున నేను చాలా సంతోషంగా ఉన్నాను. ప్రజలు తమ విధులను గుర్తించడం ఆరంభించారు. ప్రజలు తమ సర్వం త్యాగం చేయడానికి తయారవుతున్నారు. హబీబ్ సేట్ త్యాగం ప్రశంసార్హమైనది. మాతృభూమి సేవలో ఆయను అనుసరించిన ప్రతి ఒక్కరూ శ్లాఘనీయులు కాగలరు' అంటూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ 'హబీబ్ పానీయం' సేవించాలి' అని సుభాష్ చమత్కరిస్తూ, మాతృభూమి సేవలో ప్రతి భారతీయుడు హబీబ్ మార్గాన్ని తప్పకుండా అనుసరించాలన్నారు. అబ్దుల్ హబీబ్ సంపూర్ణ సమర్పణకు గుర్తింపుగా సుభాష్ చంద్రబోస్ ఆయనకు 'సేవక్-యే-హింద్' పురస్కారాన్ని ప్రకటించారు. ఈ గౌరవాన్ని పొందిన ప్రప్రథమ వ్యక్తిగా అబ్దుల్ హబీబ్ చరితార్థులయ్యారు. న్యూఢిల్లీలో 2013లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మర్ఫాని అసమాన త్యాగానికి గుర్తింపుగా ఆయన మనుమడు అబ్దుల్ హబీబ్ యాకూబ్‌ను ప్రభుత్వం సత్కరించి గౌరవించింది.◆



ABDUL HABEEB YUSUF MARFHANI

Abdul Habeeb Yusuf Marfani, who gave away everything of his to Indian National Army, hailed from Dhorji of Sourashtra region in Gujarat state. He migrated to Rangoon the capital of Burma and became one of the rich business magnates of Rangoon. In 1943 Netaji Subhas Chandra Bose reached Rangoon from Germany and took over the reins of Indian National Army. Then he formed Azad Hind Government and Azad Hind Bank. Later on in a huge meeting Nataji made an appeal to the public for 'total scrifice'. Abdul Habeeb responded to the call of Netaji in full measure by sacrificing all that he had and secured for himself a prominent place in the chapter of 'total scrifice ' in the history of Indian National Army. In one programme organised by Bose in Rangoon on 9 July, 1944, Abdul Habeeb magnonimoulsly handed over a plateful of gold jewelry and cash along with a bundle of title deeds of his total property, all about worth one crore and 3 lakh rupees to Nethaji. Then Habeeb Marfani requested Nethaji to provide him with two pairs of Indian National Army uniform and allow him to serve as full-time volunteer in INA. Thus Habeeb created new history as the first person to provide financial support to Azad Hind Government, INA and Azad Hind Bank which had started its banking activities. Delighted and moulded with the 'total sacrifice' of Abdul Habeeb, Netaji said, 'Brother, I am very happy today that people have started realising their duties, ...people are ready to sacrifice every thing. What Habeeb seth has done is commendable, and those emulate him to serve the motherland are praise worthy'. And even Netaji asked every one to take the 'Drink of Habeeb', so that every one come to sacrifice one's might for the sake of Mother land. So saying he exhorted the countrymen to follow the example of Habeeb in serving the motherland. Shubas Chandra Bose announced 'Sevak-e-Hind' award for his 'total scrifice' to Abdul Habeeb Yusuf Marfani. He became the first person to receive such a award from Subhas Chandra Bose. In a function organised on the occasion of centenary celebrations of Netaji' s birth in New Delhi in 2013, Abdul Habeeb's grandson Abdul Habeeb Yakoob was felicitated in recognition of the unparallelled sacrifice of Abdul Habeeb Yusuf Marfani.◆



JAMALUNNISA BAJI

(1915-)

Source : Manaku Teliyani Mana Charitra, Sthree Sakthi Sanghatana, Hyderabad, 1986.




జమాలున్నీసా బాజి (1915-)

బ్రిటిషర్ల బానిస బంధనాల నుండి విముక్తి కోసం పోరాటం మాత్రమే కాకుండా విముక్తి పోరాటాల స్ఫూర్తితో సమతా-మమతల సమ సమాజ వ్యవస్థ స్థాపనకు నడుంకట్టిన జమాలున్నీసా బాజి 1915 ప్రాంతంలో హైదరాబాద్‌లో పుట్టారు. ఉదార స్వభావులైన తల్లితండ్రులిచ్చిన స్వేచ్ఛ వలన చిన్నతనం నుండి జమాలున్నీసాకు స్వతంత్ర భావనలు అలవడ్డాయి. మంచి చదువరి అయిన ఆమెకు 13 సంవత్సరాల వయస్సు నుండి నిషేధిత 'నిగార్' పత్రికను చదవటం అలవాటయ్యింది. బ్రిటిష్ ప్రభుత్వ ఆధిపత్యం, మత ఛాందసాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన జమాలున్నీసా బాజి చివరకు బ్రిటిషర్ల మిత్రుడిగా మారిన నైజాం సంస్థానాధీశుడి చర్యలను కూడా నిరశిస్తూ ఉద్యమ బాట సాగారు. సంకుచిత ఆలోచనలు గల అత్తింటిలో అడుగుపెట్టిన జమాలున్నీసా ప్రతికూల వాతావరణంలో కూడా తన స్వతంత్ర భావనలను గాని కార్యాచరణను గాని వదులుకోలేదు. భారత స్వాతంత్ర్యసంగ్రామ చరిత్రలో 'అగ్గిపిడుగు' గా ఖ్యాతిపొందిన ప్రముఖ కవి మౌలానా హస్రత్ మోహని ప్రభావం వలన ఆమె జాతీయోద్యమంలో, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు, సామ్యవాద వ్యవస్త ఆలోచనలతో ప్రభావితురాలైన జమాలున్నీసా బాజి కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో స్వయంగా పాల్గొనకపోయినా, ఉద్యమకారులకు ఆతిధ్యం-ఆశ్రయం కల్పించి తోడ్పాటు అందించారు. చిన్నతనంలో సరైన పాఠశాల విద్య లభించకపోయినా తరువాతి కాలంలో స్వయంగా శ్రమించి ఆమె ఉర్దూ, ఆంగ్ల భాషలను నేర్చుకున్నారు. ఆమె 'బజ్మె ఎహబాబ్' పేరుతో అభ్యుదయ సాహితీ మిత్రుల సంఘం ఏర్పాటు చేశారు. ఆ సత్సంగంలో సాహిత్య చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా జాతీయోద్యమం, సామ్యవాద వ్యవస్థ, కమ్యూనిస్టు పార్టీ, అహేతుక ఆచారసంప్రదాయాల మీద విస్తృతంగా చర్చలు జరిపించారు. ఆ చర్చలలో ఆమె సోదరి రజియా మాత్రమే కాకుండా ఆమె అన్నదమ్ములు కూడా భాగస్వామ్యులయ్యేవారు. ఆ మేరకు నిర్దుష్ట కార్యాచరణ రూపొందించి నిర్భయంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లెలు రజియా బేగం, తమ్ముళ్ళు అన్వర్, జఫర్‌లు బాజికి కొండంత అండగా నిలిచారు. జాతీయోద్యమం కార్యక్రమాలలో తనదైన పాత్ర నిర్వహిస్తూ వచ్చిన ఆమె1946లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ మీద విధించిన నిషేధాల కారణంగా, ఆ తరువాత నిజాం ప్రభుత్వం చర్యల మూలంగా నిజాం వ్యతిరేక పోరాటాలలో భాగంగా జమాలున్నీసా చాలా పకడ్బందీగా రహస్య కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జాతీయోద్యమ నేతలు, కమ్యూనిస్టు పార్టీ నాయకులకు జమాలున్నీసా ఆతిధ్యం, ఆశ్రయం కల్పించారు. జాతీయ-అంతర్జాతీయ మహిళా సంస్థలకు ఆమె మార్గదర్శకంగా వ్యవహరించారు. చివరివరకు మహిళాభ్యుదయం, సమ సమాజ స్థాపనను ఆకాంక్షిస్తూ, ఆ దిశగా ప్రజాచైతన్యం కోసం జమాలున్నీసా బాజి నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తూ గడిపారు.◆



JAMALUNNISA BAJI (1915-)

Jamalunnisa Baji, who not only fought for independence from the shackles of the British rule but also worked passionately for creating harmony among the people, was born in 1915 in Hyderabad. She was brought up to mould herself into a girl of independent ideas as her liberal parents had given her complete freedom. She started reading the banned newspaper, 'Nigaar' at the age of 13. She resented the British Government, the conservative religious traditions and the Nizam establishment which had turned into an affiliate of the British. She did not give up her independent ideas and practices inspite of the parochial thinking of her in-laws. She came under the influence of Moulana Hasrath Mohani who was familiar as "Thunder bolt" in the Indian freedom movement. Inspired by Hasrath Mohani she participated actively in the national and anti-imperialist movements. As a communist, Baji obeyed the decision of the Communist party not to participate in the Quit India Movement. But she gave shelter to freedom fighters during the movement. Though she had no primary education, she learnt Urdu and English languages with hard work. She started a progressive literary organisation called *"Bazme Ehabab"*. Besides discussions on literary topics she also conducted discussions extensively on national movement, Socialism, Communism and on irrational traditions. Her sister Razia and her brothers also used to participate in those discussions. She used to design programmes in accordance with the discussions and conduct them fearlessly. Razia Begum and her brothers Anwar and Jafar lend active support to Jamalunnisa Baji in this regard. Baji took membership of the Communist Party of India in 1946. Due to the restrictions imosed on the Communist Party of India and repression by Nizam government on communists, she organised her activities very secretly. During this period, Jamlunnisa gave shelter to many of the national leaders who are fighting for the freedom of India and leaders of Communist party of India in Hyderabd. Jamalunnisa acted as a guiding light to several national and international women's organisations. Jamalunnisa Baji spent the later part of her life working indefatigably for the welfare of women and for the establishment of socialist society.◆



FAREED MIRZA


(1918-)

Source : Hyderabad Swathntrodyama Charitra (Telugu), V.M.Rao, Hyderabad, 1992.



ఫరీద్ మీర్జా (1918-)

స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలకు అత్యంత అధిక ప్రాధాన్యతనిచ్చిన ఫరీద్ మీర్జా 1918 జూలై 7న హైదరాబాదు నగరంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ పూర్తిచేసిన ఆయన నైజాం సంస్థానంలో అధికారిగా ఉద్యోగంలో చేరారు. జాతీయోద్యమం పట్ల తొలుత నుండి ఆసక్తి కనపరుస్తూ వచ్చిన మీర్జా 1947లో భారతదేశం స్వాతంత్ర్య పొందాక నైజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలంటూ సాగుతున్న ఉద్యమంలో చురుగ్గా భాగస్వాములయ్యారు. నైజాం సంస్థానంలో అధికారిగా పనిచేస్తూ ఇండియన్ యూనియన్‌లో నైజాంను విలీనం చేయాలన్న డిమాండ్‌ను ఫరీద్ మీర్జా తొలుత నుండి సమర్థించారు. ఆ క్రమంలో మరింత ముందుకు సాగడానికి 1948 జూలై 15న తాను చేస్తున్న ఉన్నత ఉద్యోగానికి ఆయన రాజీనామా చేశారు. ఇండియన్ యూనియన్‌లో నిజాం సంస్థానాన్ని విలీనం చేయాలని కోరుతున్న ప్రజానీకం మీద సాగుతున్న అవాంఛనీయ సంఘటనల మీద జాతీయ భావాలు గల ముస్లింల ప్రముఖులు నోరు విప్పాల్సిన అవసరం ఉందని ఫరీద్ మీర్జా భావించారు. సమాజంలో విచ్ఛినకర వాతావరణం ప్రబలుతున్నప్పుడు మేధావులు ప్రధానంగా ముస్లిం మేధావులు తగిన విధంగా స్పందించాలని కోరారు. ఈ మేరకు ఇటు ప్రజలకు సందేశం ఇవ్వడానికి, అటు ప్రభువులకు సలహా ఇవ్వడానికి ఆయన సన్నద్ధులయ్యారు. ఆయన తన సన్నిహిత మిత్రులు బాఖర్ అలీ మీర్జా ద్వారా ఒక ప్రకటన చిత్తు ప్రతిని తయారు చేయించి, నగరంలోని ముస్లిం ప్రముఖులను స్వయంగా కలసి దానికి వారి మద్దతు కూడగట్టారు. ఆ ప్రకటనను తొలుత స్థానిక పత్రికలలో 1948 ఆగస్టు 13న ప్రచురించడంతో అది 'ఏడవ నిజాంకు ఏడుగురు ముస్లిం ప్రముఖుల వినతి' పేరుతో సంచలనం సృష్టించింది. ఈ చర్యతో నైజాం ప్రభుత్వం ప్రకటన తయారీదారుడైన మీర్జా మీద మండిపడింది. ఆ ప్రకటనను తక్షణమే ఉపసంహరించు కోవాలని హుకూం జారీచేసింది. అందుకు మీర్జా ఆయన మిత్రులు ససేమిరా అన్నారు. నిజాం నవాబుకు, 'ఇత్తెహదుల్ ముస్లీమీన్'కు వంతపలుకుతున్న పత్రికలు విలీనం కోరుతున్న ముస్లిం ప్రముఖులను 'దేశద్రోహులు'లని దుమ్మెత్తిపోశాయి. ఆ విమర్శలకు ఫరీద్ మీర్జా ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. నిజాం పంపిన దౌత్యాన్ని కూడా ఆయన మిత్రులు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఆ కారణంగా ఆయనకు దాడుల ప్రమాదం ఎదురయ్యింది. స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలకు, ప్రజల అభీష్టానికి ప్రాధాన్యతనిచ్చే ఫరీద్ మీర్జా ఏమాత్రం భయపడలేదు. ఆ తరువాత జరిగిన జాతీయ పరిణామాల మూలంగా జరిగిన 'పోలీసు చర్య' వలన నష్టపోయిన బాధిత ప్రజానీకం కోసం ఏర్పాటు చేసిన పునరావాస కమిటీలో సభ్యులుగా ఆయన పాల్గొని సేవలందించారు. 1949 ఆగస్టు 1న హైదరాబాదు ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టరుగా బాధ్యతలు చేపట్టి 1961 ఏప్రిల్‌లో ఆ ఉద్యోగానికి ఆయన రాజీనామా చేశారు. చివరకు స్వయంగా ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని, జీవిత భీమా సంస్థ ప్రతినిధిగా పనిచేస్తూ ఫరీద్ మీర్జా తన శేషజీవితాన్ని హైదరాబాదు నగరంలో స్వతంత్రంగా గడిపారు.◆



FAREED MIRZA (1918-)

Fareed Mirza, who gave much importance to the concept of freedom and independence, was born on 7 July, 1918 in Hyderabad. He joined as an Officer in the Nizam State after his graduation from Osmania University. Fareed Mirza was interested in the Indian National Movement from the beginning and he supported the demand for the merger of Nizam State into Indian Union in 1947, when India attained Independence. He resigned from his job on 15 July, 1948 to participate in the movement for the merger of Hyderabad state into Indian Union. He appealed to Muslims of Nizam State to speak out against the repression of those supporting the merger with nationalist out look. Fareed Mirza had a draft statement prepared with the help of his friend Baqar Ali Mirza and garnered support for it from prominent Muslims of the Hyderabad city. This historical statement advised the Nawab of Nizam to merge his Hyderbad State into Indian Union as per opinion expressed by the Public. Fareed Mirza got this statement published in local Urdu news papers on 13 August, 1948 with the title 'An Open Letter to the Seventh Nizam from Seven Prominent Muslims'. This statement stirred a sensation in the Nizam state and also irked its rulers. The Nizam Government strictly ordered Fareed Mirza to withdraw the statement immediately. But, Mirza and his friends refused to do so. Several other news papers, which supported the ideology of '*Ittehad-ul- Muslimin* ' criticized Fareed Mirza and his friends branding them as traitors. But, Mirza and his friends did not step back from their stand. They also rejected the proposal brought out by a diplomat from Nizam. As a result, they had to face the danger of attacks. But, Mirza was not frightened. Later on, he served as a member of the Rehabilitation Committee formed for the welfare of the people, who had suffered losses during the so called 'Police Action' in Hyderabad state. He was assigned charge as a deputy collector in Hyderabad on 1 August, 1949, but resigned from the job in April, 1961. Fareed Mirza started his own Printing Press and worked as an agent of the Life Insurance Corporation of India.◆



COLONEL NIZAMUDDIN

(1900-)

Source : http://img.qz.com/2014/05/nizamuddin.jpg?w=700




కల్నల్ షేక్ నిజాముద్దీన్ (1900/1906-)

'ఈ రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉండి ఉంటే భారత విభజన జరిగి ఉండేది కాదు...నేను ఏం కోల్పోయాను...ఏం సాధించాను అనేది తేల్చుకోలేకున్నాను' అంటూ బాధాతప్త హృదయాన్ని ప్రజల ముందుంచిన కల్నల్ షేక్ నిజాముద్దీన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అజంఘడ్ జిల్లా ముబారక్‌పూర్ ప్రాంతానికి ధక్వా గ్రామంలో 1900 లేదా1906లో జన్మించారు. ఆయన అసలు పేరు సైఫుద్దీన్ షేక్ కాగా భారత జాతీయ సైన్యంలో 'నిజాముద్దీన్ షేక్' గా ఆయన పేరు నమోదయ్యింది. ఆయన తండ్రి ఇమాం అలీ సింగపూర్‌లో క్యాంటినీ నడుపుతున్నందున 1926లో సింగపూర్ వెళ్ళారు. 1943లో భారత జాతీయ సైన్యాన్ని పునరుద్దరించి 'చలో ఢిల్లీ' అంటూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు మేరకు షేక్ నిజాముద్దీన్ భారత జాతీయ సైన్యంలో చేరారు. ఆయన నిబద్ధత, కార్యదక్షత గమనించిన సుభాష్ ఆయన్ను తన డ్రైవర్‌గా నియమించుకున్నారు. ఆ తరువాత అంగరక్షకుడిగా, వ్యక్తిగత సహాయకునిగా ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జపాన్ ఓటమి వలన భారత జాతీయ సైన్యం వెనక్కు మళ్ళగా 1945 ఆగస్టు16లో సింగపూర్ వరకు నిజాముద్దీన్ సుభాష్ చంద్రబోస్ వెంట ఉన్నారు. ఆ తరువాత 1945 ఆగస్టు 19న జరిగిన విమాన ప్రమాదంలో నేతాజి కన్నుమూశారు. ఈ విషయాన్ని నిజాముద్దీన్ విశ్వసించడం లేదు. విమాన ప్రమాదం జరిగింది అంటున్న ఆగస్టు 19 తరువాత నాలుగు నెలలకు తాను స్వయంగా నేతాజీని బర్మా-ధాయిలాండ్ సరిహద్దుల్లో గల సితంగ్‌పూర్ నది తీరాన విడిచి పెట్టివచ్చానని అంటున్నారు. అటువంటప్పుడు నేతాజీ విమాన ప్రమాదం కథనం ఎలా నిజం కాగలదని ఆయన ప్రశ్నిస్తున్నారు. 1950 వరకు బర్మాలో గడిపిన ఆయన భారతీయుల కుటుంబానికి చెందిన హబీబున్నీసాను వివాహం చేసుకున్నారు. 1969 జూన్ ఐదున ఇండియా వచ్చి స్వగ్రామం ధక్వా చేరుకుని సామాన్య వ్యక్తిగా బ్రతుకుదెరువు సాగించారు. ఆ తరువాత ఆ ఆజాద్ హింద్ ఫౌజ్ యోధుడు 2001లో భారత జాతీయ సైన్యంలో తన పాత్రను వెల్లడిస్తూ, తనకు స్వాతంత్ర్య సమరయోధుని గుర్తింపు కలుగజేయాలంటూ ప్రభుత్వాన్ని ఆర్థించారు. పన్నెండు ఏండ్ల తరువాత భారత ప్రభుత్వం ఆయన వినతి మీద సానుకూలంగా స్పందించడంతో అజంఘడ్ జిల్లా యంత్రాంగం దిగివచ్చింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని పురస్కరించుకుని 2013లో ఆజాంఘడ్ జిల్లా ధక్వా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ప్రంజల్ యాదవ్ స్వాతంత్ర్య సమరయోధునిగా నిజాముద్దీన్‌ను ఘనంగా సత్కరించారు. పూర్వంచల్ విశ్వవిద్యాలయం కులపతి శ్రీ సుందర్ లాల్ స్వయంగా నిజాముద్దీన్‌కు 'కల్నల్' గౌరవ డిగ్రి అందించి గౌరవించారు. ఈ సందర్భంగా శ్రీ యాదవ్ మాట్లాడుతూ ఆధికారిక వ్యవహారాలన్నీ పూర్తయ్యాక కల్నల్ నిజాముద్దీన్‌కు 'స్వాతంత్ర్య సమరయోధుడు' స్థాయి, తద్వారా లభించే సదుపాయాలను కల్పించగలమని ప్రకటించారు. ఈ కార్యక్రమం తరువాత భారత జాతీయ సైన్యంలో కల్నల్ షేక్ నిజాముద్దీన్ పాత్ర వెలుగులోకి వచ్చింది.◆



COLONEL NIZAMUDDIN SHAIK (1900/1906-)


'Had Nethaji been alive today, India would not have been divided...I am not able to find what I have lost and what I have achieved' laments Colonel Shaik Nizamuddin, who was born in 1900/1906 in Dhakwa village near Mubarkpur area of Azamghad district, Uttarpradesh. His original name was Saifudin shaik, but he registered himself in Indian National Army as Nizamuddin Shaik. He had been to Singapore in 1926 as his father Imam Ali was running a canteen in Singapore. When Nethaji Subhas Chandra Bose revived Indian National Army in 1943 and gave 'Chalo Delhi' call, Nizamuddin joined INA. Having noticed his commitment and efficiency, Nethaji appointed him as his driver and later his body guard and personal assistant. When INA had retreated after the defeat of Japan in the Second world war on 16 August, 1945, Nizamuddin accompanied Nethaji upto Singapore. Nizamuddin does not believe that Nethaji died in plane crash on 19 August, 1945. He questions the plane crash theory saying that 'he had left Nethaji on the banks of Sitangpur river near Burma-Thailand frontier four months after the said Plane crash'. Nizamuddin spent his life in Burma till 1950 and he married Habibunnisa, a girl from of an Indian Family. He returned to India in 1969 to lead normal life in his native village Dhakwa. In 2001, he revealed his role in the Indian National Army and requested the Government to recognise him as a freedom fighter. Government of India responded favourbly twelve years after his request. In 2013, He was hounoured as freedom fighter by Azamghar district magistrate Sri Pragjal Yadav in a grand felicitation function organised by the Governmnet in Dhakwa. In that function, Poorvanchal University Vice Chancellor Sunder Lal conferred honorary degree on Colonel Nizamuddin. Azamghar district magistrate declared him as a 'freedom fighter' and said that all related facilities would be Provided to Nizamuddin after due official procedure. It is only after this programme that Colonel Shaik Nizamuddin's role in INA came to light.◆



SHAIK KHADER MOHIUDDIN


(1926-)

Source : Photo received from Shaik Khader Mohiddin on 10.11.2009.



షేక్ ఖాదర్ మొహియుద్దీన్ (1926-)

ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ పిలుపుకు ప్రతిస్పందిస్తు పరాయిదేశంలో అతికష్టం మీద పొదుపు చేసుకున్న ఇరవై వేల రూపాయలను విరాళంగా అందించిన షేక్ ఖాదర్ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా వేపాడ గ్రామంలో 1926 డిసెంబరు 31న జన్మించారు. తండ్రి షేక్ పీర్ సాహెబ్, తల్లి భులాఖ్ (బురాఖ్). 1938లో కుటుంబాన్ని ఆదుకోడానికి ఖాదర్ 'రబ్బర్ ఎస్టేట్ కూలి'గా బర్మా వెళ్ళారు. బర్మాలోని లోయర్ బర్మా మర్‌గోయి జిల్లాలోని 'కింగ్ ఐలాండ్ రబ్బరు ఎస్టేట్'లో నెలసరి ఏడున్నర రూపాయల జీతానికి కుదిరారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో బ్రిటన్ సేనలు జపాన్ సేనలకు లొంగిపోయాక నేతాజీ సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చారు. ఆ సందర్భంగా మాతృభూమిని విముక్తం చేసేందుకు భారత జాతీయ సైన్యంలో చేరడానికి కదలి రావాల్సిందిగా భారతీయులను ప్రేరేపిస్తూ ఆయన చేసిన ప్రసంగాలు యువకుడు షేక్ ఖాదర్ మొహియుద్దీన్‌ను ఆకర్షించాయి. ఆజాద్ హింద్ ఫౌజ్ సంబంధించిన ఎస్.ఆర్.పాల్ ఆహ్వానం మేరకు ఖాదర్ మొహియుద్దీన్ ముందుకు వచ్చి తొలుత తాను పొదుపు చేసిన ఇరవైవేల రూపాయలను ఆజాద్ హింద్ ఫౌజ్‌కు విరాళంగా అందచేశారు. ఆ తరువాత ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరారు. ఆ తొలి దినాలలో ఖాదర్ మొహిద్దీన్ రిక్రూటింగ్ ఏజెంటుగా బాధ్యతలు నిర్వహించారు. మాత్రభూమి విముక్తి కోసం ఆరంభమైన యుద్దంలో ప్రాణత్యాగానికి సిద్దపడగల యువత అవసరం పెరిగేకొద్ది ఖాదర్ మొహియుద్దీన్ కూడా ఆజాద్ హింద్ ఫౌజ్‌లో రైఫిల్‌మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1945 ఏప్రిల్ 24 జపాన్ ఓటమి చెందడంతో ఖాదర్ మొహియుద్దీన్ బర్మా నుండి ఉత్తచేతులతో స్వగ్రామం వేపాడు చేరుకున్నారు. స్వగ్రామంలో ఆదుకున్నవారు లేకపోవడంతో తప్పని పరిస్థితులలో ఆయన తిరిగి బర్మా వెళ్ళిపోయారు. 1948 డిసెంబరులో స్థానిక బర్మీస్ యువతి ఫాతిమాను వివాహమాడారు. తెలుగు, ఉర్దూ, బర్మీస్, మళయాళం, తమిళం, హిందీ భాషలను ధారాళంగా మాట్లాడగల ఖాదర్ బర్మాలో వివిధ సేవా సంస్థలలో పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, వివిధ రంగాలలో ప్రజలకు సేవలందిస్తు బర్మాలో స్థిరపడిపోయారు. 1964 ప్రాంతంలో బర్మాలో వచ్చిన ప్రతికూల రాజకీయ పరిణామాల వలన ఇతర భారతీయ కుటుంబాల్లాగే ఖాదర్ కూడా ఇండియా వచ్చేశారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌లో బాధ్యతలు నిర్వహించిన ఖాదర్‌కు గుర్తింపుగా 1973లో అధికారిక పత్రాలు లభించాయి. 1997లో 'స్వతంత్ర సైనిక్ సమ్మాన్' వర్తింప చేయాలని కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు1998 నుండి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధునిగా ఆయనకు తగిన సదుపాయాలను కల్పించింది. ఆ ఆసరాతో ఆర్థికంగా కొంత సేదదీరిన షేక్ ఖాదర్ మొహియుద్దీన్ ప్రజాహితం కోరుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈనాటి యువతకు ఆజాద్ హింద్ ఫౌజ్ యోధుల గాధలను వివరిస్తూ వారిలో దేశభక్తిని మరింతగా ప్రోదిచేస్తూ, బ్రతుకు బండిని సాగిస్తున్న ఆజాద్ హింద్ ఫౌజ్ యోధులు షేక్ ఖాదర్ మొహియుద్దీన్ ప్రశాంత జీవనం గడుతున్నారు.◆



SHAIK KHADER MOHIUDDIN (1926-)

Shaik Khader Mohiuddin, who donated twenty thousand rupees of his hard earned savings in a foreign land, to the Indian National Army in response to the appeal made by Netaji Subhash Chandra Bose, was born in Vepada Village, Vizianagaram district of Andhra Pradesh on 31 December, 1926. His father was Shaik Peer Saheb and mother was Bulaq (Buraq). Khader Mohiuddin migrated to Burma in 1938 as a coolie in Rubber Estates to support his family. He joined in the King Island Rubber Estate in Margoi district of Burma for a monthly salary of mere Rs 7.50 paise. Nataji Subash Chandra Bose came to Singapore, when the British troops surrendered themselves to the Japanese Army in the Second World War. Nethaji appealed to the youth to join the Indian National Army to liberate the nation from the yoke of British. Mohiuddin got attracted towards the inspiring lectures of Bose and instantly donated twenty thousand rupees to the Indian National Army, which was saved by him during his employment in Burma. He worked as recruiting agent in his early days in the Indian National Army. He entred the battle field taking up the responsibility of rifle man when committed armed men are needed for the INA. He returned to India with empty hands when Japan was defeated in the World War-II on 24 April, 1945. But, as there was nobody to help him in his native village, he once again went to Burma. He got married to a local girl, Fatima, in December, 1948. Mohiuddin was fluent in Telugu, Urdu, Burmese, Malayalam, Tamil and Hindi, settled down in Burma and worked with several social service organizations. But, his family returned to India along with the other Indian families in 1964, because of the political changes in Burma. Khader was given credentials in 1973 for his services in the Indian National Army. Later, the Government of India provided him with facilities under 'Swatantra Sainik Samman' scheme as per the order of the court in 1997. Now, Khader is particpating in all the public awareness programmes organised by several service organisations. Shaik Khader Mohiuddin is inspiring the youth narrating the adventures of the warriors of the Indian National Army and leading a peaceful life at his native place.◆

ధన్యవాదాలు

ఈ ఆల్బంలోని చిత్రాలకు సంబంధించిన మూల చిత్రాలు-ఫోటోలు, సమాచార సేకరణలో సాగిన నా పదిహేనేండ్ల సుదీర్ఘ ప్రయాణంలో, నా ప్రయత్నాలకు ప్రత్యక్షంగా-పరోక్షంగా తోడ్పడి, 'చరితార్థులు' రూపకల్పనలో ఎంతగానో సహకరించిన ...

స్వాతంత్ర్య సమరయోధులు :

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య (గుంటూరు), సయ్యద్ అబ్దుల్ అజీం (తెనాలి), మున్షీ ముహమ్మద్ మస్తాన్ (తెనాలి), పరకాల పట్టాభిరామారావు (విజయవాడ), ఏటుకూరి కృష్ణమూర్తి (హైదరాబాద్), కాటం లక్ష్మీనారాయణ (హైదరాబాద్), సయ్యద్ ఇబ్రహీం ఫిక్రి (న్యూఢిల్లీ), షేక్ ఖాదర్ మొహియుద్దీన్ (విజయనగరం), షేక్ మౌలా సాహెబ్ (పరిటాల, కృష్ణా జిల్లా),

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు :

శ్రీయుతులు సురయ్యా హసన్ (బద్రుల్ హసన్ కుమార్తె, హైదరాబాదు), యం.డి నఫీజుద్దీన్ (ఖద్దర్ ఇస్మాయిల్ కుమారులు, తెనాలి), డాక్టర్ ఉమర్ అలీషా (ఉమర్ అలీషా మనుమలు, పిఠాపురం), ఉమర్ అలీషా, మొహిద్దీన్ బాషా (ఉమర్ అలీషా మనుమలు, విశాఖపట్నం), కుమారి షెహనాజ్ బేగం (విశాఖగాంధీ మనుమరాలు, విశాఖపట్నం), ఇంతియాజ్ అహమ్మద్ (ముహమ్మద్ గులాం మొహిద్దీన్ కుమారుడు, హైదరాబాద్), షేక్ మహబూబ్ ఆజం (షేక్ మహబూబ్ ఆదం కుమారులు, విజయవాడ), డాక్టర్ మంసూర్ అహమ్మద్ ఎజాజి (డాక్టర్ మగ్ఫూర్ అహమ్మద్ ఎజాజి కుమారుడు, పాట్నా, బీహార్), డాక్టర్ ఇమ్రాన్ వలి అహమ్మద్ (కల్నల్ మహాబూబ్ అహమ్మద్ కుమారుడు, అబుదాబి), డాక్టర్ ఇంబెసాత్ దావూది, (మౌలానా షఫీ దావూది మనుమడు, పాట్నా), యం.ఆర్ జమా ఎజాజి (మౌలానా మంజూర్ అహసన్ ఎజాజి కుమారుడు, కెనాడా), షేక్ గుల్జార్ తైబున్నీసా బేగం (మహమ్మద్ హనీఫ్ కుమార్తె, బాపట్ల, గుంటూరు జిల్లా),

విశ్వవిద్యాలయాల ఆచార్యులు :

శ్రీయుతులు ప్రొఫెసర్ షంషుల్ ఇస్లాం (ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ), ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణ (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, హైదరాబాద్), ప్రొఫెసర్ ఇంతియాజ్ అహమ్మద్ (జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ), ప్రొఫెసర్ ముషిరుల్ హసన్ , మెహర్ ఫాతిమా హుసైన్ (జామియా మిలియా ఇస్లామియా, న్యూఢిల్లీ), ప్రొఫెసర్ షాన్ ముహమ్మద్, ప్రొఫెసర్ ఇక్బాల్. ఎ.అన్సారి, ప్రొఫెసర్ జఫ్రుల్ ఇస్లాం, డాక్టర్ మొహమ్మద్ సజ్జాద్ (అలీఘర్ విశ్వవిద్యాలయం, అలీఘర్), ప్రొఫెసర్ ముక్తార్ అహమ్మద్ మక్కి (జంషడ్‌పూర్ విశ్వవిద్యాలయం, జంషెడ్‌పూర్),

రచయితలు :

శ్రీయుతులు డాక్టర్ రఫీక్ జకారియా, డాక్టర్ అస్ఘర్ అలీ ఇంజనీర్ (ముంబాయి), అనిల్ నౌరియా (న్యూఢిల్లీ), కెప్టన్ యస్.యస్.యాదవ్ (ఆల్ ఇండియా ఐయన్ఎ కమిటీ, న్యూఢిల్లీ), డాక్టర్ అబెదా సమీయుద్దీన్ (అలీఘర్), డాక్టర్ కత్తిపద్మారావు (పొన్నూరు), డాక్టర్ వెలగా వెంకటప్పయ్య (తెనాలి), దివికుమార్ (విజయవాడ), ఇంగువ మల్లికార్జున శర్మ (హైదరాబాద్), డాక్టర్ యస్. దివాన్ (మద్రాస్), కె.థామస్ రెడ్డి (ముంబాయి), డాక్టర్ జి. గోపాల స్వామి (అత్తిలి), యస్.వి.డి అజీజ్ (కర్నూలు), సర్వర్ ముహమ్మద్ (అబుల్ ఫౌజాన్) (కరీంనగర్),

పాత్రికేయ మిత్రులు :

శ్రీయుతులు కప్పన్ సిద్ధిఖి (ఉప సంపాదకుడు, తేజాస్ వెబ్ ఎడిషన్, కేరళ), ముహమ్మద్ షఫీ అహమ్మద్ (వార్త, తెలుగు దినపత్రిక, విజయవాడ), యఫ్.యం.సలీం (వార్త, ఉర్దూ దినపత్రిక, హైదరాబాద్), స్వర్గీయ రహీం బేగ్ (గుంటూరు సంధ్య, తెలుగు సాయంకాల దినపత్రిక, గుంటూరు), అబ్దుల్ వాహెద్ (గీటురాయి, వారపత్రిక, హైదరాబాద్),

సన్మిత్రులు :

శ్రీయుతులు 'మైత్రీ' రాజు (విజయవాడ), షేక్ మదార్ (కుర్నవల్లి, ఖమ్మం), యం.ఎ. సాలార్ (వినుకొండ), షేక్ అబ్దుల్ సమద్ (నంద్యాల, కర్నూలు జిల్లా), షేక్ లతీఫ్ సాహెబ్ (లతీఫ్ కుట్టీ) (నెల్లూరు), ముహమ్మద్ ఖదీరుల్లాహ్ (కర్నూలు), యం.ఎ. మతీన్ (విజయవాడ) ఇంకా ఎందరో ... అందరికీ

నా హృదయపూర్వక ధన్యవాదాలు.

- సయ్యద్ నశీర్ అహమ్మద్.

SINCERE GRATITUDE and THANKS ...

My heartfelt thanks to the following personalities who helped me directly and indirectly during my fifteen year long journey in securing the photos, pictures and Information of portraits figured in the album THE IMMORTALS.

Freedom Fighters :

Sriyuthulu Late Vavilala Gopala Krishnaiah (Guntur), Late Syed Abdul Azeem (Tenali), Late Munshi Mohammed Mastan (Tenali), Late Parakala Pattabhi Ramarao (Vijayawada), Etukuri Krishana Murthy (Hyderabad), Late Katam Lakshminarayana (Hyderabad), Syed Ibrahim Fikri (New Delhi), Shaik Khader Mohiuddin (Vijayanagaram), Late Shaik Moula Saheb (Paritala, Krishna Dist.),

Family Members of Freedom Fighters :

Sriyuthulu Suraya Hasan (Daughter of Badrul Hasan, Hyderabad), Md. Nafeezuddin (Son of Khaddar Ismail, Tenali), Dr. Umar Ali Shah (Grand Son of Moulvi Umar Ali Shah, Pithapuram), Umar Ali Shah, Mohiddin Basha (Grand Sons of Moulivi Umar Ali Shah, Vishakapatnam), Shehanaz Begum (Grand Daughter of Vishaka Gandhi Fareedul Zama, Vishakapatanam), Imthiyaz Ahamed (Son of Mohammed Gulam Mohiddin, Hyderabad), Shaik Maboob Azam (Son of Shaik Adam, Vijayawada), Dr Mansoor Ahamed Ajazi (Son of Dr. Magfhoor Ahamed Ajazi, Patna, Bihar), Dr. Imran Wali Ahamed (Son of Colonel Mehaboob Ahamed, Abudabi), Dr Imbesat Daudi (Grand Son of Moulana Shafi Davudi, Patna), M R Zama Ajazi (Son of Moulana Manzoor Ahasan Ajazi, Canada), Shaik Gulzar Taibunnisa Begum (Daughter of Muhammad Haneef, Bapatla, Guntur Dist. AP),

University Professors :

Sriyuthulu Shamsul Islam (Delhi University, New Delhi), Vakulabharanam Ramakrishna (Hyderabad Central University, Hyderabad), Imthiyaz Ahamed (Jawaharlal Nehru University, New Delhi), Mushirul Hasan, Mehar Fathima Hussain (Jamia Millia Islamia, New Delhi), Shan Mohammed, Iqbal A Ansari, Zafrul Islam, Mohammad Sajjad (Alighar University, Alighar), M A Makki (Jemshedpur University, Jemshedpur),

Writers :

Sriyuthulu Dr Rafiq Zakaria, Dr Asghar Ali Engineer (Mumbai), Anil Nauria (New Delhi), Captain SS Yadava (All India INA Committe, New Delhi), Dr. Katti Padama Rao (Ponnuru), Dr. Velaga Venkatappaiah (Tenali), Divi Kumar (Vijayawada), Inguva Mallikarjuna Sarma (Hyderabad), Dr. S Diwan (Madras), K. Thamos Reddy (Mumbai), Dr. G. Gopala Swamy (Attili), SVD Ajeez (Kurnool), Sarwar Mohammed (Abul Fouzan) (Kareemnagar),

Journalists :

Sriyuthulu Kappan Siddiqi (Tejazas,Web Edition, Kerala), Mohammed Shafi Ahamed Pasha (Vaarth, Telugu Daily, Vijayawada), F.M Saleem (Vaartha, Urdu Daily, Hyderabad), Late Md Raheem Baig (Gunturu Sandhya, Telugu Evening Daily, Guntur), Abdul Wahed (Geeturai Weekly, Hyderabad),

Friends :

Sriyuthulu 'Mythri'Raju, Abdul Matheen (Vijayawada), Shaik Madar (Kurnavalli, Khammanm), M.A. Salar (Vinukonda), Abdul Samad (Nandyl, Kurnool Dist.), Shaik Latheef Saheb (Latheef Kutty) (Nellore), Mohammad Khadeerullah (Kurnool) and all others.

- Syed Naseer Ahamed



ఆధార గ్రంథాలు - BIBLIOGRAPHY

ఆంగ్ల గ్రంథాలు - BOOKS IN ENGLISH :

001. Muslims in India, Vols I & II, Jain Naresh Kumar, Manohar Publication, Delhi 1979.
002. Freedom Movement and Indian Muslims, Shantimoy Ray, People's Pubishing House Pvt. Ltd., New Delhi,1983.
003. History of Freedom Movement in India - Tarachand, Four Vols., Govt. Publications, New Delhi, 1992.
004. Collected Works of Mahathma Gandhi, Govt. Publications, Govt. of India, New Delhi.
005. Who is Who Indian Martyrs - Dr. P.N. Chopra, Govt. of India Publications, New Delhi,
006. Prominent Muslim Women in India (Bibligraphical Dictionary)- Al KabirAl Kausar, Life and Light Publications, New Delhi, 1982.
007. Eminent Muslim Freedom Fighters, G. Allana, Low price Publications, Delhi, 1993.
008. Freedom Fighters Remember - Naveen Joshi, Govt. of India Publications. New Delhi.
009. India Wins Freedom, Maulana Abul Kalam Azad, Orient Longman 1995, Delhi.
010. Understanding the Muslim Mind- Rajamohan Gandhi, Penguin Books, 1987.
011. History of India, E. Marsden, Mac Millan & Co. Ltd., London, 1944.
012. Wahabi And Farazi Rebels of Bengal - Narahari Kaviraj, People's Publishing House, 1982.
013. Muslims in India - S. Abul Hasan Ali Nadwi, Academy of Islamic Researchand Publications, Lucknow, 1980.
014. Who's Who of Freedom Struggle in A.P. Vols. I, II, III - A.P. Govt. Publications, 1983.
015. 1857 the Great Rebellion, Ashok Mehatha.
016. 20 Great Women of India, Ed. by AP Sarma, Prasant, New Delhi, 2003.
017. A Concise History of The Indian People, H.G Rawlinson, OUP, 1950.
018. The Indian Mutiny, G B Malleson, London, 1906.
019. A Survey of Indian History, K M Panikkar, Bombay, 1977.
020. Eighteen Fifty Seven, Surendra Nathsen, Govt. of India Publications, 1957.
021. Highlights of the Freedom Movement in AP, Dr. Sarojini Regani, 1972.
022. History of Bengal, Edited by Jadunath Sarkar.
023. History of British India, James Mill.
024. History of Freedom Movement in India, RC Majumdar, Calcutta, 1962.
025. History of The Deccan, 2 Vols., GDE Gribble, New Delhi, 1990.
026. How India Wrought for Freedom, Annei Besant, 1915.
027. How India Struggled for Freedom, Gopal Ram, Bombay, 1967.
028. India's Struggle for Independence, Dr. Bibin Chandra, Penguin s Books, New Delhi, 1997.
029. Indian Muslims : A Political Boigraphy, Gopal Ram, Bombay, 1959.
030. Indian Muslims, M. Mujeeb, New Delhi, 1967.
031. Indian Muslims, Ed. by Dr. Asghar Ali Engineer, Delhi, 1985.
032. Kerala Muslims, Ed. Dr Asghar Ali Engineer, Ajantha Publications, 1995.

033. Mopilla Muslims of Kerala - Ronald E Miller, Orient Longman, Madras, 1976.
034. Muslim India, Md. Nomani. Kitabistan, Allahabad, 1942.
035. Muslim Politics in Sindh (1938-1947), Md. Qasim Soomro, Pakisthan, 1989.
036. Muslim Rule In India, V D Mahajan, 1970.
037. Muslims and Freedom Movement In India, K. Chabuey, Allahabad, 1990.
038. Muslims and India's Freedom Movement, Shan Muhammad, IOS, 2002.
039. Rise of Muslims in Indian Politics, Rafiq Zakaria, Bombay, 1986.
040. Role of Indian Muslims in Struggle for Freedom, Ed. by PN Chopra, 1979.
041. Role of Muslims in the National Movement, Mujafar Iman, Delhi, 1987.
042. Saiyed Ahamed Shahid, Mohiuddin Ahmed, AIRP, Lucknow, 1980.
043. Storm Over Srirangapatnam, P. Fernandaz.
044. The Communal Triangle In India, Ashok Mehatha Ect., Allahabad,1942.
045. The Discovery Of India, Jawahar Lal Nehru,1982.
046. The Fakirs and Sannyasi Uprisings, Atis K. Dasgupta, New Delhi, 1992.
047. The Great Mutiny India 1857, Christopher Hibbert, Penguin, 1980.
048. The Indian Musalmans, W.W Hunter, Calcutta.
049. The Legend Makers- Some Eminent Muslim Women of India.
050. Gouri Srivastava, CPC, New Delhi, 2003.
051. The Muslims of British India, P Hardy, Cambridge, 1972.
052. The Politics of a Popular Uprisings -Bundelkhand in 1857, Tapti Roy, OUP, 1984.
053. The Role of Minorities In Freedom Struggle - Ed. Dr. A. Ali Engineer, 2006.
054. The Seopy Mutiny and the Revolt of 1857- R.C.Majumdar, Calcutta, 1957.
055. The Sword of Tipu, Bhawan S. Gidwani, Allied Publishers Ltd., 1990.
056. The Wahabi Movement in India, Qeyammudin Ahamed, Calcutta, 1966.
057. Tipu Sultan, Prof. B.Shaik Ali, National Book Trust, India, 1995.
058. Titu Mir, Mahaswetha Devi, Seagull Books, Culcutta, 2000.
059. Mohammad Ali Jinnah, Matlubul Hasan Sauyid, Lahore, 1945.
060. The History of National Congress, B.Pattabhi Seetharamiah, Madras, 1935.
061. The Last Moghal, William Dalrymple, Penguin, 2006.
062. The Indian Mutiny, Saul David, Penguin, 2003.
063. Forgotten Warriors of Indian War of Independence 1941-1946 (Indian National Army), Three Volume, by Captain SS Yadava, INA, All India INA Committe, Hope India Publications, Delhi, 2005.
064. My Adventures with the INA, KR Palta, Lion Press, Lahore, 1946.
065. Story of the INA, SA Ayer, NBT, New Delhi, 1972.
066. Nethaji Subhash Chandra Bose, Sisir Kumar Bose, NBT, NewDelhi, 1986.
067. Subhash Chandra Bose (The Springing Tiger), Hugh Toye, Jaico Book Publishing House, Mumbai, 2010.
068. My Memories of I.N.A and Its Netaji, Major General Sha Nawaj Khan, Rajkamal Publications, Delhi, 1946.
069. The INA Heroes, Sha Nawaj Khan, Lahore 1947.
070. The Indian National Army-Second Front of the Indian Independence Movement, Kalyan K. Ghosh, Meenakshi Prakashan, Meerut, 1969.
071. Secluded Scholars, Gail Minault,OUP, New Delhi,1999.
072. Women Pioneers, Ed. By Sushila Nayar & Kamala Mankekar, NBT, India, 2002.
073. The Legend Makers; Some Eminent Muslim Women of India, Gouri Srivastava, Concept Publishing Company,

New Delhi, 2003.
074. Saifuddin Kitchlew, Toufique Kitchlew, NBT, India, 1996.
075. Collected Works of Mahathama Gandhi, Publication Division, Govt. Of India, New Delhi.
076. The Story of my Experiments with Truth, MK Gandhi, Navajeevan, Ahmedabad, 1927.
077. Hasrath Mohani, Mujafar Hanafi, Tras. by Khadija Azeem, NBT, India, 2004.
078. Great Woman of India, Ed. by Swami Madhavananda, RC Maujumdar, Advitha Assrama, Callcutta, 1993.
079. From Plassey to partition, Sekhar Bandyopadhyay, Orient Longman, New Delhi, 2004.
080. Muslims and the Congress, Mushirul Hasan, Manohar, 1979.
081. 100 Great Muslim Leaders of the 20th Century, IOS, New Delhi, 2005.
082. The Muslim Elite, Ali Ashraf, Atlantic Publishers & Distributors, New Delhi, 1982
083. The Price of partition, Rafiq Zakaria, BVB, Mumbai, 1998.
084. Sayyid Ahamad Khan, KA Nizami, Govt. Of India publications, New Delhi, 1980.
085. From Pluralism to Separatism, Mushirul Hasan, OFP, New Delhi, 2004.
086. Telangana Peoples Struggle and its Lessons, P.Sundaraiah, Foundations Books, New Delhi.
087. Rise of Muslims Indian Politics, Rafiq Zkaria, Somaiya Publictaions, Bombay, 1986.
088. The Indian Muslims, Munshi Manoharlal, New Delhi, 1967.
089. Freedom Movement In India, Dr. Tara Chand, Govt. of India Publications, New Delhi, 1992.
090. Shaheed Ashafhaqulla Khan our Unkaa Yug (Hindi), Sudheer Vidyardhi, Allahabad, 1980.
091. Great Revolutionary Martyr Ashafhaqulla Khan, Basha Sangam, Allahabad, 2001.
092. Remembering Ashfhaqulla Khan - A forgotten Revolutionary (English). KK Khullar, 2000.
093. Encyclopedia of Muslim Biography, Nagendra Kumar Singh APHPC, New Delhi, 2001.
094. Muslims and India's Freedom Movement, Shan Muhammad, IOS, New Delhi, 2002.
095. Struggles for Freedom, RC Majumdar, BVB, Bombay, 1969.
096. Role Of Sir Abdul Harron in Politice of Hind (1872-1942) Phd thesis, Submitted by Naseer Afzah, Karachi University, 2006.
097. Haji Sir Abdullah Haroon: A Biography , By Hidayatullah, Daulat Haroon, Oxford University.
098. Malik Barkat Ali: His Life and Writings by Malik Barkat Ali, Edited by M. Rafique Afzal, Published by Research Society of Pakistan, University of Punjab, 1969.
099. Sardar Abur Rab Nisthar, A Political Biography, Syed Muzawar Hissain Shah, Lahore, Pakistan : Qadiria Books : Distributors, Allied Book Co., 1985.
100. Women in Modern India, Geraldine Forbes, Cambridge University Press, 1996.
101. Father and Daughter: A Political Autobiography, Jahanara Shahnawaz (Author), Publisher: Oxford University Press (Oct 1 2002).
102. From Martial Law to Martial Law: Politics in the Punjab, 1919-1958, Syed Nur Ahmad, Craig Baxter, Mahmud Ali, Westview replica edition,1985.
103. Public Life in Muslim India, 1850-1947: Khursheed Kamal Aziz,.Vanguard Publishers, 1992.
104. Hyderabad After the Fall (1988), Omar Khalid, Hyderabad Historical Society, 1988.
105. The Rani of Jhansi, Rebel Against Will: a Biography of a Legendary Indian Freedom Fighter in the Mutiny of 1857-1858, Rainer Jerosch, Aakar Books, 2007.
106. Historical Dictionary of Bangladesh, Syedur Rahaman, The Scareerow Press, UK, 2010.
107. Chains to Lose Life and struggle of a Revolutionary - Memories of Dada Amir Haider Khan, Edited by Hasan N. Gardezi,Pakistan Study Centre, University of Karachi, 2007.
108. The Indian Mutiny (1857-58), Ed. GW Forrest, Low Price Publications, Calcutta, 2003.
110. Souvenir, Published by Institute of Objective Studies, New Delhi, 1995.

109. Souvenir, Published by Institute of Objective Studies, New Delhi, 1995.
110. Freedom Fighters of India, (In Four Volumes), Lion MG Agrawal, Isha Books, Delhi, 2008.
111. India's Biggest Cover-up, Anuj Dhar,Vitasta, New Delhi, 2012.
112. Back from Dead, Anuj Dhar, Manas Publications, New Delhi, 2007.
113. Akhand Hindustan, KM Munshi, New Book Co, Bombay, 1942.
114. In the City of Gold and Silver (The Story of Begum Hazrat Mahal), Kenize Mourad, Ful Circle, New Delhi, 2013.
115. Karantaka State Gazzetteer.
116. The Role of Muslims in The Indian Freedom Struggle 1857-1947, (Three Volumes), Edited by Prof. Refaqat Ali Khan, Institure of Objective Studies, New Deli, 2012.
117. Trails of Independence, BVR Agrawal, NBT, New Delhi, 2001.
118. Punjab Peasants in freedom struggle (Voulmes I and II), Master Hari Singh, PPH, New Delhi, 1984.
119. Indian Freedom Struggle through Indian Postage Stamps, Vishnu S Saksena, Dept of Post Ministry of Communica tions, Govt of India, New Dlehi, 2000.
120. Mahathma Gandhi A Chronology, Publications Division, Govt of India, New Delhi, 1994.
121. India's Struggle Quarter of a Cuntury (1921-1946) Part II, AC Guha, Publications Division, Govt of Inida, New Delhi, 1982.
122. Political Awakening in Kashmir, Ravindra Kaur, APH Publishing Corporations, Newdelhi, 1996.
123. Enclopaedic Histography of the Muslim World, Edited by NK Singh and A Samiuddin, Global Vision Publishing House, Delhi, 2003.
124. K H Hamied, An Autobiography, a life to remamber, KA Haied, Lelvani Publishing House, 1972.
125. Un pardonable crime of Jinnah, Edited by Syed Sharfuddin Peerzada, Muslim National Publications, Bombay, 1942.
126. Jinnah, India-Partition Independence, Jaswant Singh, Rupa and Co, New Delhi,2009.
127. States' Re-organization, A case study of Andhra Pradesh, Captain Lingala Pandu Ranga Reddy, Voice of Telangana, Hyderabad, 2013.
128. 1857-A pictorial Presentaion, Govt of India Publications, New Delhi, 2000.
129. Rafi Ahamed Kidwai, by Ajij Prasad Jain, Asia Publishing House, Delhi.
130. Rafi Ahamed Kidwai, by Dr M. Hashim Kidwai, Govt. of India Publications, New Delhi, 1986
131. Kerala Muslims, Ed. Dr Asghar Ali Engineer, Ajantha Publications, 1995.

ARTICLES IN ENGLISH :

01. The Life and Times of Shafi Davudi, Dr Imbesat Davudu, published by Rajendra Prasad Academy, Delhi,2013.
02. Moulana Safi Davudi (1875-1949) : Builder of Congress in Muzaffarpur, by Dr Mohammad Sajjad, Alighar Muslim University, Alighar, 2013.
03. Dr Magfoor Azaji, Dr Mohammad Sajjad, Alighar Muslim University, Alighar, 2013.
04. Only Memories, Sudip Talukdar, Illestrated Weekly of India, January 21, 1990.
05. Women as Participants in the Pakistan Movement: Modernization and the Promise of a Moral State, David Willmer, Modern Asian Studies Vol. 30, No. 3 (Jul., 1996), pp. 573-590 , Published by: Cambridge University Press (Essay).

NEWS PAPERS and MAGAZINES IN ENGLISH :

01. The Hindustan Times Daily Newspaper, Patna, Sunday, January 7, 1990.
02. A tome to bare Bangalore's Past, BS Arun.
03. The Milli Gazette, Fortnightly 1-15 Feb. 2013.
04. The Milli Gazette, Fortnightly 16-28 Feb. 2013.
05. Islamic Review, Vol XXV, March 1937.

06. The Times of India, Ahamedabad Edition Dated July 14, 2012.

తెలుగు గ్రంథాలు – BOOKS IN TELUGU :

01. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర, కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, విజయవాడ, 1984.
02. తెలంగాణా పోరాటంలో స్త్రీల వీరోచిత పాత్ర, పుచ్చలపల్లి సుందరయ్య, ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాదు, 1999.
03. గుంటూరు జిల్లా రాజకీయ ప్రముఖులు : నాడు నేడు, సంకూరి రాజారావు, గుంటూరు. 2002.
04. పశ్చిమగోదావరి జిల్లా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, మంగళంపల్లి చంద్రశేఖర్, 1992.
05. ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీ, సంపాదకులు : కొడాలి ఆంజనేయులు, తెలుగు అకాడమీ, హైదరాబాదు, 1978.
06. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లింలు, సయ్యద్ నశీర్ అహమ్మద్, ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్, 1999.
07. స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టు దేశభక్తులు, సంపాదకులు : పరకాల పట్టాభి రామారావు, విశాలాంధ్ర, విజయవాడ, 2000.
08. భారత స్వతంత్ర పోరాటం, బిపన్ చంద్ర, ప్రజాశక్తి, హైదరాబాద్, 2006.
09. తోడేళ్ళ పాలుచేశారు, హిందీమూలం : ప్యారేలాల్, తెలుగు సేత : జి కృష్ణ, గాంధీ సాహిత్యప్రచురణాలయం, హైదారాబాద్, 1969.
10. తెలంగాణా వైతాళికులు, యం.యల్. నరసింహారావు, కాకతీయ విజ్ఞాన సమితి, హైదరాబాద్, 1976.
11. తెలుగువెలుగులు, మోనికా బుక్స్, హైదారాబాద్, 2002.
12. ప్రధమ భారత స్వాతంత్ర్య సంగ్రామం, మార్క్స్ అండ్ ఏంగిల్స్, ప్రగతి ప్రచురణాలయం, మాస్కో, 1987.
13. ప్రాచీన లక్నో, ఉర్దూ మూలం : అబ్దుల్ హలీం షరర్, తెలుగు అనువాదం : దాశరధి, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, న్యూఢిల్లీ, 1971.
14. 1857 : ముస్లింలు, సయ్యద్ నశీర్ అహమ్మద్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్, హైదరాబాద్. 2008.
15. షహీద్-యే-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్, సయ్యద్ నశీర్ అహమ్మద్, ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్, 2002.
16. మైసూరు పులి : టిపూసుల్తాన్, సయ్యద్ నశీర్ అహమ్మద్, ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్, 2004.
17. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లిం ప్రజాపోరాటాలు, సయ్యద్ నశీర్ అహమ్మద్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్, హైదరాబాద్, 2007.
18. భారత స్వాతంత్రోద్యమం : ముస్లిం మహిళలు, సయ్యద్ నశీర్ అహమ్మద్, తెలుగు పబ్లికేషన్స్, హైదారాబాద్, 2006.
19. భారత స్వాతంత్ర్యోద్యమం : ఆంధ్రప్రదేశ్ ముస్లింలు, సయ్యద్ నశీర్ అహమ్మద్, ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్, 2010.
20. నా నెత్తురు వృధా కాదు, సంపాదకులు : నిర్మలానంద, జనసాహితి,1992.
21. కేరళలో రైతాంగ పోరాటం, టి.కె. రామకృష్ణ, 1987.
22. జ్ఞాపకం చేసుకోండి ఇప్పుడైనా-అమరవీరుల ఉత్తరాలు, అనూదం : జె.లక్ష్మీరెడ్డి, భారత ప్రభుత్వం ప్రచురణలు, న్యూఢిల్లీ, 1998.
23. అజ్ఞాత వీరగాథలు, గోవిందస్వరూప్, ప్రభుత్వ ప్రచురణలు, 1999..
24. భారత స్వాతంత్ర్య సాయుధ సమర చరిత్ర, పడాల రామారావు,విశాలాంధ్ర,1990.
25. హైదరాబాదు సంస్థానంలో స్వాతంత్ర్యోద్యమం, వెల్దుర్తి మాణిక్యరావు,1992.
26. 1857 తిరుగుబాటు, తెలుగు ఆకాడమీ, హైదరాబాదు.
27. విప్లవ వీరులు, గద్దె లింగయ్య, ఆదర్శగ్రంథ మండలి, విజయవాడ,1982.
28. స్వాతంత్ర్య సమరవీరులు, కె ప్రతాపరెడ్డి,
29. విప్లవ మహాయుగం, పడాల రామారావు, ఆంధ్రశ్రీ ప్రచురణలు, 2004.
30. 1857 స్వరాజ్య సంగ్రామం, వి.డి. సావర్కర్, ఆనువాదం : విజయ, నవయుగ భారతి, హైదరాబాద్, 2001.
31. నిజాం-బ్రిటీష్ సంబంధాలు, సరోజినీ రెగాని, మీడియా హౌస్ పబ్లికేషన్స్, విశాలాంధ్ర, హైదరాబాద్, 2002.
32. 1857 మనం మరచిన మహా యుద్ధం, ఎం.వి.ఆర్.శాస్త్రి, దుర్గా పబ్లికేషన్స్, హైదరాబాద్, 2007.
33. మధ్యయుగాల భారత దేశం, సతీష్ చంద్ర, ప్రజాశక్తి, హైదరాబాద్ 2005.
34. స్వతంత్ర భారత స్వర్ణోత్సవ సావనీర్-రాయలసీమలో స్వాతంత్ర్యోద్యమం, స్వత్రంత్ర భారత స్వర్ణోత్సవ సావనీరు కమిటి, అనంతపురం, 1998.
35. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, మామిడిపూడి వెంకటరంగయ్య, మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్, సికిందరాబాద్.

హిందీ గ్రంథాలు – BOOKS IN HINDI

01. హిందూస్థానీ ముసల్మానోంకా జంగ్-యే-ఆజాది మే హిస్సా, (హిందీ) – సయ్యద్ ఇబ్రహీం ఫిక్రీ, భారత ప్రభుత్వం ఆర్థిక సహాయంతో ప్రచురణ, న్యూఢిల్లీ, 1999.
02. భారత్‌కి స్వాతంత్ర సంగ్రామం మేఁ ముస్లిం మహిళావోంకా యోగ్‌దాన్ (హిందీ), డాక్టర్ ఆబెదా సమీయుద్దీన్, ఇస్టిట్యూట్ ఆఫ్ ఆబ్జెక్టివ్ స్టడీస్, న్యూఢిల్లీ, 1997.
03. మేరే జీవన్ కీ కుచ్ యాదేఁ (హిందీ), డాక్టర్ జడ్.ఎం. అహ్మద్, భారత కమ్యూనిస్ట్ పార్టీ, లక్నో, 1997.
04. ముస్లిం మహిళారత్న్ (హిందీ) అధ్యాపక్ జుహూర్ బక్ష్, స్వర్ణ జయంతి, న్యూఢిల్లీ, 1998.
05. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ (హిందీ) కె.సి. యాదవ్, హోప్ ఇండియా పబ్లికేషన్స్, గుర్‌గావ్‌ఁ, హర్యానా, 2004.
06. క్రాంతికారీ మహిళాయేఁ (హిందీ), అశ్రాని హోరా, భారత ప్రభుత్వ ప్రచురణలు, న్యూఢిల్లీ, 1998.
07. భారత్ కె నారీరత్న (హిందీ), భారతప్రభుత్వ ప్రచురణలు, న్యూఢిల్లీ, 1998.
08. అవధ్ కి బేగం, (హిందీ) డాక్టర్ సుధా త్యాగి, భారత ప్రభుత్వ ప్రచురణలు, న్యూఢిల్లీ, 2000.
09. భారత స్వతంత్ర ఆందోళన్ మే బీహార్ కా యోగదాన్, బీహార్ ప్రభుత్వ ప్రచురణలు, పాట్నా.

హిందీ వ్యాసాలు–ARTICLES IN HINDI

01. నేతాజీ ఆజాది అప్‌నీ శస్త్ర పర్ చహతే థే-అంగ్రేజోం కీ శస్త్ర పర్ నహీ, కల్నల్ మహబూబ్ అహమ్మద్‌తో పాత్రికేయులు శ్రీ అరుణ్ సింగ్ ఇంటర్వ్యూ, ధర్మయుగ్, మాసపత్రిక, 13-02-1986.

ఉర్దూ గ్రంథాలు – BOOKS IN URDU

01. సంఘర్ష్ ఆజాది-ఏ-హింద్ ఔర్ ఫిరంగియేంసే నెజాత్, యం.ఆర్.జమా ఎజాజి,
02. తెహిక్రీ-యే-ఆజాది కయీ నామిందా ముస్లిం ముజాహిదీన్, డాక్టర్ ముఖ్తార్ అహమ్మద్ మక్కి, ఆల్ రైహాన్ పబ్లిషింగ్ హౌజ్, జంషడ్‌పూర్,2006.
03. తెహిక్రీ-ఏ-ఆజాది-ఏ-హింద్ మేఁ ముస్లిం ఉలేమా ఔర్ అవాంకా కిర్దార్, సల్మాన్ మన్సూర్‌పూరి, ముషిరాబాద్, హిజ్రి.1423.
04. తెహిక్రీ-ఏ-అజాది ఔర్ ముసల్మాన్, అశీరా దార్వి, దేవ్‌బంద్, 1997.
05. ముస్లిం ముజాహిదీన్, మేవా రామ్ గుప్తా సటౌరియ, కితాబ్ ధార్, ముంబాయి, 1982.

ఉర్దూ పత్రికలు – URDU PAPERS

01. సాలార్, ఉర్దూ దినపత్రిక, 15-08-2012 (బుధవారం), బెంగళూరు.
02. Rashtriya Sahara, 24 June 2013.
03. Inquilab, 31 June 2013.

కన్నడ గ్రంథాలు – BOOKS IN KANNADA

01. భారత స్వాతంత్ర్య సంగ్రామదల్లి ముస్లిమర పాత్ర, (కన్నడ) ఖుద్దం పబ్లికేషన్స్, కర్నాటక, 1999.

త్వరలో వెలువడనున్న


సయ్యద్ నశీర్ అహమ్మద్

చరిత్ర గంథాలు

01. ఆజాద్ హింద్ ఫౌజ్ (భారత జాతీయ సైన్యం) : ముస్లిం పోరాట యోధులు
02. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత : దాదా అమీర్ హైదర్ ఖాన్
03. భారత స్వాతంత్ర్యసంగ్రామం : ముస్లిం యోధులు - 2, 3, 4
04. చరిత్ర సృష్టించిన ముస్లిం మహిళలు
05. మాతృభూమి సేవలో చరితార్థులైన ముస్లిం ముద్దు బిడ్డలు
06. చిరస్మరణీయులు - 2, 3
07. భారతీయ ముస్లిం సమాజం : అపోహలు-వాస్తవాలు
08. భారతీయ ముస్లింలు - స్థితిగతులు

AZAD HOUSE OF PUBLICATIONS

3 - 506, APNAGHAR, UNDAVALLI CENTRE-522 501,
TADEPALLI MANDALAM, GUNTUR Dist., ANDHRAPRADESH.
Mobile : 94402 41727, E-mail: naseerahamedsyed@gmail.com



భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల భాగస్వామ్యాన్ని వివరిస్తున్న

సయ్యద్ నశీర్ అహమ్మద్


చరిత్ర గ్రంథాలు



1. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లింలు

భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం జన సముదాయాల త్యాగాల చరిత్రను సంక్షిప్తంగా వివరిస్తుంది. 1757 నుండి 1947 వరకు బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలలో భాగంగా సాగిన ప్రధాన ఘట్టాలలో ముస్లింల పాత్రకు సంబంధించిన విలువైన సమాచారాన్ని క్లుప్తంగా అందిస్తుందీ పుస్తకం.


(ఆరవ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 72, మల్టికలర్ టైటిల్, వెల : రు. 25.00)



2. మైసూరు పులి : టిపూ సుల్తాన్

బ్రిటిష్ పాలకుల సామ్రాజ్యవిస్తరణ కాంక్షను ఆదిలోనే గ్రహించి స్వదేశీ పాలకులను హెచ్చరించడమే కాకుండా, చరమాంకం వరకు పరాయి పాలకులతో పోరాడిన జాతీయవాది, మైసూరు పులిగా ఖ్యాతిగాంచిన టిపూ సుల్తాన్ జీవిత చరిత్రను విలువైన చిత్రాలు, ఫోటోలతో ఆవిష్కరిస్తుందీ పుస్తకం.

(ఐదవ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 69, మల్టికలర్ టైటిల్, వెల : రు. 25.00)



3. షహీద్-యే-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్

సర్దార్ భగత్‌సింగ్‌కు స్ఫూర్తిగా నిలచిన విప్లవకారుడు, స్వాతంత్ర్యోద్యమంలో సంచలనం సృష్టించిన 'కాకోరి రైలు' సంఘటనలో ప్రధాన పాత్ర పోషించి, 27 ఏండ్ల వయస్సులో ఉరిశిక్షను ఆనందంగా స్వీకరించిన ఆదర్శ యోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ అరుదైన ఫోటోలతో కూడిన చరిత్రను తెలుపుతుందీ పుస్తకం.

(తృతీయ ప్రచురణ,1/8 డెమ్మో సైజు, పేజీలు : 72, మల్టికలర్ టైటిల్, వెల : రు. 25.00)



4. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లిం ప్రజాపోరాటాలు

బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా 1765 ప్రాంతం నుండి సాగిన ప్రజాపోరాటాలలో ప్రధానమైన బెంగాల్ సన్యాసులు-ఫకీర్ల ఉద్యమం, వహాబీ యోధుల తిరుగుబాట్లు, ఫరాజీ వీరుల విజృంభణ, మలబారు మొప్లాల వీరోచిత పోరాటం, ఖుదా-యే-ఖిద్మత్‌గార్ల అహింసోద్యమ చరిత్రలను విపులంగా వెల్లడిస్తుందీ పుస్తకం.

(ద్వితీయ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు :168, మల్టికలర్ టైటిల్, వెల : రు.50.00)




5. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లింలు మహిళలు

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని విశిష్ట త్యాగాలతో, అపూర్వ ధైర్య సాహసాలతో ఆంగ్లేయుల మీద ఉద్యమించిన ముస్లిం మహిళల జీవితగాధలను దృశ్యీకరిస్తూ 1857 నుండి 1947 వరకు సాగిన వివిధ పోరాటాలలో భాగస్వాములైన 61 యోధులైన ముస్లిం మహిళల జీవిత విశేషాలను, విశదీకరిస్తుందీ గ్రంథం.

(మూడవ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 286, మల్టికలర్ టైటిల్, వెల : రు.160.00)

6. భారత స్వాతంత్ర్య సంగ్రామం : ముస్లిం యోధులు -1



1757 నుండి బ్రిటిషర్ల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన పలు ప్రజా పోరాటాల నుంచి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం, జాతీయోద్యమంలో పాల్గొని తమదైన మార్గంలో ఆంగ్లేయ పాలకులతో తలపడిన 35 మంది యోధాగ్రేసుల చిత్రాలు, విశేషాలను తెలియజేస్తుందీ గ్రంథం.

(ద్వితీయ ప్రచురణ,1/8 డెమ్మో సైజు, పేజీలు : 316, మల్టికలర్ టైటిల్, వెల : రు. 200.00)

7. చిరస్మరణీయులు (బ్రిటిష్ వ్యతిరేకపోరాటాల్లో పాల్గొన్న ముస్లింయోధులు)



1757 నుండి 1947 వరకు సాగిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలలో పాల్గొన్న ఎంపిక చేసిన (100) వంద మంది ముస్లిం పోరాట యోధుల జీవిత రేఖాచిత్రాలు, వారి అమూల్యమై ఫోటోలతోపాటుగా అలనాటి వీర యోధుల సాహసోపేత త్యాగపూరిత పోరాట చరిత్రను క్లుప్తంగా వివరిస్తుందీ పుస్తకం.

(ద్వితీయ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 224, మల్టికలర్ టైటిల్, వెల : రు. 100.00)

8. 1857 : ముస్లింలు



ప్రథమ స్వాతంత్ర్య సంగ్రాంలో ముస్లింలు సాగించిన పోరాటాన్ని, ఆనాడు వ్యక్తమైన హిందూ-ముస్లింల ఐక్యతను, ఆంగ్లేయుల క్రూరత్వం, ఆనాడు త్యాగాలు ఒకరు చేస్తే, ఈనాడు భోగాలు మరొకరు అనుభవిస్తున్న తీరు, విస్మరణకు గురైన ముస్లింల త్యాగాలను సరికొత్త కోణం నుండి చర్చకు పెట్టిన గ్రంథమిది.

(ప్రధమ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 304, మల్టికలర్ టైటిల్, వెల : రు. 130.00)


9. భారత స్వాతంత్ర్యోద్యమం : ఆంధ్రప్రదేశ్ ముస్లింలు



భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రప్రదేశ్ ముస్లింల పాత్రను (1780-1947) వివరిస్తూ వెలువడిన బృహత్తర చరిత్ర గ్రంథం. ఈ పుస్తకంలో 55 మంది సమరయోధుల జీవిత విశేషాలు, అపురూపమైన చిత్రాలు, ఫోటోలతోపాటు జిల్లాల వారిగా మరో 200 మంది జాతీయోద్యమకారుల వివరాలు ఉన్నాయి.

(మూడవ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 394, మల్టికలర్ టైటిల్, వెల : రు. 250.00)

10. అక్షరశిల్పులు (ముస్లిం కవులు-రచయితల సంక్షిప్త పరిచయం)



తెలుగులో రాసిన, రాస్తున్న మూడు వందల ముప్పై మూడు (333) మంది ముస్లిం కవులు, రచయితలు, అనువాదకుల వ్యక్తిగత, సాహిత్యవివరాలు, అందులో 250 మంది ఫోటోలు, పూర్తి చిరునామాలతో కూడి తెలుగు వాఙ్మయ చరిత్రకారులచే 'నభూతో-నభవిష్యతి' అన్పించుకున్న గ్రంథమిది.

(ద్వితీయ ప్రచురణ, 1/8 డెమ్మో సైజు, పేజీలు : 184, మల్టికలర్ టైటిల్, వెల : రు. 150.00)

ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్

3-506, అప్నాఘర్, ఉండవల్లి సెంటర్ - 522501,

తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

Mobile : 9440241727, E-mail:naseerahamedsyed@gmail.com